# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ప్రకటన గ్రంథము పరిచయము | 2 |
| 2. | ఎఫెసు సంఘము | 9 |
| 3. | స్ముర్న  సంఘము | 14 |
| 4. | పెర్గమ సంఘము | 19 |
| 5. | తుయతైర సంఘము | 27 |
| 6, | సార్దీస్ సంఘము | 36 |
| 7. | ఫిలదెల్ఫియా సంఘము | 40 |
| 8. | లవోదెకయ సంఘము | 48 |
| 9. | నాలుగు జీవుల సారాంశము | 55 |
| 10. | ప్రకటన గ్రంథములో 14వ అధ్యాయంలో స్త్రీ సాంగత్యము ఎరుగనివారు ఎవరు? | 61 |
| 11. | ప్రార్థనా సిద్ధాంతము | 78 |
| 12. | పరీక్షించుటలో దేవుని పద్ధతులు | 83 |
| 13. | క్షేమ కరమైన జీవితం | 100 |
| 14. | నరుడా ఏమీ నీ కోరిక | 109 |

# ప్రకటన గ్రంథము   పరిచయము.

ప్రకటన అను పేరు.గ్రీకు పదమైన అపోకలిప్స్ అనే పదమునుండి వచ్చింది.అపోకలిప్స్టా అనే మూలపదము నుండి జనించినది. అపొ అనగా దూరపరచుట లేక తీసివేయుట. కలుప్టా అనగా తెర. పూర్తి అర్థము తెరతీయుట, ప్రత్యక్షపరచుట అని దీని అర్థము.ప్రకటన గ్రంథము పేరు పాత తర్జుమాలోప్రత్యక్షీకరణము అని పేరు ఉండేది.

క్రీస్తు ప్రత్యక్షత హెబ్రీ 9:26 ప్రకారము జరిగిపోయినది. హెబ్రీ 9:24 లో జరుగుచున్న ప్రత్యక్షత ఉన్నది.  హెబ్రీ 9:28లో జరుగవలసిన ప్రత్యక్షత ఉన్నది. అందువలన ప్రత్యక్షీకరణము అని గతంలో పేరు పెట్టారు.   ప్రకటన పేరు కూడా తగినదే ఎందుకంటే  క్రీస్తు రెండవ రాకడ ప్రకటించబడడం దేవుని ఏర్పాటు అయి ఉన్నది.

ఎవరు వ్రాశారు.

పరిశుద్ధాత్మ దేవుడే వ్రాయించాడు. రచయిత మాత్రము యోహాను.  ఈ యోహాను ఎవరో తెలియాలి. ఎందుకంటే క్రొత్త నిబంధనలో ఐదుగురు యోహాను అను పేరుగల వారు ఉన్నారు.

**1.పేతురు యోహానులను విమర్శించిన వారిలో ఒకడైన యోహాను. అపో.కా. 4:6.**

**2.పేతురు తండ్రియైన యోహాను.  యోహాను 1:2. 21:15 నుండి 17వరకు మత్తయి 16:17**

**3.బాప్తీస్మమిచ్చు యోహాను. మార్కు 6:16.**

**4. మార్కు అను పేరు గల యోహాను. అపో.కా 12:12నుండి25 వరకు. ఇతడు మార్కు సువార్తన రచించాడు.**

**5. అపోస్తులులలో ఒకడైన యోహాను.  ఇతడే ప్రకటన గ్రంథమును వ్రాశాడు. ఈ యోహాను వివరములు**

యాకోబు తమ్ముడు. మత్తయి. 27:5., మార్కు 15:40.

శిష్యులందరిలో ప్రభువు ప్రత్యే ఆధిక్యతనిచ్చిన ముగ్గురిలో ప్రత్యేకమైన వాడు. యోహాను 13:20, 21:24 అందరూ యేసుని విడిచి పోగా సిలువ దగ్గర నిలువబడిన వాడు. యోహాను. 19:25నుండి 27 వరకు . ప్రభువు తన తల్లిని ఇతనికి అప్పగించాడు. అపోస్తలులు అందరిలో ఎక్కువకాలము జీవించినవాడు. ఆసియాలోని ఏడు సంఘములను చూచి ఆ సంఘములకు సహకారిగా ఉన్నవాడని చరిత్ర చెపుతుంది. ఇతడు యోహాను సువార్త, మూడు పత్రికలు, ప్రకటన వ్రాశాడు. యోహాను సువార్త వ్రాసిన యోహానే ప్రకటన వ్రాశాడు అనడానికి ఋజువులు ఉన్నాయి. యోహాను 17:7లోగల నీవు నాకు అనుగ్రహించిన మాటలు నేను వారికి ఇచ్చితిని అను భావము ప్రకటన 1:1లో ఉన్నది. యోహాను 21:24లో ఈ సంగతులను గూర్చి సాక్షమిచ్చుచు ఇవి వ్రాసిన శిష్యుడు ఇతడే అనియూ, ప్రకటన 22:8లో యోహాను అను నేను ఈ సంగతులు వినినవాడను, చూచిన వాడను అని ఉన్నది

.ఎవరికి వ్రాశాడు.ప్రకటన 1:4లో ఆసియాలోని ఏడు సంఘములకు అని ఉన్నది. కానీ అది సంపూర్ణతను చూచించు సంఖ్య.ప్రకటన 1:1 ప్రకారము ఆయన దాసులైన వారికందరికీ వ్రాయబడినది. ప్రకటన 2:7, 17, 29: ప్రకటన 3:6వ,13వ,22వ,లలో ఆత్మ సంఘములతో చెప్పుచున్నమాట చెవిగలవాడు వినును గాక అని ఉన్నది.కనుల దేవుని సంఘములకు ఆత్మీయచెవులు అనగా దేవుని వాక్యమును విని ఆచరించు వారికందరికీ వ్రాయబడినది.

ఎలా వ్రాశాడు. ఆయన తన దూత ద్వారా వర్తమానము పంపి యోహానుకు చూపగా అతడు కన్నులారాచూచి చెవులారా విని ఆత్మవశములో ఉండి వ్రాశాడు. ప్రకటన 1:1,4:1. 5:1., 1:10., 6:1., 10:4., 4:2.,17:3., 21:10 గమనించండి.

ఎప్పుడు వ్రాశాడు.

క్రీ.శ. 78లో నీరో చక్రవర్తి కాలములో వ్రాయబడినది అని కొందరి అభిప్రాయము. కానీ డొమీషియస్ చక్రవర్తి కాలములో వ్రాయబడినదని ఎక్కువ మంది సంఘ పితరులు చెప్పుచున్నారు. క్రీ.శ. 18 నుండి96 లో డొమీషియస్ చక్రవర్తి తనను పూజింపని క్రైస్తవులను భయంకరంగా హింసించాడు. ఆ హింసలకాలములో క్రీ.శ 96 లో ప్రకటన గ్రంథము వ్రాయబడెనని అనేకమంది పండితులు వ్రాశారు. క్రీ.శ 95లో డొమీషియస్ చక్రవర్తి కాలములో యోహాను

రోమా నగరమునక కొనిపోబడి సలసల మరుగుచున్న నూనె కాగులో వేయబడినను ఎలాంటి ప్రమాదము కలుగలేదు. తర్వాత పత్మాసు ద్వీపములోనికి శిక్షగా వెళ్లగొట్టబడ్డాడు. ఈ ద్వీపము ఏజియన్ సముద్రములో ఎఫెసుకు ఆగ్నేయముగా 40 మైళ్ళ దూరములో ఉన్నది. ఇది 10 మైళ్ల పొడవు, 6మైళ్ల వెడల్పు గల పర్వత ద్వీపము. శ్రీలంక ద్వీపము ఎలాగో అలా ఇది కూడా కొంచెం చిన్న ద్వీపము.

ప్రభువు దినమునందు యోహాను ఆత్మవశుడై ఏకాంతముగా నున్న సమయమున ఈ ప్రత్యక్షతను పొందాడు. కనుక యోహాను పత్మాసు ద్వీపమునుండి ప్రకటన గ్రంథమును వ్రాశాడు

యెహెజ్కేలు గ్రంథమునకు ప్రకటన గ్రంథమునకు పోలికలు.

| యెహెజ్కేలు గ్రంథము | ప్రకటన గ్రంథము |
|---|---|
| 1.నాలుగు జీవులు. 1 అధ్యాయము. | 1.నాలుగు జీవులు. 4:1నుండి 8 |
| 2. ధనుస్సు. 1:28. | 2. ధనుస్సు. 4:3 |
| 3. దేవాలయపు కొలతలు. 41:4 | 3. దేవాలయపు కొలతలు. 11:1,2 |
| 4.గ్రంథమును తినుట. 2:9,10., 3:1. | 4. గ్రంథమును తినుట. 10:8,9 |
| 5 గోగు మాగోగు యుద్ధము. 38,39 | 5. 20 |
| 6.జీవజలముల నది. 47 :1-12 | 6. జీవజలముల నది. 22:1 |
| 7.ఇశ్రాయేలీయల తీర్పు. 1-24 అధ్యా. | ........................ |
| 8.అన్యజనాంగముల తీర్పు. 25-32 అధ్యా. | 8. లోకము మీదకు రానైయున్న తీర్పు. 3:10,16 అధ్యాయాలు |
| 9,యెహోవా యుండు పట్టణము. 48,35అధ్యా. | 9,పరిశుద్ధ పట్టణము. 21:10 |
| 10.సాతాను యెక్క పాపము. 28:12-19. | 10.సాతాను శిక్ష. 20:10. |
| 11.నెలనెలకు కాయు వృక్షములు. 47:12. | 11.నెలనెలకు కాయు జీవ వృక్షములు. 22:2. |

దానియేలు. గ్రంథమునకు ప్రకటన గ్రంథమునకు పోలికలు.

| <u>దానియేలు. గ్రంథము</u> | <u>ప్రకటన గ్రంథము</u> |
|---|---|
| 1.ప్రవచన గ్రంథము | 1.ప్రవచన గ్రంథము |

| | |
|---|---|
| 2.పాతనిబంధనలో 27వ పుస్తకము | 2క్రొత్తనిబంధనలో 27వ పుస్తకము |
| 3.పదిదినములు పరీక్షింపబడుట 1 అధ్యా. | 3.పదిదినములు శ్రమ 2:10 |
| 4.నాలుగు రాజ్యములు. 2,7 అధ్యా. | 4.నాలుగు రాజ్యములు. 13:1,2 |
| 5.దేవుని రాజ్యము. 2:44 | 5 క్రీస్తు రాజ్యము. 11:15 |
| 6.ప్రతిమకు మ్రొక్కని వారిని అగ్నిలో వేయుట 3 అ | 6.ప్రతిమకు మ్రొక్కని వారిని శిరశ్చేదము చేయుట. 13:14,15 |
| 7.ప్రతిమకు మ్రొక్కని యూదులు. 3:17,18 | 7.ప్రతిమకు మ్రొక్కని యూదులు. 14:12 |
| 8.ఏడు కాలములు. 4 అధ్యాయము. | 8.ఏడేండ్ల శ్రమలు. 4:19 |
| 9. బబులోను నాశనము. 5 అధ్యాయము. | 9.బబులోనుకూలిపోవుట. 18అధ్యా. |
| 10.దానియేలునుహింసించుటకుపూనుకొనుటహించించుట దేవుడు కాపాడుట 12 | 10. సర్పముఇశ్రాయేలీయులను దేవుడు కాపాడుట 6 అధ్యా. |
| 11.నాలుగు మృగములు. 7 అధ్యాయము. | 11.ఒకే మృగము లో 4 పోలికలు. 13:1,2 |
| 12.క్రూర ముఖము గలవాడు. 8:23 | 12.క్రూర మృగము. 13:19 |
| 13.డెబ్బయి వారములు. 9:24,25. | 13.డెబ్బయి వారములు. 4:18 |
| 14.క్రీస్తు ప్రత్యక్షత. 10:5నుండి 9 | 14.క్రీస్తు ప్రత్యక్షత. 1:9 -20 |
| 15.దేవుని ఎరిగినవారు గొప్ప . కార్యములు చేయుట 11:32. | 15. దేవుని సాక్షులు గొప్ప కార్యములు చేసిరి.. |
| 16.పునరుత్థానములు. 12:1,211:3-13 | 16.పునరుత్థానములు. 20:5,6 |
| 17.గ్రంథము ముద్రింపబడుట. 12:4 5:1నుండి 5, 22:10 | 17.గ్రంథము విప్పబడుట. |
| 18.ప్రకటన గ్రంథమునకు తాళపుచెవి. తాళపుచెవి. | 18.దానియేలు గ్రంథమునకు |

# ప్రకటన గ్రంథంలో తెల్లరాయి - క్రొత్త పేరు ఏమిటి

**ప్రకటన 2:17 సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక, జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును. మరియు అతనికి తెల్లరాయినిత్తును. ఆరాతి మీద చెక్కబడిన యొక క్రొత్త పేరుండును; పొందిన వానికే గాని అదిమరి యెవనికిని తెలియదు.**

అనేకమంది క్రైస్తవ బోధకులు పైవచనాన్ని తప్పుగా అర్థం చేసుకొని తప్పుగానే బోధిస్తున్నారు. సొంతగా ఏదో చెప్తూ ఇది ఆత్మ వలన బయలుపరచబడింది అని అమాయకులైన క్రైస్తవులను మోసం చేస్తున్నారు. బైబిలుకి బైబులే సమాధానాలు చెప్పాలి గాని ఎంతగొప్ప వ్యక్తి చెప్పి నా మనుష్యులు చెప్పే సమాధానాలను అంగీకారయోగ్యము కాదు. తెల్లరాయి అనగానే మెడకు తగిలించుకొనే ఒక విజిటింగ్ కార్డు లాగా వుంటుందని అది తెల్లరాయితో చేయబడుతుందని దానిమీద మరొక క్రొత్త పేరు చెక్కి వుంటుందని అనేకమంది బోధిస్తూ, వున్నారు. బైబిలు యాంత్రో మార్ఫిజం అనగా అలంకార రూపంలో వ్రాయబడి వుంది. వ్రాయబడియున్న సందర్భాన్ని బైబిల్ నుండి సమాధానం ఆశిస్తేనే తప్ప సమాధానం దొరకదు. ఆలోచన చేస్తే ప్రారంభ దినాలలో సృష్టించబడిన పక్షులకు జంతువులకు దేవుడు ఆదాము చేత పేర్లు పెట్టించినట్లు బైబిల్‌లో వ్రాయబడివున్నది.

ఆ తర్వాత కొన్ని స్థలాలకు మనుషుల పేర్లు పెట్టారు. (కీర్తన 49:11, ఆది 4:17, ద్వితీయో 3:14 గమనిచండి) పితరులకు గుర్తుగా కొన్ని పేర్లు పెట్టి పిలిచిన సంఘటనాలు బైబిల్‌లో ఉన్నాయి.

ఆ తర్వాత కాలంలో మనుష్యుల పేర్లు, అలాగే నంబర్లను కూడా పేర్లుగా ఉపయోగించటం జరిగింది. ఎడ్వడ్ హేలీ ఒకతోకచుక్కను కనుక్కొని ఆతోక చుక్కకు తన పేరే పెట్టుకున్నాడు. దాన్నే మనం హేలీ తోకచుక్క అంటున్నాం. ఇటీవల కాలంలో అంతరిక్ష రహస్యాలను పరిశోధిస్తూ వున్న నాసా (చీూూూ) అంతరిక్ష కేంద్రం ఆకాశంలో నవగ్రహాలేకాక 10వ గ్రహం కూడా వున్నది అని కూడా కనుగొన్నది ౕఖదీ 313ౕ అని పేరు పెట్టారు.

బైబిల్‌లో కొన్ని పేర్లు మార్చి పిలవడాన్ని గమనించవచ్చు. అబ్రాము పేరును అబ్రహాముగాను, శారయి పేరును శారాగాను యాకోబు పేరును ఇశ్రాయేలుగాను మార్చి పిలవటం గమనించదగ్గ విషయం. ప్రస్తుత సమాజంలో

అసలు పేరుకంటే ముద్దుపేరుతో పిలుచుకోవటం ఫ్యాషన్ అయిపోయింది.

**2 దినవృ 7:14 నా పేరు పెట్టబడిన నాజనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి వారి దేశమును స్వస్థపరచుదును.**

**యెషయా 4:3 సీయోనులో శేషించిన వానికి, యెరుషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**యెషయా 62:12 పరిశుద్ధ ప్రజలనియు యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టబడును. యెరూషలేమా, ఆశింపతగిన దానవనియు విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరు కలుగును.**

పై మాటల అర్థం ఏమిటో ఆలోచించాలి. దేవుని పేరు పెట్టబడటం అంటే అర్థం ఏమిటో ఆలోచించాలి.పాత నిబంధన గ్రంథంలో యూదా ప్రజలు దేవుని జనాంగంగా పిలువబడ్డారు. అన్యజనులకు దేవుని జనాంగంగా అధికారం లేదు. క్రొత్త నిబంధన గ్రంథంలో అన్యజనాంగం కూడా దేవుని ప్రజలుగా అధికారం అనుగ్రహించబడ్డారు.

**యోహాను 1:12 తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.**

గలతీ పత్రిక యూదులకు వ్రాయబడింది. అందువలన ధర్మ శాస్త్రానికి, విశ్వానికి తేడాను వ్రాస్తూ వున్నాడు. ఈ పత్రికలో పౌలు యూదులను మార్చడానికి ప్రయత్నం చేశాడు. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక అన్యజనులకు వ్రాసింది. అన్యులకు క్రీస్తును గురించి వివరిస్తున్నాడు.

**ఎఫెసీ 2:11-20 కాబట్టి మునుపు శరీర విషయములో అన్యజనులైయుండి, శరీరమందు చేతితో చేయబడిన సున్నతిగలవారు అనబడిన వారిచేత సున్నతి** లేనివారనబడిన మీరు ఆకాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులు కాక, పరదేశులును, వాగ్ధాన నిబంధనలు లేని పరజనులను

నిరీక్షణ లేనివారును, లోకమందు దేవుడు లేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి. అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తురక్తమువలన సమీపస్థులై యున్నారు. ఆయన మన సమాధానమైయుండి మీకును, మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈఇద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి తన సిలువవలన ఆద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధాన పరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము, కాబట్టి మీరిక మీదట పరజనులును, పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునైయున్నారు. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తులులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు.

**(16వ వచనం) గమనిస్తే సిలువవలన, ధర్మశాస్త్రము వలన వచ్చిన ద్వేషమును సంహరించి దాని ద్వారా వీరిద్దరిని అనగా యూదులను, అన్యజనులను ఏక శరీరంగా చేసి తన యందు నూతన పురుషుడిగా సృష్టించాడని పౌలు బోధిస్తున్నాడు. ఆ నూతన పురుషుడే ప్రపంచ మేధావుల, జ్ఞానుల ఆలోచనలకు అందని నూతన పురుషుడు క్రైస్తవుడు.**

**అపొ.కా 11:26 వారు కలిసియొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.**

**1 పేతురు 4:16 ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గు పడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను.**

<u>తెల్లరాయి</u>

ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని బైబిల్‌లో యేసుని గూర్చి వ్రాయబడియున్నది. అంటే యేసు గొర్రెపిల్ల కాదు. గొర్రెవంటి స్వభావం కలిగిన వాడు అని అర్థం. అపవాదిని ఘటసర్పం అని బైబిల్ వర్ణిస్తుంది. అంటే నిజంగా అపవాది ఘటసర్పం కాదు. అటువంటి తంత్రాలు కలిగిన వాడని అర్థం. అలాగే తెలుపు అనేది పరిశుద్ధతకు గుర్తు.

**లేవీ 11:44 నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేల మీద ప్రాకు జీవరాసులలో దేనివలన మిమ్మును మీరు అపవిత్రపరచుకొనకూడదు.**

అది పొందిన వారికి తెలుస్తుంది. రక్షణపొందిన వ్యక్తికి తన రక్షణ వున్నదో లేదో తాను పరిశుద్ధంగా జీవిస్తున్నాడో లేదో మనస్సాక్షి సాక్ష్యం ఇస్తూనే వుంటుంది. కాబట్టి తాను దేవునికి నమ్మకంగా బ్రతుకుతున్నాడో లేదో ఆవ్యక్తికే వ్యక్తిగతంగా తెలుస్తుంది. బైబిలు పట్టుకొని మందిరానికి వచ్చినంత మాత్రాన క్రైస్తవుడు కాలేడు. క్రైస్తవ్యం అనేది ఆచారం కాదు. ఆచరణీయం. దేవుని కోసం బ్రతికే వాళ్ళే క్రైస్తవులు.

**లేవీ 20:26 యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నా వారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని.**

**కీర్తనలు 99:3 భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు. యెహోవా పరిశుద్ధుడు.**

క్రైస్తవుడు పరిశుద్ధుడు

**యెషయా 4:3 సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**1 కొరింథి 1:2కొరింథులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధ పరచబడినవారై పరి శుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు, నామమున ప్రతిస్థలములో ప్రార్థించు వారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది.**

తెల్లరాయి అంటే పరిశుద్ధ జీవితం క్రొత్త పేరు కంటే క్రైస్తవుడు. తెల్లరాయి మీద అనగా పరిశుద్ధ జీవితం మీద పాపము అనే మురికి పడకుండా చూచుకోవాలి.

**ఎఫెసీ 4:2 కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మకలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధకలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు.**

# ఎఫెసు సంఘము

**ప్రకటన 2:1ఎఫెసులో నున్న సంఘపు దూతకు ఇలాగువ్రాయుము.ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని ఏడు ద్వీప స్థంభముల మద్య సంచరించు వాడు చెప్పు సంగతులు ఏమనగా........**

<u>దూత అంటే ఎవరు?</u>

దేవ దూతలు అనే పదము పలు సందర్భాలలో రకరకాలుగా వ్రాయడం జరిగినది. యోబు గ్రంథము 1:6 లో దేవదూతలు అంటే దేవుని కుమారులు అని వివరించబడినది. నాలుగు సువార్తలలో దేవదూతలు అంటే దేవుని యొద్దనుండి పంపబడిన వార్తాహరులుగా పోల్చబడినది. గబ్రియేలు ఇలా దేవుని యొద్దనుండి పంపబడిన దేవదూత. పాత నిబంధనలో త్రిత్వములోని రెండవ వ్యక్తి దూత గా అనేక సంధర్భాలలో కనిపించాడు. అయితే ఇక్కడ వ్రాయబడిన దూత అనే పదము దేవదూతలకు చెందినది కాదు. ప్రకటన గ్రంధములో దూత అంటే సేవకుడు.

**ఫిలిప్పి. 2:25. నా సహోదరుడు, జత పని వాడును, నా తోటి యోధుడును మీ దూత యూయైనఎపాఫ్రదితును మీ యొద్దకు పంపుచున్నాను.**

**2 కొరింథి. 8:23. తీతు ఎవడని ఎవరైనా అడిగిన ఎడల అతడు నాపాలివాడును, మీ విషయములో నా జతపనివాడునై యున్నాడనియూ, మన సహోదరులు ఎవరని అడిగిన ఎడలవారు సంఘమునకు దూతలును క్రీస్తు మహిమయూనై యున్నారని నేను చెప్పుచున్నాను.**

## <u>ఏడు నక్షత్రములు</u>

అనగా ఏడు సంఘములకు దూతలు .ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని ఇక్కడ పట్టుకొని అనే పదమునకు గ్రీకు భాషలో క్రటైన్ అనే పదము వ్రాశారు.

అనగా అరచేతిలో ఇమిడ్చి పట్టుకొనుట. ఇక్కడ రెండు అర్థాలు కనిపిస్తున్నాయి.

**1. సంఘము పూర్తిగా క్రీస్తు స్వాధీనంలో ఉండడము**

**యోహాను. 10:28. నేను వాటికి నిత్యజీవమునిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికినీ నశింపవు ఎవడునూ వాటిని నాచేతిలోనుండి అపహరింపడు.**

**2. ఏడు అంటే ఏడు సంఘములు అని కాదు. సంపూర్ణ సంఖ్య**

**ప్రకటన 2:2. నీ క్రియలను నీ కష్టమును, నీ సహనమును నేను ఎరుగుదును. నీవు దుష్టులను సహింపలేవనియూ అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివి.**

**1 సమూయేలు2:3. యెహోవా అనంత జ్ఞానియగు దేవుడు ఆయనే క్రియలను పరీక్షించు వాడు.**

**ఎఫెసి. 2:10 మరియూ వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసు నందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము 1తిమోతి. 6:19 గమనించండి.**

**ప్రకటన 2:2 అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్దీకులని నీవు కనుగొంటివి.**

అపోస్తలులు అంటే ఆది సంఘస్థాపకులు క్రీస్తుచేత నియమించబడినవారు. ఈ రోజున ప్రతి ఒక్కడు నేనే అపోస్తలుడిని అని ప్రకటించుకుంటున్నాడు. క్రొత్త నిబంధనలో ప్రవక్తలు లేరు, అపోస్తలులు లేరు. ఈ కాలంలో సేవకులు అని పిలువబడుచున్నారు. అపోస్తలులు అని చెప్పుకునేవారు రెండు లక్షణములు కలిగి యుండాలి అని బైబిల్ తెలియజేస్తుంది.

**1. యేసుక్రీస్తు ని చూచి ఉండాలి.**

**అపో.కా. 1: 21,22. యోహాను బాప్తీస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్దనుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయూ మనతో కలిసియున్న వీరిలో ఒకడు మనతో కూడా ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుట** అవశ్యమని చెప్పెను.

23 వచనమును గమనించండి.

**2. అపోస్తలుల చిహ్నములు కలిగియుండాలి.**

**2 కొరింథి. 12:12. సూచక క్రియలను అద్భుతములను మహత్కార్యములను చేయుట వలన అపోస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనపరచబడెను.**

మరి ఇప్పుడు అపోస్తలులు పై లక్షణాలు కలిగి యున్నారా? ఎప్పుడో సూచక క్రియలు చేశాము అంటారు. ఇప్పుడు చెయ్యమంటే చెయ్యలేరు. కొంతమందిని అమాయకులను వంతలు పాడించుకుంటూ దేవుని జనాంగాన్ని నాశనం చేస్తున్నారు. ఈ రకమైన మోసగాళ్లు ఇప్పుడే కాదు ఆనాడు ఉన్నారు. ఎఫెసు సంఘము ఈ మోసగాళ్లను కనిపెట్టి ఉన్నది. అందుకే దేవుడు మెచ్చుకుంటున్నాడు.

**ప్రకటన 2:2 అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివి.**

**ఆధునిక క్రైస్తవుల విధి.**

**యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలులోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**2 కొరింథి 11: 13-15. ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**1 తిమోతి 4:1, 2. అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.**

**యాకోబు 3:15. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

**యోహాను 16:2. వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదరు; మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొనుకాలము వచ్చుచున్నది.**

**ప్రకటన.2:4. నీకుండిన ప్రేమను వదిలితివి.**

ఎఫెసు ప్రేమ కలిగిన సంఘము. ప్రేమ అంటే రక రకాలుగా పదములు ఉ పయోగించబడ్డాయి. గ్రీకు భాషలో ఏరేస్ అంటే ప్రేమ . ఐతే ఇది పవిత్రమైనది కాదు. ఇద్దరు యవ్వనస్తుల మధ్య ఉండే ఆకర్షణ అని ఆర్థము. అలాగే మరొక గ్రీకు పదము ఫిలియో. అంటే ప్రేమ అనే అర్థము వస్తుంది. ఇది కూడా పవిత్రమైన ప్రేమ కాదు. ఇద్దరు అధికారుల మధ్య ఉండే ప్రేమ. ఇది కూడా తాత్కాలికమైనదే. ఆగాపే అనే పదము దేవుని ప్రేమ అని పవిత్రమైన ప్రేమ అని వ్రాయబడినది. ఇది బలమైన ప్రేమ, మార్పులేని ప్రేమ, శాశ్వతమైన ప్రేమ.నిష్కపటమైనది.

**పరమగీతము.8:6. ప్రేమ మరణమంత బలమైనది.**

**రోమా 12:9. నీ ప్రేమ నిష్కపటమైనదిగా ఉండవలెను.**

**రోమా 13:10. ప్రేమ కలిగియుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటే.**

**1 కొరింథి.8:1. ప్రేమ క్షేమాభివృద్ధిని కలుగ జేస్తుంది.**

**1యోహాను.4:7. ప్రేమించు ప్రతివాడు దేవుని మూలముగా పుట్టిన వాడు.**

**ప్రకటన 2:5 నీవే ఏ స్థితిలోనుండి పడితివో జ్ఞాపకము చేసుకొనుము**

తప్పిపోయిన కుమారుడు దూరదేశములో తన తండ్రి ఇంటిని జ్ఞాపకముచేసుకున్నాడు. మొదట పడిన స్థితిని జ్ఞాపకము చేసుకొనవలెను. ఎఫెసు సంఘమా నీ అపజయమును, నా ప్రేమను జ్ఞాపకము చేసుకో అనిప్రభువు కోరుచున్నాడు.ప్రకటన 2:5 మారు మనస్సు పొందుము. మారుమనస్సు పొందిన వ్యక్తి దేవుని సొత్తు అతనిలో నాలుగు మార్పులు ఖచ్చితంగా కనిపించాలి.

**1.లోకం విషయంలో...........యాకోబు. 4:4.**

**2.శరీరము విషయములో............రోమా. 8:6,7.**

**3. ధనము విషయములో.........ధనంతుడు దేవుని రాజ్యంలో ప్రవేశించడు.**

**4.నేను అనే స్వభావము విషయములో.......... ఇది సాతాను స్వభావము.**

<u>మొదటి క్రియలను చేయుము.</u>

మారు మనస్సు పొందిన తర్వాత ప్రభువు కృప పై ఆధారపడి మారుమనస్సుకు తగిన ఫలములు ఫలించాలి. మొదటిఒ క్రియలు అనగా మొదటి ప్రేమాను రాగాలు, ఉల్లాస ఉత్సాహములు దేవుని ఎడల కలిగి లోకమాలిన్యము అంటకుండా జీవించాలి. అబ్రహాము విశ్వాసంతో దేవుని స్వరమును విని తన వారిని విడిచి వచ్చాడు అయానా కరువు రాగా ఐగుప్తుకి వెళ్లాడు ,ఐనా తన అవిధేయతను గుర్తించి మమ్రే వద్దకు వచ్చి బలిపీఠము కట్టి గుడారము వేశాడు. అలాగే ఎఫెసు సంఘమును ప్రభువు తన వద్దకు రమ్మంటున్నాడు.

***<u>వాగ్దానము.</u>***

**ప్రకటన2:7, 21:7 ఇక్కడ జయించువానికిచ్చు వాగ్దానము ఉన్నది. జయించువాడు, జయింపబడువాడు. అను రెండురకములు ఉన్నారు. జయించు వారికి రెండు వాగ్దానములు ఉన్నవి.**

**1.జీవ వృక్ష ఫలములను భుజించుట 2, పరదైసులో ఉండుట.**

లోకమునుజయించిన విజయము మన విశ్వాసమే ఇది క్రీస్తు ద్వారా జరిగినది. 1యోహాను 5:4, రోమా 8:37,1కొరింథి.15:5,7 గమనించండి

మొదటి ఆదాము పాపములో పడి శాపగ్రస్తుడు అయ్యాడు. ఆది. 3:22నుండి 24 వరకు. కానీ కడపటి ఆదాము వలన శరీరము , ఆత్మ అక్షయతను ,అమరత్వమును పొంది రక్షణలను పొందాయి. 2తిమోతి.1:1012. క్రొత్త నిబంధన యందు పరదైసు అనునది పారసీక పదము. దీనికి వనము అని అర్థము. పోగొట్టబడిన వనము వంటి సౌందర్యముగల పరదైసు మన ప్రభవుచేత సంపాదించబడినది.ఎఫెసులోని జయించిన వారికిచ్చిన వాగ్దానము మనకు కూడా ఉన్నది. మనము పరదైసులో ఉంటాము.

**<u>పిలుపు.</u>**

**ప్రకటన 2:11 చెవి గల వాడు వినునుగాక.**

ఇది గంభీరమైన పిలుపు సంఘములతో అను మాటలు బహువచనముతో ఉన్నది. ఇది ఎఫెసు సంఘమునకు మాత్రమే కాక మనకునూ,రాబోవు తరముల వారికినీ

చెందుతుంది. 2:5లో నీవు మారు మనస్సు పొందని ఎడల నేను నీయొద్దకు వచ్చి దీప స్థంభమును తీసివేతును ప్రేమ చల్లారినందున ఈ సంఘములో దీప స్థంభము తీసివేయబడినది. నేడు ఈ పట్టణము నాశనమై రెండు మైళ్ల దూరమున తిరిగి కట్టబడినది. ఇక్కడ ప్రస్తుతము కొన్ని సిదిలాలు , గుడిసెలు మాత్రమే యున్నాయి. సంఘము లేదు. దీప స్థంభము తీసివేయుటను బట్టి కాబోటు దీనికి ఈ స్థితి సంభవించినది.. మరి మన స్థితి?????????????????????

## స్ముర్న సంఘము.

స్ముర్న అనగా గోళము అని అర్థము. చిన్న ఆసియాలో రెండవ పట్టణము ,అందమైనది. ఆసియా యొక్కఆభరణము,మకుటము, పుష్పరాజము అను పేర్లు కలిగియున్నది. దీని వీదులు చాలావిశాలమైనవి,సారవంతమైన హెర్మస్ లోయ పైన ఉన్నది, ఇది పెద్ద వ్యాపారకేంద్రము. నేటికీ స్ముర్న అభివృద్ధి చెందిన పట్టణముగా ఉన్నది. ప్రస్తుతము 2,50,000 పైగా ప్రజలు నివశిస్తున్నారు. ఇక్కడ యూదులు ఎక్కువగా నివశించారు, కాబట్టి రెండు లక్షల క్రైస్తవులకు శ్రమను కలిగించారు. పోలికార్ప్ అనే ఆనాటి బిషప్ ను హతమార్చారు. ఆసియాలో, రోమా సంస్థానంలో ఏగియస్ నదీ తీరంలో ఉన్నది. టర్కీలోని ఇజ్మీర్ గా దీనిని ప్రస్తుతం పిలుస్తున్నారు. క్రీ.పూ. 600. పూర్వం ఒక రాజుచే స్ముర్న ద్వంసం చేయబడినది, 400 సం,లు పతనావస్థలో ఉన్నది. క్రీ.పూ. 200లో స్ముర్న తిరిగి నిర్మించబడినది. ఎఫెసుకు 40 మైళ్ల దూరంలో ఉత్తరంన ఉన్నది. ఇది ఆనాటి మంచి ఓడరేవుపట్టణము.

**సంఘ స్థాపన:**

ఎప్పుడు జరిగినదో చారిత్రక ఆధారాలు లేవు. అపో.కా. 19:10 ప్రకారం ఆసియాలో ఉన్నవారితో స్ముర్న వారు కూడా వాక్యం విని ఉండాలి. ఆ కాలంలో సగంమంది క్రైస్తవులు ఉన్నారు.

**స్ముర్ణ సంఘము నకు మెప్పు**

**ప్రకటన. 2:9. నీ శ్రమను నీ దరిద్రతను నేను ఎరుగుదును.**

ప్రకటన. 2:9.స్ముర్న సంఘం ప్రారంభ దినాలలో పడిన శ్రమలు దేవుడు మరచి పోలేదు. ఆది సంఘం పడిన శ్రమలు వర్ణనాతీతం. దేవుని కోసం పడిన శ్రమలను

మరచిపోవడానికి దేవుడు అన్యాయస్తుడు కాదు.

**కీర్తన.139:2,4. నేను కూర్చుండుట లేచుట నీకు తెలియును, నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనసు గ్రహించుచున్నావు.యెహోవా మాట నా నాలుకకు రాక మునుపే అది నీకు తెలిసేయున్నది.**

**1 థెస్సలోనిక 3:4.అట్టి శ్రమలను మనము అనుభవించుటకు నియమించబడినవారమని మీరెరుగరా?**

**అపో.కా.14:22. అనేక శ్రమలు అనుభవించి దేవుని రాజ్యములో అడుగుపెట్టాలి.**

<u>శ్రమలు</u>

ఆనాడు స్ముర్నలో క్రైస్తవులు భరించరాని శ్రమలు అనుభవించారు. దేవుని అంగీకరించినందువలననే శ్రమలు అనుభవించాల్సివచ్చిందని కొందరు భావించారు. కొందరు మరణమునకు సైతము తెగించారు. దేవుని కోసం నిలువబడ్డారు.సంఘ పెద్ద అయిన పోలీకార్పను రాజును పూజించమని ,యేసుని దూషించాలని బలవంతం చేశారు.పోలీకార్పని చెట్టుకి కట్టేసి, చుట్టూ కట్టెలు పేర్చి నిప్పుపెట్టి చంపేశారు. ఆత్మ నియమమును ఎరిగిన దేవుని ప్రజలు శరీరమునకు విలువ ఇవ్వలేదు. ఇలా చాలా మందిని దారుణంగా ఆనాదు చంపేశారు.

దరిద్రత.

**హెబ్రీ. 10:34. ఎలాగనగా మీరు ఖైదులోనున్నవారిని కరుణించి మీకు మరి శ్రేష్ఠమయినదియూ,స్థిరమైనదియూనైన స్వాస్థ్యమున్నది అని ఎరిగి మీ ఆస్తి కోల్పోవుటకు సంతోషముతో ఒప్పుకుంటిరి.**

**హెబ్రీ.11:24. మోషే పెద్దవాడైనపుడు విశ్వాసమును బట్టి ఐగుప్తు ధనము కంటే క్రీస్తు నిమిత్తమైన నింద గొప్ప భాగ్యమని ఎంచుకొని అల్పకాల పాపభోగములు అనుభవించుటకంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు.**

**యాకోబు.2:5. ఈ లోక విషయములో దరిద్రులైన వారిని విశ్వాసమందుభాగ్యవంతులుగాను,తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానం చేసిన**

రాజ్యమునకు వారసులు గాను ఉండుటకుదేవుడుఏర్పరచుకొనలేదా?

భూ సంభంద దారిద్ర్యానికి కారణాలు.

1.సోమరితనము.

సామెతలు. 6:10ఇంకొంచెం నిద్రించెదననికొంచెం కునికెదనని, కొంచెసేపు చేతులు ముడుచుకొని పరుండెదనని నీవనుకొనుచున్నావు అందుచేత దోపిడిగాడు వచ్చినట్టు దారిద్ర్యము నీయొద్దకు వచ్చును.

సామెతలు. 10:4. బద్ధకముగా పనిచేయువాడు దరిద్రుడగును.

2.సుఖభోగములు కోరుకోవడం.

సామెతలు.21:17. సుఖభోగములయందు వాంఛగావానికి లేమి కలుగును.

23:21. త్రాగుబోతులు, తిండిబోతులు దరిద్రులగుదురు.

3.చెడుస్నేహము.

సామెతలు 28:19.వ్యర్థమైన వాటిని అనుసరించువానికి కలుగుపేదరికము అంతా ఇంత కాదు. వ్యర్థమైనవి అనగా. జూదము,లాటరీలు, గుఱ్ఱపు రేసులు, షేర్లు వంటివి.

4. ఇచ్చేగుణము లేకపోవడం.

సామెతలు. 11:24. వెదజల్లి అభివృద్ధి పొందినవారు కలరు. తగిన దానికన్నా తక్కువ ఇచ్చి లేమికి వచ్చువారు కలరు.

ప్రకటన 2:9 నీ దరిద్రతను నేను ఎరుగుదును నీవు ధనవంతుడవే.

మత్తయి 6:20. పరలోకమందు ధనమును కూర్చుకొనుడి.పరలోక ఐశ్వర్యములు. వాగ్దానం చేయబడినవి.

సామెతలు.8:18 ఐశ్వర్య ఘనతలు స్థిరమైన కలిమియు.....నాయొద్ద ఉన్నవి.

సామెతలు 10:22. యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమునిచ్చును.

యాకోబు. 2:5 ఈ లోక విషయములో దరిద్రులైన వారిని విశ్వాసమందుభాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానం చేసిన రాజ్యమునకు వారసులు గాను ఉండుటకు దేవుడు ఏర్పరచుకొనలేదా?

ఆత్మీయ పెట్టుబడి.

**లూకా.12:33. మీకు కలిగిన వాటిని అమ్మి వాటిని ధర్మము చేయుడి. పరలోకమునందు అక్షయమైన ధనమును సంపాదించుకొనుడి.**

<u>పౌలు స్పందన.</u>

**ఫిలిప్పి 3:8.యేసుక్రీస్తు నిమిత్తము సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను.**

**1తిమోతి. 6:18. రాబోవు కాలమునకు మంచిపునాది తమకొరకు వేచుకొనుచు మేలుచేయువారును, సత్క్రియ అను ధనము గలవారును........తమ ధనములో ఇతరులకు పాలిచ్చు వారైయండాలి.**

**ప్రకటన 2:9...........యూదులు కాక సాతాను సమాజపు వారి చేత నీకు కలుగు దోషమును నేను ఎరుగుదును.**

ఎఫెసు సంఘము దొంగ అపొస్తలులను కనిపెట్టి వారికి బుద్ధి చెప్పిన సంఘము. స్ముర్న సంఘము అబద్దపు యూదులను కనిపెట్టిన సంఘం అని దేవుడు మెచ్చుకుంటున్నాడు.

<u>నిజమైన యూదులు ఎవరు?</u>

**రోమా 2:28. బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాదు.శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు. అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు.**

పదిదినములు శ్రమ. స్ముర్న సంఘము. శ్రమ, ధరిద్రత, హింస అనే ముక్కోణములో విశ్వాసులు నలిగిపోయారు. డొమీషియస్ పది సంవత్సరములు క్రైస్తవులను ఊచకోత కోయించాడు. క్రీ. శ. 64నుండి 310 మద్య కాలములో సంఘము భయంకరమైన శ్రమలకు గురి చేయబడినది. పౌలుకి యూదుల వలన ఎన్నో శ్రమలు కలిగాయి.అపో.కా. 13,14 అధ్యాయములు గమనించండి. యూదులలోనుండి క్రైస్తవులు అయినవారు ధర్మ శాస్త్రమును అనుసరించాలి అనే శ్రమ.

**ప్రకటన 2:10. మీరు శోధించబడునట్టు అపవాది మిమ్ములను కొందరిని చెరలో వేయబోవుచున్నాడు. ప్రాణాపాయము వచ్చినను నమ్మకముగా ఉ ఒడుము నేను నీకు జీవకిరీటము ఇచ్చెదను.**

అపవాది దేవుని పిల్లల ఎదుగుదలను ఓర్చుకోలేడు. యోబుని శోధించడానికి దేవుని అనుమతి అడిగాడు. దావీదుని శోధించాడు. దేవుని భక్తులను అనేకమందిని

దేవుని అనుమతితో శోధించాడు. దేవుడు తన పిల్లల ఆత్మబలమును ఋజువుచేయుటకు అనుమతి ఇస్తాడు. కానీ ప్రాణము మీద అధికారము ఇవ్వడు. దేవుడు ఇచ్చిన రక్షణ ఉచితమే బహుమతికోసం పోరాడాలి. ఈ పోరాటములో అపవాది అడ్డు వస్తాడు. అలాగే దేవుడూ సహాయం చేస్తాడు. గెలుపు మన మీదే ఆధారపడి ఉంటుంది. మానవ జీవితమే ఒక పోరాటము. ఐతే ఆత్మీయపోరాటము పోరాడిన వారికే దేవుని దగ్గర బహుమతులు ఉంటాయి.

<u>బహుమానములు.</u>

**కిరీటము. అక్షయ కిరీటము. 1కొరింథి. 9:25.**

**మహిమ కిరీటము. 1పేతురు. 5:3,4.**

**నీతి కిరీటము. 2తిమోతి. 4:8.**

**జీవకిరీటము. ప్రకటన 2:11.**

**ఆనందాతిశయకిరీటము. 1 థెస్సలోనిక. 2:19**

**కిరీటము రెండు రకములు.**

**1. గ్రీకు భాషలో డయాడేన్ అనగా రాజులు ధరించుకొను కీరీటము.**

**2.గ్రీకు భాషలో స్టేఫినస్ అనగా పందెంలో గెలుపోందినవారు ధరించుకునే కిరీటము. హతసాక్షులు, లోకమును జయించినవారు ధరించుకునేది ఈకిరీటమునే.**

# ప్రకటనగ్రంథము   పెర్గము సంఘము

**ప్రకటన 2:12 -17. పెర్గములోనున్న సంఘపు దూతకు ఇలాగు వ్రాయుము. వాడియైన రెండంచుల ఖడ్గముగలవాడు చెప్పు సంగతులేమనగా.............సాతాను సింహాసనమున్న స్థలములో నీవు కాపురమున్నావని.............**

పెర్గము అనగా దుర్గము. గోపురము. చిన్న ఆసియా పడమటి బాగమున సముద్రమునకు 20 మైళ్ల దూరమున పెర్గము ఉన్నది. చారిత్రాత్మకంగా ప్రసిద్ధి చెందిన పట్టణము. ఆసియాలో దీనిని మించిన పట్టణము లేదు.క్రీ.పూ. 282నుండి 133 వరకు సెల్యూనెడ్ రాజుల రాజ్యమునకు ఇది ముఖ్యపట్టణము. క్రీ.పూ. 133లో మూడవ అత్తాలస్ రాజ్యములన్నింటిని రోమీయుల వశము చేయగా రోమా పరగణములకు మఖ్య పట్టణముగా మారినది. ఇలా 400 సంవత్సరములు ముఖ్యపట్టణముగా ఉన్నది. సైకస్ నదీలోయలో శంఖు వంటి ఆకారము గల పెద్ద కొండపై ఈ పట్టణము కట్టపడినది.దీనిపై నుండి 15 మైళ్ల వరకు చూడగలము. పెర్గము వ్యాపారమందు ఎఫెసు ,స్మూర్ణ లను మించకున్ననూ, సంస్కృతి యందు మాత్రము చాలా అభివృద్ధి చెందినది. పేరు గాంచిన గ్రంథాలయము ఇక్కడ ఉన్నది. సాతాను సింహాసనమున్న స్థలములో కాపురమున్నది పెర్గము. ఇది మూడు రకాల ఆరాధనలకు కేంద్రమైనది.

**1.యస్క్లీపియన్ దేవతారాధన. ఈ దేవత స్నేహితుడు సర్పము. దీనికి దేవుని పిల్లలు సాతాను అని పేరు పెట్టారు.**

**2,రోమా చక్రవర్తి యైన కైసరు ఆరాధన**

**3.బాబేలు దేవాలయపు ఆరాధన. కోరేషు ద్వారా పారసీకమునకు , అక్కడనుండి పెర్గమునకు తరలింపబడినది. బాబేలు పట్టణము నిమ్రోదుచేత నిర్మింపబడినది. ఆది. 10:10, ఇతడు యెహోవా యెదుట పరాక్రమము గల వేటగాడు. ఆది. 10:9. నిమ్రోదు అనుచరుల వలననే విగ్రహారాధన విస్తరించినదని చరిత్ర చెపుతుంది.**

<u>సంఘ స్థాపన.</u>

ఇక్కడ సంఘ  స్థాపన ఎలా జరిగిందో వివరముగా తెలియదు.బైబిల్ లో పెర్గము అనునది ప్రకటన 1:11,2:12నుండి 17 లో తప్ప మరి ఎక్కడను కనిపించదు. ఎఫెసులో పౌలు ఉజ్జీవకరముగా సువార్త ప్రకటించాడు. అపో.కా. 19 అధ్యాయం గమనించండి. అప్పుడే ఆ పరిసర పట్టణములలో సువార్త వ్యాపించి ఉండవచ్చు అలా సువార్త పెర్గమును చేరిఉంటుంది. ఏదిఏమైనా అక్కడ సంఘము ఉన్నట్టు అది ఏడు సంఘములలో ఒకటై నట్లు దేవుని గ్రంథములో వ్రాయబడియున్నది.

**ప్రకటన 2:12. వాడియైన రెండంచులు కలిగిన ఖడ్గము కలిగిన వాడు.**

**ప్రకటన 1:16.ఆయన నోట నుండి రెండంచులు కలిగిన వాడియైన ఖడ్గము ఒకటి బయలు వెళ్లెను.**

ఖడ్గము అంటే అక్షరార్థము కాదు గానీ దేవుని వాక్యము అలంకారముగా చెప్పబడినది.బైబిల్ అలంకార రూపములో వ్రాయబడినది. యేసు ని దేవుని గొఱ్ఱెపిల్ల అని పిలిచాడు బాప్తీస్మమిచ్చు యోహాను. అలాగని యేసు గొఱ్ఱెపిల్ల కాదు అటువంటి స్వభావము గల వాడు అని అర్థము. అలాగే సాతాను ఘట సర్పముతో పోల్చబడ్డాడు. అటువంటి స్వభామునును ఆ పోలిక చూపిస్తుంది. అలాగే ఖడ్గము అంటూ ఖండించునది. దేవుని వాక్యము పాపమును ఖండిస్తుంది.

**హెబ్రీ.4:12. దేవుని వాక్యము సజీవమై,బలము గలదై రెండంచులు కలిగిన ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి..**

**ప్రకటన 1:16.లోఖడ్గము నోటనుండి వచ్చింది. దేవుని నోటననుండి వచ్చు ఆయన వాక్కు అని అర్థము చేసుకొనవలెను. దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి దేవుని వాక్య సపోర్టు మాత్రమే తీసుకోవాలి. అంతేగానీ ఇష్టం వచ్చినట్టు వ్యాఖ్యానాలు చేయకూడదు.**

<u>మెప్పు</u>

**ప్రకటన 2:13. సాతాను సింహాసనమున్న స్థలములో నీవు కాపురమున్నావని**

సాతాను సింహాసనము ఉన్న ఈ స్థలములో క్రైస్తవులు చాలా శ్రమలను అనుభవించారు. అంతిప అను వ్యక్తిని దారుణంగా చంపేశారు. రాజును పూజించనందుకు అంతిపను ఇత్తడి ఎద్దును చేయించి దాని మధ్యలో అంతిపను ఉంచి రోస్టుచేసి చంపేశారు.

కాబట్టే దేవుడు అంతిపను మరచిపోలేదు. కాన్:స్టంటైన్ రోమా సామ్రాజ్యాన్ని పాలిస్తున్నాడు. అతనికి సర్వలోకానికి రాజు కావాలని కోరిక. క్రీ.శ.312లో అక్టోబర్ 27 తేదీన. మార్కడైస్ అనే రాజుతో యుద్దానికి వెళ్లి అపజయం పొందాడు. విచారంతో ఉన్న అతనికి ఒక కల వచ్చింది. ఒక సిలువ, సిలువ క్రింద పెద్ద జండా పట్టుకొని యుద్దానికి వెళితే జయం కలుగుతుంది అని. ఐతే ఆస్థాన శకునగాళ్లు, మంత్రికులు అది అపశకునం అని చెప్పారు. అదే దర్శనం మళ్లీ వచ్చింది. కాన్స్టంటైన్ యుద్దానికి వెళ్లి విజయం సాధించాడు. క్రైస్తవుడిగా మారాడు. స్ముర్న లోకాన్ని శత్రువుగా బావిస్తే, పెర్గము లోకంతో స్నేహం చేసి చెడిపోయింది. రాజును రాజ్యాని సాతానుడు గుప్పెట్లో పెట్లుకున్నాడు.

<u>**తప్పుడు బోధలు.**</u>

ఆరియస్ అనువాడు ఆనాడు సంఘంలో తప్పుడు బోధలను తీసుకొని వచ్చాడు.యేసు దేవుడు కాదు అనే తప్పుడు సిద్దాంతాన్ని ప్రచారం చేయసాగాడు. నైస్ సభలో కాన్స్టంటైన్ మోడరేటర్:గా వ్యవహరించాడు. ఆరియన్ సిద్దాంతాన్ని కొట్టిపారవేశాడు. ఆనాటి ఆరియన్ సిద్దాంతమే నేటి యెహోవాసాక్షుల సిద్దాంతం.ప్రీష్టులు, రెవరెండ్స్, ఈ సంఘమే ప్రారంభించినది. ప్రత్యేక దుస్తులు,ఆచారాలు సంఘంలో ప్రవేశించాయి.బిషప్పుకూడా చక్రవర్తి ప్రక్కన కూర్చునేవాడు. చక్రవర్తి చర్చికి అధిపతిగా ప్రకటించుకున్నాడు.ఆ దినములలో ఆకాశరాణి కూతురు రోగి కాగా దేవుడు స్వస్థపరిచాడు. అతని జన్మదినమే డిశంబరు 25. క్రిస్మస్‌గా ఆచరిస్తున్నారు. 300 సంవత్సరాల క్రితము సంఘాలలో క్రిస్మస్: ఆరాధన లేదు. ఆ తర్వాత అతేనియస్ బిషప్పు అయ్యాడు. కాన్స్టంటైన్ ఆరియన్ అనే దొంగ బోధకుడిని సంఘంలో చేర్చుకొన వలసినదిగా ఆదేశించాడు. అతేనియస్ ప్రార్థన చేస్తుండగా తెల్లవారేసరికి ఆరేనియస్ అనే దొంగబోధకుడు చనిపోయాడు.

<u>**తప్పు**</u>

**ప్రకటన 2:14. నీమీద కొన్ని తప్పులు మోపవలసియున్నది.**

**విగ్రహములకు బలి ఇచ్చిన వాటిని తినుట.**

**1కొరింథి.10:20. అన్యజనులు అర్పించు బలులు దేవునికి కాదు దెయ్యములకే.**

<u>**బిలాము బోధ.**</u> సంఖ్యా **31:16**

నికోలాయితుల బోధ. అపో.కా. 6:5లో ఏడుగురు శిష్యులలో నికోలస్ ఒకడు.తప్పుడు బోధలకు అలవాటు పడ్డాడు. ఇతని వలన తప్పుడు బోధలు సంఘములో ప్రవేశించాయి.

**ప్రకటన 2:16.మారుమనస్సుపొందుము.**

స్ముర్న , ఫిలదెల్ఫియాలను తప్ప మిగతా సంఘములను హెచ్చరిస్తున్నాడు. ఎక్కపాపం ఉన్నదో

**ప్రకటన 2:17సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక, జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును. మరియు అతనికి తెల్లరాయినిత్తును. ఆరాతి మీద చెక్కబడిన యొక క్రొత్త పేరుండును; పొందిన వానికే గాని అదిమరి యెవనికిని తెలియదు.**

అనేకమంది క్రైస్తవ బోధకులు పైవచనాన్ని తప్పుగా అర్థం చేసుకొని తప్పుగానే బోధిస్తున్నారు. సొంతగా ఏదో చెప్తూ ఇది ఆత్మ వలన బయలుపరచబడింది అని అమాయకులైన క్రైస్తవులను మోసం చేస్తున్నారు. బైబిలుకి బైబులే సమాధానాలు చెప్పాలి గాని ఎంతగొప్ప వ్యక్తి చెప్పి నా మనుష్యులు చెప్పే సమాధానాలను అంగీకారయోగ్యము కాదు. తెల్లరాయి అనగానే మెడకు తగిలించుకొనే ఒక విజిటింగ్ కార్డు లాగా వుంటుందని అది తెల్లరాయితో చేయబడుతుందని దానిమీద మరొక క్రొత్త పేరు చెక్కి వుంటుందని అనేకమంది బోధిస్తూ, వున్నారు. బైబిలు యాంత్రో మార్ఫిజం అనగా అలంకార రూపంలో వ్రాయబడి వుంది. వ్రాయబడియున్న సందర్భాన్ని బైబిల్ నుండి సమాధానం ఆశిస్తేనే తప్ప సమాధానం దొరకదు. ఆలోచన చేస్తే ప్రారంభ దినాలలో సృష్టించబడిన పక్షులకు జంతువులకు దేవుడు ఆదాము చేత పేర్లు పెట్టించినట్లు బైబిల్‌లో వ్రాయబడివున్నది.

ఆ తర్వాత కొన్ని స్థలాలకు మనుషుల పేర్లు పెట్టారు. (కీర్తన 49:11, ఆది 4:17, ద్వితీయో 3:14 గమనిచండి) పితరులకు గుర్తుగా కొన్ని పేర్లు పెట్టి పిలిచిన సంఘటనాలు బైబిల్‌లో ఉన్నాయి.

ఆ తర్వాత కాలంలో మనుష్యుల పేర్లు, అలాగే నంబర్లను కూడా పేర్లుగా ఉపయోగించటం జరిగింది. ఎడ్వడ్ హేలీ ఒకతోకచుక్కను కనుక్కొని ఆతోక చుక్కకు తన పేరే పెట్టుకున్నాడు. దాన్నే మనం హేలీ తోకచుక్క అంటున్నాం. ఇటీవల కాలంలో అంతరిక్ష రహస్యాలను పరిశోధిస్తూ వున్న నాసా (చీూూూ) అంతరిక్ష

కేంద్రం ఆకాశంలో నవగ్రహాలేకాక 10వ గ్రహం కూడా వున్నది అని కూడా కనుగొన్నది ఙఖదీ 313ౕ అని పేరు పెట్టారు.

బైబిల్‌లో కొన్ని పేర్లు మార్చి పిలవడాన్ని గమనించవచ్చు. అబ్రాము పేరును అబ్రహాముగాను, శారయి పేరును శారాగాను యాకోబు పేరును ఇశ్రాయేలుగాను మార్చి పిలవటం గమనించదగ్గ విషయం. ప్రస్తుత సమాజంలో అసలు పేరుకంటే ముద్దుపేరుతో పిలుచుకోవటం ఫ్యాషన్ అయిపోయింది.

**2 దినవృ 7:14 నా పేరు పెట్టబడిన నాజనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి వారి దేశమును స్వస్థపరచుదును.**

**యెషయా 4:3 సీయోనులో శేషించిన వానికి, యెరుషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**యెషయా 62:12 పరిశుద్ధ ప్రజలనియు యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టబడును. యెరూషలేమా, ఆశింపతగిన దానవనియు విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరు కలుగును.**

పై మాటల అర్థం ఏమిటో ఆలోచించాలి. దేవుని పేరు పెట్టబడటం అంటే అర్థం ఏమిటో ఆలోచించాలి.పాత నిబంధన గ్రంథంలో యూదా ప్రజలు దేవుని జనాంగంగా పిలువబడ్డారు. అన్యజనులకు దేవుని జనాంగంగా అధికారం లేదు. క్రొత్త నిబంధన గ్రంథంలో అన్యజనాంగం కూడా దేవుని ప్రజలుగా అధికారం అనుగ్రహించబడ్డారు.

**యోహాను 1:12 తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.**

**ఎఫెసీ 2:11-20 కాబట్టి మునుపు శరీర విషయములో అన్యజనులైయుండి, శరీరమందు చేతితో చేయబడిన సున్నతిగలవారు అనబడిన వారిచేత సున్నతి లేనివారనబడిన మీరు ఆకాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులు కాక, పరదేశు**

**లును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులను నిరీక్షణ లేనివారును, లోకమందు దేవుడు లేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి. అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తురక్తమువలన సమీపస్థులై యున్నారు. ఆయన మన సమాధానమైయుండి మీకును, మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈఇద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి తన సిలువవలన ఆద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధాన పరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే** మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము, కాబట్టి మీరిక మీదట పరజనులును, పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునైయున్నారు. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తులులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు.

**(16వ వచనం) గమనిస్తే సిలువవలన, ధర్మశాస్త్రము వలన వచ్చిన ద్వేషమును సంహరించి దాని ద్వారా వీరిద్దరిని అనగా యూదులను, అన్యజనులను ఏక శరీరంగా చేసి తన యందు నూతన పురుషుడిగా సృష్టించాడని పౌలు బోధిస్తున్నాడు. ఆ నూతన పురుషుడే ప్రపంచ మేధావుల, జ్ఞానుల ఆలోచనలకు అందని నూతన పురుషుడు క్రైస్తవుడు.**

**అపొ.కా 11:26 వారు కలిసియొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.**

**1పేతురు 4:16 ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గు పడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను.**

## తెల్లరాయి

ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని బైబిల్‌లో యేసుని గూర్చి వ్రాయబడియున్నది. అంటే యేసు గొర్రెపిల్ల కాదు. గొర్రెవంటి స్వభావం కలిగిన వాడు అని అర్థం. అపవాదిని ఘటసర్పం అని బైబిల్ వర్ణిస్తుంది. అంటే నిజంగా అపవాది ఘటసర్పం కాదు. అటువంటి తంత్రాలు కలిగిన వాడని అర్థం. అలాగే తెలుపు అనేది పరిశుద్ధతకు గుర్తు.

**లేవీ 11:44 నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేల మీద ప్రాకు జీవరాసులలో దేనివలన మిమ్మును మీరు అపవిత్రపరచుకొనకూడదు.**

**లేవీ 20:26 యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నా వారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని.**

**కీర్తనలు 99:3 భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు. యెహోవా పరిశుద్ధుడు.**

ది పొందిన వారికి తెలుస్తుంది. రక్షణపొందిన వ్యక్తికి తన రక్షణ వున్నదో లేదో తాను పరిశుద్ధంగా జీవిస్తున్నాడో లేదో మనస్సాక్షి సాక్ష్యం ఇస్తూనే వుంటుంది. కాబట్టి తాను దేవునికి నమ్మకంగా బ్రతుకుతున్నాడో లేదో ఆవ్యక్తికే వ్యక్తిగతంగా తెలుస్తుంది. బైబిలు పట్టుకొని మందిరానికి వచ్చినంత మాత్రాన క్రైస్తవుడు కాలేడు. క్రైస్తవ్యం అనేది ఆచారం కాదు. ఆచరణనీయం. దేవుని కోసం బ్రతికే వాళ్ళే క్రైస్తవులు.గలతీ పత్రిక యూదులకు వ్రాయబడింది. అందువలన ధర్మ శాస్త్రానికి, విశ్వానికి తేడాను వ్రాస్తూ వున్నాడు. ఈ పత్రికలో పౌలు యూదులను మార్చడానికి ప్రయత్నం చేశాడు. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక అన్యజనులకు వ్రాసింది. అన్యులకు క్రీస్తును గురించి వివరిస్తున్నాడు.

క్రైస్తవుడు పరిశుద్ధుడు

**యెషయా 4:3 సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**1** కొరింథి **1:2**కొరింధులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధ పరచబడినవారై పరి శుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు, నామమున ప్రతిస్థలములో ప్రార్థించు వారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది తెల్లరాయి అంటే పరిశుద్ధ జీవితం క్రొత్త పేరు కంటే క్రైస్తవుడు. తెల్లరాయి మీద అనగా పరిశుద్ధ జీవితం మీద పాపము అనే మురికి పడకుండా చూచుకోవాలి.

ఎఫెసీ **4:2** కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మకలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధకలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు.

# ప్రకటన గ్రంథము - తుయతైర సంఘము.

చరిత్ర. తుయతైర పట్టణము చిన్న ఆసియాకు పడమటి పరగగణాలకు ముసియా, లిడియా సరిహద్దులలో యున్నది.ఇది పెర్గమునకు తూర్పుగా ఇంచుమించు 40 మైళ్ల దూరములో ఉన్నది. ఇది ఒకప్పుడుచాలా ప్రిద్ధికెక్కిన పట్టణము. దీనికి పూర్వపు పేరులు వేరుగా ఉన్నవి. ఆరోజులలో పెలోషియా, ఐహిప్ప అని పిలిచేవారు. క్రీ.పూ 280 లో అంతియొకయ రాజులలో ఒకరు ఈ పట్టణమును మరలా కట్టించి తుయతైర అని పెట్టాడు. తుయతైర అనే పేరుకు యజ్ఞము, దూపమువేయుట అనియూక్రమముగా మరణము సమీపించుట అని అర్థాలు ఉన్నాయి. ఈ పట్టణము చేతి పనులకు, రంగులకు ప్రసిద్ధి. లూధియా అను స్త్రీ ఈ పట్టణమునకు చెందినదే. లూధియా ఫిలిప్పిలో దేవుని వాక్యము విని అంగీకరించి ఇక్కడ సంఘ స్థాపన చేసినది. ఇక్కడ యూదులు ఉన్నారు. సోదె అడగడము వీరికి అలవాటు. ౹అపో.కా. 13:16.,19:13.౹

తుయతైరలో విగ్రహారాధన ఎక్కువగానే యున్నది. సూర్యదేవాలయము అపొల్లో దేవాలయము ఇక్కడ ఉన్నాయి. తుయతైర ప్రస్తుత పేరు అకేసార్. ఇప్పుడు ఇది మంచి రైల్వే స్టేషన్.

<u>**సంఘ స్థాపన:**</u>

లూధియా ఫిలిప్పిలో దేవుని వాక్యము విని అంగీకరించి ఇక్కడ సంఘ స్థాపన చేసినది అని అనేక మంది సేమకులను ఇక్కడకు ఆహ్వానించి వారిద్వారా సంఘం స్థాపించి ఉండాలి.

**ప్రకటన 18. అగ్ని జ్వాలల వంటి కన్నులు గలవాడు.**

**హబక్కూకు. 1:13.నీ కనులు దుష్టత్వమును చూడలేనంత నిష్కళంకమైనవి.**

**పరమగీతము 5:12. అతని నేత్రములు నదీతీరమునందుండు గువ్వల వలే కనబడుచున్నవి.అవి పాలతో కడుగబడినట్టున్నవి**

కన్నులు అన్నింటిని చూస్తాయి. దేవుడు చూడడంలేదు అని అనుకోవడం అమాయకత్వం, అజ్ఞానము. అయనకు మరుగైయున్నది ఏదియూలేదు. ఆయన

కనులు ఎక్స్‌రే కంటే పదునైనవి. దీనత్వాన్ని చూస్తూ జాలి పడుతున్నవి. ఆయన కనుదృష్టి మానవుల దుర్మార్గమును చూసి కోపముగా మారాయి. అగ్ని. తీర్పును చూచిస్తుంది. సొదొమాను చూసి అగ్నికి ఆహుతి చేశాడు. పాపిని ఇంకా ప్రేమిస్తున్న దేవుడు పాపమును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు. ఆయన లోకంలో శరీరధారిగా ఉన్నప్పుడు అనేకమారులు కన్నీరు కార్చాడు. (యోహాను. 11:35., హెబ్రీ5:7.) కానీ ఇప్పుడు అగ్ని జ్వాలలుగా కనులు కనబడుతున్నాయి. మూడు సంఘుల కంటే ఈ సంఘము అవినీతికి, తప్పుడు బోధలకు తల వంచినది. అందుకే ఆయన కన్నులు అగ్నిగా మారాయి.

**<u>అపరింజి వంటి పాదములు గలవాడు.</u>**

అపరంజి అంటే గ్రీకుభాషలో స్వశ్చమైన కల్తీలేని ఇత్తడి. ఫైన్‌బ్రాస్ అనే అర్థము వచ్చేవిధంగా ఉన్నది. ఇది కదలని, చాలా బలమైన శక్తిని చూచిస్తుంది. ప్రకటన గ్రంథము పూర్తిగా అలంకారముతో వ్రాయబడియున్నదని గ్రహించాలి.

ఒకప్పుడు సముద్రము మీద నడిచిన సుకుమారమైన ఆయన పాదములు (మత్తయి. 14:25., యోహాను 12:1నుండి 8. మత్తయి. 27:27) ఇప్పుడు శ్రేష్ఠమైన ఇత్తడిని అనగా కఠినత్వాన్ని చూపిస్తుంది. ప్రత్యక్ష గుడారములో ఇత్తడి: ఇత్తడి బలిపీఠము. పాపములను బట్టి వచ్చు దేవుని తీర్పును చూచిస్తుంది. ఇత్తడి సర్పము. పాపములో ఉన్న ప్రజల ఎడల దేవుని తీర్పును బయలుపరుస్తుది. దీనిని బట్టి ఇత్తడి తీర్పుకు గుర్తు అని దేవుడు తెలియజేస్తున్నాడు.

ఆయన తిరిగి రాబోవునపుడు తీర్పును చూచించు పాదములతో క్రీస్తు విరోధిని, అబద్ధ ప్రవక్తను త్రొక్కుతాడు (ప్రకటన 19:15,21., యెషయా. 63:2,3.)

<u>మెప్పు.</u>

**ప్రకటన 2:18. నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను , నీ సహనమును నేను ఎరుగుదును.**

ఈ సంఘములో మంచి క్రియలు ఐదు ఉన్నాయి. ఎఫెసు సంఘము ప్రేమ, విశ్వాసమును కోల్పోయిన సంఘము. మొదటి ప్రేమను కోల్పోయినది. ఐతే తుయతైర సంఘములో మొదటి క్రియల కన్నా కడపటి క్రియలు ఎక్కువయ్యాయి. వీటిని చూస్తుంటే రూతు జ్ఞాపకం వస్తుంది. గమనించండి.

**రూతు. 3:10.ళి బోయజు సాక్ష్యము. రినీ మునుపటి సత్ప్రవర్తన కంటే వెనుకటి సత్ప్రవర్తన మరి ఎక్కువైనది.**

దేవునికి కావలసినది మంచి ప్రవర్తన. ప్రజల ముందు కాదు. దేవుని దృష్టికి నరుడు మంచివాడుగా కనిపించాలి.

**ప్రకటన. 3:2. నీ క్రియలు నాదేవుని ఎదుట సంపూర్ణమైనవిగా కనబడలేదు.**

**రోమా 2:6.,ఆయన ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును.**

**11వ. దేవునికి పక్షపాతము లేదు.**

<u>తప్పు</u>

20,21వ. అయినను నీ మీద తప్పు ఒకటి మోపవలసి యున్నది. తాను ప్రవక్తనని చెప్పుకొనుచున్న యెజెబేలను స్త్రీని నీవు ఉండనిచ్చు చున్నావు. ఇది ఘోరమైన తప్పు. ఈ సంఘము అబద్ద ప్రవక్తలను కనిపెట్టలేదు. ఎఫెసు అబద్ద అపొస్తలులను కనిపెట్టినది, స్మూర్న దొంగ యూదులను కనిపెట్టినది. ఈ సంఘము అబద్ధ ప్రవక్తలను కనిపెట్టలేదు. ఇది దేవుడు దోషముగా ఎంచాడు. తాను ప్రవక్తనని చెప్పుకుంటూ దేవుని జనాంగాన్ని మోసం చేస్తున్నవారు ఆనాడే కాదు ఈనాడు ఉన్నారు. ఎలా వారిని కనిపెట్టాలి?

<u>నేడు ప్రవక్తలు ఉన్నారా?</u>

ఉన్నారు అని బైబిల్ చదవని వారు వాదిస్తారు. లేరు అని బైబిల్ చెపుతుంది. ఐతే మనుషుల వాదనలతో మనకు అవసరము లేదు బైబిల్ ఏమి చెపుతుందో అదే మనము అనుసరించాలి. తుయతైర సంఘం చేసిన పొరపాటు మనం చేయకూడదు.

**హెబ్రీ 1:1 పూర్వకాలమందు నానా సమయములలో, నానా విధములుగా ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాట్లాడెను.**

పూర్వకాలమందు ప్రవక్తల ద్వారా మన పితరులతో దేవుడు మాట్లాడాడు. ఇప్పుడు ఈ దినముల అంతమందు అంటే పాతనిబంధన రోజుల ముగింపులో కుమారుని ద్వారా వాక్యముతో మనతో మాట్లాడాడు. ఇక మాట్లాడేది ఏమీలేదు. మనం ఎలా బ్రతకాలి, ఎనా బ్రతకకూడదు అన్నివిషయాలు మాట్లాడాడు. ఇప్పుడు ప్రవక్తలు లేరు , మాట్లాడరు. ప్రపంచానికే సుప్రీమ్ అయిన యేసుక్రీస్తు వాక్యమై మాట్లాడాడు.

సుప్రీమ్ మాట్లాడిన తర్వాత పనివారు మాట్లాడడానికి వీలులేదు. ఇప్పుడు అదే జరిగినది. ప్రవక్తల పాత్ర పాతనిబంధనలో అవసరం అయినది కాబట్టి ప్రవక్తలను ఉపయోగించుకున్నాడు దేవుడు . ఇప్పుడు దేవుడే శరీరధారియై వచ్చి వాక్యమై మాట్లాడుతుంటే ఇంకా మద్యవర్తులైన ప్రవక్తలు అవసరమా?

**రోమా10:7 వినుటవలన విశ్వాసం కలుగును.**

వినుట క్రీస్తుని గూర్చిన మాట వలన.ప్రస్తుతం దేవుని వాక్యము నరులతో మాట్లాడే బాధ్యత తీసుకున్నది. నో మీడియేటర్స్. దేవునికి నరునికి మద్యవర్తి ఒక్కడే ఆయన క్రీస్తు యేసు అను నరుడు. ఇంక ప్రవక్తలతో దేవునికి పనిలేదు. ఈనాడు అనేక మంది ప్రవచనాలు చెపుతున్నారు, ప్రవక్తలమని అంటున్నారు. వారికి గురించి దేవుడు వేల సంవత్సరాల క్రితమే చెప్పాడు.

**యిర్మీయా14:14. యెహూవా నాతో ఇట్లనెను.ప్రవక్తలు నానామమున అబద్దములు ప్రకటించుచున్నారు.నేను వారిని పంపలేదు. నేను వారికి ఆజ్ఞ ఇయ్యలేదు. వారితో మాట్లాడలేదు.వారు అసత్య ధర్మమును,శకునములు మాయా తంత్రమును తమ హృదయమున పుట్టిన వంచనను ప్రకటన చేయుచున్నారు.**

దేవుడు ఈ ప్రవక్తలను నేను పంపలేదు అంటుంటే, నేను వారితో మాట్లాడలేదు అంటుంటే ఈనాటి ప్రవక్తలమని చెప్పుకునేవారు ఎవరు పంపితే ప్రవక్తల వేషం వేశారు? ఎవరు మాట్లాడితే దేవుడి మీదకు త్రోసివేసి దేవుడు మాట్లాడాడు అని ప్రజలను మోసం చేస్తున్నారు. ఆలోచించండి.

**యిర్మీయా.23:21. నేను ప్రవక్తలను పంపకుండిననూ వారు పరుగెత్తి వచ్చెదరు.నేను వారితో మాటాడకుండిననూ వారు ప్రకటించెదరు.**

**యిర్మీయ. 27:14. మీతో చెప్పు ప్రవక్తలు అబద్దమే ప్రకటించుచున్నారు. నేను వారిని పంపలేదు.వారిమాటలు అంగీకరించవద్దు. ఇదే యెహూవా వాక్కు.**

<u>వీళ్లు ఎక్కడనుండి వచ్చారు?.</u>

అపవాది చేత పంపబడ్డారు.2 కొరింథీ.11:14 సాతాను తానే వెలుగుదూత వేషం వేసుకుంటున్నాడు. గమనించండి.

## వీరు ఏమి చేస్తారు?

దేవుని వాక్యం మీద ఆధారపడకుండా చేస్తారు.భక్తి ముసుగులో తమను తామే నాశనం చేసుకునే విధంగా అబద్దాలతో మోసగిస్తారు. నిజమైన క్రీస్తు సువార్తను అర్థం కానీయకుండా వాక్యము మీద అనుమానం రేకెత్తిస్తారు. దేవుడు మాట్లాడాడు అనీ, కలలు కన్నామని చెపుతారు. వాక్యం మాత్రం చెప్పరు.

**యిర్మీయ.23:25.కల కంటిని కలకంటిని అని చెప్పుచు నానామమున అబద్ధములు ప్రకటించు ప్రవక్తలు పలికిన మాట నేను వినియున్నాను.**

**యిర్మీయా. 29:8.ఇశ్రాయేలు దేవుడును, సైన్యములకు అధిపతియైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. మీమధ్య ఉన్న ప్రవక్తలనైనను, మంత్రజ్ఞుల చేతనైనను మీరు మోసపోకండి. మీలో కలలు కనువారి మాట వినకండి.**

**1 యోహాను 4:1 ప్రియులారా అనేకులైన అబద్ధప్రవక్తలు లోకములో బయలు వెళ్లియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**1 యోహాను 2:18 చిన్న పిల్లలారా, యిది కడవరిగడయ, క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా ఇప్పుడును అనేకులైన క్రీస్తువిరోధులు బయలుదేరియున్నారు. ఇది కడవరిగడియ అని దీనిచేత తెలిసికొనుచున్నాము.**

**మత్తయి 7:15 అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి, వారు (చేతిలో బైబిల్ పట్టుకొని) గొఱ్ఱెల చర్మములు వేసికొని మీయొద్దకు వత్తురు గాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు.**

**2 పేతురు 2:1మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందరు, వీరు తమ్మును కొనిన ప్రభువును కూడా విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసి కొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు.**

## యెజెబేలు అంటే.

ఇక్కడ యెజెబేలు అంటే రోమాన్ కేథలిక్ మతమును గుర్తు చేస్తుంది. యెజెబేలును గురించి ఇక్కడ ప్రస్తావించడం లేదు . అలంకార రూపములో ఆనాటి తప్పుడు బోధలను,

తప్పుడు మతాలను  అర్థమయ్యే రీతిలో వివరణ ఇస్తున్నాడు. బైబిల్ అలంకారంగా వ్రాయబడినది. దీనిని ఇంగ్లీషులో యంత్రోమార్ఫిజమ్ అని అంటారు.

ప్రకటన గ్రంథమును పరిశీలించి ధ్యానించినపుడు నలుగురు స్త్రీలు ఈ గ్రంథములో కన్పిస్తారు.  వారు

**1) యెజబేలు**

**(సంఘంలో ప్రవేశించిన తప్పుడు బోధలకు సూచన):**

ప్రకటన 2: 20—23.  అయినను నీ మీద తప్పు ఒకటి మోపవలసియున్నది, ఏమనగా తాను ప్రవక్తినని చెప్పుకొనుచున్న యెజెబేలను స్త్రీని నీవుండనిచ్చుచున్నావు, జారత్వముచేయుటకును, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినుటకును అది నా దాసులకు బోధించుచు, వానిని మోసపరచుచున్నది.  మాకు మనస్సు పొదుటకు నేను దానికి సమయమిచ్చితినిగాని అది తన జారత్వము విడిచిపెట్టి మారు మనస్సు పొందనొల్లదు.  ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితో కూడా వ్యభిచరించువారు దాని క్రియల విషయమై మారు మనస్సు పొందితేనేగాని, వారిని బహు శ్రమలపాలు చేతును.  దాని పిల్లలను, నిశ్చయముగా చంపెదను, అందువలన అంతరాద్రియములను, హృదయములను పరీక్షించువాడను, నేనే అని సంఘములన్నియు తెలిసికొనును మరియు మీలో ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను.

**2) సూర్యుని ధరించిన స్త్రీ**

**(ఇశ్రాయేలు జనాంగమునకు గుర్తు, శిశువు క్రీస్తుకు సూచన):**

ప్రకటన 12: 1—4.  ఇప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను.  అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును, శిరస్సుమీద పన్నెండు నక్షత్రముల కిరీటముండెను.  ఆమె గర్భిణియై ప్రసవవేదనపడుచు ఆ నొప్పులకు కేకలు వేయుచుండెను.  అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను.  ఇదిగో యెఱ్ఱని మహా ఘటసర్పము దానికి ఏడు తలలును, పది కొమ్ములును ఉండెను.  దాని తల మీద ఏడు కిరీటములుండెను.  దానితోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగమునీడ్చి వాటిని భూమి మీద పడవేసెను.  కననైయున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘటసర్పము స్త్రీ యెదుట నిలుచుండెను.

**3) వేశ్య (తప్పుడు మతానికి గుర్తు):**

**ప్రకటన 17: 1-8. ఆ యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దూతలలో ఒకడు వచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను. నీవిక్కడికి రమ్ము, విస్తారజలముల మీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనుపరచెదను. భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి, అప్పుడతడు ఆత్మవశుడనైయున్న నన్ను అరణ్యమునకు కొనిపోగా, దేవదూషణ నామములతో నిండుకొని, యేడు తలలును, పదికొమ్ములునుగల ఎఱ్ఱని మృగము మీద కూర్చుండిన యొకస్త్రీని చూచితిని, ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను, ముత్యములతోను, అలంకరింపబడినదై ఏహ్యమైన కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచారసంబంధమైన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను తన చేత పట్టుకొనియుండెను. మర్మము, వేశ్యలకును, భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా బబులోను . . . (ఆ వచనాలు గమనించండి. (18వ) మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహా పట్టణమే.**

**4) పెండ్లికుమార్తె (దేవుని సంఘమునకు గుర్తు):**

**ప్రకటన 19: 6. అప్పుడు గొప్ప జనసమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొకస్వరము సర్వాధికారియు ప్రభునగు మన దేవుడు ఏలుచున్నాడు ఆయనను స్తుతించుడి. ప్రకటన 21:2. మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూచితిని.**

అంతే కాకుండా యెజెబేలు లక్షణాలు కొన్ని ఇవ్వబడ్డాయి.

1.జారత్వము చేయుట(.1కొరింథి.5:1నుండి 3. 13 వ.) 2.విగ్రహములకు బలి ఇచ్చిన వాటిని తినుట(1కొరింథి.10:19నుండి 22,) 3.మోసము చేయుట 4.చిల్లంగితనము అనగా మాంత్రిక విద్య 5.,ముఖమునకు రంగుపూయుట(2రాజులు 9:22,30)., 6అబద్ధ సాక్ష్యము పలుకుట(1రాజులు 21:1నుండి 16.) 7.దేవుని ప్రజలను హింసించుట(1 రాజులు 18:4.,13వ. సామెతలు17:26)

**గద్దింపు.**

మారు మనస్సు పొందని వారిని మంచం పట్టించెదను.బహు శ్రమల పాలు చేసెదను. బహు శ్రమలు అంటే ఏడేండ్ల శ్రమలు అనికూడా భావించవచ్చు. మారుమనస్సు లేనివారు సంఘములలో ఉంటారు. కానీ ప్రభువు వచ్చినపుడు ఎత్తబడరు. లోకమంతటిమీదకు రానైయున్న ఆ శ్రమలు అనుభవిస్తారు. (3:10) దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను. మారుమనసు లేనివారి స్థితి ఇంతే.(లూకా 13:23 -27) వారు విశ్వసించారు గానీ వారి విశ్వాసం సరయినది కాదు. (యోహాను 2:23-25,రోమా 10:1-4) ప్రభువు అంతరింద్రియములను ఎరిగిన వాడు గనుక తను వారిని వశము చేసుకొనలేదు.(యిర్మీయా 17:9,10) గనుక యధార్థముగా ఆయనను అంగీకరించనివారు ఎవరో , అంగీకరించిన వారు ఎవరో ఆయనకు ఖచ్చితంగా తెలుసు.

ప్రకటన 2:20,23 వచనాల్లో దానిపిల్లలు, అది అనే పదములు యెజెబేలుకు వర్తించునట్టు వాడుచున్నాడు. 23-29 వరకు నీ వారిని అతని అనే పదములు సంఘమునకు జయజీవితము గల వారికి వర్తించు నట్టు వాడు చున్నాడు. దాని అనగా యెజెబేలు పిల్లలు వేరు, దేవుని పిల్లలు వేరు. దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను.అంటే 23 వచనములో ఈమాట నరకమును చూచించిన మాట.

***వాగ్దానము***

యెజెబేలు వలన సంఘము అంతా మోసపోలేదు.దేవుని పిల్లలకు ప్రభువు గొప్ప వాగ్దానములు చేస్తున్నాడు. మీలో ప్రతి వానికి వాని వాని క్రియలు చొప్పున ప్రతి ఫలము ఇచ్చెదను.

23 వ. అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అధికారము ఇచ్చెదను.

ఇక్కడ నాక్రియలు అనగా దేవుని క్రియలు.,దాని క్రయలు అనగా యెజెబేలు క్రియలు.

23. యెజెబేలు క్రియలు చేసేవారు మరణానికి గురి అవుతారు.

- దేవుని క్రియలు చేయువారు అధికారము చేస్తారు.(లూకా. 19:16-19)
- అనేమైన వాటిమీద అధికారము(మత్తయి.( 25:20-23)
- ఆయనకు కలిగిన దానియంతటి మీద అధికారము (లూకా 12:42-44)

- సింహాసనము పై ఉండు అధికారము. (ప్రకటన 20:4)
- రాజ్యమును పాలించు అధికారము. (యషయ. 32:1)
- వారికి ప్రతి ఫలముగా అధికారము,కిరీటము బహుమానము ఇచ్చును.( ప్రకటన 2:23,26,27)

నేను వచ్చు వరకు మీకు కలిగియున్నదానిని గట్టిగా పట్టుకొనుడి. 25వ. కలిగినది అనగా ప్రభువు ఇచ్చిన వరము చక్కగా ఉపయోగించినట్టయితే కిరీటము దొరుకుతుంది. గట్టిగా పట్టుకోవడం అంటే ఎన్ని శ్రమలొచ్చినా రక్షణను కాపాడుకోవడం

***<u>అతడు ఇనుప దండముతో ఏలును.</u>***

సాధారణంగా రాజుల దగ్గర బంగారముతో చేసిన దండము ఉంటుంది. ఎస్తేరు. 5:2) ఇనుపదండము దీనిని గ్రీకు భాషలో రబ్బాస్ అని అంటారు. దీని కొనయందు ఇనుప పన్ను ఉంటుంది. ఇనుము గట్టి మనస్సును చూచిస్తుంది. ఈ దండము మరికొందరి దగ్గర ఉంది. 2 రాజులు. 4:29, కీర్తన 23:4.

ఈ గొప్ప అధికారము క్రీస్తుకి ఉన్నది. (కీర్తన 2:9,10 ప్రకటన 19:15, 12:5.)

ఈ అధికారము క్రీస్తు తండ్రిద్వారాపొందినట్లు ఆయనను పోలి జీవించి తన పనిని నెరవేర్చేవారికి ప్రభువు ఈ అధికారము ఇస్తాడు.

***<u>ప్రకటన 2:28 వారికి వేకువ చుక్కను ఇచ్చెదను</u>***.

రాత్రి గడువగా తెల్లవారుజామున వేకువ చుక్క ప్రకాశించే విధంగా మరణము అనే రాత్రి గడిచిన తర్వాత భక్తులు పునరుత్థానము పొందడము అనే దానిని వేకువచుక్కగా పోల్చాడు దేవుడు.

దానియేలు 12:3 అనేకులను దేవుని వైపు త్రిప్పువారు నక్షత్రముల వలే ప్రకాశించెదరు. అలాగయితే అట్టివారికి వేకువచుక్క వంటి మహిమ దేవుని వలన కలుగును.

ప్రకటన 22:16. లో యేసు నేను ప్రకాశమైన వేకువ చుక్కను అని చెప్పాడు. గనుక జయించిన క్రైస్తవుడే వేకువ చుక్కను కలిగిన వాడు. క్రీస్తుని ధరించిన వాడు. ప్రకటన 22:16లో క్రీస్తే వేకువచుక్క . జకర్యా 9:16లో ఆయన జనులు కిరీటమందలి రత్నముల వలే కనబడుచున్నారు. ఈ బహుమానములు పొందేవారు ఆరత్నములలో అమర్చబడిన నక్షత్రము కనబడినట్లు క్రీస్తు యొక్క ప్రతిబింబము వారిలో కనబడును........................................ఆమేన్

# ప్రకటనగ్రంథము-సార్దీస్‌సంఘము

సార్దీస్ సంఘ చరిత్ర చాలా ఘోరమైనది. క్రీ.పూ. 700 వ సంవత్సరములో దీనికి సాటియైన పట్టణము లేదు. సార్దీస్ పట్టణము తుయతైర కు ఆగ్నేయంగా 35 మైళ్ల దూరములో ఉన్నది. ఇది టోములస్ అనే పర్వతముపై కట్టబడినది. టోములస్ పర్వతము 1500 అడుగుల ఎత్తు ఆ పైన విశాలమైన పీఠభూమి ఉన్నది. ఇక్కడ నివాసయోగ్యమైన వాతావరణము ఉన్నది కాబట్టి సార్దీస్ పట్టణమును కట్టారు. క్రోయానస్ అనే రాజు పాలించాడు. ఇతనికి 600 మిలియన్ల డాలర్‌ల ఆస్థి ఉన్నది.

పతనము

ఎంతో విశాల సామ్రాజ్యాన్ని స్థాపించాలి అనే ఉద్దేశ్యముతో క్రోయానస్ పర్షియా రాజైన కోరేషుతో తలపడ్డాడు. ఇదే సార్దీస్ పతనానికి తొలిపునాది. యుద్ధములో ఓడిపోయాడు. నున్నని కొండ కావడముతో శత్రువులు జయించలేక పోయారు. ఆ పర్వతమును అధిరోహించి సార్దీస్‌ని జయించుట కష్టమని గ్రహించిన కోరేషు ఒక ప్రకటన చేశాడు. ఏమిటంటే సార్దీస్ నున్నని కొండను ఎగపాకి పట్టణములో ఎలా ప్రవేశించాలో కనుగొనిన వారికి తగిన బహుమతి ఇస్తానని. హెయినీయోడీన్ అను భటుడు అవకాశముకోసం ఎదురుచూస్తుండగా సార్దీస్ భటుడి తల కిరీటము లోయలో పడినది. తన కిరీటం కోసం సార్దీస్ భటుడు దిగి తన కిరీటము తీసుకొని పైకి ఎక్కడం గమనించిన కోరేషు భటుడు అయిన హెయినీ యోడీన్ అను వాడు ఆ మార్గమును కనుగొని కోరేషుకు చెప్పాడు. సార్దీస్ రాజు యొక్క నిర్లక్ష్యము వలన శత్రు దాడిలో సార్దీస్ ఓడిపోయాంది. క్రీ.పూ546 లో కోరేషు సార్దీస్‌ని జయించాడు. క్రీ.పూ. 218 లో అంతియోకస్ అనే రాజు కోరేషు ఏ తంత్రాన్ని ఉపయోగించి సార్దీస్‌ని నాశనం చేశాడో అదేవిధంగా లెగోరాస్ అనే యుద్ధభటుని సహాయంతో దానిని జయించాడు. ఈ విధముగా రెండు సార్లు పతనమయింది. క్రీ.శ. 17 లో భయంకరమైన భూకంపం వలన నాశనమైనది. ఆ తర్వాత టైబీరియా అను చక్రవర్తి చేత తిరిగి కట్టబడినది. ప్రస్తుతము ఇది చిన్న పల్లెలాగా ఉన్నది. ప్రస్తుతం సార్దీస్ పేరు శర్తుకలెన్స్ అని పిలువబడుచున్నది.

*<u>సంఘ స్థాపన.</u>*

లిడియా పరగణాల యొక్క ప్రధాన బిషప్పు ఇక్కడ నివాసముండి సువార్త ప్రకటించారు అని సంఘ చరిత్ర చెపుతుంది వీరి వలన సంఘము ఏర్పడి ఉండవచ్చు.

*<u>ఏడు నక్షత్రములు, ఏడు ఆత్మలు గల వాడు.</u>*

అంధకారములో ఉండగా ప్రకాశమానమైన వెలుగుతో ప్రభువు ప్రత్యక్షమయ్యాడు.ఏడు ఆత్మలు అనగా యెషయా. 11:2 లో ఉన్నాయి. ఏడు అనునది సంపూర్ణ సంఖ్య. దేవుని జనాంగం సంపూర్ణత్వమును సాధించాలని దేవుని ఆశ.

*<u>తప్పు</u>*

ఇంతకు ముందున్న సంఘములలో మొదట మెప్పు తరువాత తప్పు కనిపించింది. కానీ ఈ సంఘములో మొదట తప్పు కనిపిస్తుంది

**1.నీవు జీవించుచున్నావన్న పేరు మాత్రము ఉన్నది గానీ నీవు మృతుడవే.**

రక్షణ పొందని వారు మృతులే.(లూకా.9:59-60.,ఎఫెపి.2:1.)ఈ సంఘానికి ఈ మాట చెప్పడం విచారకరము. ఎందుకంటే రక్షణ పొందిన సంఘస్తులు లోకానుసారంగా ప్రవర్తించడం బాధాకరము.

లూకా. 15:24. తప్పిపోయిన కుమారుడు చనిపోయి బ్రతికాడు.

**రోమా 8:13.మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన ఎడల చావవలసిన వారు గానీ................**

*<u>2.నీ క్రియలు నా దేవుని ఎదుట సరియైనవిగా కనబడలేదు.</u>*

మనము పరిపూర్ణలము కావాలని దేవుని కోరిక. అందుకే హెచ్చరిస్తూఉంటాడు. సరిచేయడానికి ప్రయత్నిస్తాడు.దేవుని గద్దింపు మన క్షేమముకోసమే నని భావించాలి.

**మత్తయి 5:18. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు.**

అసంపూర్ణ స్థితిలో అసూయలు,కలహాలు, పార్టీ తత్వాలు, శరీర కోర్కెలు, ఉ ంటాయి. సత్క్రియలు చేయడానికి మనము నియమించబడినవారము. దేవుని సహవాసంలో ఆనందమును రుచిచూచిన వారు తొలగిపోరు. సార్దీస్ సంఘస్తులు దేవునిలో ఎదగలేకపోయారు కాబట్టే దేవుడు గద్దిస్తున్నాడు.

***3.సంఘములో తన వస్త్రములను అపవిత్రపరుచుకున్నవారు ఉన్నారు.***

వస్త్రము అంటే ఆత్మకు కలిగిన రక్షణ వస్త్రములు.బైబిల్‌లో కొన్ని రకాల వస్త్రాలు ఉన్నాయి. గమనించండి.

- 1.ప్రశస్త వస్త్రము. (లూకా 15:22)
- 2 రక్షణ వస్త్రము. (యెషయ 61:10)
- 3.మలిన వస్త్రము.జకర్యా (3:3)
- 4.నీతి వస్త్రము. (యెషయ 61:3)

## దేవుని పిల్లలు ధరించుకోవలసినవి.

**1. క్రీస్తుని ధరించుకోవాలి.**

**గలతీ. 3:27. క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన మీరు క్రీస్తుని ధరించుకొనియున్నారు.**

**రోమా 13:14. ప్రభువైన క్రీస్తుని ధరించుకొనినవారై శరీరేశ్చలు నెరవేర్చుటకు శరీరవిషయమై ఆలోచన చేసుకొనుడి.**

అంటే శ్రమ పడే మనసు.

**1పేతురు 4:1. క్రీస్తు శరీరమందు శ్రమ పడెను గనుక మీరునూ అటువంటి మనస్సును ధరించుకొనుడి.**

*నవీన స్వభావము.*

**ఎఫెసి 4:24.నీతియు యదార్థ భక్తి గలవారై దేవుని పోలికగా సృష్టించబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను.**

**యోబు 29:14 నేను నీతిని (ప్రభువును)వస్త్రముగా ధరించుకొంటిని గనుక అది నన్ను ధరించెను.**

**2. బలమును ధరించుకోవాలి.**

**యెషయ. 52:1.సియోను లెమ్ము...లెమ్ము నీ బలమును ధరించుకొనుము.**

దేవుని వాక్యములో శక్తి ఉన్నది.దావీదు 18వ కీర్తనలో యెహోవా నాబలమా అంటున్నాడు. ప్రభువునందు బలము పొందమని పౌలు చెపుతున్నాడు. దేవుని ధరించుకోవడం ద్వారా ఆత్మబలము కలుగుతుంది. ఈ బలము ఎందుకంటే లోకాన్ని

**1పేతురు. 5:8. నిబ్బరమైన బుద్ధిగల వారై మెళకువగా ఉండండి.**

***<u>దేవుని హెచ్చరికలు చూడండి.</u>***

1. క్రూరమైన తోడేళ్లు ప్రవేశించకుండా మెళుకువ. (అపో.కా. 20:28)
2. ప్రభువ రాకడ కొరకు మెళకువ. (మత్తయి. 24:42,43)
3. మనము పగటి వారముగనుక మెళకువ (రోమా 13:11-13. 1థెస్సలోనిక. 5:3-8)

***<u>చావనైయున్న మిగిలిన వాటిని బలపరుచుము.</u>***

యెహెజ్కేలు. 34:4., రోమా 14:1., 15:1-6.,గమనించండి. మనము మెళకువతో ఉన్నప్పుడే ఏఏ సమస్యలు వస్తున్నాయో వాటిని కనుక్కొని స్థిర పరుచుకోవాలి. సార్దీస్ మునిగిపోవుచున్న ఓడ వలే ఉన్నది. మునిగిపోయేవాటికి ఆరిపోయేవాటికి, చేయూతనివ్వాలి. నిద్రలోను, సోమరితనములో ఉన్న వారిని పురికొల్పాలి. (ఎఫెసి 5:14., హెబ్రీ 10:24,25) సంఘములోని మన ప్రణాళికలు ఆరిపోతున్న బొగ్గువలే ఉన్నాయి. వాటిని బాగా ఊది , బూడిదను ఎగురగొట్టి కణకణలాడేవిధంగా చేయాలి.

***<u>నీవు ఎలాగు ఉపదేశము వింటివో జ్ఞాపకముచేసికొనుము.</u>***

హెబ్రీ 10:32,33. ఆరంభములో ఎంతో ఉజ్జీవకరంగా ఉన్నవారు ఆత్మీయతలో తర్వాత నీరశించిపోతారు, రానురాను సన్నగిల్లి పోతారు. గలతీ 3:1-3, 5:7) అలాంటివారు మొదటి స్థితిని జ్ఞాపకం చేసుకొని ఆత్మీయంగా లేవాలని దేవుని కోరిక. దేవుని ప్రేమ శాశ్వతమైర ప్రేమ.

***<u>మెప్పు.</u>***

అయితే తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని వారు కొందరు నీయొద్ద ఉన్నారు. సంఘమంతా అపవిత్రతకు జారిపోలేదు శేషము ఉన్నది.

**2కొరింథి 10:18. ప్రభువు మెచ్చుకొను వాడే యోగ్యుడు గానీ మనుష్యుడు మెచ్చుకొను వాడు కాడు.**

ప్రభువు సార్దీస్‌లో నమ్మకముగా ఉన్నవారిని మెచ్చుకుంటున్నాడు. శ్రమలు సంభవించినా వీరు దేవునికి నమ్మకముగా ఉన్నారు. దేవుని దృష్టి తనను ఎవరు యదార్థవంతులై వెదుకుతుంటారో అని ఆయన కనుదృష్టి వెదుకుతుంది. ఆయన దృష్టిలో సార్దీస్‌లోని కొందరు ఉన్నారు.

# ప్రకటన గ్రంథము- ఫిలదెల్ఫియ సంఘము.

***ఫిలదెల్ఫియ పట్టణ చరిత్ర :***

ఇది ఏడు సంఘములన్నింటిలో చిన్న సంఘము. సార్దీస్‌కి ఆగ్నేయంగా 30 మైళ్ల దూరములో ఉన్నది. క్రీ.పూ159-138 సం.లో పెర్గము ను పరిపాలిస్తున్న రెండవ అట్టాలస్ అను రాజు దీనిని నిర్మించాడు. ఫిలదెల్ఫియా అనే మాటకు గ్రీకు భాషలో సహోదర ప్రేమ అని అర్థము. అట్టాలస్ తన సోదరుడైన యూమినేస్‌ను ఎక్కువగా ప్రేమించేవాడు. కాబట్టి ఆ పట్టణమును ను నిర్మించి ఫిలదెల్ఫియా అను పేరు పెట్టాడు. ఇది మంచి సారవంతమైన భూమి కలిగినది. ద్రాక్షతోటలు ఇక్కడ ఎక్కువ కాబట్టి ద్రాక్షరసము తయారుచేయు కేంద్రముగా పేరు గాంచినది.

అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే ఇది భూకంపకేంద్రము. ఇక్కడ ఎక్కువగా భూకంపాలు వస్తాయి.ప్రస్తుతము ఇది మంచి రైల్వే స్టేషన్.

**ప్రకటన 3:7-13. ఫిలదెల్ఫియలో నున్న సంఘపు దూతకు ఇలాగు వ్రాయుము. దావీదు తాళపు చెవి కలిగి ఎవడును వెయ్యలేకుండా తీయువాడును,,ఎవడునుతియ్యలేకుండా వేయువాడునై యున్న సత్య స్వరూపియగు పరిశుద్ధుడు చెప్పు సంగతులు ఏమనగా......................**

ఇక్కడ ప్రభువు మూడు పేర్లతో పిలువ బడుచున్నాడు.

**1. సత్యస్వరూపి.**

తండ్రియైన దేవుడు సత్యమైయున్నాడు.యేసు క్రీస్తు సత్యమై యున్నాడు(యోహాను 14:6)పరిశుద్ధాత్మ దేవుడు సత్యస్వరూపియైన ఆత్మ. ఐతే సత్యము యొక్క పూర్తి స్వరూపము క్రీస్తులోనే ఉన్నది.

**2.పరిశుద్ధుడు.**

దేవుడు పరిశుద్ధుడు అని స్థుతించబడుచున్నాడు.(యెషయ 6:3) ఆయన నామము పరిశుద్ధమైనది. (కీర్తన.111:9) పాపులను పరిశుద్ధులుగా మార్చువాడు పరి శుద్ధతలో నిలువబెట్టువాడు. (1కొరింథి1:2, హెబ్రీ10:14)

**దావీదు తాళపు చెవులు గల వాడు**: తాళపు చెవులు అధికారమునకు గుర్తు. క్రీస్తే సర్వాధికారి.(రోమా 9:5.మత్తయి 28:18)

**పరలోకపు తాళపు చెవులుగలవాడు:** మత్తయి16:19. పరలోక రాజ్యపు తాళపు చెవులు నీకిచ్చెదను.

**మరణము యొక్క తాళపు చెవులు గల వాడు:** ప్రకటన 1:18. మరణము యొక్కయూ, పాతాళలోకం యొక్క తాళపు చెవులు  నాస్వాధీనములో ఉన్నవి.

నాలుగు రోజుల ముందు చనిపోయిన లాజరును బ్రతికించాడు, ఆయన మరణించి మరణమును ఓడించి తిరిగి లేశాడు. ఆయన తిరిగి వచ్చునపుడు ఆయన శబ్దము విని మరణించిన వారందరూ తిరిగి లేతురు. (యోహాను 5:25,28,29 1కొరింథి. 15:51-55)

**మరెన్నడు ఉండకుండ మరణమునే మింగివేస్తాడు:**

ఆయన పాతాళము యొక్క చెవులు గల వాడు. ప్రకటన 1:18. దూతలు పాపము చెసినపుడు పాతాళములో బందించి భద్రము చేశాడు.

(2 పేతురు 2:4,యూదా 6వ)

మారు మనసు పొందని దొంగను పాతాళమునకే పంపాడు. నమ్మని పాపాత్ములందరూ పాతాళములోనే ఉన్నారు. అంత్య దినమున వారిని పాతాళమునుండి విడిపించి తీర్పు తీర్చి నరకానికి పంపనైయున్నాడు.

(ప్రకటన 20:11-15)

పరిశుద్ధ లేఖనములు విప్పుటకు ఆయనే తాళపుచెవి. ఆయన లేకుండా బైబిల్ అర్థము కాదు . ఎల్యాకీము క్రీస్తుకు సాదృశ్యముగా ఉన్నాడు. (యెషయా 22:20-22) .సంఘము యొక్క మంచి లక్షణములు.

8వ. ఈ సంఘమందు తప్పు ఏమియూలేదు గద్దింపుగానీ ఖండింపుగానీ లేదు.

నీక్రియలు నేను ఎరుగుదును.

ఈ సంఘ క్రియలు మంచివిగానే కనబడుచున్నవి. సత్‌క్రియలందు ఆసక్తి గల సంఘము. (తీతు '2:14, 3:8)

**వాక్యము గైకొన్న సంఘము:**

8వ. నీకున్న శక్తి కొంచెమైయుండినను అను మాటను చూడగా ఆ సంఘము అప్పటికి కొన్నాళ్ల క్రితమే స్థాపించబడినదని అర్థము అవుతుంది. అందరూ పేదలు అయినా వారిలో కొన్ని శ్రేష్టమైన లక్షణములు కనబడుచున్నవి.దేవుని మంద చిన్నమంద. లూకా 12:32) అయినా వాక్యమును ప్రేమించిన వారు. వారు వాక్యమును వినువారు కాదు, గైకొను వారు.

**నానామమును ఎరుగననలేదు:**

ఎరుగననుట దేవదూషణతో సమానము. ఎరుగననలేదు అంటే ఎన్ని కష్టాలయినా పడ్డారు. దేవుని ఎప్పుడూ ఎరుగననలేదు అందుకే ఇప్పటికీ నిలచియున్నది.

**ఫలితములు:**

దేవుని వాక్యమును గైకొని ఆయన నామము నిమిత్తము నిలిచిన సంఘము కొరకు మూడు ఆధిక్యతలు ఉన్నాయి.

**1.ఇదిగో ఎదుట తలుపు తీసియుంచి యున్నాను.**

- ద్వారములు అనేకములు ఉన్నాయి. రక్షణ ద్వారము క్రీస్తే. ( యోహాను 10:9)
- విశ్వాస ద్వారము తెరచువాడు ఆయనే. (అపో.కా. 14:27)
- సహవాస ద్వారము ( ప్రకటన 3:20)
- ఆకాశపు ద్వారములు( మలాకి 3:10)
- వెయ్యేండ్ల పరిపాలనలో ప్రవేశించు ద్వారము(యెషయ 26:2)
- పరలోక ద్వారము (ప్రకటన 4:1)
- పరిశుద్ధ పట్టణపు ద్వారము ( ప్రకటన 21:12,13, 25)

ఈ ద్వారములన్నింటిని తెరుచువాడు క్రీస్తే. అయితే ఇక్కడ చెప్పబడిన ద్వారము సువార్త ద్వారము. ఇదిగో నీయెదుట తలుపు తీసి యుంచి యున్నాను అంటే వాక్యము గైకొని నిలిచియున్న సంఘము ఎదుట చుట్టు ప్రక్కల గ్రామములలో సువార్త వ్యాపింప జేయుటకు ద్వారము తెరిచెనని ఇక్కడ అర్థము.

2. యూదులు కాకయే తాము యూదులమని చెప్పుకొని సాతాను సమాజపు వారిని రప్పించెను. వారు వచ్చి నీ పాదముల మీద సాగిలపడి నమస్కారము చేసి ఇదిగో

నేను నిన్ను ప్రేమించితినని తెలుసుకొనునట్లు చేసెదను.( ప్రక. 3:9)

యూదుల యొక్క గొప్ప నిరీక్షణ, ఆశ ఏమిటంటే నూతన యుగంలో తమను బాధ పెట్టినవారు తమ వద్దకు వచ్చి సాగిలపడుదురు అనునది. (యెషయ 45:14,49:23.,60:14. జకర్యా 8:39,44)

వారు వంశమునకు యుూదులైనను సాతాను సమాజమని ప్రభువు చెప్పుచున్నాడు.(అపో. కా . 17:12) వారిని నీయొద్దకు రప్పించెదను అంటే ఇప్పుడు నిజమైన యూదులు ఆత్మీయంగా అర్ధము దేవుని సంఘమే. (గలతీ 3:29.,6:16) అబ్రహాము విశ్వాసులకు తండ్రి . విశ్వాస సంభందులే అబ్రహాము కుమారులు . ఈ ఆదికృత సంఘమునకు ఇవ్వబడినది.శారీరకముగా యూదులైన వారు అంతరంగికంగా యూదులైన సంఘము ఎదుట సాగిల పడుదురని ప్రభువు చెప్పుచున్నాడు. నేటికినీ యూదులకు కఠిన మనస్సు ఉన్నది. (రోమా 11:25)

వారు క్రీస్తుని అంగీకరించని కారణముగా సాతాను సమాజముగా ఎంచబడ్డారు. క్రీస్తుని ఎరుగని వారి స్థితి ఇదే.యూదులై యుండి తమ యూదా మతాచారములను విడిచి అన్యదేశస్తుల సాంప్రదాయాలను ఆచరిస్తున్నారుగానీ దేవుని నమ్మడంలేదు ఇది బాధాకరము.

**3.శోధన కాలములో కాపాడతాను.**

ప్రకటన 3:10.నీవు నాఓర్పువిషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూనివాసులను శోధించుటకు లోకమంతటిమీదకు రాబోవు శోధన కాలములో నేను నిన్ను కాపాడెదను.

మనము ఆయన వాక్యమందు నిలచియుంటేనే అయన మనలను కాపాడ గలడు. (యోహాను 8:31,32)

- ఈ కాలమును గూర్చి ఇలా ఉంది.
- ఆపద తెచ్చు దినము.(యిర్మీయా 30:7.,)
- మహోగ్రత దినము. (యిర్మీయా 30:23)
- యెహోవా దినము బహు భయంకరము. (యోవేలు 2:11)
- ఘోరమైన శ్రమ దినము(ఆమోస్ 8:10)

- ఉపద్రవమును, మహా నాశనము కలుగు దినము.(జఫన్య 1:14-18)
- ఎవరూ సహింపలేని దినము. (మలాకి 3:2)
- ఉరివచ్చునట్టు వచ్చు దినము. (లూకా21:34-36)
- గొఱ్ఱెపిల్ల ఉగ్రత దినము (ప్రకటన 6:17)

ఈ కాలములో సంఘమును దేవుడు కాపాడతాడు. ఎలాకాపాడతాడో చూడండి.

**1థెస్సలోనిక 5:9. ఉగ్రత పాలగుటకు మనలనుదేవుడు నియమించలేదు.**

కాబట్టి ఈ ఉగ్రత దినములలో సంఘము భూమిమీద ఉండదు. ఏడేండ్ల శ్రమల కాలము (ప్రకటన 4:1-19)వరకు ఉంటుంది. అదే తీర్పుకాలము. ఈ కాలములో దేవుని సంఘము భూమిమీద ఉండదు. ఎలాగంటే ప్రకటన 1నుండి 3 అధ్యాయములలో సంఘము అనే పేరు 19 సార్లు ఉన్నది. సంఘము భూమిమీద ఉన్నట్లు ఉన్నది.ప్రకటన 4 నుండి 19 అధ్యాయాల వరకు సంఘము అను పదము కనిపంచుట లేదు, సంఘము భూమిమీద అన్నట్లుకూడా లేదు.

ప్రకటన 7:3,4., 12:17 13:10 .,14:12 లలో కనబడుచున్నవారు యూదులే కానీ సంఘస్తులు కారు. కనునక ఆ శ్రమల కాలములో సంఘము ఎత్తబడుట ద్వారా దేవుడు కాపాడతాడు.లోతు సోయరుకు వచ్చిన తర్వాతనే సోదోమాని దేవుడు అగ్నికి ఆహుతి చేశాడు. (ఆది. 19:15-26)రాహాబు కుటుంబము బయటకు వచ్చిన తర్వాతనే ఎరికోని కాల్చారు. (యెహోషువ. 6:22-26)అలాగే సంఘము ఎత్తబడిన తర్వాతనే లోకము మీద తీర్పు కుమ్మరింపబడుతుంది. (యెషయ26:21)

***హెచ్చరిక.***

ప్రకటన 3:11 నేను త్వరగా వచ్చుచున్నాను ఎవడును నీ కిరీటమును అపహరింపకుండునట్టు నీకు కలిగిన దానిని గట్టిగా పట్టుకొనుము

రక్షణ పోదు గానీ బహుమానము పోతుంది..రక్షణ విశ్వాసం ద్వారా కలిగేది. అది దేవుని వరము, నిత్యమైనది.(ఎఫెసి 2:8,9.,హెబ్రీ 5:9,10.)కిరీటము పనిని బట్టి వచ్చేది. కాబట్టి యోగ్యముగా ప్రవర్తించుచు ప్రభువు పని విశ్వాసంతో నమ్మకంగా కొనసాగించాలి. (అపో. కా. 20:24)

నీకు కలిగినది అంటే........ప్రభువు నీకు ఇచ్చిన పరిచర్య

గట్టిగా అంటే..........నమ్మకముగా

నెరవేర్చకపోతే కిరీటము దొరకదు. (2 తిమోతి. 2:5)

దేవుని గ్రంథములో కొందరు తన అవిదేయతను బట్టి తమ ఆధిక్యతను కోల్పోయారు. ఏశావు జ్యేష్ఠత్వమును కోల్పోయినది కేవలము అవిధేయత వలననే.( ఆది. 25:29-34) రూబేను కూడా జ్యేష్ఠత్వమును కోల్పోయినది కేవలము అవిధేయత వలననే.( ఆది. 49:3,4., 1దిన 5:1,2) షెబ్నా జ్యేష్ఠత్వమును కోల్పోయినది కేవలము అవిధేయత వలననే.( యెషయా 22:15-22) సౌలు రాజ్యము దావీదునకు ఇవ్వబడినది అవిధేయత వలననే (1సమూ. 13:13,14) యూదా అపోస్తలత్వము మత్తీయకు ఇవ్వబడినది కేవలము అవిధేయత వలననే (అపో.కా 1:24-26)

యూదుల వాగ్దానములు అన్యుల స్వంతం అయ్యింది కూడా........(రోమా 11:11.,అపో.కా. 13:45-48)

కనుక ప్రభువు మనకు అప్పగించిన బాధ్యతలను నమ్మకముగా నెరవేర్చని ఎడల బహుమానములు పోగొట్టుకొందుము.

**వాగ్దానములు.**

ప్రకటన 3:12. లో జయించు వారికి ఐదు వాగ్దానములు ఇవ్వబడ్డాయి.

1.జయించు వానిని నా దేవుని ఆలయంలోఒక స్థంభముగా చేసెదను.

పేతురు,యాకోబు,యోహానులు ఆది సంఘమునకు స్థంభములుగా ఎంచబడ్డారు. (గలతీ 2:9)

స్థంభము కదలనిది 1కొరింథి. 15:58) స్థిరముగా ఉండునది. (2తిమోతి. 4:6,7)భారము భరించునది. (ప్రకటన 2:3)

యిర్మీయాకు ఇనుప స్థంభము అని పేరు. (యిర్మీయా 1:18)

అవిధేయత కలిగన వారు ఈ స్థానములోనికి రాలేరు. స్థంభము స్థిరముగా లేనట్లయితే ఆలయమునకు ప్రమాధము. ప్రతి ఒక్కరూ గుర్తించవలసిన సత్యమిది.

2. అందులోనుండి ఇక మీదట వెలుపలికి పోడు.

సంఘ సహవాసము విడిచిపెట్టకూడదు.కీర్తన 23:6 చిరకాలము యెహోవా మందిరములో నివాసం చేయాలి. ఫిలదెల్ఫియా లో భకంపములు ఎక్కువ గనుక పట్టణములోనుండి, ఇళ్లలోనుండి వెలుపలికిపోయేవారు. ఐతే దేవుని పట్టణములో ప్రవేశించువాడు శాశ్వతముగా నిలిచిపోతాడు.

**3 నాదేవుని పేరు వానిపై వ్రాయుదును.**

లేవీ 11:44 నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేల మీద ప్రాకు జీవరాసులలో దేనివలన మిమ్మును మీరు అపవిత్రపరచుకొనకూడదు.

**లేవీ 20:26. యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నా వారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని.**

**కీర్తనలు 99:3 భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు. యెహోవా పరిశుద్ధుడు.**

**యెషయా 4:3 సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**1 కొరింథి 1:2కొరింథులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధ పరచబడినవారై పరి శుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు, నామమున ప్రతిస్థలములో ప్రార్థించు వారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది.**

అతడు దేవుని సేవకు ప్రతిష్టించబడినవాడు,దేవునికొరకే జీవించి సేవించువాడు అని భావము. (గలతీ 2:20)పాపియైన మానవుడికి దేవుడు ఇంత ఆదిక్యతను ఇచ్చాడంటే ఎంత ప్రేమ గలిగినవాడు. నరులకు దేవుని ప్రాధాన్యత అర్థం కాలేదనే చెప్పాలి. దేవుని నమ్ముతున్నారు, కానీ ఆయన శక్తిని ఆశ్రయించడంలేదు. దేవుని పేరు పెట్టబడిన దేవుని జనాంగముదేవుని కోసం బ్రతకాలి. లోకం కోసం కాదు.

4.నూతనమైన యెరూషలేము అను నాదేవుని సట్టణము పేరు వానిమీద వ్రాయుదును. అనగా పరలోకము లో పౌరసత్వము కలిగిన వాడు. (ఫిలిప్పి 3:20)

నా క్రొత్తపేరు వ్రాయుదును. (ప్రకటన 19:12)**ఏమిటా క్రొత్తపేరు**.?

...శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగొడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈఇద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి తన సిలువవలన ఆద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధాన పరచవలెనని యీలాగు చేసెను గనుక

ఆయనయే మనకు సమాధానకారుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము, కాబట్టి మీరిక మీదట పరజనులును, పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునైయున్నారు. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తులులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు.

(16వ వచనం) గమనిస్తే సిలువవలన, ధర్మశాస్త్రము వలన వచ్చిన ద్వేషమును సంహరించి దాని ద్వారా వీరిద్దరిని అనగా యూదులను, అన్యజనులను ఏక శరీరంగా చేసి తన యందు నూతన పురుషుడిగా సృష్టించాడని పౌలు బోధిస్తున్నాడు. ఆ నూతన పురుషుడే ప్రపంచ మేధావుల, జ్ఞానుల ఆలోచనలకు అందని **నూతన పురుషుడు క్రైస్తవుడు.**

**అపొ.కా 11:26 వారు కలిసియొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.**

**1 పేతురు 4:16 ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గు పడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను.**

క్రైస్తవుడు అనేపేరు మనకు పెట్టబడినది. దానిని కాపాడుకోవాలి. అప్పుడే దేవుని బహుమానాలు మనము స్వంతము చేసుకోగలము. ............ఆమేన్

# ప్రకటనగ్రంథము - లవొదికయసంఘము

లవోదికయ అను పేరు గల పట్టణములు ఆరు ఉన్నాయి. కానీ ప్రకటన గ్రంథములో నున్న పట్టణము లైకస్ నది ఒడ్డున ఉన్నది. ఇది ఫిలదెల్ఫియాకు ఆగ్నేయంగా 70మైళ్ల దూరములో ,ఎఫెసుకు తూర్పుగా 100 మైళ్ల దూరములోను, కొలస్సికి 12 మైళ్ల దూరములోను, హియరపోలికి 13 మైళ్ల దూరంలోను ఉన్నది. దీనిని సిరియా వాడైన అంతియోకస్ క్రీ.పూ. 3 వ శతాబ్దములో కట్టించి తన భార్య అయిన లవోడీస్ పేరున లవోదికయ అని పిలిచాడు. ఇది ఎఫెసు నుండి పెర్గమునుండి ఆసియావైపు వెళ్లు గొప్ప రహదారిమీద ఉన్నది. అందువలన ఇది గొప్ప వ్యాపార కేంద్రముగా ఉన్నది. ఇందులో వెలగల వస్త్రములు ఈదినములలో టెర్లిన్,టెరికాటన్ ఉన్నట్టు అప్పుడు లవోదికయలో ట్రమిట్, ట్రిమిటేరియన్ అను వస్త్రములు కు ప్రసిద్ధి గా ఉండేది. వైలెట్,నలుపు రంగు గల ఉన్నికి ప్రసిద్ధి. వైద్యమునకు మంచి కేంద్రము. ముఖ్యముగా కండ్లకు కాటుక తయారు చేయుటలోను, చెవులకు తైలాన్ని తయారుచేయుటలోనూ పేరుగాంచినది.కన్నుల కాటుకకు ప్రసిద్ధి గాంచిన లవోదికయ దేవుని దృష్టిలో గ్రుడ్డి దానిని అని ఎరుగకుండుట ఆశ్చర్యము. లవోదికయ వలె అనేక సంఘములు , వ్యక్తులు ఇలాంటి అంధకార స్థితిలోపడి తమ ఆత్మీయతను ఎరుగని స్థితిలో ఉన్నారు. ఈలవోదికయ వైద్య నైపుణ్యముచేత తనకున్న అత్యధిక ధన సంపత్తి చేతను గర్వా:ధులై చివరికి దేవుడు తనకు తనకు అవసరము లేదు అను స్థితికి దిగజారినది. దీనిలో వేలకొలది యూదులు ఉన్నారు. వీరు చాలా భాగ్యవందులు, పలుకుబడి గల వారు. అందువలన సమస్తము ఎక్కువగానే ఉండడం వలన దేవునితో పనిలేదు అన్నదట్టు ఉన్నారు.

ఇప్పుడు లవోదికయ పట్టణప్రాంతం కూలిపోయానది. కనీసం ఒక క్రైస్తవుడు కూడా అక్కడ లేడు. ఇక్కడ సిసిరో కోర్టు నిర్వహించెడివారు. జూపిటర్ అనే దేవతను ఆరాధించేవారు. చివరికి భూకంపముల ద్వారా ఆ పట్టణము విడిచిపెట్టబడినది. విడిచిపెట్టబడిన శిధిలాలలో రెండు రోమను ధియేటర్‌లను, ఒక స్టేడియంను, నిర్మించారు.

**చరిత్ర**

పౌలు కొలస్సయులకువ్రాసిన పత్రికను గమనించినట్లయితే ప్రకటన గ్రంథములో లవోదికయను గురించి వ్రాయకముందే సుమారు 35 సంవత్సరముల నుండి అక్కడ సంఘము ఉన్నట్లు అర్థం అవుతుంది. కొలస్సీ 2:1 ప్రకారము పౌలు ఎప్పుడుకూడా లవోదికయను సందర్శించి సేవ చేసినట్టు కనబడదు. బహుశ పౌలు ఇక్కడ సంఘం కోసం ప్రార్థించి ఉండవచ్చు.ఎపఫ్రా అనునతడు కొలస్సీ,లవోదికయ స్థాపనలో ప్రయాసపడినట్లు ప్రార్థనలో వీరికొరకుపోరాడుచున్నట్లు చూడగలము. కొలస్సీ 4:12-15. కొలస్సీ లవోదికయ చాలా దగ్గరగా నున్న జంట నగరాలు వీటి మద్య దూరము 13మైళ్లు . కాబట్టి సహోదరులు వెళ్లి వాక్య పరిచర్య చేయు అవకాశము కలదు.కొలస్సీ 4:16లో కొలస్సీయులకు వ్రాసిన పత్రికను లవోదికయ లోనూ చదివించుకొనమని పౌలు వ్రాశాడు.దీని ఆర్థము ఒక సంఘమునకు అవసరమైన సంగతులు మరొక సంఘమునకు కూడా అవసరమని అర్థము.

ఆమెన్ అను వాడు చెప్పు సంగతులు ఏమనగా...........................

ఆమెన్ అంటే తథాస్తు, ఔను, అలా జరుగును గాక అని అర్థము. 2కొరింథి. 1:20.దేవుని వాగ్దానములు ఎన్నియినను మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకు, క్రీస్తునందు నిశ్చయములు. అంటే స్థిరమైన, నమ్మకమైన వాస్తవముగా నెరవేరునని ***అర్థము.***

**నమ్మకమైన సత్య సాక్షి.........**

యేసు క్రీస్తు నమ్మదగిన వాడు. సువార్తలలో క్రీస్తు దేవుని హృదయమును గూర్చి మానవులకు నమ్మకమైన సాక్ష్యమిచ్చిన వాడు. విశ్వాసి కూడా క్రీస్తుని గూర్చి నమ్మకంగా ఉండాలి.

**దేవుని సృష్టికి ఆదియైన వాడు.**

అనగా సర్వసృష్టికి ఆయనే కారణభూతుడు అని భావము. మొదట సృష్టింప బడిన వాడు అనికాదు.అయన అన్నింటికంటే ముందుగా ఉన్నవాడు, సర్వసృష్టికి కారణభూతుడు. (కొలస్సీ1:15,16., యోహాను 1:1-3) ఇక్కడ ఆది అను పదమునకు ఆర్కే అని ఉన్నది.అనగా క్రీస్తు అన్నింటికి మూలము, కర్త అనే భావము- సమస్తము ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు

ఆయనే మొదటి వాడు, కడపటివాడు. ప్రకటన 1:18., 22:13)

***తప్పు***

**ప్రకటన3:14-20 నీక్రియలను నేను ఎరుగుదును.**

సంఘము యొక్క ఆత్మీయస్థితి చాలా భయంకరముగా ఉన్నది.నులి వెచ్చని బ్రతుకు ఇది అంతరంగ శత్రువు. స్వార్థము, అంధత్వము, గర్వము ప్రభువు పనిని పాడుచేస్తాయి.దేవుని భక్తి ప్రార్థన, ధ్యానము సన్నగిల్లి అహంభావము పెరిగినది. వారి స్థితి నులి వెచ్చగా నుండుట ఆత్మీయంగా హీన స్థితిని తెలియజేస్తుంది.

***నీవు దౌర్భాగ్యుడవు.***

దౌర్భాగ్యుడు అంటే తిట్టడము కాదు. దిగజారిన ఆత్మీయ స్థితి.శరీరాను సారముగా ప్రవర్తించువాడు ధౌర్భాగ్యుడు.

**రోమా 7:22,23అంతరంగ పురుషుని బట్టి దేవుని ధర్మ శాస్త్రమునందు నేను అనందించు చున్నాను గానీ వేరోక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది నామనస్సు నందున్న ధర్మ శాస్త్రముతో పోరాడుచూ నా అవయవములలోనున్న పాప నియమమునకు నన్ను చెరపట్టి లోబరచుకొనుచున్నది. అయ్యో నేనెంత ధౌర్భాగ్యుడను. ఇట్టి మరణమునకులోనగు శరీరమునుండి నన్ను ఎవడు విడిపించును?**

**రోమా 6:12 చావునకు లోనైన మీ శరీరమునందు పాపమును ఏలనియ్యకుడి.**

**రోమా 8:13. మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల చావవలసి యున్న వారే గానీ ఆత్మచేత శరీర క్రియలు చంపిన యెడల జీవించెదరు.**

(యోబు 34:15.,యిర్మియా. 12:12, మత్తయి24:22)

**రోమా 13:14. శరీరేశ్చలు నెరవేర్చుకొనుటకు శరీర విషయమై ఆలోచన చేసుకొనుడి.**

**1కొరింథి. 15:19 ఈ జీవిత కాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షణ గల వారమైన ఎడల మనుషులందరికంటే ధౌర్భాగ్యులమైయుందుము.**

***దిక్కుమాలిన వాడవు.***

దేవుడు తోడు లేనివాడు . దేవునికి దూరమైన స్థితిని దిక్కుమాలిన స్థితి అంటారు.

ఎవరైనా తల్లి దండ్రులు లేని వారు ఉంటే వారిని దిక్కులేని వారు అని అంటున్నాము. కానీ నిజమైన దిక్కులేనివాడు దేవునికి దూరంగా ఉన్నవాడు.దేవుడు యుగ సమాప్తి వరకు తోడుగా ఉంటానన్నాడు. భూమి మీద ఉన్న ప్రమాదాన్ని ఎరిగి పరలోకమలో స్థలాన్ని సిద్ధపరిచాడు.

**యోహెూషాపాతు ప్రార్థన.**

**2 దిన 20:12 మాదేవా నీవు వారికి తీర్పు తీర్చవా? మామీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్దముచేయుటకు మాకు శక్తి చాలదు, ఏమీ చేయుటకును మాకు తోచదు నీవే మాకు దిక్కు** అని ప్రార్థన చేసెను.

***దరిద్రుడవు.***

ఫిజికల్ మీనింగ్ ఏమిటంటే తినడానికి ఆహారం, కట్టుకోవడానికి వస్త్రాలు, ఉండడానికి గూడు లేని వానిని దరిద్రుడు అంటారు.ఈ దరిద్రత ఎలా కలుగుచున్నా బైబిల్ మాత్రం ఆత్మీయ వివరణను ఇస్తుంది.

**1 సముయేలు. 2:7. యెహెూవాయే దరిద్రమును, ఐశ్వర్యమును కలుగ జేయువాడు.**

**సామెతలు 10:15.దరిద్రుని పేదరికము కోరిక నాశన కరము.**

**19:11 దరిద్రుడు తన స్నేహితులను పోగొట్టుకొనును.**

ఆత్మీయార్థము.

**మత్తయి . 6:19 పరలోకంలో ధనము కూర్చుకొనుడి**

**సామెతలు. 14:24.జ్ఞానుల ఐశ్వర్యము వారికి భూషణము.**

**యెషయ. 33:6. యెహెూవా భయము వారికి ఐశ్వర్యము.**

**1కొరింథి. 1:6. ఇహమందు ధనవంతులైన వారు గర్విష్టులు కాక అస్థిరమైన ధనమునందు నమ్మిక యుంచక సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవునియందు నమ్మిక యుంచుడి.**

***గ్రుడ్డివాడవు.***

వీరికి బాహ్యంగా మంచి నేత్రములున్నవిగానీ ఆత్మీయంగా గ్రుడ్డివారు.ఆత్మీయమైన గ్రుడ్డి తనములు

- 1. క్రీస్తుని అంగీకరించని గ్రుడ్డితనము. -2కొరింథి. 4:4
- 2.వేషధారణ అనే గ్రుడ్డితనము. - మత్తయి. 23:17-26
- 3.బ్రతుకు సరిలేరి గ్రుడ్డితనము- 2పేతురు 1:5-9
- 4. ప్రేమలేని గ్రుడ్డితనము-1యోహాను 2:11

వీరు విశ్వాసులైయుండియూ గ్రుడ్డివారు అయినను వీరు తన గ్రుడ్డితనమును గుర్తించలేని స్థితిలోఉన్నారు. ఇది చాలా ఘోరమైనది. యెహాను. 9:40,41

***దిగంబరుడవు.***

వస్త్రములేని స్థితి. వీరికి బాహ్యమైన వస్త్రాలు ఎక్కువగా ఉన్నవిగానీ ఆత్మీయ వస్త్రాలు లేవు.

ఆత్మీయ వస్త్రాలు కొన్ని ఉన్నాయి.

- 1. దీనమనస్సు.........1పేతురు. 5:5
- 2.పరిశుద్దత,నీతి.............ప్రకటన 19:8.
- 3.న్యాయప్రవర్తన..........యోబు. 29:14
- 4.సాత్వీకము,ప్రేమ.......కొలస్సీ 3:12,14.

పై వస్త్రాలు లేకపోవడం చాలా బాధాకరము.

**ప్రకటన 3:.18వ.నీవు ధనవృద్ధి చేసికొనునట్టు అగ్నిలో పుటము వేయబడిన బంగారము నాయొద్ద కొనుము.**

పుటము వేయబడిన బంగారము అంటూ కల్తీలేని బంగారము . ఇది అలంకారముగా చెప్పబడినది.

- 1.విశ్వాసమునకు గుర్తు. 1పేతురు. 1:7.
- 2.వాక్యమునకు గుర్తు. కీర్తన 19:9,10.,119:72

ఈ సంఘము విశ్వాసములోనూ, వాక్యానుసారమైన జీవితములోను వెనుకబడి యున్నది. కాబట్టి ఆత్మీయంగా అభివృద్ధి చెందాలని దేవుని ప్రోత్సాహము.

3:18. నీ దిశమొల సిగ్గు కనబడకుండునట్టు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను.

నీతి పరిశుద్ధత అను వస్త్రాలు ప్రభువు తన వద్దకొనమంటున్నాడు అవి లోకంలో కోట్లు ఖర్చు చేసినా దొరికేవి కావు. అవి దేవుని దగ్గర మాత్రమే ఉండేవి. అవి అడిగితే ఇస్తాడు.

కన్నులకు కాటుక తయారు చేయుటకు ఆ ప్రాంతము ప్రసిద్ధి చెందినదే గానీ ఆత్మీయ నేత్రాలకు కలిగిన గ్రుడ్డి తనాన్ని తొలగించుటకు వారియొద్ద కాటుక పని చేయదు. వారు ఆత్మీయ దృష్టికి వ్యాది కలిగియున్నారు.

సంపాదన అంతా ఇచ్చి బుద్ధి తెచ్చుకోమంటున్నాడు.

అంటే మనవుని సంపాదన దేవుడిచ్చు బుద్దికి సాటిరాదు. మనిషి బ్రతకాలంటే ధనము కారణము కానేకాదు. బుద్ధి అనేది దేవుడిచ్చేది. బుద్ధి అంటే దేవుని తెలుసుకొని ,దేవునికోసం బ్రతకడం.బుద్ధికలిగిన కన్యకలు దేవునికోసం ఎదురు చూశారు. బుద్ధిలేని కన్యకలు నిర్లక్ష్యం చేశారు. దేవుని భాషలో అంలే దైవ భయము. బుద్ధి జ్ఞాన సర్వసంపదలు క్రీస్తునందు గుప్తమైయున్నవి.

**ప్రకటన 3:19వ. నేను ప్రేమించు వారిని గద్దించి శిక్షించుచున్నాను. ఆసక్తి కలిగి మారు మనసు పొందుము.**

దేవుడు ప్రేమాస్వరూపి. ఆయనలో ద్వేషములేదు.దేవుడు గద్దించేది మన మేలు కోసమే.

**సామెతలు 13:24కుమారుని ప్రేమించువాడు వానిని శిక్షించును.**

20వ. తలుపు తెరుచుట అంటే లోక జ్ఞానముతో, అపవిత్రమైన తలంపులతో, పనికిరాని చెత్తతో పేడుకుపోయిన మానవ హృదయం కుళ్లిపోయి మూసుకుపోయింది. అందుకే యిర్మియా గ్రంథములో హృదయం అన్నింటికంటే మోసకరమైనది అని వ్రాయించాడు దేవుడు. ఇప్పుడు ఈ భయంకర హృదయం తెరువ బడాలి.

మానవ దేహము దేవుని ఆలయము. పరిశుద్ధాత్మకు నిలయము. అయితే ఆ ఆలయమైన హృదయము దెయ్యానికి నివాస స్థానమయినది. దేవుని మందిరమయిన హృదయాన్ని దెయ్యం ఆక్రమించి పవిత్రమైన ఈ స్థానాన్ని అపవిత్రమైన వాటితో నింపాడు అపవాది.

**మార్కు. 7:21. లోపలినుండి అనగా మనుషుల హృదయంలోనుండి దురాలోచనలు, దొంగతనములును,జారత్వములును,నరహత్యలును,**

**వ్యభిచారములును,లోభములును, చెడుతనములును,కృత్రిమములును, కామవికారములును మత్సరములును,దేవదూషణయూ, అహంబావమును, అవివేకమును వచ్చును, ఈ చెడ్డవన్నియు లోపల నుండి(హృదయంలోనుండి)బయలు వెళ్లి మనిషిని అపవిత్ర పరుచును**.

దేవుడు పరిశుద్ధ స్థలములలో నివశించువాడు. అపవిత్రమైన మానవ హృదయంలో ఎలా నివశిస్తాడు? అందుకే హృదయం యొక్క తలుపు తెరిస్తే లోపలికి వచ్చి దెయ్యాన్ని తరిమేసి తండ్రి, తాను నివాసం చేస్తాను అని పిలుపునిస్తున్నాడు.

(20వ)భోజనము చేయుదము. అను మాట చాలా అర్ధవంతమైన, విశాలమైన పదము.

గ్రీకులు ప్రతిరోజు మూడు సార్లు భోజనము చేస్తారు.

ఉదయం అల్పాహారము.(బ్రేక్ఫాస్ట్) దీనిని గ్రీకు భాషలో అక్రటస్మా అంటారు. అంటే కొంచెం మాత్రమే తింటారు.

మధ్యాహ్నము. పనిచేయు స్థలమునందు కొద్దిపాటి భోజనము భుజిస్తారు. దీనిని గ్రీకులో అరిస్టాన్ అనిఅంటారు.

రాత్రి భోజనము కడుపునిండా తింటారు. దీనిని అందరూ కూర్చుని, నిదానంగా ముచ్చటలాడుచూ, సమయము తీసుకొని భోజనం చేస్తారు. ఇక్కడ వాడిన గ్రీకు మాట డయ్యాప్నాన్ అనే మాట. ప్రభువు మనతో సమృద్ధిగా, సంపూర్ణముగా, ఆనందముతో సహవాసం చేయుటను ఈ వాక్యము చూచిస్తుంది.

<u>**జయించు వారు**</u>

లోకమును జయించిన వారు. అపవాదిని జయించిన వారు, శరీరమును జయించినవారు. భూమిమీద దేవునికి విరోధమైన వాటిని పూర్తిగా జయించిన వారికి దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. దేవుని నమ్ముకున్నవారు జయించిన వారు కాదు. దేవుని కోసం బ్రతికిన వారు జయించిన వారు. దేవుని ప్రేమించినవారు. దేవుని ఆజ్ఞకులోబడి జీవించిన వారు బహుమతులు పొందుతారు.

# నాలుగు జీవుల సారాంశము

ప్రకటన గ్రంథము– ఏడు ముద్రలలో ఉన్న నాలుగు ముద్రల రహస్యములు

**మొదటి ముద్ర విప్పుట వలన కలుగు ఫలితము:** ( ప్రకటన 6:1,2)

ఆ గొఱ్ఱెపిల్ల ఆ యేడు ముద్రలలో మొదటిదానిని విప్పినప్పుడు నేను చూడగా ఆ నాలుగు జీవులలో ఒకటి రమ్ము అను ఉరుమువంటి స్వరముతో చెప్పుట వింటిని. ఉరుమువంటి స్వరముతో పలుకు జీవి సింహము

> **ప్రకటన 6:2 మరియునేను చూడగా ఇదిగో ఒక తెల్లని గుఱ్ఱము కనబడెను.దానిమీద ఒకడు విల్లు పట్టుకొని కూర్చుండియుండెను. అతనికి ఒక కిరీటమియ్యబడెను. అతడు జయించుచు జయశాలిగా బయలుదేరెను.**

పైన వ్రాయబడిన వాక్యములో తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి యేసుక్రీస్తు అని గుఱ్ఱము సువార్త కు చూచన అని చాలా మంది యేసుక్రీస్తు అని చెపుతుంటారు. కారణము తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్నాడు కాబట్టి.తెలుపు పరిశుద్ధతకు గుర్తు కాబట్టి. వాక్యము అలంకార రూపములో వ్రాయబడియున్నది. ఇక్కడ పోలికలే కాదు పరిస్తితినికూడా గమనించాలి. మొదటి నుండి దేవుని ప్రజలను మోసం చేయడం అపవాదికి అలవాటు. ఈ విషయాన్ని మరచిపోకూడదు.

**<u>ఈ వ్యక్తి క్రీస్తు విరోధి అనడానికి చాలా విషయాలు ఉన్నాయి.</u>**

- తెలుగు క్రొత్త తర్జుమాలో ముద్రలు విప్పుచున్న క్రీస్తును గురించి 'ఆయన'అని గౌరవ పదము వాడబడినది. (6:1,3,5,7,9,12 వచనాలు గమనించండి)
- ఇక్కడ గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తిని గూర్చి ఒకడు,ఇతడు,అతనికి అనే పదములు ఉపయోగించ బడ్డాయి.(2,4,5,8 వచనాలు గమనించండి)

గ్రంథములు విప్పుచున్న వ్యక్తి క్రీస్తు,

రమ్ము అని ఉరుము వంటి శబ్దముతో పిలుస్తున్నది సింహము అనే

మొదటి జీవి. పిలువగా వచ్చినవాడు మూడవవ్యక్తి అని అర్థము చేసుకోవాలి. ముద్రము విప్పుచున్న క్రీస్తు వెళ్లి ఆ గుఱ్ఱము మీద ఎక్కి వచ్చినట్లు వ్రాయబడలేదు. అలా సాధ్యం కాదని గ్రహించాలి. కాబట్టి ఈ తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి **క్రీస్తు కాదు.**

- యేసు క్రీస్తు దానియేలు 70వ వారమైన ఏడు సం॥ల కాలములో ఆఖరులో శ్రమలు ముగిచిన తరువాత రావడం జరుగుతుంది. (మత్తయి 24:29-31)

కానీ ఇతడయితే ఏడు సంవత్సరముల శ్రమల కాలమున ఆరంభ సమయమున వచ్చినట్లు ఇక్కడ ఉన్నది. కాబట్టి ఇతడు క్రీస్తు విరోధియే గానీ క్రీస్తు కాదు.

- ప్రకటన గ్రంధములో యేసు క్రీస్తు సంపూర్ణవిజయమునకు సూచనగా అనేక కిరీటములున్నాయి. (ప్రకటన 19:12లో ఉన్న కిరీటములులు శిరస్సున ధరించునవి అని అర్థం వచ్చుచున్నది.)కానీ ప్రకటన 6:2 లో ఉన్న వ్యక్తికి ఒక కిరీటమే కనబడుచున్నది. ఇక్కడ ఇతనికి ఇవ్వబడిన కిరీటమునకు మూలభాషలో పుష్పము అని అర్థము వచ్చుచున్నది.అది మనుష్యుల చేత ఇవ్వబడినదని అర్థం అవుతుంది. కనుక **ఇతడు క్రీస్తు విరోధి.**

*నోట్ : క్రీస్తు విరోధి అనే పదం స్తానములో అనేక మంది బోధకులు అంత్యక్రీస్తు అని అంటున్నారు. ఈ పదము బైబిల్‌లో లేదు. దయచేసి 'అంత్యక్రీస్తు అనే పదమును వాడకండి. క్రీస్తు విరోధి అనే పదము వాడండి.*

- ఇక్కడ గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి చేతిలో విల్లు కనబడుచున్నది. అయితే యేసుక్రీస్తు విల్లు పట్టుకున్నట్టు క్రొత్త నిబంధనలో ఎక్కడా వ్రాయబడలేదు.

(ప్రకటన 19:15లో నోటనుండి రెండంచుల ఖడ్గము బయలు వెడలుచున్నది. అని వ్రాయబడియున్నది) ఈ వ్యత్యాసమును బట్టి ప్రకటన 6:2 లో ఉన్నవాడు క్రీస్తు కాదు ఖచ్చితంగా క్రీస్తు విరోధియే అని తేటగా అర్థమవుతున్నది.)

## ***<u>కొన్ని ప్రశ్నలు.</u>***

1. ఇతడు తెల్లని గుఱ్ఱము మీద వచ్చినట్టు ఉన్నది. తెలుపు సమాధానమునకు గుర్తు కదా? అనే ప్రశ్న ఉద్భవిస్తుంది కదా?

**జవాబు: 2 కొరింథి. 11:14.**

**2 కొరింథి 11: 13-15. ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**2 తిమోతి 4:1, 2. అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.**

**యాకోబు 3:15. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

అపవాది వేషం వేసుకుంటున్నాడే గానీ నిజంగా వెలుగు కాదు. అలాగే సాతాను అనుచరులు నీతి పరిచారకుల వేషం వేసుకుంటున్నారే గానీ నిజంగా నీతి పరిచారకులు కాదు. ఇది మోసం అని అర్థము అవుతున్నది. అలాగే ఇక్కడ క్రీస్తు విరోధి క్రీస్తు వలే నటిస్తూ మోసం చేయడానికి తెల్ల గుఱ్ఱము మీద వస్తున్నాడు.

***ఎలాంటి మోసం:***

ఇతను మొదట సమాధానమును కాంక్షించేవాడుగా, నీతి మంతుడిగా కనబడడానికి కారణము

మత్తయి 24:4,5 వచనాలలో క్రీస్తు చెప్పిన మోసగాళ్లలో ఒకడు ఇతడే నని గ్రహించాలి.క్రీస్తునని మోసగించే వారిలో ఇతడు ముఖ్యుడు.

దానియేలు 8:23. క్రూర ముఖము గలవాడును, యుక్తి గలవాడునై యుండి, ఉపాయము తెలిసికొను ఒకరాజు పుట్టును.

**తెల్లని గుఱ్ఱము మీద వచ్చుటయే మోసం చేయడానికి ఉపాయము.**

దీనిని గురించి యేసుక్రీస్తు ముందే చెప్పారు.

**యోహాను 5:43. నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను, మీరు**

**నన్ను అంగీకరించరు, మరియొకడు తన నామమున వచ్చిన యెడల వానిని అంగీకరింతురు.**

యేసుక్రీస్తు పైన చెప్పినట్లుగానే అతను చేస్తున్న మోసాన్ని బట్టి అతనే మెస్సీయ అని ప్రజలు నమ్ముతారు..దానియేలు9:27 లో ఉన్న రాజు ఇతనే. దీని ప్రకారము వారమునకు నిబంధన చేసుకొందురనే మాట ప్రకారము ఏడు సంవత్సరములు నిబంధన చేసుకుంటారు. ఇది దేవుని ఆత్మ నియమించని నిబంధన యెషయ30:1, మరియు మరణముతో నిబంధన యెషయ 28:15, తెల్లని గుఱ్ఱమును గురించిన భావము ఇదే.

దానియేలు 7:25 ప్రకారము మూడున్నర సం॥ములు మాత్రమే ఇతని పాలనలో ఉండి తరువాత దానియేలు 9:27 ప్రకారము హేయమైన వస్తువును, లేదా విగ్రహాన్ని తెచ్చి దేవాలయంలో పరిశుద్ధ స్థలములో ఉంచుతాడు. పూజించమని వత్తిడి తెస్తాడు. అప్పటి వరకు ఇతనే మెస్సీయ అని నమ్మిన ఇశ్రాయేలీయులు ఇప్పుడు ఈతని మోసమును గ్రహిస్తారు.ఇదే తెల్లని గుఱ్ఱమును గురించిన భావము.

- ఇతనికి కిరీటము ఇవ్వబడినట్లు వ్రాయబడియున్నది. కిరీటము అధికారమును చూపించుచున్నది.ప్రకటన17:12,13లో ఉన్నట్లు రోమాకు సంబంధించిన పదిమంది రాజులు ఇతనికి అధికారమును ఇస్తారు. ఇదే కిరీటము యొక్క భావము.
- ఇతనికి ఇవ్వబడిన విల్లు ఇవ్వబడినట్లు వ్రాయబడియున్నది.

విల్లు ఉన్నది కానీ , బాణములు లేవు. ఇదీ మోసమే.

**రెండవ ముద్ర విప్పినప్పుడు కలుగు ఫలితములు:**

**ప్రకటన 6:4. ఆయన రెండవ ముద్రను విప్పినప్పుడు రమ్మ అని రెండవ జీవి (అనగా దూడ వంటి జీవి చెప్పెను.) అప్పుడు ఎర్రనిదైన వేరొక గుఱ్ఱము బయలుదేరెను.**

ఎరుపు అపాయమునకు గుర్తు. ఘట సర్పము , వేశ్య కూర్చున్న మృగము యొక్క రంగు కూడా ఎరుపు రంగే. (ప్రకటన 12:3.,17:3) అంటే దీని అర్థము ఏమిటి? ఆ దినములు అపాయకరముగా ఉంటాయి. ఎరుపు అనేది రక్తపాతమునకు సూచన. గమనించినట్లయితే మొదటి గుఱ్ఱము కాలంలో ఉన్న శాంతి భద్రతలు రెండవ గుఱ్ఱము కాలంలో రక్త పాతమునకు దారి తీస్తాయి. అశాంతి, అలజడి,రక్కపాతము

ఈ కాలంలో సాధారణముగా మారిపోతాయి.

4 వ. మనుషులు ఒకనినొకడు చంపుకొనునట్లు,భూలోకములో శాంతి సమాధానములు లేకుండా చేయుటకు ఆ గుఱ్ఱము మీద కూర్చున్న వానికి అధికారము ఇవ్వబడెను.

ఇది మన ప్రభువైన యేసుక్రీస్తు చెప్పినదే. (మత్తయి. 24:6,7) గుఱ్ఱము మీద కూర్చున్న వానికి ఖడ్గము ఇవ్వబడినది. ఇది యుద్దానికి చూచన. అనగా ఈ కాలములో యుద్దములు అధికముగా జరుగుతాయి. ఇవన్నీ ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయి. క్రీస్తు విరోధి భూమి మీద సమాధానము లేకుండా చేయుటకు పంపబడినవాడు. (దానియేలు8:23-25)

***<u>మూడవ ముద్రను విప్పినప్పుడు కలుగు ఫలితములు</u>***

**ప్రకటన 6:5 ఆయన మూడవ ముద్రను విప్పినప్పుడు రమ్ము అని మూడవ జీవి (అనగా మనుష్యుని ముఖము గల జీవి) పిలిచెను. అప్పుడు నల్లని గుఱ్ఱము కనబడెను, దానిమీద ఒకడు త్రాసు పట్టుకొని కూర్చుండియుండెను.**

నలుపు రంగు కరువు కాటకాలకు గుర్తు.ఈ కాలములో భయంకరమైన కరువు సంభవిస్తుంది అనడానికి ఈ గుఱ్ఱముచూచనగా కనిపిస్తుంది. దేవుని వాక్యము కరువును గురించి చెప్పినది. ఖడ్గముతో చనిపోయేవారు వెంటనే కొంత బాధతో చనిపోతారు. కరువుతో చనిపోయేవారు ఆహారము లేక, రోజుల తరబడి నరాలు ఎండిపోతూ, ఆకలితో అలమటిస్తూ చనిపోతారు. గమనించండి.

**విలాప వాక్యములు. 5:10. మహా క్షామము వలన మా చర్మము పొయ్యి వలె నలుపెక్కెను.**

**విలాప వాక్యములు. 5:10క్షామ హతులు భూ ఫలములు లేక క్షీణించి పోయెదరు.ఖడ్గ హతులు క్షామ హతుల కన్నా భాగ్యవంతులు.**

వ్యవసాయం లేక వ్యవసాయం చేసే రైతులు లేక కరువు వస్తుంది. రియల్ ఎస్టేట్ బిజినెస్ దీనికి 100శాతము కారణం అవుతుంది. పంటలు పండే భూములను వ్యాపారం నిమిత్తం రియల్ ఎస్టేట్ ముసుగులో నాశనం చేస్తారు. కరువురాక ఏమి వస్తుంది. యుద్దములకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. యుద్ధములలో వాడే విషపదార్ధాల వలన భూములు విషపూరితం అయిపోయి పంటలు పండవు, ఫలితంగా ఆహార

కొరత ఏర్పడుతుంది.యుద్ధములు ప్రపంచమంతా జరుగుతాయి, కనుక కరువు కూడా ప్రపంచమంతా వస్తుంది.

ఈ గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి చేతిలో త్రాసు ఉన్నది. అంటే ఆహారము దొరకక తూనికల ప్రకారం తక్కువ ఆహారము ఎక్కువ ధరలకు అమ్ముతారని దీని భావము.(యెహెజ్కేలు. 4: 9,10, లేవి. 26:26 గమనించండి)

***<u>నాలుగవ ముద్ర విప్పినప్పుడు కలుగు ఫలితములు.</u>***

**ప్రకటన 6:7,8.ఆయన నాలుగవ ముద్రను విప్పినప్పుడు రమ్ము అని నాలుగవ జీవి (పక్షిరాజు వంటి )చెప్పుట వింటిని.అప్పుడు నేను చూడగా ఇదిగో పాండుర వర్ణము గల గుఱ్ఱము కనబడెను.దానిమీద కూర్చున్న వాని పేరు మృత్యువు.మృతుల లోకము వానిని వెంబడించెను.**

పాండుర వర్ణము నీరస స్థితికి, రక్త క్షీణతకు గుర్తు. ఈ పాలిపోయిన రంగు జీవములేనిది అని అర్థం ఇచ్చుచున్నది. ఇది శవానికి గుర్తు. యుద్ధానంతరం జబ్బులు,తెగుళ్లు, అంటువ్యాదులు, కరువులు వస్తాయి.

పాత నిబంధన గ్రంథములో అవిధేయులయిన వారికి నాలుగు రకాల శిక్షలు దేవుడు విధించాడు

1.కరువు 2.ఖడ్గము 3.తెగులు 4.మృగములు

యిర్మియా. 15:2,3. యెహెూవా ఇలాగు సెలవిచ్చుచున్నాడు.చావునకు నియమించబడినవారు చావునకును,ఖడ్గమునకు నియమించబడినవారు ఖడ్గమునకును, క్షామమునకు నియమించబడినవారు క్షామమునకును,చెరకు నియమించబడినవారు చెరకును పోవలెను.

3 వచనం. యెహెూవా వాక్కు ఇదే చంపుటకు ఖడ్గము, చీల్చుటకు కుక్కలు, తినివేయుటకు,నాశనము చేయుటకు ఆకాశపక్షులు,భూమృగములు అను ఈ నాలుగు బాధలు వారికి నియమించియున్నాను.

(యెహెజ్కేలు 11:12 గమనించండి)

కాబట్టి ఈ కాలములో కరువుతో పాటు తెగుళ్లు, మరణములు , వినాశనము సంభవించును. పాండుర వర్ణము తెగులునకు, మరణమునకు గుర్తు.

# ప్రకటన గ్రంథం 14లో స్త్రీ సాంగత్యం వలన అపవిత్రులు కానివారు ఎవరు ?

**ప్రకటన 14:1–5 మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱెపిల్ల సీయోను పర్వతము మీద నిలువబడియుండెను. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడియున్న నూటనలువది నాలుగు వేలమంది ఆయనతోకూడ నుండి మరియు విస్తారమైన జలముల ధ్వనితోను, గొప్ప ఉరుము ధ్వనితోను సమానమైన యొక శబ్దము పరలోకములో నుండి రాగా వింటిని. నేను వినిన ఆ శబ్దము వీణెలు వాయించుచున్న వైణికుల నాదము పోలియున్నది. వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల ఎదుటను, పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు. భూలోకములోనుండి కొనబడిన ఆ నూటనలువది నాలుగువేల మంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన చేర్చుకొనజాలరు. వీరు స్త్రీసాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీసాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును, గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు. వీరినోట ఏ అబద్ధమును కనబడలేదు. వీరు అనింద్యులు.**

పైన వ్రాయబడిన వాక్యభాగం ఈనాడు క్రైస్తవ సంఘాలలో అధిక చర్చాంశనీయ అంశంగా మారినది. కొన్ని సంఘాలవారు ఈ వాక్యం తమకు మాత్రం సంబంధించినదని, కొందరు స్త్రీ సాంగత్యం అనేది ఉండకూడదని వివాహాలు మానేసి సేవచేస్తూ ఈ గ్రూపు తమదేనని ప్రచారం చేసుకుంటున్నారు. స్త్రీ సాంగత్యం పాపమైతే వివాహాన్ని పవిత్రంగా భావించిన దేవుడు బైబిల్‌లో వ్రాయించిన ఈ మాటల అర్థం ఏమిటి?

**హెబ్రీ 13:4. వివాహం అన్ని విషయాలలో ఘనమైనది. పాన్పు నిష్కళంకమైనది.**

దేవుడు పవిత్రంగా భావించిన దేవుని ఆజ్ఞను అపవిత్రంగా మార్చి తమకు అనుకూలంగా బోధను మార్చుకుని దేవుని ఆజ్ఞను దిక్కరిస్తూ ఉన్న క్రైస్తవులు కూడా ఉన్నారు.

**1తిమోతి 4:1, 2, 3. అయితే కడవరిదినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును, దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. అబద్ధికులు వాతవేయబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేదించుచు, సత్యవిషయమై అనుభవజ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు.**

**కీర్తన 51:5. నేను పాపంలో పుట్టాను అని దావీదు వ్రాయడంలో అంతరార్థం తల్లిదండ్రుల కలయిక పాపం అనికాదు. లోకంలో పాపం ఉన్నపుడు నేను పుట్టాను అంటున్నాడు. "పాపముతో" అనే మాటకు, "పాపంలో" అనే మాటకు ఎంత వ్యత్యాసం ఉన్నదో ఆలోచించంచాలి.**

**రోమా 5:12. ఇట్లుండగా ఒక మనుష్య ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపముచేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.**

స్త్రీ సాంగత్యం అనే మాటకు వ్యభిచారము అని అర్థాన్ని వక్రీకరించి, బోధించే బోధకులు కూడా సమాజంలో బయలుదేరారు. దీని అర్థం తెలుసుకోవాలంటే వ్యభిచారం అనే మాటకు అక్షరార్థము, ఆత్మీయార్థం ఆలోచించాలి.

వ్యభిచారము అక్షరార్థం

నిర్గమ 20:14. వ్యభిచరింపకూడదు.

మోషే ధర్మశాస్త్రంలో ఇది దేవుడిచ్చిన ఆజ్ఞ వ్యభిచారం క్షమించరాని పాపంగా పరిగణించబడినది.

**లేవి. 20:10. పరుని భార్యతో వ్యభిచరించినవానికి, అనగాతన పొరుగు వాని భార్యతో వ్యభిచరించిన వానికిని ఆ వ్యభిచారిణికిని మరణశిక్ష విధింపవలెను.**

**21:9. యాజకుని కుమార్తె జారత్వమువలన తన్ను అపవిత్రపరచుకొనిన యెడల ఆమె తన తండ్రిని అపవిత్ర పరచునది. అగ్నితో ఆమెను దహింపవలెను.**

**యిర్మియా 7:9. ఇదేమి, జారచోర క్రియలను, నరహత్యను చేయుచు. . .**

**మత్తయి 5:27-30.** వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా! నేను మీతో చెప్పునది ఏమనగా ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు, ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును. నీ కుడికన్ను నిన్ను అభ్యంతరపరచిన యెడల దాని పెరికి నీయొద్ద నుండి పారవేయుము, నీ దేహమంతయు నరకంలో పడవేయబడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరముగదా! నీ కుడిచెయ్యి నిన్నభ్యంతరపరచిన యెడల దాని నరికి నీయొద్ద నుండి పారవేయుము; నీ దేహమంతయు నరకంలో పడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా!

**మత్తయి. 15:19.** దురాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యాగమనములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు, దేవదూషణలు, హృదయములో నుండియే వచ్చును.

**అపో॥ కా॥ 15:20.** విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతుపిసికి చంపినదానిని, రక్తమును విసర్జించుటకు వారికి పత్రిక వ్రాసిపంపవలెనని నా అభిప్రాయం.

**1 కొరింథి 5:1.** మీలో జారత్వము వున్నదని వదంతికలదు. మీలో ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట. అట్టి జారత్వము అన్యజనులలోనైన జరుగదు.

**1 కొరింథి 6:9.** అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధికులనైనను, వ్యభిచారులైనను, ఆడంగితనముగలవారైనను, పురుష సంయోగులైనను.. .

**గలతి 5:19-21.** శరీరకార్యములు స్పష్టమైయున్నవి. ఆవేదనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, ఇమితములు, అసూక్ష్మీలు, మత్తతలు అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టంగా చెప్పుచున్నాను.

**హెబ్రీ 13:4.** వివాహము అన్ని విషయములలో ఘనమైనది.

పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను.

**2 పేతురు 2:14.** వ్యభిచారిణిని చూచి ఆశించుచు, పాపము మానలేని కన్నులు గలవారును. అస్థిరులైనవారి మనస్సులను మరలుకొల్పుచు లోభిత్వమందు సాధకము చేయబడిన హృదయముగలవారును శాపగ్రస్తులైయుండి . . .

<u>వ్యభిచారము – ఆత్మీయార్థం</u>

బైబిల్ "యాంత్రోమార్ధిజం" విధానంలో వ్రాయబడినది. అలంకార రూపంలో వ్రాయబడినది. ఇదిగో లోకపాపములు మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని వ్రాయబడియున్నది. అంటే యేసు గొర్రెపిల్లకాదు, గొర్రెపిల్లవంటి స్వభావం కలిగినవాడు. సాతానుడు ఘటసర్పంతో పోల్చబడ్డాడు అయితే సర్పంలాగా కుయుక్తి గలవాడని అర్థం.

**యెషయ 23:17.** డెబ్బది సంవత్సరముల అంతమున యెహోవా తూరును దర్శించును. అది వేశ్య జీతమునకు మరల ఊమి మీదనున్న సమస్తలోకరాజ్యములలో వ్యభిచారము చేయును.

**ప్రకటన 17:1-8.** ఆ యేడు పాత్రలు పట్టుకొనియున్న యేడుగురు దేవదూతలలో ఒకడువచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను. నీవిక్కడికి రమ్ము, విస్తార జలముల మీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పునీకు కనపరచెదును. భూరాజులు ఆమెతో వ్యభిచారంచేసి, భూనివాసులు ఆమె వ్యభిచారమద్యములో మత్తులైరి. అప్పుడతడు ఆత్మవశుడనైన నన్ను అరణ్యమునకు కొనిపోగా, దేవదూషణ నామములతో నిండుకొని, యేడుతలలును, పది కొమ్ములును గల ఎఱ్ఱని మృగము మీద కూర్చుండిన యొకస్త్రీని చూచితిని. ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను, రత్నములతోను, ముత్యములతో అలంకరింపబడినదై, ఏహ్యమైన కార్యములతోను, తాను చేయుచున్న వ్యభిచార సంబంధమైన అపవిత్రకార్యములతోను నిండిన యొక సువర్ణపాత్రను, తనచేత పట్టుకొని యుండెను. దాని నొసట దానిపేరు ఈలాగు వ్రాయబడి యుండెను. మర్మము, వేశ్యలకును, భూమిలోని ఏహ్యమైన వాటికిని

**తల్లియైన మహాబబులోను . . .** (ఆ వచనాలు గమనించండి).

**అర్థం:**

**(18వ) మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహాపట్టణమే.**

**లేవి 20:5. మీదేశ ప్రజల వాని చంపక చూచి చూడనట్లు తమ కన్నులు మూసుకొనిన యెడల నేను వానికిని, వాని కుటుంబమునకు విరోధినై వానిని మోలెకుతో వ్యభిచరించుటకు వానితరిమి వ్యభిచారము చేయువారినందరిని ప్రజలలో నుండి కొట్టివేతును.**

**యెషయా 1:21.** అయ్యో నమ్మకమైన నగరం వేశ్య ఆయెనే; అది న్యాయముతో నిండియుండెను. నీతి దానితో నివసించెను. ఇప్పుడైతే నరహంతకులు వానిలో కాపురమున్నారు.

**యిర్మియా 2:20.** పూర్వకాలంనుండి నేను నీ కాడికి విరుగగొట్టి నీబంధకములను తెంపివేసితిని. నేను సేవచేయనని చెప్పుచున్నావు. ఎత్తయిన ప్రతికొండమీదను పచ్చని ప్రతిచెట్టు క్రిందను వేశ్యవలె క్రీడించుచున్నావు.

**యిర్మియా 3:1, 2 . . . . . . . . .** నీ వ్యభిచారముల చేతను, నేదుష్కార్యముల చేతను నీవు దేశమును అపవిత్రపరచుచున్నావు.

**యాకోబు 4:4.** వ్యభిచారిణులారా, యీ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును.

**ప్రకటన 2:22.** ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితో కూడా వ్యభిచరించువారు దాని క్రియల విషయమై మారు మనస్సుపొందితేనే గాని వారిని బహుశ్రమలపాలు చేతును.

**ప్రకటన 14:4.** వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులకానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారనైయుండి గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో, అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును, గొఱ్ఱెపిల్ల కొరకును, ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు.

**ప్రకటన 17:2. భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూనివాసులు** ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి.

## ప్రకటన గ్రంధంలో నలుగురు స్త్రీలు

ప్రకటన గ్రంథమును పరిశీలించి ధ్యానించినపుడు నలుగురు స్త్రీలు ఈ గ్రంథములో కన్పిస్తారు. వారు

**1) యెజబేలు (సంఘంలో ప్రవేశించిన తప్పుడు బోధలకు సూచన):**

ప్రకటన 2: 20-23. అయినను నీ మీద తప్పు ఒకటి మోపవలసియున్నది, ఏమనగా తాను ప్రవక్తినని చెప్పుకొనుచున్న యెజెబేలను స్త్రీని నీవుండనిచ్చుచున్నావు, జారత్వముచేయుటకును, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినుటకును అది నా దాసులకు బోధించుచు, వానిని మోసపరచుచున్నది. మాకు మనస్సు పొందుటకు నేను దానికి సమయమిచ్చితినిగాని అది తన జారత్వము విడిచిపెట్టి మారు మనస్సు పొందనొల్లదు. ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితో కూడా వ్యభిచరించువారు దాని క్రియల విషయమై మారు మనస్సు పొందితేనేగాని, వారిని బహు శ్రమలపాలు చేతును. దాని పిల్లలను, నిశ్చయముగా చంపెదను, అందువలన అంతరాద్రియములను, హృదయములను పరీక్షించువాడను, నేనే అని సంఘములన్నియు తెలిసికొనును మరియు మీలో ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను.

**2) సూర్యుని ధరించిన స్త్రీ (ఇశ్రాయేలు జనాంగమునకు గుర్తు, శిశువు క్రీస్తుకు సూచన):**

ప్రకటన 12: 1-4. ఇప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను. అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును, శిరస్సుమీద పన్నెండు నక్షత్రముల కిరీటముండెను. ఆమె గర్భిణియై ప్రసవవేదనపడుచు ఆ నొప్పులకు కేకలు వేయుచుండెను. అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను. ఇదిగో యెఱ్ఱని మహా ఘటసర్పము దానికి ఏడు తలలును, పది కొమ్ములును ఉండెను. దాని తల మీద ఏడు కిరీటములుండెను. దానితోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగమునీడ్చి వాటిని భూమి మీద పడవేసెను. కననైయున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘటసర్పము స్త్రీ యెదుట నిలుచుండెను.

**3) వేశ్య (తప్పుడు మతానికి గుర్తు):**

ప్రకటన 17: 1–8. ఆ యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దూతలలో ఒకడు వచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను. నీవిక్కడికి రమ్ము, విస్తారజలముల మీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనపరచెదను. భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి, అప్పుడతడు ఆత్మవశుడనైనన్ను అరణ్యమునకు కొనిపోగా, దేవదూషణ నామములతో నిండుకొని, యేడు తలలును, పదికొమ్ములునుగల ఎఱ్ఱని మృగము మీద కూర్చుండిన యొకస్త్రీని చూచితిని, ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను, ముత్యములతోను, అలంకరింపబడినదై ఏహ్యమై కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచారసంబంధమైన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను తన చేత పట్టుకొనియుండెను. మర్మము, వేశ్యలకును, భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా బబులోను . . . (ఆ వచనాలు గమనించండి.

(18వ) మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహా పట్టణమే.

**4) పెండ్లికుమార్తె (దేవుని సంఘమునకు గుర్తు):**

ప్రకటన 19: 6. అప్పుడు గొప్ప జనసమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొకస్వరము సర్వాధికారియు ప్రభునగు మన దేవుడు ఏలుచున్నాడు ఆయనను స్తుతించుడి.

ప్రకటన 21:2. మరియు నేను నూతనమై యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూచితిని.

**స్త్రీ సాంగత్యం అంటే?**

**యెహెజ్కేలు 23:8. మరియు ఐగుప్తులో నేర్చుకొనిన జారత్వమును ఇది మానకయుండెను. అచ్చటనే దాని యౌవనమందే పురుషులు దానితో శయనించిరి. దాని చనులను ఆలింగనము చేసిరి, కాముకులై దానితో విశేషముగా వ్యభిచారము చేసిరి.**

**(3వ) వీరు ఐగుప్తుదేశములో జారత్వము చేసిరి. యౌవన కాలమందే**

**జారత్వము చేయుచువచ్చిరి. అక్కడ వారికి ఆలింగనమాయెను. అక్కడ వారి కన్యకాలపు చనులను పురుషులు నలిపిరి.**

**(19వ) మరియు యౌవన దినములయందు ఐగుప్తుదేశములో తాను జరిగించిన వ్యభిచారము మనస్సునకు తెచ్చుకొని అది మరి ఎక్కువగా వ్యభిచారము చేయుచూ వచ్చెను.**

**(27వ) ఐగుప్తును నీవిక కోరకయు, అచ్చట నీవు చేసిన వ్యభిచారమిక మనస్సునకు తెచ్చుకొనకయునుండునట్లు ఐగుప్తుదేశమందుండి నీవు చేసిన వ్యభిచారమును దుష్కార్యమును నీలోనుండకుండ ఈలాగున మన్పించెదను.**

పైన వ్రాయబడియున్న మాట ఆత్మీయ వ్యభిచారాన్ని మాత్రమే అర్థాన్ని ఇస్తున్నది గాని, శారీరకమైన వ్యభిచారమును గురించి కాదు అని ఇక్కడ అర్థం చేసుకోవాలి. ఆ మాట అర్థం గమనించండి.

ఐగుప్తు వ్యభిచారం

నిర్గమ 32:4. అతడు వారియొద్ద వాటిని తీసుకొని పొగరుతో రూపమును ఏర్పరచి దానిని పోతపోసిన దూడగా చేసెను. అప్పుడు వారు ఓ ఇశ్రాయేలూ, ఐగుప్తుదేశమునుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదేఅనిరి.

ప్రకటన 14:3, 4. వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల ఎదుటను, పెద్దల యెదుటను, ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు. భూలోకములో నుండి కొనబడిన ఆ మాట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవరు నా కీర్తన నేర్చుకొనజాలరు. వీరు స్త్రీ సాంగత్యమున, అపవిత్రులు కాని వారునూ, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికిపోవునో, అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును, గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుషులలో నుండి కొనబడిన వారు.

పై వచనాన్ని బైబిల్‌లో వ్రాయబడియున్న ఆధారాలతో గమనిస్తే అసలు అర్థం బోధపడుతుంది.

***స్త్రీ సాంగత్యమున అపవిత్రత అంటే?***

యెజెబేలు అనే స్త్రీ తప్పుడు బోధలకు గుర్తు. దీనర్థం ఏమిటంటే దేవుని వాక్యంనకు విరోధంగా బోధించబడే బోధల ద్వారా ఆత్మీయంగా

దిగజారిపోకూడదు. 64వ సం॥లోనే క్రీస్తు బోధకు విరోధమైన బోధ ఆనాటి క్రైస్తవుల మధ్యకు ప్రవేశించినదాని బైబిల్ చెపుతుంది. గమనించండి.

**గలతి 1: 6-9. క్రీస్తుకృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్తకాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలువరపరచువారు కొందరున్నారు. మేము మీకు ప్రకటించిన సువార్తకాక, మరియొక సువార్తకమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక. మేమిదివరకు చెప్పిన ప్రకారము మిప్పుడు మరల చెప్పుచున్నాము. మీకు అంగీకరించిన సువార్తగాక, మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడగునుగాక!**

**2కొరింధి 11:2-4. దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను. ఎందుకనగా, పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మీమ్మును ప్రధానము చేసితినిగాని, సర్పము తన కుయిక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులను చెరపబడె క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను. ఏలయనగా వచ్చినవాడెవడైనను మేము ప్రకటింపని మరియొక యేసుని ప్రకటించినను, లేక మీరు పొందని మరియొక ఆత్మను మీకు పొందినను, మీరు అంగీకరింపని మరియొక సువార్త, మీరు అంగీకరించినను మీకు వానిని గూర్చి సహించుట యుక్తమే.**

**× తిమో: 1:3. నేను మాసిదోనియా వెళ్లుచుండగా, సత్యమునకు భిన్నమైన బోధచేయవద్దనియు, కల్పనా కథలును, వితములేని వంశావళులును, విశ్వాస సంబంధమైన దేవుని ఏర్పాటుతోకాక వివాదములతోనే సంబంధము కలిగియున్నవి. . .**

అసలు సువార్త

అపో॥ కా॥ 4:12. మరి ఎవని వలన రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రిందమనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణ పొందలేము అనెను.

1కొరింథి 3:11. వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు ఈ పునాది యేసుక్రీస్తే.

*<u>దేవుని ఆజ్ఞ</u>*

**ద్వితీయో 4:2. మీ దేవుడైన యెహోవా ఇచ్చిన ఆజ్ఞలను మీకాజ్ఞాపించుచున్నాను. వాటిని గైకొనుటయందు నేను మీకాజ్ఞాపించిన మాటతో దేనిని కలువకూడదు. దానిలోనుండి దేనిని తీసివేయకూడదు.**

**ద్వితీయో 12:32. నేను మీకాజ్ఞాపించుచున్న ప్రతి మాటను అనుసరించి చేయవలెను. దానిలో నీవు ఏమియు కలుపకూడదు. దానిలో నుండి ఏమియు తీసివేయకూడదు.**

దేవుని ఆజ్ఞను దిక్కరించి, దేవునికి విరోధమైన జ్ఞానాన్ని అభ్యసిస్తూ విశ్వాసం నుండి క్రైస్తవులను తప్పిస్తూ దేవుని నియమాలను మారుస్తూ తప్పుడు బోధలు చేసేవారిని అపవాది తయారుచేసి లోకంలోనికి పంపించాడు.

**1 యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**2కొరింథి 11:13-15. ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తులుల వేషము ధరించుకొనువారై యుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగా పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యంకాదు. సాతాను తానే వెలుగుదూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును, నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**యాకోబు 3:15. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు, ప్రకృతి సంబంధమైనదియు, దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

**యోహాను 16:2. వారు మిమ్మును సమాజమందిరములో నుండి వెలివేయుదురు. మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొను కాలమువచ్చుచున్నది.**

పైన వివరించబడిన బోధలు తప్పుడు బోధలు. ఇవి యెజబేలుకు గుర్తుగా ఉన్నది. తప్పుడు బోధలను అనుసరించువాడు యెజబేలు అనే స్త్రీతో వ్యభిచరించినవాడు అని అర్థం. స్త్రీ సాంగత్యం అంటే తప్పుడు బోధలను (యెజబేలును) తమలో ఉండనిచ్చి, వాటిని అనుసరించి నడవడం, వీరికి దేవునిరాజ్య యోగ్యత లేదు.

***<u>సూర్యుని ధరించిన స్త్రీ</u>***

ఇశ్రాయేలీయులకు గుర్తు. వీరికి ధర్మశాస్త్రాన్ని మోషే ద్వారా ఇచ్చిన దేవుడు యేసుక్రీస్తు ద్వారా ధర్మశాస్త్రాన్ని నెరవేర్చాడు. ధర్మశాస్త్రం ద్వారా పాపమంటే ఏమిటో తెలిసింది. క్రొత్త నిబంధనతో ధర్మశాస్త్ర నెరవేర్పు జరిగినది.

రోమా 8:2. క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయ జాలకపోయెనో దానిని దేవుడు చేసెను.

అయితే యూధులు యేసుని తృణీకరించి, ధర్మశాస్త్రాన్నే నేటికీ నమ్ముతున్నారు.

గలతీ 3:10. ధర్మశాస్త్ర సంభందులు శాపమునకు లోనైయున్నారు.

గలతీ 3:11. ధర్మశాస్త్రము చేత ఎవడును దేవునియెదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే ఏలయనగా విశ్వాసమూలముగా జీవించును.

గలతీ 2:15, 16. మనము జన్మము వలన యూదులమేగాని అన్యజనులలో చేరిన పాపులము కాము. మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసములననేగాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్రసంబంధమైన క్రియల మూలమునగాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తునందు విశ్వాసముంచి యున్నాము. ఈ శాస్త్రసంబంధ క్రియల మూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడుగదా.

అపో॥ కా॥ 10:43. ఆయన యందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను.

యూదుడని లేదు, గ్రీసుదేశస్తుడని లేదు. స్త్రీ అనీ లేదు, పురుషుడు అనీ లేదు. ఇప్పుడు రక్షణ పొందాలంటే యేసుక్రీస్తు ద్వారానే పొందాలి అనేది దేవుని

ఆజ్ఞ. ఇంకా ధర్మశాస్త్రంను అనుసరించి నడుస్తున్న ఇశ్రాయేలీయులను చూచి, ధర్మశాస్త్రాన్ని అనుసరించి నడవడం ఆత్మీయవ్యభిచారము (రోమాయులకు వ్రాసిన పత్రిక చదవండి).

***వేశ్య – తప్పుడు మతములు***

మతం అనేది దేవుడ్ని వెదకటం అనే అర్థమును ఇస్తుంది. క్రైస్తవ్యంలో దేవుడే మానవులను వెదుకుతూ ఈ లోకానికి వచ్చాడు.

> **లూకా 19:10 నశించిన దానిని వెదకి రక్షించటానికి మనుష్యకుమారుడు ఈ లోకమునకు వచ్చెను.**

**యేసుక్రీస్తు మతాన్ని స్థాపించటానికి రాలేదు. ఇంకా మతబోధకులను** గద్దించాడు. గమనించండి.

> మత్తయి 23:15. అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును, భూమిని చుట్టివచ్చెదరు. అతడు కలిసినప్పుడు అతని మీ కంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు. ప్రపంచంలో అనేక మతాలు ఉన్నాయి. మతం ఒక మత్తుమందులాంటిది. మతం యొక్క మూఢత్వంతో ఈనాడు సమాజంలో మారణ హోమాలు జరుగుతున్నాయి. భక్తిముసుగులో ఒకరినొకరు చంపుకుంటున్నారు. దేవుడు పవిత్రయుద్ధాలు చేసి చంపమంటున్నాడని కొంతమంది స్వార్థపరులు ఒకే తండ్రియైన దేవుడ్ని బట్టి ఒకటిగా ఉండవలసిన అన్నదమ్ములు కులాల కుమ్ములాటతో, మతాలపేరున సమాజంలో కార్చిచ్చు రేపి దేవునికి కన్నీరును మిగిలిస్తున్నారేగాని, దేవుని సంతోషపర్చలేకపోతున్నారు. దేవుడు చంపమనడు. చంపమనేది దెయ్యం. దెయ్యం యొక్క వికృతరూపాన్ని ఎరుగక అమాయకుడైన మానవుడు మతం పేరున ఎంత మారణహోమం సృష్టిస్తున్నాడు!!! దేవుని మాటను ఆలోచించడం లేదు. యేసుక్రీస్తు లోకంలో శాంతి సమాధానాలను స్థాపించటానికి వచ్చాడు.
> మత్తయి 5:39, 40. నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడి చెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడా త్రిప్పుము. ఎవడైన నీమీద వ్యాజ్యెమువేసి నీ అంగీ తీసికొనగోరిన యెడల వానికి నీపై

వస్త్రము కూడా ఇచ్చివేయుము.

మతంలో రక్షణలేదు, యేసుక్రీస్తు నామమున రక్షణ ఉన్నది.

అపో॥ కా॥ 4:12. మరి ఎవని వలనన రక్షణ కలుగదు. ఈ నామమునే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.

యేసుక్రీస్తు ద్వారా రక్షణను ఆహ్వానించడం జ్ఞానయుక్తమైన తీర్మానం. దీనికి మించినది వేశ్యతో వ్యభిచరించడం అనే అర్థమును ఇచ్చుచున్నది.

## స్త్రీ సాంగత్యం ఎరుగనివారు

బాల్యదినముల నుండే దేవుని క్రమశిక్షణలో ఎదిగినవారు, దేవునికోసం బ్రతికినవారు. అంతేగాని వివాహవ్యవస్థ ద్వారా స్త్రీలతో సంబంధం కలిగినవారు అని ఇక్కడ అర్థంకాదు. వీరు తప్పుడు బోధలతో చెదిరిపోనివారు, తప్పుడు మతాలకు లోబడనివారు – వారికి కలిగిన నిరీక్షణను తుదమట్టుకు పట్టుకున్నవారు పెళ్ళిళ్ళు చేసుకోకుండా, పిల్లల్ని కనకుండా ఉంటే వచ్చేది కాదు పరిశుద్ధత అనేది. యేసుక్రీస్తు మరణ పునరుత్థానముల వలన దేవుడే ఇచ్చేవరం.

రోమా 4:25. ఆయన మన అపరాధముల నిమిత్తము, అప్పగింపబడి మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను.

యెషయా 4:3. సీయోనులో శేషించిన వానికి యెరూషలేములో నిలువబడినవానికి, అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.

యెషయా 62:12. పరిశుద్ధ ప్రజలనియు, యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టును. యరూషలేము, ఆశింపతగినదానవనియు విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరు కలుగును.

ద్వితీయో 7:6. నీవు నీదేవుడైన యెహోవాకు ప్రతిష్ఠి ఆ జనము, నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనములకంటె నిన్ను ఎక్కువగా ఎంచి నిన్ను తనకు స్వకీయజనముగా ఏర్పరచుకొనెను.

1 పేతురు 2:9. అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన ఆ వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయునిమిత్తము

ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తైన ప్రజలునైయున్నారు.

*దేవుని జనాంగం కావాలంటే అర్హతలు*

**నిర్గమ 19:5: కాగా మీరు నామాట శ్రద్ధగా విని నా నిబంధనను అనుసరించి నడిచిన యెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు.**

**సామెతలు 3:6. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును.**

**యోబు 22:21-23. ఆయనతో సహవాసము చేసినయెడల నీకు సమాధానము కలుగును. ఆలాగున నీకు మేలు కలుగును. ఆయన నోటి ఉపదేశమును అవలంభించుము. ఆయన మాటలను నీ హృదయములో ఉంచుకొనుము. సర్వశక్తుని వైపు నీవు తిరిగిన యెడల నీ గుడారములో నుండి దుర్మార్గమును దూరముగా తొలగించిన యెడల నీవు అభివృద్ధి పొందెదవు.**

పరిశుద్ధదేవుని సన్నిధిలో ప్రకటన 14వ అధ్యాయంలో ఉండే గుంపులో ఉండాలంటే పైన వ్రాయబడిన అర్హతలు కావాలేగానీ అక్షరార్థంగా వివాహాలు నిషేదించమనికాదు. వివాహం దేవుడే ఏర్పాటుచేసిన అనుబంధం. ఇది దేవుడు అసహ్యించుకునే క్రియకాదు. ఇంకా భార్యని విడిచిపెట్టటానికి దేవుడు అనుమతి ఇవ్వడం లేదు. అంటే దేవుని వాక్యం చెప్పే అర్థం ఇదికాదని అర్థం అవుతుంది.

**మలాకీ 2:14. అది ఎందుకని మీరడుగగా, యౌవనకాలమందు నీవు పెండ్లిచేసికొని అన్యాయముగా విసర్జించిన నీ భార్య పక్షమున యెహోవా సాక్షియాయెను. అది నీకు తోటిదై నీవు చేసిన నిబంధనకు పాత్రురాలు గదా! నీ పెండ్లి భార్య గదా!**

**మలాకీ 2:16. భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. మరియు ఒకడు తన వస్త్రములను బలాత్కారముతో నింపుట నాకసహ్యమని సైన్యములకధిపతియగు యెహోవా, సెలవిచ్చుచున్నాడు. కాబట్టి మీ మనస్సులను కాచుకొనుడి, విశ్వాస ఘాతకులు కాకుడి.**

**1 కొరింధి 7:10. మరియు పెండ్లియైన వారికి నేను కాదు ప్రభువే** ఆజ్ఞాపించునదేమనగా భార్య భర్తను ఎడబాయకూడదు.

**మత్తయి 19:6. కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు. గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను.**

దేవునితత్వం పై విధముగా ఉంటే వివాహాలు నిషేదించే అధికారం ఈ బోధకులకు ఎవరిచ్చారో . . .???

## వీరు పాడే క్రొత్తపాట

**ప్రకటన 5వ అధ్యాయంలో పరిశుద్ధులు పాడిన కీర్తన ఉన్నది.**

**ప్రకటన 5:9. ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు. నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను, ఆ యా భాషలు మాట్లాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులనుగాను చేసితివి. గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాటపాడుదురు.**

క్రొత్త కీర్తన అంటే భూమిమీద పాడనిది అని అర్థం కాదు. దావీదు క్రొత్త కీర్తన అని మాట్లాడుతున్నాడు.బైబిల్ అలంకార రూపంలో వ్రాయబడినది. ఉ దా॥బాప్తీస్మమిచ్చు యోహాను యేసు క్రీస్తును చూపించి “ఇదిగో లోక పాపములు మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని పోల్చి చెప్పాడు. అలాగని యేసుక్రీస్తు నిజంగా గొర్రెపిల్ల అని అనుకోవాలా?సాతానును ఘటసర్పం గా బైబిల్ పోల్చడం జరిగినది. అలాగని సాతాను నిజంగా ఘట సర్పం కాదు, అలాంటి కుత్సితమైన లక్షణాలు కలిగిన వాడు అని అర్థం. దీనిని మనం ఖచ్చితంగా అర్థం చేసుకోవాలి.

ఉదా॥ ఒక దొంగ మార్పుపొంది ఒక రోజు నీతి మాటలు మాట్లాడుతున్నాడంటే చుట్టుప్రక్కలనున్న వారు ఏమంటారు? “వీడు దొంగ, దొంగతనాలు చేసి బ్రతికిన వాడు ఇప్పుడు క్రొత్తగా నీతులు చెపుతున్నాడేమిటి?” అని అంటారు. అలాగే ఒక వేశ్య హటాత్తుగా మారి వ్యభిచారము చేయకూడదని మాట్లాడుతుంటే చుట్టుప్రక్కల నున్నవారు, ఆవిడ గురించి తెలిచిన వారు ఏమంటారు? “ ఏమిటి ఈవిడ నిన్నటి వరకు వ్యభిచారము చేసి ఈరోజు క్రొత్తగా నీతులు మాట్లాడుతుంది” అని అంటారు కదా. అలాగే ప్రకటన గ్రంథములో దేవుడు చెపుతున్న క్రొత్త కీర్తన అలంకార రూపములో వ్రాయబడినదని అర్థం చేసుకోవాలి. అంటే పాపము నుండి క్రొత్తగా

మార్పుపొంది మనస్ఫూర్తిగా దేవుని స్తుతిస్తూ పాడే కీర్తనలు అని అర్థం చేసుకోవాలి. అంతేగానీ రోజుకో క్రొత్తపాట క్రొత్తగా వ్రాసి పాడమని కాదు.

కీర్తన 40:3. తనకు స్తోత్రరూపమగు క్రొత్త గీతమును మన దేవుడు నా నోటనుంచెను. అనేకులు దాన్ని చూచి భయభక్తులు గలిగి యెహోవాయందు నమ్మికయుంచెదరు.

**కీర్తన 96:1. యెహోవా మీద క్రొత్త కీర్తనపాడుడి.**
**సర్వ భూజనులారా, యెహోవా మీద పాడుడి.**

ప్రకటన 5:9. ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమును తీసికొని దానిముద్రలను విప్పుటకు యోగ్యుడవు. నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను, ఆ యా భాషలు మాట్లాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులను గాను, చేసితివి. గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాట పాడుదురు.

***నరుడు పవిత్రుడు ఎలా కాగలడు?***

1పేతురు 1:18, 19. పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారము వంటి క్షయ వస్తువుల చేత మీకు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తముచేత అనగా . . . . . . . . .

ఎఫెసి 1:7. దేవుని కృపా మహా దైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.

**రోమా 3:24. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తు యేసునందలి మోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులమని తీర్చబడుచున్నారు.**

రక్షణ దేవుని కృపద్వారా అనుగ్రహించబడుతుంది. యేసుక్రీస్తు రక్తం ద్వారా పాపక్షమాపణ కలుగుతుంది. పాపియైన మానవుడు పరిశుద్ధుడుగా మార్చబడతాడు. గొర్రెపిల్ల (యేసుక్రీస్తు) సన్నిధానంలో క్రొత్తకీర్తన పాడతాడు, పరిశుద్ధుడుగా మార్చబడతాడు. బైబిల్ ప్రశ్నకు బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి. మనుష్యుడు కాదు.

ప్రథమ ఫలము

**ప్రకటన 14:4. వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీసాంగత్యము ఎరుగని వారనైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును, గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు.**

వీరు మనుషులలో నుండి విమోచించబడినవారు. వీరు ప్రకటన 7:4–8లోని వారుకారు. ఎందుకంటే ఇక్కడ అందరూ ఇశ్రాయేలీయులే అని వ్రాయబడి యున్నది. క్రీస్తు శరీరధారిగా రాకమునుపు ఇశ్రాయేలు జాతి దేవునిపంటకోతలో మొదటిభాగము.

**యిర్మీయా 2:3. అప్పుడు ఇశ్రాయేలు యెహోవాకు ప్రతిష్ఠితజనమును ఆయన రాబడికి ప్రథమ ఫలమును ఆయెను అతని లయ పరచువారందరు శిక్షకు పాత్రులైరి. వారికి కీడు సంభవించును. ఇదే యెహోవా వాక్కు. క్రీస్తు శరీరధారిగా వచ్చిన తర్వాత ఆత్మీయంగా జన్మించిన క్రైస్తవులు (ప్రథమ ఫలము) తొలిపంటగా ఉన్నారు. (ప్రథమఫలం) తొలిపంట అంటే రెండోది కూడా ఉ ంటుంది. గమనించండి.**

**యాకోబు 1:18. ఆయన తాను సృష్ఠించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్పము ప్రకారము కనెను.**

# ప్రార్థన

## Doctrine of Prayer

ప్రార్థన దేవునితో అనుసంధానమును కలుగజేయునది. పాపియైన మానవుడు పరిశుద్ధుడైన దేవునితో మాట్లాడము.దేవుడు ఎవరికీ  దూరముగా  ఉండువాడు కాడు.  తనను వెదికే ప్రతిఒక్కరికీ  సమీపంగా   ఉండువాడు. ప్రార్థన అనునది సహవాసమును బలపరుస్తుంది. ప్రార్థనలో మన హృదయవాంచలను దేవుని ముందు ఉంచడానికి ప్రతిఫలము పొందడానికి దేవుడు ఏర్పాటు చేసిన ఒక అమూల్యమైన అవకాశము.బైబిల్‌లో మొదటి ప్రార్థన ఆది. లో రికార్డు చేయబడినది. దేవుని సహవాసము ప్రార్థనతో బలపడుతుంది. ప్రార్థనతో చరిత్రలో అద్భుతాలు జరిగాయి. అబ్రహామునుండి యోసేపువరకు, మరియూ ఎస్తేరుగానీ,నెహెమ్యా,ఎజ్రా,దానియేలు వంటి దేవుని జనాంగం ప్రార్థనతో అలనాటి పరిస్థితులను ఎదుర్కొన్నారుఇప్పుడు కూడా దేవుడు అంత  త్వరగా సమాధానము ఇస్తాడా? అంటే ఖచ్చితంగా అని వాక్యం చెపుతుంది. ఎడతెగక ప్రార్థన చేయమని ప్రభువే చెప్పిన మాటలు మనకు బలాన్ని ఇస్తాయి. ప్రార్థన ఎలా పోల్చబడినదో గమనించండి. crying to heaven కీర్తన 27:7.,బ్రతిమాలుతూ చేయవచ్చు.2.దిన.32:20, నిర్గమ 32:11,యోబు 8:5,కీర్తన 27:8, యిర్మియా 36:7

**ప్రార్థన ఎలా చేయాలి.**

మోకరించిళి యెహెజ్కేలు 9:5ఠి చేయవచ్చు, చేతులు పైకెత్తిళి1 తిమోతి.2:8 చేయవచ్చును, నిలువబడి ళినెహెమ్యా 9:5 ఠిచేయవచ్చును.సాష్టాంగపడిచేయవచ్చును. కూర్చుని ళి1దిన.1716,27ఠి.చేయవచ్చును. నేలవరకు తలవంచి.నిర్గమ 34:8.ఠిచేయవచ్చును. ఎలాగైనా ప్రార్థన చేయాలిగానీ ప్రజలుతమను చూడాలనీ, తనకు కీర్తిరావాలని మోకరించి మాత్రమే అంటే............ దానికి బైబిల్ సపోర్టు చేయడంలేదు.

**ప్రార్థన ఎప్పుడు చేయాలి**

అనే ప్రశ్నకు సమాధానం అనేక మంది భక్తుల జీవితాలలో వారు చేసిన ప్రార్థనను గుర్తుచేసుకోవాలి. ప్రార్థన చేయడానికి వారాలుగానీ నెలలు గానీ, సమయంగానీ, లేదు. దేవుడు అన్ని సమయాలలో మానవులకు దగ్గరగా ఉ

ంటాడు.నమ్మదగినవాడు. ఎక్కడోఉండి వెదకమని చెప్పుటలేదు. మనం ఎప్పుడైనా ప్రార్ధన చేయవచ్చు.బైబిల్ ఈ విషయాలను దృవీకరిస్తుంది.

ప్రతిరోజు ఉదయం

**కీర్తన5:3. యెహోవా ఉదయమున నా కంఠస్వరము నీకు వినబడును. ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్దంచేసి కాచియుండును.**

**కీర్తనలు. 88:13,143:8.యెషయా. 33:2.గమనించండి.**

<u>ప్రతి రోజూ రెండు మూడు సార్లు.</u>

**కీర్తన 55:17.సాయంకాలమున , ఉదయమున, మద్యాహ్నమున నేన మొరపెట్టుచున్నాను.**

.దానియేలు. 6:10. రాత్రంతా. లూకా6:12. కీర్తన 88:1. ఎడతెగక. 1తిమోతి 5:17గమనించండి. ఎలా చేయాలి అనే ప్రశ్నకు సమాధానము వివిధ రకములుగా ఉన్నది. రహస్యంగా చేయాలి. ఆది. 24:63, మత్తయి.6:6., మౌనంగా చేయవచ్చు. కీర్తన 5:1. కన్నీటితోచేయవచ్చు. యెహెజ్కేలు.10:1., బిగ్గరగా. 1రాజులు.18:27.ప్రాముఖ్యంగా పాపములు ఒప్పుకుంటూ చేయాలి. ఎందుకంటే.యోహాను.9:31. దేవుడు పాపుల మొర వినడు. పాపానికి ఉన్న బలము సామాన్యమైనది. కాదు రోమా 7:14,1 రాజులు 21:20నుండి 25 వరకు,2రాజులు 17:17 గమనించండి.

**కీర్తన 145:18. తనకు నిజముగా మొరపెట్టువారికి యెహోవా సమీపముగా ఉన్నాడు.**

<u>**నిజముగా అంటే.**</u>

విరిగి నలిగిన హృదయముతో.

**కీర్తన 34:18విరిగిన హృదయము గలవారికి యెహోవా ఆసన్నుడు. నలిగిన మనస్సు కలిగిన వారిని ఆయన రక్షించును.**

<u>**ధర్మ శాస్త్రమును అనుసరించుట**</u>.

**కీర్తన 119:157.** నీ న్యాయ శాసనములనుండి నేను తొలగక యున్నాను.

దేవునిపై నమ్మకము కలిగి యుండడము అవిశ్వాసం అనేది.దేవునిఅవమానించడం అని అర్థం చేసుకోవాలి.

## <u>దేవుడు ప్రార్థనకు సమాధానము ఇస్తాడు.</u>

దేవుడు కొన్నిసార్లు ప్రార్థనలను విన్నాడు, కొన్నిసార్లు త్రోసివేశాడు. ఎందుకు ఇలా జరుగుతుందో పరిశీలించకపోతే ఆత్మీయంగా కలిగే నష్టం అంతా ఇంతా కాదు. దేవుడు నిద్రాణమైయున్న ఆత్మీయస్థితిని మేలుకొలుపుటకు తన బిడ్డలతో మాట్లాడుతూఉంటాడు.

<u>మోషే ప్రార్థనకు దేవుని సమాధానము</u>

**నిర్గమ 15:24,25** ప్రజలు మేమేమి త్రాగుదుమని మోషే మీద సణుగుకొనగా అతడు యెహోవాకు మొరపెట్టెను.......

<u>..గిద్యోను ప్రార్థనకు దేవుని సమాధానము</u>

**న్యాయాధిపతులు. 6:39.......... ఆ రాత్రి దేవుడు అలాగు చేసెను.**

**న్యాయాధిపతులు. 13:9. దేవుడు మనోహ ప్రార్థన ఆలకించెను.**

**1 సమూయేలు .7:9**

<u>సొలోమోను.పార్థనకు దేవుని సమాధానము</u>

**1రాజులు. 3:12**నీ వీలాగు అడిగినందున నీ మనవి ఆలకించుచున్నాను .

**1రాజులు 9:3** సొలోమోనుతో. నా సముఖమందు నీవు చేసిన ప్రార్థన , విన్నపములను నేను అంగీకరించితిని

<u>ఏలియా.ప్రార్థనకు దేవుని సమాధానము</u>

**1రాజులు 18:37,38** అతడీలాగు ప్రార్థన చేయుచుండగా యెహోవా అగ్ని దిగి దహన బట్టి పశువును, కట్టెలును,రాళ్లను, బుగ్గిని దహించి కందకమునందున్న నీళ్లను ఆరిపోజేసెను.

**2రాజులు 6:18** ఆ దండు వారు అతన్ని సమీపించినపుడు ఎలీషా ఈ జనులను అంధత్వముతో మొత్తమని యెహోవాను వేడుకొనగా ఆయన ఎలీషా చేసిన ప్రార్థన చొప్పున వారిని అంధత్వముతో మొత్తెను

<u>యెహోషాపాతు ప్రార్థనకు దేవుని సమాధానము</u>

**2దిన 18:31** కాగా యెహోషాపాతు కనబడుట తోనే రధాదిపతులు అతడు ఇశ్రాయేలు రాజు అనుకొని యుద్ధము చేయుటకు అతడిని చుట్టుకొనిరి గానీ యెహోషాపాతు మొరపెట్టినందున యెహోవా అతనికి సహాయం చేసెను.

**ప్రార్థన తిరస్కరించబడడానిని కారణములు.**

**యోహాను.9:31. దేవుడు పాపుల మొర వినడు.**

ఆజ్ఞాతిక్రమమే పాపము. పాపము చిన్నదైనా, పెద్దదైనా దేవుడు ఓర్చుకోడు. దేవుడు పాపిని ప్రేమిస్తున్నాడుగానీ పాపమును కాదు అని దేవుని పిల్లలు గ్రహించాలి. దేవుడు ప్రార్థన వినడంలేదు అంటే మనము దేవునికి శత్రువులుగా మారాము అని అర్థముచేసుకోవాలి. సరిచేసుకోవాలి. ఎందుకంటే దేవుడు ఇచ్చే సమయం మనకు అవకాశమేగానీ, చేతకాని తనము కానేకాదు అని గ్రహించాలి. ప్రార్థన దేవుడు వినకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిని ధ్యానం చేద్దాం.

**1,అవిధేయత.**

దేవుడు దేనినైనా భరిస్తాడుగానీ తనను నిర్లక్ష్యంచేయడంఎట్టిపరిస్థితిలోనూభరించడు.

**ద్వితీయో 1:43 ఆ మాటలు నేను మీతో చెప్పినపుడు మీరు వినక యెహోవా మాటకు తిరగబడి మూర్ఖులై ఆ మన్యమునకు వెళ్ళితిరి.**

**45వ. తర్వాత మీరు తిరిగి వచ్చి యెహోవా సన్నిధిని ఏడ్వగా యెహోవా మీ మొరను లక్ష్యపెట్టలేదు, మీ మాట వినలేదు.**

**1 సమూయేలు 14:37 , 1 సమూయేలు 28:6**

**2. రహస్య పాపములు**

✓**కీర్తనలు 66:18 నా హృదయములో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల ప్రభువు నా మనవి వినకపోవును.**

3.Indifference **దేవుని మాట వినకపోవడము.**

Pr **1:23....28 యేనా గద్దింపు విని తిరుగుడి. ఆలకించుడి నా ఆత్మను మీమీద కుమ్మరించెదను.నా ఉపదేశమును మీకు తెలిపెదను. నేను పిలువగా మీరు వినక పోతిరి............నేను చెప్పిన బోధను మీరు వినక త్రోసివేసితిరి.నేను గద్దింపగా లోబడక పోతిరి. కాబట్టి మీకు అపాయము కలుగునపుడు నేను నవ్వెదను,**

**జకర్యా 7:13. నేను పిలిచినపుడు వారు ఆలకింపక పోయిరి గనుక వారు పిలిచినపుడు నేను అలకింపను.**

4. Neglect of mercy **దయలేక పోవడము.**

Pr **21:13** దరిద్రుల మొర వినక చెవిమూసుకొనువాడు తాను మొరపెట్టినపుడు అంగీకరింపబడడు.

5. Despising the law ధర్మశాస్త్రాన్ని వినకపోవడము.

Pr **28:9** ధర్మ శాస్త్రము విన కుండా చెవిని తొలగించుకొనువాని ప్రార్థన హేయము.

6. 1niquity పాపములు సరిచేసుకొనకపోవడము.

1sa **59:2** పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరిచెను. గనుక ఆయన ఆలకింపకున్నాడు.

Mic **3:4** **1** స వారు దుర్మార్గతను అనుసరించి నడుచుకొనుచున్నారు గనుక వారు యెహోవాకు మొరపిట్టిననూ ఆయన వారి మనవి అంగీకరింపక ఆ కాలమందు వారికి కనబడకుండా తనను మరుగుచేసుకొనెను.

**7.సందేహము.**

Jas **1:6** అయితే అతడు ఏ మాత్రము సందేహము లేకుండా అడుగ వలెను

Jas **1:7** అట్టి మనుష్యుడు.............ప్రభువు వలన తనకు ఏమైనా దొరుకునేమోనని తలంచుకొనరాదు.

**8. దురుద్దేశముతో అడుగుట.**

యాకోబు **4:3** మీరు అడిగిననూ మీభోగములనిమిత్తమువినియోగించుటకే దురుద్దేశముతోఅడుగుదురు.గనుక మీకేమియూ దొరుకుటలేదు.

# పరిక్షించుటలో దేవుని పద్ధతులు

## Examinations of God

**యోబు 23:10-17** నేను నడచు మార్గము ఆయనకు తెలియును. ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణము వలె కనబడుదును. నా పాదములు ఆయన అడుగు జాడలు విడువక నడచినవి. నేను ఇటు అటు తొలగక ఆయన మార్గము ననుసరించితిని. ఆయన పెదవులు ఆజ్ఞను నేను విడిచి తిరుగలేదు. ఆయన నోటి మాటలను నాస్వాభిప్రాయముకంటె ఎక్కువగా ఎంచితిని. అయితే ఆయన ఏక మనస్సు గలవాడు ఆయనను మార్చగలవాడెవడు. ఆయన తనకిష్టమైనది ఏదో అదే చేయును. నాకు విధింపబడిన దానిని ఆయన నెరవేర్చును. అట్టి పనులను ఆయన అనేకముగా జరిగించువాడైయున్నాడు. కావున ఆయన సన్నిధిని నేను కలవరపడుచున్నాను. నేను ఆలోచించునప్పుడెల్ల ఆయనకు భయపడుచున్నాను. దేవుడు నా హృదయమును కృంగజేసెను. సర్వశక్తుడే నన్ను కలవరపరచెను. అంధకారము కమ్మియుండినను గాఢాంధకారము నన్ను కమ్మియుండినను నేను నాశనము చేయబడియుండలేదు.

<u>పరీక్ష (జుఇఝఎ) ఎందుకు ?</u>

**నిర్గమ 20:20** అందుకు మోషే - భయపడకుడి, మిమ్ము పరీక్షించుటకును, మీరు పాపము చేయకుండినట్లు ఆయన భయము మీకు కలుగుటకును దేవుడు వేంచేసెనని ప్రజలతో చెప్పెను.

**ద్వితీయో 13:3** పనికిమాలిన కొందరు మనుషులు నీ మధ్యలేచి మీరు ఎరుగని యితర యితర దేవతలను పూజింతమురండని తమ పురనివాసులను ప్రేరేపించిరని నీవు వినినయెడల, నీవు ఆ సంగతిని శోధించి, పరీక్షించి బాగుగా విచారింపవలెను.

**హెబ్రీ 12:10** వారు కొన్ని దినములమట్టుకు తమ కిష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరిగాని మనము తన పరిశుద్ధతలో పాలుపొందవలెనని మన మేలుకొరకే ఆయన శిక్షించుచున్నాడు.

**1 కొరింథీ 11:32** మనము తీర్పు పొందిన యెడల లోకముతోపాటు మనకు

శిక్షావిధి కలుగకుండునట్లు ప్రభువు చేత శిక్షింపబడుచున్నాము.

## దేవుని పరిశీలన

**కీర్తన 17:3 రాత్రివేళ నీవు నన్ను దర్శించి నా హృదయమును పరిశీలించితివి నన్ను పరిశోధించితివి. నీకు ఏ దురాలోచనయు కానరాలేదు నోటిమాట చేత నేను అతిక్రమింపను.**

**కీర్తన 66:10 దేవా, నీవు మమ్మును పరిశీలించియున్నావు. వెండిని నిర్మలము చేయురీతిగా మమ్మును నిర్మలులను చేసియున్నావు.**

**జకర్యా 13:9 బంగారమును శోధించినట్లు వారిని శోధింతును. వారు నా నామమును బట్టి మొఱ్ఱ పెట్టగా నేను వారి మొఱను ఆలకింతును. వీరు నాజనులని నేను చెప్పుదును. యెహోవా మా దేవుడని వారు చెప్పుదురు.**

**మలాకీ 3:3 వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చునియుండును. లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు చేయునట్లు వెండి, బంగారములను నిర్మలము చేయురీతిని ఆయన వారిని నిర్మలులను చేయును.**

## దేవుడు పరీక్షించు పద్ధతులు

Devine Exam Papers

తన పిల్లలో దేవుని కోసం ఆశ ఎంత ఉన్నదో తెలుసుకోవడం కోసం, ఆత్మ సంబంధ విషయాలలో ఎంత ఆకలి ఉన్నదో తెలుసుకోవడం కోసం, శారీరక ఆశలు విడిచిపెట్టారో లేదో తెలుసుకోవడం కోసం దేవుడు పరీక్షిస్తాడు.

**1.By Demanding Great Sacrifice:**

**ఆది 22: 1,2 ఆ సంగతులు జరిగిన తరువాత దేవుడు అబ్రహామును పరిశోధించెను. ఎట్లనగా ఆయన – అబ్రహామా, అని పిలువగా – అతడు – చిత్తము ప్రభువా అనెను. అప్పుడాయన – నీకు ఒక్కడై యున్న నీకుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరియా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదాని మీద దహనబలిగా అతని నర్పించుమని చెప్పెను.**(అబ్రహాము మనసు దేవుని మీద ఉన్నదో, కుమారుడి మీద ఉన్నదో దేవునికి తెలియాలి అందుకే ఈ పరీక్ష)

**2.By Leading men into difficult ways:**

**ద్వితియో 8:12 మరియు నీవు ఆయన ఆజ్ఞలు గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయంలో నున్నది తెలిసికొనుటకు నిన్ను అణచు నిమిత్తమును, అరణ్యములో ఈ నలుబది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసుకొనుము.**

**నిర్గమ 16:4 యెహోవా మోషేను చూచి, ఇదిగో నేను ఆకాశం నుండి నీ కొరకు ఆహారమును కురిపించెదను. వారు నాధర్మ శాస్త్రంననుసరించి నడుతురో లేదో అని నేను వారిని పరీక్షించునట్లు ఈ ప్రజలు వెళ్లి ఏనాటి బత్తెము ఆనాడే కూర్చుకొనవలెను.** (బ్రతికించేది, ఆయుష్షునిచ్చేది, సుఖశాంతులను ఇచ్చేది దేవుడే అని వారికి తెలియడానికే ఈ పరీక్ష)

3.By Giving opportunities for choice:

**1 రాజులు 3:5 గిబియోనులో యెహోవా రాత్రివేళ స్వప్నమందు సొలోమోనుకు ప్రత్యక్షమై నేను నీకు దేనినిచ్చుట నీ కిష్టమో దానినడుగుమని దేవుడు అతనితో సెలవియ్యగా సొలోమోను నేను బాలుడను, కార్యములు జరుపుటకు నాకు బుద్ధిచాలదు నీ దాసుడునైన నేను వివేకముగల హృదయము దయచేయుము.**

**కీర్తనలు 7:9హృదయములను, అంతరింద్రియములను పరిశీలించు నీతిగల దేవా –**

(గత కాలంలో లోకాశలతో బ్రతుకుతున్న ప్రజలు మార్పుపొదిన తర్వాత వారి కోర్కెలు ఎలా ఉన్నాయో, ఏమి అడుగుతారోనని దేవుని పరీక్ష. లోకంలో ఉన్న వాటిని అడుగుతారా ? ఆత్మ సంబంధమైనవి అడుగుతారా? ఆత్మీయ స్థితి ఏ స్థాయిలో ఉన్నదో ఈ పరీక్ష ద్వారా దేవుడు తెలుసుకుంటాడు).

**కీర్తనలు 11:5 యెహోవా నీతిమంతులను పరివీలించును. దుష్టులను బలత్కారశక్తులకును ఆయనకు అసహ్యులు నోవాహు అప్పటి ప్రజలు దేవుని తీర్పుని ఎగతాళి చేశారు. ఆ తర్వాత దేవుడు కావాలన్నా వారికి దొరకలేదు. దేవుడు సమీపంగా ఉన్నప్పుడే వెదకాలి.**

**Evil Choice:**

**సామెతలు 1:29 జ్ఞానము వారికి అసహ్యమాయెను. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట వారికి ఇష్టం లేకపోయెను.**

**యెషయా 65:12 నా కిష్టము లేని దానిని కోరితిరి.**

**మత్తయి 27:21 అధిపతి ఈ ఇద్దరిలో నేను ఎవనిని విడుదల చేయవలయునని**

మీరు కోరుకొనుచున్నారని వారి నడుగగా వారు బరబ్బాను అనిరి.

**Wise Choice:**

**రూతు 1:16 అందుకు రూతు నావెంబడి రావద్దనియు నన్ను విడిచి పెట్టుమనియు నన్ను బ్రతిమాలు కొనవద్దు. నీవు వెళ్ళు చోటుకు నేను వచ్చెదను. నీవు నివసించుచోటనే నీవు నివసించెదను. నీ జనమే నాజనులు, నీదేవుడే నాదేవుడు.**

**కీర్తనలు 119:30 సత్యమార్గమును నేను కోరుకొనియున్నాను. నీ న్యాయ విధులను నేను నా ఎదుట పెట్టుకొని యున్నాను.**

**హెబ్రీ 11:25 మోషే పెద్ద వాడైనప్పుడు విశ్వాసమును బట్టి ఐగుప్తు ధనము కంటే క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని ఎంచుకొని అల్పకాల పాపభోగములు అనుభవించుట కంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు.**

**4.By proposing Hard tasks:**

**యోహాను 6:5 యేసు కన్నులెత్తి ఏబహుజనులు తన యొద్దకు వచ్చుట చూచి వీరు భుజించుటకు ఎక్కడ నుండి రొట్టెలు తెప్పింతుమని ఫిలిప్పు నడిగెను గాని ఏమి చేయునైయుండునో తానే ఎరిగి యుండి అతనిని పరీక్షించుటకు ఆలాగు అడిగెను.**

**యోహాను 11:6 (లాజరు) అతడు రోగియైయున్నాడని యేసు వినినపుడు తానున్న చోటనే ఇంకా రెండు దినములు నిలిచెను.**

**5. By Permiting Temptations:**

**యాకోబు 1:2 సహోదరులారా మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని ఎరిగి మీరు నానా విధములైన శోధనలలో పడునపుడు అది మహానందమని ఎంచుకొనండి.**

**2 పేతురు 2:9భక్తులను శోధనలో నుండి తప్పించుటకును..... ప్రభువు సమర్థుడు.**

సంతోషం ఉన్నపుడు ఎవరైనా దేవుడ్ని వెండిస్తారు. శ్రమ కలిగినపుడు తెలుస్తుంది అస్సలు భక్తి. దేవునికి కల్మషం లేని భక్తిపరులు కావాలి. అవసరమైనపుడు

దేవుడ్ని ఆశ్రయించి, కష్టం కలుగగానే ఆయనను విడిచి పెట్టే నామకార్థభక్తులు దేవునికి అవసరం లేదు. దేవుడు దీవించే ముందు ఈ క్వాలిటీని పరీక్షిస్తాడు. దానిని మనం శ్రమలు అంటున్నాం.

6.By Patianea (సహనంను పరీక్షించుట ద్వారా)

**కీర్తనలు 13:1 యెహోవా ఎన్నాళ్ళ వరకు నన్ను మరచి పోదువు. నిత్యము మరచెదవా ?**

**కీర్తనలు 69:3 నేను మొరపెట్టుటచేత అలసియున్నాను. నా గొంతుక ఎండిపోయెను. నాదేవుని కొరకు కనిపెట్టుట చేత నాకన్నులు క్షీణించిపోయెను.**

**కీర్తనల 119:82 నన్ను ఎప్పుడు ఆదరించెదవో అని నా కన్నులు నీవిచ్చిన మాట కొరకు కనిపెట్టి క్షీణించుచున్నవి.**

**యాకోబు 5:7 సహోదరులారా ప్రభువు రాకడవరకు. ఓపిక కలిగి యుండుడి, చూడుడి వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడువరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దానికొరకు కనిపెట్టును గదా !**

దేవుడు సమాధానం ఇవ్వటానికి ఆలస్యం చేస్తాడు గానీ, అలక్ష్యం చేయడు. ఆయన ఆలస్యంలో ఆశీర్వాదం దాగియున్నది.

**7.Testing by Faith:**

**ఋ) నయమానుకి పరీక్ష : 7సార్లు నదిలో మునుగుమని**

**ఎ) 2 రాజులు 5:10 ఆహాబు ఎలీషా – నీవు యొర్దాను నదికిపోయి యేడుమారులు స్నానము చేయుము. నీ ఒళ్ళు మరలా బాగె నీవు శుద్దుదవు అగుదావు... (అని చెప్పెను) 12వ గమనించండి.**

**1కొరింథి 2 : 4 మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారం చేసికొనక దేవుని శక్తిని ఆధారం చేసికొని యుండవలెనని, నేను మాటలాడిన సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక పరిశు ద్ధాత్మయు, దేవుని శక్తియు కనుపరచు దృష్టాంతములనీ వినియోగించితిని.**

**2 కొరింథి 13:5 మీరు విశ్వాసం గలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి. మిమ్మును మీరే పరీక్షించుకొనుడి. మీరు భ్రష్టులు కానియెడల యేసుక్రీస్తు మీలోనున్నాడని మిమ్ములను గూర్చి మీరే**

**యెరుగరా.**

**మత్తయి 9:28 ఆయన ఇంట ప్రవేశించిన తర్వాత ఆ గ్రుడ్డివారు ఆయన యొద్దకు వచ్చిరి. యేసు – ఇది చేయగలనని మీరు నమ్ముచున్నారా ?**

గ్రుడ్డివాడిది నమ్మకమా ?  విశ్వాసమా పరీక్షించాలని యేసు ఈ మాట అడిగాడు

## <u>ముగింపు</u>

**సామెతలు 3:11 నాకుమారుడా యెహోవా శిక్షను తృణీకరించవద్దు.**

**హెబ్రీ 12:11 మరియు ప్రస్తుతము సమస్త శిక్షయు దు:ఖకరముగానే కనబడును గాని, సంతోషకరముగ కనబడదు.  ఐనా దానియందు అభ్యాసము కలిగిన వారికి అదినీతియు సమాధానమైయున్నది.**

ఈ పరీక్షలలో నెగ్గితెనే దేవుని ఆశీర్వాదం స్వంతం అవుతుంది.  ఈ పరీక్షలు మార్పు పొందిన జీవితాలకు ఋజువులు.  మార్పు పొందకుండా దేవునికి లోబడకుండా దేవుని ఆశీర్వాదాలు పొందాలనుకోవడం అవివేకం అని (యెషయ 59:1, 1:16, సామెతలు 1:22 – 33 చదవండి).

# మరణ కరమైన పాపం మరణకరము కాని పాపం

మానవుడ్ని దేవుడు నాశనం చేయటానికి సృష్టించలేదు. ఆశీర్వాదంనకు వారసులు కావాలనే సృష్టించాడు. మానవుడు పాపిగా పుట్టలేదు. పాపిగా మార్చబడ్డాడు. పాపిగా మార్చబడిన మానవుడి నుండి పాపంలో మానవులు పుడుతున్నారు.

**కీర్తన 51:5 నేను పాపంలో పుట్టిన వాడను,పాపంలోనే నాతల్లి గర్భం ధరించెను.**

పై వచనాన్ని బట్టి అనేకమంది తల్లి, దండ్రుల పాపం వలన తాను పుట్టాడని, దావీదు 51వ కీర్తనలో వ్రాస్తున్నాడని బోధిస్తున్నారు. తల్లిదండ్రుల కలయిక పాపమని వీరి భావన. అలాగైతే ఆదాము, హవ్వలను ఎందుకు జత చేశాడు ? హెబ్రీ 13:4 లో వివాహము అన్ని విషయములలో ఘనమైనది. (సామెతలు 5:18, 19 గమనించండి) పాన్పు నిష్కళంకమైనది అని ఎందుకు వ్రాశాడు ? వివాహ బంధాన్ని పవిత్రంగా ఎంచిన దేవుడు భార్యాభర్తల కలయిక వలన పుట్టే బిడ్డలు దేవుని వరాలు అని జ్ఞాపకం చేస్తున్నాడు.

**కీర్తన 127:3 కుమారులు యెహోవా ఇచ్చు స్వాస్థ్యముగర్భ ఫలను యెహోవా ఇచ్చు బహుమానము.**

వివాహ బంధాన్ని దేవుడే నిర్ణయించాడు. భార్యాభర్తలు వారి వారి విధులు దేవుడే నిర్ణయించాడు. కాబట్టి దావీదు తల్లిదండ్రుల పాపాన్ని గురించి పై వచనాన్ని వ్రాయలేదని గమనించాలి. వాక్యాన్ని స్పష్టంగా గమనిస్తే నేను "పాపములో" పుట్టినవాడను అంటున్నాడు గాని, "పాపముతో" అనడం లేదు. పాపములో అంటే లోకంలో పాపం ఉన్నది గనుక పాపంలో పుట్టాను అంటున్నాడు.

**రోమా 5:12 ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.**

**(13వ) ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక పాపము లోకములో ఉండెను. గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు.**

ఆదాము మొదలుకొని ఈనాటి వరకు లోకంలో పాపం పరిపాలన చేస్తూ వుంది, పాపము మరణముతో స్నేహం చేస్తూ ఇవి రెండు చెలరేగి స్వైర్యవిహారం చేస్తూ దేవుని పిల్లలను నాశనం చేస్తున్నాయి.

**(రోమా 5:12 గమనించండి)**

**రోమా 5:21 పాపము, మరణమును ఆధారం చేసుకొని లోకాన్ని యేలేను. అయితే ఎంత జ్ఞానాన్ని మానవులు సంపాదించినా పాపము అనే విషనాగు పడగ నీడలో తాను బ్రతుకుతున్నాననే పచ్చి నిజం తెలుసుకోలేకపోవడం చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. తమలో పాపం లేదంటారు ? పుట్టుకతో తాము పవిత్రులం అంటారు. పాపాన్ని గురించి ఆలోచించడం వేస్ట్ అంటారు. వీరిని గురించి బైబిల్ ముందుగానే తెలియజేసింది.**

**1 యెహాను 1:8 మనము పాపము లేని వారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము. మరియు మనలో సత్యముండదు.**

నాలో పాపం ఉన్నదని ఎవరైనా నిరూపించగలరా ? అని ప్రపంచాన్ని సవాలు చేసినది ఒక్క యేసుక్రీస్తు మాత్రమే. నరులు అందరూ పాపం చేసి దేవునికి శత్రువులుగా మారారు. పాపమును 3 రకాలుగా విభజించవచ్చు.

1. జన్మపాపము – ఆదాము, హవ్వల ద్వారా వచ్చిన వారసత్వం – ఆది 3 అధ్యాయం
2. కర్మపాపము – మనుషులు చేసిన పాప ఫలితం – ఆది 6:3 – 6
3. పితరులపాపము – తాతలు, ముత్తాల ఫలితం – నెహెమ్య 1:6

**1. జన్మపాపము :**

సృష్టి ఆరంభంలోనే మన పితరులు ఆదాము, హవ్వలు దేవుని ఆజ్ఞను ధిక్కరించి ఆ తర్వాత మానవులకు మరణాన్ని వారసత్వంగా ఇచ్చారు.

**ఆది 2:17(దేవుడు)అయితే మంచి చెడ్డల తెలివి నిచ్చు వృక్షఫలములు తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను.**

**రోమా 5:12 ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.**

పాపిగా మారిన ఆదాము తన పోలికతో బిడ్డలను కన్నాడు.

**ఆది 4 : 1 ఈ సంతానం విస్తరిస్తూ ఉండగా, ఒక తరం నుండి మరొక తరానికి పాపం వారసత్వంగా సంక్రమించింది.**

**2. కర్మపాపము :**

ఇది మనిషి తాను చేసుకున్న అతిక్రమం.

**ఆది 6 : 3 అప్పుడు యెహోవా – నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు. వారు తమ అక్రమ విషయములో నరమాత్రులైయున్నారు. అయినను వారిదినములు 120 యేండ్లగు ననెను.**

**(6వ) తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.**

**3. పితరులపాపము :**

**నెహెమ్యా 1:6 నీ చెవియొగ్గి, నీనేత్రములు తెరచి నీసన్నిధిని దివారాత్రము. నీ దాసులైన ఇశ్రాయేలీయుల పక్షముగా నేను చేయు ప్రార్థనను అంగీకరించుము. నీకు విరోధముగా పాపముచేసిన ఇశ్రాయేలీయుల కుమారుల దోషమును నేను ఒప్పుకొనియున్నాను. నేనును నా తండ్రి ఇంటివారున పాపం చేసియున్నాము.**

**దానియేలు 9:16 నీ ఆజ్ఞలను నీవిధులను అనుసరించుట మాని, పాపులమును, దుష్టులమునై చెడు తనమందు ప్రవర్తించుచు తిరుగు బాటు చేసినవారము. (తన పితరులు చేసిన పాపంనకు తాము శిక్ష అనుభిస్తున్నట్లు నెహెమ్యా ప్రార్థించడం ఇక్కడ గమనించదగ్గ విషయం. దేవుని ఆజ్ఞ కూడా దీనిని సమర్థిస్తున్నది).**

**నిర్గమ 20:5 ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషము గల దేవుడను నన్ను ద్వేషించు వారి విషయములో 3,4 తరముల వరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుచు...**

## పాపములు నానా రకములు

1. ఆజ్ఞాతిక్రమమే పాపము.
2. సకల దుర్నీతియు పాపము 1 యెహాను 5:17
3. మేలు చేయనెరిగియుండి అలాగు చేయకపోవడం పాపం.

4. ఎదుటివారి కోసం ప్రార్థన చేయకపోవడం పాపం

5. విశ్వాసంకానిదేదో అది పాపం – రోమా 14:23

6. అభ్యంతరకరమైనది పాపము.

7. మూర్ఖుని ఆలోచన పాపం సామె 24:9

<u>పాపానికి ఉన్న బలము :</u>

**రోమా 7:14 ధర్మశాస్త్రము ఆత్మ సంబంధమైనదని యెరుగుదము అయితే నేను పాపమునకు అమ్మబడి శరీర సంబంధనైయున్నాను.**

**1 రాజులు 21:20 అంతట ఆహాబు ఏలీయాను చూచి – నా పగవాడా, నీచేతిలో నేను చిక్కు బడితినా ? అని పలుకగా ఏలీయా ఇట్లనెను. యెహోవా దృష్టికి కీడు చేయుటకు నిన్ను నీవే అమ్ముకొనియున్నావు గనుక నాచేతిలో ఈనీవు చిక్కితివి.**

**(25వ) తన భార్యయైన యెజెబేలు ప్రేరేపణ చేత యెహోవా దృష్టికి కీడు చేయ తన్నుతాను అమ్ముకొనిన ఆహాబు వంటివాడు ఎవ్వడును లేడు.**

## <u>దేవుడు పాపాన్ని భరించడు</u>

పాపం విస్తరించినందున, జల ప్రళయంలో ఆనాటి జనాన్ని నాశనం చేశాడు, సొదొమ, గొమొర్రాని అగ్నికి ఆహుతి చేశాడు.

**యోహాను 9:31 దేవుడు పాపుల మొరవినడు**

**కీర్తన 66:18 నా హృదయములో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల ప్రభువు నామనవి వినకపోవును.**

## <u>పాపం విషయంలో తీర్మానం</u>

**యోబు 11:14 పాపము నీ చేతిలో నుండుట చూచి నీవు దాని విడిచిన యెడల నీ గుడారములో నుండి దుర్మార్గతను నీవు కొట్టి వేసిన యెడల. నీవు అభివృద్ధి పొందుదువు.**

**కీర్తన 32:1 తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు**

## <u>పాపం నుండి పరిష్కారం</u>

**లూకా 24:47 యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారు మనస్సును, పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు**

వ్రాయబడియున్నది.

**అపొ॥కా 10:43 ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాప క్షమాపణ పొందునని ప్రవక్త లందరు ఆయనను గూర్చి సాక్ష్యమిచుచున్నారనెను.**

**యోహాను 15:22 నేను వచ్చి వారిక బోధింపకుండిన యెడల, వారికి పాపము లేకపోవును ఇప్పుడైతే వారి పాపమునకు మిషలేదు.**

**రోమా 6:14 మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైన వారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు.**

**1 యోహాను 2:12 చిన్న పిల్లలారా, ఆయన నామమును బట్టి మీ పాపములు క్షమింపబడినవి గనుక మీకు వ్రాయు చున్నాను.**

3:5 పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్ష మాయెనని మీకు తెలియును. ఆయనయందు పాపమేమియులేదు.

## బైబిల్ హెచ్చరిక

పైన వ్రాయబడిన పాపములు క్షమించబడతాయి. జన్మ, కర్మ, పితరుల పాపాలు క్షమించబడతాయి. యేసు క్రీస్తు రక్తం ద్వారా

**1 యోహాను 1:9 మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.**

**కీర్తన 32:5 నా దోషమును కప్పుకొనక, నీయెదట నాపాపము ఒప్పుకొంటిని యెహోవా సన్నిధిని నా అతిక్రమములు ఒప్పుకొందునను కొంటిని. నీవు నా పాపదోషమును పరిహరించి యున్నావు.**

**కీర్తన 51:3 నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి.నా పాప యెల్లప్పుడు నాయెదుటనున్నది.**

**సామెతలు 28:13 అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు. వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును.**

అయితే క్షమించరాని పాపాలు ఉన్నాయా ? అంటే ఉన్నాయని బైబిల్ చెపుతుంది. దీనిని మరణకరమైన పాపం అంటారు.

**1 యోహాను 5:16,17 తన సహోదరుడు మరణమకరము కాని పాపము**

**చేయగా ఎవడైనను చూచిన యెడల అతడు వేడుకొనును. అతనిబట్టి దేవుడు మరణకరముకాని పాపము చేసిన వారికి జీవము దయచేయును. మరణకరమైన పాపము కలదు. అట్టిదాన్ని గూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుట లేదు. సకల దుర్ణీతియు పాపము, అయితే మరణకరముకాని పాపము కలదు.**

<u>మరణకరమైన పాపాలు :</u>

1. పరిశుద్ధాత్మ దూషణ, 2. సహోదర ద్వేషం 3. బుద్ధిపూర్వకముగా పాపం చేయడం

**<u>1. పరిశుద్ధాత్మ దూషణ :</u>**

**మత్తయి 12:31,32 కాబట్టి, నేను మీతో చెప్పునదేమనగా, మనుష్యులు చేయు ప్రతిపాపమును దూషణము వారికి క్షమింపబడును గాని ఆత్మ విషయమైన దూషణకు పాపక్షమాపణ లేదు.**

పొందియున్న పరిశుద్ధాత్మను నమ్మకపోవడమే పరిశుద్ధాత్మ దూషణ ఎదుటి వారికి పరిశుద్ధాత్మ మీద అనుమానం కలిగిచండమే పరిశుద్దాత్మ దూషణ. వీరికి పాపక్షమాపణ లేదు.

**అపొ॥కా 2:38 పేతురు – మీరు మారు మనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మయు పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు.**

ప్రకారం దేవుడు పరిశుద్దాత్మను బాప్తిస్మం పొందినపుడే ఇచ్చాడు. పరిశుద్ధాత్మను పొందినట్లు ఎలా నమ్మగలము? అంటే పరిశుద్దాత్మను పొందిన వారిలో ఉండవలసిన లక్షణాలను యేసుక్రీస్తు స్పష్టంగా తెలియ జేస్తున్నాడు.

**యెహాను 16:7,8 నేను వెళ్ళి ఆదరణకర్తను పంపిస్తాను. ఆయన వచ్చి పాపమును గూర్చియు నీతిని గుర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును.**

అంటే ప్రభువు చెప్పిన మాటలను బట్టి పరిశుద్దాత్మను పొందిన వ్యక్తి పాపాన్ని గురించి ఒప్పుకుంటాడు, దేవుని నీతిని గురించి ఒప్పుకుంటాడు, దేవుని తీర్పుకు భయపడి మార్పును పొందుతాడు. పరిశుద్దాత్మను పొందని వ్యక్తిలో ఈ లక్షణాలు కన్పించవు.

## <u>పరిశుద్ధాత్మ అంటే ఎవరు ?</u>

**<u>(ఎ)దేవుని వాక్యము పరిశుద్ధాత్మ (లోగోస్ (గ్రీకు) రేమా (హెబ్రీ)</u>**

**యెహోను 6:63 నేను మీతో చెప్పిన ఈ మాటలు (వాక్యము) ఆత్మయు జీవమునైయున్నవి.**

**(బి)ప్రభువే ఆత్మ**

**2 కొరింథీ 3:17 ప్రభువే ఆత్మ**

**(సి) క్రీస్తే ప్రభువు**

**2కొరింథీ 4:6 క్రీస్తు యేసుని గూర్చి ఆయన ప్రభువని ....... ప్రకటించుచున్నాము.**

**(డి)తండ్రియైన దేవుడు ఆత్మ**

**యెహోను 4:24 దేవుడు ఆత్మ గనుక**

**(రోమా 8:8-11 గమనించండి)**

ఆత్మ అంటే యేసుక్రీస్తు, ఆయన మాటలు ఆత్మ అని ఆయనే బోధించాడు. యేసుక్రీస్తు బోధించిన మాటలు తప్పు అనే ధైర్యం ఈ భూమి మీద పుట్టిన ఏ మానవుడుకి లేదు. మరి ఈ సత్యం ఎరుగకయేనా అనేకమంది పరిశుద్ధాత్మ వేరు అని బోదిస్తున్నారు ? పరిశుదాత్మను పొందమని ప్రేరేపిస్తున్నారు ? ఇది ఆత్మకు విరోధమైన ఆలోచన, దీనిని గురించి బైబిల్ ముందుగానే చెప్పింది.

**2 తిమో 3:1 అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము.**

స్వార్థ ప్రయోజనాల కోసం అనేకమంది బోధకులు దేవుని వాక్యం చెప్పని విషయాలను బోదిస్తూ, బైబిల్ తెలియని అమాయకులైన క్రైస్తవులను మోసం చేస్తున్నారు. అందుకనే బైబిల్ని పరిశీలించాలి. బెరయ సంఘస్తులు తరచి, తరచి బైబిల్ని పరిశీలించినట్లు ఈనాటి క్రైస్తవులు కూడా బైబిల్ మీద ఆధిక్యతను కనపరచాలి. ఎఫెసి సంఘం ఇలా చేసింది.

**ప్రకటన 2:2 నీవు దుష్టులను సహింపలేవనియు, అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని, చెప్పుకొను వారిని పరీక్షించి, వారు అబద్ధీకులని నీవు కనుగొంటివి.**

ఎఫెసు సంఘం తప్పుడు బోధలను ఓర్చుకోలేదు. వీరిలో ఉన్న Good Quality ఏమిటంటే పరీక్షించి, ఆ ఆత్మ దైవ సంబంధమైనదో, కాదో తెలుసకోవటం

**1యోహాను 4:1 ప్రియులారా అనేకులైన అబద్ధప్రవక్తలు లోకములో బయలు**

**వెళ్లియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**1 యోహాను 2:18 చిన్న పిల్లలారా, యిది కడవరిగడయ, క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా ఇప్పుడును అనేకులైన క్రీస్తువిరోధులు బయలుదేరియున్నారు. ఇది కడవరిగడియ అని దీనిచేత తెలిసికొనుచున్నాము.**

**మత్తయి 7:15 అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి, వారు (చేతిలో బైబిల్ పట్టుకొని) గొఱ్ఱెల చర్మములు వేసికొని మీయొద్దకు వత్తురు గాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు.**

**2పేతురు 2:1 మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందరు, వీరు తమ్మును కొనిన ప్రభువును కూడా విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసి కొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు.**

**రోమా 8:14 దేవుని ఆత్మచేత ఎందరు నడిపించబడుదురో వారు దేవుని కుమారులు**

**యోహాను 6:63 దేవుని మాట ఆత్మ (యేసుక్రీస్తు చెప్పిన మాట ఇది మనం మార్చలేము)**

అంటే దేవుని వాక్యం చేతనడి నడించబడేవారు దేవుని కుమారులు ఆత్మను పొందటం అంటే భాషలు మాట్లాడటం కాదు. పాపం ఒప్పుకోవడం. దేవునికి ఆయాసకరంగా జీవించక బ్రతుకు మార్చుకోవటం. భాషలు మాట్లాడడం మాత్రమే ఆత్మను పొందడం అని బైబిల్లో ఎక్కడా లేదు. అయినా రక్షణ పొందడం ముఖ్యంగానీ సిద్ధాంతపరమైన ఈ విషయం అంత ముఖ్యంకాదు. (కృపా వరములు – అనే సబ్జెక్టులో దీనిని గూర్చిన పూర్తి వివరణ చదవండి)

**1 కొరింథి 2:12 దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మనుకాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము.**

ఆత్మను పొందియున్నామని అపొస్తలుడైన పౌలు చెపుతున్నాడు, ఆత్మను పొందావా? అని ఈనాటి అబద్ద భోకులు అడుగుతున్నారు. మనం బైబిల్ని నమ్ముదామా ? మనుషుల్ని నమ్ముదామా ? ఆలోచించండి.

**1 కొరింథి 2:14-16 ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ**

విషయములను అంగీకరింపడు. అవి అతనికి వెర్రి తనముగా ఉన్నది. అవి ఆత్మాను భవనముచేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు. ఆత్మ సంబంధియైనవాడు అన్నిటిని వివేచించునుగాని అతడెవని చేతనైనను వివేచింపబడడు. ప్రభువు మనస్సును ఎరిగి ఆయనను బోధింపగలవాడెవడు ? మనమైతే క్రీస్తు మనస్సు కలిగినవారము.

**2. సహోదర ద్వేషం మరణకరమైన పాపం :**

కీర్తన 101:5 తమ పొరుగువారిని చాటున దూషించు వారిని నేను సంహరించెదను. అహంకార దృష్టిగల వారిని గర్వించిన హృదయముగలవారిని నేను సహింపను.

నిర్గమ 20:13 నరహత్య చేయరాదు. (౧వఅ ఎశీఎఎఖఅుఎవత్ం లో ఒక ఆజ్ఞ)

1 యోహాను 3:10తన సహోదరుడ్ని ప్రేమించనివాడు దేవుని సంబంధి కాడు.

1 యోహాను 3:13, 14, 15 సహోదరులారా, లోకము మిమ్మును ద్వేషించినయెడల ఆశ్చర్యపడకుడి. మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదము ప్రేమ లేనివాడు మరణమందు నిలిచియున్నాడు. తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు ఏ నరహంతకుని యందును నిత్యజీవముండదని మీరెరుగుదురు.

మత్తయి 5:21,22 నరహత్య చేయవద్దు, నరహత్య చేయువాడు విమర్శకు లోనగుననవి పూర్వికులతో చెప్పబడినమాట మీరు విన్నారుగదా ! నేను మీతో చెప్పునదేమనగా – తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును. ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును.

గలతి 5:21 భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను.

**3. బుద్ధిపూర్వకంగా పాపం చేడం మరణకరమైన పాపం :**

మారు మనస్సు పొంది, పాపక్షమాపణ పొంది, సంఘ సహవాసంలో వర్ధిలుతున్న ఒకవ్యక్తి తప్పిపోయి పాపం చేశాడంటే, అతను క్షమాపణకు అర్హుడు కాదు.

**హెబ్రీ 10:26 మనము సత్యమును గూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధి పూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలియికను ఉండదు.**

**హెబ్రీ 6:4,5 ఒకసారి వెలిగింపబడి, పరలోక సంబంధమైన వరమును రుచి చూచి పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దివ్య వాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రబావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువ వేయుచు, బాహాటముగా ఆయనను అవమాన పరచుచున్నారు గనుక మురు మనస్సు పొందునట్లు అట్టి వారిని మరల నూతనపరచుట అసాధ్యము.**

దేమా ఇషలోకంను స్నేహించి ధెస్మలోనికకు వెళ్ళిపోయాడు. (మరణకరమైన పాపం చేశాడు)

**యోహాను 6:66 అప్పటి నుండి ఆయన శిష్యులతో అనేకులు వెనుకకు తీసి మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు.**

దేవునిచేత ప్రేమించబడిన వ్యక్తి దేవుడ్ని ప్రేమించాలి. దేవుని ఆలోచనలను తెలుసుకుంటూ జీవించాలి. దేవుడ్ని సంతోషపెట్టాలి. దావీదులాగా అవకాశం వచ్చినప్పుడు లోకంలోనికి జారి పోకూడదు. యోసేపులాగా సుఖపడే అవకాశం ఉన్నా దేవుని కోసం శ్రమను ఎదుర్కొన్నవాడే నిజమైన క్రైస్తవుడు. దేవుని కోసం జీవించిన వారు నరకం నుండి తప్పించబడతారు. ఈ మూడు మరణకరమైన పాపాలు చేసినవారు క్షమింపబడరు. వీరు దేవుని దగ్గరకు వెళ్ళి డిమాండ్ చేస్తారు. నీ నామంన మేం దెయ్యాలను వెళ్ళకొట్టలేదా ? నీ నామంన మేము ప్రవచనాలు చెప్పలేదా ? అంటారు. అప్పుడు ప్రభువు వాక్యాన్ని ఎరిగి తప్పుచేసిన మిమ్ములను ఎన్నడును ఎరుగను అని చెప్తాడు. ఇది ఎంత ఘోరం.ప్రభువా... ప్రభువా అని పిలుస్తూ (మరణకరమైన పాపాలు చేసేవారు) దేవుని రాజ్యం చేరరని బైబిల్ చెపుతుంది. యేసుక్రీస్తు రక్తం ద్వారా కడుగ బడిన క్రైస్తవుడు తన కోసం కాక దేవుని కోసం బ్రతకాలి. ఈలోకం ఆకర్షిస్తున్న పాపాలకు లోనుకాక దేవుని వాక్యం వలన స్థిరపర్చబడుతూ దేవుని ఎదుట నిలబడటానికి శక్త వంతుడు కావాలి.

**1 యోహాను 5:18 దేవుని మూలముగా పుట్టిన వాడు తననుతాను భద్రం చేసుకొనును.**

## దుష్టుల స్థితి

**కీర్తన 10:4 దుష్టులు పొగరెక్కి యెహోవా విచారణ చేయడను కొందురు**

దేవుడు లేడని వారెల్లప్పుడు యోచించుదురు.

యెషయ **59:7**వారి కాళ్ళు పాపము చేయ పరుగెత్తుచున్నవి, నిరపరాధులను చంపుటకు అవి త్వరపడును వారితలంపులు పాపహేతుకమైన తలంపులు పాడును, నాశనమును వారి త్రోవలలో ఉన్నవి.

సామెతలు **19:16** ఆజ్ఞను గైకొనువాడు. తన్ను కాపాడుకొనువాడు తన ప్రవర్తన విషయమై అజాగ్రత్తగా నుండువాడు చచ్చును.

## <u>ముగింపు :</u>

గలతి **5:1** ఈ స్వాతంత్ర్యము అను గ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి.

**1** కొరింథి **10:12** తాను నిలుచుచున్నాని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను.

**3:23**మీరు క్రీస్తువారు; క్రీస్తు దేవునివాడు.

ఎఫెసి **2:9** అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయ పడవీలులేదు.

## క్షేమకరమైన జీవితం కావాలా ???
## బైబిల్ నిబంధనలు

**సామెతలు 1:23-33**

**(23)** నా గద్దింపును విని తిరుగుడి ఆలకించుడి నా ఆత్మను మీ మీద కుమ్మరించుదును.

**(24)**నా ఉపదేశమును మీకు తెలిపెదను. నేను పిలువగా మీరు వినకపోతిరి.

**(25)**నేను చెప్పిన బోధ యేమియు మీరు వినక త్రోసివేసితిరి.

**(26)**కాబట్టి మీకు అపాయము కలుగునప్పుడు నేను నవ్వెదను. మీ మీదకు భయము వచ్చునప్పుడు నేను అపహాస్యము చేసెదను.

**(27)**భయము మీమీదికి తుపానువలె వచ్చునప్పుడు. మీకు కష్టమును, దు:ఖమును ప్రాప్తించు నప్పుడు నేను అపహాస్యము చేసెదను.

**(28)**అప్పుడు వారు నన్ను గూర్చి మొఱ్ఱ పెట్టెదరుగాని నేను ప్రత్యుత్తర మియ్యకుందును. నన్ను శ్రద్ధగా వెదకెదరు గాని వారికి నేను కనబడకుందును.

**(29)**జ్ఞానము వారికి అసహ్యమాయెను. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట వారికిష్టము లేకపోయెను.

**(30)**నా ఆలోచన విననొల్లకపోయిరి. నా గద్దింపును వారు కేవలము తృణీకరించిరి.

**(31)**కాబట్టి వారు తమ ప్రవర్తనకు తగిన ఫలముననుభవించెదరు. తమకు వెక్కసమగువరకు తమ ఆలోచనలను అనుసరించెదరు.

**(32)**జ్ఞానము లేనివారు దేవుని విసర్జించి నాశనమగుదురు. బుద్ధిహీనులు క్షేమము కలిగినదని మైమరచి నిర్మూలమగుదురు.

**(33)**నా ఉపదేశమును గీకరించువాడు సురక్షితంగా నివసించును. వాడు కీడు వచ్చుచున్న భయము లేక నెమ్మదిగా నుండును.

మానవుడు దేవుని పోలిక చొప్పున సృష్టించబడ్డాడు. దేవుడు మానవుల్ని సంతోషంగా ఉంచాలనే, దీవించాలనే సృష్టించాడు. అయితే మానవులు దేవుని ఏర్పాటుని తృణీకరించారు. దేవునికి శత్రువులుగా బ్రతకసాగారు. ఫలితం అపాయమనే పడగ నీడలో బందించబడ్డాడు. క్షేమంగా ఉన్నానని అనుకుంటున్నాడు

గాని, క్షేమమంటే తెలియని పరిస్థితిలో బ్రతుకుతున్నాడు. దేవునికి దూరమైన మానవుని స్థితి బహు భయంకరమైనది.

**ఆది 6:3-6 అప్పుడు యెహోవా నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు. వారు తమ అక్రమ విషయములో నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగునననెను. నరుల, చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు, యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.**

ప్రసంగి **దేవుడు నరులను యదార్థవంతులుగా పుట్టించెనుగానీ వారు వివిధ తంత్రములను కల్పించుకున్నారు.**

దేవునికి దూరమైన మానవుని ఆయుష్షు తగ్గిపోయింది. ఆరోగ్యం లేకుండా పోయింది, క్షేమమే లేకుండా పోయింది.నా పాపంను బట్టి నా ఎముకలలో స్వస్థత లేదు.

## మానవుని అహంకారం - ఫలితం

దేవునిపై తిరుగుబాటు చేసిన మనిషి తాను దేవునికి దూరంగా జీవిస్తూ ఏం కొల్పోతున్నాడో అర్థం చేసుకోలేక పోతున్నాడు. మానవుని అహంకార దృష్టి మానవాళికి శాపాన్ని తెచ్చిందని బైబిల్ బోదిస్తుంది.

**కీర్తన 10 - 6 మేము కదల్చబడము. తరతరముల వరకు ఆపద చూడము అని వారు తమ హృదయములలో అనుకొందురు.**

**కీర్తన 64 : 6 వారు దుష్ట క్రియలను తెలిసికొనుటకు ప్రయత్నింతురు. వెదకి వెదకి ఉపాయము సిద్ధపరచుకొందురు. ప్రతివాని హృదయాంతరంగము అగాధము.**

**కీర్తన 49 : 11 వారు తమ ఆస్తిని ఇతరులకు విడిచిపెట్టుదురు. తమ యిండ్లు నిరంతరము నిలుచుననియు తమ నివాసములు తరతరములకు ఉండుననియు వారను కొందురు. తమ భూములకు తమ పేళ్లు పెట్టుదురు.**

**కీర్తన 73 : 18 నిశ్చయముగా నీవు వారిని కాలుజారు చోటనే ఉంచియున్నావు. వారు నశించునట్లు వారిని పడవేయుచున్నావు.**

దేవుడు మాట్లాడే దేవుడు. మానవాళి క్షేమంకోసమే మాట్లాడతాడు. దానిని నిర్లక్ష్యం చేయకూడదు. దేవుని మాట వింటే ఆశీర్వాదం కలుగుతుంది, క్షేమం కలుగుతుంది.

**ద్వితీ 5 : 29 వారికిని, వారి సంతానమునకును నిత్యము క్షేమము కలుగునట్లు**

**వారు నాయందు భయభక్తులు కలిగి నా ఆజ్ఞలన్నిటిని అనుసరించు మనస్సు వారికుండిన మేలు.**

అయితే దేవుని మాటను వినని వారిని దేవుడు విడిచిపెట్టడు. అవకాశం ఇస్తాడు. జీవితాన్ని మార్చుకుంటే బ్రతుకునిస్తాడు బాగు చేయటానికి ప్రయత్నం చేస్తాడు.

**యోబు : 33 : 14 – 27**

**(14)దేవుడు ఒక్కమారే పలుకును. రెండు మారులు పలుకును. అయితే మనుష్యులు అదికనిపెట్టరు.**

**(15)మంచము మీద కునుకు సమయమున గాఢ నిద్ర పట్టునప్పుడు కలలో రాత్రి కలుగు స్వప్నములలో**

**(16)నరులు గర్విష్ఠులు కాకుండా చేయునట్లు**

**(18)తాముతలచిన కార్యము వారు మానుకొనచేయునట్లు గోతికిపోకుండ వారిని కాపాడునట్లు కత్తివలన నశింపకుండ వారి ప్రాణము తప్పించుటన్లు ఆయన వారి చెవులను తెరవచేయును. వారి కొరకు ఉపదేశము సిద్ధపరచును.**

**(19)వ్యాధి చేత మంచమెక్కుటవలనను ఒక యెముకలలో ఎడతెగని నొప్పులు కలుగుట వలనను వాడు శిక్షణమునొందును.**

**(20)రొట్టెయు రుచిగల ఆహారమును వానికసహ్యమగును.**

**(21)వాని శరీర మాంసము క్షీణించిపోయి వికారమగును. బయటికి కనబడకుండిన యెముకలు పైకి పొడుచుకొని వచ్చును.**

**(22)వాడు సమాధికి సమీపించును. వాని ప్రాణము సంహారకుల యొద్దకు సమీపించును.**

**(23)నరులకు యుక్తమైనదేదో దానిని వానికి తెలియజేయుటకు వేలాది దూతలలో ఘనుడగు ఒకడు వానికి మధ్యవర్తియై యుండిన యెడల.**

**(24)దేవుడు వానియందు కరుణజూపి ...**

**(25)అప్పుడు వాని మాంసము బాలుర మాంసముకన్న ఆరోగ్యముగా నుండును. వానికి తన చిన్న నాటి స్థితి తిరిగి కలుగును.**

**(26)వాడు దేవుని బతిమాలు కొనిన యెడల ఆయన వానిని కటాక్షించును. కావున వాడు ఆయన ముఖముచూచి సంతోషించును. ఈలాగున నిర్దోషత్వము ఆయన నరునికి దయజేయును.**

**(27)**అప్పుడు వాడు మనుష్యులతో సంతోషించుచు ఇట్లని - పలుకును యదార్థమైన దానిని వ్యత్యాసపరచి నేను పాపము చేసితిని అయినను దానికి తగిన ప్రతికారము నాకు చేయబడలేదు.

**యెషయ 38 : 1**ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా ప్రవక్తయు ఆమోజు కుమారుడునైన యెషయా అతని యొద్దకు వచ్చి నీవు మరణమవుచున్నావు. బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్కబెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా ! అతడు తన ముఖమును గోడతట్టు త్రిప్పుకొని - యెహోవా, యథార్థ హృదయుడనై సత్యముతో నీ సన్నిధిని నేనెట్లునడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో, కృపతో జ్ఞాపకము చేసికొనుమనీ హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థింపగా ! యెహోవా వాక్కు యెషయాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. నీవు తిరిగి హిజ్కియా యొద్దకు పోయి అతనితో ఇట్లనుము - నీపితరుడైన దావీదునకు దేవుడైన యెహోవా నీకు సెలవిచ్చినదేమనగా - నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థననేనంగీకరించుయున్నాను. ఇంక పదిహేను సంవత్సరముల ఆయుష్షుము నీకిచ్చెదను. మరియు ఈ పట్టణమును నేను కాపాడుచు నిన్నును ఈ పట్టమును అష్షూరురాజు చేతిలో పడకుండ విడిపించెదను.

**ద్వితీ 28:1-3** నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని నేడు నేను నీకాజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలన్నిటిని అనుసరించి నడుచుకొనిన యెడల నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనముల కంటే నిన్ను హెచ్చించును. నీవు నీ దేవుడైన యెహోవా మాటవినిన యెడల ఈ దీనెవలన్నియు నీ మీదికి వచ్చి ప్రాప్తించును. నీవు పట్టణములో దీవింపబడుదువు. పొలములో దీవింపబడుదువు.

**1 సమూ 12:14** మీరు యెహోవా యందు భయభక్తులు కలిగి ఆయన మాటను విని ఆయనను సేవించి ఆయన ఆజ్ఞను భంగము చేయక మీరును మిమ్మును ఏలురాజును మీదేవుడైన యెహోవాను అనుసరించిన యెడల మీకు క్షేమము కలుగును.

## <u>దేవుని మాట విననివారి లక్షణాలు</u>

**కీర్తన 81:11 అయినను నా ప్రజలు నామాట ఆలకింపకపోయిరి. ఇశ్రాయేలీయులు నామాట వినకపోయిరి.**

**యాకోబు 1:23 ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దాని ప్రకారము ప్రవర్తింపనివాడైతే, వాడు అద్దములో తన సహజముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు.**

## క్షేమం ఎక్కడ ?

**ధనము ఉంటే క్షేమమా ?**

**1 తిమోతి 6 : 9 ధనవంతులగుటకు ఆపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేకయుక్తములను హానికరములునైన, అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను, నాశనములోను ముంచివేయును.**

**ప్రసంగి 5:10 ద్రవ్యము నపేక్షించువాడు ద్రవ్యము చేత తృప్తినొందదు ధన సమృద్ధి నపేక్షించువాడు దానిచేత తృప్తి నొందదు. ఇదియు వ్యర్థమే.**

**(12వ) కష్టజీవులు కొద్దిగా తినినను ఎక్కువగా తినినను సుఖనిద్ర నొందుదురు. అయితే ఐశ్వర్య వంతులకు తమ ధన సమృద్ధిచేత నిద్రపట్టదు.**

**కొలస్సి 3:5 కావున భూమి మీదనున్న మీ అవయవములును, అనగా జారత్వమును, అపవిత్రతను, కామతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయండి.**

## క్షేమకరమైన జీవితం – బైబిల్ నిబంధనలు

**సామెతలు 3:1-3 నాకుమారుడా నా ఉపదేశమును మరువకుము. నా ఆజ్ఞలను హృదయ పూర్వకముగా గైకొనుము. అవి దీర్ఘాయువును సుఖ జీవముతో గడచు సంత్సరములను శాంతిని నీకు కలుగజేయును దయను, సత్యమును, ఎన్నడును నిన్ను విడిచి పోనియ్యకుము వాటిని కంఠభూషణముగా ధరించుకొనుము. నీ హృదయమను పలకమీద వాటిని వ్రాసికొనుము.**

దేవుని వాక్యం వింటే కలిగే ఆశీర్వాదములు దీర్ఘాయువు, సుఖ జీవముతో గడచు సంవత్సరములు, శాంతి దీనికి దేవుని ఉపదేశక్రమమును పాటించాలి.

**(1) దయను సత్యమును కలిగి యుండాలి :**

దయ అనేది లేకపోతే సమాజం ప్రశాంతంగా ఉండలేదు. కక్షలు, కార్పణ్యాలు, మారణహోమాలు ఒకరి నొకరు చయంపుకోవటాలు, దోచుకోవడం అశాంతి ఉ

ంటాయి. దీనిని బ్రేక్ చెయ్యాలంటే దేవుని మాటను అనుసరించి దయను జీవితంలోనికి తెచ్చుకోవాలి.

**కీర్తన 18:25 దయగల వారియెడల నీవుదయచూపించుదువు యథార్థవంతుల యెడల యథార్థవంతుడవుగా నుందువు.**

**మత్తయి 5:44 నేను మీతో చెప్పున దేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించండి. మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థన చేయుడి.**

సత్యం అంటే యదార్థత, నిజం పలుకుట, కల్మషం లేకుండా జీవించుట అనే అర్థాలు వస్తాయి. పవిత్రంగా జీవించమని బైబిల్ బోధిస్తుంది.

**యెబు 11:14 పాపము నీ చేతిలో నుండుట చూచి నీవుదాని విడిచిన యెడల నీ గుడారములో నుండి దుర్మార్గతను నీవు కొట్టి వేసిన యెడల ...**

**ఎఫెసి 2 : 2 మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిన ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యి ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి.**

**(5వ) మనము మన అపరాధములచేత చచ్చినవారమైయుండినప్పుడు సయితము మన యెడల చూపిన తన మహాప్రేమ చేత మనులను క్రీస్తుతో కూడ బ్రదికించెను. కృప చేత మీరు రక్షింపబడి యున్నారు.**

## <u>సత్యమనగా వాక్యము :</u>

**యోహాను 17:17 సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము.**

**కీర్తన 15: 1,2యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగిన వాడెవడు. నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింపదగిన వాడెవడు. యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించుచు హృదయ పూర్వకముగా నిజము పలుకుతాడే.**

**<u>(2) స్వబుద్ధిని ఆధారం చేసుకోకూడదు :</u>**

**సామె 3 : 5 నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీపూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మికయుంచుము.**

**సామెతలు 14:2 యథార్థముగా ప్రవర్తించువాడు యెహోవా యందు భయ భక్తులు గలవాడు. కుటిల చిత్తుడు ఆయనను తిరస్కరించువాడు.**

**కీర్తన 10:6 మేము కదల్చబడము, తరతరముల వరకు ఆపదచూడము.**

అని వారు తమ హృదయములో అనుకొందురు.

(3) దేవుని శిక్షను తృణీకరించకూడదు :

హెబ్రీ 12:7 శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు; దేవుడు కుమారులనుగా మిమ్మును చూచు చున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు.

కీర్తన 94 : 12 యెహోవా నీవు శిక్షించువాడు నీధర్మ శాస్త్రమునుబట్టి నీవు బోధించువాడు ధన్యుడు.

సామెత 2 : 8 న్యాయము తప్పిపోకుండ ఆయన కనిపెట్టును తన భక్తుల ప్రవర్తనను ఆయన కాచును.

ప్రకటన 3 : 19 నేను ప్రేమించు వారినందరిని గద్దించి శిక్షించుచున్నాను గనుక నీవు ఆసక్తి కలిగి మారు మనస్సు పొందుము.

హెబ్రీ 12 : 10 కొన్ని దినముల మట్టుకు తమ కిష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరిగాని మనము తన పరిశద్ధతతో పాలు పొందవలెనని మనమేలు కొరకే ఆయన శిక్షించుచున్నాడు.

యోబు 23:10 నేను నడుచు మార్గము ఆయనకు తెలియును ఆయన నన్ను శోదించిన తర్వాత నేను సువర్ణము వలె కనబడుదును.

1 కొరింథి 11:32 మనము తీర్పు పొందిన యెడల లోకముతో పాటు మనకు శిక్షావిధి కలుగకుండునట్లు ప్రభువు చేత శిక్షింపబడుచున్నాము.

(4) జ్ఞానంను, వివేచనను భద్రం చేసుకోవాలి :

ప్రసంగి 2:26 దేవుడు జ్ఞానమును తెలివిని ఆనందమును అనుగ్రహించును.

2 దిన 1 : 12 కాబట్టి జ్ఞానంను తెలివియు నీకియ్యబడును.

సామె 1 : 5 జ్ఞానము గలవాడు విని పాండిత్యము వృద్ధి చేసికొనును వివేకముగలవాడు ఆకలించి నీతి సూత్రములను సంపాదించుకొనుము.

సామె 8 : 11 జ్ఞానము ముత్యములకన్న శ్రేష్టమైనది. విలువగల సొత్తు లేవియు దానితో సాటి కావు.

సామె 14 : 16 జ్ఞానముగల వాడు భయపడి కీడు నుండి తొలగును. బుద్ధిహీనుడు విఱ్ఱవీగి నిర్భయముగా తిరుగును.

ప్రసంగి 9:18 యుద్ధా యుధములకంటే జ్ఞానము శ్రేష్ఠము. ఒక పాపాత్ముడు అనేకమైన మంచి పనులను చెరుపును.

**1 కొరింథి 3:19** ఈలోక జ్ఞానము దేవుని దృష్ఠికి వెఱ్ఱితనమే.

## <u>జ్ఞానంను ఎలా సంపాదించాలి ?</u>

**సామె 9 : 10** యెహోవా యందు భయభక్తులు కలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము. పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము.

**యాకోబు 1:5** మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను. అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు.

**సామె 2 : 6** యెహోవా జ్ఞానమిచ్చువాడు తెలివియు వివేచనయు ఆయన నోట నుండి వచ్చును.

## <u>క్షేమం - దేని నుండి ?</u>

<u>(ఎ)ప్రమాధాల నుండి క్షేమం</u> :

**సామెతలు 3:4** అప్పుడు దేవుని దృష్టియందును, మానవుల దృష్ఠియందును నీవు దయనొంది మంచివాడవని అని పించుకొందువు.

**కీర్తన 5 : 11** నిన్ను ఆశ్రయించువారందరు సంతోషించుదరు. నీవే వారిని కాపాడుదువు. గనుక వారు నిత్యము ఆనంధ ధ్వని చేయుదురు.

**ఆది 28 : 15** ఇదిగో నేను నీకు తోడై యుండి, నీవు వెళ్లు ప్రతి స్థలమందు నిన్ను కాపాడుచు ఈదేశమునకు నిన్ను మరల రప్పించెదను. నేను నీతో చెప్పినది నెరవేర్చు వరకు నిన్ను విడువనని చెప్పగా !

<u>(బి) రోగాల నుండి :</u>

**సామె 3 : 8** అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యమును నీ యెముకలకు సత్తువయు కలుగును.

**సామె 4:20–22** నా కుమారుడా నా మాటలను ఆలకింపుము, నా వాక్యములకు నీ చెవిమొగ్గుము. నీ కన్నుల యెదట నుండి వాటిని తొలగిపోనియ్యకుము నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము. దొరికిన వారికి అవిజీవమును, వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.

**నిర్గమ 23:25** నీదేవుడైన యెహోవానే సేవింపవలెను. అప్పుడు ఆయన నీ ఆహారమును, నీ పానమును దీవించును, నేను నీ మధ్య నుండి రోగము

**తొలగించెదను.**

(సి)శత్రు భయంలేక క్షేమం :

**కీర్తన 17 : 9 (చివర వచనం) ... నన్ను చుట్టుకొను నా ప్రాణ శత్రువుల చేత చిక్క కుండను. నీ రెక్కల నీడ క్రింద నన్ను దాచుము.**

**(డి) నరకం నుండి :**

**యోహాను 5:24 నా మాటవిని నన్ను పంపిన వానియందు విశ్వాస ముంచువాడు నిత్యజీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

**1యోహాను 3:14 మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము.**

**రోమా 8 : 1 కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు.**

## శిక్ష విధించువాడు ఎవరు ?

**రోమా 8 : 34 శిక్ష విధించు వాడెవడు చనిపోయిన క్రీస్తే, అంతేకాదు మృతులలో నుండి లేచిన వాడును దేవుని కుడి పార్శ్వమున ఉన్న వాడును మన కొరకు విజ్ఞాపనము చేయువాడును ఆయనే.**

**1 యోహాను 1:9 మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును, నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీత నుండి మనలను పవిత్రులనుగా చేయును.**

# నరుడా ఏమి నీ కోరిక ???

**సామెతలు 13:12. కోరిక సఫలం కాకుండుట చేత హృదయం నొచ్చుకొనును.**

దేవుడు భూమి మిద నరులను సృష్టించడంలో దేవునికి ఎన్నో ఆశలు. ఏర్పాట్లు ఉన్నట్లు బైబిల్‌లో వ్రాయబడియున్నది. దేవుని కుటుంబంగా ఉండవలసిన మానవులు ఒక తండ్రి బిడ్డలుగా ఉండవలసిన, జీవించవలసిన నరులు జీవితం తమ యిష్టమని, బ్రతుకు అర్థం అంటే కోర్కెలు తీర్చుకోవటానికేనని భావిస్తూ జీవితాన్ని ఇచ్చిన కన్న తండ్రిని మరచిపోయి దేవునికి శత్రువులుగా బ్రతకటానికి అలవాటు పడిపోయారు.

**ప్రసంగి:7:29 దేవుడు నరులను యదార్థవంతులుగా పుట్టించెను గాని వారు వివిద తంత్రములను పుట్టించుకున్నారు.**

దేవుని ఇష్టం నెరవేర్చవలసిన నరులు తమ ఇష్టం నెరవేర్చటానికే దేవుడు అన్నట్టు అక్రమంగా జీవిస్తున్నారు పుట్టించిన దేవునికి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, బ్రతుకునేర్పిన సమాజానికి నమ్మకంగా లేకుండా జీవిస్తున్నారు. నా ఇష్టం అనే అహంతో దేవుని నియమాలను ఉల్లంగిస్తూ దేవునికి ఎదురు తిరిగి బ్రతుకుట నరులకు ఆనవాయితీగా మారిపోయింది.

**యోబు. 21:15 మేము ఆయనను సేవించుటకు సర్వశక్తుడగువాడెవడు. మేము ఆయనను గూర్చి ప్రార్థన చేయుట చేత మాకేమి లాభము కలుగును అనివారు చెప్పుదురు.**

ఎవరిష్టం వారిదైనందువలననే భూభాగం ముక్కలయిపోయింది. మారణాయుధాలకు నిలయమైపోయింది. మతం ముసుగులో మనష్యులు ముక్కలై ఒక తండ్రియైన దేవునికి సంతతి అయిన మానవాళి నువ్వువేరు, నేనువేరు, నీదేశం వేరు, నాదేశం వేరు, నామతం వేరు, నీమతం వేరు అనే దుష్టమార్గంలో నడుస్తూ సృష్టికర్తకు కన్నీరు మిగిలిస్తుంది.

ఎవరి ఇష్టం వారిదైనందువలన ఇష్టం అనేది ముక్కలై దేవుడ్నే ముక్కలు చేసి అతిశక్తివంతమైన మారణాయుధాల కంటే అత్యంత ప్రమాధకరమైన మత చాందసవాదం ప్రపంచంలో రాజ్య పరిపాలన చేస్తుంది.

ఎవరి ఇష్టం వారిదైనందున విశ్వంలో నివసిస్తున్న మానవాళి ఐక్యతలేక దేశం, రాష్ట్రం, వీధి, జాతి, వర్గ రాజకీయ పోరాటాలుతో ప్రపంచం అట్టుడికిపోయింది. అ సమాధానం, అశాంతి, మారణ హోమాలు, అభద్రత, అతి ప్రమాధాలు, స్వల్ప జీవితకాలం వంటి శాపగ్రస్తమైన పరిస్థితులను ప్రపంచం ఎదుర్కుంటుంది.

నాఇష్టం అనేది వికృత రూపం ధరించి ఇష్టం ముసుగులో మానవుడు చేస్తున్న దొంగతనాలు, వ్యభిచారం, వంటి దురల వాట్లను బట్టి సమాజం రోగగ్రస్థమవుతుంది. రోజురోజుకి అంటు వ్యాదులు, కుదరని వ్యాదులు సమాజాన్ని మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి.

సర్వసుఖాలు ఇచ్చిన దేవుడ్ని మరచిపోయి ఆయనకూ ఒక కోరిక ఉన్నదని మరిచిపోయి మానవాళి బాధ్యతా రహితంగా జీవిస్తూ ఉన్నది. 33 1/2 సంవత్సరాలు ఈలోకంలో జీవించి 3 1/2 సంవత్సరంలు రాజ్య సువార్తను, పరలోక మర్మాలను బోధించి యేసు క్రీస్తు మాటలతో అర్ధాన్ని గ్రహిస్తే మానవులను సృష్టించి దేవునికి ఒక ఇష్టం ఉన్నట్లు అర్ధం అవుతుంది.

**యోహాను. 6:35 అందుకు యేసువారితో ఇట్లనెను. జీవాహారము నేను నాయొద్దకు వచ్చువాడు ఏమాత్రమును ఆకలిగొనడు. నాయందు విశ్వాసముంచువాడు. ఎప్పుడును దప్పిగొనడు.**

దేవుడు తాను సృష్టించిన ప్రతిజీవి కోరికను తీరుస్తున్నాడు. దీర్ఘశాంతాన్ని చూపిస్తూ ఉన్నాడు. ఏ నాటికైనా తన పిల్లలయిన నరులు నిజం తెలుసుకుంటారని తన గురించి ఆలోచిస్తారని.

**కీర్తన 145:16 నీవు నీ గుప్పిలిన విప్పి ప్రతిజీవి కోరికను తృప్తి పరచుచున్నావు.**

## EVIL DESIRE

మనుషుల తత్వాలను గూర్చి అలోచిస్తే దేవుని అష్టంతో తమకు పనిలేదని తమ ఇష్టమే నెరవేరాలని దురాశలతో ఉన్నట్లు కన్పిస్తుంది. అందుకే అశల కుహరమైన హృదయం గురించి బైబిల్ కన్పిస్తుంది. చాలా స్పష్టంగా తెలియజేస్తుంది.

**యిర్మీయా. 17:9 హృదయము అన్నిటికంటె మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధిగలది, దాని గ్రహింపగలవాడెవడు.**

**సంఖ్యా 11:4 వారిమధ్యనున్న మిశ్రితజనము మాంసాపేక్ష అదికముగా కనుపరచగా ఇశ్రాయేలీయులను మరల ఏడ్చి మాకెవరు మాంసము పెట్టెదరు.**

**సామెతలు 21:16 వివేక మార్గము విడిచి తిరుగువాడు ప్రేతల గుంపులో**

**కాపురముందును.**

**మార్కు4:19 ఇతరులుముండ్లపొదలలో విత్త బడినవాడు, వారువాక్యము విందురుగాని ఐహిక విచారములును, ధన మోసమును, దనమోసమును మరి ఇతరమైన ఆపేక్షలును, లోపలచొచ్చి. వాక్యమును విడిచిపెట్టుట వలన అది నిష్ఫలమగును.**

**1కొరింధి. 10:6 వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు ఆ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి.**

**ఎఫెసి 2:3 వారితో కలిసి మనమందరమును శరీరము మొక్కయు, మనస్సు మొక్కయు కొరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమవారి వలెను స్వభావ సిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి.**

## *<u>చెడ్డకోరికల ముగింపు</u>*

లూకా 16:25 అందుకు అబ్రహాము నాకుమారుడా నీవునీ జీవిత కాలమందు నీ కిష్టమైనట్టు సుఖము అనుభవించితివి. ఆలాగుననే లాజరు కష్టము అనుభించెనని జ్ఞాపకము చేసికొనుము. ఇప్పుడైతే వాడు ఇక్కడ నెమ్మది పొందు చున్నాడు.

## SPIRITUAL DESIRE

**కీర్తన 27:4 (దావీదు ఇష్టం) యెహొవా వద్ద ఒక్క వరము అడిగితిని.దానిని నేను వెదకుచున్నాను. యోహోవా ప్రసన్నతను చూచుటకును. ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవిత కాలమంతయు నేను యోహోవామందిరములోనివశింపగోరుచున్నాను.**

**కీర్తన 73:25 (అసాపు ఇష్టం) ఆకాశమందు నీవుతప్ప నాకెవరున్నారు. నీవు నాకుండగా లోకము లోనిది ఏదియునాకక్కర లేదు.**

**కీర్తన 84:10 (కొరహుకుమారుల ఇష్టం) నీ ఆవరణములో ఒకదినము గడుపుట వెయ్యిదినముల కంటె శ్రేష్టము. భక్తిహీనుల గుడారములలో నివసించుట కంటే నాదేవుని మందిర ద్వారమునోద్ద నుండుట నాకిష్టము.**

**ఫిలిప్పి 1:21 (పాలు ఇష్ట) నామట్టతైతే బ్రతుకుట క్రీస్తే.**

లోకంలో తన ప్రజలు దేవునికిలో బడక, దేవునికి శత్రువులుగా బ్రతుకుతూ,

దేవుడ్ని అయాస పెడుతున్న విషయంలో దేవుడు నొచ్చుకుంటున్నాడు.

**యెషయా 1:2, 3. యెహోవా మాటలాడుచున్నాడు. ఆకాశమా ఆలకించుము, భూమి, చెవిమొగ్గుము నేను పిల్లలను పెంచి గొప్పవారినిగా చేసితిని వారు నామీద తిరుగబడియున్నారు. ఎద్దుతన కామందు నెరుగును గాడిద సొంతనాని దొడ్డి తెలిసికొనును, ఇశ్రాయేలుకు తెలివిలేదు నాజనులు యోచింపరు.**

**ఆది. 6:3-6 అప్పుడు యెహోవా - నాఆత్మనరులతో ఎల్లప్పుడును వాదించదు వారు తమ అక్రమ విషయములో నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూరు ఇరువదియేండ్లగుననెను............ నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి, తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపమునొంది తన హృదయముతో నోచ్చు కొనెను.**

దేవుని దగ్గరకు వచ్చి లోక సంబంధమైన వీటిని అడిగి దేవున్ని అయాస పెట్టిన వారు ఉన్నారు. దేవునికి సంతోషకరమైన వాటిని అడిగిన వారు కూడా ఉన్నారు. యవ్వనస్తుడైన ధనవంతుడు యేసు మాటలలో జ్ఞానాన్ని గ్రహించలేక పోయాడు.

రాజు 4:29 లో సొలోమోను దేవుని జ్ఞానాన్ని అడిగి చరిత్రలో నిలిచిపోయాడు. భర్తిమయి యేసు ఎవరో అర్ధంగాక చూపు మాత్రం అడిగాడు, సిలువులో దొంగ శ్రేష్టమైన దేవునిరాజ్యమును అడిగాడు. మన ఇష్టం దేవునికి బాగా తెలుసు. దేవుడు ప్రత్యక్షమై నరుడా ఏమీ నీ కోరిక అని అడిగితే ఏం అడుగుతారు?

దేవుని ఇష్టాన్ని తిరిగి జీవించడం ఆశీర్వాదకరం. బైబిల్ దేవుని ఇష్టాన్ని నరులు నెరవేరిస్తే దేవుడు నరుల ఇష్టాన్ని నెరవేరుస్తాడని బోధిస్తుంది.

**ప్రసంగి 12:13,14 ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను. మానవకోటికి ఇదియేవిధి. గూఢమైన ప్రతియంశమును గూర్చి దేవుడు విమర్శచేయునప్పుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదేగాని చెడ్డదేగాని తీర్పులోనికి తెచ్చును.**

**ఎఫెసి. 5:10 గనుక ప్రభువుకేది ప్రీతికరమైనదో దానిని పరీక్షించుచు, వెలుగు సంబంధుల వలెనడుచుకొనుడి.**

## దేవుని ఇష్టం...... ఏమిటి?

**1తిమోతి. 2:4 ఆయన మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు.**

**అపొ॥ 17:30 ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను అందకు మారు మనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు.**

దేవుడు నరులను వాక్యంతో రక్షించాలని చూస్తుంటే అపవాది క్రైస్తవులకు వాక్యాన్ని అర్థం కాకుండా, గ్రహించనీయకుండా తప్పుడు బోధలతో క్రైస్తవుల మధ్య అవగాహనా లోపాన్ని కల్గిస్తూ తప్పుడు బోదకులను తన కోసం ఏర్పాటు చేసుకొని దేవుని లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నాడు. దేవుని ప్రజలను మోసం చేస్తున్నాడు.

**2 కొరింథి : 11:13-15 ఏలయనగా అట్టివారు క్రీస్తుయొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపొస్తలులను మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు. సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**1 తిమో 4:1-3 అయితే కడవరి దినములలో కొందరు అబద్దికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మతేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు వాత వేయబడిన మనస్సాక్షి గలవారై వివాహము నిషేదించుచు, సత్య విషయమై అనుభవజ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు.**

**1యోహాను 4:1 ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెల్లియున్నారు. గనుక, ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**మత్తయి 24:13 అంతము వరకు సహించినవాడెవడో వాడే రక్షింపబడును.**

**మత్తయి 24:24** అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలను వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహాత్కార్యములను కనబరచెదరు.

## వాక్యం వలన రక్షణ దేవుని కోరిక

**రోమా 10:7** అయితే విశ్వాసములమగు నీతి ఈలాగు చెప్పుచున్నది. ఎవడు పరలోకములోనికి ఎక్కిపోవును. అనగా క్రీస్తును కిందికి తెచ్చుటకు; లేక ఎవడు అగాధములోనికి దిగిపోవును అనగా క్రీస్తును మృతులలో నుండి పైకి తెచ్చుటకు అని నీవు నీ హృదయంలో అనుకొనవద్దు.

**యోహాను 8:31**కాబట్టి యేసు తనను నమ్మిన యూదులతో – మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు.

**యోహాను 17:14**వారికి నీ వాక్య మిచ్చియున్నాను. నేను లోక సంబంధిని కానట్టు వారును లోక సంబంధులు కారుగనుక లోకము వారిని ద్వేషించును.

**యాకోబు 1:22**మీరు విను వారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చు కొనకుండ, వాక్య ప్రకారము ప్రవర్తించువారునై యుండుడి.

**1 పేతురు 2:3**ప్రభువు, దయాళుడని మీరు రుచి చూచియున్న యెడల సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణను, అసూయను, సమస్త దూషణ మాటలను మాని, క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమును పాల వలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము ఆపాలను ఆపేక్షించుడి.

**కీర్తన 33:4** యెహోవా వాక్యము యథార్థమైనది ఆయన చేయునందతయు నమ్మకమైనది.

**కొలస్సి 3:16** క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.

**1 దెస్సలోని 2:13**ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది.

<u>ఉపకార ధర్మము – దేవుని ఇష్టం</u>

**యాకోబు 1:27** తండ్రియైన దేవుని ఎదుట నిష్కళంకమునైన భక్తి యేదనగా – దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండ తెన్నుతాను కాపాడు

**కొనుటయునే.**

**హెబ్రీ 13:15 కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమున ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము.**

**ఎఫెసి 2:10 మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము.**

**తీతు 2:14 ఆయన సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్క్రియల యందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మన కొరకు అర్పించు కొనెను.**

**రోమా 2:7 సత్క్రియను ఓపికగా చేయుచు, మహిమను, ఘనతను అక్షయతను వెదకు వారికి నిత్యము జీవము నిచ్చును.**

మనుష్యుల కోర్కెలకు అంతు ఉండదు. ఇదంత వ్యర్థం అని బైబిల్ చెపుతుంది.

**ప్రసంగి 2:11 అప్పుడ నేను చేసిన పనులన్నియు, వాటికొరకై నేను పడిన ప్రయాసమంతయు నేను నిదానించి వివేచింపగా అవన్నియు వ్యర్థమైనవి గాను ఒకడు గాలికి ప్రయాసపడినట్టుగాను అగుపడెను. సూర్యుని క్రింద లాభకరమైన దేదియు లేనట్టు నాకు కనబడెను.**

**ప్రసంగి 2:24 అన్నపానములు పుచ్చుకొనుట కంతెను, తన కష్టార్జితము చేత సుఖపడుట కంటెను నరునికి మేలుకరమైనదేదియు లేదు. ఇదియును దేవుని వలన కలుగునని నేను తెలిసికొంటిని.**

**ప్రసంగి 6:2 దేవుడు ఒకనికి ధనదాన్య సమృద్ధిని, ఘనతను అనుగ్రహించును. అతడేమికోరినను అది అతనికి తక్కువ కాకుండును. అయినను దానిననుభవించుటకు దేవుడు వానికి శక్తి ననుగ్రహింపడు. అన్యుడు దానిననుభవించును; ఇది వ్యర్థముగాను గొప్ప దురవస్థగాను కనబడుచున్నది.**

**ప్రసంగి 5:19 దేవుడు ఒకనికి ధనదాన్య సమృద్ధి ఇచ్చి దానియందు తన భాగము అను భవించుటకును, అన్నపానములు పుచ్చుకొనుటకును తన కష్టార్జితమందు సంతోషించుటకును వీలు కలుగజేసిన యెడల అతనికి ఆస్థితి దేవుని ఆశీర్వాదము వలన కలిగినదను కొనవలెను.**

## మానవుల విధి

**ప్రసంగి 12:13 ఇదంతయు వినిన తర్వాత తేలిన ఫలితార్థమిదే; దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను. మానవ కోటికి ఇదియే విధి.**

**1 యోహాను 2:17 లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును.**

**హెబ్రీ 10:7 అప్పుడ నేను – గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని.**

**రోమా 12:2 మీరు ఈలోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సుమారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.**

## నరులు చేస్తున్న పొరపాటు

**ఫిలిప్పీ 2:21 అందరును తమ సొంత కార్యములను చూచుకొనుచున్నారే గాని, యేసుక్రీస్తు కార్యములను చూడరు.**

## యేసు క్రీస్తు మనకు మాదిరి

**యోహాను 6:38 నా యిష్టము నెరవేర్చుకొనుటకును, నేను రాలేదు. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగి వచ్చితిని.**

**యోహాను 5:31 నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనిన యెడల నా సాక్ష్యము సత్యము కాదు.**

**మత్తయి 26:39 కొంత దూరము వెళ్లి, సాగిలపడి – నా తండ్రి, సాధ్యమైతే ఆ గిన్నె నా యొద్దనుండి తొలగిపోనిమ్ము అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను.**

## ముగింపు

భూమి మీద దేవుని పిల్లలమని చలామణి అగుతూ బ్రతుకు కాలమంతా ఎవరి ఇష్టానుసారంగా వారు తిరిగి నిత్యరాజ్యాన్ని చేరుకోగలరా అలాగే నీకివ్వబడిన విలువైన ఆయుష్కాలాన్ని నీ ఇష్టము చొప్పున వాడుకొనుచూ నీకు కష్టం కాని తేలికపాటి సమయాన్ని, చిల్లర ధనాన్ని ప్రభువుకు ఇవ్వగలుగుతున్నాము. నీ కొరకు లక్షల రూపాయల ఖర్చు చెయ్యగలవు. సంవత్సరాలు, సంవత్సరాలుగా నీకిష్టమైనట్లు

తిరుగగలవు. దేవుని దగ్గరకు వచ్చునప్పటికి నీకు మిగిలినది. ఆయనకు పారెయ్యగలుగుతున్నావు. వారంలోని ఆరు దినాలు భూమి మీద నీ ఇష్టాన్ని జరిగించుచూ ఆదివారం రాగానే ఒకగంట దేవుని ముందుకు రాగలుగుతున్నావు. ఆదినంలోని మిగిలిన 23 గంటలు నీ కుటుంబంతో సరదా షికార్లకు వంట వార్పులలో మునిగి తేలుతున్నావు. ఆలోచిస్తే నీ కిష్టమైన ఆరు దినాల 23 గంటలు కాగా మిగిలిన ఒక గంట దేవునికి పారేసావు.

అదే విధంగా నీ సంపాదనలో దశమ భాగమునో, మరో భాగమునో ఎంతో కొంత చిల్లర కానుకలు, ప్రత్యేక కానుకల పేరిట దేవుని ముఖాన్ని విసిరికొడుతున్నావు. చిల్లర అడుక్కునే వారికివ్వటం మనకి అలవాటు. వేల రూపాయల బంగారునగలు, లక్షలాది రూపాయల ఇండ్లు కావాలి, బండ్లు కావాలి, చదువులు కావాలి, విలాసాలు కావాలి. కాని దేవుని కార్యాలు జరగించటానికి చిల్లర మాత్రమే ఇవ్వగలవు. నేటి క్రైస్తవ్యానికి దివాన్ లాంటి దుర్బుద్ధి ఉన్నదని చెప్పటంలో సందేహం లేదు. నీకైతే ఏమైనా కావాలి, దేవునికైతే కొంతైనా సరిపోతుందిలే అన్న నీ ఆలోచనకు ఇప్పటికైనా మీ కిష్టమైనంత, మీదేవునికిచ్చి కొంచెం అంతంత మాత్రంగానే భూమి మీద బ్రతికి దేవుని ఇష్టాన్ని జరిగించటానికి సాగిపోవాలి. దేవుని మనస్సు నెరిగి ఆయనకి ఇష్టమైనది చెయుచూ నెమ్మది పొందుచోటుకు చేరాలి. నీ జీవిత కాలమందు నీకిష్టమైనట్లు సుఖము అనుభవించితిని. నరకంలోని ధనవంతుని మాటలు మనం వినకూడదు.

మీరేల నా మాటలు గ్రహింపకున్నారు? మీరు నా బోధ విననేరకుండట వలననేగదా - (యోహాను 8:43) యేసు బోధన తండ్రి ఇష్టంగా వాక్య రూపంలో మన ముందుకు తేబడింది. ఇక ఆయన ఇష్టమనగా ఏమిటో కొంత వేదాన్ని పరిశీలిద్దాం. మనుష్యులందరూ రక్షణ పొంది. సత్యం అనగా వాక్యంపట్ల అనుభవజ్ఞానం గలవారు కావలెనని ఇష్టపడుచున్నాడు. (× తిమోతి 2:4) రాజుల కొరకునూ, విజ్ఞాపనలు, ప్రార్థనలు చేయుట దేవుని దృష్టికి ఇష్టమైనదిగా కనబడుచున్నది (× తిమోతి 21:3) ఉపకార ధర్మము చేయమరచి పోకుడి, అట్టి యాగములు దేవునికి ఇష్టమైనవి (హెబ్రీ 13:15, 16) అజ్ఞానంగా మాట్లాడు మూర్ఖుల, నోరు మూయించుట దేవుని దృష్టికి ఇష్టమైనది (× పేతురు 2:15) ప్రతి విషయమందునూ, క్రీస్తు (1 థెస్స 5:16-18) ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట ఆయనకు ఇష్టమైనది ఇచ్చు విషయంలో మీరు పాలివారు కనుక అది

దేవునికి ప్రీతికరములైయున్నవి. (పిలిప్పీ 4:18) పరి శుద్ధమునూ, దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను సమర్పించుడి (రోమా 12:12)

ఇది చదివిన నాటి నుండి మిగిలిన మీ జీవితకాలంలో దేవుని యిష్టాన్ని జరిగించి ఆయన ద్వారా దావీదువలె మంచి సాక్ష్యం పొందుటకు ఇష్టపడుదురా ? లేక నీ మార్గములను గూర్చిన జ్ఞానము మాకు అక్కరలేదు. నీవు మమ్మును విడిచిపోమ్మని దేవునితో చెప్పుదురా ? (యోబు 21:14)

... ఆమెన్ ...

# విషయ చూచిక


| | | |
|---|---|---|
| 1. | పిండోత్పత్తి శాస్త్రము | 2 |
| 2. | దేవుడు ఏధేను వనములో మంచిచెడ్డల తెలివి నిచ్చు వృక్షమును ఎందుకు వేశాడు? | 13 |
| 3. | బైబిల్ వాతావరణ శాస్త్రము | 22 |
| 4. | దెయ్యం విశ్వరూపము | 38 |
| 5. | యెహోవా సాక్షులా? యేసుక్రీస్తు సాక్షులా? | 49 |
| 6. | మానవ జీవితాన్ని శాసిస్తున్నది దేవుడా? జ్యోతిష శాస్త్రమా? | 70 |
| 7. | క్రైస్తవ జ్యోతిష్యులు | 77 |
| 8. | దేవదూతలు మనుష్యకుమార్తెలను పెళ్లిళ్లు చేసుకున్నారా? | 81 |
| 9. | యేసు బాల్యము ఎక్కడ? | 89 |
| 10. | యేసుక్రీస్తు రెండవ రాకడ | 94 |
| 11 | గుడ్‌బై భూమీ గుడ్‌బై | 103 |

# బైబిల్ పిండోత్పత్తి శాస్త్రము
## Biblical Embriology

పిండోత్పత్తి అనగా తల్లి గర్భములో పిండము ఏర్పడిన దగ్గరనుండి శిశువు ఎదుగుదలను గురించిన జ్ఞానము. గర్భములో ఉన్న శిశువు రోజుకు,వారానికి,నెలకు,..............జన్మించేవరకు తల్లి గర్భములో ఎటువంటి ఎదుగుదల మార్పులు జరుగు చున్నాయో అధ్యయనం చేయునది. శాస్త్రము. వైద్య శాస్త్రము తండ్రి నుండి బయలు దేరిన క్రోమోజోములు తల్లి అండాన్ని చేరిన క్షణము నుండి తన అధ్యయనాన్ని ప్రారంభిస్తుంది. గర్భములో ఎదుగుచున్నది ఆడబిడ్డా? మగబిడ్డా ? అని శిశువు పుట్టక మునుపే తెలుసుకునే స్థాయికి వైద్య శాస్త్రము ఎదిగినది. తల్లి గర్భములో శిశువు పడిన తర్వాత మెడికల్ సైన్స్ పిండము ను గురించి తన పరిశోధన ప్రారంభిస్తుంది. వైద్య శాస్త్రములో మహా మేధావులైన డాక్టర్లు ఈ రోజు సమాజంలో ఉన్నారు. వారు సైతం అర్ధంచేసుకోలేని జ్ఞానాన్ని బైబిల్ బోధిస్తుంది.తల్లి గర్భములో శిశువు పడకమునుపే ఒక వ్యక్తి జీవుతాన్ని అధ్యయనం చేస్తున్న దైవ జ్ఞాన గ్రంధము బైబిల్. ఈ భూమి మీ ద ఉన్న మహా మేధావులకు అర్థం కాక పోవడం విచిత్రమే.పుట్టక ముందే ఉన్న మానవుని ఉ నికిని ధ్యానం చేసేదే బిబ్లికల్ ఎంబ్రియాలజీ అనగా బైబిల్ పిండోత్పత్తి శాస్త్రము.

**ద్వితీయోప.కాం. 32:6. ఆయనే నిన్ను పుట్టించి స్థాపించెను.**

**కీర్తనలు. 119:73.నీ చేతులు నన్ను నిర్మించి నాకు రూపు ఏర్పరచెను.**

**యోబు. 33:4.దేవుని ఆత్మ నన్ను సృజించెను.**

**యెషయ. 44:2. నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించిన యెహోవా ఇలాగు సెలవిచ్చు చున్నాడు.**

**దేవుడు నరుని ఎలా సృజించాడు.**

దావీదు దేవుని జ్ఞానాన్ని ఎరిగిన వాడై తల్లి గర్భములో తనను సృజించిన తన జన్మ రహస్యాన్ని ఎరిగిన వాడై ఆశ్చర్యమును తెలియజేస్తున్నాడు.

**కీర్తన 139:14. నీవు నన్ను కలుగ జేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి.**

**15వ. నేను రహస్యమందు పుట్టిన నాడు భూమిమీద అగాధ స్థలములో విచిత్రముగా నిర్మింపబడిన నాడు నాకు కలిగిన ఎముకలు నీకు మరుగైయుండలేదు.**

**16వ. నేను పిండమునైయుండగా నీకన్నులు నన్ను చూసెను. నియమించ బడిన దినములలో(జననము మరియూ మరణము మద్యకాలము.) ఒక్కటైననూకాక మునుపే నాదినములన్నియూ (ఎంతకాలము బ్రతకాలో) నీ గ్రంధములో లిఖితములాయెను.**

దావీదు అభి ప్రాయములో మనిషి భూమియొక్క అగాధ స్థలములో నున్న మన్నుతో మానవుడు సృష్టింప బడ్డాడు. భూమియొక్క లోపలి భాగమును అగాధ స్థలముఅని బైబిల్ పిలుస్తుంది.భూమి లోపలి భాగము ఎలా ఉంటుందో బైబిల్ వివరణ ఇస్తుంది.

**యోబు 28:5. భూమి లోపలి భాగము అగ్నిమయమైనట్టు ఉండును.**

భూమి లోపల వేడి ఉన్నదని సైన్సు ఇప్పుడు చెపుతుంది. వేల సంవత్సరాల క్రితము బైబిల్ చెప్పిన సత్యమిది.భూమి మీద ఉష్ణము 30 నుండి 40 డిగ్రీల సెంటీగ్రేడు ఉంటుంది. భూమిని త్రవ్వకుంటూ లోపలికి వెళితే ఒక కిలోమీటరు లోతున 100 డిగ్రీల సెంటిగ్రేడు ఉంటుంది. 500 కి.మీ .లోతుకు వెళితే అక్కడ ఉన్న వేడి వలన రాళ్లు సైతం కరుగుతాయి. అటువంటి చోటునుండి దేవుడు మట్టిని తీసి మానవుడిని చేశాడు.

**యోబు 10:9(అగాధ స్థలములో)జిగట మన్నుగా నున్న నన్ను నీవు నిర్మించితివి.**

దేవుడు నరుడిని ఎలా నిర్మించాడు.నిర్మాణము అనగానే మనకు గుర్తుకు వచ్చేది భవనాలను నిర్మించడం. మనం ఇల్లు నిర్మించుకునేటపుడు ఇల్లు కట్టడానికి అవసరమైన మెటీరియల్ సమకూర్చుకుంటాము. సిమెంట్, ఇసుక, మెటల్, ఐరన్ వంటివి.

తర్వాత ఇంజనీరు ఇంటి నిర్మాణము చేయునపుడు గోడలు కట్టునపుడు కరెంటు వైరులు ఏర్పాటు చేయడానికి లోపల ప్లాస్టిక్‌పైపులు ముందుగానే పెట్టి నిర్మాణము చేస్తాడు. ఇల్లు కట్టిన తర్వాత ఆ పైపుల ద్వారా వైర్లు లాగి, కరెంటు వైరులు బల్బులకు, ఫ్యానులకు, ఇంకా అవసరమైన చోట్ట కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా దేవుడు మానవుని నిర్మించినట్లు బైబిల్ బోధిస్తుంది.

**యోబు. 10:10ఒకడు పాలు పోసినట్లు నీవు (అగాధ స్థలమునుండి జిగట మంటినైన నన్ను)పోసితివికదా'**

ఇల్లు కట్టు నపుడు భీములు, పిల్లర్లు ఏ ఆకారంలో పోస్తారో 20 రోజుల తర్వాత సెంట్రింగ్ తీసిన తర్వాత అవి ఆ ఆకారంలోనే తయారవుతాయి. అలా దేవుడు మానవుడిని తయారు చేయుటకు ఒక మూసను (అచ్చును) ఆ మూసలో అగాధ స్థలములోనున్న జిగట మన్నును తీసి పెరుగును తోడు పెట్టినట్టు మానముడిని మూసలో తోడుపెట్టాడు. శరీరము మూస ద్వారా తయారయింది.

**యోబు. 10:11.చర్మముతోనూ, మాంసముతోనూ నీవు నన్ను కప్పితివి. ఎముకల తోనూ, నరములతోనూ నన్ను సంధించితివి.జీవము నునుగ్రహించి..............................................**

**ఆది. 2:7. దేవుడైన యెహోవా నేల మట్టితో (అనగా అగాధ స్థలమునుండి జిగట మన్నుతో) నరుని నిర్మించి వాని నాశికా రంధ్రములో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.**

దేవుడు మొదట నరుడు అనే ఇంటిని నిర్మించి(హెబ్రీ 3:6) ఆయింటి లోనికి దేవుడే ప్రవేశించాడు.

**ఎఫెసి. 4:6 ఆయన అందరిలోనూ వ్యాపించి, అందరిలో ఉన్నాడు.**

ఆదాము అనే మట్టి శరీరములోనికి దేవుని ఊపిరి అనగా ఆత్మ ప్రవేశించక మునుపు ఆ ఊపిరి దేవునిలోనే ఉన్నది.దేవుడై ఉన్నది.ఆదాములోనికి ప్రవేశించిన తర్వాత వేరుగా కనిపిస్తున్నదిగానీ, ఆదాములోనికి ప్రవేశించక ముందు దేవునిలోనే ఉన్నది.

**యోబు. 27:2 దేవుని ఆత్మ నా నాశికా రంధ్రములో ఉన్నది.**

**యోబు 33:4 సర్వశక్తుని యొక్క శ్వాస నాకు జీవమును ఇచ్చెను.**

వైద్య శాస్త్రము తల్లి గర్భములోనున్న పిండమును గురించి పరిశీలించినా ఆ పిండమును గురించిన అవగాహన సైన్సుకు లేదని అనేక సంధర్భాలలో ఋజువు చేయబడినది. గర్భములోనున్న శిశువు ఆడ, మగ అని స్కానింగ్ ద్వారా తెలుసుకోవడానికివెళ్లి డాక్టర్లు ఆడపిల్ల అన చెప్పినపుడు మగబిడ్డ పుట్టిన సంధర్భాలు, మగ బిడ్డ అని చెప్పినపుడు ఆడబిడ్డ పుట్టిన సంధర్భాలు ఎన్నో ఉన్నాయి.

**ప్రసంగి 11:5. శూలాలి గర్భమందు ఎముకలు ఏరీతిగా ఎదునదీ నీకు తెలియదు**

గర్భములో ఉన్న శిశువుయొక్క జీవ కణాలకు వేళ్లుగా మారాలని, కాళ్లుగా మారాలని, శరీరములో వివిధ అవయవాలుగా మార్పుచెందాలని ఆ జీవకణములకు ఎలా తెలుసు? ?? ఇది దేవుని నిర్మాణము.

**యోబు. 10:8. నీ హస్తములు నాకు అవయవ నిర్మాణము చేసెను.**

**హెబ్రీ 10:15. నాకొక శరీరమును అమర్చితివి.**

**కీర్తన 119:73. నీచేతులు నన్ను నిర్మించి నాకు రూపమును ఏర్పరచెను.**

మానవుని నిర్మించడం సృష్టికర్తయైన దేవాది దేవునియొక్క పిండోత్పత్తి విధానం.

## <u>జన్మకు ముందు మానవుని ఉనికి</u>

మానవుడు శరీరాన్ని ధరించుకొనిన తర్వాత , తల్లి గర్భములోనుండి బయటకు వచ్చిన తర్వాత ఉనికి ప్రారంభం అవుతుంది. ఇది లోక జ్ఞానము. తల్లి గర్భములో పడక మునుపే మానవుని ఉనికి ఉన్నది అనీ, మనిషిగా ఈలోకంలోనికి రాకమునుపే మనిషి మనుగడ ఉన్నది. అనేది ఈ లోకానికి తెలియని రహస్యాలను బైబిల్ తెలియజేస్తుంది. ఈ లోక ఫిలాసఫీతో, తార్కిక జ్ఞానముతో ఆలోచన చేస్తే దేవుని ఆత్మ సంగతులు అర్థము కావు.

**యోబు. 38:4. నేను భూమికి పునాదులు వేసినపుడు నీవు ఎక్కడ ఉంటివి.**

(అని యోబును దేవుడు ప్రశ్నిస్తున్నాడు. )ఇది అంతయూ నీకు తెలిసే యున్నది

కదా. నీవు బహు వృద్దుడవు. నీవు అప్పటికి పుట్టియుంటివి.

**యోబు 15:7. మొదట పుట్టిన పురుషుడవు నీవేనా.?**

దీనిని బట్టి యోబు శరీరాన్ని ధరించుకొనక మునుపే ఉన్నాడు.శరీరాన్ని విదిలిపెట్టినా గానీ మునము ఉంటాము.

**లూకా. 16:.22. ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతలు చేత అబ్రహాము రొమ్మున ఆనుకొనుటకు కొనిపోబడెను.ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్టబడెను. అప్పుడు అతడు పాతాళములో బాధ పడుచూ......కన్నులెత్తి దూరమునుండి అబ్రహామును, అతని రొమ్మున ఆనుకొనియున్న లాజరును చూసెను.**

దీనికి బట్టి శరీరాన్ని ధరించుకొనక మునుపు, శరీరాన్ని వదిలిపెట్టిన తర్వాత మానవుని ఉనికి ఉన్నది.

**1కొరింధి. 15:44. ప్రకృతి సంభందమైన శరీరము ఉన్నది. ఆత్మ సంభందమైన శరీరము కూడా ఉన్నది.**

అందువలననే లాజరు, ధనవంతుడు చనిపోయిన తర్వాత కూడా పై వాక్యం ప్రకారము ఆత్మ మట్టి శరీరంలోనికి ప్రవేశించిన తర్వాత ఆత్మ శక్తి వలన మనిషి చూస్తున్నాడు,వింటున్నాడు, ఆలోచిస్తున్నాడు, చలిస్తున్నాడు, ఇది ఆత్మ ప్రభావము. శరీర శక్తి కాదు. ఈ ఆత్మ ప్రబావమే లాజరు, ధనవంతుడు చనిపోయినా వారి ఉనికిని తెలియజేస్తుంది.

**యోహాను 6:63. ఆత్మయే జీవింపజేయునది. శరీరము కేవలము నిష్ప్రయోజనము.**

**సామెతలు. 8:24. ప్రవాహజలములు లేనపుడు, నీళ్లలో నిండిన ఊటలు లేనపుడు నేను పుట్టితిని.**

దీనిని బట్టి మానవుని జన్మశరీరముతో ప్రారంభం కాలేదు. ముందు ఆత్మ పుట్టింది. (యోబు. 38:21. , 15:7. సామెతలు 8:24-26) ఆ తర్వాత శరీరము సృష్టించ బడినది. (యోబు 10:8-12., ఆది. 2:7)

శరీరములోనికి ప్రవేశించిన ఆత్మ భూమి మీద నివశించి తిరిగి వెళ్లిన తర్వాత ఈ మట్టి శరీరము జీవము లేనిదై మట్టిలో కలుపబడుతుంది.

**ప్రసంగి. 12:7. మన్నయినది వెనుకటి వలెనే భూమిని చేరును, ఆత్మ దానిని దయజేసిన దేవుని యొద్దకు మరలా పోవును.**

**(2పేతురు. 1:21.,2 సమూయేలు. 23:2.అపో. కా. 1:16 గమనించండి)**

## <u>మానవ జన్మ ప్రారంభం.</u>

దేవుడు తనకు బిడ్డలు కావాలని ఎన్నో కలలు కన్నాడు. తన బిడ్డలకోసం భూమిని సృషించాలని భూమిమీద తన పిల్లలకు కావలసిన ఏర్పాట్లన్నీ చేయాలని తన బిడ్డలు తనతో సహవాసం చేయాలి అని ఎన్నో ఆలోచనలు దేవునికి ఉన్నాయి.

**ఎఫెసి. 1:6............................తన చిత్త ప్రకారమైన దయాసంకల్పం చొప్పున యేసు క్రీస్తు ద్వారా తన కుమారులుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసం నిర్ణయించుకొని మనము తన ఎదుట నిర్ధోషులముగా ఉండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను.**

**ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

ఈ భూమిమీదకు రావడానికి మనము ఆత్మరూపములో ఉన్నప్పుడే పరిశుద్ధుల సభలో(దేవుని ఆలోచన సభ)నిర్ణయించ బడిన వారము. ఈ భూమిమీదకు ఎవరు ఏ సమయంలో రావాలో ఎంత కాలము ఈ భూమిమీద నివశించాలో ఆలోచన సభలో నిర్ణయించ బడుతుంది

**యోబు 15: 8.. నీవు దేవుని ఆలోచన సభలో చేరియున్న వాడవా?**

దేవుడు భూమిమీద ఏమి చేయాలని అనుకుంటాడో ఈ ఆలోచన సభలో నిర్ణయాలు తీసుకుంటాడు. ఇది ఒక కమిటి మీటింగ్ లాంటిదని చెప్పుకోవచ్చు. ఈ ఆలోచన సభలో నిర్ణయించినదే భూమి మీద జరుగుతుంది.

**యోబు. 1:6. దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. (యోబు 2:1.,38:7)**

**1రాజులు. 22:19.యెహోవా సింహాసనాసీనుడైయుండగా పరలోక సైన్యమంతయూ ఆయన కుడి పార్శ్వమునను,ఎడమ పార్శ్వమునను నిలిచి యుండుట చూచితిని . ఒకడు ఈ విధముగాను, మరియొకడు ఆవిధముగా యోచన చెప్పుచుండిరి.**

**దానియేలు. 7:9. ఇంకా సింహాసనములను వేయుట చూచితిని. మహా వృద్ధుడు ఒకడు కూర్చుండెను.ఆయన వస్త్రము హిమము వలే దవళముగాను, ఆయన తల వెంట్రుకలు శుద్ధమైన గొఱ్ఱెబొచ్చు వలె తెల్లగాను ఉండెను.....వేవేల కొలది ఆయనకు పరిచారకులు ఉండిరి.కోట్లకొలది మనుషులు ఆయన ఎదుట నిలిచిరి.**

**కీర్తన. 89:7 పరిశుద్ధుల సభలో ఆయన మిక్కిలి భీకరుడు.**

దేవుని ఆలోచనలు ఈ ఆలోచన సభలో తీర్మానములు చేయబడిన తర్వాత దేవదూతలు వాటిని నెరవేర్చుటకు భూమి మీదకు పంపబడతారు.

**లూకా 1:19. నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును, నీతో మాటలాడుటకును, (దేవుని ఆలోచన సభలో తీర్మానం చేయబడిన) ఈ శుభ వర్తమానము తెలుపుటకును పంపబడితిని.**

ఈ ఆలోచన సభలో ఎవరైతే భూమిమీదకు పంపబడాలని తీర్మానం చేయబడతారో వారే ఈ భూమి మీదకు వచ్చి శరీరాన్ని ధరించుకొని జీవిస్తారు.

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను.**

**ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

**హెబ్రీ .10:4. ఆయన ఈ లోకంలోనికి ప్రవేశించునపుడు ఇలాగు చెప్పుచున్నాడు నాకొక శరీరమును అమర్చితిని.గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడియున్న ప్రకారము నేను వచ్చి యున్నాను.**

ఆత్మ శరీరమును ధరించుకోవడానికి దేవుని అనుమతి తీసుకొని తల్లి గర్భములో

ఏర్పడిన పిండములోనికి ప్రవేశిస్తుంది. పిండములోనికి ప్రవేశించిన ఆత్మ శిశువుగా , (శరీరాన్ని దాల్చుకొని) ఎదిగి దేవుడిచ్చిన, నిర్ణయించిన ఆయుష్కాలము భూమిమీద జీవించి, శరీరాన్ని వదిలి తిరిగి దేవుని యొద్దకు వెళుతుంది. ఇదే ఆత్మ మర్మము. ఇది ఈ లోక జ్ఞానానికి అందని అపురూపమైన దేవుని రహస్యము.

## శరీరము ఎలా ఏర్పడుతుంది.

వైద్య శాస్త్రము పిండోత్పత్తిని గురించి ఏమని వివరిస్తుందంటే మగ బిడ్డ పుట్టాలంటే .....పురుషునిలోను, స్త్రీలోను శ్. క్రోమోజోములు కలవాలని ‹. ‹ క్రోమోజోముల కలయిక వలన ఆడబిడ్డ పుడుతుందని, ,శ్. .,‾ క్రోమోజోములు కలిస్తే మగబిడ్డ పుడతాడని వైద్య శాస్త్రము చెపుతున్న సత్యము. మానవ జన్మ ఎంత ఉన్నతమైనదో దీనిని బట్టి ఆలోచన చేస్తే మనకు అర్థము అవుతుంది.

భార్యా భర్తల కలయికలో భర్తనుండి కోట్లకొలది క్రోమోజోములు బయలుదేరి తల్లి దగ్గర విడుదలఅయి ఉన్న ఒకే ఒక అండాన్ని చేరుకొని శరిరాన్ని ధరించుకొని భూమిమీదకు వెళ్లాలని ప్రయాణిస్తుంటాయి.భర్త దగ్గరనుండి బయలుదేరినది కోట్ల సంఖ్యలో క్రోమోజోములైనా వాటిలో ఒకేఒక క్రోమోజోముకి మాత్రమే తల్లి అండాన్ని చేరుకునే అవకాశము ఉంటుంది.మరి మిగతా క్రోమోజోముల పరిస్థితి ఏమిటి???.అవన్నియు శరీరాన్ని ధరించుకొనే అవకాశములేక రాలిపోవలసినదే. మానవులుగా పుట్టిన ప్రతి ఒక్కరూ ఈ విధంగా పోటీ పడి తల్లి అండాన్ని ముందుగా చేరుకొని శరీరాన్నిధరించుకొని వచ్చిన వారే. మనము కూడా అలా వచ్చిన వారమే. మరి మనతో కూడా తండ్రి దగ్గరనుండి పోటీ పడి పరిగెత్తి, తల్లి అండాన్ని చేరుకోలేక రాలిపోయిన మన సహోదరుల పరిస్థితి ఏమిటి???

**వాళ్లు పరుగు పందెంలో ఓడిపోయారు,** రాలిపోయారు. మనం మాత్రమే తల్లి అండాన్ని చేరుకొని ఈ శరీరాలను ధరించుకొని వచ్చాము. ఒక వేళ మన సహోదరులలో మరొకరు మనకంటే ముందుగా వెళ్లి, మన తల్లి అండాన్ని చేరుకొని శరీరాన్ని ధరించుకొని ఉంటే...............మనము రాలిపోయి ఉండేవారము

......మన ఉనికి ఉండేది కాదు

***మరొక ప్రశ్న.*** కోట్ల క్రోమోజోములలో ఒక క్రోమోజోము అయిన మనము మాత్రమే (శరీరాన్ని ధరించుకొనక ముందు). పోటీలో ఎందుకు గెలిచాము? మనమే ఎందుకు శరీరాన్ని ధరించుకున్నాము.? ఈ ప్రశ్నకు వైద్య శాస్త్రములో సమాధానము లభించదు. ఈలోకంలో ఏ జ్ఞాన గ్రంథములో ఈ మిష్టరీకి సమాధానము లభించదు. మహా జ్ఞాన గ్రంథమైన బైబిల్ లో మాత్రమే ఈ ప్రశ్నకు సమాధానము ఉన్న దంటే ఆశ్చర్యపోక తప్పదు. బైబిల్ ఈ సమాధానము ఇస్తుంది. ఆ సమాధానము ఏమిటంటే శరీరాలను ధరించుకున్న ప్రతి ఒక్కరూ దేవుని ఆలోచన సభలో తీర్మానం చేయబడినవారు, దేవుని ఏర్పాటులో ఉన్నవారు, దేవునితో నిబంధన చేసుకొని శరీరాలను ధరించుకోవడానికి భూమి మీదకు వచ్చిన వారు.

**హెబ్రీ 10:4-7, ఆయన (యేసు) ఈ లోకంలోనికి ప్రవేశించునపుడు ఈ లాగు చెప్పుచున్నాడు. నాకొక శరీరమును అమర్చితివి.**

**7వ. గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడియున్న ప్రకారము నేను వచ్చి యున్నాను**

**ఎఫెసి. 1:6.............................తన చిత్త ప్రకారమైన దయాసంకల్పర ఆయన ................... క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను. ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

శరీరాన్ని ధరించుకోవడానికి తల్లి అండాన్ని చేరుకోవడం ఒక పోటీ అయితే ఆపోటీలో మనము విజయం సాధించాము. ఫలితమే ఈ జీవితము.

ఇప్పుడు రెండవ పోటీ మానవుని ఎదుట ఉన్నది. ఈ పోటీ తల్లి దగ్గరనుండి పరలోకపు తండ్రి దగ్గరకు పరిగెత్తాలి. ఈ పోటీ చాలా క్లిష్టమైనది, కష్టమైనది. ఖచ్చితంగా గెలవాలి. లేకపోతే నరకం ఎదురు చూస్తుంది. ఓడిపోయిన వారిని మ్రింగి వేయాలని పాతాళము ఎదురుచూస్తుంది. దేవునితో నిబందన (రోమా 8:30)చేసుకొని ఈ లోకంలోనికి అడుగు పెట్టిన వారు దేవునితో చేసుకున్న నిబంధన

మరచిపోయి, దేవుని తృణీకరించినపుడు, దేవుని అవమానించినపుడు...

దేవుని న్యాయవిధులను మీరి తన ఇష్టాను సారంగా బ్రతుకుతూ దేవుడిని అవమాన పరిచేవారిని దేవుడు రీ ప్లేస్‌మెంటు చేస్తుంటాడు. గవర్నమెంటు ఉద్యోగులు అవినీతికి పాల్పడి,గవర్నమెంటుకి నష్టము కలిగిస్తున్నప్పుడు వారిని ఉద్యోగములోనుండి తొలగించి వేరొకరిని ఆ ఉద్యోగములో నియమించడం ఎలా జరుగుతుందో అలాగే దేవుడు కూడా భూమిమీద నరులను గతి తప్పి ప్రవర్తిస్తున్నపుడు మొదట గద్దిస్తాడు, ఆ తర్వాత అవకాశం ఇస్తాడు. అప్పటికీ మనిషి మారక పోతే వారిని మనిషి అనే ఉద్యోగంనుండి తొలగించి వారి స్థానంలో వేరొక మనిషిని నియమిస్తాడు.

**యోబు. 34:24. విచారణ లేకుండానే బలవంతులను ఆయన నిర్మూలము చేయుచున్నాడు.వారి స్థానములను ఇతరులకు నియమించు చున్నాడు.**

**యోబు. 8:19. అతడున్న దూళినుండి ఇతరులు పుట్టెదరు.**

**1. సమూయేలు. 2:6.జనులను సజీవులుగాను, మృతులుగానూ చేయువాడు యెహోవాయే.**

**ద్వితీయోప. 32:39. మృతినొందించు వాడను, బ్రతికించు వాడను నేనే.(ప్రసంగి 1:4,,యోబు 33:14-25 తో పోల్చండి.)**

## <u>రెండవ పోటీ</u>

దీనిలో గెలవాలంటే శరీరాన్ని ధరించుకొనే వరకు ఆత్మకు తెలియదు ఈ శరీరము తనకు శత్రువుగా మారి దేవుని దగ్గర నుండి వచ్చిన తనను దేవునికి కాకుండా చేస్తుందని. శరీరాన్ని ధరించుకోవడానికి ఉత్సాహంతో వచ్చిన ఆత్మ శరీరం యొక్క మాయలో పడిపోయి కన్న తండ్రిని మర్చిపోయింది. తన అడ్రసును మరచిపోయింది. (ఫిలిప్పి 3:20) కారణము శరీరం యొక్క బలము.

**కొలస్సీ 3:5. భూమి మీద ఉన్నవి........... మీ అవయవములను అనగా జారత్వము, అపవిత్రత, కామాతురత, దురాశ, విగ్రహారాధన , ధనాపేక్షలను చంపివేయుడి.**

**యాకోబు 4:5. మీలో యుద్ధములు , పోరాటములు దేని వలన కలుగుచున్నవి.? మీ అవయవములలో పోరాడే భోగేచ్ఛలనుండియే కదా.**

**రోమా 7:14. నేను పాపమునకు అమ్మబడి శరీర సంభంధినైయున్నాను.**

**18 వ. నాయందు అనగా నా శరీరమందు మంచిది ఏదియూ నివశింపదని నేను ఎదుగుదును.**

**పౌలుకి కలిగిన భయము.**

**గలతీ 2:2. నా పరుగు వ్యర్థమై పోవునేమోనని, నేను అన్యజనులలో ప్రకటించుచున్న సువార్త వారికిని (పరుగు పందానికి) ఎన్నికయిన వారికి విశద పరిచితిని.**

**పౌలు హెచ్చరిక**

**గలతీ 5:7. మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి. సత్యమునకు విధేయులు కాకుండా ఎవరు అడ్డగించెను.**

**పౌలు పోరాటము**

**రోమా 7:22. అంతరంగ పురుషుని బట్టి నేను దేవుని ధర్మ శాస్త్రమందు ఆనందించుచున్నాను, కానీ వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది . అది నా మనసునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచూ నా అవయవములలోనున్న పాపపు నియమానికి నన్ను చెరపట్టి లోబరచుకొను చున్నది. అయ్యో...నేనెంత ధౌర్భాగ్యుడను.**

**ముగింపు**

**ఫిలిప్పీ 3:13 క్రీస్తు యేసు నందు పరసంభందమైన పిలుపునకు కలుగు బహు మానము పొంద వలెనని గురియొద్దకే పరుగెత్తుచున్నాను.**

**2.తిమోతి. 4:7. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని.**

**8వ. ఇక మీదట నాకొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది.**

ప్రతి మానవుడు తన జన్మ రహస్యము , బ్రతుకు రహస్యము, మరణ రహస్యము ను తెలుసుకొని బ్రతక వలెనని జన్మనిచ్చిన తండ్రియైన దేవుని ఆశ.

**ప్రసంగి. 12:13. ఇతందయూ వినిన తర్వాత తేలిన ఫలితార్థము ఇదే. దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలను అనుసరించి నడుచుచుండవలెను. మానవ కోటికి ఇదియే విధి. .......**

# దేవుడు ఏథేను వనములో

## మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును ఎందుకు వేశాడు?

Why GOD has planted forbiden Tree in Garden of Eden

దేవుడు ఆదికాండములో మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును వేసి ఆ చెట్టు ఫలములను తినకూడదని ఆదాము , హవ్వలకు ఆజ్ఞాపించాడు.ఆదాము హవ్వలు ఆ చెట్టు ఫలములను తిన్నారు. లోకము లోనికి శాపము వచ్చినది. చాలా మంది ఈ వాక్యమును అపార్థం చేసుకుంటారు.ఆదాము హవ్వలు ఆ చెట్టు ఫలమును తింటారని దేవునికి తెలియదా? తెలిసి ఎందుకు ఆ వృక్షమునువెయ్యాలి? ఎందుకు శపించాలి? అని అంటారు.దేవుడు సర్వంతర్యామి కదా? సర్వ జ్ఞాని కదా? పండు తింటారని ముందుగా తెలియదా?? అని అంటుంటారు.దీనికి కారణములు ఈ వాక్యములు చూపిస్తారు.

**యిర్మీయా. 17:10.యెహోవా అను నేను హృదయములను పరిశోధించు వాడను,అంతరింద్రియములను పరీక్షించు వాడను.**

**యిర్మీయా. 11:20హృదయాంతరింద్రియములను శోధించు వాడు యెహోవాయే.**

**1దిన వృత్తాంతములు. 28:9........... యెహోవా అందరి హృదయములను పరిశోధించు వాడును,ఆలోచనలన్నింటిని,, సంకల్పములన్నింటిని ఎరిగినవాడైయున్నాడు.**

**ప్రశ్న**

ఆదాము హవ్వలు హృదయములను దేవుడు తెలుసుకోలేక పోయాడా??? ఆదాము హవ్వలు తమ ఆలోచనలు దేవునికి తెలియకుండా జాగ్రత్త పడ్డారా???ఈ ప్రశ్నకు సమాదానము తెలియక దేవుని సంకల్పాన్ని అపార్థం చేసుకుంటున్నారు. దేవుని వాక్యము అబద్ధమును ప్రచరించదు. ఎందుకంటే అది మానవుడగు కల్పించి వ్రాసిన ఇతిహాసం కాదు. సృష్టికర్తయైన దేవుడు మానవాళికి ఇచ్చిన బహుమతి.పరిశుద్ధాత్మదేవుని ప్రేరణ వాక్యాన్ని వ్రాయించడం జరిగినది.

**1పేతురు. 1:20,21. ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనము పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనం ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగ లేదుగానీ, మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడిన వారై దేవుని సహాయం చేత పలికిరి.**

**2 సమూయేలు. 23:2. యెహోవా ఆత్మ నా ద్వారా పలుకుచున్నాడు , ఆయన వాక్కు నా నోట ఉన్నది.**

<u>దేవుడు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును ఎందుకు వేసినట్లు.???</u>

దేవుడు అన్నిరకముల చెట్లు ఏథేను వనంలో సృష్టించాడు. అన్ని రకాల పండ్లు తినడానికి అనుమతి ఇచ్చిన దేవుడు ఈ ఒక్క వృక్షం విషయంలో నిషిద్ధ ఆజ్ఞ ఎందుకు ఇచ్చాడు అని ఆలోచించాలి. అంతే గానీ ఈ ఒక్క వాక్యమునే చూని వెంటనే దేవుడిని అపార్థం చేసుకోకూడదు. బైబిల్‌లో అన్ని ప్రశ్నలకు సమాధానము ఉన్నది. బైబిల్ ప్రశ్నలకు బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి. అంతే గానీ మానవుడు తన స్వంత జ్ఞానముతో త్వరపడి దేవుని జ్ఞానాన్ని పెడత్రోవ పట్టించకూడదు

## <u>మనకు తెలియని పోరాటము.</u>

ఈ మర్మం తెలియాలంటే చరిత్రను ఒక సారి జ్ఞాపకం చేసుకోవాలి. అపవాది యొక్క చరిత్రను తెలుసుకోవాలి.అపవాది దేవుని మీద తిరుగుబాటు ఎందుకు చేశాడంటే వెంటనేమనం చెప్పేసమాధానం దేవుని సింహాసనం కోసం అని. అది కరెక్టు కాదు అని బైబిల్ బోధిస్తుంది.

<u>1వ కారణము.</u>

హెబ్రీ. 1:14. వీరందరూ(దేవదూతలు)రక్షణయను స్వాస్థ్యమును పొందబోవు వారికి (మానవులకు) పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు.

<u>2వకారణము.</u>

**హెబ్రీ 2:5. మనము మాట్లాడుచున్న రాబోవు లోకము (దేవుని రాజ్యము)ను దేవుడు దూతలకు లోబరచలేదు.**

**8వచనం. ఆయన సమస్తమును వానికి (నరునికి)లోబరచినపుడు వానికి లోపరచకుండా దేనిని విడిచి పెట్టలేదు.**

అందువలన అపవాది మససులో తిరుగుబాటు స్వభావమును పెంచుకున్నాడు. దేవుని రాజ్యము మీద ఆదిపత్యమును కోరుకున్న అపవాది నిరుత్సాహానికి గురి అయ్యాడు.దేవ దూతలను సమకూర్చుకుని దేవుని మీద తిరుగుబాటు చెయ్యడానికి సిద్ద బడ్డాడు.

## అపవాది యొక్క స్థితి

**యెహెజ్కేలు. 28::13.దేవుని తోటయగు ఏథేనులో నీవుంటివి.**

**14వచనం. అభిషేకము పొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి.దేవునికి ప్రతిష్టింప బడిన పర్వతము పై నీవుంటివి.**

**16వ. అయితే నీకు కలిగిన విస్తారమైన వర్తకము చేత లోలోపల నీవు అన్యాయమును పెంచుకుంటివి,పాపము చేయుచు వచ్చితివి...గనుక**

**17వ.కావున నేను నిన్ను నేలను పడవేసెదను.**

**ప్రకటన. 12:7. అంతట పరలోకమందు యుద్ధము జరిగెను.. మిఖాయేలును, అతని దూతలును ఆ ఘట సర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా, ఆఘట సర్పమును, దాని దూతలును యుద్ధము చేసిరిగానీ గెలువలేకపోయిరి.గనుక పరలోకములో వారికి స్థలము లేకపోయెను.. ఆది ఘట సర్పమైన ఆ మహా ఘట సర్పము పడద్రోయబడెను.అది భూమి మీద పడద్రోయ బడెను.**

## అపవాది పరలోకములోనికి వెళ్లగలడు.

**యోబు.1:6 దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి వచ్చెను. ఆ దినమున అపవాది యగు వాడు వారితో కలసి వచ్చెను. యెహోవాఎక్కడ నుండి వచ్చితివని వానినడుగగా అపవాది-భూమిమీదఅటూ ఇటూ తిరుగులాడుచూ, అందులో సంచరించుచు వచ్చితిననెను**

**జకర్యా 3:1. మరియు యెహోవా దూత ఎదుట ప్రధాన యాజకుడైన యెహోషువ నిలువబడి యుండుటయు, సాతాను ఫిర్యాధియై అతని కుడి పార్శ్వమున నిలువబడుటయు, నాకు కనపరిచెను**

**యూదా. 9వచనం. అయితే ప్రధాన దూతయైన మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషే యొక్కశరీరమును గురించి తర్కించినపుడు.........**

పై వచనాలు గమనించినట్లుయితే అపవాది పరలోకానికి వెళతాడు. దేవుని ఆలోచన సభలో జరుగు నిర్ధయాలను గురించి వింటాడు, దేవునితో వాదిస్తాడు. మానవులను శోదించడానికి అనుమతి తీసుకుంటాడు. దేవునితో సవాలు చేస్తాడు. పందెం కాస్తాడు. యోబు1:8 నుండి 112 వరకు చదివితే ఈ విషయం అర్థము అవుతుంది.యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినము ఎలా ఉంటుంది?

## దేవుని ఆలోచన సభ

**యోబు15: 8.**. నీవు దేవుని ఆలోచన సభలో చేరియున్న వాడవా?

**దేవుడు భూమిమీద ఏమి చేయాలని అనుకుంటాడో ఈ ఆలోచన సభలో నిర్ణయాలు తీసుకుంటాడు. ఇది ఒక కమిటి మీటింగ్ లాంటిదని చెప్పుకోవచ్చు.ఈ ఆలోచన సభలో నిర్ణయించినదే భూమి మీద జరుగుతుంది.**

**యోబు. 1:6. దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను.**

**(యోబు 2:1.,38:7)**

**1రాజులు. 22:19.** యెహోవా సింహాసనాసీనుడైయుండగా పరలోక సైన్యమంతయూ ఆయన కుడి

పార్శ్వమునను,ఎడమ పార్శ్వమునను నిలిచి యుండుట చూచితిని . ఒకడు ఈ విధముగాను, మరియొకడు అవిధముగా యోచన చెప్పుచుండిరి.

**దానియేలు. 7:9.** ఇంకా సింహాసనములను వేయుట చూచితిని. మహా **వృద్ధుడు ఒకడు కూర్చుండెను.**

**ఆయన వస్త్రము హిమము వలే దవళముగాను, ఆయన తల వెంట్రుకలు శు ద్ధమైన గొఱ్ఱెబొచ్చు వలె తెల్లగాను ఉండెను.....వేవేల కొలది ఆయనకు పరిచారకులు ఉండిరి.కోట్లకొలది మనుషులు ఆయన ఎదుట నిలిచిరి.**

**కీర్తన. 89:7 పరిశుద్ధుల సభలో ఆయన మిక్కిలి భీకరుడు.**

## <u>దేవుని ఆలోచనలు</u>

ఈ ఆలోచన సభలో తీర్మానములు చేయబడిన తర్వాత దేవదూతలు వాటిని నెరవేర్చుటకు భూమి మీదకు పంపబడతారు.

**లూకా 1:19. నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును, నీతో మాటలాడుటకును, (దేవుని ఆలోచన సభలో తీర్మానం చేయబడిన) ఈశుభ వర్తమానము తెలుపుటకును పంపబడితిని.**

ఈ ఆలోచన సభలో ఎవరైతే భూమిమీదకు పంపబడాలని తీర్మానం చేయబడతారో వారే ఈ భూమి మీదకు వచ్చి శరీరాన్ని ధరించుకొని జీవిస్తారు.

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను.**

**ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

**హెబ్రీ .10:4. ఆయన ఈ లోకంలోనికి ప్రవేశించునపుడు ఇలాగు చెప్పుచున్నాడు నాకొక శరీరమును అమర్చితిని. గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడియున్న ప్రకారము నేను వచ్చి యున్నాను.**

ఈ ఆలోచన సభలో తీర్మానములు చేయబడిన తర్వాత దేవదూతలు వాటిని నెరవేర్చుటకు భూమి మీదకు పంపబడతారు.

**లూకా 1:19. నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును, నీతో మాటలాడుటకును, (దేవుని ఆలోచన సభలో తీర్మానం చేయబడిన) ఈ శు భ వర్తమానము తెలుపుటకును పంపబడితిని.**

ఈ ఆలోచన సభలో ఎవరైతే భూమిమీదకు పంపబడాలని తీర్మానం చేయబడతారో వారే ఈ భూమి మీదకు వచ్చి శరీరాన్ని ధరించుకొని జీవిస్తారు.

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను.**

**ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

**హెబ్రీ .10:4. ఆయన ఈ లోకంలోనికి ప్రవేశించునపుడు ఇలాగు చెప్పుచున్నాడు నాకొక శరీరమును అమర్చితివి. గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడియున్న ప్రకారము నేను వచ్చి యున్నాను.**

## భూమిమీద ఏమి జరుగుతుంది?

ఈ ఆలోచన సభలో దేవుడు నిర్ణయించిన ప్రకారము నిర్ణయించబడిన ఆత్మ శరీరమును ధరించుకోవడానికి దేవుని అనుమతి తీసుకొని తల్లి గర్భములో ఏర్పడిన పిండములోనికి ప్రవేశిస్తుంది. పిండములోనికి ప్రవేశించిన ఆత్మ శిశువుగా , (శరీరాన్ని దాల్చుకొని) ఎదిగి దేవుడిచ్చిన, నిర్ణయించిన ఆయుష్కాలము భూమిమీద జీవించి, శరీరాన్ని వదిలి తిరిగి దేవుని యొద్దకు వెళుతుంది. ఇదే ఆత్మ మర్మము. ఇది ఈ లోక జ్ఞానానికి అందని అపురూపమైన దేవుని రహస్యము.

## దేవునితో అపవాది వాగ్వివాదము

<u>దేవుడు</u>:– నా సేవకుడైన యోబు యదార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులు కలిగిచెడుతనమును విసర్జించిన వాడు. ఆ మనుష్యుని వంటి వాడు ఎవడును లేడు. అతని సంగతి నీవుఎప్పుడైనా ఆలోచించితివా?

**(యోబు 1:8,9.)**

<u>అపవాది</u>:– యోబు ఊరకయే దేవునియందు భయభక్తులు గలవాడు ఆయనా? నీవు అతనికిని, అతని ఇంటివారికినిఅతనికి తలిగిన సమస్తమునకును, చుట్టూ కంచె వేసితివి గదా. నీవు అతని చేతి పనిని దీవించుట చేత అతని ఆస్థి దేశమందు బహుగా విస్తరించి యున్నది..అయినను నీవు ఇప్పుడు నీ చెయ్యి చాపి అతనికి కలిగిన సమస్థమును మొత్తిన ఎడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచి పోవును **(యోబు. 1:11,)**

<u>దేవుడు</u>:–ఇదిగో అతనికి కలిగిన సమస్తమును నీవశములో ఉన్నది. అతనికి మాత్రము ఏ హాని చేయకూడదు. అప్పుడు అపవాది యోబును శోధించుటకు బయలుదేరాడు.

పై సంభాషణలను బట్టి అపవాది దేవునితో ప్రతివిషయం శోధిస్తాడు. అని అర్థం చేసుకోవాలి.

అనాధికాలంలో జరిగిన ఆలోచన సభలో దేవుడు కొన్ని తీర్మానాలు చేశాడు.

## మానవుని విషయంలో దేవుని తీర్మానాలు

**ఎఫెసి 1:6. ఎట్లనగా తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకు అనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కటుగునట్లు తన చిత్త ప్రకారమైన దయా సంకల్పం చొప్పున యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగాతన కోసరము నిర్ణయించుకొని మనము తన ఎదుట ...............జ.గత్తు పునాది వేయబడక మునుపే(దేవుని ఆలోచనసభలో తీర్మానము చేసుకొని) ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్నరచుకొనెను.**

దేవుడు భూమ్యాకాశములు సృష్టించాలి...... మరియు ఆ భూమి మీద తన పిల్లలను సృజించాలి. ఇదీ దేవుని ఆలోచన. దేవుని ఏర్పాటు. ఈ ఆలోచనలు దేవుని ఆలోచన సభలో తీర్మానముకై దేవుడు ఉంచినపుడు పరలోకం వెళ్లిన అపవాది ఈ తీర్మానాలను గురించి విన్నాడు. యోబు విషయంలో జరిగినట్టుగానే , మోషే శరీరం విషయంలో జరిగి నట్లుగానే , అలాగే ప్రధాన యాజకుడయిన యెహోషువ విషయంలో వాదించినట్లుగానే సృష్టించబోయే భూమి గురించి, సృజించబడబోయే నరులను గురించి అపవాది దేవునితో వాదనలు చేశాడు. సృష్టించబోయే నరులు దేవునిమాట వినరని, తన మాటే వింటారని అపవాది దేవునితో వాదించాడు.

నరులు తన పోలిక చొప్పున సృజించ బడిన వారని, వారితో ఉన్నది తన ఆత్మ అని,వారిలో ఉన్నది తన ఊపిరి అనీ, వారు తన బిడ్డలు కాబట్టి తన మాటే వింటారని దేవుడు వాదించాడు. దేవునికి, అపవాదికి మద్య తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. పందెం వేసే వరకు ఈ వాదనలు జరిగాయి. ప్రథమ మానవుడు ఎవరిమాట వింటాడు అనేది పందెం.

పందెం ప్రకారము మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును వెయ్యాలి. ఆ చెట్టు ఫలమును

తిన వద్దని దేవుడు చెప్పాలి. ఆ చెట్టు ఫలమును తినమని అపవాది చెప్పాలి. ఆ నరుటు చెట్టు ఫలమును తినకపోతే దేవునిదే విజయం. ఒకవేళ దేవుని మాటను తృణీకరించి తింటే అపవాది విజయం సాధించినట్టు లెక్క. ఈ పందెం వేయబడినది. ఈ పందెం ప్రకారం ఏధేను వనంలో మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టును దేవుడు మొలిపించాడు.

## గేమ్ మొదలైంది

**ఆది. 2:16,17,దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలమును నీవు నిరభ్యంతరముగా తినవచ్చును. అయితే మంచి చెడ్డల వృక్షఫలమును తినకూడదు.**

పోటీ ప్రకారము దేవుడు ఈ మాటను ఆదాము, హవ్వలకు ఖచ్చితంగా చెప్పేశాడు. ఇదీ దేవుని నీతి. ఆ తర్వాతఅపవాడి వంతు వచ్చింది. ఆదాము, హవ్వల దగ్గరకు వచ్చి తన అనుమానాన్ని తీర్చుకుంటున్నాడు. ఆ అనుమానం దేవుని మీద . ఒకవేళ దేవుడు పందెంలో గెలవడానికి మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలమును తినమని చెప్పాడో లేదో అనేదే అపవాది అనుమానం . ముందు ఈ అనుమానాన్ని తీర్చుకోవాలి అనుకొని ఏ చెట్టు ఫలమును తినవద్దని దేవుడు చెప్పాడో తెలుసుకోవాలి అనుకున్నాడు.

## అపవాది యాక్షన్ ప్రారంభం.

**అపవాది:-(ఆ స్త్రీతో ) ఇది నిజమా? ఈతోట చెట్లలో దేని ఫలమునైనను తినకూడదని దేవుడు చెప్పెనా?**

ఇక్కడ అపవాది హవ్వను ఏమార్చి రాంగ్ డైరెక్షన్‌లో గెలవడానికి పోటీకి వచ్చాడు.

**హవ్వ:- ఈ తోట చెట్ల ఫలములన్నింటిని మేము తినవచ్చును. అయితే తోట మద్యనున్నచెట్టు ఫలమును మేముతినకూడదు. వాటిని ముట్టకూడదు. అని చెప్పాడు...... (ఆది. 3:2)**

దురదృష్టము ఏమిటంటే ఆదాము హవ్వలు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తిన్నారు. దేవుడు ఓడిపోయాడని జీవ వృక్ష ఫలమును కూడా దేవుడు మొలిపించడం

లో దేవునికి ఉన్న ఉద్దేశ్యము ఏమిటంటే ఒకవేళ వారు తప్పు చేస్తే తిరిగి బ్రతికించుకోవడానికి.

**ఆది.3:22. అప్పుడు దేవుడైన యెహోవా ఇదిగో మంచి చెడ్డలనెరుగునట్లు ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను. కాబట్టి అతనొకవేళ తన చెయ్యి చాచి జీవ వృక్ష ఫలమును కూడా తీసుకొని తిని నిరంతరము జీవించునేమో అనుకొనెను.**

## ముగింపు

మంచి చెడ్డ తెలివినిచ్చు వృక్షమును దేవుడు పోటీలో బాగముగా మొలిపించాడే గానీ ఆయనకు ఏమీ తెలియక కాదు.

బైబిల్ కి బైబిల్ లో మాత్రమే సమాధానం వెదకాలి.అంతే గానీ ఇష్టం వచ్చినట్టు పిచ్చి కథలు వ్రాయకూడదు.

# బైబిల్ వాతావరణ శాస్త్రము

## తుఫాను, భూకంప , సునామీ రహస్యాలు.

భూమిమీద పరిస్థితులను గమనిస్తూ ఉంటే ఆధునికంగా మా నవుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాడు, సక్సెస్ అవుతున్నాడు. అంతరిక్షంలో నిగూఢమైన , నిక్షిప్తంచేయబడిన రహస్యాలను అతి సునాయాసంగా అభివృద్ధి చెందిన టెక్నాలజీ సహాయంతో తెలుసుకుంటున్నాడు. కంటికి కనిపించని అతిసూక్ష్మ పదార్ధాలను విశ్లేషిస్తున్నాడు. ప్రపంచానికి ఇంత వరకు తెలియని ఆధ్భుత విషయాలను తెలుసుకొంటున్నాడు. కానీ భూమి మీద చాపక్రింద నీరులా విస్తరిస్తున్న అనేక ప్రమాదాలను తెలుసుకోలేక పోతున్నాడు. భూమిని రారాజులా ఏక ఛత్రాదిపత్యంతో పాలిస్తున్న మానవుడు తన ఉనికినిగురించి గానీ,భూమి మీద జరుగుతున్న అర్ధం కాని విషయాల వెనుక ఉన్న దేవుని ఆలోచనల గురించి గానీ ఆలోచించడంలేదు. దేవునికి విరోధమైన తన ప్రవర్తన ద్వారా సమస్యలను సృష్టించుకుంటున్నాడు మానవుడు. ఫలితంగా ఏర్పడుతున్న సంక్షోభాన్ని తట్టుకోలేక పోతున్నాడు. గ్లోబల్ వార్మింగ్ ఈ రోజు ప్రపంచాన్ని వణికిస్తున్న సమస్య. ఓజోన్ పొర చిరిగిపోయింది కారణం కాలుష్యం ఇది మానవుని స్వయంకృతాపరాధం. హిమ పర్వతాలు నీరుగా మారి ప్రళయం రాబోతుంది. ఒక వైపు ప్రకృతి వైపరీత్యాలు, మరొక వైపు కరువు కాటకాలు,అంటు వ్యాదులు, మత వైషమ్యాలు, మారణహోమాలు, ఇవన్నీ నివాసయోగ్యముగా దేవుడిచ్చిన భూమిని మరుభూమిగా మార్చడానికి కొద్దికాలమే చాలు అనిపిస్తుంది. అయినా మానవుని ఆలోచనలలో మార్పు రావడంలేదు. సేవ చేయాల్సిన ప్రకృతి ఎందుకు ఎదురు తిరుగుతుందో మానవునికి అర్ధం కావడంలేదు. సమస్య తీవ్రతను పరిశోధిస్తున్న మానవుడు సమస్యలు ఎందుకొస్తున్నాయి అని ఆలోచించడంలేదు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. మానవులను దేవుడు నాశనం చేయడానికి సృష్టించలేదు. ఇప్పుడు జరుగుతున్న మానవుని వినాశనం దేవుడు నియమించినది కాదు. మానవుడు

తనకు తాను చేసుకున్న అపరాధం.దేవుడు నరుడ్ని ఉంచాలనుకున్న స్థానం ఉన్నతమైనది. కానీ దేవుని కుమారుడైన నరుడు పతనావస్థలో బ్రతకడానికి అలవాటు పడుతున్నాడు. ఈ పరిస్థితులకు కారణం ఏమిటని బైబిల్‌ని అడిగితే దేవుని ఉగ్రత అని తెలియజేస్తుంది.అంతే కాదు ఈ లోకంలోని జ్ఞానవంతులకు అర్థం కాని అనేక సమస్యలకు బైబిల్ పరిష్కారం చూపిస్తుంది. బైబిల్ ని మత గ్రంథముగా కొట్టి పారేసినంత కాలము ఏ సమస్యకు పరిష్కారం దొరకదు.భూమిమీద ఈ పరిస్థితులకు , మానవుడు మనశ్శాంతి లేకుండా బ్రతక డానికి కారణం మానవునిలో ఉన్న అవిధేయతే.

**ప్రసంగి. 7:29. దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను గానీ, వారు వివిధ తంత్రములను కల్పించుకొనియున్నారు.**

**ఆది. 6:5.నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలం చెడ్డదనియుయెహోవా చూచి తాను భూమిమీద నరులను సృష్టించినందుకు సంతాపము నొంది తన హృదయంలో నొచ్చుకొనెను.**

దేవునికి కోపం వచ్చినపుడు దేవుని కోపానికి ఫలితం మానవుడు తన ఆయుష్షు మీద అనుభవించాడు.దాదాపు వెయ్యి సంవత్సరాలు బ్రతక వలసిన మానవుడు 120 సంవత్సరాలకు ఆయుష్షు తగ్గించ బడ్డాడు.(ఆది . 5 అధ్యాయం మరియు. ఆది. 6:3, గమనించండి.)

దేవునికి కోపం వస్తే పాత నిబంధనలో జల ప్రళయం, సొదోమా నాశనం, క్షామం, తెగుళ్లు, దీర్ఘ కాల కుదరని వ్యాదులు వ్యాపించాయి. ఇప్పుడు కూడా మానవుడు ఇదే తీర్పుని పొందుతున్నాడు.

**కీర్తన. 38: 3. నీ కోపాగ్నివలన ఆరోగ్యం నా శరీరమును విడిచిపోయెను.**

**కీర్తన. 90:7.(మోషే) నీ కోపమును బట్టి మేము క్షీణించుచున్నాము.**

**ద్వితీయో. 11:17 యెహోవా మీ మీద కోపపడి ఆకాశమును మూసివేయును, అప్పుడు వాన కురియదు, భూమి పండదు, యెహోవా**

**మీకిచ్చుచున్న దేశంలో నివసించకుండా శీఘ్రముగా మీరు నశింతురు.**

**కీర్తన 135:7,భూదిగంతముల నుండి ఆవిరి లేవ జేయువాడు ఆయనే, వాన కురియునట్లు మెరుపు పుట్టించువాడు ఆయనే , తన నిధులలోనుండిగాలిని ఆయన బయలు వెళ్ల జేయును,**

దేవుడు ఆకాశాన్ని తెరిస్తే జల ప్రళయం. ఆకాశాన్ని మూస్తే క్షామము.దేవుడు ఆకాశాన్ని మూయగలడు,తెరవగలడు అదిక్రమముగా పనిచేయునట్లు ఆదేశించ గలడు అది పూర్తిగా మానవుని ప్రవర్తన మీద ఆధారపడిఉంటుంది

## భూకంపములు తుఫానులు ,సునామీలు ఎందుకు వస్తున్నాయి?

ఈనాడు మానవుడు ప్రకృతి వైపరీత్యాల వలన చాలా నష్ట పోతున్నాడు. ఇంతకు ముందు కాలంలో భూకంపాలు, తుఫానులు,గురించి తెలుసు . ఈమద్య కాలంలో ఎక్కువగా వినబడుతున్నది సునామీ గురించి. సుమత్రా దీవులలో సునామీ వచ్చి అనేక మంది చనిపోయే వరకు సునామీ ఇలా ఉంటుంది అని ఎవరికీ తెలియదు. ఇప్పుడు సునామీ అంటే ఏమిటో చిన్న పిల్లలకు కూడా తెలిసిపోయింది. అసలు తుఫానులు, భూకంపాలు ఎందుకు వస్తున్నాయి? అనేది ఒక సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోయింది. ఇవి ఎందుకు , ఎలా ఏర్పడుతున్నాయి? వీటిని ఎలా నిరోధించాలి అని ఈనాడు మానవుడు తల బద్దలు కొట్టుకుంటున్నాడు.దీని కోసం భూమి మీద వాతా వరణ శాఖ అనే దానిని ఏర్పాటు చేసి చాలా వరకు ఈ శాఖ ద్వారా నిష్ణాతులైన శాస్త్ర వేత్తల ద్వారా ప్రమాధాలను కనుక్కోవడంలో మానవుడు విజయం సాధించాడు అని చెప్పాలి. కానీ ఎందుకో వాటి రహస్యాలు రహస్యాలుగానే మిగిలిపోతున్నాయి. వర్షం ఎలా వస్తుంది? వర్షం తుఫానులా ఎలా మారుతుంది? సునామీ అంటే ఏమిటి? భూకంపాలు ఎలా ఎందుకు ఏర్పడతాయి? వాటిని ఎలా కనుక్కోవాలి? వాటిని ఎలా నిరోధించాలి? అనే వాటి మీద ఈనాడు మేథావులైన అనేక మంది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ, అమూల్యమైన సమయాన్ని వెచ్చిస్తూ అహోరాత్రులు పోరాటం చేస్తున్నారు వీటి అంతు తేల్చాలని . కానీ కుదరడంలేదు. వాటి జన్మ స్థానాన్ని కనుక్కోలేక ఓడిపోయారనే చెప్పాలి. ఇది ప్రకృతి ధర్మం అని

స్టేట్‌మెంట్‌తో త్రోసిపారవేస్తున్నారు. అయితే ఎంత మంది మేధావులు, జ్ఞాన వంతులు తమ జ్ఞానంతో ఈ లోకంలో దేనినయినా కనుగొనవలెనని ప్రయత్నించినా దేవుని రహస్యాలను వారు కనుగొనలేరని, ఈ తుఫాను, భూకంపాలు, సునామీలు దేవుని చేతిలో యుద్ధాయుదములని బైబిల్ బోధిస్తుంది. గమనించండి..

**ప్రసంగి. 8:7. సంభవించబోవునది నరులకు తెలియదు. అది (తుఫాను,భూకంపం,సునామీ)ఎలాగు సంభవించునో వారికి తెలియజేయువారు ఎవరు?**

**8వ . గాలి విసరకుండా చేయుటకు గాలిమీద ఎవరికిని అధికారములేదు.**

**ప్రసంగి. 11:5. .........గాలి ఏ త్రోవలో వచ్చునో నీవెరుగవు. అలాగునే సమస్తమును జరిగించు దేవుని క్రియలను నీవెరుగవు.**

**యోహాను. 3:8. గాలి తనకిష్టమైన చోటును విసురును. నీవు దాని శబ్దము విందువే గానీ ఎక్కడనుండి వచ్చునో, ఎక్కడికి పోవునో నీకు తెలియదు.**

మానవుడు బ్రతక డానికి గాలి కావాలి గాలిలో ప్రాణవాయువు అయిన ఆక్షిజన్ ఉన్నది. దీని వలన మానవాళి బ్రతుకుచున్నది. మానవులను బ్రతికిస్తున్న గాలి కొంచెం తీవ్రమైతే.........? గాలికి తోడు వర్షం తోడయితే..........? గాలి మరియు వాన తీవ్రమై తుఫానుగా మారితే భూమిమీద ప్రళయం ఏర్పడుతుంది. మనిషిని బ్రతికించడానికి దేవుడు ఏర్పరచిన గాలి, నీరు , వాతా వరణము అవసరమైతే దేవుని ఎదిరిస్తూ ఉన్న మానవాళికి బుద్ధి చెప్పడానికి ప్రళయ రూపము దాల్చి ప్రాణాలు తీయ గలవు. వైజ్ఞానిక శాస్త్రవేత్తలు ప్రకృతి వైపరీత్యాలను ఏర్పడకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు గానీ, దేవుని కోపాన్ని ఎలా ఆపాలి అని ఒక్క క్షణమయినా ఆలోచించడంలేదు. వీళ్లు ప్రకృతి ప్రకోపాన్ని ఎంత ఆపాలని చూచినా దేవునికి శత్రువులుగా మారిని మానవాళిని నాశనం చేయడానికి సిద్ధమైన ప్రకృతిని శాంతింపచేయలేక పోతున్నారు.

## దేవుని యుద్ధాయుధములు.

బుర్ర తిరిగి దేవుని మీద తిరుగు బాటు చేస్తున్న మానవుడికి బుద్ధి చెప్పి, జ్ఞానం

నేర్పించడానికి దేవుని దగ్గర ఉన్న యుద్ధాయుదములు కొన్ని ఉన్నాయి. అవి శత్రువు మీద ఉపయోగించాలి. కానీ మానవుడు తన క్రియల వలన దేవునికి శత్రువుగా మారాడు. (యాకోబు. 4:4) అందుకే దేవుడు తన ఉగ్రతను నరుని మీద ప్రయోగిస్తున్నాడు.

**యోబు.38:23. ఆపత్కాలము కొరకును,యుద్ధము కొరకును, యుద్దదినము కొరకును,నేను దాచియుంచిన వడగండ్ల విధులను నీవు చూచితివా**

**యెషయ. 13:4..... సైన్యములకు అధిపతి యగు యెహోవా యుద్ధమునకై తన సేనను వ్యూహ క్రమముగా ఏర్పరచుచున్నాడు.**

**యెషయ. 13:13. . సైన్యములకు అధిపతి యగు యెహోవా ఉగ్రతకును, ఆయన కోపాగ్ని దినమునకును, ఆకాశము వణుకునట్లును, భూమి తన స్థానము తప్పునట్టును(భయంకరమైన భూకంపము వచ్చునట్లు) నేను చేసెదను.**

**హగ్గయి. 2:6. సైన్యములకు అధిపతి యగు యెహోవా సెలవిచ్చునది ఏమనగా ఇక కొంత కాలము ఇంకొక మారు**

**1.ఆకాశమును(తుఫాను),**

**2.భూమిని(భూకంపము),**

**3 సముద్రమును(సునామీ)**

**4. నేలను.(భూకంపంము) నేను కంపింప జేతును.**

దీని అర్థం ఏమిటి? ఆలోచించండి???దేవునికి శతృవుగా మారిన మానవుడి మీద దేవుడు యుద్ధం చేయడానికి ఏర్పాటు చేసిన సైన్యముగా కనిపించుట లేదా?దేవునికి లోబడని వారిమీద ప్రకృతి పగ తీర్చుకోవడానికి ఇష్ట పడుతుంది. అదే సమయంలో దేవుని ప్రేమించు వారిని పలుక రించడానికి ప్రయత్నం చేస్తుంది.

**(రోమా 8:19 ఏలయనగా దేవుని పిల్లల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల** ***ఆశతో తేరి చూసుచున్నది.)***

**కీర్తన 104:4. వాయువులను తనకు దూతలుగాను, అగ్నిజ్వాలలను తనకు**

**పరిచారకులుగాను ఆయన చేసికొని యున్నాడు.**

**కీర్తన. 148: 8. అగ్ని వడగండ్లారా....... హిమము, ఆవిరి, ఆయన ఆజ్ఞను నెరవేర్చు తుఫాను......???**

తుఫాను అనునది దేవుని పక్షమున యుద్ధము చేయు యుద్ధ వీరుడు అని మనం అర్థం చేసుకోవాలి.

**ద్వితీయోప. 28:22. యెహోవా క్షయ రోగము చేతను, జ్వరము చేతను, మంట చేతను, మహా తాపముచేతను, ఖడ్గము చేతను, కంకి కాటుక చేతను, బూజు చేతను, నిన్ను కొట్టును. నీవు నశించు వరకు అవి నిన్ను తరుమును.**

**ద్వితీయో. 28:24.యెహోవా నీదేశపు వర్షమును, దూళిగాను, బుగ్గి గాను చేయును.నీవు నశించు వరకు అది ఆకాశమునుండి వచ్చును**

## <u>తుఫాను రావడానికి కారణము ఏమిటి?</u>

సాధారణముగా అల్ప పీడనం ముదిరి వాయుగుండముగా మారుతుంది. వాయు గుండం తుఫానుగా మారుతుంది. తుఫాను మామూలు వర్షం యొక్క ఉగ్ర రూపం అని బైబిల్ తెలియజేస్తుంది. తుఫాను యొక్క జన్మ స్థానం ఏమిటని బైబిల్ ని అడిగితే వాతా వరణ శాఖ చెప్పలేని చేదునిజాలను తెలియజేస్తుంది. కానీ ఈలోకం దీనిని నమ్మక పోవడం బాధాకరము.బైబిల్ ని మత గ్రంథముగానే కొట్టి పారేస్తున్నారుగానీ ఈ గ్రంథములో ఉన్న అధ్భుతమైన సత్యాలను అంగీకరించడానికి మానవులకు మనసు లేకపోవడం విచారకరము. బైబిల్ చెప్పలేని విషయాలు ఈ లోకంలో ఏమీ లేవు. బైబిల్ లేకపోతే జర్మనీలో పుట్టిన కారల్ మార్క్సుకు సామ్యవాద సిద్ధాంతం ఎక్కడనుండి వచ్చేది.??బైబిల్ లేక పోతే థామస్ అల్వా ఎడిసన్ కు లోకాన్ని వెలుగుతో నింపాలనే ఆలోచన ఎవరు ఇచ్చేవారు?..డామ్‌లు ఎలా కట్టేవారు, మల్టీ గేలక్సీ గ్రానైట్స్, భూమిలో దాగియున్న బంగారపు గనులు మానవుడికి ఎలా తెలిసేవి.???? బైబిల్ లేకపోతే శాస్త్రం ఎక్కడ ఉండేదో????దేవుడు లేని వాటిని ఉన్న వాటిగా పిలిచే వాడు బైబిల్ చెప్పక పోతే టెక్నాలజీ ఎక్కడదీ???

అందుకే మేధావులు కొంచెం ఆలోచించి బైబిల్ ఏమి బోధిస్తుందో కొంచెం మనసు పెడితే మానవుని మేదస్సుకు అర్థం కాని అనేకమైన అద్భుతమైన రహస్యాలు వెలుగులోనికి వస్తాయి.

## తుఫాను దేవుని చేతిలో ఆయుధము

**కీర్తన. 107:25. దేవుడు సెలవియ్యగా తుఫాను పుట్టెను. అది దాని తరంగములను పైకెత్తెను.**

**29వ. ఆయన తుఫానును ఆపి వేయగా దాని తరంగములు అణగిపోయెను.**

**మత్తయి. 8:26. అందుకు యేసు అల్ప విశ్వాసులారా ఎందుకు భయపడుతున్నారని వారితో చెప్పి లేచి, గాలిని, సముద్రమును, గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను.**

**27వ. ఆమనుష్యులు ఆశ్చర్యపడి........ఈయన ఎట్టివాడో, ఈయనకు గాలియు,సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొనిరి.**

**యోనా 1:4. అయితే యెహోవా సముద్రము మీద పెద్ద గాలి పుట్టింపగా. సముద్రమందు గొప్ప తుఫాను రేగి ఓడ బ్రద్దలైపోవు గతి వచ్చెను.**

తుఫాను దేవుని ఆజ్ఞను ఎలా నెరవేరుస్తుంది?

**యోబు. 37:6. నీవు భూమి మీద పడుమని**

**1. హిమము(మంచు వాన)తోను,**

**2.వర్షము (గాలివాన) తోను,**

**3.మహా వర్షము(తుఫాను)తోను,** ఆయన ఆజ్ఞ ఇచ్చుచున్నాడు.

**యోబు. 36:8. మేఘములు వాటిని (నీటిని) కుమ్మరించును. మనుష్యుల మీదకు అవి సమృద్ధిగా దిగును.**

**యోబు. 37: 9. మరుగు స్థానములోనుండి తుఫాను వచ్చును ఉత్తర దిక్కునుండి చలి వచ్చును.దేవుని ఊపిరి వలన మంచు పుట్టును. పై భాగమంతయు గట్టి పడును(వడగండ్లుగా మారును) మరియు ఆయన దట్ట మైన మేఘమును జలముతో నింపును. తన మెరుపుగల మేఘమును వ్యాపింప జేయును. అవి**

**ఆయన వలన నడిపింప బడినవవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘములును, సంచారము చేయును. ఆయన వాటికి ఆజ్ఞాపించినది యావత్తును అవి నెరవేర్చును. శిక్షకొరకే గానీ,తన భూలోకము కొరకే గానీ, కృప చేయుటకే గాని ఆయన ఆజ్ఞాపించిన దానిని అవి నెరవేర్చును.**

## గాలి- తుఫాను ఉనికి

ఈనాడు శాస్త్ర వేత్తలు గాలి ఎలా పుడుతుంది? ఎక్కడ పుడుతుంది? ఎలా గాలిని, దాని ప్రభావమును ఆప గలము లని నిరంతరము ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ప్రకృతి ప్రళయంలో గాలి ప్రధాన పాత్రను వహిస్తుంది. గాలికి కూడా ఒక ఇష్టం ఉన్నట్టు బైబిల్ బోదిస్తుంది.

**యోహాను 3:8గాలి తనకిష్టమైన చోటను అది విసురును. నీవు దాని శబ్ధమును విందువే గాని అది ఎక్కడనుండి వచ్చునో , ఎక్కడికి పోవునో నీకు తెలియదు.**

గాలి ఎలా తిరుగుతుందో తెలుసుకోవడానికి మానవుడు చేస్తున్న ప్రయత్నం వ్యర్థమేనని బైబిల్ చెపుతుంది.

**ప్రసంగి 11:5. గాలి ఏ త్రోవను వచ్చునో నీవెరుగవు.**

## గాలి ఉనికి

**యిర్మీయా 10:13. తన ధనాగారములోనుండి దేవుడు గాలిని రావించును.**

**యోబు 37:9. మరుగు స్థానములోనుండి (గాలి ఉద్భృతమై, వాన భీకర రూపమును ధరించి )తుఫాను వచ్చును.ఉత్తర దిక్కునుండి చలిగాలి వచ్చును. దేవుని ఊపిరి వలన మంచు పుట్టును.**

**యోబు. 36:31. వీటి వలన ఆయన తీర్పు తీర్చును.**

ఎవరైనా ఒక వ్యక్తి తెలియని ఒక ఊరికి వెల్లినపుడు తాను వెళ్లవలసిన ఇంటి అడ్రసును కనుక్కోవడానికి అటూ ఇటూ తిరుగుతూ అడ్రసు గురించి కనబడిన వారిని అడుగు తుంటాడు, కొన్ని సార్లు ఒక వీధి నుండి మరోక వీధికి, ఒక పేట నుండి మరోక పేటకు తిరిగి చివరకు అడ్రసు కనుక్కుంటాడు.అలాగే దేవుని

యుద్ధాయుధములు అయిన గాలి, తుఫాను, వడగండ్లు, మేఘములు దేవుని ఆజ్ఞను అనుసరించి భూమి మీద నరులను శిక్షించుటకు అడ్రసు కనుక్కోవడానికి దేవుడు చెప్పిన అడ్రసు కనుక్కొని అడ్రసు దొరికిన తర్వాత ఆప్రదేశాన్ని గాలి, వాన, తుఫానుతో నాశనం చేయడానికి అవి వెతుకుతూ ఉంటాయని బైబిల్లో వ్రాయబడియున్నది.

**యోబు. 37:12. అవి ఆయన వలన నడిపించ బడినవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘమును సంచారము చేయును.**

వాతా వరణ శాఖ వారు చేయు ప్రకటన గమనించినట్లయితే రెడియోలలోను, టి.విలలోను ఈ తుఫానుల గురించి ఎనౌన్స్‌మెంట్స్ ఇలా చెయ్యడం మనం వింటు ఉంటాం. **<u>ఆ ప్రకటన ఇలా ఉంటుంది.</u>**

బంగాళా ఖాతంలో 200 కి. మీ. లోపల ఉపరితల ద్రోణి ఏర్పడినది. అది 24 గంటలలో వాయు గుండంగా మారి 24 గంటలలో చెన్నై వద్ద తీరం దాటవచ్చు అని ఒకరోజు ప్రకటన చేస్తారు. రెండవ రోజు బంగాళా ఖాతంలో పడిన వాయుగుండం మరింత బలపడి తుఫానుగా మారి చెన్నై నుండి మచిలీ పట్నం వైపు ప్రయాణం చేస్తుంది. 48 గంటలలో నిజాం పట్నం వద్ద తీరం దాట వచ్చు అని చెపుతారు. మూడవ రోజు మచిలీ పట్నం వైపు ప్రయాణిస్తున్న తుఫాను తిరిగి చెన్నై వైపు గంటకు 120 కి. మీ. వేగంతో ప్రయాణిస్తుంది అని అది నాగ పట్నం వద్ద తీరం దాటవచ్చని ప్రకటిస్తారు. నాలుగవ రోజు చెన్నై నుండి విశాఖ పట్నం వైపు తుఫాను ప్రయాణిస్తుందని చెపుతారు. అసలు అల్ప పీడనం ఏమిటి? వాయు గుండం ఏమిటి? తుఫానుగా మారడం ఏమిటి ? దీనిని అంతు తేల్చాలని మేథావులయిన శాస్త్రవేత్తలు వాటి రహస్యాలను ఛేదించాలని ప్రయత్నిస్తున్నారు. వారి పరిశోధనకు ఈ విషయాలు అందడం లేదు. ఎందుకంటే తుఫాను దేవుని ఆజ్ఞను నెరవేరుస్తుంది. (కీర్తన 148:8) దేవుడు ఏ ప్రదేశాన్ని నాశనం చేయమని వాటికి ఆజ్ఞాపిస్తాడో ఆ ప్రదేశాల అడ్రసును కనుక్కోవడానికి అల్పపీడనం అటూ ఇటూ ప్రయణిస్తుంది.

**యోబు. 37:12. అవి ఆయన వలన నడిపించ బడినవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘమును (దేవుడు ఆజ్ఞాపించిన ప్రదేశాన్ని కనుక్కొని నాశనం చేయడానికి) సంచారము చేయును.**

మానవుడు దేవుని మాట వినడు గాని మానవుని కోసం సృష్టించిన సమస్తము దేవుని మాటను ఖచ్చితంగా పాటిస్తాయి.దాదాపు 1500 కోట్ల సంవత్సరాల నుండి దేవుని ఆజ్ఞను భూమి అనుసరిస్తుంది. తన చుట్టు తాను 24గంటలకు తిరుగుతూ, సూర్యుని చుట్టూ 365 రోజులకు తిరగడం పూర్తి చేస్తుంది. సూర్యుడు పగలు వెలుగు నిస్తున్నాడు, చంద్రుడు రాత్రి వెలుగు నిస్తున్నాడు. (ఆది. 1:14-18)

మానవుడు దేవుని స్వరూపం అయినప్పటికీ దేవుని దిక్కరించడం విచార కరము.దేవుని ఆరాధించ వలసిన నరుడు దేవునికి శత్రువుగా మారితే దేవుడు కఠినముగా యాక్షన్ తీసుకుంటాడని మానవుడిని ప్రకృతికి అప్పగిస్తాడని పరిశుద్ధ గ్రంథము తెలియ జేస్తుంది.

**సంఖ్యాకాండము. 16.1..........దాతాను అభిరాములును పేలేతు కుమారుడయిన ఓనును యోచించుకొని ఇశ్రాయేలీయులలో పేరు పొందిన సభికులును, సమాజ ప్రధానులును అయిన రెండువందల యాబది మందితో మోషేకి ఎదురుగా లేచి , మోషే అహరోనులకు విరోధముగా పోగుపడి, మీతో మాకిక పనిలేదు, ఈ సర్వ సమాజంలోని ప్రతి వాడును పరిశుద్ధుడే యెహోవా వారి మధ్యనున్నాడు యెహోవా సంఘము మీద మిమ్మును మీరేల వాచ్చించుకొనుచున్నారు అనగా.......................**

దేవుని అధికారమును ధిక్కరించిన కోరహు ను, దాతాను , అభిరాములను శిక్షించడానికి దేవుడు భూమికి ఆజ్ఞాపించాడు. దేవుని అధికారమును మానవుడు తృణీకరించి హృదయ గర్వముతో విఱ్ఱవీగుతూ ఉన్నవారిని శిక్షించడానికి దేవుడు ఆలస్యం చేయడు. దేవుని తీర్పును గమనించండి.

**సంఖ్యా 16: 32. భూమి తన నోరు తెరిచి రిని వారి కుటుంబములను కోరహు సంభందులందరిని వారి సమస్త సంపాద్యమును మ్రింగివేసెను.**

**వారును, వారి సంభందులందరును ప్రాణముతో పాతాళములో కూలిరి. భూమి వారిని మ్రింగి వేసెను, వారు సమాజములో ఉండకుండా నశించిరి.**

## సునామీ అంటే ఏమిటి? ఎలా వస్తుంది?

సముద్ర గర్భములో భారీ ఎత్తున అల్లకల్లోలం జరిగినపుడు వరుసగా వచ్చే అలలనే సునామీ అంటారు. ఈ అల్ల కల్లోలానికి సాధారణముగా భూకంపాలు కారణం అవుతుంటాయి. కానీ కొన్ని సంధర్భాలలో అగ్ని పర్వతాలు బ్రద్దలు కావడం, గ్రహ శకలాలు భూమిని ఢీకొనడం, ప్రేలుళ్లు సంభవించడం, కొండ చరియలు పడిపోవడం వంటివికూడా సముద్రాన్ని అతలాకుతలం చేసి సునామీని సృష్టించే ప్రమాదము ఉన్నది.

1. భూకంపం తర్వాత భారీ జలరాశి పైకి ఎగదోసుకొని వస్తుంది. ఇదే సునామీఅలగా మారుతుంది.

2. సునామీ అలలు గంటకు 500 మైళ్ల వేగంతో ముందుకు దూసుకు వస్తుంటాయి.

3. సునామీ అలలు తీరం నుంచి దాదాపు 5 కి. మీ. వరకు చొచ్చుకుని పోతాయి. అంత మేరకు ఉన్న సమస్తం తుడిచిపెట్టుకు పోతుంది.

4. తీరం చేరేకొద్ది భూమి ఉపరితలం ఎత్తు పెరుగుతుంది కాబట్టి సునామీ అలల వేగం తగ్గు ముఖం పడుతుంది. ఈసమయంలో గంటకు 45 మైళ్ల వేగంతో అలలు ప్రయాణిస్తాయి. అయితే అలల ఎత్తుక్రమేణాపెరుగుతుంది. సునామీ అలలు ప్రళయాన్ని సృష్టించడానికి ఇదే కారణం. అంత ఎత్తులో ఉండే అలల ధాటికి దారిలో ఉన్న భవంతులు, మనుష్యులు, సమస్తం జలసమాధి కావలసినదే.

ఫసిఫిక్ మహా సముద్రములో ఇండోనేషియా నుండి చిలీ వరకు వ్యాపించియున్న 40,000 కి.మీ.వకు వ్యాపించి యున్న ప్రాంతాన్ని రింగ్ ఆఫ్ ఫైర్ అంటారు. ఈ రింగ్‌ఫైర్ భూకంపాలకు, అగ్ని పర్వతాల ప్రేలుళ్లకు పుట్టినిల్లు వంటిది. ప్రతి రోజు

ఈ ప్రాంతంలో సముద్రము తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతుంది. సముద్ర ఉపరి తలానికి పైనున్న అగ్ని పర్వతాలలో సగానికి పైగా రింగ్ ఆఫ్ ఫైర్ పరిధిలోనే ఉన్నాయి. టెక్టానిక్ ప్లేట్లు(భూమి పలకలు) ఒకదానితో మరొకటి ఢీకొన్నపుడు క్రిందికి క్రుంగి పోయే ఫలకంలో కొంత భాగం కరిగి పోతుంది. ఈ ద్రవ పదార్థాన్ని మాగ్మా అంటారు. ఇది భూమి ఉపరి తలం పైకి ఎగచిమ్ముకొని వచ్చి అగ్ని పర్వతాలుగా మారతాయి. రింగ్ ఆఫ్ ఫైర్ పరిధిలోని అగ్ని పర్వతాలు ఈ విధముగా ఏర్పడినవే. 2004 డిశంబర్ 26 సుమత్రా దీవులలో సునామీ వచ్చి వేల మంది చనిపోయేవరకు ఈ పేరు ప్రపంచానికి తెలియదు. కానీ నిజానికి సునామి అనునది ఇంతకు ముందే లోకానికి అనుభవములోనికి వచ్చింది. 1183. ఆగష్టు 15 న సుమత్రా దీవులలో అగ్ని పర్వతం బ్రద్దలై పెద్ద భూకంపం కలిగి సుమత్రా ద్వీపం కదిలించ బడినది. సముద్రములో 30 అడుగుల ఎత్తున అలలు లేశాయి. ఇది మొదటి సునామీ.

2004 డిశంబర్ 26 అర్ధరాత్రి 12:58నిమిషాల, 53 సెకనులకు ఇండోనేషియాలోని సుమత్రా దీవుల కేంద్రంగా సముద్ర గర్భములో వచ్చిన సునామీ ప్రపంచాన్ని అతలా కుతలం చేసింది. ఈసునామీ దాటికి 14 దేశాలు చివురుటాకుల్లా వణికి పోయాయి. దాదాపు 30 మీటర్ల(98 అడుగులు) ఎత్తున ఎగిసి పడిన సముద్రపు అలల తాకిడికి తీర ప్రాంతాలు కొట్టుకుపోయాయి. దాదాపు 8.3నుండి 10 నిమిషాల పాటు కొనసాగిన ఈ ప్రకంపనాలు రిక్టరు స్కేలుపై 9.1నుండి 9.3గా నమోదయ్యాయి. ఈ సునామి దాటికి రూపురేఖలు కోల్పోయిన దీవులతో పాటు కొన్న దేశాలు కూడా ఉండడం గమనార్హం. ప్రధానంగా భూకంప కేంద్ర స్థానమయిన ఇండోనేషియా తీవ్రంగా దెబ్బ తినగా, భారత్, థాయ్ లాండ్ , మాల్దీవులు, ఆఫ్రికాతూర్పుతీరంలోని సోమాలియాతో సహా 14 దేశాలలో అనూహ్య ఆస్థి ప్రాణ నష్టం సంభవించింది. సునామి దెబ్బకు 14 దేశాలలో దాదాపు 2,20,000 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. (సాక్షి. గురువారం. 12వ తేదీ 2012)

యెషయ. 13:13 సైన్యములకు అధిపతి యగు యెహోవా ఉగ్రతను, ఆయన కోపాగ్ని దినమునకును,దేశము వణుకునట్లును, భూమిని తన స్థానము తప్పునట్లు నేను చేసెదను.

## యుద్ధమునకు సిద్ధపాటు.

వర్షం కురవాలంటే నీరు కావాలి. ఆకాశములో నుండి టార్గెట్ ప్రదేశానికి నీటిని తీసుకు రావడానికి వాహకాలు కావాలి. మేఘములను ఈ వాహకాలుగా దేవుడు ఏర్పాటు చేస్తాడు.

**యోబు. 37: 11. మరియు ఆయన దట్టమైన మేఘమును జలముతో నింపును. తన మెరుపు గల మేఘమును వ్యాపింపజేయును. అవి ఆయన వలన నడిపింప బడినవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘమును సంచారము చేయును. ఆయన వాటికి ఆజ్ఞాపించినది యావత్తు అవినెరవేర్చును.**

**యిర్మీయా . 10: 13 ఆయన ఆజ్ఞ ఇయ్యగా జల రాశులు ఆకాశ మండలములో పుట్టును.**

**యోబు. 36:27, 28. ఆయన ఉదక బిందువులను పైనుండి కురిపించును. మంచుతో కూడిన వర్షం వలే అవి పడును. మేఘములు వాటిని కుమ్మరించును. మనుష్యుల మీదకు అవి సమృద్ధిగా దిగును.**

**సామెతలు 3:20. ఆయన తెలివి వలన ఆగాధ జలములు ప్రవహించుచున్నవి. మేఘములనుండి మంచు బిందువులు కురియుచున్నవి.**

**కీర్తన. 147:8. ఆయన ఆకాశమును మేఘములతో కప్పువాడు. భూమికొరకు వర్షమును సిద్ధ పరుచు వాడు.**

యుద్ధ సమయంలో మేఘములను ఆయన దట్టముగా జలములతో నింపువాడు. ఆ మేఘానికి మెరుపుగల మేఘమును జత చేస్తాడు. వాటికి గాలితోడు చేస్తాడు. మేఘము, మెరుపు మేఘము, గాలి తోడై దేవుడు ఏ ప్రాంతమును నాశనం చేయమన్నాడో ఆ ప్రాంతం కోసం అటూ ఇటూ తిరుగుతూ ఉంటాయి

## భూకంపాలు ఎందుకు వస్తాయి. శాస్త్రీయ అధ్యయనం

<u>పర్వత శిఖరాలు కూలిపోయినపుడు.</u> 1911 వ సంవత్సరంలో ఫిబ్రవరి 13న తుర్కిస్థాన్ లో పాలీశార్ శిఖరం నుండి 5 లక్షల మిలియన్ టన్నుల బరువున్న బాగం కూలి పెద్ద భూకంపం సృష్టించింది.

అగ్ని పర్వతాలు బ్రద్దలు కావడం వలన. 1183. ఆగష్టు 15 న సుమత్రా దీవులలో అగ్ని పర్వతం బ్రద్దలై పెద్ద భూకంపం కలిగి సుమత్రా ద్వీపం కదిలించ బడినది. సముద్రములో 30 అడుగుల ఎత్తున అలలు లేశాయి. ఇది మొదటి సునామీ. దీని వలన 40,000 మంది చనిపోయారు. క్రీ.శ. 79 సం.లో ఇటలీలో మౌంట్ వెసూవియస్ అగ్ని పర్వతం బ్రద్దలైనపుడు రెండు రోమను పట్టణములు నాశనం అయ్యాయి.

నదుల మీద ఆనకట్టల వలన. 1967 డిశంబరు 11న మహారాష్ట్రలో భూకంపం.(ఈనాడు. 23.11.1980) 1962 లో అమెరికాలోబౌల్టరు రిజర్వాయరు నింపబడినపుడు మూడున్నర సంవత్సరముల కాలంలో భూమి 700 సార్లు కంపించింది. నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర 1979, అక్టోబర్ 10 సాయంత్రం 5 గంటల 18 నిమిషాలకు భూకంపం కలిగింది.

భూమి టెక్టానిక్ ప్లేట్ల మీద నిర్మాణము చేయబడినది. భూమి అడుగున ఉన్న ఈ పెక్టానిక్ ప్లేట్లు నిరంతరం కదులుతూ ఉంటాయి. ఈ ప్లేట్లు ఒకదానితో ఒకటి ఢీకొంటే భూమి మీద కొంత అలజడి జరుగుతుంది. దీనిని భూకంపం అంటాము. కొన్ని భూకంపాలు వచ్చినట్టే మనకు తెలియదు. రిక్టరు స్కేలుపై దాదాపు 5గా నమోదయితే భూకంపం మనకు అర్థం అవుతుంది. 2004.డిశంబర్ 26న సముద్రములో వచ్చిన భూకంపం రిక్టర్ స్కేలుపై9.3 గా నమోదయింది. ఇది సముద్ర మట్టానికి 30 కి. మీ. లోతులో సంభవించింది.సముద్ర కెరటాలు 30 మీ. ఎత్తుకు లేశాయి. అంటే చాలా ప్రమాదం అన్న మాట. ఇది మాటలకు అందని మహా ఉపద్రవం. భూగోళం అంతా 1 నిమిషము కంపించింది. 2011 మార్చి 11న జపాన్ లోతూర్పు తీరంలో తీవ్ర భూకంపం వచ్చింది రిక్టర్ స్కేలుపై 9గా నమోదయ్యింది. 2004లో వచ్చిన సునామీ తర్వాత వచ్చిన సునామీ భూకంపం ఇదే. మళ్లీ ఏప్రిల్ 12.2012న సుమత్రా దీవులలో భూకంపం కలిగింది. 28 దేశాలు ప్రమాధానికి చేరువగా వెళ్లాయి.

## ఇదంతా ఎందుకు జరుగుతుంది? దీనిని మానవుడు ఆప లేడా?

మానవుని అపరాధం వలననే ఇదంతా జరుగుతుంది. మానవుడు మార్పు పొందితే ఈ ఘోర విపత్తులను ఆప వచ్చు. దేవుని మాట విని భూమిమీద విపత్తులను ఆపి వేసిన సంధర్బాలు బైబిల్ లో చాలా ఉన్నాయి. దేవుడు పాపమును భరించడు. నరుడు పాపానికి దాసుడై దేవునికి శత్రువుగా మారాడు. (యాకోబు. 4:4, రోమా 8:6,7)పాపముతో బ్రతుకుతున్న వారిని దేవుడు విడిచిపెట్టినట్టు ఒక్క ఆధారం కూడా లేదు. నరుడు దేవుని సంకల్పాని తృణీకరించడం దేవునికి చాలా బాధ కలిగింది.

## భూకంపములపై బైబిల్ సమాధానము.

**యెషయ. 2:19-21యెహెూవా భూమిని గజగజ వణికింపజేసినపుడు ఆయన భీకర సన్నిధి నుండి మనుష్యులు కొండ గుహలలో దాగుదురు.**

**యెషయ 46:8. భూమి మీద నాశనము చేయు వాడు ఆయనే.**

**యెషయ. 13:13 ఆకాశము వణుకునట్టును భూమి తన స్థానమును తప్పునట్లును చేయువాడు ఆయనే.**

భూకంపములు తుఫానులు,సునామీల ద్వారా ప్రజలను నాశనం చేయాలనేది దేవుని ఆలోచన కాదు. (కీర్తనలు. 24:1,కీర్తన 104:5,136:6,యెషయ 42:5., అపో.కా. 17:25)నరుల విషయంలో ఒక ఏర్పాటు కలిగిన దేవుడు నరులను ఎందుకు లయం చేస్తున్నాడు? దీనికి కారణం నరుడు సృష్టికర్తయైన దేవుని పై చేస్తున్న తిరుగుబాటు అని బైబిల్ చెపుతుంది. దేవుని మీద మానవుడు చేస్తున్న తిరుగు బాటు వలన దేవుడు తనలో నొచ్చుకొని మానవుని సృష్టించినందుకు ఆయన సంతాపపడ్డాడు.(ఆది. 6:5,జకర్యా7:12,కీర్తన 101:5, 79:32 ను పరిశీలించండి)

భూకంపములు తుఫానులు,సునామీల ద్వారా ప్రజలను నాశనం చేయాలనేది దేవుని ఆలోచన కాదు. (కీర్తనలు. 24:1,కీర్తన 104:5,136:6,యెషయ 42:5., అపో.కా. 17:25)నరుల విషయంలో ఒక ఏర్పాటు కలిగిన దేవుడు నరులను ఎందుకు లయం చేస్తున్నాడు? దీనికి కారణం నరుడు సృష్టికర్తయైన దేవుని పై చేస్తున్న తిరుగుబాటు అని బైబిల్ చెపుతుంది. దేవుని మీద మానవుడు చేస్తున్న తిరుగు బాటు వలన దేవుడు

తనలో నొచ్చుకొని మానవుని సృష్టించినందుకు ఆయన సంతాపపడ్డాడు.(ఆది. 6:5,జకర్యా7:12,కీర్తన 101:5, 79:32 ను పరిశీలించండి)

## దేవుని ఉగ్రతను చల్లార్చవచ్చు

**సంఖ్యా కాండము. 16:46. అప్పుడు మోషే నీవు దూపార్తిని తీసుకొని బలిపీఠపు నిప్పులతో నింపి దూపము వేసి వేగముగాసమాజము వద్దకు వెళ్లి వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుము.కోపము యెహోవా సన్నిదినుండి బయలు దేరెను.తెగులు మొదలు పెట్టెనని అహరోనుతో చెప్పగా........**

**2 దిన . 32:26.హిజ్కియా హృదయ గర్వము విడిచి తానును, యెరుషలేము కాపురస్తులును తమను తాము తగ్గించుకొనిరి గనుక హిజ్కియా దినములలో యెహోవా కోపము జనుల మీదికి రాలేదు.**

**కీర్తన. 106:23 . అప్పుడు ఆయన నేను వారిని నశింపు చేయకుండునట్లు ఆయన కోపము చల్లార్చుటకై ఆయన ఏర్పరుచుకున్న మోషే ఆయన సన్నిధిని నిలిచి అడ్డుపడెను.**

**పరిష్కారము:- రోమా 5:9. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతి మంతులుగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింప బదుదుము. దేవుని ఆశ:-కీర్తన 101:6. నాయొద్ద నివశించునట్లు దేశములో నమ్మకస్తులైన వారిని నేను కనిపెట్టుచున్నాను.**

## ముగింపు

దేవుని ఉగ్రతను చల్లార్చ గలిగితే తిరగ బడుతున్న ప్రకృతిని ఆయన మానవాళికి మేలు చేయుటకు శాసించ గలడు.

**కీర్తన 107:25. ఆయన సెలవియ్యగా తుఫాను పుట్టెను,**

**29వ, ఆయన తుఫానును ఆపివేయగా దాని తరంగములు అణగిపోయెను.**

**మత్తయి 8:26. అందుకు ఆయన అల్ప విశ్వాసులారా ఎందుకు భయపడుచున్నారు? అని వారితో చెప్పి లేచి గాలిని , సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను.**

దేవునితో సహవాసంతో భూమి మీద సమాధానము కలుగును గాక. **Amen**

# దెయ్యం విశ్వరూపం

## The Original Image of Devil Among People

**కాష్మోరా ‖ బేతాళుడు ‖ రక్త పిశాచాలు ‖ డాకులాలు నిజంగా ఉన్నాయా?**

సమాజంలో చిన్నపిల్లల దగ్గర నుండి పెద్ద వారి వరకు భయపడేది దెయ్యానికేనని చెప్పవచ్చు. ఎవరైనా దెయ్యాన్ని చూశారా అని అడిగితే చూడలేదుగాని దెయ్యాలను గురించి విన్నాము అంటారు. భయము అనేది మానసిక బలహీనత. దీనిని ఆధారం చేసుకొని సమాజంలో అనేక సంధర్భాలలో కొంతమంది వారి పనులను జరిగించుకోవటం కోసం దెయ్యాం పేరుని వాడుకోవటం చూస్తూ ఉంటాము. చిన్నపిల్లలు మనం చెప్పిన మాట వినకపోతే వారిని దెయ్యం పేరు చెప్పి మన మాట వినేట్టు లొంగదీసుకుంటాము. చీకటిలో వెళుతున్నప్పుడు అక్కడ దెయ్యం ఉంది, బూచి ఉంది, పిశాచి ఉంది అని భయపెడతారు కొందరు. దేవుని భయం పెట్టి పిల్లలను పెంచాల్సిన తల్లిదండ్రులు దెయ్యం పేరుతో వారి బిడ్డల్ని బెదిరించడం చాలా బాధాకరమైన విషయం.

ఈ ఆధునిక యుగంలో మానవుడు శాస్త్రీయంగా ఎంతో ఎదిగిపోయాడు. ఎంతో అభివృద్ధి సాధించాడు. ఈ కంప్యూటర్ యుగంలో మానవ మేధస్సు క్రొత్తపుంతలు త్రొక్కుతూ లోకంలో వీరవిహారం చేస్తున్నదంటే అతిశయోక్తి కాదేమో. ఎంత వైజ్ఞానికంగా ఎదిగినా, మేధస్సుకి ఎంత పదును పెట్టినా తాను పరిశీలించి, పరిశోధించి వ్రాసే గ్రంధాలలో మంచికన్నా చెడు ఎక్కువగా కన్పిస్తుంది. బేతాళకథలు, దెయ్యాల కథలవంటివి వ్రాస్తూ, సినిమాలు తీస్తూ జ్ఞానవంతుడైన మానవుడు అజ్ఞానపు అంచులలోనికి జారిపోతున్నాడు. ఈ రక్తపిశాచాలకథల వలన మనిషి తప్పు మార్గంలో నడుస్తున్నాడేగాని అది ఎంతవరకు నిజమో ఆలోచించడం లేదు. దెయ్యాల ఆకారం "తెల్లగా జుట్టు విరబోసుకొని ఉంటుందని, కళ్ళల్లో రక్త జారలు, నోట్లో పెద్ద కోరలు, చింపిరిజుట్టు, భయంకరమైన వికృతరూపం, కాళ్ళు వెనక్కి తిరిగి ఉంటాయి, నెత్తిన కొమ్ములు ఉంటాయి" అని రకరకాలుగా దెయ్యాల

బొమ్మలుగీచి, భయపోపెడుతున్నారు, నమ్మిస్తున్నారు. డ్రాకులా సినిమాలను చూపించి దెయ్యాల రూపాలు ఇలా ఉంటాయని భ్రమపెడుతున్నారు. ఇది హాలివుడ్ స్టూడియో నుండి తీస్తున్న దెయ్యాల కథల సినిమాల వ్యవహారం. ఇది నిజం అనుకొని అమాయకులైన ప్రజలు ఏవేవో ఊహించుకుంటూ, దెయ్యాలు కనబడ్డాయని, మీదపడి తొక్కాయి అని, అపోహలతో జీవితాలను పాడుచేసుకుంటున్న సందర్భాలు సమాజంలో కోకొల్లలు.

యండమూరి వీరేంద్రనాథ్ నవలలో కాష్మోరా, చందు శ్యాంబాబు 'ది మాన్‌స్టర్' నవలలో రక్తపిశాసి వంటి పాత్రలు సమాజంలో మూఢనమ్మకాలను బలోపేతం చేశాయని చెప్పవచ్చు. దానికి తోడు హాలీవుడ్ చిత్రసీమలో నిర్మాణమైన "జుఎ×ూ ఱజూూణ" వంటి హారర్ చిత్రాలు వ్యాపారాన్ని పెంచాయేగానీ సమాజానికి సందేశం ఇవ్వలేకపోయాయి. పైగా దెయ్యాలంటే వికృతరూపం కలిగి మనుషులను ఆవహిస్తాయని, వేదిస్తాయని, స్మశానాలలో అర్థరాత్రి సంచరిస్తాయనే అభిప్రాయాన్ని ప్రజలలో ఇవన్నీ నెలకొల్పాయి.

కాష్మోరా అనే శక్తి ఉన్నదని, అది నిద్రలేస్తే ప్రపంచం నాశనమవుతుందని, క్షుద్రశక్తులకు కాష్మోరా Head of the Departmen అని, యండమూరి వీరేంద్రనాథ్ వ్రాసిన నవల "తులసి దళం"లో వివరించారు. ఈ నవల వచ్చేవరకు ఆధునిక ప్రపంచానికి కాష్మోరా అనే పేరే తెలియదు. చేతబడులు చేసేవారు కాష్మోరాని ఉపాసన చేస్తారని ఈ నవల చదివినవారు అభిప్రాయానికి వస్తారు. కొన్ని గ్రంధాలలో బేతాళుడిని గురించిన వర్ణన ఉన్నది, స్మశానం బేతాళుడి స్థావరం అని దెయ్యాలకు, పిశాచాలకు అధిపతి బేతాళుడని అంటుంటారు. కొన్ని ఇంగ్లీషు సినిమాలు డ్రాకులా కేరక్టర్‌ని లోకానికి పరిచయం చేశాయి. డ్రాకులా పురాతన కాలంలో కోరికలు తీరక చనిపోయిన రాజులు డ్రాకులా (రక్త పిశాచాలు)గా మారతారు. వారికి ఆహారం రక్తమే. అవసరమైతే మానవరూపంలో మనుషుల మధ్య సంచరించి మనుషులను ఆకర్షించి వారి రక్తాన్ని త్రాగుతారు. ఇటువంటి అపోహలు »»THE DRACULAµµ అనే హాలీవుడ్ చలనచిత్రం బాగా కలుగజేసింది. చేతబడుల గురించి కాష్మోరాల గురించి, డ్రాకులాల గురించి నవలలలో, సినిమాలలో తప్ప

ఇతర మత(గ్రంథాలలో కన్పించకపోవడం ఆలోచించవలసిన విషయం. దెయ్యం రూపమేమిటి? చింపిరి జుట్టు, గారపట్టిన పళ్ళు, పెద్ద పెద్ద కళ్ళు, చేతులకు పొడుగాటి గోళ్ళు,మోకాళ్ళు వెనక్కి తిరిగియుండడం. ఇవన్నీ రచయితలు కల్పించి వ్రాసిన ఊహా రచనలు. దెయ్యం రూపం బైబిల్‌లో వ్రాయబడియున్నది.

## దెయ్యం స్వరూపం - ప్రారంభంలో

దెయ్యంను గ్రీకు భాషలో డయాబోలోస్ అంటారు. దెయ్యం అసలు పేరు కాష్మోరా కాదు, బేతాళుడు కాదు, డ్రాకులా అస్సలే కాదు. వాడిపేరు లూసీఫర్. కోట్ల సంవత్సరాల క్రితం దేవుని సన్నిధిలో దేవుడిని స్తుతించటానికి దేవుడే సృష్టించిన అందమైన కెరూబు అనగా దేవదూత.

**యెహెజ్కేలు 28: 12-19. పూర్ణజ్ఞానమును, సంపూర్ణ సౌందర్యమును గల కట్టడమునకు మాదిరివి. దేవుని తోటయగు ఏదేనులో నీవుంటివి. మాణిక్యము, గోమేధికము, సూర్యకాంతమణి, రక్తవర్ణపు రాయి, సులిమాని రాయి, మరకతము, నీలము, పద్మరాగము, మాణిక్యము అను అమూల్య రత్నములతోను బంగారముతోను నీవు అలంకరింపబడియున్నావు. నీవు నియమింపబడిన దినమున పిల్లనగ్రోవులు వాయించువారును నీకు సిద్ధమైరి. అభిషేకమునొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి. అందుకే నేను నిన్ను నియమించితిని. దేవునికి ప్రతిష్ఠింపబడిన పర్వతము మీద నీవుంటివి. కాలుచున్న రాళ్ళ మధ్యను నీవు సంచరించుచుంటివి. నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడు వరకు ప్రవర్తన విషయములో నీవు యథార్థవంతుడివుగా ఉంటివి. అయితే నీకు కలిగిన విస్తారమైన రక్తముచేత లోలోపల నీవు అన్యాయము పెంచుకొని పాపము చేయుచు వచ్చితివి. గనుక దేవుని పర్వతము మీద నీవుండకుండ నేను నిన్ను అపవిత్రపరచితిని. ఆశ్రయముగా ఉన్న కెరూబూ, కాలుచున్న రాళ్లమధ్యను నీవికను సంచరింపవు, నిన్ను నాశనము చేసితిని. నీ సౌందర్యము చూచుకొని నీవు గర్వించినవాడవై, నీ తేజస్సు చూచుకొని నీ జ్ఞానమును చెరుపుకొంటివి,**

కావున నేను నిన్ను నేలను పడవేసెదను. రాజులు చూచుచుండగా నిన్ను హేళనకప్పగించెదను. నీవు అన్యాయముగా వర్తకము జరిగించి కలుగజేసికొనిన విస్తార దోషములచేత నీవు నీ పరిశుద్ధ స్థలములను చెరుపుకొంటివి గనుక నీలోనుండి నేను అగ్ని పుట్టించెదను. అది నిన్ను కాల్చివేయును, జనులందరు చూచుచుండగా దేశము మీద నిన్ను బూడిదగా చేసెదను. జనులలో నిన్ను ఎరిగిన వారందరును నిన్ను గూర్చి ఆశ్చర్యపడుదురు. నీవు బొత్తిగా నాశనమై భీతికి కారణముగా ఉందువు.

యెషయా. **14:12-16.** తేజోనక్షత్రమా (ఆంగ్లంలో LUCIPHER) వేకువచుక్కా, నీవెట్లు ఆకాశము నుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేలమట్టము వరకు ఎట్లు నరకబడితివి? నేను ఆకాశమున కెక్కి పోయెదను. దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తరదిక్కున నున్న సభా పర్వతము మీద కూర్చుందును. మేఘమండలము మీదికెక్కుదును. మహోన్నతునితో నన్ను సమానునిగా చేసి కొందును అని నీవు మనస్సులో అనుకొంటివిగదా నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే. . . . . . . .

దెయ్యం దేవుని సన్నిధిలో ఉన్న ఒక అందమైన దేవదూత. దేవుని సన్నిధి నుండి భూమి మీదకు త్రోసివేయబడ్డాడు. తన అనుచరులైన కోట్లాది దేవదూతలు కూడా దెయ్యంతో త్రోసివేయబడ్డారు. వారు భూమి మీదనే పడ్డారు.

ప్రకటన **12:7-9.** అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మీఖాయేలును అతని దూతలను ఆ ఘటసర్పముతో యుద్ధం చేయవలెనని యుండగా, ఆ ఘట సర్పమును దాని దూతలును యుద్ధము చేసిరిగాని గెలువలేకపోయిరి. గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు, సాతాననియు పేరుగల అది సర్పమైన ఆ మహాఘటసర్పము పడద్రోయబడెను. అది భూమి మీద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడా పడద్రోయబడిరి.

దెయ్యం పడద్రోయబడటానికి అనేక కారణాలు బైబిల్‌లో వ్రాయబడి యున్నాయి. దేవుడు అవిధేయతను, గర్వమును, తిరుగుబాటును భరించడు. దేవుడు భూమ్యాకాశములను సృష్టించినపుడు భూమి మీద సర్వాధికారమును, దేవుని రాజ్యంను మనుషులకు లోబరిచాడు. ఎందుకంటే దేవుడు తన పోలిక చొప్పున సృష్టించుకున్న తన బిడ్డలంటే ఎంతో ప్రేమగలవాడు. అపవాది ఆ ప్రేమ, అధికారం తమకు దక్కలేదని ప్రారంభంలో తిరుగుబాటు చేయటానికి ఆలోచన చేశాడు.

**హెబ్రీ 2:5. మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును ఆయన దూతలకు లోపరచలేదు.**

**హెబ్రీ 2:8. ఆయన సమస్తమును (మానవులైన) వారికి లోపరచినపుడు వానికి (నరులకు) లోపరచకుండా దేనిని విడిచిపెట్టలేదు.**

**ప్రకృతి మీద దేవుడు అధికారం నరులకు ఇచ్చాడు. భూమి మీద పక్షులను, జంతువులను రారాజుగా పాలించే అధికారం నరుడికి దేవుని వలన ఇవ్వబడినది. అంతేకాకుండా దేవదూతలకు అధికారాలు తగ్గించబడ్డాయి.**

**హెబ్రి 1:14. వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవు వారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?**

అధికారం చేయవలసిన దేవదూతలు నరులకు సేవచేయటానికే పరిమితం కావడం, నరులచేత తీర్పుతీర్చబడటం అపవాదికి గొడ్డలిపెట్టుగా మారింది. నరులకు సేవచేయడం అవమానంగా భావించాడు. దూతలను కూడగట్టుకొని తిరుగుబాటు చేయటానికి అంకురార్పణ జరిగించాడు. ఆ తర్వాత దేవునితో సమానంగా తనను ఎంచుకున్నాడు. భూమిమీద దేవుని అధికారం నెరవేరనీయకుండా చేయాలని, తానే పూజింపబడాలనే వాడి కోరిక యేసుతో చెపుతున్నాడు. సృష్టికర్తనే తనకు సాష్టాంగ పడమని హెచ్చరిస్తున్నాడు (మత్తయి 4 అధ్యాయం).

## సాతాను ముద్ర

**ప్రకటన 13:11-17. మరియు భూమిలో నుండి మరియొక క్రూరమృగము పైకి వచ్చుట చూచితిని. గొఱ్ఱెపిల్ల కొమ్మువంటి రెండు కొమ్ములు దానికుండెను.**

**అది ఘటసర్పమువలె మాటలాడుచుండెను. అది ఆ మొదటి క్రూరమృగమునకున్న అధికారపు చేష్టలన్నియు దాని యెదుట చేయుచున్నది. మరియు చావుదెబ్బ తగిలి బాగుపడియున్న ఆ మొదటి మృగమునకు భూమియు దానిలో నివసించువారును నమస్కారము చేయునట్లు అది బలవంతము చేయుచున్నది. అది ఆకాశము నుండి భూమికి మనుష్యుల యెదుట అగ్ని దిగివచ్చునట్టుగా గొప్ప సూచనలు చేయుచున్నది. కత్తి దెబ్బ తినియు బ్రదికిన యీ క్రూరమృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచూ ఆ మృగము ఎదుట చేయుటకు సూచనల వలన భూనివాసులను మోసపుచ్చుచున్నది. మరియు ఆ మృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయనివారిని హతము చేయునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను. కాగా కొద్దివారుగాని, ధనికులుగాని, దరిద్రులుగాని, స్వతంత్రులుగాని, దాసులుగాని అందరును తమ నొసటియందైనను ముద్రవేయించుకొనునట్లును, ఆ ముద్ర అనగా ఆ మృగము పేరైనను దాని పేరిట సంఖ్యయైనను గలవాడు తప్ప క్రయవిక్రయములు చేయుటకు మరియెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతం చేయుచున్నది.**

పై వచనాన్ని ఆలోచన చేస్తే దెయ్యాన్ని వెంబడించుచున్న అసంఖ్యాక ప్రజానికానికి తనకు భక్తులుగా మలచుకొని వారి పూజలను అందుకుంటూ వారి మధ్య గారడీలను చేస్తూ ఎంత మోసగించుచున్నదో అర్థం చేసుకోవచ్చు. ఏ సమయంలోనైనా తన మోసంతో బ్రతుకుతూవున్న మానవులు వెనుతిరిగి తమ పరలోకపు తండ్రి దగ్గరికి మరలిపోయేవాడు అని తలచి ముందు జాగ్రత్తగా తన ప్రతిరూపాన్ని మనుష్యుల ముందు వుంచి వారు తప్పిపోకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంటూ వున్నది దెయ్యం. భూనివాసుల ముందు తన రూపాన్ని ఎలా వుంచింది అని ఆలోచిస్తే కాని అసలు రహస్యం అర్థం కాదు. వేదాన్ని పరిశీలిస్తే

**రోమా 1: 19-23. ఎందుకనగా దేవుని గూర్చి తెలియశక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది; దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్యలక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు, దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు. మరియు వారుదేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు. కృతజ్ఞతాస్తుతులు చెల్లింపను లేదు. గాని తమ వాదలయందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అధికారమయమాయెను. తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి. వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు, పక్షుల యొక్కయు, చతుష్పాద జంతువుల యొక్కయు, పురుగుల యొక్కయు ప్రతిమా స్వరూపముగా మార్చిరి.**

దేవుడు సృష్టించిన ప్రకృతిని ప్రతినిత్యము అనుభవిస్తూ ఆయనకు పుట్టిన ప్రజలంతా దెయ్యానికి పుట్టినట్లు దానినే నమ్ముకొని దాని ప్రతి స్వరూపమైవున్న కరెన్సీ నోటును ప్రతిమగా చేసుకొని దానిపై మనుష్యులు, పక్షులు, జంతువుల బొమ్మలను చిత్రీకరించి అదే తమ ఆరాధ్యదైవమని అది లేకుంటే లోకమందు తమకు జీవితమే లేదు అని ప్రపంచ ప్రజలంతా ఈ కరెన్సీ నోటు ముందు సాష్టాంగపడి జన్మనిచ్చిన తండ్రియైన దేవుడ్నే మర్చిపోతూ వున్నారంటే దెయ్యం నరులను ఎంత నేర్పరితనంతో మోసగిస్తూవున్నాడో ఆలోచిస్తే గాని అర్థం కాదు. ధనాన్ని సంపాదించాలి అనే తాపత్రయంలో ప్రజలు పిచ్చివాళ్ళుగా మారిపోతున్నారు, మోసపోతున్నారు. భూమి నివాసులను మోసపరచిన ఆ మృగము యొక్క ప్రతిరూపము ఇదే. అందుకే డబ్బు ముందు, కొద్దివారు, గొప్పవారు, ధనికులు, దరిద్రులు, స్వతంత్రులు, దీనిముందు సాష్టాంగపడి దాసోహం చేస్తున్నారు.

ప్రతి మనిషి నుసటిమీద, కుడిచేతిమీద దీని ముద్రలే, అనగా మనిషి తలలో ధనాన్ని సంపాదించాలని ఆలోచనలతో, కార్యరూపమిచ్చుటకై తమ చేతులతో ముందుకి సాగిపోతున్నాడు. ఆలోచనలోను, చేతలలోనూ నిత్యము ఉన్నది. ఉండబోవునది ధనమే. ఇక్కడ గమనించాల్సిన ఒక రహస్యం ఒకటి ఉన్నది. "ప్రతిమకి

(డబ్బుకు) నమస్కారం చేయనివారిని హతము చేయునట్లు" అని వ్రాయబడి యున్నది. ధనానికి బానిసకావడం వలన ఈ లోకసుఖాల విషయాలలో వర్ధిల్లుతారు. ధనానికి దాసోహంకానివారు ఆర్థిక క్షీణతకు గురై అప్పులపాలై చనిపోవడం మనకు తెలిసిన విషయమే. ధనానికి (ప్రతిమకు) నమస్కారం చేయకపోతే, అనగా దాసోహం కాకపోతే శారీరకంగా నష్టాలు, మరణాలు సంభవిస్తాయి. ఆ ప్రతిమకు (డబ్బుకు) నమస్కారం చేస్తే ఆత్మసంబంధమైన నష్టాలు ఎదుర్కోవాలి.

**1తిమో 6:9, 10. ధనవంతులగుటకు ఆపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేకయుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను, నాశనములోను ముంచివేయును. ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము. కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలిగిపోయి నా నా బాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి.**

దేవుని వాక్యం హెచ్చరిస్తున్నా, ఎన్ని ఉదాహరణలతో దేవుడు వీటిని విశదీకరించినా పైకి దేవుని పిల్లలమని చలామణి అవుతూ దేవునికంటే ఎక్కువగా ఈ ప్రతిమకు (డబ్బుకు) నమస్కారం చేసినవారే, దాసోహం అయినవారే సమాజంలో కన్పిస్తారు. ఈ లోకంలో ఎంత ఆస్థి ఉన్నా ఇంకా ఎంతో సంపాదించాలని పరిగెత్తే వారే, నిలబడి ఆలోచించేవారు లేరు. దీనికి మందులేదు. లోకాన్ని తల్లడిల్లజేస్తున్న ఎయిడ్స్ కంటే భయంకరమైన వ్యాధి ధనాశ.

అమెరికా డాలర్ అయినా, ఇంగ్లండ్ పౌండ్, రష్యా రూబల్గానీ, కువైట్ దినార్ గానీ, ఇండియా రూపాయిగానీ, ఏ దేశపు నోటైనా చూసే వాటికి కావలసినది కాగితం, రకరకాల రంగులు. ఇవి ఎక్కడనుండి వచ్చాయి. మహాదేవుడు సృష్టికర్త సృష్టించిన భూమి నుండేకదా. వాటి మీదున్న బొమ్మలు, పక్షులు, జంతువులు, పురుగుల ప్రతిమా స్వరూపాలు ఇవన్నీ ప్రకటన గ్రంథంలో వ్రాయబడిన ప్రతిమ యొక్క స్వరూపాలు. నోటు పుట్టక మునుపే రూపాయి నోటు జాతకాన్ని ముందుగానే బైబిల్ చెప్పింది. దేవుడు సృష్టించిన ప్రకృతిని తేరగా అనుభవిస్తూ దేవుని హస్తాలలో సృష్టించిన ప్రకృతిలో సంపదను మనిషి తన కొరకు రంగు కాగితాలుగా తయారుచేసుకొని దానికి సాష్టాంగపడుతున్నాడు.

**రోమా 1:25. అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి.**

ప్రపంచ ప్రజల సౌకర్యాల కోసం, అవసరాల కోసం మానవులు తమకోసం తామే తయారు చేసుకున్న ఈ రంగుల కాగితం సృష్టిని శాసిస్తుంది. దేవుని స్వరూపాలైన మానవులకు నేనే దిక్కు అన్నంత ఎత్తుకు ఎదిగిపోయింది.

సమస్త విశ్వాన్ని మాయచేసి మట్టుపెట్టే ఎత్తుగడతో దెయ్యం సృష్టించిన ఎత్తుగడే ధనం. ధనమోసంలో పడిన మానవుడు మరణానికైనా సిద్ధపడతాడు గానీ ఆ మత్తు నుంచి ఎట్టి పరిస్థితిలో బయటపడలేని లోతైన ఊబిలోనికి దిగజారిపోయాడు. దేవుని స్వరూపం ఉండవలసి స్థానంలో ధనమే దేవుని స్థానాన్ని ఆక్రమించి శాశ్వతంగా మానవుడు కోలుకోలేని బందకాలలోనికి నెట్టివేసింది ధనం. దేవునితో సమానంగా ధనం ఎదిగి ప్రజలను చేస్తూ ఉన్న మోసాన్ని గమనించిన యేసుక్రీస్తు ధనమోసం నుండి నరులను విడిపించాలని ప్రయత్నించాడు.

**మత్తయి. 6:24. ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండనేరడు. అతడు ఒకని ద్వేషించి, యొకని ప్రేమించును. లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును; మీరు దేవునికిని సిరికిని దాసులుగా ఉండనేరరు.**

**యాకోబు 5:1-3. ఇదిగో ధనవంతులారా, మీ మీదికి వచ్చెడి ఉపద్రవములను గూర్చి ప్రలాపించి యేడువుడి. మీ ధనము చెడిపోయెను. మీ వస్త్రములు చిమ్మటలు కొట్టినవాయెను. మీ బంగారమును మీ వెండియు తుప్పుపట్టినవి. వాటి తుప్పు మీ మీద సాక్ష్యముగా వుండి అగ్నివలె మీ శరీరములను తినివేయును. అంత్యదినముల యందు ధనము కూర్చుకొంటిరి.**

**లూకా 12:19. నా ప్రాణముతో నీ ప్రాణము అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్థి నీకు సమకూర్చబడియున్నది; సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందుననుకొనెను.ప్రపంచం దెయ్యం**

**గుప్పిటలో నలిగిపోతుంది. దెయ్యం స్వరూపమైన ధనమే భూమిమీద రాజ్యమేలుతుంది.**

**2 కొరింధి. 4:4. దేవుని స్వరూపియైయున్న క్రీస్తుమహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండ నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.**

జన్మనిచ్చిన తండ్రిని చాలా సులువగా మర్చిపోయి, తమను మోసగిస్తూ ఉన్న దెయ్యంతో నేస్తంకట్టి, దానిపైనే మమతానురాగాలను పెంచుకున్నారీ మనుషులు. అందుకే దెయ్యం మోసం నుండి తన పిల్లలను రక్షించుకోవాలని ఈ మాటలు వ్రాయించాడు.

**లూకా 12:15. మరియు ఆయన వారితో మీరు ఏవిధమైన లోభమునకు స్థానమియ్యక జాగ్రత్తపడుడి. ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను.**

**సామెతలు 23:4, 5 ఐశ్వర్యము పొంద ప్రయాసపడకుము. నీకు అట్టి అభిప్రాయము కలిగినను దాని విడిచిపెట్టుము. నీవు దాని మీద దృష్టి నిలిపిన తోడనే అదిలేకపోవును. నిశ్చయముగా అదిరెక్కలు ధరించి యెగిరిపోవును. పక్షిరాజు ఆకాశమునకు ఎగిరిపోవునట్లు అది ఎగిరిపోవును.**

**కీర్తన 39:6. మనుష్యులు వట్టి నీడవంటివారై తిరుగులాడుదురు. వారు తొందరపడుట గాలికే గదా! వారు ధనము కూర్చుకొందురు గాని అది ఎవనికి చేజిక్కునో వారికి తెలియదు.**

**ప్రసంగి 5:12, 14. కష్టజీవులు కొద్దిగా తినినను ఎక్కువగా తినినను సుఖనిద్రనొందుదురు. అయితే ఐశ్వర్యవంతులకు తమ ధనసమృద్ధి చేత నిద్రపట్టదు. అయితే ఆ ఆస్థి దురదృష్టమువలన నశించిపోవును. అతడు పుత్రులుగలవాడైనను అతని చేతిలో ఏమియు లేకపోవును.**

**సామెతలు 28:20, 22. నమ్మకమైన వానికి దీవెనలు మెండుగా కలుగును. ధనవంతుడగుటకు ఆతురపడువాడు శిక్షనొందకపోడు. చెడు దృష్టిగలవాడు**

**ఆస్తి సంపాదింప ఆతురపడును. తనకు దరిద్రత వచ్చునని వానికి తెలియదు.**

పై వచనాలను బట్టి దెయ్యం తన రూపాన్ని కనిపెట్టనీయకుండా తన రూపం భయంకరమైన ఆకృతి, కోరలతో, పాదాలు వెనుతిరిగి, స్మశానాలలో సంచరిస్తూ ఉంటుందని, పాడుబడిన బంగ్లాలలో ఉంటుందని భ్రమపెట్టి తప్పుత్రోవ పట్టించిందిగాని, నిజానికి ఆ దెయ్యం మనుషుల మధ్య కాపురముంటూ మనుషుల మనసులకు పట్టి, ప్రపంచంలో మారణకాండను సృష్టిస్తున్న పచ్చినిజాన్ని ప్రజలకు అర్థం కానీయకుండా మాయచేస్తుంది.

## దెయ్యానికి లాభం ఏది?

శరీరాలకు పట్టి, పీడించి, ఏడ్పించడం, చీకటిలో జడిపించడం లాభమా? లేదా కనిపించకుండా మనుషుల ఆలోచనలను పట్టి సమాజంలో మనుషుల బలహీనతలను ఆధారం చేసుకొని మనిషి ద్వారానే మారణకాండను ప్రోత్సహించడం వలన లాభమా? ఆలోచించండి. దెయ్యం శరీరంలో కనిపించకపోయినా, సమాజంలో ఘోరాలు చేయించేది దెయ్యమే. దేవుడు తనపిల్లల్ని దెయ్యం మాయలోపడి నాశనం కాకూడదని రక్షించుకోవడానికి ప్రభోదాలు చేస్తుంటే, సాతాను తనదైన మోసంతో, మాయోపాయములతో దేవుని స్వరూపాలైన మానవులను అంతమొందించి దేవునికి దు:ఖాన్ని కలుగజేయాలని చూస్తుంది.

దెయ్యం యొక్క విశ్వరూపాన్ని మానవులు తెలుసుకునేదెప్పుడో? దేవుని పోలికయైన మానవుడు దేవుని స్వరూపంలోనికి మార్చబడాలి. ఇది దేవుని కోరిక.

# యెహెూవా సాక్షులా? యేసుక్రీస్తు సాక్షులా?

## యెహోవా సాక్షుల గలిబిలికి బైబిల్ సమాధానం

బైబిల్‌లో Negative, Positive Words ఉన్నాయి. అలాగని దేవుని వాక్యంను అపార్థం చేసుకోకూడదు. సందర్భాన్ని అర్థము చేసుకోవాలి సందర్భాన్ని అనుసరించి బైబిల్‌లోనే సమాధానం వెదకాలి. అంతేగాని స్వంతంగా స్టేట్‌మెంట్స్ ఇవ్వకూడదు. బైబిల్ సమర్థించని విషయం ఎంత గొప్ప వ్యక్తి చెప్పినా అది అబద్దమే. బెరయ సంఘస్తులుగా క్రైస్తవులు లేఖనాలను పరిశీలనించనంతకాలం దేవుని ప్రజలను తప్పుత్రోవ పట్టించటానికి అబద్ద బోధకులు వస్తూనే ఉంటారు.

**I యెహాను 4:1 ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవోకావో పరీక్షించుడి.**

**II యెహాను 7,8 యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొనని వంచకులు అనేకులు లోకములో బయలుదేరి యున్నారు. అట్టివాడే వంచకుడును క్రీస్తు విరోధియైయున్నాడు. మేము మీ మధ్యను నెరవేర్చిన ....... జాగ్రత్తగా చూచుకొనుడి.**

**(10వ) ఎవడైనను ఈబోధను తేక మీ యొద్దకు వచ్చినయెడల వానిని మీయింట చేర్చుకొనవద్దు, శుభమని వానితో చెప్పనువద్దు.**

**యెహాను 8:24 నేను ఆయనను అని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను.**

**NEGATIVE & POSITIVE WORDS**

సందర్భాన్ని అనుసరించి సమాధానం అర్థంచేసుకోవాలి. బైబిల్‌కి బైబిల్ మాత్రమే సమాధానం కావాలి.

**Negative:**మత్తయి 10:5-8 యేసు ఆ పండ్రెండుమందిని పంపుచు, వారిని చూచి వారి కాజ్ఞాపించినదేమనగా - మీరు అన్యజనుల దారిలోనికి వెళ్లకుడి

సమరయుల యే పట్టణములోనైనను ప్రవేశింపకుడిగాని, ఇశ్రాయేలు వంశములోని నశించిన గొఱ్ఱెల యొద్దకేవెళ్లుడి. వెళ్లుచుపరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి. రోగులను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్ళగొట్టుడి. ఉచితముగా పొందితిరి, ఉచితిముగా ఇయ్యుడి.

Positive : **మత్తయి 28:19కాబట్టి మీరు వెళ్లి సమస్తజనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు.**

**పై వచనంలో సందర్భం వేరు. మొదట చెప్పిన మాటకంటే రెండవసారి చెప్పినమాట సరియైనదని అర్థం చేసుకోవాలి.**

Negative : **అపొ౹౹కార్య 2:38ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మం పొందుడి.**

Positive: **మత్తయి 28:19తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామంలోనికి బాప్తీస్మం ఇయ్యుడి.**

యేసుక్రీస్తు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములోనికి బాప్తీస్మం ఇవ్వమని ఆజ్ఞాపిస్తే పేతురు యేసుక్రీస్తు నామములో బాప్తీస్మం అని బోదిస్తున్నాడని నేటి బోధకులు యేసుక్రీస్తు నామంలోనే బాప్తీస్మం ఇస్తున్నారు. యేసుక్రీస్తు ఆజ్ఞను పేతురు తిరస్కరించాడా ? తిరస్కరించగలడా ?

**1 యెహాను 3:4 ఆజ్ఞాతిక్రమమే పాపము :**

యేసుక్రీస్తు నామమున పేతురు బాప్తీస్మం ఇచ్చి ఉంటే పాపం చేసినట్టే లెక్క. పేతురు పాపం చేయగలడా? యేసుక్రీస్తు నామమున యూదా జనుల మధ్య ప్రత్యేకంగా బోదిస్తున్నాడే గాని, యేసుక్రీస్తు నామమున బాప్తీస్మం ఇవ్వలేదు. ఎందుకంటే యూదులకు తండ్రియైన దేవుడు తెలుసు, పరిశుద్ధాత్మ తెలుసు. యేసుని ఒప్పుకోవడం లేదు.

**అపో॥కా॥ 3:15 మీరు జీవాధిపతిని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెను. అందుకు మేము సాక్షులము.**

యూదులకు యేసుక్రీస్తు ప్రకటిస్తున్న శిష్యులమీద పగ ఉన్నది. వాళ్ళను చంపటానికి కూడా వెనుకంజవేయలేదు.

**అపో॥కా॥ 14:1-3 ఈ కొనియలో జరిగినదేమనగా, వారు కూడి యూదుల సమాజ మందిరములో ప్రవేశించి, తేటగా బోధించినందున అనేకులు, యూదులును, గ్రీసుదేశస్థులును విశ్వసించిరి. అయితే అవిధేయులైన యూదులు అన్యజనులను పురికొలిపి వారి మనస్సులలో సహోదరుల మీదపగ పుట్టించిరి. కాబట్టి వారు ప్రభువును, ఆనుకొని ధైర్యముగా మాటలాడుచు అక్కడ బహు కాలము గడిపిరి. ప్రభువు వారిచేత సూచక క్రియలను, అద్భుతములను చేయించి, తన కృపావాక్యమునకు సాక్ష్య మెప్పించు చుండెను.**

**అపో. కా. 14:19. అంతియొకయు నుండియు, ఈ కొనినుండియు యూదులు వచ్చి జన సమూహములను తమ పక్షముగా చేసుకొని, పౌలు మీద రాళ్లు రువ్వి అతడు చనిపోయెనని అనుకొని పట్టణము వెలుపలికి అతనిని ఈడ్చిరి.**

**అపో॥కా॥ 13:49-50 ప్రభువు వాక్యము ఆ ప్రదేశమందంతట వ్యాపించెను. గాని యూదులు భక్తి మర్యాదలు గల స్త్రీలను, ఆపట్టణపు ప్రముఖులను రేపి పౌలునకు బర్నబాకును హింసకలుగజేసి, వారిని తమ ప్రాంతముల నుండి వెళ్ళగొట్టిరి.**

యేసుక్రీస్తు నామమును మూర్ఖులైన యూదుల మధ్యలో ప్రకటించటానికే "యేసుక్రీస్తు నామమున బాప్తీస్మం పొందుడి" అని బోదించారు గాని, యేసుక్రీస్తు ఇచ్చిన ఆజ్ఞను (మత్తయి 28:19) తిరస్కరించి పాపం చేయటానికి కాదు. అలాగే మీరు నాకు సాక్షులు అని యెహోవా అన్నాడని యెహోవా సాక్షులే నిజమైన దేవుని జనాంగం అనుకుంటే పొరపాటే యేసుక్రీస్తు కూడా మీరు నాకు సాక్షులుగా ఉండండి అని ఆజ్ఞాపించాడు. మరి యేసుక్రీస్తు చెప్పిన దానిని త్రోసివేయాలా ? క్రైస్తవులు యెహోవాకు సాక్షులా ? యేసుక్రీస్తుకి సాక్షులా ? ఆలోచించండి.

**యిర్మియా:.31:34. వారు మరిఎన్నడును యెహోవాను గూర్చి బోధనొందుదుము అని తన పొరుగువారికి గానీ, తన సహోదరులకు గానీ ఉపదేశం చేయరు.**

పై వచనంయొక్క అర్థం ఏమిటో యెహోవా సాక్షులు చెప్పాలి.

<u>నేను ఆయనను :</u>

**యెషయ 43:10 మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయననని గ్రహించునట్లు మీరును, నేను ఏర్పరచుకొనిన నా సేవకుడును నాకు సాక్షులు, నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు. నా తరువాత ఏ దేవుడును నుండదు.**

**యెహాను 8:24 కాగా మీ పాపములోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని వారితో చెప్పెను.**

పై వచనాల అర్థం ఏమిటో యేసువేరు, యెహోవా వేరు అని బోధించే వారే చెప్పాలి.

## <u>దేవుడు ఎవరు ?</u>

బైబిల్ గ్రంథము సృష్టికర్త యొక్క ఉనికి లక్షణాలను చాలా స్పష్టంగా తెలియజేస్తుంది. క్రైస్తవ్యం ఏక దేవతారాధనను సమర్థిస్తుంది. బైబిల్‌లో "ఒకే దేవుడు" అనేమాట ప్రాముఖ్యతను వహించింది.

**ఎఫెసి 4-6 అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు.**

**యెషయ 43:10-12 మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయననని గ్రహించునట్లు మీరును నేను ఏర్పరచుకొనిన నా సేవకుడును నాకు సాక్షులు. నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు. నా తరువాత ఏదేవుడు నుండదు. నేను నేనే యెహోవాను, నేను తప్ప వేరొక రక్షకుడు లేదు.**

**ప్రకటించిన వాడను నేనే, రక్షించిన వాడను నేనే దాని గ్రహింపజేసినవాడను నేనే. యే అన్యదేవతయు మీలో నుండియుండలేదు.**

**యెషయ 41:4 ఎవడు దీని నాలోచించి జరిగించెను. ఆది నుండి మానవ వంశములను పిలిచినవాడనైన యెహోవానగునేనే. నేను మొదటివాడను, కడవరివారితోను ఉండువాడను.**

**యెషయ 45:21 మీ ప్రమాణ వాక్యములు నా సన్నిధిని తెలియజేయుడి. జనులు కూడుకొని ఆలోచన చేసికొందురుగాక. పూర్వకాలము మొదలుకొని ఆ కార్యమును తెలియజేసిన వాడెవడు ? చాలా కాలము క్రిందట దాని ప్రటికంచినవాడెవడు ? యెహోవానగు నేనేగదా ? నేను తప్ప వేరొక దేవుడు లేడు. నేను నీతిపరుడనగు దేవుడును రక్షించువాడను నేను నేను తప్ప మరి ఏదేవుడును లేడు.**

**హోషేయ 13:4 మీరు ఐగుప్తు దేశము నుండి వచ్చినది మొదలుకొని యెహోవానగు నేనే మీ దేవుడను. నన్ను తప్ప నీవు ఏ దేవునిని ఎరుగవు. నేను తప్ప రక్షకుడును లేడు.**

దేవుడు ఒక్కడే అనడంలో ఇద్దరు దేవుళ్ళు లేరు అనే అర్థం స్పష్టమవుతున్నది. బైబిల్‌లో యెహోవా దేవుడు మరియు యేసుక్రీస్తు అనే మాటలను యెహోవా సాక్షులు వేరు చేసి బోధించడం గమనించదగిన విషయం. దానికి వీళ్ళు చెప్పే కారణాలు అనేకం. దేవుని వాక్యాన్ని, సందర్భాన్ని వీళ్ళు అర్థం చేసుకోరు – వీళు ళ్ళ క్రైస్తవుల దగ్గరకే వస్తారు. లేని పోని అనుమానాలు పుట్టిస్తారు. యేసుక్రీస్తు వేరు, యెహోవా వేరు అని తప్పుడు బోధలు చేస్తుంటారు.

## యెహోవా సాక్షుల బోధ

### తండ్రివేరు – కుమారుడు వేరు

**మత్తయి 3:16,17 యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలో నుండి ఒడ్డునకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరవబడెను. దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదకు వచ్చుట చూచెను. మరియు ఇదిగో – ఈయనే నాప్రియ**

**కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నానని యొకశబ్ధము ఆకాశము నుండి వచ్చెను.**

**యోహాను 6:38 నా ఇష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని.**

**యోహాను 14:8-11 అప్పుడు ఫిలిప్పు - ప్రభువా, తండ్రిని మాకు కనపరచుము మాకంతే చాలునని ఆయనతో చెప్పగా, యేసు ఫిలిప్పూ, నేనింత కాలము మీయొద్ద ఉండినను నీవునన్ను ఎరుగవా ? నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచుమని యేల చెప్పుచున్నావు. తండ్రియందు నేనును,నాయందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా ? నేను మీతో చెప్పుచున్న మాటలు నాయంతట నేను చెప్పుటలేదు. తండ్రి నాయందు నివసించుచు తనక్రియలు చేయుచున్నాడు. తండ్రియందు నేనును నాయందు తండ్రియు ఉన్నామని నమ్ముడి. లేదా ఈక్రియల నిమిత్తమైనను నన్ను నమ్ముడి.**

పై వచనాలను బట్టి తండ్రి వేరు, కుమారుడు వేరు అని, క్రీస్తు సంఘంవారు యెహోవా సాక్షులు బోధిస్తారు. యేసుక్రీస్తు మాట్లాడిన మాటలు యొక్క అంతరార్థం మానవాళికి తండ్రి అర్థం కావాలని, సహవాసంను అలవాటు చేయాలని లేఖనాలను గమనిస్తే ఈ విషయాలను గ్రహించగలము.

## యెహోవా ఎవరు ? యేసు ఎవరు ?

ఇద్దరూ ఒక్కరే అని బైబిల్ చెపుతుంది. పాతనిబంధన కాలంలో **యెహో**వా అని పిలువబడిన దేవుడు క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తుగా శరీరధారిగా ఈలోకంలో అడుగుపెట్టాడు. ఏ విషయమైనా బైబిల్‌కి బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి. ఎంత గొప్ప వ్యక్తి అయినా ఒక తప్పుడు సిద్ధాంతాన్ని బోధిస్తుంటే నమ్మటానికి వీలు లేదు. తండ్రి, కుమారుడు అనే మాటలు దైవ సంకల్పం మానవులకు అర్థం కావాలని వ్రాయబడ్డాయి. గమనించండి.

**ఎఫెసి 4:6 దేవుడు ఒక్కడే**

## మహాదేవుడు ఎవరు ?

పాత నిబంధన ప్రకారము యెహోవా

కీర్తన 95:3 యెహోవా మహాదేవుడు దేవతలందరికి పైన మహాత్మ్యముగల మహారాజు.

కొత్త నిబంధన ప్రకారం యేసుప్రభువు.

తీతు 2:13 అనగా మహాదేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు, ఈలోకములో స్వస్థబుద్ధి తోను,నీతితోను, భక్తితోను బ్రదుకుచుండవలెనని మనకు బోధించుచున్నది.

## అల్ఫా, ఒమేగా / ఆదియు అంతము :

పాతనిబంధన ప్రకారం యెహోవా.

యెషయ 44:6 ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా, వారి విమోచకుడైన సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను మొదటి వాడను, కడపటివాడను నేను తప్ప ఏ దేవుడును లేదు.

కొత్త నిబంధన ప్రకారం యేసుప్రభువు.

ప్రకటన 1:8 అల్ఫాయు, ఓమెగయునేనే. వర్తమాన, భూత, భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

ప్రకటన 1:17. నేను ఆయనను చూడగానే చచ్చిన వానివలె ఆయన పాదముల యొద్దపడితిని. ఆయన తనకుడిచేతిని నామీద ఉంచినాతో ఇట్లనెను. భయపడుకుము.

ప్రకటన 21:6 మరియు ఆయన నాతో ఇట్లనెను. సమాప్తమైనవి. నేను అల్ఫాయు, ఓమెగయు అనగా ఆదియు, అంతమునైయున్నవాడను. దప్పిక గొను వానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును.

## రక్షకుడు

పాతనిబంధన ప్రకారం యెహోవా.

యెషయా **43:11** నేను నేనే యెహూవాను, నేను తప్ప వేరొక రక్షకుడును లేడు.

కొత్త నిబంధన ప్రకారం యేసుప్రభువు.

మత్తయి **1:21** ఆమెయొక కుమారుని కనును. తన ప్రజలను వారిపాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.

లూకా **19:10** నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.

యెషయ **41:4** – ఎవడు దీనినాలోచించి జరిగించెను ? ఆది నుండి మానవ వంశములను పిలిచిన వాడనైన యెహోవానగు నేనే. నేను మొదటివాడను కడవరి వారితోను ఉండువాడను.

యెషయ **45:21** – మీ ప్రమాణ వాక్యములు నా సన్నిధిని తెలియజేయుడి జనులు కూడుకొని ఆలోచన చేసి కొందురుగాక పూర్వకాలము మొదలుకొని ఆకార్యమును తెలియజేసివాడెవడు? చాలా కాలము క్రిందట దాని ప్రకటించిన వాడెవడు? యెహోవా నగునేనేగదా ? నేను తప్ప వేరొక దేవుడు లేడు. నేను నీతి పరుడనగు దేవుడును, రక్షించువాడను నేనే, నేను తప్ప మరి ఏ దేవుడును లేడు.

### శరీరధారిగా వచ్చింది :

పాతనిబంధన ప్రకారం యెహోవా.

యెషయా **40:3** ఆలకించుడి అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు. ఎట్లనగా అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి. ఎడారిలో మాదేవుని రాజ్యము సరాళము చేయుడి.

**(10వ)** ఇదిగో తన బాహువే తన పక్షమున ఏలుచుండగా ప్రభువగు యెహోవా తానే శక్తి సంపన్నుడై వచ్చును. ఆయన ఇచ్చు బహుమానము ఆయన

యొద్దనున్నది ఆయన చేయు ప్రతీకారము ఆయనకు ముందుగా నడుచుచున్నది.

కొత్త నిబంధన ప్రకారం

యోహాను 1:29, 30 మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి ఇదిగో లోకపానమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల నా వెనుక ఒక మనుష్యుడు వచ్చుచున్నాడు. ఆయన నా కంటే ప్రముఖుడు గనుక నా కంటె ముందటివాడా యెనని నేనెవరిని గూర్చి చెప్పితినో ఆయనే ఈయన.

యోహాను 8:24...... నేను ఆయనను (యెహోవాను) అని గ్రహించనియెడల మీరు మీపాపములో యుండి చనిపోవుదురని వారితో చెప్పెను

(28వ వచనమును గమనించండి. ) పాత నిబంధనల గ్రంథంలో యెషయా 40:3లో రెండు ప్రవచనాలు ఉన్నాయి. ఒక బాప్తీస్మమిచ్చు యోహాను గురించి రెండవది యెహోవా దేవుడు శరీరధారిగా వస్తాడని.

యెషయ 40:10 ఇదిగో తన బాహువే తన పక్షమున ఏలుచుండగా ప్రభువగు యెహోవా తానే శక్తి సంపన్నుడై వచ్చును. ఆయన ఇచ్చు బహుమానము ఆయన యొద్దనున్నది. ఆయన చేయు ప్రతీకారము ఆయనకు ముందుగా నడుచుచున్నది.

మలాకి 3:1 ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నాదూతను పంపుచున్నాను. మీరు వెదకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును. ఇదిగో ఆయన వచ్చుచున్నాడని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

యెషయ 40:3 లో బాప్తీస్మమిచ్చు యోహాను యెహోవా మార్గము సిద్ధ పర్చటానికి రావాలని ప్రవచనం ఉన్నది. కానీ యోహాను 1:29 లో బాప్తీస్మమిచ్చు యోహాను తాను ఎవరి మార్గము సిద్ధపర్చటానికి వచ్చానని ప్రకటిస్తున్నాడో ఆయనే ఈయన అని యేసుక్రీస్తుని చూపిస్తున్నాడు. యెహోవా మార్గం సరాళం చేయవలసిన బా॥ యోహాను యేసుని చూపించి ఈయనే ఆయన అని సాక్షమిస్తున్నాడంటే యేసు ఎవరు ?

యేసు యెహోవా దేవుడు కాకపోతే బాప్తీస్మమిచ్చు యోహాను అబద్ధం చెప్పైన ఉండాలి, బైబిల్ తప్పుగా వ్రాసైనా ఉండాలి. తర్వాత బా॥ యోహాను యెహోవా మార్గం మరొకసారి సరాళం చేసినట్లు బైబిల్‌లో ఎక్కడా లేదు.

**కీర్తన 95:3 ప్రకారం మహాదేవుడు యెహోవా అయితే, యేసుక్రీస్తు కూడా మహాదేవుడు అని తీతు 2:13లో వ్రాయబడియున్నది. మరి ఎఫెసు 4:6లో దేవుడొక్కడే అని వ్రాయబడి ఉంటే ఇద్దరు మహాదేవుళ్ళు బైబిల్‌లో ఎక్కడ నుండి వచ్చారో యెహోవా సాక్షులు సమాధానం చెప్పాలి.**

**హోషేయ 13:4 యెషయ 41:4, 45:21 లో రక్షకుడు అంటే యెహోవా అని వ్రాయబడియున్నది. క్రొత్త నిబంధనలో రక్షకుడు అనగా యేసు (మత్తయి 1:21, లూకా 19:10 లలో) రక్షకుడు అని వ్రాయబడి యున్నది. ఒకే బైబిల్‌లో రెండు భిన్నాభిప్రాయాలు ఏమిటి ?**

ఇవి భిన్నాభిప్రాయాలు కాదు ప్రవచనాల నెరవేర్పు యెహోవా దేవుడే యేసుక్రీస్తుగా శరీరధారిగా వచ్చాడని లేఖనాలు తెలియజేస్తున్నాయి.

**<u>పాతనిబంధన</u>**

**యెషయ 43:13 ఈ దినము మొదలుకొని నేనే ఆయనను నా చేతిలోనుండి విడిపించవాడెవడును లేడు.**

**<u>క్రొత్త నిబంధన :</u>**

**యోహాను 8:24 కాగా మీ పాపములలోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయనని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను.**

<u>యెహోవా సాక్షుల ప్రశ్నలకు సమాధానం :</u>

యేసుక్రీస్తుని గురించి పాతనిబంధనలో వేల కొలది ప్రవచనాలు వ్రాయబడియున్నాయి. దేవుని కుమారుడిగా, మనుష్య కుమారునిగా

తండ్రిని వేరుగా ఎందుకు పిలిచాడు :

ఆయన శరీరంతో ఉన్నాడు అనే విషయాన్ని గమనించాలి. శరీరంలో ఉన్న

మానవులను దేవుని వైపు త్రిప్పటానికి తండ్రితో సహవాసం నేర్పించటానికి ఇలా పిలిచాడు.

**యోహాను 11:42 నీవు ఎల్లప్పుడును నామనవి వినుచున్నావని నేనెరుగుదును గాని, నీవు నన్ను పంపితివని చుట్టు నిలిచియున్న యీ జనసమూహము నమ్మునట్లు వారి నిమిత్తమై యీమాట చెప్పితిననెను.**

**యోహాను 3:16 దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.**

బైబిల్‌లో సందర్భాన్ని అర్థం చేసుకొనకపోతే వాక్యాన్ని తప్పుగా అర్థంచేసుకోవటం జరుగుతుంది. ఆదికాండం నుండి మలాకీ గ్రంథం వరకు వ్రాయబడిన ప్రవచనాలు యేసుక్రీస్తులో నెరవేర్చాలి. నెరవేరకపోతే ఆయన లోకరక్షకుడు కానేరడు. ప్రవచనాలన్నీ ఆయనలో నెరవేరాయి కాబట్టి ఆయన నిజముగా లోకరక్షకుడే. దహించు అగ్నియయైన దేవుడు శరీరధారిగా ఈలోకంలో అడుగుపెడితే ఆయన శక్తికి భూమి భస్మమైపోయింది కాబట్టి తగ్గించుకొని శరీరధారిగా వచ్చాడు. ఆయన సర్వాధికారియైన దేవుడు లోకరక్షకుడు.

**మత్తయి 13:15ఈ ప్రజలు కన్నులారా చూచి, చెవులారావిని, హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నా వలన స్వస్థత పొందకుందునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందము లైనవి, వారు తమ కన్నులు మూసికొనియున్నారు. గనుక మీరు వినుట మట్టుకు విందురుగాని గ్రహింపనే గ్రహింపరు, చూచుట మట్టుకు చూతురుగాని యెంత మాత్రమును తెలిసికొనరు....**

<u>ప్రవచనాలు నెరవేర్పు :</u>

**మత్తయి 12:17-21** ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పినది నెరవేరునట్లు **(అలాగు జరిగెను) అదేమనగా - ఇదిగో ఈయన నా సేవకుడు, ఈయనను నేను ఏర్పరచుకొంటిని, ఈయన నాప్రాణమున కిష్టుడైన నాప్రియుడు ఈయన**

మీద నా ఆత్మనుంచెదను. ఈయన అన్యజనులకు న్యాయవిధిని ప్రచురము చేయును. ఈయన జగడమాడడు, కేకలు వేయడు, వీధులలో ఈయన శబ్ద మెవనికిని వినబడదు విజయ మొందుటకు న్యాయవిధిని ప్రబలము చేయువరకు ఈయన నలిగిన రెల్లును విరువడు మకమకలాడుచున్న అవిసెనారను ఆర్పడు ఈయన నామమందు అన్యజనులు నిరీక్షించెదరు అనునదే.

యెషయ 42:1-3 ఇదిగో నేను ఆదుకొను నాసేవకుడు నేను ఏర్పరచుకొనినవాడు నా ప్రాణమునకు ప్రియుడు అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను. అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును. అతడు కేకలు వేయడు, అరవడు. తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు నలిగిన రెల్లును అతడు విరువడు మకమకలాడుచున్న జనుపనార వత్తిని ఆర్పడు. అతడు సత్యము ననుసరించి న్యాయము కనుపరచును.

యెషయ 11:1,2 యెష్షయి మొద్దునుండి చిగురుపుట్టును, వానివేరుల నుండి అంకురము ఎదిగి ఫలించును.

## <u>మనుష్య కుమారుడుగా ప్రవచనములు</u>

ప్రవచనం :

1.యెషయ 7:14 కాబట్టి ప్రభువు తానేయొక సూచన మీకు చూపును ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.

నెరవేర్పు :

మత్తయి 1:22 ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు.

దానియేలు 7:13 రాత్రి కలిగిన దర్శనములను, నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగు వాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను.

దేవుని కుమారుడిగా ప్రవచనం :

**హోషేయ 11:1.** ఇశ్రాయేలు బాలుడైయుండగా నేను అతని యెడల ప్రేమగలిగి నా కుమారుని ఐగుప్తు దేశములో నుండి పిలిచితిని.

నెరవేర్పు :

**మత్తయి 2:14, 15 .** అప్పుడతడులేచి, రాత్రివేళ శిశువును తల్లిని తోడుకొని, ఐగుప్తునకు వెళ్ళి ఐగుప్తులో నుండి నాకుమారుని పిలిచితిని అని ప్రవక్తద్వారా ప్రభువు సెలవిచ్చినమాట నెరవేర్చబడునట్లు హేరోదు మరణము వరకు అక్కడనుండెను.

ప్రవక్తగా ప్రవచనం :

**ద్వితీయో 18:16.** ఈగొప్ప అగ్నినాకు ఇకను కనబడకుండునుగాక అని చెప్పితివి. ఆ సమయమున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ దేవుడైన యెహోవానీ మధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీ కొరకు పుట్టించును. ఆయన మాట నీవు వినవలెను.

నెరవేర్పు :

**అపొ॥కా॥ 3:22.** మోషే ఇట్లనెను. ప్రభువైన దేవుడు నావంటి యొక ప్రవక్తనుమీ సహోదరులలో నుండి మీకొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను.

**అపొ॥కా॥ 7:37** నా వంటి యొక ప్రవక్తను దేవుడు మీ సహోదరులలో మీకు పుట్టించును. అని ఇశ్రాయేలీయులతో చెప్పిన మోషేయితడే.

**యాజకుడుగా ప్రవచనం :**

**ఆది 14:18.** మరియు షాలేము రాజైన మెల్కీసెదెకు రొట్టెను ద్రాక్షారసమును తీసుకొనినచ్చెను

నెరవేర్పు :

**హెబ్రీ 5:6.** ఆ ప్రకారమే నీవు మెల్కీసెదెకు యొక్క క్రమము చొప్పున

నిరంతరము యాజకుడవై యున్నావు. అనిమరియొకచోట చెప్పుచున్నాడు.

రాజుగా ప్రవచనం :

దానియేలు 7:13. రాత్రి కలిగిన దర్శనములను, నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘాలరూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహా వృద్ధుడగు వాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను. దానియేలు. 7:14. ఆయన రాజ్యము ఎప్పుడు లయము కాదు.

నెరవేర్పు :

యోహాను 18:37, 38. అందుకు పిలాతు నీవు రాజువా ? అని ఆయనను అడుగగా, యేసు నీవన్నట్టు నేను రాజు నే సత్యమును గూర్చి సాక్షమిచ్చుటకు నేను పుట్టితిని. ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని. సత్య సంభందియైన ప్రతివాడును నామాట వినుననెను. అందుకు పిలాతు - సత్యమనగా ఏమిటి ? అని ఆయనతో చెప్పెను.

యేసు బెత్లెహేములో జన్మించాలి ప్రవచనం :

మీకా 5:2 బెత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములో నీవు స్వల్ప గ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును. పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను.

నెరవేర్పు :

మత్తయి 2:5 అందుకు వారు యూదయ బెత్లె హేములోనే, ఏలయనగా యూదయ దేశపు బెత్లెహేమా, నీవు యూదా ప్రధానులలో ఎంత మాత్రమును అల్పమైనదానవు కావు. ఇశ్రాయేలను నా ప్రజలను పరిపాలించు అధిపతి నీలో నుండి వచ్చును. అని ప్రవక్త ద్వారా వ్రాయబడియున్నదనిరి.

మరణం గురించి ప్రవచనం :

యెషయా 53:5 మనయతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగ గొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష

**అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది.**

**నిర్గమ 12:46 మీరు ఒక్కయింటిలోనే దాని తినవలెను. దాని మాంసములో కొంచెమైనను ఇంటిలో నుండి బయటకు తీసికొనిపోకూడదు. దానిలో ఒక్క యెముకనైనను మీరు విరువ కూడదు.**

నెరవేర్పు :

**II కొరింథి 5:21 ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను.**

**యోహాను 19:36 అతని యెముకలలో ఒక్కటైనను విరువబడదు. అను లేఖనము నెరవేరునట్లు ఇవి జరిగెను.**

**I కొరింథి 5:7 క్రీస్తు అను పస్కా పశువు వధించబడెను.**

పునరుత్థానం ప్రవచనం :

**కీర్తన 16:10 ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడచి పెట్టవు – నీ పరిశుద్ధునికుళ్లు పట్టనియ్యవు.**

నెరవేర్పు :

**లూకా 24:46, క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు**

**మత్తయి 22:29 అందుకు యేసు లేఖనములను గాని, దేవుని శక్తిని గాని ఎరుగక మీరు పొరబడుచున్నారు.**

పాత నిబంధనలో ప్రవచనాలు యేసుక్రీస్తులో నెరవేరకపోతే యేసుక్రీస్తు రక్షకుడు ఎలా కాగలడు. పాత నిబంధనలో దేవుని కుమారుడుగా, మనుష్య కుమారునిగా, ప్రవక్తగా, యాజకుడుగా, రాజుగా ప్రవచనాలు వ్రాయబడి యున్నాయి. క్రీస్తు అనే వ్యక్తి ఖచ్చితంగా ఓ.టి. (పా.ని.) లో ప్రవచనాలు తనలో నెరవేర్చుకోవాలి. అప్పుడే ఆయన సరైన రక్షకుడు. అందుకే ప్రవచనాలను నెరవేర్చు కోవటానికే ఇవన్నీ జరిగాయి గాని, యెహోవా వేరు కాదు, యేసుక్రీస్తు వేరుకాదు. ఇద్దరూ

ఒక్కరే. ఇది బైబిల్ చెపుతూ ఉన్న సర్వసత్యము. దీనిని కాదనే హక్కు ఎవరికీ లేదు. బైబిల్ ప్రశ్నకు బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి.

## దేవుని రాజ్యం - యెహోవా సాక్షుల కథనం

ప్రకటన 21:3-5 అప్పుడు - ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది. ఆయన వారితో కాపురముండును. వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారి దేవుడైయుండి వారికితోడై యుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును. మరణము ఇక వుండదు. దు:ఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించి పోయెనని సింహాసనములో నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. అప్పుడు సింహాస నాసీనుడైయున్నవాడు. ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నాడని చెప్పెను; మరియు ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

ప్రకారం మరణం లేని రాజ్యాన్ని యెహోవా దేవుడు స్థాపిస్తాడని, ఈ శరీరంతోనే శాశ్వతంగా బ్రతుకుతామని బోదిస్తారు. కానీ బైబిల్ అలా చెప్పడం లేదు. గమనించండి.

**I కొరింథి 15:50 సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు. క్షయత, అక్షయత స్వతంత్రించుకొనదు.**

**(42వ) మృతుల పునరుత్థానమును ఆలాగే. శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును.**

**యోహాను 3:6శరీరమూలముగా జన్మించినది, శరీరమును ఆత్మమూలముగా, జన్మించినది ఆత్మీయునైయున్నది.**

దేవుని వాక్యం చెప్పని విషయాలను వీళ్ళు మార్చి బోధించడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. బైబిల్ సమాధానమే క్రైస్తవులకు శిరోధార్యం.

**1 యోహాను 4:1 ప్రియులారా, అనేకులైన, అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

దేవుని రాజ్యం ఎలా వస్తుంది ?

**లూకా 17:20దేవుని రాజ్యము ఎప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయన నడిగినపుడు ఆయన దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు.**

**(21వ) ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము, మీ మధ్యన వున్నది గనుక ఇదిగో ఇక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను.**

దేవుని రాజ్యం - లక్షణాలు :

**1 కొరింథి 4:20దేవుని రాజ్యము మాటలో కాదు శక్తితోనేయున్నది.**

**రోమా 14:17దేవుని రాజ్యము, భోజనము, పానము కాదుగాని నీతియు, సమాధానమును పరిశుద్ధాత్మ యందలి ఆనందమునైయున్నది.**

**యోహాను 18:36 యేసు నారాజ్యము ఈలోక సంబంధమైనది కాదు, నా రాజ్యము లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురుగాని, నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదనెను.**

దేవుని రాజ్యం అనేమాట మత్తయి సువార్తలో 50 సార్లు క్రొత్త నిబంధన మొత్తం మీద 140 సార్లు కన్పిస్తుంది.

(మత్తయి 5:3–10, 6:10,33, 7:21, 13:11, 16:28, 21:43 యోహాను 3:3, 18:36, అపొ॥కా॥ 1:3,6, 14:22 రోమా 14:17 × కోరింథి 4:20, 6:9,10, 15:24, 40, గలతి 5:21, ఎఫెసి 5:5, కొలస్సి 1:13, హెబ్రీ 1:8 ప్రకటన 1:9 గమనించండి)

దేవుని రాజ్యమంటే ఆధ్యాత్మిక పరిపాలన. దాని మూలాధారము పరలోకంలో ఉన్నది. దేవుని రాజ్యమంటే మనుష్యుల హృదయాలలో దేవుడు పరిపాలించడం అని అర్థం వస్తుంది. బా॥ యోహాను, యేసుక్రీస్తు కూడా దేవుని రాజ్యం దగ్గరగా ఉందని చెప్పారు. ఇది నీడలాంటిది. అసలు రాజ్యంను శరీరాలు స్వతంత్రించుకోలేవు.

దేవుని సన్నిధిలో ఆత్మలకు మాత్రమే అవకాశం. దీనిని శరీరాలతో పోల్చడం సరికాదు. లేఖనాలు ఆత్మసంబంధమైన విషయాలను మాత్రమే బోధిస్తున్నాయి.

**ఎవరికి సాక్షులుగా ఉండాలి ?**

పాత నిబంధనలో యెహోవాకి సాక్షులుగా ఉండాలని ఉన్నది.

**యెషయా 43:12ప్రకటించినవాడను నేనే, రక్షించినవాడను నేనే, దాని గ్రహింజేసిన వాడను నేనే, యే అన్య దేవతయు మీలో నుండి యుండలేదు. నేనే దేవుడను మీరే నాకు సాక్షులు, ఇదే యెహోవా వాక్కు.**

**యెషయా 44:8మీరు వెరవకుడి, భయపడకుడి పూర్వ కాలమునుండి నేను నీకు ఆ సంగతి వినిపించి తెలియజేయలేదా ? మీరే నా సాక్షులు, నేను తప్ప వేరొక దేవుడున్నాడా ? నేను తప్ప ఆశ్రయ దుర్గమేదియు లేదుఉన్నట్టు నేనెరుగవు.**

పై వచనాలను బట్టి యెహోవా సాక్షులు ఒక డినామినేషన్‌గా అవతరించారు. లేఖనాలను తప్పుగా అర్థం చేసుకొని, తప్పుగా బోధిస్తూ క్రైస్తవులను తప్పు మార్గంలో నడిపిస్తున్నారు. మరి క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తుని గూర్చిన విషయాలు వీరికి అవసరం లేదా ? **యెషయ. 31:34 అర్థం ఏమిటి** ?

**లూకా 24-47,48 యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయనపేరట మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులు.**

**యోహాను 15:27మీరు మొదటనుండి నా యొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్య మిత్తురు.**

**అపొ॥కా॥ 1:8 అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను, భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.**

**అపో॥కా॥2:32 ఈ యేసును దేవుడు లేపెను. దీనికి మేమందరము సాక్షులము**

**అపో॥కా॥ 3:15 మీరు జీవాధిపతిని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను; అందుకు మేము సాక్షులము.**

**అపో.కా. 5:32 మేమును, దేవుడు తనకు విధేయులైనవారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమైయున్నామని చెప్పిరి.**

**1 కొరింథి 15:15 దేవుడు క్రీస్తును లేపెననవి, ఆయనను గూర్చి మేము సాక్ష్యము చెప్పియున్నాము గదా ? మృతులు లేపబడిన యెడల దేవుడాయనను లేపలేదు గనుక మేమును దేవుని విషయమైఅబద్ధపు సాక్షులుగా అగపడుచున్నాము.**

**1 పేతురు5:1 తోటిపెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు మహిమలో పాలివాడునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను.**

పై వచనాలను బట్టి బైబిల్ బోధిస్తున్న వాక్యాన్ని బట్టి క్రైస్తవులు అయినవారు ఎవరికి సాక్షులుగా ఉండాలి? యెహోవా సాక్షులుగానా ? యేసుక్రీస్తు సాక్షులుగానా ఆలోచించండి. దేవుని వాక్యాన్ని మార్చే హక్కు వీరికి ఎవరిచ్చారో ?

## వెయ్యేళ్ళ పరిపాలన శరీరంతోనా ???

యెహోవా సాక్షులు శరీరంతోనే అంటున్నారు.మరి ఈ లేఖనాలు అర్థాలు ఏమిటి ?

**ప్రసంగి 12:7 మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును. ఆత్మదాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును.**

**1 థెస్సలోనికి 4:14-17 యేసుమృతి పొంది తిరిగిలేచెనని మనము నమ్మిన యెడల, అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడా వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభు మాటను బట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడ వరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను, పరలోకము నుండి ప్రభువు**

దిగి వచ్చును. క్రీస్తునందుండి మృతులైన వారు మొదటలేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడా ఉందుము.

1 కొరింథి 15:50 సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా ఏరక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొననేరవు. క్షయత, అక్షయతను స్వతంత్రించుకొనదు.

(52వ) ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను. మనమందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూరమ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూరమ్రోగును, అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు. మనము మార్పు పొందుదుము.

యోహాను 18:36 యేసు – నా రాజ్యము యీలోక సంబంధమైనది కాదనెను.

యేసు ప్రభువే దేవుని రాజ్యము ఈ భూమి మీద వుండదు అని చెప్తుంటే యెహోవా సాక్షులు, ఈ భూమి మీద యెహోవా రాజ్యము స్థాపిస్తాడని చెప్పడం బట్టి చూస్తుంటే, యేసు ప్రభువు అబద్ధం చెప్పినా వుండాలి, వీళ్ళు అబద్ధాన్ని నమ్ముతూ అయినా వుండాలి... ఆలోచించండి.

1 పేతురు 3:10-12 అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆదినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కటమైన వేండ్రముతోలయమైపోవును. భూమియ దానిమీదనున్న కృత్యములును కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమై పోవునవిగనుక, ఆకాశములు రవులుకొనిలయమై పోవునట్టియు, పంచ భూతములు మహా వేండ్రముతో కరిగిపోవునట్టియు, దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో ఆపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను.

యెషయ 24:19 భూమి బొత్తిగా బద్దలై పోవుచున్నది. భూమి కేవలము

**తునకలైపోవుచున్నది. భూమి బహుగా దద్ధరిల్లుచున్నది.**

**ప్రకటన 6:14 మరియు ఆకాశమండలము చుట్టబడిన గ్రంథమువలెనై తొలగిపోయెను. ప్రతి కొండయు ప్రతి ద్వీపమును వాటి వాటి స్థానములు తప్పెను.**

భూమిని దేవుడు లయం చేస్తుంటే ఏ భూమి మీద, ఏ శరీరంతో యెహోవా సాక్షులు జీవిస్తారో వారే ఆలోచించు కోవాలి.???

### మానవ జీవితాలను శాసిస్తున్నది

# దేవుడా? జ్యోతిషశాస్త్రమా?

### బైబిల్ Vs జ్యోతిష శాస్త్రము.

క్రొత్త సంవత్సరము వచ్చిందంటే ప్రతి ఒక్కరూ జాతకాలు చూపించుకోవడానికి ,తమ జీవితాలు ఆ సంవత్సరములోనైనా బాగుంటాయా? లేదా అనేవిషయాలు తెలుసుకోవడానికి, తమ పిల్లలకు పెళ్లిళ్లు అవుతాయా? లేదా? తమకు ఉద్యోగాలు వస్తాయా? లేదా? ఇలా రకరకాలుగా తమ జీవితాలలో జరుగబోయే విషయాలను తెలుసుకోవాలని, ఒకవేళ ఏదైనా  జాతకంలో ఇబ్బందులు ఉంటే తాయిత్తులు, పూజలు, పుణ్యనదుల స్నానాదులు, రుద్రాక్షలు ధరించడం, రాగిరేకుల మీద మంత్రాలు,దాన ధర్మాలు వంటివి చేయడం ద్వారా, లేదా రంగు రాళ్ల ఉంగరాలను ధరించుకోవడం ద్వారా భవిష్యత్తును మార్చుకోవాలని ఆశతో ప్రతి ఒక్కరు వేలకు వేలు రూపాయలను తగలపెడుతున్నారు. వారికి మేలు జరుగితే తమ తాయిత్తు మహిమ అంటారు, లేకపోతే తాము చెప్పింది సరిగా ఆచరించలేదని అంటారు జ్యోతిష్యులు. ఇదొక ట్రెండ్ అయితే ఇటీ వల కాలంలో రంగు రాళ్ళను ధరించడం మాత్రమే కాకుండా పేరులో చిన్న మార్పుల ద్వారా అదృష్టాన్ని పొంద వచ్చని టి.విలలో ప్రచారాలు మొదలు పెట్టారు. కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయాలు ఏమిటంటే ఈ మోసగాళ్ల భారీన పడుతుంది చదువులేని పామరులు కాదు. ప్రొఫెషనల్ గా చదువుకున్నవారు. డాక్టర్లు,ఇంజనీరులు వంటి ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే కాదు రాజకీయనాయకులు కూడా ఈ మోసాలలో చిక్కుకుంటున్నారు.

తమ కష్టాన్ని నమ్ముకున్నవారు ఇలాంటి జ్యోతిష్యుల వలలో పడనప్పటికీ ఏ పనీపాటా లేనివారు చేసే ప్రచారాలను బట్టి చాలా మంది మోసపోతున్నారు. పేదవారు తమ ఆస్తులను సైతం అమ్మేసి ఈ మోసగాళ్లు చెప్పే వాటిని

అనుసరిస్తున్నారు. చాలా బాధాకరమైన విషయాలు ఇవి. రోజుకో రకమైన జ్యోతిష్యం పుట్టుకొస్తుంది. రంగురాళ్లు, పేరు మార్పు, కోయ జ్యోతిష్యం,నెంబరు జ్యోతిష్యం ఇలా ఈ మోసం రోజుకో రంగు పులుముకొని, గంటకో ఆకారాన్ని మార్చుకొని ప్రజల మధ్య విలయతాండవం చేస్తుంది. ఎంతో ఆధునికముగా,టెక్నికల్‌గా అభివృద్ధి చెందినా సత్యాన్ని అలోచించక ప్రజలు మోసపోతూనే ఉన్నారు.

పూర్వకాలం జ్యోతిష్యులు తమకు మానవాతీత శక్తులు ఉన్నాయని, తమకు దివ్యదృష్టి ఉన్నదని నమ్మించేవారు. మానవులను సెంటిమెంట్‌ని ఆధారం చేసుకొని మోసం చేసేవారు.

## <u>జ్యోతిష శాస్త్రం అంటే ఏమిటి?</u>

భవిష్యత్‌ను గురించి చెప్పే జ్ఞానాన్ని జ్యోతిష శాస్త్రము అనవచ్చు. జ్యోతిష్యం అనేది ప్రాచీన విద్యగా కనిపిస్తుంది.జ్ఞానం తెలియని అమాయకులను, తాము మాత్రమే మేధావులము, దైవాంశ సంభూతులము, భవిష్యత్ తెలిసిన జ్ఞానులమని నమ్మించడం, మోసగించడం దీని లక్షణముగా కన్పిస్తుంది. పూర్వ కాలము హస్త సాముద్రికా శాస్త్రము, చిలుక జ్యోతిష్యము, ఏకముఖి రుద్రాక్షలు, రాగిరేకుల మీద మంత్రాలు, పూనకము వంటి అనాగరిక విషయాలతో ప్రజలను మోసం చేసేవారని చరిత్రలో అందరికీ తెలిసిన విషయమే.కంప్యూటర్ యుగంలో కూడా ఈ మోసం బలంగా జరుగుతుంది. కాకపోతే రూపం మార్చుకొని రంగురాళ్లు ధరించడం, పేరులో కొన్నిమార్పులు చేయడం, వంటి రూపములో అఫిషియల్ ఛీటింగ్ జరుగుతుంది. విధానం ఒక్కటే కాలాన్నిబట్టి కంప్యూటర్ జ్యోతిష్యంగా రూపు మారింది. వీటిని గురించి బైబిల్ ముందే తెలియజేసింది.

**<u>యాకోబు. 3:15.</u> ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చునది కాకా భూసంభందమైదియు, దయ్యముల జ్ఞానము వంటిదియునైయున్నది.**

**(1రాజులు. 22:22, 1 తిమోతి 4:1 గమనించండి)**

జ్యోతిష శాస్త్రం ఆకాశ నక్షత్రాలను కూడా విడిచిపెట్టలేదు. కాశంలో నక్షత్రరాశు లను బట్టి పంచాంగములను, గంటల పంచాంగములను తయారు చేశారు. ఆకాశ

నక్షత్రాలను గుణించి యమగండము,రాహుకాలము, గుళిక కాలము, మంచిరోజులు, చెడ్డరోజులు వంటి సెంటిమెంటు విషయాలను మానవులలో కలిగించి వారు భయపడుట ద్వారా పూర్తిగా తమకు లోబడి జీవించే దుస్థితికి జ్యోతిష శాస్త్రము మానవులను దిగజార్చివేసింది. ఆధునిక మానవుడు కూడా తన మనస్సాక్షి చెప్పినట్లు కాకుండా తనను శాసిస్తున్న జ్యోతిష శాస్త్రము చెప్పినట్లు చేస్తున్నాడంటే ప్రపంచం జ్యోతిష శాస్త్రానికి ఎంతగా బానిసగా మారిందో అర్థం చేసుకోవాలి.

ఆకాశ నక్షత్రాలు, రాశులు మానవ జాతకాలకు మూలాధారాలు కానేకావు అని దేవుని జ్ఞానము మొత్తుకుంటున్నా మనిషి దేవుని మాట వినడం లేదు. బైబిల్‌ని మత గ్రంథముగా దేవుడిని మత ప్రవక్తగా చూస్తున్నారే తప్ప సర్వసత్యాన్ని ఆలోచించడం లేదు. నక్షత్రాల పేర్లు జ్యోతిష శాస్త్రంలో ఉన్నాయంటారు జ్యోతిష్యులు. అవి ఏమిటంటే. అశ్వని, భరణి, కృత్రిక,రోహిణి,పుష్యమి, ఆశ్లేష, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, ........ మొ॥నవి. వీటిని గురించి బైబిల్ మాత్రమే చెప్పినదని, వాటిని సృష్టించడంలో దేవుని ఆలోచనలు వేరని, ఈ నక్షత్ర రాశులకు భూమిమీద వాతావరణానికి సంభందం ఉన్నదని బైబిల్ ఏనడో చెప్పినది. ఆబైబిల్ ఆకాశ నక్షత్రాలను గురించి వేల సంవత్సరాలనుండి ఏమి చెపుతుందో గమనించండి.

**<u>యోబు. 38:32</u>. కృత్రిక నక్షత్రములను నీవు బంధించగలవా? మృగశీర్షకు కట్లు విప్పగలవా? ఆకాశ మండలపు కట్టడలను నీవెరుగుదువా? దానికి భూమిమీద ఉన్న ప్రభుత్వమును నీవు స్థాపించగలవా?**

**<u>కీర్తన : 19:1-4</u>. ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది.వాటి కొలనూలు(భూమి ఆకర్షణ శక్తి)భూమి అంతటా వ్యాపించి యున్నది.**

**<u>కీర్తన. 104:19</u>. ఋతువులను తెలుపుటకై ఆయన చంద్రుని నియమించెను. (ఋతువుల వలన భూమిమీద ఎండాకాలం, చలికాలము,వర్షాకాలము ఏర్పడతాయి)**

**<u>కీర్తన. 74:165,17</u>. పగలు నీదే, రాత్రి నీదే సూర్యచంద్రులను నీవే**

**నియమించితివి.భూమికి సరిహద్దులను నియమించినవాడవు నీవే. (ఋతువులను)వేసవికాలమును,చలికాలమును నీవే కలుగ జేసితివి.**

**యిర్మియా. 31:35. పగటి వెలుగునకై సూర్యుని, రాత్రి వెలుగునకై చంద్ర, నక్షత్రాలను నియమించువాడు.**

దేవుడు మానవుని సంక్షేమము కోసం భూమిమీద నరునికి కావలసిన కాలములు ,ఋతువులు ఏర్పాటు కోసం ఆకాశంలో నక్షత్రాలను సృష్టిస్తే మానవుడు దేవుని వెక్కిరిస్తూ దేవుడు చేసిన సృష్టిని పూజించడమే కాక, వాటిని జాతకాలకోసం వాడుకోవడం విచారకరము.మానవుని వికృత చేష్టలకు విసిగి పోయిన దేవుడు చాలా బాధ పడుతున్నాడు.

**ఆది. 6:3. అప్పుడు యెహోవా! నా ఆత్మ నరులతో ఎల్లప్పుడు వాదించదు.వారు తమ అక్రమ విషయములలో నరమాత్రులైయున్నారు.**

**6,7 వచనాలు. తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయంలో నొచ్చుకొనెను.**

**ప్రసంగి. 7:29. దేవుడు నరులను యధార్థవంతులుగా సృష్టించెను గానీ, వారు వివిధ తంత్రములను ఏర్పరచుకున్నారు. (ఆది. 1:27)**

మానవుడు కన్నతండ్రియైన దేవుని భరించరాని దు:ఖానికి గురిచేసి , దేవుడు సృష్టించిన సృష్టములను పూజిస్తూ, మానవాళి మనుగడ కోసం చేసిన ఆకాశ నక్షత్రాను జ్యోతిష్యం పేరుతో దేవుని స్థానాన్ని ఆక్రమింపజేసి మానవ హృదయాలలో సృష్టికర్తకు బదులుగా జ్యోతిష్యశాస్త్రానికి స్థానమిచ్చి సాధించింది ఏమైనా ఉన్నదా అంటే!!! ఏమీ లేదనే చెప్పాలి. ధనాన్ని సంపాదిస్తున్నాడు. కానీ ధనం అనేది నరకాన్ని తప్పించదు. దేవుని సంపాదించి పెట్టదు.

ఒకనికి కలిమి విస్తరించుట జీవమునకు కారణం కాదని బైబిల్ ఎప్పుడో చెప్పేసిందని గ్రహించాలి.

## చర్చాంశనీయము.

1. జ్యోతిష శాస్త్రము అతి పురాతన మైనది, మూఢనమ్మకము దీనిలో ఎంత మాత్రము నిజము లేదు.

**1)జ్యోతిష్యులు బబులోనులో కోకొల్లలు:**

**దానియేలు. 22:10. కాగా రాజు తాను కనిన కలలను తెలియ చెప్పుటకై శకున గాండ్రను, గారడీ విద్య గల వానిరి,మాంత్రికులను, కల్దీయులను పిలువనంపుడని ఆజ్ఞ ఇయ్యగా వారు వచ్చి రాజు సముఖమున నిలిచిరి**

**10 వ. అందుకు కల్దీయులు ఈలాగు ప్రత్యుత్తరమిచ్చిరి. భూమిమీద ఏ మనుష్యుడు రాజు అడిగిన సంగతి చెప్పజాలడు.**

**2) భవిష్యత్ తెలుసుకోవడానికి జ్యోతిష్యుల దగ్గరకు వెళ్లడం వెర్రితనము.**

**యెషయ.47:11-13. కీడు నీ మీదకు వచ్చును, నీవు మంత్రించి దాని పోగొట్టుకొన జాలవు. ఆ కీడు నీ మీద పడును. దాని నివారించుటకై నీవు ప్రాయశ్చిత్తం చేయజాలవు.**

**1కొరింథి: 1:20.ఈ లోక జ్ఞానమును దేవుడు వెఱ్రితనముగా చేసి యున్నాడు. (1కొరింథి.3:19 గమనించండి)**

**3.మానవుడు తాను వెదకి తెలుసుకోవాలని అనుకున్న దాన్ని కని పెట్టలేక పోయాడు.**

**ప్రసంగి: 6:12. నీడవలే తమ దినములన్నియు వ్యర్థముగా గడుపుకొను మనుష్యులు బ్రతుకునందు ఏది వారికి క్షేమకరమైనదో ఎవరికి తెలియును.**

**ప్రసంగి. 8:17సూర్యుని క్రింద జరుగు క్రియలు (జ్యోతిష్యం ద్వారా) మనుష్యులు కనుగొనుట లేదనియు, కనుగొనవలెనని నరులు ఎంత ప్రయత్నించినను వారు కనుగొనుట లేదనియు, దాని తెలుసుకొనవలెనని జ్ఞానులు(జ్యోతిష్యులు) పూనుకొనినను వారైనను కనుగొనజాలరని నేను తెలుసుకొంటిని**

**4.కాలాలు,సమయాలు నిర్ణయించడం మానవుని పనికాదు.**

అపో॥కా॥ **1:7.** కాలమును, సమయమును, తండ్రి తన స్వాధీనమందుంచుకొనియున్నాడు. వాటిని తెలుసుకొనుట మీ పని కాదు

దానియేలు: **2:21,22** ఆయన కాలములను, సమయములను మార్చువాడైయున్న రోజులను త్రోసివేయుచు నియమించుచూఉన్నాడు

**5.చరిత్ర గతులు, రాజకీయ మార్పులు దేవుని ఆధీనములో ఉన్నాయి.**

దానియేలు : **4:26.** సర్వోన్నతుడైన దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియై యున్నాడని, తానెవరికి దానిననుగ్రహిచంప నిశ్చయించునో దానిననుగ్రహించును.

**1** సమూయేలు: **2:6,8**వ.జనులను సజీవులు గాను,మృతులుగాను చేయువాడు యెహోవాయే, పాతాళమునకు పంపుచూ,అందులోనుండి రప్పించువాడు ఆయనే.

యిర్మీయా **27:5.** అధిక బలము చేతను, చాచిన బాహువుచేతను భూమి మీద ఉన్న నరులను,జంతువులను నేను సృజించి ఎవరికిచ్చిన నాకు న్యాయమని తోచునో వారికే ఇచ్చుచున్నాను.

**6.రేపు ఏమి సంభవించునో ఏ మానవుడికీ తెలియదు.**

యాకోబు **4:14.** రేపేమి సంభవించునో మీకు తెలియదు, మీ జీవమేపాటిది. (మత్తయి**6:34**)

యోబు **7:7.** నాజీవము వట్టి ఊపిరియే.

కీర్తన **39:5.** నీ సన్నిధిని నా ఆయుష్కాలము లేనట్టే యున్నది.

కీర్తన **102:5.** పొగ ఎగిరిపోవునట్టుగా నా దినములు తరిగిపోవుచున్నది.

(కీర్తన**144:4,/1** పేతురు **1:24/** సామెతలు **27:1**)

## ముగింపు

జ్యోతిష శాస్త్రాన్ని మూర్ఖముగా అనుసరిస్తున్న వారికి, జ్యోతిష శాస్త్రానికి బైబిల్ విసురుతున్న సవాలు.

**యోబు: 12:10. జీవరాశుల ప్రాణములు,మనుష్యులందరి ఆత్మలు ఆయన వశమున ఉన్నవి.**

**అపో॥కా॥ 1:7. కాలమును, సమయమును, తండ్రి తన స్వాధీనమందుంచుకొనియున్నాడు.**

**ప్రసంగి: 6:12. నీడవలే తమ దినములన్నియు వ్యర్థముగా గడుపుకొను మనుష్యులు బ్రతుకునందు ఏది వారికి క్షేమకరమైనదో ఎవరికి తెలియును.**

విజ్ఞులయిన వారు ఆలోచించవలసిన విషయాలు ఇవి. భవిష్యత్‌ని గురించి చెప్పి అమాయకులను మోసగిస్తున్న మనిషి ఈ లోకంలో అదృష్టమును గురించి మాయమాటలు చెపుతున్నాడని , వీటి వలన ఈ జీవితానంతరం కలుగు నరకము నుండి తప్పించలేదని గ్రహించాలి. దెయ్యంచేతిలో కీలు బొమ్మగా మారడానికి మానవుడు ఇష్టపడుతున్నాడు గానీ, దేవుడు చెప్పే సర్వసత్యాన్ని ఆలోచించడానికి ఇష్టపడక పోవడం చాలా దురదృష్టకరమైన విషయం. దేవుని పోలికగా సృష్టించబడిన మానవుడు దెయ్యం చేతిలో కీలుబొమ్మగా మారు జ్యోతిష్యమనే పేరుతో మోసం చేస్తూ దేవుని స్థానాన్ని ఆక్రమించాలని చూస్తున్నాడు.

బైబిల్‌లో దేవుడు వ్రాయించిన ఒక భయంకరమైన నిజం చదవండి.

**2 థెస్సలోనిక 2:7. ధర్మవిరోధ సంభంధమైన మర్మము ఇప్పటికే క్రియ చేయుచున్నది.**

**యాకోబు. 3: 15. ఇది దెయ్యాల జ్ఞానము.**

**2 కొరింథి.4:4. క్రీస్తు మహిమను కనపరచు సువార్త ప్రకాశమానము లోకములోఉన్న వారికి ప్రకాశించకుండునట్లు ఈ యుగ సంభంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రాలకు గ్రుడ్డితనము కలుగ చేసెను.**

సర్వాంతర్యామియైన మహాదేవుడు, భూమికి, ఆకాశములకు ఏకైక ప్రభువు, భూత,వర్తమాన,భవిష్యత్ కాలములలో సార్వభౌమాధికారియైన దేవుడు చెప్పినదే భూమిమీద ఇంతవరకు జరిగినది. జరుగుతోంది. జరుగబోతుంది........

**ఆమేన్**

# క్రైస్తవ జ్యోతిష్యులు.

భక్తి, దేవుని సేవ ముసుగులో క్రైస్తవులేను తప్పుదారిపట్టిస్తూ,
దేవుని రాజ్యాన్ని నాశనం చేస్తున్న దొంగలు, క్రైస్తవ ద్రోహులు

లోకంలో క్రైస్తవేతరులలో జ్యోతిష్యులు ఉన్నారు, మరి క్రైస్తవుల మధ్యలేరా? అపవాది అన్యులనే కాదు క్రైస్తవులను మరి భయంకరంగా మోసం చేస్తున్నాడు. క్రైస్తవేతరుల మధ్య జ్యోతిష్యులు తెలియక దేవునికి విరోధంగా బ్రతుకుతున్నారు. క్రైస్తవుల మధ్య ఉన్న దొంగ జ్యోతిష్యులు దేవుని గురించి తెలిసే వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, ఎదుటి వారిని విశ్వాసం నుండి తప్పించి అనేక మంది జీవితాలను నాశనం చేస్తున్నారు. దేవుని పిలుపును అందుకొని దేవుని సేవ చేసేవారు ఒక రకం అయితే, ఏ పనీ లేక లోకంలో బ్రతకలేక సేవకుల అవతారమెత్తి ధనం కోసం క్రైస్తవులను మభ్యపెట్టేరకం మరొక రకం. ప్రవచనాలు,స్వస్థతలు పేరున వీరు చేయని ఘోర కార్యక్రమాలు లేవు.దేవుని రాజ్యాన్ని నాశనం చేయడం వీరి ప్రధాన కర్తవ్యం.వీళ్లు డైరెక్టుగా క్రైస్తవులను నాశనం చేయరు. బోధకుల వేషం వేసుకుని బైబిల్ చదవని అమాయకులయిన క్రైస్తవులను నిర్దాక్షిణీయంగా ఆత్మీయంగా చంపేస్తుంటారు.

**2కొరింథి.11:13-15.ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తులుల వేషము ధరించుకొను వారైయుండి దొంగ అపొస్తలులును,మోసగాండ్రగు పని వారునైయున్నారు , ఇది ఆశ్చర్యం కాదు, సాతాను తానే వెలుగుదూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు.**

వీరు దేవుని ప్రజలను రక్షణ పొందిన వారిని కనికరించరు. వారి స్వార్థం కోసం దేవుని వాక్యాన్ని ఎలాగయినా మారుస్తారు. రక్షణను గురించి చెప్పరు. సోది

చెపుతుంటారు, ప్రవచనాలు చెప్పి భయపెడతారు.ప్రవచన వరం ఉన్నదని అబద్దాలు చెపుతారు, స్వస్థతా వరం ఉన్నదని అబద్దాలు నమ్మిస్తారు. దేవుని వాక్యం మీద నుండి మనస్సును మళ్లిస్తారు. తుదకు భక్తి ముసుగులో నరకానికి తీసుకెళతారు. క్రీస్తు సిలువలో చేసిన త్యాగాన్ని నిరుపయోగం చేస్తారు. వీరు ఎవరో కాదు. పాష్టర్లే. పాష్టర్ల వేషం ధరించుకున్న అబద్ధ బోధకులు. వీరిని గురించి యేసు క్రీస్తు ముందుగానే చెప్పాడు.

**యోహాను. 16:2.మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొనుకాలము వచ్చుచున్నది.**

ఇలాంటి వారు స్వస్థతా ప్రార్థనలు చేస్తానంటారు,దొంగ సాక్ష్యములు చెపుతారు. దేవుడు మాట్లాడాడని అబద్ధం చెప్పి దైవదూషన చేయుటకు వెనుకాడరు.వీరిని గురించి బైబిల్ ముందే చెప్పింది.కొంత మంది తాము ప్రవక్తలమంటారు, కొంతమంది అపోస్తలులమంటారు. వాక్యం తెలియని క్రైస్తవులను నిర్దాక్షణీయంగా మోసం చేస్తుంటారు. అందుకే ఎవరి ఆత్మను వారే రక్షించుకునే రోజులు రావాలి. ఎఫెసు సంఘంలో క్రైస్తవులు తెలివైన వారు. దొంగ బోధకులను పట్టుకున్నారు. గమనించండి.

**ప్రకటన 2:2అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివి.**

అపోస్తలులు అంటే ఆది సంఘస్థాపకులు క్రీస్తుచేత నియమించబడినవారు. ఈ రోజున ప్రతి ఒక్కడు నేనే అపోస్తలుడిని అని ప్రకటించుకుంటున్నాడు. క్రొత్త నిబంధనలో ప్రవక్తలు లేరు, అపోస్తలులు లేరు.ఈ కాలంలో సేవకులు అని పిలువబడుచున్నారు. అపోస్తలులు అని చెప్పుకునేవారు రెండు లక్షణములు కలిగి యుండాలి అని బైబిల్ తెలియజేస్తుంది.

**1. యేసుక్రీస్తు ని చూచి ఉండాలి.**

**అపో.కా. 1: 21,22. యోహాను బాప్తీస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్దనుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు ఆయన**

**మన మధ్య సంచరించుచుండిన కాలమంతయూ మనతో కలిసియున్న వీరిలో ఒకడు మనతో కూడా ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుట అవశ్యమని చెప్పెను.** (23 వచనమును గమనించండి.)

**2. అపోస్తలుల చిహ్నములు కలిగియుండాలి.**

**2 కొరింథి. 12:12. సూచక క్రియలను అద్భుతములను మహత్కార్యములను చేయుట వలన అపోస్తలునియొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనపరచబడెను.**

మరి ఇప్పుడు అపోస్తలులు పై లక్షణాలు కలిగి యున్నారా? ఎప్పుడో సూచక క్రియలు చేశాము అంటారు. ఇప్పుడు చెయ్యమంటే చెయ్యలేరు. కొంతమందిని అమాయకులను వంతలు పాడించుకుంటూ దేవుని జనాంగాన్ని నాశనం చేస్తున్నారు. ఈ రకమైన మోసగాళ్లు ఇప్పుడే కాదు ఆనాడు ఉన్నారు. ఎఫెసు సంఘము ఈ మోసగాళ్లను కనిపెట్టి ఉన్నది. అందుకే దేవుడు మెచ్చుకుంటున్నాడు.

**ప్రకటన 2:2 అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధీకులని నీవు కనుగొంటివి.**

ప్రవక్తలు నేడు ఉన్నారా?

**హెబ్రీ 1:1 పూర్వకాలమున నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను.**

ఈనాడు ప్రవక్తలు లేరు అని దేవుని వాక్యం స్పష్టంగా తెలియజేస్తుంది. మరి ఈనాడు ప్రవక్తలు అని పేరు పెట్టుకుంటున్నవారు బైబిల్ చదవరా? వీరు వాక్యాన్ని అర్థం చేసుకోరా? ఈ కాలంలో అపోస్తలలు లేరు, ప్రవక్తలు లేరు.

వాక్యమే సుప్రీమ్. ఎవరయినను రక్షణ పొందాలన్నా, స్వస్థత పొందాలన్నా దేవుని వాక్యము ద్వారానే జరుగుతుంది. వినుట వలన విశ్వాసము కలుగును, అది క్రీస్తును గూర్చిన మాట వలన.

## ఆధునిక క్రైస్తవుల విధి

**యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలులోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**2 కొరింథి.11:13-15. ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలులవేషముధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**1.తిమోతి. 4: 1,2 అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.**

**యాకోబు 3:15. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

**యోహాను 16:2. వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదురు; మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొనుకాలము వచ్చుచున్నది.**

ఎవరి ఆత్మలకు వారే ఉత్తరవాదులు, క్రైస్తవ్యమా ఏమి వింటున్నామో, దేనిని ఆచరిస్తున్నామో వాక్యపు వెలుగులో పరీక్షించుకోవడం తప్పని సరి. లేకపోతే కలిగే ఆత్మసంభందమైన అనర్ధాన్ని ఈ లోకంలో కరెన్సీ పూర్తిచేయలేదు, రక్షించలేదు..........

# దేవదూతలు మనుష్యకుమార్తెలను పెళ్లిళ్లు చేసుకున్నారా?

**ఆది : 6:1-6**

**నరులు భూమి మీద విస్తరింపనారంభించిన తరువాత కుమార్తెలు వారికి పుట్టినప్పుడు, దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కని వారని చూచి వారందరిలో తమకు మనస్సు వచ్చిన స్త్రీలను వివాహంచేసికొనిరి. అప్పుడు యెహోవా-నాఆత్మ నరులతో ఎల్లప్పుడు వాదించదు. వారుతమ అక్రమ విషయంలో నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూట ఇరువదియేండ్లు అగుననెను. ఆ దినములలో నెఫీలీలను వారు భూమి మీదనుండిరి. తరువాతను ఉండిరి. దేవుని కుమారులు నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారు పిల్లలను కనిరి, పూర్వకాలమందు పేరుపొదిన శూరులు వీరే. నరుల చెడుతనము భూమి మీదగొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలం చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.**

బైబిల్‌లో ఈ సంఘటన క్రైస్తవుల మధ్య వివాదస్పద సబ్జెక్టుగా మారింది. అనేకమంది బోధకులు సందర్భాలను అర్థం చేసుకోకుండా దేవునికుమారులంటే దేవదూతలని, మనుష్య కుమార్తెలంటే మానవులని, దేవదూతలకి, మనుషులకి పెళ్ళిళ్ళు చేస్తున్నారు. పూర్వకాలం నుండి గమనిస్తే జంతువులకు మనుషులకు పెళ్ళిళ్ళు చేసిన సంఘటనలున్నాయి, దెయ్యాలకు మనుషులకు పెళ్ళిళ్ల చేశారు, దేవతలకు, రాక్షసులకు పెళ్ళిళ్ళు చేశారు. ఇలా విచిత్రమైన పెళ్ళిళ్ళు ఇతహాసాలలో సందర్భాన్ని బట్టి చేసిన సంఘటనలు ఉన్నాయి. లాభం ఉందంటే మనుషులకి ప్రకృతిలో దేనితోనైనా పెళ్ళిళ్ళు జరిపే సంస్కృతి ఉన్న భూమి మీద క్రైస్తవులలో కూడా విచిత్ర వివాహాలు చేసే పెళ్ళిళ్ళ పేరయ్యలు బయలుదేరారు. వారు చేసిన పెళ్ళే దేవదూతలకు, మానవస్త్రీలకు జరిగిన పెళ్ళి. ఇది లేఖనాల సమర్ధనీయంకాదు. బైబిల్ అలా బోధించలేదు.

బైబిల్ అలంకార రూపంలో వ్రాయబడినది. దీనిని **"యాంత్రోమార్ఫిజమ్"** అంటారు. పామరులకు సైతం అర్థం అయ్యేరీతిలో బైబిల్ వ్రాయబినది. ఈ బైబిల్‌లో ఉన్న జ్ఞానం సులువుగా అర్థం కావాలనే దేవుడు ఇలా వ్రాయించాడు.

యేసుక్రీస్తు గొర్రెపిల్లతో పోల్చబడ్డాడు, గొర్రెపిల్ల కాదు, అటువంటి లక్షణాలు ఉన్నవాడని అర్థం. అపవాది ఘట సర్పంతో పోల్చబడ్డాడు నిజంగా ఘటసర్పం కాదు. అటువంటి లక్షణాలు కల్గినవాడు అని అర్థం గుణలక్షణాలను పోల్చి చెప్పడాన్ని యాంత్రోమార్ఫిజం అంటారు.

ప్రకటన గ్రంధంలో నలుగురు స్త్రీల వర్ణన వ్రాయబడియున్నది.

**1.యెజబేలు :** సంఘంలో ప్రవేశించిన తప్పుడు బోధలకు సూచన (ప్రకటన :2:20-23)

**2.సూర్యుని ధరించుకొనిన స్త్రీ** : ప్రకటన : 12వ అధ్యాయము ఇశ్రాయేలు జవాంగంనకు, శిశువు క్రీస్తుకి సూచన

**3.వేశ్య** : ప్రకటన 17వ అధ్యాయము - తప్పుడు మతానికి సూచన.

**4.పెండ్లి కుమార్తె ప్రకటన :** 19:6, 21:2 సంఘానికి సూచన సంఘం - వధువుక్రీస్తు పెండ్లికుమారుడు

స్త్రీలను గురించి వర్ణించడంలో అర్థం గుణలక్షణాలను తెలుసుకోవాలని, యేసుక్రీస్తు సులువుగా అర్థం చేసుకోవటానికి అనేక ఉపమానాలను బోధించాడు. సందర్భాన్నిబట్టి దేవుని రాజ్యమర్మాలు ప్రతి ఒక్కరు అర్థం చేసుకొని రక్షణ పొందాలి, దేవుని కోసం బ్రతకాలి, దేవుని రాజ్యంలో అడుగుపెట్టాలి.

ఆత్మీయ జీవితాన్ని కట్టుకోవటంలో జాగ్రత్తలు పాటించాలి. దేవుని ఏర్పాటును అర్థం చేసుకోవాలి.

దేవుని సంఘం పెండ్లి కుమార్తెగా పోల్చబడిదని. యేసుక్రీస్తు పెండ్లి కుమారుడుగా పోల్చబడ్డాడు. ఇది పోలికేగానీ అక్షరార్థం కానేకాదు. దీనినే **యాంత్రోమార్ఫిజమ్** అని అంటారు. ఉదా: ఎత్తుగా ఉన్నవ్యక్తిని తాటిచెట్టులా ఉన్నావు అని అంటారు. ఇది పోలికే అలాగే నీముఖము చంద్రబింబములా ఉన్నది అంటారు. అంటే

అందంగా ఉన్నావు అని పోల్చి చెప్పటం. అలాగే బైబిల్ అలంకార రూపంలో వ్రాయబడినది. పరిస్థితులనుబట్టి, సందర్భాన్ని బట్టి భావాన్ని అర్థం చేసుకోవాలి. బైబిల్‌లో చీవస్త్రుఖ్‌అజవ,ూశీంత్‌అజవ షశీతీంం ఉన్నాయి. అలాగని బైబిల్‌కి బైబిల్ వ్యతిరేకము కాదు. సందర్భాన్ని బట్టి అర్థ చేసుకోవాలి. ఉదా: దేవుడ్ని చూచి బ్రతికిన నరుడు లేడు అని ఉన్నది అలాగే అబ్రహాం దేవుని చూసెను అని ఉన్నది. అలాగని బైబిల్ చెప్పింది పొరపాటా ? మత్తయి 10-5,6లలో శిష్యుల్ని నశించుచున్న ఇశ్రాయేలీయుల యొద్దవేగాని అన్యజనుల మార్గంలోనికి వెళ్ళకూడదని చెప్పాడు. మత్తయి 28 అధ్యాయంలో సర్వసృష్టికి వెళ్ళి సువార్తను ప్రకటించమని చెప్పాడు. యేసుక్రీస్తు శిష్యులతో రెండు రకాలుగా ఎందుకు మాట్లాడాడు ? అంటే సందర్భాన్ని అర్థం చేసుకోవాలి.

దేవుని కుమారులు మనుష్యుల కుమార్తెలను పెళ్ళి చేసుకుంటే వారికి కలిగిన సంతతి నెఫిలీలు అని పిలువబడ్డారు. నెఫెలీలు అంటే హెబ్రీభాషలో బలాఢ్యులు, దీర్ఘ దేహులు అని అర్థం. ఈ సంతతి జల ప్రళయంలో నశించిపోయారు. అయినా సంఖ్యాకాండంలో నెఫిలీలు కన్పిస్తారు. వీళ్ళ ఆదికాండం 6:1-6 లో ఉన్న నెఫిలీలా? అంటే కాదు బలాఢ్యులు, దీర్ఘదేషం గలవాడు నెఫిలీ అనే హీబ్రూ పదము బలమైన జంతువులకు, దేవదారువంటి బలమైన వృక్షాలకు కూడా వాడబడినది. సందర్భాన్ని అర్థం చేసుకుంటే అన్నీ అర్థమవుతాయి. ఆదికాండం 6:1-6 లో ఉన్నవారు నశించిపోయారు జలప్రళయం తర్వాత ఏ మానవుడు బ్రతకలేదు. నోవహు కుటుంబం తప్ప. కానీ యెహోషువ పంపించిన వేగులవారికి కన్పించిన నెఫెలీలు వేరు.

## దేవుని కుమారులు ఎవరు ?

దేవదూతలు దేవుని కుమారులా ? కాదు. దేవుని పిల్లలకు సేవ చేయడానికి దేవుడు ఏర్పాటు చేసిన సేవకులు. దేవుని చిత్తాన్ని నెరవేర్చు ఆత్మలు.

**హెబ్రీ 1 : 14 వీరు (దూతలు) రక్షణ అను స్వాస్థ్యం పొందబోవువారికి సేవ చేయుటకు పంపబడిన సేవకులైన ఆత్మలు**

ఆది 19:1తండ్రి చిత్తాన్ని నెరవేర్చాలి, సొదోమాని అగ్నిచేత కాల్చి, లోతు కుటుంబాన్ని కాపాడాలి. ఇది దూతల బాధ్యత

అపో॥కా 27:23ప్రకారం ఎవరైతే దేవుని పనిచేస్తారో ఆయనదూత వారిని కాపాడాలి.

ఆదికాండం 6వ అధ్యాయంలో ఉన్న ఈ సంఘటనకు సంభందించి దేవదూతలే ఇక్కడ వ్రాయబడిన దేవుని కుమారులు అని చెప్పటానికి ఏ ఆధారం లేదు. మరి దేవదూతలు ఆకాశంలో సంచరిస్తూ భూమిమీద స్త్రీలు అందమైన వారని చూచి దిగివచ్చి పెళ్ళిళ్ళు చేసుకొని, సంసారం చేసి, పిల్లల్ని కన్నారని వీళ్ళు ఎలా బోధిస్తున్నారు? బైబిల్ ప్రశ్నకు బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి. మనిషి స్వంత మాటలు చెప్పకూడదు. దేవుని గ్రంథంలో ఒకమాటను కలపటానికి, ఒకమాటను తీసివేయటానికి ఎవరికీ అధికారం లేదు.

## ఆత్మల (దేవదూతల) స్థితి

**లూకా 20:28-36**

**ఈలోకపుజనులు పెండ్లి చేసుకొందురుగాని, పెండ్లికీయబడుదురు గాని పరమున మృతుల పునరుత్థానమును పొందుటకు యోగ్యులని ఎంచబడినవారు పెండ్లి చేసికొనరు పెండ్లికీయబడరు. వారు పునరుత్థానంలో పాలివారై యుండి దేవదూతల సమానులును, దేవుని కుమారులునై యుందురు.**

**మత్తయి : 22:24-30**

**29, మీరు లేఖనములను, దేవునిశక్తిని ఎరుగక పొరబడుచున్నారు. పునరుత్థానమందు పెండ్లి చేసికొనరు, పెండ్లికియ్యబడరు. పరలోకముందున్న దూతలవలెనుందురు.**

పరలోకంలో వున్నదేవదూతలకు పెళ్ళిళ్ళు చేసుకొనే పరిస్థితిలేదు అని యేసుప్రభువే చెప్తుంటే మరి క్రైస్తవ పెళ్ళిళ్ళ పేరయ్యలు ఏకారణంచేత దేవదూతలను తీసికొచ్చి భూమి మీద వున్న నరుల కుమార్తెలతో పెళ్ళిళ్ళు చేస్తున్నారో వారికే తెలియాలి. దేవదూతలకు శరీర కోర్కెలు వుంటే దేవుని సన్నిధి పరలోకం అనబడదు. పరలోకంలో స్వర్గంలో లాగ రంభ, ఊర్వశి మేనక, తిలోత్తమ వంటి నాట్యగత్తెలు వేశ్యలు

వుండరు. పరిశుద్ధుడై వున్న దేవుని సన్నిధి పరలోకం దేవదూతలు దేవుని చిత్తాన్ని నెనవేర్చుటకు ఏర్పాటు చేయబడినవాళ్ళు వీళ్ళు ఆయా కాలంలో దేవుని ఆజ్ఞలను నెరవేర్చటానికి భూమిమీదకు వచ్చారు. ఏ సందర్భంలోనూ పెళ్ళిళ్ళు చేసుకున్నట్లు లేదు. దూతలలో భార్యాభర్తలైన దూతలు ఉన్నట్లు ఏ గ్రంథంలోనూలేదు. వీరు పెళ్ళిళ్ళు చేసుకొనరు, పెండ్లికియ్యబడరు (మత్తయి 22:30)

యోబు 1:6లో దేవదూతలు దేవుని కుమారులు అని ఉన్నది. ఇది తర్జుమా పొరపాటు మాత్రమే. దేవుని యాజకులును కూడా దేవదూతలు అని బైబిల్ చెపుతుంది.

మలాకి 2:7 యాజకులు సైన్యములకు అధిపతియగు యెహోవా దూతలు గనుక జనులు వారినోట ధర్మశాస్త్ర విధులను నేర్చుకొందురు.

## దేవుని కుమారులు ఎవరు? నరుల కుమార్తెలు ఎవరు ??

**లూకా 3:37 కయినాను ఎనోషుకు, ఎనోషు షేతుకు, షేతు ఆదాముకు, ఆదాము దేవునికి కుమారుడు.**

**1కొరింథి 11:7-9 పురుషుడైతే దేవుని పోలికయు మహిమనైయున్నాడు గనుక తలమీద ముసుగు వేసుకొనకూడదు గాని స్త్రీ, పురుషిన మహిమయైయున్నది. ఏలయనగా స్త్రీ, పురుషుని నుండి కలిగెనేగాని పురుషుడు స్త్రీ నుండి కలగలేదు. మరియు స్త్రీ పురుషుని కొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టించబడలేదు.**

**రోమా 8:14 దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు.**

**ఆది 2:23 అప్పుడు ఆదాము ఇట్లనెను. నాయెముకలలో ఒక యెముక నామాంసములో మాంసము ఇది నరునిలో నుండి తీయబడెను గనుక నారి అనబడును.**

**1కొరింథి 11:7 పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునైయున్నాడు. గనుక తలమీద ముసుగు వేసుకొనకూడదు గాని స్త్రీ పురుషుని యొక్క**

**మహిమయై యున్నది.**

**హవ్వ అపవాదిచేత నడిపించబడి దేవుని బిడ్డగా అధికారం పోగొట్టుకుంది.**

**ఆది 5:25 మెతూషెల నూట ఎనుబది యేడేండ్లు బదికి లెమెకును కనెను.**

షేతు కుమారులు దేవుని కుమారులుగా అధికారం పొందినవాళ్ళు. నరుల కుమార్తెలు ఎవరంటె కయీను సంతతి.

**ఆది 4:16 అప్పుడు కయీను యెహోవా సన్నిధిలోనుండి బయలుదేరివెళ్ళి ఏదేనుకు తూర్పు దిక్కున నోదు దేశంలో కాపురముండెను.**

## కయీనుకు భార్య ఎక్కడ నుండి వచ్చింది ?

ఆదాము, హవ్వలకి మొదటి కుమారుడైన కయీనుకు నోదు దేశంలో భార్య ఉన్నది అంటే అంతకుముందే జనం విస్తరించి వుండాలి. ఆదాము కంటె ముందు మరొక జనం సృష్టించబడి వుండాలి. లేకపోతే ఆదాము, హవ్వలకి తొలిబిడ్డ కయీను అయితే మరొక స్త్రీ కయీను కోసం ఎక్కడనుండి వచ్చింది అనేది ఈనాటి క్రైస్తవులకు అర్థం కాని ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం కావాలంటే సందర్భాలను అర్తం చేసుకోవాలి.

ఆదికాండం నుండి ద్వితియోపదేశకాండం వరకు పంచగ్రంథులు అంటారు. ఈ పంచగ్రంధాలను మోషే వ్రాశాడు.

**నిర్గమ 17:14 అప్పుడు యెహోనా మోషేతో నిట్లనెను – నేను అమాలేకీయుల పేరు ఆకాశము క్రిందనుండ కుండ బొత్తిగా తుడిచివేయుదును గనుక జ్ఞాపకార్థముగా గ్రంథములో దీనివ్రాసి యెహోషువాకు వినిపించుము.**

**నిర్గమ 24:4 మరియు మోషే యెహోవా మాటలన్నిటిని వ్రాసి ఉదయమందు లేచి ఆకొండ దిగువను బలిపీఠమును ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల చొప్పున పండ్రెండు స్థంభములు కట్టి.**

**నిర్గమ 34:27 మరియు యెహోవా మోషేతో ఇట్లనెను. ఈవాక్యములను వ్రాసికొనుము ఏలయనగా ఈ వాక్యములను బట్టి నేను నీతోను ఇశ్రాయేలీయులతోను నిబంధన చేసియున్నాను.**

**సంఖ్యా 33:2 మోషే యెహోవా సెలవిచ్చిన ప్రకారము, వారి ప్రయాణములను బట్టి వారి సంచారక్రమములను వ్రాసెను. వారి సంచార క్రమముల ప్రకారము వారి ప్రయాణములు ఇవి.**

**1 రాజులు 2:3 నీ దేవుడైన యెహోవా అప్పగించినదానిని కాపాడి, ఆయన మార్గముల ననుసరించిన యెడల నీవు ఏ పని పూనుకొనినను ఎక్కడ తిరిగినను అన్నిటిలో వివేకముగా నడుచుకొందువు. మోషే ధర్మ శాస్త్రములో వ్రాయబడియున్న దేవుని కట్టడలను ఆయన నియమించిన ధర్మమంతటిని ఆయన న్యాయవిధులను శాసనములను గైకొనుము.**

ఈ గ్రంథాలను క్రీ.పూ. 1446 – 1406 మధ్యకాలంలో మోషే వ్రాశాడు. మోషే నిర్గమకాండంలో పుట్టాడు. ఆది కాండాన్ని గురించి వ్రాస్తున్నాడు.

**ఆదికాండం 4:16 అప్పుడు కయీను యెహోవా సన్నిధిలో నుండి బయలుదేరి వెళ్లి ఏథేనుకు తూర్పు దిక్కున నోదు దేశములో కాపురముండెను.**

కయీను పారిపోయినప్పుడు ఆ ప్రదేశం శూన్యము. మోషే ఆదికాండం వ్రాసే సమయానికి నోదు దేశం ఏర్పడింది. ఆరోజులలో మానవాళి దాదాపువెయ్యి సంవత్సరాలు బ్రతికారు. 5 సం॥ల కాలంలోనే ఖాళీ ప్రదేశాలు మనుషులతో నిండుతున్నాయి. మరి వేల సం॥ల కాలంలో నోదు దేశం, ఏర్పడదా ? మోషే వ్రాసే సమయాన్ని ఇక్కడ ఆలోచించాలి. ఆది 5వ అధ్యాయంలో ఈ విషయాలు వ్రాయబడి వున్నాయి. ఆదాము 130 సం॥ల వయస్సులో షేతును కన్నాడు. ఆదాము 930 సం॥లు బ్రదికాడు. (ఆది 5:5) షేతు 105 యేండ్లు వయస్సులో ఎనోషును కన్నాడు. షేతు బ్రతికిన దినములు 912 సం॥లు ఎనోషు 905 సం॥లు బ్రతికాడు. కాయీనాను 840 సం॥లు, మహలాలేలు 895, యెరెదు 960, హనోకు 365, మెతూషెల 969, లెమెకు 777 సం॥లు బ్రతికెను. ఇన్ని సం॥లు బ్రతికినప్పుడు ఎంతమంది పిల్లల్ని కనివుంటారు. ?

ఈరోజు లోకంలో 20 సం॥లకే ఒకవ్యక్తి వివాహం చేస్తే 21 సం॥లో ఒక బిడ్డను కంటున్నాడు. 22 సం॥లో ఇంకొక బిడ్డను కంటున్నాడు. ఇలా ప్రతి

సం॥నికి ఒక బిడ్డ చొప్పున కనవచ్చు. పుట్టిన బిడ్డ 20 సం॥లు వచ్చేసరికి పెళ్ళి చేస్తే తండ్రికి 40 సం॥ల వయస్సులో బిడ్డ మరొక బిడ్డను కనవచ్చు. ఒక 50 సం॥ల కాలానికే వేలల్లో సంతానాన్ని కనగలిగిన అవకాశం వున్నప్పుడు 1000 సం॥ల కాలంలో ఎన్ని లక్షలమందిని వారు కని వుంటారు? ఆ విధంగా వ్యాప్తిచెందిన జనాగంలో కయీను ఒక స్త్రీని పెళ్ళి చేసుకున్నాడు. పైగా పాతనిబంధన కాలంలో బహు భార్యత్వం వున్నట్లు ఆది : 30:1 లో వ్రాయబడివున్నది. ఆదికాండం 5వ అధ్యాయంలో ఆదాము దేవుని పోలిక. షేతు కాలంలో యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభం అయినది కాబట్టి షేతు సంతతి దేవుని కుమారులుగా పిలవబడ్డారు. కాబట్టి ఆదికాండం 6వ అధ్యాంలో వ్రాయబడి దేవుని కుమారులు దేవదూతలు కారు. షేతు సంతతి నరుల కుమార్తెలు కయీను సంతతి.

## <u>ముగింపు</u>

క్రైస్తవేతరులు జంతువులకు, పక్షులకు, సూర్యునికి, చంద్రుడికి, మనుషులకి, వృక్షాలకి పెళ్ళిళ్ళు చేస్తుంటే క్రైస్తవులు దేవదూతలకు, మనుషులకు పెళ్ళిళ్ళు చేయటం ఎంత వరకు న్యాయమో ఆలోచించండి.

@@@

# యేసు క్రీస్తు బాల్యజీవితం ఎక్కడ?

యేసు బాల్యంను గురించి కించపరిచేవిధంగా మాట్లాడే మూర్ఖులకు బైబిల్ సమాధానము.

పాత నిబంధన గ్రంధములో ఆనాటి ప్రజల మధ్య దేవునికి విరోధమైన జ్ఞానాన్ని బోధించి దేవుని పోలిక చొప్పున సృష్టింపబడిన నరులను దేవునికి శత్రువులుగా మార్చి పరిశుద్ధులుగా బ్రతకవలసిన దేవుని జనాంగాన్ని వ్యభిచారులుగా మార్చి దేవునికోసం బ్రతకవలసిన ఆనాటి ప్రజలను లోకంకోసం బ్రతికేవిధంగా ప్రేరేపించి ప్రజల మధ్య కార్చిచ్చు రగిలించి కన్నతండ్రియైన దేవుడు తన చేతులతో, తన పిల్లలను తానే చంపుకొనే భయంకరమై యున్న దుస్థితిలోనికి దేవుని నడిపించి మానవాళిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ తండ్రికి కడుపుకోతను మిగిల్చి ఈ లోకంలో వీరవిహారం చేస్తూ వున్న దెయ్యం యొక్క తంత్రం ఈనాటి క్రైస్తవులను ఎంత మాయ చేస్తున్నదో ఆలోచన చేస్తే ఆశ్చర్యం కలుగుతున్నది. భక్తుడి వేషం వేసుకొని మతం ముసుగులో మారణహోమాలు సృష్టిస్తువున్న పిశాచి వికృత స్వరూపం మానవాళికి కనబడకుండ వారి మనోనేత్రాలకు గ్రుడ్డితనం కలుగజేసి నీతిపరిచారకుడు వేషం ధరించుకొని, మానవకోటిని సమూలంగా నాశనం చేస్తున్న పైశాచిక, వికృత కరాళ నృత్యాలు దేవుని పిల్లలకు అర్థం కాకపోవటం చాలా విచిత్రంగా అనిపిస్తుంది.

సృష్టికర్తయైయున్న సర్వాధికారియైన దేవుడైయున్న యేసుక్రీస్తు దగ్గరకు వచ్చి (మత్తయి - 4వ అధ్యాయం) తనకు నమస్కారం చేయమంటున్న దెయ్యం యొక్క వికృతమైన ప్రకృతి విరుద్ధమైవున్న కోరికలను బట్టి దెయ్యం ఏమి కోరుకుంటుందో అర్థం చేసుకోవచ్చు, దీనిలో వున్న రహస్యం ఏమిటంటే దెయ్యం తన ఉనికిని, తన రూపాన్ని కనిపించనీయకుండా మర్మయుక్తముగా, ఏ బైబిలునైతే క్రైస్తవులు విశ్వసించారో ఆ బైబిలునే అర్థం కానీయకుండా చేసి యేసుక్రీస్తు బోధించిన రక్షణమార్గం అర్థం కానీయకుండా చేసి తన ఉద్దేశ్యాన్ని నెరవేర్చుకోవటమే.

దేవుడు మాట్లాడని మాటలను, సిద్ధాంతాలుగా బోధిస్తూ ఒకే బైబిలును అనుసరిస్తూ వున్న క్రైస్తవులు ఒకటిగా ఉండకుండా చేయటం, దేవుని వాక్యం మీద సందేహం కల్పించటం, నామకార్థజీవితాన్ని జీవించటానికి క్రైస్తవులను పురికొల్పటం అపవాది యొక్క నిత్యకృత్యము. 2009 సం॥ల క్రితం పిశాచిక బంధహస్తాలలో నలిగిపోతూవున్న తన పిల్లలను విడిపించాలని తండ్రియైన దేవుడు భావించి లోకకళ్యాణం కోసం బహుమానంగా తానే ఈ భూమి మీద జన్మించాడు సృష్టికర్తయైన దేవుడు. చివరకు యేసు పుట్టుకను కూడా కల్మషం చేయాలని చూస్తున్న అపవాది తంత్రంను గురించి ఆలోచిస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. దొంగ బోధకులు, అబద్ధ బోధకులు వస్తారని పౌలు క్రీ.శ 64 లో ఎలా వివరించాడో గమనించండి.

**11 కొరింథి 11: 13-15.** **ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**11 తిమోతి 4:1, 2.** **అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.**

**యాకోబు 3:15.** **ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.× యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి**

దేవుడు సత్యవంతుడు. ఆయనలో ఏ అవినీతి లేదు. అయితే పరిశుద్ధుడయిన యేసుని పనికట్టుకొని కొంతమంది వివర్శించు విధముగా అపవాది ప్రేరేపిస్తున్నాడు. మొదటినుండి యేసు మీద బురద జల్లడం అపవాదికి అలవాటు.

క్రీస్తు మరణించి నపుడు ఎటువంటి కుట్ర చేశాడో ఈ వాక్యంచూస్తేతెలుస్తుంది.

**మత్తయి. 28:12. కాబట్టి వారు పెద్దలతో కూడి వచ్చి ఆలోచన చేసి ఆ సైనికులకు చాలా ద్రవ్యమిచ్చి మేము నిద్రపోవుచుండగా అతని శిష్యులు రాత్రివేళ వచ్చి అతనిని ఎత్తుకొని పోయిరనిమీరు చెప్పుడి.**

పై వచనమును గమనించినట్లయితే క్రీస్తు త్యాగమును నిరర్థకం చేయు పునాది యేసుక్రీస్తు మరణించి సమాధిలో ఉన్నపుడే పడినదని గమనించాలి. ఆ నాటినుండి ఈనాటి వరకు అపవాది ఆరోపణ క్రీస్తు సిలువ మరణము పైనే ఉన్నదని గ్రహించాలి. కారణం ఏమిటంటే సిలువ మరణం అపవాదిని ఓడించినది, మరణపు ముల్లును విరిచినది, సిలువ మరణము పాపమునుండి సర్వ మానవులను రక్షిస్తున్నది. కాబట్టి ఏ సిలువ మరణం సర్వమానవులను నరకము నుండి రక్షిస్తున్నదో ఆ సిలువ మరణం పైన అనుమానం కలిగించుట ద్వారా ప్రజలను రక్షణ పొందకుండా చేయడం అపవాది యొక్క తంత్రం.ఇదే తంత్రమును ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రయోగిస్తూఉన్నాడు అపవాది.యేసు క్రీస్తు సర్వాధికారమును భరించలేని అపవాది శాస్త్రులు, పరిసయ్యులతో ఆయన కార్యములను నిర్వీర్యం చేయునట్టు అపవాది వారిని ప్రేరేపించాడు. గమనించండి.

**మత్తయి. 12:24. పరిసయ్యులు ఆమాట విని ఈయన దయ్యములకు అధిపతి వలన బయల్జెబూలు వలననే దెయ్యములను వెళ్లగొట్టుచున్నాడు గానీ మరియొకని వలన కాదు అనిరి.**

ఆనాటి నుండి ఈ నాటి వరకు బైబిల్ మీద బురద జల్లేవారు, క్రీస్తుని నిందించేవారు వేల మంది వచ్చి ఎవరికిష్టం వచ్చినట్టు వారు స్టేట్ మెంట్లు ఇచ్చారు గానీ క్రైస్తవులలో విశ్వాసమును మార్చలేకపోయారు. ఎందుకంటే క్రైస్తవులు సర్వ సత్యముమ తెలుసుకున్నవారు, వెంబడిస్తున్నవారు.ఇదే కోవలో అపవాది క్రీస్తు జీవితం మీద మచ్చ వేయాలని కొంత మందిని ఎన్నుకున్నాడు. వారు యేసుని గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు, వ్రాస్తున్నారు.

డా.వేదవ్యాస్ ఐ.ఎ.యస్ అనే వ్యక్తి ఒక పుస్తకం వ్రాశారు. ఆపుస్తకం పేరు 1999 కలియుగాంతం–కాలజ్ఞానం.ఈ పుస్తకంలో 191 వ పేజీలో క్రీస్తు 12

ఏండ్లవాడై యుండగా తన జన్మస్థానం వీడి ఎక్కడికో వెళ్లిపోయినట్టు, తిరిగి 30 సంవత్సరముల తర్వాత స్వస్థలములో అడుగు పెట్టినట్టు అప్పటికే ఆయన వద్ద యోగా శక్తులు ఉన్నట్టు బైబిల్ చూస్తే కనబడుతుంది అని వ్రాశారు. సత్యం తెలియని అమాయకులు దీనిని నమ్ముతున్నారు. డా.వేదవ్యాస్ వ్రాసిన ఈ అబద్ధం దేనిని ఆధారం చేసుకొని వ్రాశారో ఆయనకే తెలియదు. ఆయన వ్రాసినది ఎంత అబద్ధమంటే ఆయన వ్రాసినట్టు 1999లో కలియుగాంతం కాలేదు. దీనిని బట్టి అతను ఎంత అజ్ఞానో అర్థం చేసుకోవచ్చు. తాను పరిశోధన చేయుట క్రైస్తవులకు అభ్యంతరం లేదు. కానీ ఆపేరుతో యేసు క్రీస్తుని కించపరిచే విధంగా కలం ఉన్నది కాదాని, పేజీలు ఉన్నాయి కదా అని బైబిల్ మీద పిచ్చిరాతలు వ్రాస్తే క్రైస్తవులు ఊరుకే ఉండరని, మత సాంప్రదాయాలను కాపాడడానికి భారత దేశ చట్టాలు ఉన్నాయని ఇలాంటి వారు గ్రహిస్తే మంచిది. ఇక అసలు విషయానికి వస్తే వేదవ్యాస్ లాంటి వారికి బుద్ధి బద్దలయ్యే నిజం బైబిల్ లో వ్రాయబడియున్నది. గమనించండి.

## యేసు బాల్యము ఎక్కడ?

**లూకా2:51. అంతట యేసు వారితో కూడా నజరేతుకు వచ్చి వారికి( తల్లిదండ్రులకు)లోబడి యుండెను.ఆయనతల్లి(మరియ) ఈ సంగతులన్నియు హృదయంలో భద్రము చేసుకొనెను.**

**లూకా2:52 యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్థిల్లుచుండెను..**

యేసు జన్మించినపుడు హేరోదు యేసుని చంపించబోతున్నాడని దేవదూతలచేత హెచ్చరించబడి ఐగుప్తుకు తల్లిదండ్రులతో కొనిపోబడిన యేసు నజరేతునకు వెళ్లి తల్లిదండ్రులకు లోబడియున్నాడని, వయస్సునందు వర్థిల్లుతున్నాడని అనగా వయసు నందు ఎదుగు తున్నాడని లేఖనాలలో ఇంత స్పష్టంగా వ్రాయబడియుంటే బైబిల్ మీద బురద జల్లాలనుకుంటున్న మూర్ఖులకు ఈ విషయం అర్థం కాదా???

యేసు క్రీస్తు నజరేతులో ఎదిగాడు. అంతేగాని డా. వేదవ్యాస్ లాంటి వారు కలియుగాంతం అనే పుస్తకంలో వ్రాసిన విధంగా ఇండియా రాలేదు.

మంత్రాలు, తంత్రాలు నేర్చుకోవలసిన అవసరం సృష్టికర్తయైన యేసుకి లేదని వీరు అర్థం చేసుకోవాలి. యేసు తాను ఎదిగిన నజరేతునుండి వచ్చి యొర్దాను నదిలో బాప్తీస్మం తీసుకున్నాడని బైబిల్ లో రికార్డు చేయబడియున్నది. ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలి..,గమనించండి.

**మార్కు. 1:9 ఆ దినములలో యేసు గలిలయలోని నజరేతు లోనుండి వచ్చి యొర్దానులో నుండి వచ్చి యోహాను చేత బాప్తీస్మము పొందెను**

ఇంత స్పష్టముగా యేసు క్రీస్తు నజరేతులో ఎదిగి తల్లిదండ్రులకు లోబడి ఎదిగి పెద్దవాడయి, నజరేతులోనుండి వచ్చి యొర్దాను నదిలో యోహాను ద్వారా నీతిని నెరవేర్చుటకు బాప్తీస్మం పొందెనని బైబిల్ బోదిస్తుంటే క్రీస్తు విరోధులయిన వారు ఈ విధంగా బైబిల్ మీద, యేసు మీద బురద జల్లడం ఎందుకో???

# యేసు క్రీస్తు రెండవ రాకడ.???

**మత్తయి. 24 : 3. శిష్యులు యేసునొద్దకు వచ్చి..ఇవి ఎప్పుడు జరుగును. నీరాకడకు ,ఈ యుగ సమాప్తికి సూచనలేవి మాతో చెప్పుమనగా, యేసు ఎవరూ మిమ్మును మోసపరచకుండా చూచుకొనుడి. అనేకులు నాపేరట వచ్చి నేనే క్రీస్తునని పలువురిని మోసపరిచెదరు. మరియూ మీరు యుద్ధములను గూర్చియూ, యుద్ధ సమాచారములను గూర్చియూ వినబోదురు మీరు కలవర పడకుండాచూచుకొనుడి.**

**యోహాను. 14:1 నా తండ్రి యింట అనేక నివాసములు కలవు....మీకు స్థలము సిద్దపరచ వెళ్ళుచున్నాను.నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన ఎడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలా వచ్చి నాయొద్ద యుండుటకు మిమ్మునుతీసుకొనిపోవుదును.**

**ప్రకటన. 22: 7. నేను త్వరగా వచ్చుచున్నాను.వాని వాని క్రియలనుబట్టి నేను సిద్దపరచినజీతమునాయొద్దయున్నది.**

యేసుక్రీస్తు ఒకసారి ఈ లోకానికి వచ్చి తన ప్రాణమును సర్వమానవుల కొసం సిలువలో పెట్టి వెల కట్టలేని రక్షణను అనుగ్రహించి ఆయన పరమునకు ఆరోహణమై వెళ్లిపోయాడుఆయన తిరిగిరాబోతున్నానని ముందుగానే తెలియజేశాడు.ప్రభువు రెండవ సారి రావడం ఖచ్చితం అని ఆయనే చెప్పాడు.ఈ భూమి తన బిడ్డలకు సురక్షితం కాదని దేవుడు తన ఆనాదికాల సంకల్పాన్నిబట్టి తన ప్రాణం పెట్టి రక్షించుకొన్న వధువు సంఘాన్ని తనలో తీసుకుని వెళ్ళడానికి వస్తాడు. అయితే ఎప్పుడు అనేది మాత్రం ఖచ్చితంగా మానవులకు తెలియదు. 1 థెస్సలోనిక. 5:2. లో అనుకోకుండా ప్రభువు దినము వచ్చును అని ఉన్నది. దొంగలాగ వస్తాడనీ, ఆయన ఎప్పుడు వచ్చేది తండ్రికి తప్ప ఎవరికీ తెలియదనీ ప్రభువు చెప్పినా ఆయన మాటలకు విలువ ఇవ్వకుండా అనేకమంది ఎవరిష్టం వచ్చినట్టు వారు ఆయన రాకడ తేదీలను విడుదల చేశారో చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

## అనేకులు నిర్ణయించిన తేదీలు.

క్రీ.శ.384లో వస్తాడని టికోనీయస్ అనునతడు ప్రచారం చేశాడు. ఇతని లెక్క ఏమిటంటే కాలము, కాలములు, అర్థకాలము. అనే మాటలు దానియేలు గ్రంథము 12:7 లో వ్రాయబడిన లెక్క .

క్రీ.శ. 500 లో వస్తాడనీ హిప్పోనియన్ అనే గ్రీకు తత్వవేత్త చెప్పాడు.
క్రీ.శ.1250 లో వస్తాడని ఇటలీ సన్యాసి జోయాకీము తెలియజేశాడు
క్రీ.శ.1715 లో వస్తాడని ఐజక్ న్యూటన్ తెలియజేశాడు
క్రీ.శ.1883.,1910.,1914 లో వస్తాడని ఇలా అనేక మంది ఎవరిష్టం వచ్చినట్టు వారు వారి అభిప్రాయాలను తెలియజేశారు.క్రీ.శ.1938 అక్టోబరు 30న కుజ గ్రహంమీద దండయాత్ర జరుగబోతుందని ఇది క్రీస్తు రెండవరాకడను చూపిస్తుందని కొంతమంది తెలియజేశారు. క్రీ.శ.1969 లో యేసు వచ్చాడని, అప్పుడు మానవుడు చంద్రమండలము మీద కాలు మోపాడనీ, అప్పుడు అందరి దృష్టి చంద్రమండలము మీద ఉన్నదనీ, యేసు వచ్చినది ఎవరూ గ్రహించలేదనీ కొందరా తెలియజేశారు.

ఆ సమయంలో లారీ అనే వ్యక్తిలోనికి యేసు ఆత్మ విచ్చినదనీ ప్రచారం జరిగినది.1977 లో వెయ్యేళ్ల పరిపాలన ప్రారంభం అయినదనీ,1978 లో ప్రభువు తిరిగి రాబోతున్నాడనీ ప్రచారాలు జరిగాయి.ఆ తర్వాత ప్రతి 2000 సంవత్సరాలకు బైబిలులో భూమి మీద కొంత మార్పు జరుగుతుందనీ, 2000 లో తప్పక వస్తాడనీ కొంతమంది తెలియజేశారు.

1883 లోఫసిఫిక్ మహా సముద్రములో క్రాకటోవా దీవిలో అగ్ని పర్వతం పేలి జావా, సుమత్రా దీవులలో సునామీ వచ్చింది.
1977 లో ఆంధ్ర కోస్తా,గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఉప్పెన వలన లక్షల మంది చనిపోయారు. 300 కోట్ల నష్టం జరిగింది
1979 లో మే 13న నెల్లూరు,ప్రకాశం జిల్లాలలో వచ్చిన తుఫాను వలన 20,000 మంది చనిపోయారు. 500 చెరువులు తెగిపోయాయి, రైతులకు అపారమైన నష్టం వాటిల్లింది.

ఎందుకు ఇదంతా జరుగుతుంది? మనిషి తుఫానులను , భూకంపాలను ఆపగలడా? ఒక వేళ ఆపగలిగినా,,,, దేవుని ఉగ్రతను ఆపగలడా?దేవుని కోపాన్ని చల్లార్చ డానికి మనిషి దగ్గర ఏ మార్గాలు ఉన్నాయి?.... దీనిని గురించి మానవాళి ఆలోచించ గలిగిన రోజున లోక కళ్యాణము జరుగు తుంది.

**కాల సంభందమైన సూచనలు.**

**లూకా 17:26, 30. నోవహు దినములలో జరిగినట్టు మనుష్య కుమారుని దినములలో జరుగును.నోవహు దినములో తినుచూ, త్రాగుచూ,అమ్ముచూ, నాటుచూ, ఇండ్లు కట్టుకొనుచుండిరి. ఆ ప్రకారమే మనుష్యకుమారుని దినములలో కూడా జరుగును.**

నోవహు దినములను గూర్చి ఎందుకు ప్రస్తావిస్తున్నాడంటే ఆనాటి అవిధేయత వలన దేవుడు విసిగిపోయాడు.(ఆది. 6:3-6) వారు మద్యపానం చేస్తున్నారు, దేవునికి విరోధమైన పనులు చేస్తున్నారు.శాస్త్రీయంగా చూస్తే పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరము అని ప్రకటిస్తున్నారు. పొగాకులో నికోటిన్ అనే భయంకరమైన విష పదార్థం ఉన్నది. దీని వలన ఊపిరి తిత్తులు, జీర్ణాశయం విషపూరితమౌతాయి.దీనిని గురించి బైబిల్ ఏమి చెపుతుందో చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

**యోబు. 20:12. (ఖైనీ, గుట్కాల గురించి) చెడు తనము వారి నోటికి తియ్యగా ఉండెను.వీరు నాలుక క్రింద దానిని(పొగాకును)దాచిపెట్టిరి. దానిని పోనియ్యక భద్రము చేసుకొనిరి. నోట దానిని ఉంచుకొనిరి, అయినను వారి కడుపులో ఆహారము పులిచిపోవును.**

ఖైనీలను, గుట్కాలను నాలుక క్రింద పెట్టుకుంటారు, ఇది ఒక రకమైన మత్తును కల్గిస్తుంది. ఇది పొగాకు తో తయారుచేస్తారు.

**యోబు. 20:15.(మద్యపానమును గురించి) వారు ధనమును మ్రింగి వేసిరి. దానిని మరలా క్రక్కివేయుదురు. వారి కడుపులో నుండి దేవుడు దానిని కక్కించును.**

**యోబు. 20:16 (హెరాయిన్‌ను గురించి) వారు కట్ల పాముల విషమును పీల్చుదురు. హెరాయిన్ విషముతో తయారు చేయబడే ఒక మాదక ద్రవ్యము, దీనిని ముక్కుతో పీల్చుతారు, దీని వలన అధికమైన మత్తు వస్తుంది.**

**1కొరింథి.10: 6-10. వారిలో ఎక్కువ మంది దేవునికి ఇష్టులుగా ఉండలేక పోయిరి, జనులు తినుటకు, త్రాగుటకు కూర్చుండి ఆడుటకు లేచిరి.**

**ఫిలిప్పి.3:19. నాశనమే వారి అంతము.వారి కడుపే వారి దేవుడు. వారు ఖైనీలు, గుట్కాలు మత్తు పానీయాలు హెరాయిన్ లను తీసుకుంటూ తాము దేవుని ముందు సిగ్గు పడవలసిన విషయాలలో దేవుని లక్ష్యపెట్టక అతిశయ పడుతున్నారు. భూ సంభందమైన వాటియందే మనస్సునుంచుతున్నారు.**

సాంఘిక సూచనలు

జనాభా విపరీతంగా పెరిగిపోతుంది,ప్రజల మద్య ప్రేమలు,లేక బందాలు, బాందవ్యాలు దెబ్బతింటున్నాయి. దేశంలో అక్షరాస్యత పెరిగింది. వైజ్ఞానికంగా ప్రపంచం ఎంతో అభివృద్ధి చెందినది. కాని మనుష్యులు ఒకరిని ఒకరు గౌరవించుకునే సంసృతి సమాజంలో లోపించింది. స్వార్ధము,స్వలాభము ఎక్కువైపోతున్నాయి. నిరుద్యోగం ఎక్కువైపోయింది. విపరీతంగా పెరిగిపోతున్న ప్రజలకు ప్రభుత్వాలు ఉద్యోగాలను కల్పించలేక పోతుంది. అందువలన సమాజంలో సమాజ వ్యతిరేక కార్య కలాపాలు సాగుతున్నాయి.నిరుద్యోగులు దొంగతనాలకు అలవాటు పడుతున్నారు,సమాజంలో మోసగాళ్లు ఎక్కువైపోతున్నారు. పేదరికంను నిర్మూలించాలని స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా నిర్మూలించలేక పోవడానికి కారణం అది దేవునికి అవిధేయత వలన కలిగినది అని లోకం గ్రహించకపోవడమేనని చెప్పవచ్చు. బైబిల్ దృష్టిని గమనిస్తే ఈ విషయం బోధపడుతుంది.

దేవుని కోపం వలన పేదరికం.

**1,సమూయేలు. 2:7. యెహోవా దారిద్ర్యమును, ఐశ్వర్యమును కలుగజేయువాడు.**

దేవుడు ఎందుకు దారిద్ర్యాన్ని కలుగ జేస్తాడు?

**సామెతలు 13:18. శిక్షను ఉపేక్షించు వానికి అవమాన, దరిద్రతలు ప్రాప్తించును. పేదరికం.**

**జకర్యా: 8:10 ఆ దినములకు ముందు మనుషులకు కూలి దొరకకయుండెను.**

పశువుల పనికి బాడుగ దొరకకపోయెను.

**మనుషుల అపరాధము వలన పేదరికం.**

సాధారణంగా పేదరికానికి కారణాలు అనేకములు. ఇవి మనుష్యుల స్వయంకృతాపరాధం వలన కలుగును.క్రమము తప్పడం వలన అక్రమము విస్తరిస్తుందని దీని అర్థము. గమనించండి.

**1.సోమరితనం.**

సామెతలు 6:10 ఇంకొంచెం నిద్ర, ఇంకొంచెం కునుకెదను, కొంచెంసేపు చేతులు ముడుచుకొని పరుండెదనుఅని నీవనుకొందువు. అందుచేత దోపిడిగాడు వచ్చినట్లు దారిద్ర్యము నీయొద్దకు వచ్చును.

సామెతలు. 10 :4.,బద్ధకముగా పనిచేయువాడు దరిద్రుడగును.

**2.సుఖభోగములను కోరుకోవడం.త్రాగుడుకు బానిస కావడం.**

సామెతలు. 21 : 17.సుఖభోగముల యందు వాంచ గలవానికి లేమి కలుగును.

సామెతలు. 23:21.త్రాగుబోతులు,తిండిబోతులు దరిద్రులగుదురు.

**3.చెడు అలవాట్లు**

సామెతలు 28:19. ....వ్యర్ధమైన వాటిని (త్రాగుడు, వ్యభిచారము,పేకాట,గుఱ్ఱపు పందాలు, లాటరీలు, షేరులు వంటివాటిని) అనుసరించువారికి కలుగు పేదరికం అంతా,ఇంతా కాదు.

**4వడ్డీకి ఇవ్వడం.**

సామెతలు.లాభమునొందవలెనని దరిద్రులకు(పేదవారికి)అన్యాయము చేయువారికి ధనవంతులకు ఇచ్చువానికి నష్టమే కలుగును.

లేవి.25:36. నీ దేవునికి భయపడి వానియొద్ద వడ్డీనైనను తీసుకొనకూడదు , నీ సహోదరుడు నీ వలన బ్రతక వలెను.

కీర్తన 15:5.(దేవుని భక్తుడు.) తన ద్రవ్యమును వడ్డీకి ఇయ్యడు. నిరపరాధిని చెరుపుటకై లంచం పుచ్చుకొనడు.

**5.నిరుద్యోగము.**

అన్నివిషయాలలో పోటీ తత్వము పెరిగి పోతుంది. దీని వలన నిరుద్యోగం పెరిగి పాశ్చాత్యదేశాలలో డబ్బు కోసం హత్యలు చేయడం ,వ్యభిచారము విపరీతంగా పెరిగి పోవడం జరుగుతుంది. మానవులు సమాజ పరంగా మానవతా విలువలను అభివృద్ధి అనే పేరుతో నాశనం చేస్తున్నారని ప్రపంచ మేధావులు భయపడుతున్నారు.నైతిక పతనం ప్రారంభం అయినది.సాటిమనుషులకు సహాయం చేసే నైజం మానవాళిలో కనుమరుగవుతుంది. ఇది ప్రభువు రెండవ రాకడకు గుర్తుగా కనిపిస్తుంది. ఏది ఏమైనా యేసు క్రీస్తు చెప్పిన సూచనలు ప్రస్తుతం తేటగా కనిపిస్తున్నాయి. అనుట వాస్తవమైన విషయంగా కనిపిస్తుంది.

**నైతిక సూచనలు.**

మానవుడు ఎంత అభివృద్ధి చెందినా నైతికంగా పతనమయ్యాడని ఖచ్చితంగా చెప్పవచ్చు. దొంగతనాలు,వ్యబిచారములు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం, తల్లిదండ్రుల పెంపక లోపం ఏదైనా కావచ్చు. సమాజం నైతిక విలువలను కోల్పోయింది.భక్తి ముసుగులో భయంకరమైన మారణహోమాలు జరుగుతున్నాయి. ఇవన్నీ ప్రభువురాకడ ముందు జరగ వటసిన అంశాలు. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న భయంకరమైన సమస్యలు. దీనిని గమనించినపుడు ప్రభువు రాకడ సమీపంగా ఉన్నదని గమనించమని బైబిల్ బోదిస్తుంది.

**ఆధ్యాత్మికమైన సూచనలు.**

యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.

యోహాను 16-2. వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదురు. మిమ్మును ఆత్మీయంగా చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది. (యేసుక్రీస్తు అపొస్తలులకి అప్పగించిన బోధ లోకానికి తెలియజేయబడినది. పరిశుద్ధాత్మవరము పొందిన వ్యక్తి ఆ బోధ ప్రకారం జీవించాలి. పరిశుద్ధాత్మను పొందినవారు ఎలా జీవిస్తారో బైబిల్ చెపుతుంది).

అపొ॥ కార్య. 1-8. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశమందంతటను, భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.

పరిశుద్దాత్మ విషయంలో నేడు ఉన్న గలిబిలి అంతా ఇంతా కాదు. బైబిల్ పరిశుద్ధాత్మను పొందినవారు శక్తిని పొందుతారు అంటుంది. ఏ శక్తిని పొందుతారో ఆలోచించాలి.

గలతి 1: 6-9. క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు......... మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక, మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవునుగాక.

**వైజ్ఞానిక సూచనలు.**

ప్రపంచం ఈనాడు చాలా అభివృద్ధి చెందినది. 20 వ శతాబ్దంలో ప్రపంచం ఆధునిక పుంతలు తొక్కిందని చెప్పవచ్చు. వైర్‌లెస్ వ్యవస్థ వేగాన్ని పుంజుకుంది. కంప్యూటర్ ప్రపంచాన్ని శాశిస్తుంది.పాత కాలంలో కొన్ని నెలలలో సాదించే సమస్యలను సెకనులలో కంప్యూటర్ ద్వారా చేదిస్తున్నాడుమానవుడు. ప్రతి ఇంటిలో సగటున 4 సెల్‌ఫోనులు ఉన్నాయంటే ఆశ్చర్యం కలుగుతుంది. మానవుడు భూమి మీద ఉండి ఆకాశంలో నక్షత్రాల కదలికలు లెక్కలు కడుతున్నాడు.ఆకాశంలో ఏం జరుగుతుందో లోకానికి తెలియజెపుతున్నాడు. భూమిమీద నుండి మహాసముద్రము లోతులను పసికడుతున్నాడు. సముద్ర గర్భములో దాగియున్న మర్మాలను చేదిస్తున్నాడు.ప్రకృతి వైపరీత్యాలను ఆపడానికి ప్రయత్నం చేస్తున్నాడు.తింటున్నారు , త్రాగుచున్నారు, దేవునికి

హృదయంలో చోటు ఇవ్వక ఇంకా ఆది మానవుడిలా బ్రతుకుతున్నాడు. ఇది జరుగుతుందని ప్రభువు ఎప్పుడో చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది

**నైతిక సూచనలు.**

మానవుడు ఎంత అభివృద్ధి చెందినా నైతికంగా పతనమయ్యాడని ఖచ్చితంగా చెప్పవచ్చు. దొంగతనాలు,వ్యబిచారములు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం, తల్లిదండ్రుల పెంపక లోపం ఏదైనా కావచ్చు. సమాజం నైతిక విలువలను కోల్పోయింది. భక్తి ముసుగులో భయంకరమైన మారణహోమాలు జరుగుతున్నాయి. ఇవన్నీ ప్రభువురాకడ ముందు జరగ వలసిన అంశాలు. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న భయంకరమైన సమస్యలు. దీనిని గమనించినపుడు ప్రభువు రాకడ సమీపంగా ఉన్నదని గమనించమని బైబిల్ బోధిస్తుంది.

**ఆధ్యాత్మికమైన సూచనలు.**

**యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**యోహాను 16-2. వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదురు. మిమ్మును ఆత్మీయంగా చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది. (యేసుక్రీస్తు అపొస్తులులకి అప్పగించిన బోధ లోకానికి తెలియజేయబడినది. పరిశుద్ధాత్మవరము పొందిన వ్యక్తి ఆ బోధ ప్రకారం జీవించాలి. పరిశుద్ధాత్మను పొందినవారు ఎలా జీవిస్తారో బైబిల్ చెపుతుంది).**

**అపో|| కార్య. 1-8. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశమందంతటను, భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.**

పరిశుద్ధాత్మ విషయంలో నేడు ఉన్న గలిబిలి అంతా ఇంతా కాదు. బైబిల్

పరిశుద్ధాత్మను పొందినవారు శక్తిని పొందుతారు అంటుంది. ఏ శక్తిని పొందుతారో ఆలోచించాలి.

గలతి 1: 6-9. క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు......... మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక, మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవునుగాక.

# గుడ్ బై భూమి గుడ్ బై ???

చంద్రుడి మీదకు ఎగిరిపోవాలనుకుంటున్న మానవుడు

అది నీకు సాధ్యం కాదు అంటున్న బైబిల్

మానవులను సృష్టించడంలో దేవునికి ఒక ఏర్పాటు ఉన్నది. కారణం లేకుండా నరుడు సృష్టించబడలేదు. ఏ కారణం చేత దేవుడు ఎంతో ఇష్టంతో మానవులను సృష్టించుకున్నాడో ఆకారణం దేవుని కోసం నెరవేర లేదనే చెప్పాలి. వేద గ్రంధాన్ని చదివితే సర్వ మానవుల విషయంలో ఉన్న దేవుని ఏర్పాటు అర్థం అవుతుంది.

**ఎఫెసి 1:6,7 తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారాతనకు కుమారులను స్వీకరించుటకై ...... జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

పైన వ్రాయబడిన మాటను బట్టి మానవుడు ఒక ఏర్పాటు ప్రకారం భూమి మీద సృష్టించబడ్డాడు. దేవుని కోరికను తీర్చటానికి అని దేవుని మాటలలోనే చూడండి.

ఆది 1:28 మీరు ఫలించి అభివృద్ధి పొందండి, భూమిని నిండించండి.

అపొ 17:26 మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, ....

అయితే మానవుడు దేవునికి సంతోషాన్నివ్వాల్సింది దానికి బదులుగా దు:ఖాన్ని ఇచ్చాడు. దేవుడు తనలో నొచ్చుకునేట్టు చేశాడు. తిరుగుబాటు అనేది అనేక దశలుగా జరిగించి దేవుడ్ని ఆయాస పెట్టిన మానవుడ్ని చూచిన దేవుడు నరుడ్ని సృష్టించినందుకు సంతాపపడ్డాడని బైబిల్‌లో వ్రాయబడియున్నది.

**ఆది 6:3,6 అప్పుడు యెహోవా – నా ఆత్మ నరులతో ఎల్లప్పుడు వాదించదు. వారు తమ అక్రమ విషయములో నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగుననెను. ఆ దినములలో నెఫిలులను వారు భూమి మీద నుండిరి, తరువాతను ఉండిరి, దేవుని కుమారులు, నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారికి పిల్లలను కనిరి. పూర్వ కాలమందు**

**పేరు పొందిన శూరులు వీరే నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలం చెడ్డదనియు యెహోవా చూచి, తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.**

దేవుడు ఫలించమంటే దేవుని ఇష్టానికి వ్యతిరేకంగా అందరూ ఒకచోట జీవించాలనే తిరుగుబాటు నిర్ణయం దేవుని చేత చెదరగొట్టబడినది.

ఆది : 11:8 ఆలాగు యెహోవా అక్కడ నుండి భూమి యందంతట వారిని చెదరగొట్టెను గనుక వారు ఆపట్టణమును కట్టుట మానిరి.

నరుని ఆశలు గమనించినట్లయితే మానవుని ఆశలతో అపవాది ఆశలలో సమానంగా ఉన్నట్లు కన్పిస్తున్నాయి. గమనించండి.

యెషయా 14:13 నేను ఆకాశమున కెక్కిపోయెదను. దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తర దిక్కుననున్న సభా పర్వతము మీద కూర్చుందును.

అలాగే ఈనాడు మానవుడు దేవుడిచ్చిన భూమిని రణరంగంగా మార్చి, కలుషితం చేసి, మతం ముసుగులో మారణహోమాలు సృష్టించి, భూమిని కొలతలు వేసుకొని అమ్ముకొని ధన ధాహం తీరకకోకాశంలోకి ఎగిరిపోయి ఇతర గ్రహాలలో నివాసం ఏర్పాటు చేసుకొని అక్కడకూడా ప్లాట్లు వేసి అమ్ముకొని, మరొక గ్రహంలోనికి ఎగిరిపోయి.... ఇలా బ్రతకాలని మానవుడు ఎంత వెర్రిగా ప్రవర్తిస్తున్నాడంటే, గ్రహాలలో వాతావరణం ఎక్కడైనా ఉందేమోనని సంవత్సరాలకు సంవత్సరాలు సమయాన్ని, కోట్ల రూపాయల ధనాన్ని వెచ్చించి వృదా ప్రయాస పడుతున్నాడు. చంద్రుడి మీద అడుగు పెట్టి అక్కడ కూడా చీకటి సామ్రాజ్యాన్ని స్థాపించాలని ఇప్పటికే చంద్రుడి మీద స్థలాన్ని గజాల లెక్క అమ్మకానికి పెట్టాడు. ప్రపంచ దేశాలలో అనేకమంది చంద్రుడి మీద స్థలాన్ని కొనుక్కుంటున్నారు. ఇప్పటికే భారతీయులు కూడా ఈ వెర్రికి ఆకర్షితులై చంద్రుడి మీద స్థలాన్ని కొనుకున్నారు. చంద్రుడి మీద గాలి, నీరు, వాతావరణం లేదు. అయినా కృత్రిమంగా అక్కడ జీవితం గడపాలనే మానవుని తలంపు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది.

మూడవ ప్రపంచ యుద్ధం వస్తే ఈసారి అందమైన భూమి మరుభూమిగా మారిపోతుంది. ప్రపంచ అగ్రదేశాల దగ్గర భూమిని 100 సార్లు తగులబెట్టే అణు సంపత్తియున్నది. ఈసారి ప్రపంచయుద్ధం వస్తే భూమి మీద ప్రళయమే. అప్పుడు చంద్రగ్రహం మీదకి ఎగిరిపోయి అక్కడ జీవించాలి అని మనిషి ఆశ పడుతున్నాడు. దేవుడు మానవుల వెర్రి తనాన్ని చూచి నవ్వుతున్నాడు.

ఓబద్యా 1:4 (చంద్రమండలానికి వెళ్ళి)పక్షిరాజు గూడంత యెత్తున నివాసము చేసికొని నక్షత్రములలో నీవు దానిని కట్టినను అచ్చట నుండియు నేను నిన్ను క్రింద పడవేతును. ఇదే యెహోవా హక్కు.

ప్రసంగి 8:16,17 జ్ఞానాభ్యాసము చేయుటకును దివారాత్రులు కన్నులు నిద్రకానకుండ మనుష్యులు జరిగించు వ్యాపారములను చూచుటకును నా మనస్సు నేను నిలుపగా దేవుడు జరిగించునదంతయు నేను కనుగొంటిని, మరియు సూర్యుని క్రింద జరుగు క్రియలు మనుష్యులు కనుగొనలేరనియు, కనుగొనవలెనని మనుష్యులు ఎంత ప్రయత్నించినను వారు కనుగొనుటలేదనియు, దాని తెలిసికొన వలెనని జ్ఞానులు పూనుకొనినను వారైన కనుగొన జాలరనియు నేను తెలిసికొంటిని.

## దేవుని సృష్టికి బదులు ప్రతిసృష్టి

ప్రారంభం నుండి దేవుని మీద తిరుగుబాటు చేయాలని మానవుని ఆరాటం దేవునికి బాధను కల్గిస్తుంది. చంద్ర మండలంలో నరుడు అడుగుపెట్టినా త్రోసివేస్తానని దేవుడు హెచ్చరించిన మానవుడు మారడం లేదు. చంద్రుడ్ని దేవుడు సృష్టిచండంలో అంతరార్థం భూమిమీద నుండి నరుడు ఎగిరి పోయి చంద్ర మండలంలో జీవించాలని కాదు. గమనించండి. భూమి మీద మనుషులకు సేవ చేయాలని

**కీర్తన 104:19 ఋతువులను తెలుపుటకై ఆయన చంద్రుని నియమించెను. సూర్యునికి తన అస్తమయకాలము తెలియును.**

సృష్టికర్త తీర్మానాన్ని తృణీకరించిన మానవుడు ఏమి నష్టపోతున్నాడో అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఈ విశ్వంలో మనకున్నది ఒకటే భూమి అని శాస్త్రం అనేకసార్లు చెప్పింది. శాస్త్రవేత్తలు ఇతరగ్రహాలలో గ్రహాంతర జీవులు ఉన్నారా ?

లేరు అని బైబిల్ అంటుంది. నివాసయోగ్య పరిస్థితులు ఉన్నాయా పరిశోధిస్తున్నాం అంటున్నారు.

అపొ॥కా 17:26,27 మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారు నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు.

యోబు నివాస యోగ్యమైనది భూమి మాత్రమే.

1991 సెప్టంబరు 26 గురువారం ఉదయం నలుగురు స్త్రీలు, నలుగురు పురుషులు నల్లరంగు యూనిఫారాలతో "బయోస్ఫియర్-2" అను మరో భూగోళాన్ని తమ కొరకు నిర్మించుకొని, దానిలోనికిపోయారు. దీనిని అమెరికాలోని అరిజోనాఎడారి మధ్యలో శాంటాకాటలినా పర్వత ప్రాంతాల దిగువన టక్సన్, నగరానికి 35 మైళ్ళు దూరంలో 2,500 ఎకరాల విస్తీర్ణంలో కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించుకొన్నారు పిచ్చివాళ్ళు. ఇంత ఖర్చు పెడుతూ రూపొందించిన బయోస్ఫియర్ వలన సాధించేదేమైనా వుంది ? ప్రపంచాన్ని సృష్టించాలని ఉవ్విళ్ళూరు తున్నారు. ఈ అమాయక ప్రాణులు, ఇట్టి అభాగ్యులకు బైబిల్ చేసే బోధ ఏమిటో మీకు తెలుసా ?

## మనిషి సృష్టించిన మరో "భూ" గోళంబయోస్ఫియర్ - 2

1991 సెప్టెంబర్ 26, గురువారం ఉదయం......

వాళ్ళు ఎనిమిది మంది – నలుగురు స్త్రీలు, నలుగురు పురుషులు అందరూ నల్లరంగు యూనీఫారాలతో ఉన్నారు. వస్త్రధారణ శైలి మాత్రం ఫ్యూచరిస్టిక్‌గా అంతరిక్షంలోకి సాగి వెళ్ళే వ్యోమగాములు ధరించే పద్ధతిలో ఉంది. ఈ భూమి మీద తమ స్వాతంత్ర్యాన్ని స్వచ్ఛందంగా ఫుల్‌స్టాప్ పెట్టుకొంటున్న రీతిలో నవ్వుతూ దూరాన నిలబడ్డ వారికి వీడ్కోలు చెప్తున్న తీరులో చేతులూపుతూ కదిలారు. వాళ్ళ ఎదురుగా ఉంది మరో ప్రపంచం ! అమెరికాలోని అరిజోనా ఎడారి మధ్యలో శాంటాకాటలినా పర్వత ప్రాంతాల దిగువన టక్సన్ నగరానికి 35 మైళ్ళ దూరంలో 2,500 ఎకరాల

విస్తీర్ణంలో రూపుదిద్దుకొన్న మరో ప్రపంచం అది. అక్కడ ఎత్తు పల్లాలుంటాయి, ఎడారులుంటాయి, సముద్రాలుంటాయి. సమస్త చరాచర జీవరాసి అంతా ఉ ంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే – భూగోళాన్ని పోలిన విధంగానే అక్కడ అన్నీ ఉంటాయి. ఆ క్రొత్త ప్రపంచం పేరు 'బయోస్పియర్–2' ఆ ప్రపంచంలో రెండేళ్ళపాటు జీవించటానికి ముందుకొచ్చి, స్వచ్ఛందంగా అందులో బందీలయ్యారు ఈ ఎనిమిదిమంది బయెస్పియరియన్స్ !! భూగోళం మీద మరో 'భూగోళం' బయోస్పియర్–2 పై జరుగుతున్న ఈ ప్రయోగం అపూర్వమయింది. అందరు శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకట్టుకొంది.

## మాయజాలం కాదు

ఆకారంలో, చరిత్రలో సుప్రసిద్ధమైన మయాగడులక వలే కనిపిస్తుంది. 'బయోస్పియర్–2' పొడుగ్గా తళతళమెరిసే తెల్లటి రంగు ఉక్కు ముక్కల పైన గాజు అద్దాలతో నిర్మితమయిందీ బయోస్పియర్–2. వంపులు తిరిగిన గోడలతో, పైన చదరపు కప్పుతో మరో ప్రపంచం సృష్టి సాగింది. ఆ గోడల లోపల 539 అడుగుల పొడవుతో, 85 అడుగుల ఎత్తుతో మొత్తం 7 రకాల పర్యావరణాల నిర్మాణం జరిగింది. అమెజాన్ నదీ తీరాల్లోని దట్టమైన అడవి. అందులో ఒక సజీవ జలపాతం, రవ్వంత మేర సహారాను గుర్తుతెచ్చే ఎడారి, మెడగాస్కర్ మెక్సికోలలో ఉండే చీమలు దూరని చిట్టడవి కొంత, అడుగువేస్తే అలాగే కుంగిపోయే బురద నేలలు మరికొంత పేరుకు మాత్రమే కాదు, ఇవీన్న భూగోళం మీద ఉన్నట్లే అన్ని రకాల జీవులతోటి సజీవంగా అక్కడ సహజీవనం చేస్తుంటాయి. పందులు, కోళ్ళు, మేకలు, పలురకాల సూక్ష్మజీవులు, పండ్లతోటలు, కూరగాయల తోటలు – అందులో నివసించే 'బయోస్పియరియన్స్' కోసం ప్రత్యేకంగా గదులు, పనిచేసుకోవటానికి ఆఫీసులు అన్నీ ఉంటాయి. సూక్ష్మంగా చెప్పాలంటే అక్కడ "మినీ భూగోళం" సృష్టి జరిగింది.

## ఆలోచనకు రూపకల్పన

ఏడేళ్ళ క్రిందట తలెత్తిన చిన్న సందేహానికి ఇది రూపకల్పన అంటారు. మార్గరెట్ ఆగస్టీన్, ఆగస్టీన్ ఆర్కిటెక్ట్ కాగా తగిన సాంకేతిక సహాయాలు అందిస్తూ

ఈ ప్రయోగంలో ముందున ఉంటున్నవారు పర్యావరణ శాస్త్రజ్ఞులు మార్క్ నెల్సన్, జాన్ అలెన్. వీరంతా లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎటో టెక్నిక్స్‌లో కలసి పనిచేస్తున్నపుడు – "కాలుష్యం లేని ప్రపంచం ఎలా వుంటుంది" ? కృత్రిమంగా ఓ ప్రపంచాన్ని సృష్టిస్తే అక్కడ జీవులు నివసిస్తాయా ? అలా నిర్మించే ప్రపంచం ఎంత పెద్దదయి వుండాలి ? అనే సందేహాలు వారిని చుట్టుముట్టాయి. అంతే ఆలోచనకు ఆకారాలు దిద్దారు. కొన్ని రఫ్ డిజైన్లు వేశాక, అలాంటి ప్రపంచ సృష్టికోసం ఆర్థిక వనరులు అందించే వ్యక్తికోసం వెతికారు. టెక్సాస్ నూనె వనరుల అధినేత ఎడ్వర్డ్ బాస్‌ను సంప్రదించారు. ఆయన ఆ ప్రాజెక్టును "ఓకే" చెయ్యడంతో బాటు డబ్బును గుప్పించడంతో మరో ప్రపంచం – బయోస్పియర్ – 2 నిర్మాణం ఆరంభం అయింది.

## <u>భవిష్యత్తుకు శాంపిల్ టెస్ట్</u>

"ఇప్పుడున్న భూగోళాన్ని ఎలా కాపాడుకోవటం అన్నది ఒక్కటే కాదు మా లక్ష్యం ! భూగోళంపై ఉన్న జీవరాశి మరో చోట – ఏ అంగారక గ్రహం మీదో, ఏ చంద్రుని మీదో – నివసించదలిస్తే అక్కడ పరిస్థితులు ఎలా వుండాలనేది మేం శోధిస్తున్నాం ! కొందరికి కోడిపిల్లల్ని పెంచటంసరదా, మరి కొందరికి నక్షత్రాలను చూడడం సరదా ? మాకు గ్రహాంతర సీమల్లో నివాసయోగ్యమైన రీతిలో నవనాగరికతకు పునాదులు వేయటం ఇష్టం ! అంటారు జాన్ అలెన్. నవనాగరికత సృష్టి అనే పదం బాగుండ వచ్చుకానీ దాన్ని ఆకారంలోకి తేవటమంటే మాటలు కాదు. నిజమే ! ఆలోచనని ఆచరణలోనికి తేవటం కష్టం. కానీ ఎడ్వర్డ్ బాస్ మా వెనుకనున్నారు. ఆలోచన గనుక అందమైనదైతే దాన్ని ఆచరణలోనికి తేవటం 95 శాతం సాధ్యమని నమ్మే మనిషి ఆయన. అందుకే ఇప్పటికే 25 కోట్ల డాలర్లు పెట్టుబడి పెట్టారు. ఫలితాలకోసం వేచిచూస్తున్నారు ! అంటారు అలెన్. ఇదంతా నమ్మకం ఆ రోజు – కొత్త గ్రహం మీద మనిషికి నివాసయోగ్యమైన పరిస్థితులు ఎలా ఉండాలో ఇపుడు తాము పరీక్షించి చూస్తున్నామంటారు వాళ్ళు. గగనాంతర సీమల్లో గ్రహాంతరవాసానికి ఇది శాంపిల్ టెస్ట్. అమ్మటానికి అంతా రెడీగా ఉంచాలనేది వారి ఉద్దేశం. ఇప్పటి పెట్టుబడిలో రేపు డబ్బు చేసుకోవాలనేది వారి ప్రయత్నం.

## ఫలపుష్పాలు వేలకువేలు

'బయోస్ఫియర్–2' లో మొత్తం మీద 3,800 జాతుల ఫలపుష్ప వృక్షాలు, జంతువులు, సూక్ష్మజీవులతో పాటు ఎనిమిది మంది మనుషులూ నివసిస్తారు. బయోస్ఫియరిన్స్ అంటున్నారు. – లోపలే రెండేళ్ళపాటు ఉండిపోతారు. ఆ కాలంలో వారికి బయట ప్రపంచంతో ప్రత్యక్ష సంబంధాలేవీ ఉండవు. వార్తలూ విశేషాలనూ కంప్యూటర్ల ద్వారా, ఫాక్స్‌ల ద్వారా తెలుసుకోగలుగుతారు. తమ బంధువుల గురించి క్షేమ సమాచారాలు తెలుసుకోగలుగుతారు. రేడియో, టెలిఫోన్ల ద్వారా బయటవారితో మాట్లాడవచ్చు. అంతే ! అంతకు మించి వారికి ఇంకే సంబంధాలు ఉండవు".

## కాబోయే బయోస్ఫియరియన్ ?

బయోస్ఫియర్–2 లోపల ఉండటానికి ఉత్సాహం చూపించిన వారు పధ్నాలుగుమంది. లోపల ఎనిమిది మందే ఉండే వీలుంది కాబట్టి మిగిలిన వాళ్ళు బయటే ఉండిపోయి 2,500 సెన్సర్లు, కంప్యూటర్ల ద్వారా, బయోస్ఫియర్–2 లోపలి ఉష్ణోగ్రత, గాలిలో తేమ, కృత్రిమమైన ఇతర వాతావరణ సృష్టికి తగిన నియంత్రం చేస్తుంటారు. లోపలివన్నీ సరిగ్గా పనిచేసేందుకు 3.7 మోగావాట్ల విద్యుత్ కేంద్రం కూడా సిద్ధం చేసారు. దీని నిర్వహణ బయటవారి పనే ! రెండేళ్ళపాటు లోపల ఉండిపోయే వారికి – ప్రయోగంలో పాల్గొంటున్నందుకు 'జీత భత్యాలు' ఉంటాయి. వాటిని వాళ్ళు అందజేసిన బ్యాంక్ అక్కౌంట్లలో జమ చేస్తారు. రెండేళ్ళపాటూ లోపలి ఖర్చులన్నీ నిర్వాహకులవే కాబట్టి ప్రయోగంలో ఉండే బయోస్ఫియరియన్స్‌కు ఆ రెండేళ్ళజీతం 'చెక్కు' చెదరకుండా అలాగే ఉంటుంది. మరి వీరికి బయోస్ఫియర్ లోపల జీవితం ఎలా ఉంటుంది ? వాళ్ళ దైనందిన జీవితం ఉదయమే ఆరంభమవుతుంది. నిద్రలేవగానే నాలుగు గంటలపాటు – లోపలున్న ఎకో సిస్టమ్స్‌ను సరిచూసుకోవడం, లోపలే పొలాలు దున్ని పంటలు పండించుకోవటం, అపార్ట్‌మెంట్స్ శుభ్రం చేసుకోవటం, నీళ్ళకోసం స్ప్రింక్లర్లు, పంపులు, కంజెన్సర్ల వంటి వాటికి అవసరమైన నిర్వహణ, మరమ్మతులు చేసుకోవడంతో జరిగిపోతుంది – మధ్యాహ్న భోజనం తర్వాత – నాలుగు

గంటలపాటు మళ్ళీపని – అక్కడి ప్రయోగశాలల్లో (బయోమ్స్ అంటారు వీటిని) భూసారాన్ని పరీక్షించటం, గాలిలో రసాయనాల మార్పుల్ని విశ్లేషించటం లోపల జంతువులు, పక్షులు, వృక్షాలు, మొక్కల బాగోగులు చూడటం తప్పని సరి, ఇలా మొత్తం 8 గంటల పని తర్వాత వారికి డ్యూటీ ఉండదు. ఆ తర్వాత మిగిలిన టైం – ఎవరిష్టం వచ్చినట్లు వారు గడుపుకోవచ్చు, అందరికీ లోపల వేర్వేరు అపార్ట్‌మెంట్స్ ఉంటాయి సిట్టింగ్ రూమ్, బెడ్ రూములతో పాటు ఆ అపార్ట్‌మెంట్స్‌లో అటకలూ ఉంటాయి. ప్రతి యూనిట్ అపార్ట్‌మెంట్‌లోనూ టెలివిజన్, వి.సి.ఆర్. సెట్ ఉంటుంది. లోపలి బయోస్పియరియన్ ఏమైనా అనారోగ్యం చేసి వెంటనే వైద్య చికిత్స కావాల్సి వస్తే లోపల ఆ సదుపాయాలుంటాయి. ఒక ఎలక్ట్రోకార్డియోగ్రాఫ్ (ఇ.సి.జి) ఒక ఎక్స్‌రే మిషన్ ఆఖరికి ఒక ఆపరేషన్ టేబులు సైతం లోపల ఏర్పాటు చేసారు. ఎనిమిది మందిలో ఒకరు వైద్యశాస్త్రంలో నిపుణులు గనుక మిగిలిన వారికి చిన్నా చితకా రుగ్మతల గురించి భయంలేదు. మరీ సీరియస్ అయి లోపలి సదుపాయాలు సరిపోకపోతే ఎయిర్‌సీల్ తీసి రోగిని బయటకు పంపుతారు.

## అద్భుతాలకు సజీవసృష్టి

బయోస్పియర్–2 నిర్మాణం గత మూడేళ్ళ కాలంనుంచీ సాగింది. బయోస్పియరియన్స్‌గా బయోస్పియర్–2 లోపల నివసించాలని ఆశించిన 8 మంది నిపుణులు అహర్నిశలు బయోస్పియర్ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించారు. వారికి మరో 60 మంది సాయం చేసారు. వీరు కాక వేలాదిమంది పరోక్షంగా బయోస్పియర్ నిర్మాణంలో పాలు పంచుకున్నారు. నిజానికి నాలుగు ఎకరాల గాజు భవనం నిర్మాణమే గొప్ప ఇంజనీరింగ్ ఫిట్ అంటున్నారు నిపుణులు. ఇక అందులో ఏడు విభిన్న పర్యావరణాల సృష్టి మరీ గొప్ప విశేషం, అరిజోనా ఎడారిలో అమెజాన్ అడవుల సృష్టి అంటే మామూలా ? ఊహాలోనే అద్భుతం అనిపించే ఆ సృష్టికోసం డిజైనర్లు ముందుగా బయోస్పియర్‌లో అడవికోసం నిర్దేశితమైన స్థలంలో పది అడుగుల లోతు తవ్వారు. అందులో సారవంతమైన మట్టిపోసి, దాని మీద 3 అడుగుల వరకు స్థానికమైన మట్టి చల్లారు. దానిపైన కొన్ని ట్రక్కుల కంపోస్ట్

మట్టిపోశారు. అప్పటికి ఆ మట్టి ఆమెజాన్ ప్రాంతాల మట్టికి సరిసమాన మయింది. ఆ మట్టిపై చివరగా ఫెర్న్, రబ్బర్‌వంటి మొక్కల్ని పాతారు. తర్వాత మిస్సోరీ బొటానికల్ గార్డెన్స్ నుంచి ఒక్కొక్కటి 35 అడుగుల ఎత్తుండే అమెజన్ చెట్లను తెచ్చి పాతారు. బయోస్ఫియర్ లోపలి వైపు నీడకోసం సైడ్ విండోలలో అల్లం, అరటివంటి వాటిని దట్టంగా పెంచారు. మొక్కల కోసం వెనుజాలా, కోస్టారికా, బెల్జియం, గయానా, బ్రెజిల్‌వంటి దేశాలన్నీ గాలించి తగినవాటిని తెచ్చారు. వీటన్నిటినీ ముందుగా రెండు (15 వేల ఘనపుటడుగుల) టెస్ట్ మాడ్యూల్స్‌లో పెట్టి 'బయోస్ఫియర్-2' వంటి బందిఖానాలో అవి ఎలా బతుకుతాయో పరీక్షించారు. స్వయంగా అవి సహజమైన ప్రకృతి వాతావరణంలో పెరిగే తీరుతోనే పెరగటానికి వీలుగా, పుష్పపరాగ సంపర్కానికి వీలుగా పలురకాల కీటకాలను కూడా పెట్టారు. ఇప్పుడు బయోస్ఫియర్-2లో పలురకాల తేనెటీగలు, (బ్లూ ఆర్చర్డ్ బీస్, ఆల్కలీ బీస్, బంబుల్‌బీస్, ఆయిల్ కలెక్టింగ్ బీస్, కార్పెంటర్ బీస్, హనీబీస్ వంటివెన్నో) ఉన్నాయి. ఇవిగాక ఇతర జంతు, పక్షి జాతుల్నీ సహవాసం కోసంలోన ఉంచారు, వీటిలో ఆఖరికి గబ్బిలాలు కూడా ఉండటం విశేషం. బొద్దింకలు, చెదలు, ఆరుద్ర పురుగులు వంటి వాటిని కూడా ఉంచారు ఇవన్నీ అక్కడి మాలిన్యాల శు ద్ధికి తోడ్పడతాయి. వీటి సంఖ్య అనంతంగా పెరిగిపోకుండా ఉండటానికి బల్లులు, కప్పలు, కీటకాల్ని భుజించే పక్షులవంటి వాటిని బయోస్ఫియర్ అతిథుల పట్టికలో చేర్చారు చూస్తుంటే ఇదంతా కౌపీన సంరక్షణార్థం .... అన్న రీతిలో సాగిందా అనిపిస్తుంది.

## పూలూ పళ్ళూ ... కూరలూ కాయలూ !

ఫల పుష్పజాతుల విషయంలోనూ ఇంతటి శ్రద్ధా తీసుకున్నారు. అక్కడికక్కడ తగినంత ఫలసాయం కోసం 24 వేల చదరపుటడుగుల భూభాగం సిద్ధం చేసారు. ఏడాది పొడుగునా అక్కడ టమాటాలు, క్యాబేజీ, బీన్స్, వరి గోధుమ, ప్రత్తి, అరటి, బంగాళాదుంపలు, ఆపిల్స్‌తో బాటు చెరకు, కాఫీ ఆఖరికి టీ మొక్కల్ని పెంచుతారు. ఈ ఫల పుష్పజాతులకు తోడుగా పందులు, కోళ్ళు, మేకల్నీ పోషిస్తారు.

## బయోస్ఫియర్‌కు ఊపిరితిత్తులు

ఏ జీవికయినా ప్రాథమికావసరం – ప్రాణవాయువు, లోపల తగినంత ప్రాణవాయువు ఉంటుందా ? అనేది శాస్త్రజ్ఞుల్ని కొంతకలవర పెట్టిన సమస్య అయ్యింది. బయటి ఉష్ణోగ్రతకు లోపలి గాలి వ్యాకోచం చెందటం, సంకోచించటం కూడా ఉంటుంది. ఈ మార్పుల్ని తట్టుకోవటానికి బయోస్ఫియర్‌కు 2–50 అడుగుల నిర్మాణాన్ని జత చేశారు. వీటిని 'బయోస్ఫియర్–2' కు గల ఊపిరితిత్తులుగా శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. బయోస్ఫియర్‌లోని గాలి వేడెక్కగానే అందులోని గాలి కొంత బయోస్ఫియర్‌పై నుండే రబ్బర్ ట్యూబ్‌లోకి చేరుతుంది. లోపలిగాలి చల్లబడగానే ఆ గాలి కిందకు దిగుతుంది. ఈ లెక్కల్లో చూస్తే అన్ని జీవులకు మల్లే బయోస్ఫియర్‌కు కూడా ఉశ్వాసనిశ్వాసాలు ఉంటాయి. బయోస్ఫియర్‌ను అన్నివిధాల ఎయిర్ కండిషన్ చేశారు.

## త్రాగటానికి నీరు శుభ్రం

బయోస్ఫియర్–2 లో నివసించే ఎనిమిది మందికీ కూడా గాలి ఏర్పాట్లున్నాయి. అయితే వీరెవ్వరికీ ప్రత్యేకంగా ఆక్సిజన్ గొట్టాల వంటివేవీ ఏర్పాటు చేయలేదు. అలా చేస్తే ప్రయోగం ప్రాథమిక లక్ష్యమే దెబ్బతింటుంది. భూగోళంలో ఉన్నటువంటి పరిస్థితులలో మనిషి ఎలా జీవిస్తాడో చూడటం గదా మా లక్ష్యం ! ఆక్సిజన్ సరఫరా గొట్టాల ద్వారా చేస్తే ఒక పరీక్ష ఏముంటుంది ! అంటారు జాన్ అలెన్. లోపల ఉన్న గాలితోనే జీవించగలరా అనేది చూడటమే ఆశయం. ఎయిర్ కండిషన్ల కండెన్సింగ్ కాయల్స్‌లోంచి చుక్క చుక్కగా పడే నీటిని వంటకు, శుభ్రతకు, జంతువులకు, ప్రయోగశాలల్లో మాత్రం వాడతారు. జాగ్రత్తకోసం, త్రాగే నీటిని మాత్రం ఫిల్టర్లతో శుభ్రం చేసి అల్ట్రావయోలిట్ కాంతితో స్టెరిలైజ్ చేస్తారు. లోపలుండే మానవుల మలమూత్రాలు – అక్కడే ఉండే బురద నేలల్లోకి పంపుతారు. ఆ బురద నేలల్లోని క్రిమి కీటకాలు వాటిని శుభ్రం చేసి నీటిని మాత్రం బయోస్ఫియర్‌లోని పంటపొలాల్లో వాడకానికి సరిపోయేవిగా మిగులుస్తాయి.

## మరి అసలు విషయమో ?

ఇదంతా ఒకతీరైతే, మనిషికి కావాల్సిన శరీరక అవసరాల మాటేమిటి, అనే ప్రశ్న ఉదయిస్తుంది ఎవరికైనా ! అసలు బయోస్ఫియర్‌ను బయటి నుంచి

చూసేందుకు రోజు 750 మంది చొప్పున సందర్శకులు వస్తుంటారు. లోపల బయోస్ఫియరియన్స్ రెండేళ్ళపాటు ఉండి పోతారనగానే అందరి లోనూ కదలాడే ప్రశ్నలు కొన్ని ఉంటాయి. ముఖ్యంగా లోపలివారి సెక్సు జీవితం ఎలాగనేది తొలి ప్రశ్న ? బయోస్ఫియర్‌లోనూ సెక్స్ ఉంటుందా ? 'నిరాక్షేపణీయంగా ఉండొచ్చునంటారు శాస్త్రజ్ఞులు. లోపలికి వెళ్ళినవారు ఎనిమిది మందీ ఒంటరి వాళ్ళే. నలుగురు పురుషులు, నలుగురు స్త్రీలు గాబట్టి వాళ్ళలో వాళ్ళు ఇష్టం వచ్చినట్లు జతకట్టే వీలుంటుంది. ఆ విషయంలో నియమ నిబంధనలు ఏవీ తాము విధించేది లేదంటారు నిర్వాహకులు. అయితే ఒక్కటే షరతు 'బయోస్ఫియరియన్స్ మాత్రం బిడ్డల్ని కనరాదు' అనేది ఈ షరతు ! దీనికి మాత్రం ఎనిమిది మందీ అంగీకరించారు. లోపలి వారికి డబ్బు సమస్య ఉండదు. అసలు వారికి ఖర్చులే ఉండవు. ఇక దురదృష్టవశాత్తు లోపల ఉండగానే ఎవరైనా మరణిస్తే ఆ 'శవాన్ని' ఎయిర్ లాక్‌లోంచి బయటకు తోసేస్తారు అంతే !!

## ప్రైవేటు మనీతోనే ప్రయోగం

ఇంత ఖర్చు పెడుతూ రూపొందించిన బయోస్ఫియర్‌ల పట్ల సాధించేదేదైనా ఉందా ? ఈ విషయంలో చాలామందికి చాలా సందేహాలున్నాయి. అసలు బయోస్ఫియర్-2 ప్రయోగం విజయవంతం అవుతుందన్న విశ్వాసం కూడా కొందరికి లేదు. ముఖ్యంగా అమెరికా ప్రభుత్వానికి, ఈ ప్రయోగాలలో అమెరికా ప్రభుత్వం ఏమీ పాలుపంచుకోవటం లేదు. ఖర్చవుతున్న డబ్బంతా పూర్తిగా ప్రయివేటు ధనమే ! అంతా ఎడ్వర్డ్ బాస్‌దే ! "ఏ అంగారక గ్రహంమీదో మానవ నివాసం కోసం ఇంత శ్రమిస్తున్నారంటే నవ్వొస్తుంది అంగారక గ్రహం మీదికి మనిషి వెళ్ళటానికి ఇంకో శతాబ్దం పైనే పడుతుంది అప్పటి పరిస్థితులేలా ఉంటాయో ఇపుడే ఎందుకు ఆలోచించడం అంటారు. 'ఉటా' విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ఫ్రాంక్ శాలిస్‌బరీ. యూనివర్శిటీ ఆఫ్ అరిజోనాలో ప్రొఫెసర్ చార్లెస్ హచిన్‌సన్ అయితే "వీళ్ళంతా డబ్బెందుకు ఖర్చు పెడుతున్నారో అర్థం కావటం లేదు ! ఏమిటి వీళ్ళ లక్ష్యం?" అంటారు. ఆ మాటకు బయోస్ఫియర్ శాస్త్రజ్ఞులు నవ్వుతూ సమాధానం చెప్తారు – "వీళ్ళంతా సందేహరాయుళ్ళు! ఇవన్నీ ఎలా పనిచేస్తాయి, అని ప్రశ్నించే వీళ్ళకు

పాజిటివ్ అప్రోచ్ లేదు, అన్నిటినీ సరిగా అమరిస్తే ఎందుకు పనిచేయవు అనేదే మా ప్రశ్న!" అంటారు. అమెరికా జియాలజికల్ సర్వేకు చెందిన టోని బర్జెస్ బయోస్ఫియార్‌లోని ఎడారి ప్రాంతాన్ని రూపొందించారు. "ఈ భూమి అంతా ఒక సజీవ ప్రాణివంటిదని గియా సిద్ధాంతం పేర్కొంటుంది. ఒక ప్రాణి తనలోని అన్ని వ్యవస్థలను నియంత్రిస్తున్నట్లు, భూమి కూడా తన వాతావరణాన్ని, సముద్రాలనీ, ఉష్ణోగ్రతల్నీ నియంత్రిస్తుంది బయోస్ఫియర్‌లో వాళ్ళు రుజువు చేయదల్చింది అదే!" అంటారాయన. కానీ బయోస్ఫియర్-2 వెనుక మూలస్తంభాలలా ఉన్న వాళ్ళంతా ఒకప్పుడు "న్యూ మెక్సికో కమ్యూన్"లో భాగస్వాములే కావటం విశేషం. ఆ కమ్యూన్ గురించి పలువురికి సందేహాలున్న మాట వాస్తవం. దీనికి తోడు బాస్, ఆలెన్, మార్గరేట్ ప్రభృతులు కూడా ఎవ్వరి ప్రశ్నకు సూటిగా సమాధానాలు ఇవ్వరు. బయోస్ఫియర్-2 ప్రయోగంలో గతంలో పాల్గొన్న వారిలో కొందరు ఆ ప్రయోగం వెనుక నైతికాంశాల గురించి పలు ప్రశ్నలు వేస్తే వాళ్ళను ఉద్యోగాలలో నుండి తీసేస్తారు తప్ప ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేదు. టక్సన్ నగరంలో ఉంటూ, బయోస్ఫియర్-2 ప్రాజెక్ట్ నాయకులకు 12 సంవత్సరాలపాటు సలహాదారుడిగా ఉన్న ఫిజిషియన్ అండ్రో వీల్ అయితే - 'నాకు వాళ్ళ గురించి చాలా అనుమానాలు ఉన్నాయి' అని స్పష్టంగా ప్రకటించారు. అలా ఎందుకన్నావో చెప్పుమంటూ బయోస్ఫియర్ వాళ్ళూ ఆయనకో నోటీస్ జారీ చేసారు. నోరుజారి నోటీసులు తెచ్చుకోవలసి వచ్చింది అడ్రోవీల్.

## కొత్త నాగరికతకు పునాది

ఇరవై సంవత్సరాల క్రితం జాన్ ఆలెన్, తనకో జీవితదర్శం ఉందని చెప్పేవారు. 'ఇప్పటి నాగరికత అంతా నాశనమైంది. ఇది కుళ్ళిన సంఘం. దాని శిథిలాలలోంచే నూతన నాగరికత నిర్మాణానికి మేం విత్తనాలు వేస్తున్నాం. ఈ నూతన నాగరికతకు సరిహద్దులు ఉండవు. గగనాంతర గ్రహ సీమల్లోకి సైతం ఈ నాగరికత విస్తరిస్తుంది. కొత్త మనిషి (బయోస్ఫియరియన్) నూతన జీవావరణంలో ఒక భాగమై ఉంటాడు! మనిషి జీవనం, జీవావరణంలోని ఇతర జీవరాసుల ఉనికిపై ఆధారపడి ఉంటుంది. అదే మా ప్రయోగ లక్ష్యం! అని

అంటారాయన. జాన్ అలెన్ 'జానీ డాల్ఫిన్' పేరుతు కవితలు కూడా రాస్తారు. బయోస్పియర్-2 దగ్గరున్న గిఫ్టు షాపుల్లో ఆయన రాసిన కవితలు కూడా సందర్శకులు కొనుక్కోవచ్చు ఆయన రాసిన పద్యాల్లో ఒకరి - ప్రయోగ లక్ష్యాన్ని సూటిగా చెప్తుందనుకోవచ్చు, వారి అసలు ఉద్దేశ్యం ఏమిటో, నిజాయితీ ఎంతో సరిగ్గా అంచనా వేయటం కష్టం కావచ్చు గాని-వారి ప్రయోగం మాత్రం అపూర్వం, అద్భుతం అన్నట్లు, అలెన్, సారీ - జానీ డాల్ఫిన్ రాసిన కవితకు స్వేచ్ఛానువాదం ఇది. చిన్న తనంలో మట్టి గుట్టాలు ఎక్కి సామ్రాజ్యాలు తిరిగాను,వయస్సులో మనసుతురంగమెక్కి సాహసాలు చేసానుఈ శరీర కణంలోంచి ఇక నక్షత్ర మండలాల్లోకి సాగిపోతానుఎన్నెన్నో ప్రగల్భాలతోను, సవాళ్ళతోను, ఎన్నో సంవత్సరాల కృషితోను, ఎంతోమంది శాస్త్రజ్ఞుల కృషితోను రూపొందించబడిన మరో ప్రపంచమైన "బయోస్పియర్-2" కడకు నిరపయోగమయిందనే చెప్పాలి. ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించి, వారిని ఆశ్చర్యచకితులను చేసి, టాటాలు చెప్పుకుంటూ లోనికి ప్రవేశించిన శాస్త్రజ్ఞులు బృందం "బ్రతుకుజీవుడా" అని బయటపడ్డారు. ఈ ఘోరం భూమి మీద జరిగింది గనుక బయట పడిన వీరు బ్రతికి బట్టకట్ట గలిగారు గాని ఆ ప్రయోగమేదో ఏ చంద్రుని మీదో, అంగారకుని మీదో జరిగితే, టాటాలు చెప్పిన 8 మందిని ప్రపంచం మరిచిపోయేది.

## "బయోస్పియర్" వైఫల్యానికి కారణాలు,

ఈనాడు 1-11-1993

"గత ఏడాది సెప్టెంబర్ 26న బయోస్పియర్-2లో రెండేళ్ళ కాలం ఉండవలసిన వారు అందులో ప్రాణ వాయువు బాగా తగ్గిపోయిన కారణంగా తప్పని సరై బయటకు వచ్చేసారు".

పై అధికారపు వార్తను బట్టి బయోస్పియర్ ప్రయోగం సర్వనాశనమయిందని జ్ఞానులు గుర్తించాలి. మనుష్య జ్ఞానం కంటే దేవుని జ్ఞానం ఎంత ఉన్నతమైనదో ఇప్పటికైనా ఈ లోకం తెలుసుకోవాలి. వీరి ప్రయోగంలో సక్సెస్ కాలేరని బైబిల్ ముందుగానే చెప్పింది. (1 కొరింథి 1:19 - 20)ఇంతవరకు అధునాతన పిచ్చి ప్రపంచము శాస్త్రవేత్తలను ఎలా మాయ చేస్తూ వున్నదో చదివారు. ఇక బైబిల్ని

పరిశీలించండి.

**అపొ॥కా॥ 17:24-29 జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువై యున్నందున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అందరికిని జీవమును, ఊపిరిని, సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైన కొదువయున్నట్టు మనుష్యుల చేతులతో సేవింపబడువాడు కాడు. మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకనినుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయన యందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము. ఉనికి కలిగియున్నాము. అటువలె మనమాయన సంతానమని ఈ కవీశ్వరులలో కొందరు చెప్పుచున్నారు. కాబట్టి మనము దేవుని సంతానమై యుండి, మనష్యుల చమత్కార కల్పనల వలన మల్చబడిన బంగారమునైనను, వెండినైనను, రాతినైనను దేవత్వము పోలియున్నదని తలంపకూడదు.**

**యెషయా 45:18 ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు. ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా నుండునట్లు ఆయన దాని సృజింపలేదు. నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను. ఆయన సెలవిచ్చునదేమనగా, యెహోవాను నేనే మరి ఏ దేవుడును లేదు.**

**కీర్తనలు 115:16ఆకాశములు యెహోవావశముభూమిని ఆయన నరుల కిచ్చియున్నాడు. నివాసయోగ్యమైనది భూమి**

**ఆది 1:24-28దేవుడు వాటి వాటి జాతి ప్రకారము జీవముగల వాటిని,** అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను, పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించు గాకని పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు ఆయా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆయ జాతుల

ప్రకారము పశువులను, ఆయా జాతులప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును చేసెను. అది మంచిదని దేవుడు చూచెను. దేవుడు మన స్వరూపమందు, మన పోలిక చొప్పున నరులను చేయుదము. వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను, పశువులను సమస్త భూమిని, భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా మీరు ఫలించి , అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి. సముద్రపు చేపలను, ఆకాశపక్షులను భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను.

**యోబు 20:5 ఆది నుండి నరులను భూమి మీద నుంచబడిన కాలము మొదలుకొని ఈలాగు జరుగుచున్నది నీకు తెలియదా ?**

**యోబు 37:12,13 ఆయన వలన నడిపింపబడినవై నరులకు నివాస యోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘములును సంచారము చేయును ఆయన వాటికి ఆజ్ఞాపించునది యావత్తును అని నెరవేర్చును. శిక్షకొరకే గాని తన భూలోకము కొరకే గాని కృప చేయుటకై గాని ఆయన ఆజ్ఞాపించిన దానిని అవి నెరవేర్చును.**

పై వచనాలను గమనిస్తే మానవులు భూమి మీద మాత్రమే బ్రతకాలి సృష్టిలో మరే గ్రహంలో కాదు అని బైబిల్ బోధిస్తుంది. భూమి మీద ప్రళయం సంభవించి ఒకవేళ భూమి లయమైపోతే అంతరిక్షంలో ఏ గ్రహమూ వుండదు. అన్నీ లయమైపోతాయి. (యెషయా 40:26, యిర్మియా 33:26, యోబు 38:33, కీర్తన 19:1-4; కీర్తన 74:16,17 గమనించండి).

**11 కొరింథి 3:10-12 భూమిమీద విద్యుదయస్కాంత ప్రభావం ఉండాలంటే, భూమి శూన్యంలో నిలబడాలంటే, భూమి మీద ఋతువులు ఏర్పడాలంటే నక్షత్రాలు, గ్రహాలు, సపోర్టు కావాలి. భూమే లేకపోతే అంతరిక్షంలో ఏ నక్షత్రం, గ్రహం ఉండదు. ఇవన్నీ ఒకదానికొకటి లింకింగ్ కలిగియున్నాయని బైబిల్ చెపుతుంది.**

## భూమి పరిస్థితి

గ్లోబల్ వార్మింగ్‌తో భూమి వేడెక్కిపోతుంది. భూమి రక్షణ కవచమైన ఓజోన్ పొర చిరిగిపోతుంది. సూర్య కాంతిని వడపోసే ఓజోన్ పొర, పలుచబడి, చిరిగిపోతే అతినీలలోహితకిరణాలు డైరెక్ట్‌గా భూమి మీద తాకితే మానవాళి తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాలి. అధిక వేడి వలన భూమి భగ్గుమంటుంది. అంతే కాకుండా ప్రపంచ అగ్రరాజ్యాలు దగ్గర భూమి 100 సార్లు తగులబెట్టే మరణాయుదాలు, ఆటం, హైడ్రోజన్ యురేనియమ్, క్రిమి, లేజర్ బాంబులు పుష్కలంగా ఉన్నాయి. మూడవ ప్రపంచయుద్ధం వస్తే భూమి మరుభూమిగా మారిపోతుంది.

దేవుడు భూమిని అగ్నితో కాల్చబోతున్నాడు సంఘం ఎత్తబడిన తర్వాత, భూమి లయము చేయబడుతుంది. భూమి లయమయిపోతే అంతరిక్షం అంతరించిపోతుంది. అంతరిక్షంలో ఉన్న గ్రహాలు, నక్షత్రాలు భూమి కోసమే భూమి నరుని కోసం. నరుడు లేకపోతే భూమి అవసరం లేదు, భూమి లేకపోతే అంతరిక్షం అవసరంలేదు. భూమిని వదిలి అంతరిక్షానికి ఎగిరిపోవాలని అనుకుంటున్న అమాయక మానవుడి ఆశ నిరాశేనని బైబిల్ చెపుతుంది. జరుగుని దానిని ఆలోచించడం, కలలు కనడం మనిషికి అలవాటుగా మారింది. బైబిల్ గమనించండి.

**11పేతురు 3:10-12 అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును. భూమియు దాని మీదనున్న కృత్యములును కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమై పోవునవిగనుక, ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచభూతములు మహా వేండ్రముతో కరిగిపోనట్టియు, దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో ఆపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను ఎంతో జాగ్రత్త గలవారై యుండవలెను.**

***

# విషయ సూచిక


| నెం. | సబ్జక్టు పేరు | పేజి నెం. |
|---|---|---|
| **1.** | సర్వరోగ నివారిణి బైబిల్ | **2** |
| **2.** | నరుడు అమరుడు కాగలడా? | **28** |
| **3.** | డావిన్సీకోడ్ | **39** |
| **4.** | క్రీస్తు సిలువ వేయబడలేదా? | **50** |
| **5.** | దేవదూతల పాలనా అధికారములు | **57** |
| **6** | గ్రహాంతర జీవులు నిజంగా ఉన్నారా? | **67** |
| **7.** | కృపావరములు | **76** |
| **8.** | దేవుడు లేని దేవాలయము | **91** |
| **9.** | బైబిల్ అంతరిక్ష శాస్త్రము | **108** |

# సర్వరోగ నివారిణి - బైబిల్

## BIBLE VS MEDICAL SCIENCE

ఈనాడు సమాజం ఎదుర్కుంటున్న అనేక కఠినమైన సమస్యలలో అనారోగ్య సమస్య ఒకటి. ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఎంత ధనం ఉన్నా ఆరోగ్యం లేకపోతే జీవితమే శూన్యం. ఈ ఆరోగ్య సమస్యను అధిగమించటానికి మానవుడు చేయని ప్రయత్నంలేదు. పూర్వ దినాలలో వైద్యశాస్త్రం అభివృద్ధి దిశలో పయనించి క్రొత్త పుంతలు తొక్కినది. అల్లోపతివైద్యం అభివృద్ధిచెంది వాక్సిన్ పేరుతో అనేకజబ్బులను రాకముందే కట్టడి చేస్తుంది. క్రానిక్ రోగాలను సైతం ఆపరేషన్ చేసి బాగుచేస్తున్నారు. సూపర్ స్పెషాలిటి హాస్పటిల్స్ ఈనాటి అభివృద్ధికి తార్కాణాలు – జబ్బు రాకుండా ముందు జాగ్రత్తలు, జబ్బు ముదిరిన తర్వాత మంచి వైద్య సేవలు ఈనాటి వైద్య శాస్త్ర అభివృద్ధికి గర్వకారణాలుగా చెప్పవచ్చు. పది సంవత్సరాల ముందుకంటే ఇప్పుడు చాలా అభివృద్ధి ఉన్నది. అయితే పేదవారికి ఈవైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవటం వలన హోమియోపతి, ఆయుర్వేదం అనేది అభివృద్ధిలోనికి వచ్చాయి. ఇప్పుడు హోమియోపతి కూడా ఖరీదైన మందుల లిస్టులోనికి వెళ్ళింది. కాబట్టి ప్రస్తుతం ఆయుర్వేదం, యునాని, ప్రకృతి వైద్యం, యోగలవైపు ప్రజలు చూస్తున్నారు. కారణం ఇంగ్లీషు వైద్యం బిజినెస్‌గా మారిపోయింది. అవసరం ఉన్నా, లేకపోయిన లేనిపోని టెస్ట్‌లు వ్రాసి డబ్బు ఖర్చు పెట్టిస్తారనే అపోహ ఉన్నది.

**<u>అల్లోపతి :</u>**

ఎటువంటి క్రానిక్ జబ్బునైనా ట్రీట్‌మెంట్ ఇస్తుంది. ఆపరేషన్ చేసి శరీరంలో అపాయకరమైన గడ్డలని తీసివేయటం దీనిలో ప్రత్యేకత. యాంటీ బయాటిక్స్, స్టిరాయిడ్స్ వంటివి ఎక్కువగా వాడడం వలన సైడ్ ఎఫెక్ట్స్ రావటానికి అవకాశం ఉంది. కొన్ని జబ్బులకు మందులేదు కంట్రోల్లో ఉంచుకోవాలని వైద్యులు చెపుతారు. పేదవారికి అందుబాటులోలేని వైద్యంగా అల్లోపతి మారిపోయింది.

**హోమియోపతి :**

సారుప్యవైద్య విధానంను హోమియోపతి వైద్య పితామహుడు హానిమన్ ప్రవేశపెట్టాడు. అంటే మనిషిలో ఏజబ్బు ఉన్నదో, అదే జబ్బుని మందురూపంలో ఇస్తారు. ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవు అనేదే హోమియోపతి ఫార్ములా. అయితే దీనిమీద త్వరగ తగ్గదని, డాక్టర్ ఏమందును కరెక్ట్‌గా నిర్ణయించకపోతే ఏమి ఫలితం ఉండదని అనేక మంది అభిప్రాయం. వ్యక్తి తత్వాన్ని ఆధారం చేసుకొని మందుని నిర్ణయిస్తారు. దీనిలో ఫెయిల్యూర్ మేటర్ ఏమిటంటే డాక్టర్స్ రోగిని దర్యాప్తు చేయరు. కంప్యూటర్ మీద ఆధారపడతారు. దీనివలన కరెక్ట్ మెడిసిన్ ఇస్తున్నాం అని డాక్టర్స్ కాన్ఫిడెంట్‌గా చెపుతారు. ఆ విధానం వలన సరైన రోగానికి సరైన మందు లభించుట లేదని చాలామంది ఒప్పుకుంటారు.

**ఆయుర్వేదం :**

ప్రస్తుతం ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, యోగాని ప్రజలు అనుసరిస్తున్నారు. ఆకులతో, వన మూలికలతో తయారు చేసే ఈ మందులు ఎంతవరకు సక్సెస్ అవుతున్నాయో చెప్పడం కష్టం.

ఇలా ఎన్ని రకాల వైద్య విధానాలు వచ్చిన కొంతమంది వాస్తువైపు తిరిగి వాటి వలన సమస్యలోస్తున్నాయి అనుకుంటున్నారు, కొంతమంది జాతక చక్రాలను నమ్ముతున్నారు.

ఒక్కమాటలో చెప్పాలంటే దేనిలో కూడా పరిపూర్ణమైన ఇన్ఫర్‌మేషన్ సంగ్రహించలేకపోతున్నారు. కారణం వాటిలో శక్తిలేదు. రోగానికి మూలం ఏమిటో చెప్పే పెథాలజీ అనే రోగ నిర్దారణ శాస్త్రంలో కూడా వేల వ్యాధులకు సమాధానం తెలియదు అంటూ వ్రాశారు.

"Unkown" అనే మాటలేని జ్ఞానగ్రంధం బైబిల్, దీనిలో రోగం మూలం, రోగ ఫలితం ఎంత క్రానిక్ వ్యాధికైనా తిరుగులేని మందు, పూర్తిగా నయం చేసే మందు ఉందంటే నమ్ముతారా ? అందుకే పరిశీలించండి, సర్వ సత్యాన్ని

తెలుసుకొనండి. బైబిల్‌లో ఉన్న సంపూర్ణ ఆరోగ్య కారణాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలనే ఈ వ్యాసం ఉద్దేశం.

**వివరణ :**

అల్లోపతి, ఆయుర్వేదము, హోమియోపతి, నేచురోపతి, వంటి ఇంకా అనేకరకాల వైద్య విధానాలు ఈరోజుల్లో సాధారణ ట్రీట్‌మెంట్ దగ్గరనుండి సూపర్ స్పెషాలిటీ ట్రీట్‌మెంట్ వరకు ఎదిగినా వారు వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నారే తప్ప సర్వీస్ లేదు అనేది ఈనాడు జగమెరిగిన సత్యం. పేదవాడు కుదరని రోగాలతో చనిపోతున్నాడు, ధనికుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటిల్‌కి వెళ్ళి వైద్యం చేయించుకుంటున్నాడు. ఖరీదైన వైద్యం పేదవాడికి ఎండమావి అయిపోయింది. ఒకప్పుడు చాలా తక్కువ రేటు ఉండే హోమియోపతి, ఆయుర్వేదం కూడా సూర్ స్పెషాలిటీ స్థాయికి ఎదిగిపోయాయి వ్యాపారంలో నువ్వా?నేనా ? అన్నట్లు పోటీపడుతున్నాయేగానీ, అంకితభావం అన్ని వైద్యరంగాలలో కొరవడిందని చెప్పవచ్చు.

ప్రతిదానికి మూలం ఉన్నది. ఒక వ్యక్తికి ఒకరోగం వచ్చినప్పుడు రోగ నిర్ధారణ చేస్తారు. ఉదా॥ ఒక వ్యక్తికి చలిజ్వరం వచ్చింది. జ్వరంతోపాటు చలి ఉన్నది కాబట్టి ఇది మలేరియా జ్వరం కావచ్చు అని డాక్టర్ ప్రాథమిక అభిప్రాయానికి వస్తాడు. తర్వాత మలేరియా అని తెలుసుకోవటానికి క్లినికల్ చెకప్ అవసరం అవుతుంది. రక్తపరీక్ష లాబ్‌లో చేస్తారు. ఈ విధంగా కొనసాగే అల్లోపతి వైద్య శాస్త్రంలో "పెథాలజి" అనే సబ్జెక్ట్ చెప్పే అనేక విషయాలు ఆశ్చర్యాన్ని కల్గిస్తాయి. పెథాలజి అంటే వ్యాది నిర్ధారణ శాస్త్రం. ఈ శాస్త్రం క్షుణ్ణంగా ఒక వ్యాధిని కారకాలను, లక్షణాలను, పరిష్కారాన్ని చూపిస్తుంది. కొన్ని రకాల వ్యాధులకు కారణం cఖఅనిశీషఅc అని జవాబిస్తుంది. ఇలాంటి సమాధానాలు పెథాలజిలా వేలల్లోనే ఉన్నాయి. ఒకవ్యాధి ఎందుకు వ్యాపిస్తుందో, ఎలా అరికట్టవచ్చో, వైద్యశాస్త్రం చెప్పకలేకపోతుంది. అయితే దీనికి పరిష్కారం లేదా? ఎంతోమంది మహామేధావులు అహోరాత్రులు శ్రమపడి అనేక వ్యాధులకు పరిష్కారం కోసం వెదుకుతున్నారు. రోజుకో కొత్తరకం రోగం వస్తుంది. డాక్టర్లు

దానిని కనిపెట్టడానికి కారణాలు వెదుకుతున్నారు. పరిష్కారం దొరకటం లేదు. వ్యాధిరహిత సమాజంగా చేయలేకపోతున్నారు "Prevention is better than Cure" అంటున్నారు. ప్రపంచాన్ని సవాలు చేస్తున్న ఈ వ్యాధులకు, ప్రపంచ మేధావులకు తలక్రిందులు చేస్తున్న అంతుపట్టని మందులు లేని రోగాలకు వైజ్ఞానికంగా అభివృద్ధి చెందుతున్నా ప్రపంచం బలి కావాల్సిందేనా ? ప్రతిదానికి పరిష్కారం ఉన్నది అనే నానుడి వీరికి అర్థం కావడం లేదా ? ఇంగ్లీషు మందులతో తగ్గకపోతే, ఆయుర్వేదం వైపు చూస్తున్నారు, ఆయుర్వేదంలో తగ్గకపోతే హోమియోపతి వైపు చూస్తున్నారు. ఇలా నేచురోపతి, ప్రకృతి వైద్యం, యోగా వంటి మార్గాలను అన్వేషిస్తున్నారు సమస్య తీవ్రతను తగ్గించటానికి, ఇంకా జ్యోతిష్యుల దగ్గరకు వెళుతున్నారు, రంగురాళ్ళ ద్వారా మీ వ్యాధులు తగ్గించుకోండి అని ప్రచారం చేస్తున్న మోసగాళ్ళ వైపు వెళుతున్నారు. ఒక్క బైబిల్‌ను మాత్రం వెదకటానికి సిగ్గుపడుతున్నారు, మత గ్రంథంగా కొట్టిపారేస్తున్నారు. బైబిల్‌ను మహాదేవుడు, సృష్టికర్త సర్వమానవాళికి ఇచ్చిన బహుమతి ఞఖఅనిశీఞఅc అనేమాట లేని ఏకైక గ్రంథరాజము బైబిల్. ఎటువంటి సమస్యకైనా, ఈనాడు ప్రపంచాన్ని తలక్రిందులు చేస్తున్న వ్యాధులకు, అంటువ్యాధులకు, మందులులేని వ్యాధులకు పరిష్కారం బైబిల్ ఉన్నదంటే లోకం కనీసం తెలుసుకోవటానికి కూడా ప్రయత్నం చేయడం లేదు.

**వ్యాధి మూలము :**

వైద్యశాస్త్రం వ్యాధి మూలాన్ని కనుక్కోవటానికి “డయోగ్నాస్టిక్ సెంటర్స్”ని ఏర్పరచి లక్షలకు లక్షలు ప్రజల నుండి ఖర్చు చేయిస్తుంది. వైద్యశాస్త్రం సేవ అనేమాట ఏనాడో మర్చిపోయింది. వ్యాధి మూలాన్ని బైబిల్ చాలా స్పష్టంగా తెలియజేస్తుంది.

**దేవుని ఆజ్ఞ :**

ద్వితయో 5:29 వారికిని వారి సంతానమునకును నిత్యమును క్షేమము కలుగునట్లు వారు నాయందు భయభక్తులు కలిగి నా ఆజ్ఞలన్నిటిని అనుసరించు మనస్సు వారికుండిన మేలు.

<u>అనుసరించకపోతే శాపములు :</u>

ద్వితీయో 28:15 – 20 నేను నేడు నీకాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను, కట్టడలను, నీవు అనుసరించి నడుచుకొనవలెనని నీదేవుడై యెహోవా సెలవిచ్చిన మాట విననియెడల ఈ శాపములన్నియు నీకు సంభవించును. పట్టణములో నీవు శపింపబడుదువు. పొలములో నీవు శపింపబడుదువు. నీగంపయు, పిండి పిసుకు నీతొట్టియు శపింపబడును. నీగర్భఫలము నీ భూమిపంటి నీ ఆవులు, నీ గొఱ్ఱెమేకల మందలు శపింపబడును. నీవు లోపలికి వచ్చునప్పుడు శపింపబడుదువు. వెలుపలికి వెళ్ళునప్పుడు చేయబడి వేగముగా నశించువరకు నీవు చేయబూనుకొను కార్యములన్నిటి విషయములోను యెహోవా శాపమును కలవరమును గద్దింపును నీ మీదికి తెప్పించును.

**<u>ద్వితీయో 28:59</u> యెహోవా నీకును, నీ సంతతికిని ఆశ్చర్యమైన తెగుళ్లను కలుగజేయును, అవి దీర్ఘకాలముండు గొప్ప తెగుళ్లును చెడ్డ రోగములునైయుండును.**

**<u>కీర్తన 38:3</u> నీ కోపాగ్ని వలన ఆరోగ్యము నా శరీరమును, విడిచిపోయెను. నాపాపమును బట్టి నాయెముకలలో స్వస్థతలేదు.**

**<u>యిర్మీయా 5:25</u>మీ దోషములు వాటి క్రమమును తప్పించెను. మీకు మేలు కలుగకుండుటకు మీ పాపములే కారణము.**

**<u>యిర్మీయా 30:15</u> నీ గాయము చేత నీవు అరచెదవేమి। నీకు కలిగిన నొప్పి నివారణ కాదు. నీపాపములు విస్తరించి నందున నీ దోషములను బట్టి నేను నిన్ను ఈలాగు చేయుచున్నారు.**

మనము మందుల షాపుకి వెళ్ళి మందులు అడిగి తీసుకుంటాము. అవి డాక్టర్లు వ్రాసిన మందులు వాటి పేరులలో మనం చేసిన పాపం గురించి ఉ ండడం గమనించారా ? ఇంగ్లీషులో పాపమును "SIN" అంటారు. ఇప్పుడు మందుల పేర్లు గమనించండి.

Gentamysin - Genta - My - Sin

Geramysin - Gera - My - Sin

Septramysin - Seeptra - My - Sin

Azithromysin- Azithro - My - Sin

Erithromysin - Arithro - My - Sin

అంటే ఈరోగం నాపాపం వలన నచ్చింది అని మనిషి తనకు తెలియకుండానే నా పాపానికి మందు ఇవ్వు అని అడుగుతున్నాడన్నమాట. ఎంత అజ్ఞానం.క్షయ రోగము (బైబిల్ డయాగ్నాసిస్ సెంటర్)

**<u>ద్వితీయో 28:22</u> యెహోవా క్షయ రోగము చేతను, జ్వరము చేతను, మంట చేతను, మహాతాపము చేతను ఖడ్గము చేతను, కంకికాటుక చేతను, బూజుచేతను నిన్నుకొట్టును. నీవు నశించు వరకు అవి నిన్ను తరుమును.**

**<u>లేవి 26:16</u> ఈ కట్టడాలను విధులను గైకొనుమని నీ దేవుడైన యెహోవా నీకాజ్ఞాపించియున్నాడు గనుక నీవు నీపూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను వాటిననుసరించి నడుచుకొనవలెను.**

**<u>వ్యాధికి కారణం :</u>**

లేవి 26:16 మీరు నామాట విననొల్లక నాకు విరోధముగా నడిచిన యెడల నేను మీపాపములనుబట్టి మరి ఏడంతలుగా మిమ్మును బాధించెదను.

ఎన్ని మందులు వాడినా తగ్గటం లేదు. అని రకరకాల మందులు వ్రాస్తూ ఉంటారు, రోగులు వాడుతూ ఉంటారు. ఒక హస్పిటల్‌లో తగ్గకపోతే మరొక హాస్పిటల్, హస్తవాసి పేరున ఎక్కడో ఉన్న డాక్టర్‌ని వెదుక్కుంటూ పోతారు. అయినా తగ్గదు. ఎందుకంటే వ్యాధి మూలము పాపం కాబట్టి.

**<u>కేన్సర్ వ్యాధి :</u>**

యిర్మీయా 30 : 12-15 యెహోవా సెలవిచ్చుచున్నాడు - నీవ్యాధి ఘోరమైనది, నీ గాయము బాధకరమైనది. నీ పాపములు విస్తరింపగా శత్రువు కొట్టినట్లు నీగొప్ప దోషమును బట్టి నేను నీకు కఠిన శిక్ష చేసి నిన్ను గాయపరచి

యున్నాను. కాగానీ పక్షమున వ్యాజ్యెమాడు వాడెవడును లేదు, నీ గాయములకు చికిత్స చేయదగిన మందు నీకు లేదు. నీ స్నేహితులందరు నిన్ను మరిచియున్నారు. వారు నిన్ను గూర్చి విచారింపరు. నీగాయముచేత నీవు అరచెదవేమి నీకు కలిగిన నొప్పి నివారణ కాదు. నీపాపములు విస్తరించినందున నీ దోషములను బట్టి నేను నిన్ను ఈలాగు చేయుచున్నాను.

**ఎముకలలో కలుగు కేన్సర్‌కి మందులేదు :**

**యిర్మీయా14:19 మాకు చికిత్స దొరకకుండునంతగా నీవేల మమ్మును కొట్టితివి**

**15:18 నా బాధ ఎడతెగనిది, నారోగము ఘోరమైనది, దానికి స్వస్థత కలుగుట లేదు.**

**యిర్మీయా46:11 విస్తారమైన ఔషదములు తెచ్చుకొనుట వ్యర్థమే నీకు చికిత్స కలుగదు.**

**మీకా 1:9 దానికి (ఎముకల కేన్సర్) కలిగిన గాయములు మరణకరములు.**

కేన్సర్ వ్యాదికి మందు లేకపోయినా కీమోథెరపి ద్వారా కంట్రోల్ చేస్తున్నామంటున్నారు. దీని ద్వారా కేన్సర్ కణాల మీదేగాక రేడియేషన్ జీవకణాల మీదపడి సైడ్ ఎఫెక్ట్స్ రోగులు ఎదుర్కొంటున్నారు. దీనికి పరిష్కారం వైద్య శాస్త్రంలో లేదు. బైబిల్‌లో ఉన్నది.

**సామెతలు 4:22 (వాక్యము)దొరకిన వారికి అవి జీవమును వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.**

**సామెతలు 3:8 అపడు నీ దేహమునకు ఆరోగ్యమును నీయెముకలకు సత్తువయు కలుగును.**

**ద్వితీయో 7-15 యెహోవా నీయొద్దనుండి సర్వ రోగములను తొలగించి నీవెరిగియున్న ఐగుప్తులోని కఠినమైన క్షయవ్యాధులన్నిటిని నీకు పంపించి, నిన్ను ద్వేషించు వారందరి మీదకే వాటిని పంపించును.**

**ఎయిడ్స్ వ్యాధి :**

ఈనాడు ప్రపంచాన్ని నిద్ర పట్టనీయకుండా భయంతో గడగడ లాడిస్తున్న భయంకరమైన వ్యాధి ఎయిడ్స్ ౌూాఎఎబతీతీవం ×ఎఎబఅశీ ఱవటటవఎఱవఅఎఎ ూాఎఅతీశీఎవ్ం అని ఇప్పుడు పేరు పెట్టారు. ఈవ్యాధి వస్తుందని బైబిల్ ముందుగానే చెప్పింది. రాకుండా జాగ్రత్త పడమని చెప్పినా మతబోధగా లోకం త్రోసివేసింది. ఎయిడ్స్ వ్యాధి ఎందుకొస్తుంది అంటే ఈరోజు చిన్న పిల్లలు కూడా చెపుతున్నారు. ఇది వ్యభిచారం వలన రావడం మొదటి కారణం దీనివలన (జఱ4 కౌంట్ అని వైద్య పరిభాషలో అంటారు) తెల్ల రక్తకణాలు తగ్గిపోతూ మనిషి చనిపోతాడు. దీని మూలం బైబిల్‌లో ఉన్నది. మొట్ట మొదటి ఆఫ్రికా దేశంలో కోతులలో ఈ వ్యాధిని కనుగొన్నారు, జంతువులతో మానవుడు వ్యభిచరించడం ద్వారా, స్వయం సంపర్కుల ద్వారా ఇది వ్యాప్తి చెందినది అంటారు. బైబిల్ మూలం చూద్దాం.

**1వ కారణం :**

**సామెతలు 5:3,4 జారస్త్రీ పెదవుల నుండి తేనె కారును. దాని నోటి మాటలు నూనె కంటెను నునుపైనవి. దానివలన కలుగు ఫలము ముసిణిపండంత చేదు. అది రెండంచులు గల కత్తియంత పదునుగలది.**

**(5వ)దాని నడక మరణమునకు దిగుటకు దారితీయును. దాని అడుగులు పాతాళమునకు చక్కగా చేరును**

**(18వ) జారస్త్రీ యుండుఛాయకు పోక నీ మార్గము దానికి దూరముగా చేసికొనుము. దాని యింటి వాకిటి దగ్గరకు వెళ్లకుము**

**(9వ) వెళ్లిన యెడలపరులకు నీయౌవనబలమునుక్రూరులకు నీ జీవితకాలమును ఇచ్చివేతువు.**

**(11, 12వ) తుదకు నీ మాంసమును నీ శరీరమును క్షీణించినప్పుడు అయ్యో ఉపదేశము నేనెట్లు త్రోసివేసితిని నాహృదయము గద్దింపు నెట్లు తృణీకరింతిని**

**సామెతలు 7:8-23 సందెవేళ ప్రొద్దు గ్రుంకిన తరువాత చిమ్మ చీకటిగల రాత్రివేళ వాడు జారస్త్రీ సందు దగ్గరనున్న వీధిలో తిరుగుచుండెను. దాని యింటి మార్గమున నడుచుచుండెను.**

అంతట వేశ్యావేషము వేసికొనిన కపటముగల స్త్రీ ఒకతె వానిని ఎదుర్కొన వచ్చెను.అది బొబ్బలు పెట్టునది, స్వేచ్ఛగా తిరుగునది, దాని పాదములు దాని యింట నిలువవు.ఒకప్పుడు ఇంటి యెదుటను ఒకప్పుడు సంత వీధులలోను అది యుండును. ప్రతి సందు దగ్గరను అది పోంచియుండును.అది వానిని పట్టుకొని ముద్దుపెట్టుకొనెను.సిగ్గు మాలిన ముఖము పెట్టుకొని యిట్లనెను.సమాధానబలులును నేను అర్పింపవలసి యుంటిని నేడు నా మ్రొక్కుబళ్ళు చెల్లించియున్నాను.కాబట్టి నేను నిన్ను కలిసికొనవలెనని రాగానిన్ను ఎదుర్కొన వలెనని బయలుదేరగా నీవే కనబడితివి.నా మంచము మీద రత్నకంబళ్లను ఐగుప్తునుండి వచ్చు విచిత్రపుపనిగల నారదుప్పట్లను నేను పరచియున్నాను.నా పరుపు మీద భోళము అగరుకారపు చెక్కచల్లియున్నాను. ఉదయము వరకు వలపుదీర తృప్తి పొందుదము రమ్ము పురుషుడు ఇంట లేడుదూర ప్రయాణము వెళ్లి యున్నాడు.అతడు సొమ్ము సంచి చేత పట్టుకొని పోయెను.పున్నమ నాటి వరకు ఇంటికి తిరిగిరాడు. అనెను -అది తన అధికమైన లాలన మాటలచేత వానిని లోబరచుకొనెనుతాను పలికిన యిచ్ఛకపు మాటల చేత వాని నీడ్చుకొని పోయెను.వెంటనే పశువు వధకు పోవునట్లునుపరులచేజిక్కిన వాడు సంకెళ్లలోనికి పోవునట్లునుతనకు ప్రాణ హానికరమైనదని యెరుగక ఉరియొద్దకు పక్షి త్వరపడునట్లునువాని గుండెను అంబు చీల్చు వరకువాడుదాని వెంటపోయెను.

**2వ కారణం :**

**నిర్గమ 22:19 మృగ సంయోగము చేయు ప్రతివాడు నిశ్చయముగా మరణశిక్ష నొందవలెను**

**లేవి 18:23 ఏ జంతువునందును నీస్కలనము చేసి దానవలన అపవిత్రత కలుగజేసికొనకూడదు. జంతువు స్త్రీని పొందునట్లు ఆమె**

దాని యెదుట నిలువరాదు అది విపరీతము.

<u>లేవి 20 : 15.</u> జంతుశయనము చేయు వానికి మరణశిక్ష విధింపవలెను. ఆ జంతువును చంపవలెను.

<u>ద్వితీయో 27:21.</u> ఏ జంతువుతో నైనను శయనించువాడు శాపగ్రస్తుడు.

<u>ప్రసంగి 7:26.</u> మరణముకంటే ఎక్కువ దు:ఖము కలిగించునది ఒకటి నాకు కనబడెను. అది వలల వంటిదై, ఉరులవంటి మనస్సును బంధకములవంటి చేతులును కలిగిన స్త్రీ, దేవుని దృష్టికి మంచివారైనవారు దానిని తప్పించుకొందురు గాని పాపాత్ములు దానివలన పట్టుబడుదురు.

<u>యాకోబు 1:15 .</u> (తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే వారి) దురాశ గర్భము ధరించి పాపము కనగా పాపము పరిపక్వమై మరణమును కనును.

చీకటిలో వ్యాపించు వ్యాధి ఎయిడ్స్ – కీర్తన 91 : 6

వేటకాని ఉరి ఎయిడ్స్ – కీర్తన 91:3 (అమాయకులు దీనికి బలైపోతున్నారు)

## <u>ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు :</u>

రోజుకు రోజూ క్షీణించిపోతారు, రక్తంలో తెల్లరక్తకణాలు చచ్చి పోతూ ఉంటాయి. ఈ స్టేజిని HIV అంటారు. (Human Immuno Virus) కి Short name HIV. ఈ దశలో మనిషి క్షీణిస్తాడు.

<u>కీర్తన 102:4</u> (HIVలక్షణం) ఎండదెబ్బకు వాడిన గడ్డివలె నా హృదయము వాడిపోయి వున్నది. భోజనము చేయుటకై నేను మరచిపోవుచున్నాను.

<u>(5వ)</u> నా మూల్గుల శబ్దమువలన నాయెముకలు నాదేహమునకు అంటుకొని పోయినవి.

<u>సామెతలు 5:8,9</u> జారస్త్రీ యుండు ఛాయకు పోక నీ మార్గము దానికి దూరముగా చేసికొనుము. దాని యింటివాకిట దగ్గరకు బలమును

క్రూరులకు నీజీవిత కాలమును ఇచ్చివేతువు.

(11వ) (HIV లక్షణాలు) తుదకు నీ మాంసమును, నీ శరీరమును క్షీణించినప్పుడు

సామె 5:23. శిక్షలేకయే అట్టివాడు నాశనమగును.

HIV రాకుండా ఉంఆలంటే – నివారణే మార్గం :

సామెతలు 3:1 నాకుమారుడా నా ఉపదేశమును మరువకుము నా ఆజ్ఞలను హృదయ పూర్వకముగా గైకొనుము.

5:18, 19 నీ యవ్వన కాలపు భార్య యందు సంతోషించుము

(19) ఆమె అతిప్రియమైన లేడి, అందమై దుప్పి ఆమె రొమ్ముల వలన నీవు ఎల్లప్పుడు తృప్తి నొందుచుండుము. ఆమె ప్రేమ చేత నిత్యము బద్ధుడవై యుందును.

మత్తయి 5:28 నేను మీతో చెప్పునది ఏమనగా – ఒక స్త్రీనిమోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును.

యోబు 31:9–10 నేను హృదయమున పరస్త్రీని మోహించినయెడల నా పొరుగువాని ద్వారమున నేను పొంచియున్న యెడల నాభార్య వేరొకని తిరుగలి విసరునుగాక ఇతరులు ఆమెను కూడుదురుగాక.

సామెతలు 6:25చక్కదనమునందు నీ హృదయములో ఆశపడకుము అది తన కనురెప్పలను చికిలించి నిన్ను లోపచుకొననియ్యకుము.

11 పేతురు 2:14 వ్యభిచారిణినిచూచి ఆశించుచు పాపము మానలేని కన్నులు గలవారును, అస్థిరులైనవారి మనస్సులను మిరులు కొల్పుచు లోభిత్వమందు సాధకము చేయబడిన హృదయముగలవారును, శాపగ్రస్తులునైయుండి.

ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు :

యిర్మియా 15:18 నాబాధ యేల యెడతెగరినదాయెను ? నా గాయము

ఏలఘోరమైనదాయెను అదిస్వస్థత నొందకపోనేల ? నిశ్చయముగా నీవునాకు ఎండమావులవవు దువా నిలువని జలములవవుదువా?

**<u>యిర్మీయా 46 : 11</u> ఐగుప్తుకుమారీ, కన్యకా, గిలాదునకు వెళ్లి గుగ్గిలము తెచ్చుకొనుము విస్తారమైన ఔషధములు తెచ్చుకొనుట వ్యర్థమే నీకు చికిత్స లేదు**

<u>కుష్ఠ రోగము</u>

వైజ్ఞానికంగా ఎంత అభివృద్ధి చెందినా కుష్టు నిర్మూలనా విప్లవం రేగినా కుష్ఠ నివారించలేక పోతున్నారు. దీనికి కారణం అది ఎందుకు వచ్చిందో తెలుసుకోవలేకపోవడమే.

**<u>యిర్మీయా 30:15</u> నీ వ్యాధి నివారణ కాదు అని ప్రభువు ఎప్పుడో చెప్పాడు. కుష్టు రావటానికి కొన్ని కరాణాలు బైబిల్‌లో ఉన్నాయి.**

**<u>11 దిన 26:19</u> (అవిధేయత, తిరుగబాటు) ఉజ్జియా ధూపము వేయుటకు ధూపార్తిని చేత పట్టుకొని కౌద్రుడై,చ యాజకుల మీదకోపము చూపెను. యెహోవా మందిరములో ధూపపీఠము ప్రక్కన ఉండగా యాజకులు చూచుచునే యున్నప్పుడు అతని నొసట కుష్ఠరోగము పుట్టెను.**

**<u>సంఖ్యా 12:18-10</u> నేను గూఢ భావములతో కాదు, దర్శనమిచ్చి ముఖాముఖిగా అతనితో మాటలాడుదును. అతడు యెహోవా స్వరూపమును నిధానించి చూచును. కాబట్టి నా సేవకుడైన మోషేకు విరోధముగా మాటలాడుటకు మీరేల భయపడలేదనెను. యెహోవా కోపము వారి మీద రగులుకొనగా ఆయన వెళ్ళిపోయెను. మేఘమును ఆ ప్రత్యక్షపు గుడారము నుండి ఎత్తబడెను. అప్పుడు మిర్యాము హిమమువంటి తెల్లని కుష్ఠ గలదాయెను. అహరోను మిర్యాము వైపు చూచినప్పుడు ఆమె కుష్ఠముగలదిగా కనబడెను.**

**<u>ద్వితియో 28:27</u> యెహోవా ఐగుప్తు పుంటి చేతను మూలవ్యాధి చేతను, కుష్ఠు చేతను, గజ్జి చేతను నిన్ను బాధించును. నీవు వాటిని పొగొట్టుకొనజాలకుందువు.**

**<u>11 రాజులు 5:25</u> (అబద్ధం వలన గేహాజికి) అతడు లోపలికి పోయి తన యజమానుని ముందరనిలువగా ఎలీషా యతనిని చూచి - గేహాజీ, నీ వెచ్చటనుండి వచ్చితివని అడిగినందుకు నీదాసుడనైన నేను ఎచ్చటికి పోలేదనెను.**

**<u>(26వ)</u> అంతట ఎలీషా వానితో - ఆ మనుష్యుడు తన రథము దిగి నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పుడు నా మనసు నీతో కూడా రాలేదా ! ద్రవ్యమును, వస్త్రములను, ఒలీవచెట్ల తోటలను, ద్రాక్షాతోటలను గొఱ్ఱెలను ఎడ్లను దాస దాసీలను సంపాదించుకొనుటకు ఇది సమయమా !**

**<u>(27వ)</u> కాబట్టి నయమానునకు కలిగిన కుష్ఠ నీకును, నీ సంతతికిని సర్వకాలము అంటి యుండునని చెప్పగా వాడు మంచువలె తెల్లనైన కుష్ఠము కలిగి ఎలీషా ఎదుట నుండి బయటికి వెళ్ళెను.**

**<u>కుష్ఠ వ్యాధి లక్షణాలు (డయాగ్నోసిస్) :</u>**

చర్మమందు పుడుతుంది, తలలో పుడుతుంది, నొసటియందు పుడుతుంది.

**<u>లేవి 13:12</u> కుష్ఠము చర్మమందు విస్తారముగా పుట్టినప్పుడు యాజకుడు చూచినంత వరకు ఆపొడ గలవా నితల మొదలుకొని పాదముల వరకు కుష్ఠము వాని చర్మమంతయు వ్యాపించియుండిన యెడల 44, వాడు కుష్ఠరోగి, వాడు అపవిత్రుడు, యాజకుడు వాడు బొత్తిగా అపవిత్రుడని నిర్ణయింపవలెను వాని కుష్ఠము వాని తలలోనున్నది. గుర్తించవచ్చు -**

**<u>లేవి 13:30</u> అది చర్మము కంటె పల్లముగాళు, సన్నమైన పసుపుపచ్చ వెంట్రుకలు కలదిగాను కనబడినయెడల, వాడు అపవిత్రుడని యాజకుడు నిర్ణయింపవలెను. అది బొబ్బ, తలమీద నేమి గడ్డము మీదనేమి పుట్టిన కుష్ఠము.**

**<u>లేవి 13:43-44</u> యాజకుడు వానిని చూడవలెను. కుష్ఠము, దేహ చర్మమందు కనబడునట్లు ఆపొడ వాపు చూపునకు మనిషి బట్ట తలయందైనను వాని బట్ట నొసటి యందైనను ఎఱ్ఱగానుండు తెల్లని పొడయైన యెడల - వాడు కుష్ఠరోగి వాడు అపవిత్రుడు, యాజకుడు**

**వాడు బొత్తిగా అపవిత్రుడని నిర్ణయింపవలెను. వాని కుష్ఠము వానితలలో వున్నది.**

<u>కుష్ఠ రోగానికి మందు వైద్యశాస్త్రంలో లేదు. బైబిల్‌లో ఉన్నది.</u>

**<u>మత్తయి 8:3</u> అందుకాయన చెయ్యి చాపి వాని ముట్టి – నాకిష్టమే, నీవు శుద్ధుడవు కమ్మని చెప్పగా తక్షణమే వాని కుష్ఠరోగము శుద్ధియాయెను.**

**<u>మార్కు 1:42</u> వెంటనే కుష్ఠ రోగము వానిని విడిచెను గనుక వాడు శు ద్ధు డాయెను.**

**<u>లూకా 5:13.</u> అప్పుడాయన చెయ్యి చాపి వానిని ముట్టి – నా కిష్టమే, నీవు శుద్ధుడవు కమ్మని అనగానే, కుష్ఠరోగము విడిచెను.**

ఉదాహరణకు కొన్ని వ్యాధుల గురించి వ్రాయడం జరిగినది. బైబిల్‌లో ఏ రోగానికైనా పరిష్కారం ఉన్నది. వ్యాధి రావటానికి మూలం, పరిష్కారం బైబిల్ స్పష్టంగా తెలియజేస్తుంది. బైబిల్ సర్వరోగ నివారిణి. మానవులు ఏ వ్యాధి నుండి బయట పడాలన్నా బైబిల్ చెప్పిన మూల సూత్రాలను పాటించాలి. జాగ్రత్తగా ఈ క్రింది విషయాలు గమనించండి.

| | | |
|---|---|---|
| Hospital | - | Heavenly Super speciality Hospital |
| Address | - | C/o. All Mighty God |
| | | Heaven Post / mandal / Dist. |
| Doctor | - | Jesus Christ the Lord |
| Special | - | A - Z Decieses |
| Fee | - | Free |
| Consulting time | - | 24 Hours |

<u>యేసుక్రీస్తు సర్వాధికారి :</u>

**<u>మత్తయి 28:18</u> అయితే యేసు వారియొద్దకు వచ్చి – పరలోకమందును, భూమిమీదను మీకు సర్వాధికారము ఇవ్వబడియున్నది.**

(ఎ) ప్రకృతి మీద అధికారము :

మత్తయి 8:26 అందుకాయన - అల్పవిశ్వాసులారా, యెందుకు భయపడుచున్నారని వారితో చెప్పి, లేచి గాలిని సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను.

కీర్తన 107:25.ఆయన సెలవియ్యగా తుఫాను పుట్టెనుఅది దాని తరంగములు పైకెత్తెను. (29వ) ఆయన తుఫానును ఆపివేయగా దాని తరంగములు అణగిపోయెను.

యెషయి 13:13 సైన్యములకధిపతియగు యెహోవా ఉగ్రతకును ఆయన కొపాగ్ని దినమునకును ఆకాశము వణుకునట్లును భూమి తన స్థానము తప్పునట్లు నేను చేసెదను.

(బి) దెయ్యాల మీద అధికారం :

మార్కు: 8,9 ఎందుకనగా ఆయన, అపవిత్రాత్మ యీమనుష్యుని విడిచిపొమ్మని వానితో చెప్పెను. మరియ ఆయన నీపేరేమని వానినడుగగా వాడు-నా పేరు సేన యేలయనగా మేము అనేకులమని చెప్పెను.

మత్తయి 8:16 సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి.

లూకా 9:42 వాడు వచ్చుచుండగా ఆదయ్యము వానిని పడద్రోసి, విలవిలలాడించెను. యేసు ఆ అపవిత్రాత్మను గద్దించి బాలుని స్వస్థపరచి వాని తండ్రి కప్పగించెను.

(సి) మరణించిన వారిని బ్రతికించే అధికారం :

మత్తయి 9:18 ఆయన ఈ మాటలు వారితో చెప్పుచుండగా, ఇదిగో ఒక అధికారి వచ్చి ఆయనకు మ్రొక్కి - నా కుమార్తె యిప్పుడే చనిపోయినది, అయినను నీవువచ్చి నీ చెయ్యి ఆమెమీద ఉంచుము. ఆమె బ్రతుకుననెను.

మత్తయి 9:24-26 స్థలమయ్యుడి, ఈ చిన్నది నిద్రించుచున్నదే గాని చనిపోలేదని వారితో చెప్పగా వారాయనను అపహసించిరి. జన

సమూహమును పంపివేసి ఆయనలోపలికి వెళ్ళి ఆమె చెయ్యి పట్టుకొనగానే ఆ చిన్నది లేచెను. ఈ సమాచారము ఆదేశమంతటను వ్యాపించెను.

యోహాను 11:43,44. ఆయన ఆలాగు చెప్పి – లాజరూ, బయటకు రమ్మని బిగ్గరగా చెప్పగా చనిపోయినవాడు, కాళ్ళు, చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడినవాడై వెలుపలికి వచ్చెను. అతని ముఖమునకు రుమాలు కట్టియుండెను. అంతటయేసు మీరు అతనికట్టు విప్పి పోనియ్యుడని వారితో చెప్పెను..

(డి) మరణం మీద అధికారం :

1.కొరింథి 15:20 ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు.

మత్తయి 28:6 ఆయన ఇక్కడలేదు తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి.

యోహాయి 20:9 ఆయన మృతులలో నుండి లేచుట అగత్యమను లేఖనమును వారింకను గ్రహింపలైరి.

(ఇ) పాపాలు క్షమించే అధికారం :

మార్కు 2:5 యేసు వారి విశ్వాసము చూచి కుమారుడా, నీపాపములు క్షమింపబడియున్నవని పక్షవాయువు గల వానితో చెప్పెను.

మత్తయి 9:6 అయినను పాపములు క్షమించుటకు భూమి మీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెను అని చెప్పి ఆయన పక్షవాయువుగల వానిని చూచి నీవులేచి నీమంచమెత్తుకుని నీయింటికి పొమ్మని చెప్పగా !

రోమా 9:5 యేసు సర్వాధి కారియైన దేవుడు

తీతు 2:13 యేసు మహాదేవుడు

1 యోహాను 5:20 యేసు నిజమైన దేవుడు

**యేసు ఫిజిషియన్ :**

ఫిజిషియన్లు రోగాన్ని నిర్ధారిస్తారు. అలాగే ఒక పక్షవాయువు గల రోగికి (మార్కు 2:3-6) పక్ష వాయువు రావటానికి కారణం పాపం అని గ్రహించాడు. వెంటనే పాపాన్ని తీసివేశాడు. స్వస్థతగలిగింది.

**మార్కు 2:5 యేసు వారి విశ్వాసము చూచి కుమారుడా, నీపాపములు క్షమింపబడియున్నవని పక్ష వాయువు గల వానితో చెప్పెను.**

**(11వ) పక్షవాయువు గల వానిని చూచి నీవు లేచి నీ పరుపెత్తుకొని యింటికి పొమ్మని నీతో చెప్పు చున్నాననెను.**

**కీర్తన 38:3. నీ కోపాగ్ని వలన ఆరోగ్యము నాశరీరమును విడిచిపోయెను. నా పాపమును బట్టి నాయెముకలలో స్వస్థత లేదు.**

**యిర్మీయా 5:25 మీ దోషములు వాటి క్రమము తప్పించెను. మీకు మేలు కలుగకుండుటకు మీపాపములే కారణము.**

**యేసు ENT SPECIALIST :**

చెవిటివారు విన్నారు, గ్రుడ్డివారు చూశారు, మూగవారు మాట్లాడారు. యెరికోలో భర్తిమయికి చూపునిచ్చాడు.

**మత్తయి 9:33 దయ్యము వెళ్ళగొట్టబడిన తరువాత ఆ మూగవాడు మాటలాడగా జనసమూహులు ఆశ్చర్యపడి ఇశ్రాయేలులో ఈలాగు ఎన్నడును కనబడలేదని చెప్పుకొనిరి.**

**యెషయ 35:6కుంటివాడు దుప్పివలె గంతులు వేయును. మూగవాని నాలుక పాడును. అరణ్యములో నీళ్ళు ఉబుకును. అడవిలో కాలువలు పారును.**

**యేసు కార్డియాలజిస్ట్ :**

లూథియా హృదయాన్ని తెరిచాడు. హృదయం అన్నింటికంటే మోసకరమనది (యిర్మీయా 17:9) పాడయిన హృదయాన్ని బాగుచేస్తాడు.

**యేసు సైక్రియాటిస్ట్**

రోగి ఆందోళనగా ఉంటాడు, భయంతోనే చనిపోతాడు, మనసులో అలజడి మనశ్శాంతి లేకుండా చేస్తుంది. ఇదీ మానసిక రోగుల స్థితి. బైబిల్ పరిష్కారం చూపుతుంది.

**<u>కీర్తన 34:4</u> నేను యెహోవ యొద్ద విచారణ చేయగా ఆయన నాకు ఉత్తరమిచ్చెను. నాకు కలిగిన భయము లన్నిటిలో నుండి ఆయన నన్ను తప్పించెను.**

**<u>సామెతలు 12:25</u> ఒకని హృదయములోని విచారము దాని క్రుంగజేయును. దయగల మాట దాని సంతోషపెట్టును.**

**<u>సామెతలు 15:13</u> సంతోష హృదయము ముఖమునకు తేటనిచ్చును. మనోదుఃఖమువలన ఆత్మ నలిగిపోవును.**

**<u>యేసు గైనకాలజిస్ట్ :</u>**

హన్నా, రిబ్కా, రాహేలు సంతానం కోసం ఈ గైనకాలజిస్ట్ దగ్గరకు వచ్చి సంతానాన్ని పొందారు (1సమయేలు 1:20, కీర్తన 22:9) 12 సం॥ల రక్తస్రావం గల స్త్రీ యేసు దగ్గర స్వస్థత పొందినది.

**<u>మత్తయి 9:20-22</u> ఆ సమయమున ఇదిగో పండ్రెండు సంత్సరముల నుండి రక్తస్రావముగల యొక స్త్ర నేను ఆయనపై వస్త్రము మాత్రము ముట్టితే బాగుపడుదునని తనలో తాను అనుకొని ఆయన వెనుకకు వచ్చి ఆయన వస్త్రపు చెంగు ముట్టెను. యేసు వెనుకకు తిరిగి ఆమెను చూచి కుమారీ ధైర్యముగా, ఉండుము, నీ విశ్వాసం నిన్ను బాగపరిచెనని చెప్పగా ఆగడియ నుండి ఆ స్త్రీ బాగపడెను.**

**<u>యేసు, ఎముకల, నరముల స్పెషలిస్ట్ :</u>**

**<u>అపొ॥కా. 3</u> అధ్యాయంలో కుంటివాడు కాలినరాలు బలాన్ని పంజుకొని, ఎముకలు బలము పొంది చేయబడి లేచి ఎగిరి గంతులు వేశాడు.**

**<u>యోబు 10:10,11</u> ఒకడు పాలు పోసినట్లు నీవు నన్ను పోసితివిగదా ! జున్నుగడ్డ ఒకడు పేర బెట్టునట్లు నీవు నన్ను పేరబెట్టితివి గదా !**

చర్మముతోను, మాంసముతోను నీవు నన్ను కప్పితివి. ఎముకలతోను, నరములతోను నన్ను సందించితివి.

(ఎ). యేసు దేవుడు నిద్రపోకుండారోగినికాపాడే దేవుడు –కీర్తన 12: 4

(బి). ఆయన రెక్కల చాటున ఆరోగ్యం ఉన్నది – మలాకి 4 : 2

(సి) కనికరం గలిగిన వైద్యుడు – మత్తయి 14 : 14

(డి) క్షేమాన్నిచ్చే వైద్యుడు – కీర్తన 16 : 2

## స్వస్థత కలగాలంటే - 3 కోణాలు

**1. శారీరక స్వస్థత :**

**మత్తయి 8:1–4 ఆయన ఆ కొండ మీదనుండి దిగి వచ్చినప్పుడు బహుజన సమూహములు ఆయనను వెంబడించెను. ఇదిగో కుష్ఠరోగి వచ్చి ఆయనకు మ్రొక్కి – ప్రభువా నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవలెను. అందుకాయన చెయ్యి చాపి వానిముట్టి – నాకిష్టమే, నీవు శుద్ధుడవు కమ్మని చెప్పగా తక్షణమే వాని కుష్ఠరోగము శుద్ధి యాయెను. అప్పుడు యేసు – ఎవరితోను ఏమియు చెప్పకు సుమీ, కాని నీవు వెళ్ళి వారికి సాక్షార్థమై నీదేహమును, యాజకునికి కనబరచుకొని మోషే నియమించిన కానుక సమర్పించుమని వానితో చెప్పెను.**

దేవునికి ఇష్టం లేకపోతే స్వస్థత కలుగదు. దేవునికి ఇష్టం లేకపోవటానికి పాపములే కారణం (కీర్తన 38:3, యిర్మీయ – 5:25, యెషయ 1:15)

**ఇష్టం లేనివి ;**

**(1)నిర్లక్ష్యం –**

**సామెతలు 1:24 నేను పిలువగా మీరు వినకపోతిరి. నాచేయి చాపగా ఎవరును లక్ష్య పెట్టకపోయిరి.**

**(2)అవిధేయత –**

**మీకా 3:4 వారు దుర్మార్గత ననుసరించి నడుచుకొనియున్నారు గనుక వారు యెహోవాకు మొఱ్ఱపెట్టినను ఆయన వారి మనవి అంగీకరింపక**

**ఆకాలమందు** వారికి కనబడుకుండ తన్ను మరుగా చేసికొనును.

**(3) దేవునిమాట వినకపోవటం:**

**ద్వితీయో 28:15 నేడు నేను నీ కాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరించి నడుచుకొనవలెనని నీదేవుడైన యెహోవా సెలవిచ్చినమాట విననియెడల ఈ శాపములన్ని నీకు సంభవించును.**

నివారణ మార్గ ం

**ద్వితీయో 7:12-15 మీరు ఈ విధులను విని వాటిని అనుసరించి నడుచుకొనినయెడల నీ దేవుడైన యెహోవా తాను నీ పితరులతో ప్రమాణము చేసిన నిబంధనను నెరవేర్చి నీకు కృప చూపును. ఆయన నిన్ను ప్రేమించి ఆశీర్వదించి అభివృద్ధి చేసి నీకిచ్చెదనని నీ పితరులతో ప్రమాణము చేసిన దేశములో నీగర్భఫలమును, నీభూఫలమైన సస్యమును, నీ ద్రాక్షారసమును నీనూనెను, నీ పశువుల మందలను, నీ గొఱ్ఱెల మందలను, మేకలమందలను దీవించును.సమస్తజనములకంటే ఎక్కువగా ఏనీవు ఆశీర్వదింపబడుదువు... యెహోవా నీయొద్దనుండి సర్వరోగములను తొలగించి నీవెరిగియున్న ఐగుప్తులోని కఠినమైన క్షయ వ్యాధులన్నిటిని నీకు దూరపరచి నిన్ను ద్వేషించు వారందరి మీదకే వాటిని పంపించును.**

**2. మానసిక స్వస్థత**

**సామెతలు 15:13 సంతోష హృదయము ముఖమునకు తేటనిచ్చును. మనోదు:ఖము వలన ఆత్మ నలిగిపోవును.**

**కీర్తన 42:5 నా ప్రాణమా, నీవు ఏల కృంగియున్నావు. నాలోనీవేల తొందరపడుచున్నావు.**

**కీర్తన 34:4 నేను యెహోవా యొద్ద విచారణ చేయగా నాకు ఉత్తరమిచ్చెను. నాకు కలిగిన భయములన్నిటిలో నుండి ఆయన నన్ను తప్పించెను.**

మానసిక విచారణ కలగటానికి కోరికలు తీరకపోవడమే అని చెప్పవచ్చు. దీనివలన మనిషి కృంగి పోతాడు.

**<u>సామె 12:25</u> ఒకని హృదయములో విచారము వానిని క్రుంగజేయును. దయగలమాట వానిని సంతోష పెట్టును.**

<u>విచారానికి కారణాలు :</u>

**(ఎ) దురాశ – యాకోబు 1:14 ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధించబడును.**

**(బి) భోగేచ్ఛలు – యాకోబు 4:1 మీలో యుద్ధములును, పోరాటములును దేని నుండి కలుగుచున్నవి. మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛలనుండియే గదా !**

ఆత్మ బలాన్ని పుంజుకుంటే రెసిస్టెన్స్ పవర్ కలుగుతుంది అని బైబిల్ చెపుతుంది.

**<u>సామెతలు 18:14</u> నరుని ఆత్మ వాని వ్యాధి నోర్చును నలిగిన హృదయమును ఎవడు సహింపగలడు.**

**<u>3. ఆధ్యాత్మిక స్వస్థత</u>**

ఆత్మ అస్వస్థతకు కారణాలు అనేకం ఉన్నాయి. ఆరోగ్యకరమైన బోధ వినక పోవడమేనని ముఖ్యంగా చెప్పవచ్చు. వైజ్ఞానికంగా మానవుడు ఎంత ఎదిగినా ఎన్ని మందులు కనిపెట్టినా, పాపానికి మందు కనిపెట్టలేక పోయినాడు. ఆత్మకు ఆరోగ్యం చేకూర్చలేక పోతున్నాడు. ఆత్మ బలహీనం కావటానికి కారణాలనేకం.

<u>(ఎ)శరీరం బలం పొందడం –</u>

**<u>రోమా – 7:14.</u> ధర్మశాస్త్రము ఆత్మ సంబంధమైనదని యెరుగుదుము. అయితే నేను పాపమునకు అమ్మబడి శరీర సంబంధనైయున్నాను.**

<u>(బి)తప్పుడు బోధలు వినడం –</u>

**<u>కొలస్సి 2:4</u> ఎవడైనను చక్కని మాటల చేత మిమ్మును మోసపరచ కుండునట్లు ఈ సంగతిని చెప్పుచున్నాను.**

**<u>1 కొరింథి 15–2</u> మీరు దానిని అంగీకరించితిరి. దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనేగాని నేను ఏ ఉ**

**పదేశరూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనిన యెడల ఆసువార్తవలననే మీరు రక్షణ పొందు వారైయుందురు.**

శరీరం, ఆత్మ, ప్రాణం స్వస్థత నొందితే అది సంపూర్ణ స్వస్థత అని బైబిల్ చెపుతుంది. స్వస్థత మార్గాలను బోదిస్తుంది. ఎటువంటి భయంకరమైన వ్యాధికైనా మందు బైబిల్‌లో ఉంది.

<u>**సంపూర్ణ స్వస్థతకు మార్గములు :**</u>

డాక్టర్లు రోగిని పరీక్షించి, మందులు వ్రాసి, ఉదయం, మధ్యాహ్నం రాత్రి వాడమంటారు, చిన్న పిల్లలకు డోస్ తగ్గిస్తారు, పెద్దవారికి డోస్ పెంచుతారు. మందులు ఎలా వాడాలో మందుల ప్యాకెట్స్ మీద, సిరప్ సీసాల మీద వ్రాస్తారు. వాటి ప్రకారం మందులు వాడాలి. తక్కువవాడినా, ఎక్కువ వాడినా, మందు పనిచేయక పోవడమో, ప్రమాదం జరుగటమో ఏర్పడుతుంది. అలాగే బైబిల్‌లో స్వస్థత కలగటానికి మనిషి ఏం చెయ్యాలో, ఎలా ఫాలో అవ్వాలో వ్రాయబడియున్నది. వీటి ప్రకారం చేస్తే ఖచ్చితంగా స్వస్థత కలుగుతుంది. బైబిల్ మాటను వినటానికి ముందు రోగి ఇష్టపడాలి.

**<u>1 సమూయేలు 3:10</u> తరువాత యెహోవా ప్రత్యక్షమై ఆ రీతిగా సముయేలూ, సమూయేలూ అని పిలువగా సమూయేలు – నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞయమ్మనెను.**

**<u>యోబు 5:27</u> మేము ఈ సంగతి పరిశోధించి చూచితిమి. అది ఆలాగే యున్నది. ఈ మాట ఆలకించి నీ మేలు కొరకు తెలిసికొనుము.**

<u>వినని మనుష్యుల గురించి దేవుని ఆవేదన :</u>

**<u>కీర్తన 81:13</u> అయ్యో నా ప్రజలు నామాటలు వినినయెడల, ఇశ్రాయేలు నా మార్గముల ననుసరించినయెడల ఎంతమేలు !**

**<u>2 తిమోతి 4:3</u>ఎందుకనగా ఏజనులు హితబోధను సహింపక దురదచెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగు చేసికొనిరి.**

స్వస్థత – బైబిల్ మందు :

సామెతలు 4:20-22 నా కుమారుడా నా మాటలను ఆలకింపుము నా వాక్యములకు చెవియొగ్గుము.నీ కన్నుల యెదుటి నుండి వాటిని తొలగిపోనియ్యకుము .నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము దొరికిన వారికి అవి జీవమును,వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.

సామెతలు 3:8. అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యమును,నీ యెముకలకు సత్తువయు కలుగును.

దేవుని వాక్యము వినాలి అనుసరించాలి :

నిర్గమ 15:26. మీ దేవుడైన యెహోవా హక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నింటిని అనుసరించి నడచిన యెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే.

లూకా 10:42. మరియ ఉత్తమమైనదానిని ఏర్పరచుకొనెను. అది ఆమె యొద్ద నుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను.

యెహోను 8:47 దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినరని చెప్పెను.

యెహోను 10:27 నా గొఱ్ఱెలు నాస్వరము వినును, నేను వాటిని నెరుగుదును అవి నన్ను వెంబడించును.

వాక్యానికి విధేయత చూపాలి, ఆనందించాలి :

సామెతలు 3:21 నాకుమారుడా లెస్సయైన జ్ఞానమును వివేచనను భద్రము చేసికొనుము. వాటిని నీకన్నుల యెదుట నుండి తొలగిపోనియ్యకుము.

సామెతలు 2:4 వెండిని వెదకినట్లు దాని వెదకిన యెడల దాచబడిన ధనమును వెదకినట్లు దానివెదకిన యెడల

<u>కీర్తన 36:8</u> నీ మందిరము యొక్క సమృద్ధి వలన వారు సమృద్ధి నొందుచున్నారు. నీ ఆనంద ప్రవాహము లోనిది నీవు వారికి త్రాగించుచున్నావు.

<u>ఫిలిప్పీ 4:4</u> ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించండి.

## దావీదు పోరాటం

<u>కీర్తన 51:12</u> నీ రక్షణానందము నాకు మరల పుట్టించుము సమ్మతిగల మనస్సు కలుగజేసి నన్ను దృఢపరచుము.

<u>హృదయంలో భద్రం చేసుకోవాలి :</u>

<u>సామెతలు 4:23</u> నీ హృదయములో నుండి జీవధారలు బయలు దేరును కాబట్టి అన్నిటికంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము.

<u>ద్వితీయో 5:29</u> వారికిని వారి సంతానమునకును నిత్యమును క్షేమము కలుగునట్లు వారు నాయందు భయభక్తులు కలిగి నా ఆజ్ఞలన్నింటిని అనుసరించు మనస్సు వారికుండినమేలు.

<u>దైవిక స్వస్థత కలగాలంటే గర్వాన్ని విడిచిపెట్టాలి :</u>

<u>కీర్తన 101:5</u> తమ పొరుగు వారిని చాటున దూషించు వారిని నేను సంహరించెదను అహంకార దృష్టిగల వారిని, గర్వించిన హృదయము గలవారిని నేను సహింపను.

<u>దాని 9:11</u> ఇశ్రాయేలీయులందరు నీ ధర్మశాస్త్రము నతిక్రమించి నీమాట వినక తిరుగుబాటు చేసిరి. మేము పాపము చేసితిమి గనుక నేను శపించెదనని నీవు నాదాసుడగు మోషే ధర్మశాస్త్రమందు ప్రమాణము చేసియున్నట్లు ఆశాపమును మామీద కుమ్మరించితివి.

<u>యిర్మీయా 5:3</u> యెహోవా యథార్థత మీదనే గదా నీవు దృష్టియుంచుచున్నావు? నీవు వారిని కొట్టితివిగాని వారికి దు:ఖము

కలుగలేదు. వారిని క్షీణింప జేసియున్నావుగాని వారు శిక్షకులో బడనొల్లకున్నారు. రాతికంటే తమ ముఖములను కఠినముగా చేసికొనియున్నారు. మళ్లుటకు సమ్మతింపరు.

<u>కీర్తన 78:32</u> ఇంత జరిగినను వారు ఇంకను పాపము చేయుచు ఆయన ఆశ్చర్య కార్యములను బట్టి ఆయనను నమ్ముకొనకపోయిరి.

<u>కీర్తన 38:3</u> నీకోపాగ్ని వలన ఆరోగ్యము నాశరీరమును విడిచిపోయెను. నాపాపమును బట్టి నాయెముకలలో స్వస్థతలేదు.

<u>కీర్తన 90:7</u> నీ కోపము వలన మేము క్షీణించుచున్నాము.
నీ ఉగ్రతను బట్టి దిగులు పడుచున్నాము.

<u>దేవుని కోపాల్ని చల్లార్చాలి :</u>

<u>సంఖ్యా 16:46</u>అప్పుడు మోషే - నీవు ధూపార్తిని తీసికొని బలిపీఠపు నిప్పులతో నింపి ధూపమువేసి వేగముగా సమాజము నొద్దకు వెళ్లి వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుము. కోపము యెహోవా సన్నిధి నుండి బయలుదేరెను. తెగులు మొదలు పెట్టినని అహరోనుతో చెప్పగా <u>(42వ)</u> మోషీ చెప్పినట్లు అహరోను వాటిని తీసికొని సమాజము మధ్యకు పరుగెత్తి పోయినప్పుడు తెగులు జనులలో మొదలుపెట్టి యుండెను. కాగా అతడు ధూపము వేసి ఆజనుల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసెను.
తెగులు ఆగెను ...... 14700 మంది ఆ తెగులు చేత చచ్చిరి.

<u>2 దిన 32:26</u> హిజ్కియా హృదయ గర్వము విడిచి, తానును యెరూషలేము కాపురస్థులును తమ్మును తాము తగ్గించుకొనిరి, గనుక హిజ్కియా దినములలో యెహోవా కోపము జనుల మీదికి రాలేదు.

<u>కీర్తన 106:23</u> అప్పుడు ఆయన - నేను వారిని నశింపజేసెదననెను. అయితే ఆయన వారిని నశింపజేయ కండునట్లు ఆయన కోపము చల్లార్చుటకై ఆయన ఏర్పరచుకొనిన మోషే ఆయన సన్నిధిని నిలిచి అడ్డుపడెను.

**రోమా 5:9** **కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులుగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము.**

## ముగింపు :

బైబిల్ ఇంత స్పష్టంగా ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తుంటే పాపాన్ని వదలలేని మూర్ఖజనాంగం దేవుని మాటలను మతబోధగా కొట్టి వేయటం ఎంత వరకు యదార్ధమైన విషయం – మేధావులారా ఆలోచించండి. దేవుని మనసు అర్థం చేసుకొనండి. లోకాన్ని నాశనం చేస్తున్న రోగాలనుండి దేవుని దగ్గర ఉన్న పరిష్కారాన్ని వెదకండి.

## నరుడు అమరుడు కాగలడా ?

ఆయుష్షు పెంచాలని చూస్తున్న సైన్సు అది నీవల్ల కాదంటున్న బైబిల్

బైబిల్‌ని పరిశీలిస్తే ప్రారంభ దినాలలో అనగా సృష్టి జరిగి ప్రజలు భూమి మీద విస్తరిస్తున్న రోజులలో మానవులు దాదాపు 1000 సం॥లు జీవించారు. ఆది కాండములో ఈ రహస్యాలు వ్రాయబడియున్నాయి.

<u>గమనించండి :</u>

**ఆది 5 : 5 ఆదాము బ్రదికిన దినములన్నియు తొమ్మిది వందల ముప్పది యేండ్లు అప్పుడతడు మృతి బొందెను.**

**ఆది 5 : 8 షేతు బ్రదికిన దినములన్నియు తొమ్మిది వందల పండ్రెండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**ఆది 5 : 11 ఎనోషు దినములన్నియు తొమ్మిది వందల అయిదేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**ఆది 5 : 14 కేయినాను దినములన్నియు తొమ్మిది వందల పదేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**ఆది 5 : 17 మహలేలు దినములన్నియు ఎనిమిది వందల తొంబదియైదేండ్లు ; అప్పుడతడు మృతిబొందెను.**

**ఆది 5 : 20 యెరెదు దినములన్నియు తొమ్మిది వందల అరువది రెండేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**ఆది 5 : 27 మెతూషెల దినములన్నియు తొమ్మిది వందల అరువది తొమ్మిదియేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**ఆది 5 : 31 లెమెకు దినములన్నియు ఏడు వందల డెబ్బది యేడేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**ఆది 9 : 29 నోవహు బ్రదికిన దినములన్నియు తొమ్మిది వందల ఏబదియేండ్లు అప్పుడతడు మృతిబొందెను.**

దేవునికి అవిధేయత చూపిస్తూ దేవునికి ఆయాసకరంగా జీవించే మానవుల విషయంలో దేవుడు బాధపడ్డాడు. నరుడ్ని సృష్టించినందుకు నొచ్చుకున్నాడు. తన సంకల్పం నెరవేరుస్తారని అనుకున్న నరులు దేవునికి శత్రువులుగా మారిపోయారు. దేవుడ్ని అవమానపర్చడం ప్రారంభించారు. ఫలితం ఆయుష్కాలం మీద దేవుని శిక్ష విధించబడినది.

**<u>ఆది 6:3-6</u> అప్పుడు యెహోవా - నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు. వారు తమ అక్రమ విషయములో నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగు ననెను. నరుల చెడు తనము భూమిమీద గొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి; తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.**

<u>పాపం యొక్క తీవ్రత మానవుల ఆయుష్షును ఎలా తగ్గిస్తుందో గమనించండి.</u>

**<u>కీర్తన 90:10</u> మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు అధికబలమున్న యెడల ఎనుబది సంవత్సరము లగును. అయినను వాటి వైభవము ఆయాసమే దు:ఖమే అది త్వరగా గతించును మేము ఎగిరిపోవుదుము.**

**<u>యోబు 14:5</u> నరుల ఆయుష్కాలము పరిమితి కలది, వారి నెలల సంఖ్య నీకు తెలిసేయున్నది. మించజాలని వయో:పరిమాణము నీవు వారికి నియమించియున్నావు.**

**<u>కీర్తన 39:5</u> నా దినముల పరిమాణము నీవు బెత్తెడంతగా చేసియున్నావు. నీ సన్నిధిని నా ఆయుష్కాలము లేనట్టేయున్నది. ఎంత స్థిరుడైనను ప్రతివాడును కేవలము వట్టి ఊపిరివలె ఉన్నాడు.**

**<u>కీర్తన 89:47</u> నా ఆయుష్కాలము ఎంత కొద్దిదో జ్ఞాపకము చేసికొనుము ఎంత వ్యర్థముగా నీవు నరులందరిని సృజించియున్నావు.**

**యాకోబు 4:14 రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది. మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటి వారే.**

**జన్యు శాస్త్రం ఏంచేయాలనుకుంటుం**

మానవుడు మరణమును భరించలేక పోతున్నాడు. మరణాన్ని జయించాలని శాశ్వత కాలం బ్రతకాలని వేల సంవత్సరాలనుండి అనేక ప్రయోగాలు చేస్తూనే ఉన్నాడు. ఆ ప్రయోగాలనుండి పుటుకొచ్చిన టెక్నాలజీని హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్ అనినామకరణం చేసి. ఆ కోణములో మానవుని లో నున్న ఐచీూ ను స్టడీ చేస్తున్నాడు. మానవ ఐచీూ సంకేతాన్ని అర్థం చేసుకోవడంతో ప్రజలు ఇప్పుడు జీవిస్తున్న కాలానికి రెట్టింపు కాలం జీవించే అవకాశం ఉందని 1200 సం॥ల వరకు జీవించే అవకాశం ఉందని బ్రిటన్ జన్యు శాస్త్రవేత్త జాన్ హ్యారీస్ లోకం ఒక్కసారి ఆశ్చర్యపడే విషయాన్ని తెలియజేశాడు. ఐచీూ సంకేతాన్ని అర్థం చేసుకోవడంతో వైద్య శాస్త్రంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తాయని మానవుడు మరణాన్ని పూర్తిగా జయించి మృత్యుంజయుడు కాగలడని హ్యారీస్ పేర్కొన్నాడు.

అయితే ఈ ఎబఝఅ +వఅశీఎవూతీశీయవష్ వలన అనేక ప్రమాదకరమైన పరిణామాలు ఉన్నాయని అనేక మంది శాస్త్రవేత్తలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. రాబోయే 50 సం॥లలో వృద్ధాప్యానికి సంభవించిన వ్యాధులకు చికిత్స చేయటం ద్వారా శరీరాన్ని నాశనం చేసే పరిణామాలు నిలుపు చేయడం ద్వారా జీవితకాలం పెరిగే అవకాశం ఉన్నది అని, ఇలా ఐచీూ రహస్యాలు ఛేదించడం ద్వారా సగటు మానవుని జీవితకాలం 1200 సం॥లకు పెంచే అవకాశం ఉందని హారీస్ అంటున్నాడు.

20వ శతాబ్దంలో ఐచీూ మీద కీలకమైన పరిశోధనాలు ప్రారంభం అయ్యాయి. జన్యుశాస్త్ర ఆవిర్భావానికి పునాది వేసినవాడు. +తీవస్త్రవతీ వీవఅఎవశ్రీ ఈయన జన్యుశాస్త్రంలో ప్రాథమిక సత్యాలను ప్రయోగ పూర్వకంగా నిరూపించాడు. మొక్కల మీద జంతువుల మీద ప్రయోగాలు చేశాడు. 1960

సంవత్సరంలో అనేకమంది ఈ జన్యుకోడ్ మీద పరిశోధనాలు చేశారు. 1965లో "సర్ హరగోవింద్ ఖూరానా" అనే శాస్త్రవేత్త కృత్రిమంగా "న్యూ క్లియాయిడ్" లను చేర్చి, జన్యువులను నిర్మించి "జన్య ఇంజనీరింగ్"కు బాటలు వేశాడు. అదే జీవ సాంకేతిక శాస్త్రంలో ముఖ్య విభాగంగా మారింది. 1970 సం॥లో ఐచీూ ను కత్తిరించి, అతికించే విధానాన్ని కనుగొన్నాడు. ఒక జీవిలోని జన్యువును కత్తిరించి మరొక దానిలో అంటించడంలో జన్యుశాస్త్రం మరింత అభివృద్ధి చెందినది. ఇలా మార్పుకు గురి చేసిన ఐచీూ ను c=వషిశీఎఎఱఅవత్ ఐచీూc అంటారు. శాస్త్రరంగం క్రొత్తపుంతలు త్రొక్క సాగింది. దానికి ఆధునిక బయోటెక్నాలజి అవతరించి వైద్యరంగం రూపురేకలు మారిపోయాయి. ఐచీూ తో అవసరమైన మార్పులు చేపట్టవచ్చని తెలిసి పోయింది. ఈ క్రొత్త రకపు పరిజ్ఞానాన్ని "Transgensic Genetic Engineering గా వ్యవహరిస్తున్నారు. ఈ పరిజ్ఞానతోనే డాలీ గొర్రె నిర్మాణం, టెస్ట్‌ట్యూబ్ బేబీ అవతరణ జరిగాయి.

## Human Genome Project

మానవాళిని ప్రాణాంతక వ్యాధులను రూపుమాపే సుఖశాంతుల్ని ఇచ్చేందుకు Human Genome Project ఎంతో ఉపయోగపడుతుంది అని శాస్త్రవేత్తల ప్రగాఢ నమ్మకం. ఇప్పుడు జన్యువు విషయంలో నమ్మలేని వార్తలు వస్తున్నాయి. వృద్ధాప్యం రాకుండా చెయ్యవచ్చు. Greger Mendal విశ్లేషణ ప్రకారం కేవలం జన్యులోపాల వలన 1600 అనువంశిక వ్యాధులు వస్తాయి. ఇలాంటి 1300 జన్యువలును గుర్తించారు. వీటిలో ఏ జన్యువు ఏ వ్యాధిని కలుగజేస్తుందో తెలుసుకోవాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వలన ఇది పెద్ద పనేం కాదు.

జన్యు పరీక్షల ద్వారా రోగ నిర్ధారణను ఖచ్చితంగా చేయగలం అంతమాత్రాన అన్ని సమస్యలకు జన్యు చికిత్స పరిష్కారం కాదు. ఒక కణంలో లోపముందని తెలిసినప్పటికీ చికిత్స చేయడం కష్టం. ఆ కణంలోని జన్యువులో లోపభూయిష్ట భాగాన్ని మొదట నిర్ధిష్టంగా గుర్తించాలి. తరువాత సరియైన ప్రదేశంలోకి, సరైన సమయంలో, సరైన జన్యువును సరైన పద్ధతిలో ప్రతిక్షేపించగలగాలి.

అన్ని సమస్యలకూ పరిష్కారం చూపగల జన్యువులను కనుకోవడము కష్టమే. మరో ఇబ్బంది కూడా ఉంది. పుట్టబోయే బిడ్డకు ఎప్పుడో 50 సం॥ల వయస్సుకు ఓ భయంకరమైన వ్యాధి సోకుతుందని కనుగొన్నామనుకొండి. మరి ఆజన్యు లోపాన్ని పుట్టుకకు ముందే సరిజేయాలా? లేక వ్యాధి రావడానికి కొద్ది రోజుల ముందు సరిదిద్దాలా ? పుట్టుకకు ముందే ఆజన్యులోపాన్ని సరిదిద్ధితే ఇతరతర దుష్ఫలితాలు కలుగవా ? హార్మోన్ థెపీ విషయంలో అదే జరిగింది. ఒక లాభం కోసం హార్మోనోలను తీసుకుంటే మరో నష్టం కలిగింది. మరిజన్యు చికిత్సలో ఇలాంటి ప్రమాదమేమి ఉండదా ? వీటికి ఇప్పటికే సమాధానాలు లేవు.

శాస్త్రజ్ఞుల ప్రయోగాలు మానవ శరీరంలోని 5 శాతం జన్యువుల పైననే మిగతా 95 శాతం జన్యువుల ఎందుకు ఉన్నాయో వాటి విధులేమిటో ఇప్పటికీ తెలియదని న్యూయార్క్‌లోని "కార్నింగ్ ఇంక్లయిన్" సంస్థకు చెందిన **డాక్టర్ రాజు** Human Genome Project **పై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. జన్యుకోడ్‌ను కనుగొన్నంత మాత్రాన వృద్ధాప్యాన్ని మరణాన్ని జయించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. వృద్దాప్యాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తే శరీరంలోని కణాలు అసంఖ్యాకంగా వృద్ధి చెంది క్యాన్సర్ వ్యాధికి దారి తీస్తుందని తద్వారా మరణం సంభవిస్తుందని తెలియజేశారు.** వచ్చే 50 నుండి 100 ఏళ్ళలో హ్యూమస్ జీనోమ్ గురించి సమస్త వివరాలను వెలికి తీయగలమని పరిశోధకులు తెలియజేశారు.అదే సాధ్యపడ్డవాడు "Designers Baby" లసీజన్ వచ్చి తీరుతుంది.కారుకొనేముందుఅదనంగాకావలిసిన సదుపాయాలను అమర్చుకొన్నట్లు కనే బిడ్డ జుత్తువంటి ఛాయ తదితరాలను నిర్ధేశించవచ్చు. ఇది నాణానికి ఒక పార్శ్వం మాత్రమే. సృష్టికి ప్రతిసృష్టి చేయాలన్నా మానవుని ఆరాటం వలన ప్రకృతి సిద్ధమైన సమతూకం దెబ్బతినే అవకాశం ఎంతైనా ఉంది.

కాబట్టి జెనెటిక్ కోడ్ విషయానికి వస్తే రాబోయే తరాలకు మనుష్యుని అజ్ఞానం ఎలాంటి విపరీత పరిస్థితులకు దారితీస్తుందొనన్న భయం వుంటుంది. సర్వరోగాలకు జన్యు చికిత్స సుసాధ్యమేనని శాస్త్రజ్ఞులు అభయమమిస్తున్నారు.

ఆరోగ్య సమస్యలు లేకపోతే సంకేమమే లేదనుకోవడం పోరపాటు. ఆయువు, ఆరోగ్యం పెంపొందే మానవులకు ఆహార సమస్యలు లేకుండా "బయోటెక్నాలజీ" రంగం అక్కరకు వస్తుందని నిపుణులు ఉద్ఘాటిస్తున్నారు. అంతమాత్రాన ఊహకందని సామాజిక సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలను త్రోసిపుచ్చలేం. బాహ్య దృష్టికి ఒకేలా కనిపించే మనుష్యుల్లో ఏ ఇద్దరూ ఒకేలా ఉండకపోవడం గమ్మత్తుగా అనిపించినా ఆలోచించాల్సిన విషయం దేహవర్ణం, అవయవాల పొందిక, ఒకసారి చూస్తే మరోకసారి చూడాలనుకొనే ప్రత్యేకత, తెలివితేటలు, కోపతాపాలు, వింత ప్రవృత్తులు లాంటి అనేక విషయాలని మనిషి లోపలి కణ సముదాయం, వాటిలోని జీవాధారం శాసిస్తున్నాయని తెలిసినప్పుడు

ఆశ్చర్యమనిపిస్తుంది. అమెరికాకు చెందిన "జేమ్స్‌వాట్సన్, ఇంగ్లాండ్ నివాసి ఫ్రాన్సిస్ కిక్" లు జీవశాస్త్రంలో విప్లవాత్మక మనదగిన పరిశోధనా వ్యాసాన్ని వ్రాశారు. ప్రపంచం దృష్టిని జన్యు మూలాలవైపు ఆకర్షించారు. 1953 ఏప్రిల్ 2వ తేదీన ఆ శాస్త్రవేత్తలిద్దరూ వెలువరించిన ఆ వ్యాసం ఎంతో అపురూపమైనదని "నేచర్" పత్రిక గుర్తించింది. మూడు వారాలు తిరిగేలోపున దానిని ముద్రించి సంచలనం సృష్టించింది. "జీవ రహస్యాన్ని మేము కనుగొన్నామంటూ" ఫ్రాన్సిస్, క్రిక్‌లు చేసిన ప్రకటన చర్చనీయాంశమైంది. జీవాధారమైన ద్రావణానికి "జేమ్స్ ఫ్రాన్సిస్" ఙచీూ (De-oxyohibo Nucleac Acid) అని పేరు పెట్టారు. 7 ఏళ్ల తరువాత వారి కృషికి గుర్తింపుగా "నోబెల్ బహుమతి" లభించింది.

మావన శరీరం అనేకమైన కణాలతో నిర్మితమైంది. ఈ కణాలన్నీ జీవాధారంగా శాస్త్రజ్ఞులు అభివర్ణించారు. మనిషి జీవించడాన్ని, ఎదుగుదలను, మార్పులను సాధ్యం చేసే ఈ కణాలు తమ తాలూకు నకళ్ళను సృష్టించే శక్తిని సంతరించుకున్నాయి. అయితే అలా చేయడానికి వాటికి ఆదేశాలు కావాలి. ఏ ఆధారం లేకుండా అవి ఎలాంటి చర్యను చేపట్టలేవు. అదేమిటన్నదే జీవరహస్యం. జీవ కణాలన్నీ అణు నిర్మితాలే ప్రాణులు తాలూకు రూపు రేఖల్ని వివిధ లక్షణాలను నిర్ధేశించే రసాయనిక సంకేతం ఈ న్యూక్లియస్‌లోనే

వుంటుంది. ఉదాహరణకు ఓ మనిషి తాలూకు రూపురేఖల్ని, వివిధ లక్షణాలను నిర్ధేశించే రసాయనిక సంకేతం ఈ న్యూక్లియస్‌లోనే ఉంటుంది. ఉదాహరణకు ఓ మనిషి తాలూకు చర్మం, కండరాలు, మెదడు లాంటి శరీర భాగాలన్నిటిలో అసంఖ్యాక కణాలున్నాయి. ఈ కణాలు తాలూకు నియంత్రణ కేంద్రమైన న్యూక్లియస్‌లో వివిధ రసాయనాలను ఉత్పత్తి కార్ఖానాలుగా "సైటోప్లాజమ్"ను శాస్త్రజ్ఞులు అభివర్ణించారు. ఇందులో ఏది, ఎప్పుడు ఎందుకు ఎలా జరగాలన్న ఆదేశాలు సమస్తం న్యూక్లియస్ నుండి వెలువడుతాయి. జీవకణాలు, వాటి నియంత్రణ కేంద్రమైన న్యూక్లియస్‌లోను పరిశీలిస్తే అందు మనిషిని జీవింపచేసే శక్తి జీవి ఆవిర్భావానికి అవసరమైన అనంతశక్తి లేదా జీవరహస్యం భద్రపరచబడినదని తేటతెల్లమగుచున్నది. **"ఆత్మయే జీవింప చేయుచున్నది. శరీరం (కణాలు) కేవలము నిష్ప్రయోజనము, యెహాను 6:63** దేవుని నుండి పంచబడిన ఆత్మను కలిగిన మనిషి శరీరమంతయు అదే ఆత్మతతో నియంత్రించబడుచున్నదన్న సంగతి శాస్త్రవేత్తలు ఇప్పటికైనా తెలిసికొనుట అవశ్యము. దీని సాధనకు ప్రపంచ శాస్త్రవేత్తలు అహోరాత్రులు కృషి చేస్తూ భవిష్యత్‌లో నాటికి తమ ప్రయోగాలకు తుది రూపమివ్వగలమని ప్రతిజ్ఞ చేశారు.

**మరణానికి మూలం శరీరంలోనే**

కణంలో వున్న "మైటోకాండ్రియా" అనే భాగంలో "సైటోక్రోమ్-సి" అనే మూలకం ఉంటుంది. ఇది కణంలో జరిగే ప్రతీ చర్యకు కరెంట్ మాదిరిగా శక్తిని విడుదల చేస్తుంది. అయితే ఈ "సైటోక్రోమ్-సి" నుండి శక్తిని విడుదల చేయడానికి బదులు జీవకణం పని చేయకుండా నశించి పోవడానికి సంకేతాలను అందించి జీవకణాన్ని చంపుతున్నట్లు జన్యు పరిశోధనలో తెలిసింది. ఇది Human Genome Project కే గొడ్డలి పెట్టు. జీవకణాల పరిరోణలో కీలక పాత్ర వహిస్తుందనుకుంటున్న "సైటోక్రోమ్-సి" అన్నది అదే జీవకణాలని నశించపోవడానికి కూడా దోహదం చేయడం తమ పరిశోధనలో తేలడం తమను ఆశ్చర్యపరుస్తుందని అమెరికాలోని "బ్రిస్టన్" విశ్వవిద్యాలయానికి చెందిన "జార్జ్ మెక్‌లెండన్" తెలిపారు. తాము జరిపిన పరిశీలనలో "సైటోక్రోమ్-సి"

అనే ఈ మూలకం కణాలను ఒక పద్ధతిలో నశింపజేస్తుందని ఆయన అన్నారు. జీవకణంలను పరిరక్షించడంతోపాటు అవి నవించిపోవడానికి ఒకే మూలకం దోహదం చేయడం తమను ఆశ్చర్యాన్ని గురి చేసిందని ఆయన అన్నారు. "సైటోక్రోమ్-సి" ప్రొఫెసర్ డేవిడ్ కోలింగ్ 80 సం॥ల క్రిందటే కనిపెట్టారని, 2 సం॥ల క్రిందట ఇది జీవకణాలను నశింపజేస్తుందని తెలుసుకున్నారని, అయితే ఆ తర్వాత వారంరోజుల క్రిందటే ఈ మూలకం కొన్ని రకాల సంకేతాలను అందించడం వలననే జీవకణాలు నశించిపోతాయనే విషయం తెలిసిందని (George Mcleden) చెప్పారు. ఇదంతా ఎందుకు జరుగుతుందో, దీనిని ఎలా నిరోధించాలో శాస్త్రవేత్తలు ఆలోచనలో పడ్డారు.

**<u>సామెతలు 21:30</u> సృష్టికర్తను ప్రక్కనపెట్టి ఆయనకు విరోధంగా చేయతలపెట్టిన ఏ పని (పరిశోధనా) వర్ధిల్లదు.**

**సైటోక్రోమ్-సి అనగా రోగానికి మూలం అని అర్థం చేసుకోవచ్చు.**

**<u>కీర్తన 78:50</u> తన కోపమునకు ఆయన త్రోవ చదునుచేసెను. మరణము నుండి వారి ప్రాణమును తప్పింపక వారి జీవమును తెగులునకు అప్పగించెను.**

**<u>ఆది 3 : 19</u> నీవు నేలకు చేరువరకు నీ ముఖపు చెమటకార్చి ఆహారము తిందువు. ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి. నీవు మన్నేగనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను.**

సైటోక్రోమ్-సి అనేది ఒక సంకేతం. దేవుని మాటకు కట్టుబడి మానవళి మరణానికి ఇస్తున్న సంకేతం అని అర్థం చేసుకోవచ్చు.

**<u>ఆది 1:26, 27</u> దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను, ఆకాశపక్షులను, పశువులను సమస్త భూమిని, భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను. స్త్రీనిగాను, పరుషునిగాను వారిని సృజించెను.**

**హెబ్రీ 11:3 ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవియు,** అందునుబట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నాము. మొదటి మానవ ఆకార నిర్మాణంలోని DNA ఆత్మయు జీవమునై శాశ్వతమైన జీవితంగా కనబడుతుంది.

**మట్టి శరీరంలో DNA**

ప్రకృతిని పరిశీలిస్తే అది దేవుని మాట వలన కలిగినదని అది జన్మించి ఎన్నో వందలకోట్ల సంవత్సరాలు అయినదని శాస్త్రం తెలియజేస్తుంది. ప్రకృతిలోని పదార్థమంతా మాటవలన జన్మించింది. మాటకున్న ఆత్మ, జీవము (యెహాను 6:63) ప్రకృతిలో కనబడుతూ నిత్య శక్తితో దీర్ఘాయువు కలిగి పరిభ్రమిస్తున్నట్టుగ అర్థం చేసుకోవాలి. దేవుడు మొదటి మానవుని ఆకారం కోసం వాడిన పదార్థం నేలమట్టి నుండి వచ్చినదే. దీనిని బట్టి కోట్ల సంవత్సరాలు నుండి జీవిస్తున్న, పరిభ్రమిస్తున్న భూమిలోని మట్టి నుండి మానవుడిని చేస్తే, ఆ మట్టిలో నుండి పుట్టిన ఐచీూ శాశ్వతం, అనంతం కాదా ? ఆలోచించండి. అవును అని బైబిల్ చెపుతుంది. అంతటి శక్తి వంతమైన ఐచీూ క్షీణ దశకు క్రమక్రమంగా చేరుకుంది. దీనికి కారణం ఆది మానవుని దగ్గర నుండి నేటి వరకు దేవునిపై జరుగుతున్న తిరుగుబాటు అని బైబిల్ చెపుతుంది.

**మనిషిలో DNA క్షీణించటానికి కారణం**

**అవిధేయత :**

**ఆది 2 : 17 అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.**

**ఆది 3 : 11. అందుకాయన – నీవు దిగంబరివని నీకు తెలిపినవాడెవడు? నీవు తినకూడదని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివా ? అని అడిగెను.**

**(17వ) ఆయన ఆదాముతో – నీవు నీ భార్యమాటవిని – తినవద్దని నేను**

**నాకాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుకనీ నిమిత్తము నేల శపింపబడియున్నది. ప్రయాసముతోనే బ్రదుకు దినములన్నియు దానిపంట తిందువు.**

**<u>(19వ)</u> నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏలయనగా నేలనుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను.**

పై మాటలను గమనిస్తే అటు ప్రకృతి, ఇటు ప్రకృతి నుండి చేయబడిన మానవ శరీరం శాపగ్రస్తమై పోయాయి. శాశ్వతమైన స్థితి నుండి అశాశ్వతమైన స్థితిలోనికి దిగజారి పోయిందని చెప్పవచ్చు. మానవుడు తిరుగుబాటు స్వభావమే ఈ పతనానికి కారణం అని చెప్పవచ్చు.

**<u>ఆది 6 : 3-6</u> అప్పుడు యెహోవా - నా ఆత్మనరులతో ఎల్లప్పుడును వాదించదు; వారు తమ అక్రమ విషయములో నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూట ఇరువది యేడ్లగుననెను........ నరుల చెడతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క ఏతలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనయిఉ యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. వారి ఆయుష్షు నూట ఇరువై సంవత్సరాలు అగుననెను.**

జల ప్రళయానికి ముందు మానవులు దాదాపు 1000 సం॥లు జీవించే ఙచీూా ను కలిగియున్నారు. జల ప్రళయం ద్వారా మానవుని ఆయుష్షు 120 సం॥కు పడిపోయింది. Human Genome Project ద్వారా మానవుని ఆయుష్షు 1200 సం॥లకు పెంచవచ్చని చెపుతున్న శాస్త్రవేత్త హ్యారీస్ అభిప్రాయపడటంలో ఆశ్చర్యం, క్రొత్త వింత ఏమిలేదు. అంత ఆయుష్షు దేవుడు మానవుడికి ఎప్పుడో ఇచ్చాడు. మానవుడు అజ్ఞానంలో ఆ ఆయుష్షును 120 సం॥కు దిగజారిపోయాడు. కారణం బ్రతుకు నిచ్చిన దేవునికి శత్రువుగా మారటమే. కుదించిన కాలంలో కూడా మానవుడు దుర్మార్గపు పనులతో దేవుడ్ని ఆయాసపెట్టాడు. ప్రారంభంలోనే

దేవుడితో రాజీపడియుంటే ఈ రోజు ఎబఝఅ +వఅశీఎవ్రాతీశీయవష్ తో పని ఉండేది కాదు.మానవాళికి ఆయుప్రమాణాన్ని తగ్గించిన దేవుడికి విరోధంగా ఆయుష్షుని పెంచడం హ్యారీస్ కాదుకదా ఎన్ని వందలమంది పరిశోధనలు చేసిన అది వెర్రితనమే అని బైబిల్ చెపుతుంది.

**<u>ప్రసంగి 8:16,17</u> జ్ఞానాభ్యాసము చేయుటకును దివారాత్రులు కన్నులు నిద్రకానకుండ మనుష్యులు జరిగించు వ్యాపారములను చూచుటకును నా మనస్సు నేను నిలుపగా దేవుడు జరిగించునదంతయు నేను కనుగొంటిని, మరియు సూర్యుని క్రింద జరుగు క్రియలు మనుష్యులు కనుగొనలేరనియు, కనుగొనవలెనని మనుష్యులు ఎంత ప్రయత్నించినను వారు కనుగొనుటలేదనియు, దాని తెలిసికొన వలెనని జ్ఞానులు పూనుకొనినను వారైన కనుగొన జాలరనియు నేను తెలిసికొంటిని.**

**<u>సామెతలు 21:30</u> యెహోవాకు విరోధమైన జ్ఞానమైనను వివేచనయైనను ఆలోచనయైనను నిలువదు.**

**<u>కీర్తన 31:15</u> మనుష్యుని కాలగతులు దేవుని స్వాధీనంలో ఉన్నాయి. (శాస్త్రవేత్తల పరిశోధనలో లేదు)**

క్రీస్తు మీద దెయ్యం వేస్తున్న అభాండం

# డావిన్సీ కోడ్

క్రైస్తవుల విశ్వాసమును నిర్వీర్యం చేయడానికి అపవాది చేస్తున్న కుట్ర

ఈ నాడు తాము పబ్లిసిటి అవ్వడానాకి ప్రతివాడు సృష్టికర్తను విమర్శించడానికి అలవాటు పడ్డాడు. ప్రపంచ వ్యాప్తంగా పేరు, ప్రఖ్యాతులు రావాలంటే ఏదో ఒక విమర్శ చేయాలి.ప్రపంచం దృష్టిలో హీరోగా మిగిలిపోవాలి.ఇదీ నేటి విధానము.

**కారల్ మార్క్స్:-**

ఈ మార్గంలోనే జర్మనీలో ఒక క్రైస్తవ కుటుంబంలో పుట్టిన కారల్ మార్క్స్ అపోస్తలులు కార్యములలో 4వ అధ్యాయములోవ్రాయబడియున్న ఒకజీవన విధానమును కాపీకొట్టి ధాస్ కేపిటల్ అనే గ్రంథమును వ్రాశాడు.ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించాడు. ఆ గ్రంథమును మాదిరిగా చేసుకొని రష్యాలో కమ్యూనిజం డెవలప్ చేసుకున్నారు.

**చార్లెస్ డార్విన్:-**

డార్విన్ అనే ఒక శాస్త్రవేత్త పేరు ప్రఖ్యాతుల కోసం మానవుడు కోతులనుండి వచ్చాడని ఒక జీవపరిణామ సిద్ధాంతమును రూపొందించాడు. దీని ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అతని పబ్లిసిటీ రేట్ బాగా పెరిగిపోయింది.తాను మరణించే సమయంలో తాను వ్రాసిన సిద్ధాంతం తప్పుఅని మానవుడు దేవుని పోలిక అని ఒప్పుకొని మరణించాడు.

**అహ్మద్ దీదాద్:-**

ఆఫ్రికా దేశానికి చెందిన ఈ ఇస్లామ్ మత బోధకుడు ఇస్లామిక్ ప్రాపగేషన్ సెంటర్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు చెందినవాడు. క్రైస్తవ మతానికి, ఇతనికి సంభందం లేదు. అయినా క్రైస్తవులను రెచ్చగొట్టేవిధంగా క్రీస్తు దేవత్వాన్ని

కించపరిచే విధంగా స్టేట్‌మెంట్స్ ఇచ్చాడు. క్రీస్తు దేవుడు కాదని, క్రీస్తు సిలువ వేయబడలేదని తప్పుడు ప్రచారం చేసి ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించాడు. షఫీ అనే ఇతని శిష్యుడు కూడా క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా క్రీస్తు దైవత్వాన్ని అవమాన పరుస్తూ, క్రీస్తుతాను దేవుడనని చెప్పలేదని, సిలువ వేయబడలేదని క్రైస్తవ బోధకులను సవాలుచేస్తూ పేరు ప్రఖ్యాతులు సంపాదించాడు.(ఇతని రెచ్చగొట్టే ప్రసంగాలను్ శీబ ఎబఎవ లో చూడవచ్చు)

క్రైస్తవులు తాము నమ్మిన క్రీస్తుని ఇష్టపడి ఆరాధించుకుంటుంటే వీళ్లకి ఎందుకు విశ్వాసాన్ని భంగం చేయాలనే ఆరాటం.వారి విశ్వాసమును క్రైస్తవులు ఏనాడూ భంగం చేయడానికి ప్రయత్నం చేయలేదు, భవిష్యత్‌లో కూడా చేయరు. అంత అవసరం కూడా లేదు. అలా చేయమని బైబిల్ నేర్పలేదు. ఎదుటివారిని ప్రేమించమని చెప్పిన క్రీస్తు అంటే వీళ్లకి ఎందుకింత కక్ష???

ఈవిధంగా బైబిల్ ని విమర్శిండం తప్పుడు మార్గంలో పైకిరావాలి అనుకునే తప్పుడు వేషగాళ్లకి క్రీస్తు ఒక వేదిక అయిపోయాడు. ఈ కోవలోనికి వచ్చిన వాడే లియోనార్డ్ డావిన్సీ.ప్రపంచ వ్యాప్తంగా పేరును సంపాదించిన మోనోలిసా చిత్రం ఇతడు చిత్రించినదే. దానివలన ఇతనికి ప్రపంచంలోనే మంచి చిత్రకారుడిగా పేరు వచ్చింది.డబ్బుకూడా సంపాదించిపెట్టింది. అవి చాలవు అన్నట్టు ఇంకా పైకి ఎదగాలి అన్నట్టు ఇతనిలో ఒక దుర్బుద్ధి పుట్టింది. అదే నీతి మంతుడయిన ప్రభువైన యేసు క్రీస్తుని వేదికగా చేసుకొని తాను నీతిమంతుడిగా పేరు పొందాలని అనుకోవడం. నిజానికి ఇతనికి బైబిల్ గురించి ఏమీ తెలియదు. క్రీస్తుని గురించి అసలు తెలియదు. ఎందుకంటే ఇతడు క్రీస్తు జీవించిన కాలంలో జీవించలేదు, క్రీస్తుకి సమకాలీకుడు కాదు. కనీసం క్రీస్తు శిష్యులలో ఎవరికీ సమకాలీకుడు కాదు.ఇతని తల్లి ఒక వేశ్య.ఇతనికి తన తండ్రి ఎవరోకూడా తెలియదు. చిన్నతనం నుండి అనాథగా ఎదిగిన ఇతను ఒక మానసిక రోగి. ఇతను క్రీస్తు వ్యతిరేకులను ఆదర్శంగా తీసుకొని మగ్దలేనే మరియకు,యేసుక్రీస్తు కి మధ్యఉన్న ఆత్మీయ బంధమును అక్రమ బంధముగా

తాను వ్రాసిన డావిన్సీకోడ్ అనే పుస్తకంలో వ్రాశాడు. ఇది నిజమా? కాదా? అనే కనీస జ్ఞానం కూడా లేని కొందరు వ్యాపారవేత్తలు ఈ పుస్తకాన్ని సినిమాగా తీసి డబ్బుని బాగా సంపాదించారు.ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరుగుతాయి. ఏనుగు కనీసం లెక్కకూడా చేయదు. క్రీస్తుని గురించి ఎవడు ఎలా మొరిగినా క్రైస్తవులకు నష్ట ఏమీలేదు. క్రైస్తవులలో ఉన్న విశ్వాసం బలహీనమయినది కానే కాదు.

క్రీస్తు మీద కొంతమంది స్వార్థపరులు వేస్తున్న అభాండం.క్రైస్తవులను నిర్వీర్యం చేయాలని వారు చేస్తున్న కుట్రను ఆలోచించి సర్వ సత్యమును తెలుసుకోవాలని మా మనవి.బైబిల్ మానవుని ఆలోచన ప్రకారం వ్రాయలేదు. పరిశుద్ధాత్మ ప్రేరణ వలన వ్రాయబడినది. యేసుతో మూడున్నర సంవత్సరములు జీవించి,ఆయన ఎక్కడకు వెళితే అక్కడకు వెళ్లి, ఆయన ఏమి తింటే అదే తిని, ఆయన చేసిన అద్భుత కార్యాలను దగ్గరుండి చూచి, ఆయన జీవితాన్ని దగ్గరుండి పరిశీలించిన వారి సాక్ష్యాలు నిజమని నమ్మాలా?లేక ఆయనతో సంభందం లేని, ఆయనను గురించి తెలియని, ఆయనకు సమకాలీకుడు కాని ఎవడో ,ఏదో చెపితే నమ్మాలా?విజ్ఞులయిన వారు ఆలోచించండి.

బైబిల్ లో దేవుని సంకల్పమును తారుమారు చేయాలని చూస్తున్న దెయ్యం తంత్రములు అనేకం కనిపిస్తాయి.రక్షణను ఇవ్వడానికి వచ్చిన యేసు క్రీస్తుని సిలువ మరణం పొందకుండా నిలువరించాలని అపవాది ఎన్నోప్రయత్నాలు చేశాడు. సృష్టికర్తను కూడా మభ్యపెట్టాలని దెయ్యం చేసిన ప్రయత్నం పరిశుద్ధ గ్రంధములో రికార్డు చేయబడియున్నది.

**<u>మత్తయి. 4:19.</u> నీవు సాగిలపడి నాకు నమస్కారం చేసిన ఎడల వీటన్నింటిని నీకిచ్చెదనని ఆయనతోచెప్పగా యేసు వానితో సాతానా పొమ్ము ప్రభువైన నీ దేవునికే మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను.**

యేసుక్రీస్తు దెయ్యము నకు లోబడలేదు. ఎదిరించాడు. దెయ్యం ఎలాగయినా యేసు రాజ్యమును నాశనం చేయాలని కుట్ర పూనాడు. ప్రతి సమయంలోను తన దైన దోరణితో అబద్ద వాతావరణం సృష్టిస్తూనే ఉన్నాడు. యేసు క్రీస్తు

సిలువ వేయబడి, మరణమును జయించి , పునరు:తానుడు అవుతాడని లేఖనాలు తెలియజేస్తుండగా లేఖనాలను తప్పుత్రోవ పట్టించి , రక్షణను ప్రజలకు దూరం చేయాలని అపవాది ఎలా కుట్ర పన్నాడో గమనించండి

**<u>మత్తయి. 28:12.</u> కాబట్టి వారు పెద్దలతో కూడి వచ్చి ఆలోచన చేసి ఆ సైనికులకు చాలా ద్రవ్యమిచ్చిమేము నిద్రపోవుచుండగా అతని శిష్యులు రాత్రివేళ వచ్చి అతనిని ఎత్తుకొని పోయిరని మీరు చెప్పుడి.**

పై వచనమును గమనించినట్లయితే క్రీస్తు త్యాగమును నిరర్థకం చేయు పునాది యేసుక్రీస్తు మరణించి సమాధిలో ఉన్నపుడే పడినదని గమనించాలి. ఆ నాటినుండి ఈనాటి వరకు అపవాది ఆరోపణ క్రీస్తు సిలువ మరణము పైనే ఉన్నదని గ్రహించాలి. కారణం ఏమిటంటే సిలువ మరణం అపవాదిని ఓడించినది, మరణపు ముల్లును విరిచినది, సిలువ మరణము పాపమునుండి సర్వ మానవులను రక్షిస్తున్నది. కాబట్టి ఏ సిలువ మరణం సర్వమానవులను నరకము నుండి రక్షిస్తున్నదో ఆ సిలువ మరణం పైన అనుమానం కలిగించుట ద్వారా ప్రజలను రక్షణ పొందకుండా చేయడం అపవాది యొక్క తంత్రం. ఇదే తంత్రమును ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రయోగిస్తూఉన్నాడు అపవాది. యేసు క్రీస్తు సర్వాధికారమును భరించలేని అపవాది శాస్త్రులు, పరిసయ్యులతో ఆయన కార్యములను నిర్వీర్యం చేయునట్టు అపవాది వారిని ప్రేరేపించాడు. గమనించండి.

**<u>మత్తయి. 12:24.</u> పరిసయ్యులు ఆమాట విని ఈయన దయ్యములకు అధిపతి వలన బయల్జెబూలువలననే దెయ్యములను వెళ్లగొట్టుచున్నాడు గానీ మరియొకని వలన కాదు అనిరి.**

ఆనాటి నుండి ఈ నాటి వరకు బైబిల్ మీద బురద జల్లేవారు, క్రీస్తుని నిందించేవారు వేల మంది వచ్చి ఎవరికిష్టం వచ్చినట్టు వారు స్టేట్ మెంట్లు ఇచ్చారు గానీ క్రైస్తవులలో విశ్వాసమును మార్చలేకపోయారు. ఎందుకంటే క్రైస్తవులు సర్వ సత్యముమ తెలుసుకున్నవారు, వెంబడిస్తున్నవారు.

ప్రేమను కలిగియుండమని యేసు క్రీస్తు బోధించాడు. ఎదుట ఉన్న వారిని, అల్పులను అక్కున చేర్చుకొని ఆదరించమన్నాడు. ఎవరికీ హాని చేయవద్దని నేర్పాడు. ఒక చెంప మీద కొడితే మరొక చెంప చూపించమన్నాడు. హింసను

వీడి ప్రేమను అలవరుచుకోమన్నాడు. ఆకలితో ఉన్న వారికి ఆహారం పెట్టమని చెప్పాడు. శత్రువులను కూడా క్షమించమని బోధించాడు.సహోదరుల కోసం అవసరం అయితే ప్రాణం త్యాగం చేయమని నేర్పించాడే గానీ ఇతరులను అవమానించమని నేర్పించలేదు.అటువంటి కరుణామూర్తిని గురించి ఇంత భయంకరముగా వ్రాయడానికి చేతులెలా వస్తున్నాయి. పబ్లిసిటీ పెంచుకొని, డబ్బు సంపాదించుకోవడానికి ప్రేమా స్వరూపియైన యేసు క్రీస్తే దొరికాడా???

క్రైస్తవులుగా సమర్ధించుకోవడానికి ఈ వ్యాసం వ్రాయడంలేదు. యేసుక్రీస్తు ఎంత మహనీయుడో,ఎంత పరిశుద్దుడొ,ఆయనలో ఏ పాపం లేదని నిరూపించడానికే ఈ వ్యాసం వ్రాయవలసి వచ్చినది. లేఖనాలు ఏమి బోధిస్తున్నాయోపరీక్షించి నిజమును, సత్యమును తెలుసుకోగలరు.

## క్రీస్తుని గూర్చి అపోస్తలుల సాక్ష్యములు.

అపోస్తలులు యేసుక్రీస్తుతో మూడున్నర సంవత్సరములు సహజీవనం చేసిన వారు.దగ్గరుండి ఆయన జీవితమును చదివిన వారు. వారు చెపుతున్న సాక్ష్యములు ఖచ్చితంగా నిజాలే. వాటిని పరిశీలించుదాము.

**యోహాను సాక్ష్యం:**

**యోహాను. 1:1. జీవ వాక్యమును గూర్చి ఆదినుండి ఏదియుండెనో,మేమేది వింటిమో, కన్నులారా ఏది చూచితిమో,ఏది నిదానించి కనుగొంటిమో, మాచేతులు దేని తాకి చూచెనో అది మీకు తెలియజేయుచున్నాము.**

**సైనికుడి సాక్ష్యం:**

**యోహాను 19:34,35. సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును, నీళ్లును కారెను.**

ఇది చూచినవాడు సాక్ష్యమిచ్చుచున్నాడు. అతని సాక్ష్యము సత్యమే.

**పేతురు,యోహాను సాక్ష్యములు**

**అపో.కా. 4:20. మేము కన్నవాటిని,విన్నవాటిని చెప్పక యుండలేము.**

**1పేతురు. 2:22ఆయనఏపాపము చేయలేదు, ఆయనలో ఏ కపటమునులేదు.**

**పిలాతు సాక్ష్యము**

**యోహాను. 18:38................అతనియందు యే దోషమును నాకు**

**కనపడలేదు**

**<u>యోహాను.19:4.</u> పిలాతు.............ఇదిగో ఈయన యందు ఏ దోషమును నాకు కనపడలేదు.**

**<u>6వ.</u> ప్రధాన యాజకులును, బంట్రోతులును ఆయనను(యేసుని) చూచి సిలువ వేయుము, సిలువ వేయుము అని కేకలు వేయగా పిలాతు ఆయనయందు ఏ దోషమును నాకు కనపడలేదు గనుక మీరే తీసుకొనిపోయి సిలువ వేయుడని వారితో చెప్పెను**

**<u>బాప్తీస్మమిచ్చు యోహాను ఇచ్చిన సాక్ష్యం.</u>**

**<u>యోహాను.1:27.</u> నేను నీళ్లతో బాప్తీస్మమిచ్చుచున్నాను గానీ, నావెనుక వచ్చువాడు (యేసుక్రీస్తు) మీ మద ఉన్నాడు, ఆయన చెప్పులవారు విప్పుటకైనను నేను యోగ్యుడను కాను.**

**<u>యోహాను 1:34.</u>ఈయనే (యేసుక్రీస్తు)దేవుని కుమారుడని తెలుసుకొని సాక్ష్యమిచ్చితిని.**

**<u>సమరయ ప్రజల సాక్ష్యం.</u>**

**<u>యోహాను.4:41.</u> ఆయన మాటలు వినినందున ఇంకను అనేకులు నమ్మి ఆస్త్రీని(సమరయ స్త్రీని)చూచి ఇకమీదట నీవు చెప్పిన మాటను బట్టి కాకా మామట్టుకు మేము విని ఈయన నిజముగా లోక రక్షకుడని తెలుసుకొని నమ్ముచున్నామనిరి.**

**<u>.హెబ్రీయులకు వ్రాసిన పత్రిక గ్రంథకర్త సాక్ష్యం.</u>**

**<u>హెబ్రీ.4:15.</u>ఆయన పాపములేనివాడుగా ఉండెను.**

క్రీస్తు మీద దెయ్యం వేస్తున్న అభాండం.క్రైస్తవులను నిర్వీర్యం చేయాలని అపవాది చేస్తున్న కుట్ర

**<u>యేసు పరిశుద్ధుడు అని దెయ్యముల సాక్ష్యము</u>**

**<u>మార్కు.1:24.</u> నజరేయుడవగు యేసూ....మాతో నీకేమి మమ్మును నశింపజేయుటకు వచ్చితివా? నీవెవరవో నాకు తెలియును.........నీవు**

**దేవుని పరిశుద్ధుడవు అని కేకలు వేసెను.(లూకా 4:33,34)**

**<u>మత్తయి.8:29.</u> ఇదిగో దేవుని కుమారుడా........నీతో మాకేమి ....**

**<u>క్రీస్తును గూర్చి డావిన్సీ అభియోగాలు.</u>**

నేడు ప్రపంచ జనాభాలో అత్యధిక శాతం క్రైస్తవులే అని సర్వేలు చెపుతున్నాయి.యేసు క్రీస్తు శక పురుషుడుగా ప్రపంచం చేత గుర్తించ బడ్డాడు.ఆయన భూమిమీదకు వచ్చి 2014 సం.లు గడిచినా యేసు క్రీస్తుకి నిందలు తప్పడంలేదు.బ్రతుకును సరిచేసుకొనండని ప్రపంచానికి మంచిని బోధించిన క్రీస్తును నీవే మంచి వాడవు కాదని త్రిప్పికొడుతున్నారు.ఇటువంటి వారిలో లియోనార్డ్ డావిన్సీ ఒకడు.ఇతను 1452 పుట్టాడు.1519 లో పక్షవాతంతో చనిపోయాడు.ఇతను చిత్రకారుడు. ఇతను గీసిన చిత్రాలలో మోనోలిసా,మడోన్నా ఆఫ్ ది రాక్స్, ది లాస్ట్ సప్పర్ అనేవి అతనికి మంచి పేరు తెచ్చి పెట్టాయి.

ది లాస్ట్ సప్పర్ అనే బొమ్మలో యేసుక్రీస్తు పస్కాను ఆచరించునపుడు శిష్యులతో పాటు మగ్ధలేనే మరియ బొమ్మను కూడా గీశాడు. ఈ నాడు ఈ బొమ్మ వివాదాస్పదం అయింది. లోక రక్షకుడైన యేసుక్రీస్తుని తప్పుడు మార్గంలో గీసిన బొమ్మ ద్వారా అబాసుపాలు చేయాలని చూశాడు డావిన్సీ.

## <u>డావిన్సీ చరిత్ర</u>

1952లో ఇటలీలోని అంకియానాలో ఏప్రిల్ 15 తేదీన డావిన్సీ పుట్టాడు. తల్లిపేరు కేథరీనా.ఒక వ్యభిచారి. డావిన్సీ కడుపులో పడే వరకు సెర్పియారో అనే అతనితో ప్రేమవ్యవహారాలు జరిపినది.తర్వాత అతనిని వదిలివేసినది.తర్వాత మరొక వ్యక్తితో ప్రేయాయణం సాగించసాగింది. డావిన్సీ పుట్టిన తర్వాత తల్లిమీద పగ పట్టి స్త్రీలను అసహ్యించుకో సాగాడు. జకోపోసల్లారెల్లి అనే మగ మోడల్ తో లైంగిక సంభంధం పెట్టుకున్నాడు డావిన్సీ.అందువలన తాను వెళుతున్న చర్చి డావీన్సీని బహిష్కరించినది. మానసికంగా కృంగిపోయి చివరకు పక్షవాతంతో 1519లో చనిపోయిడు డావిన్సీ. దీనిని బట్టి డావిన్సీ ఎంత నికృష్ట జీవితం జీవించాడో తెలుస్తుంది. ఇటువంటి వాడు గీసిన బొమ్మలలో నిజమెంత ఉంటుందో ఆలోచించండి.డావిన్సీ బొమ్మలు దెయ్యాలు వేదాలు

వల్లిస్తున్నట్టు,నేరస్తుడు ధర్మాన్ని గురించి మాట్లాడుతున్నట్లు లేదా???

కేవలం చర్చి తనను గెంటివేసిందనే కారణంతోనే చర్చిపై పగపట్టి, చర్చివారు నమ్ముకున్న క్రీస్తుని అబాసుపాలుచేసి వారి విశ్వాసజీవితమును నాశనం చేయాలనే అక్కసుతో గీసిన బొమ్మే ది లాస్ట్ సప్పర్ లోని మగ్ధలేనే మరియ బొమ్మ.

డాన్ బ్రౌన్ అనే రచయిత డావిన్సీ చనిపోయిన 500 సం.ల తర్వాత పుట్టిన వాడు.గ్రేట్ బ్రిటన్ లో ఇతడు జన్మించాడు. ఆనాటి సమాజానికి శత్రువుగా బ్రతికాడు. ఇతని జీవితం కూడా డావిన్సీ జీవితం లాంటిదే. అందుకే డావిన్సీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకున్నాడేమో గానీ డావిన్సీ గీసిన బొమ్మకు పుస్తక రూపం కల్పించాడు.

**డావిన్సీకోడ్‌లో రచయిత డాన్‌బ్రౌన్ చేసిన అభియోగాలు.**

1.క్రీస్తుకు అనుకూలంగా ఉన్న సువార్తలన్నింటిని దాదాపు 80 సువార్తలను పరిశీలించి అవసరమైన వాటిని ఏరి క్రొత్తనిబంధనగా ఏర్పాటు చేశారని క్రీస్తుకు భిన్నంగా ఉన్న వాటిని కాన్‌స్టంటైన్ అణగద్రొక్కాడని రచయిత అయిన డాన్ బ్రౌన్ యొక్క అభియోగం.

2.ఫిలిప్పు వ్రాసిన సువార్తలలో పేతురు వ్రాసిన సువార్తలో మేరీ వ్రాసిన సువార్తలో క్రీస్తు మగ్దలేనే మరియను తన తో పాటు స్వర్గమునకుతీసుకుని వెళ్లుటకు ఆమెను మగవానిగా మార్చెదనని చెప్పాడని డాన్ బ్రౌన్ యొక్క అభియోగం.అందుకే గలతీ 3:28లో పురుషుడని,స్త్రీ అని బేధము లేదని వ్రాయించాడని ఇతని అభియోగం.

3.డావిన్సీకోడ్‌లో అతి ముఖ్యమైన అభియోగం ఏమిటంటే యేసు రహస్యంగా మగ్ధలేనే మరియను వివాహం చేసుకున్నాడని వారిద్దరికీ సంతానం కలిగినదని,ఈ రహస్యాన్ని కేథలిక్ సంస్థ ద్వారా మరుగు పరిచారని ఈ సంస్థకు ఐజక్ న్యూటన్,లియోనార్డ్ డావిన్సీ,విక్టర్ హ్యూగో వంటి ఎందరో ప్రముఖులు సభ్యులుగా ఉన్నారని అభియోగము.

పైన వివరించిన అభియోగాలు ఎంత సత్య దూరములో గమనించండి.

**మత్తయి.12:48-50. నాతల్లి ఎవరు? నా సహోదరులు ఎవరు? అని రక్త సంభందాలను వ్యతిరేకించాడు క్రీస్తు**

వివాహాన్ని నిషేదించవద్దు అని 1.తిమోతి4:1-3 వరకు చదివితే అర్థం అవుతుంది.

ప్రతి వానికి స్వంత భార్య ఉండవలెను.ఇరువురు ఒకరి ధర్మములు ఒకరు నడుపవలెను. 1.కొరింథి 7:2,3.

మనస్సు నిలుపలేని ఎడల పెండ్లి చేసుకొన వచ్చును. (1 కొరింథి.7:8,9 1కొరింథి.9:4,5)

**హెబ్రీ 13:4 లో వివాహము అన్నివిషయములలో ఘనమైనది, పానుపు నిష్కల్మషమైనది**

పైన తెలుపబడిన వాక్యములను బట్టి ఒక వేళ తనకు పెళ్లి కావాలనుకుంటే యేసుకు బహిరంగంగానే వివాహం చేసుకునే హక్కు లేదంటారా? దొంగ తనంగా వివాహం చేసుకోని ,రహస్యంగా పిల్లలను కనవలసిన ఖర్మ ఆయనకు లేదు. పెళ్లిళ్లు చేసుకొని,పిల్లలను కనాలని దాంపత్యజీవితం జీవించాలని ఆయనే సువార్తల ద్వారా చెప్పాడు.ఈ హక్కుని ఆయన ఎందుకు ఉపయోగించుకోలేదో ఈ మూర్ఖులకు వంద జన్మలెత్తినా అర్థం కాదు.యేసు క్రీస్తు తనకుఇవ్వబడిన 33 సం.ల జీవితంలో 12 సం.ల నుండి తండ్రి పనిలో ఉన్నాడు.

**లూకా.2:49. మీరేల నన్ను వెదుకు తున్నారు? నేను నా తండ్రి పనులమీద ఉండవలెనని మీరెరుగరా?**

**యోహాను17:4.చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా భూమిమీద నెరవేర్చి నీయొద్దకు వచ్చుచున్నాను.**

తనకున్న తక్కువ కాలంలో పరమ తండ్రి తనకు అప్పగించిన పనిని ముగించి తండ్రి యిష్టాన్ని నెరవేర్చుటకే అన్ని బంధాలకు దూరమయ్యాడు. అందుకే నా తల్లి ఎవరు?నా సహోదరులెవరు?అని చెప్పగలిగాడు.పేగు బంధాన్ని, రక్త బంధాన్ని తెంచుకున్న ఈయనకు వివాహబంధము

అవసరమంటారా???అక్రమ సంతానంగా పుట్టిన వీరికి పవిత్ర బంధము యొక్క విలువ ఎలా తెలుస్తుంది?మానవుని జీవితం వెనుక ఉన్న పవిత్ర సంకల్పం ఎరుగని ఈ మూర్ఖులకు అపవిత్రమైన జ్ఞానము తప్ప దైవిక జ్ఞానం గురించి తెలియదు.ఒక వేళ ఎవరైనా చెప్పినా ఈ అపవిత్ర మూర్ఖులు పిచ్చిపిచ్చి మాటలతో అందరికీ మౌఢ్యపు పిచ్చి ఎక్కిస్తారే గానీ వీరు మారరు.

## ఆయనలో ఏ పాపము లేదు.

**1పేతురు.2:22 ఆయనఏపాపము చేయలేదు,ఆయనలో కపటమునులేదు.**

**హెబ్రీ.4:15. ఆయన పాపములేనివాడుగా ఉండెను.**

**యెషయ. 53:9. నిశ్చయముగా అతడు అన్యాయమేమియు చేయలేదు,అతని నోట ఏ కపటమును లేదు.**

ఆయనలో ఏ పాపములేదని పాతనిబంధన లేఖనాలు, యేసుకి సమకాలీకులయినవారు,యేసుతో మూడున్నర సంవత్సరములు జీవించి,ఆయనతో ప్రతి స్థలములో సంచరించిన పేతురు,యోహాను వంటి అపోస్తులులుకు మాత్రమే గాక సమరయ స్త్రీ వంటి వేశ్యలకు, శిలువ వేసిన సైనికులకు , యేసులో తప్పులు వెదకి ఆయనలోక రక్షకుడు కాదని నిరూపించాలని చూచిన పరిసయ్యులకు యేసు క్రీస్తులో ఏ కపటము, ఏ పాపము లేదని అర్ధమయింది, అందుకే వారు యేసుక్రీస్తు పరిశుద్ధుడని సాక్ష్యమిస్తుంటే, అసలు యేసుని గూర్చి తెలియనివాడు,యేసుక్రీస్తు జీవించిన కాలంలో జీవించనివాడు, ఏ తండ్రి కి జన్మించాడో కూడా తెలియని లియోనార్డ్ డావిన్సీకి యేసు క్రీస్తు జీవితమును గురించి ఏమి తెలుసని నిందలు వేస్తున్నాడు. చిత్రకారుడు వేసిన ఈ బొమ్మ ది లాస్ట్ సప్పర్ అని పిలువ బడుతుంది. యేసుక్రీస్తు సిలువ మరణమునకు అప్పగించక ముందు అపోస్తులులకు ఆయన ఇస్తున్న విందు. రొట్టెను, ద్రాక్షరసమును వారికి పంచుతున్న సంధర్భము ఈ బొమ్మలో కనిపిస్తున్నది. దీనిలో యేసుక్రీస్తు ప్రక్కన కూర్చున్న శిష్యుడిని టార్గెట్ చూస్తూ లియోనార్డ్ డావిన్సీ యేసు ప్రక్కన కూర్చున్నది మగ్దలేనే మరియ అని, యేసుని వివాహం చేసుకున్నదని వివాదాస్పద వ్యాక్యలు చేశాడు. యేసు క్రీస్తు తనతో పరిచర్యకు స్త్రీలను ఆహ్వానించలేదు. ప్రక్కన కూర్చోపెట్టుకునే స్వతంత్రత మగ్దలేనే మరియకు

లేదు. ఒక వేళ మగ్దలేనే మరియ అయినా యేసు ప్రక్కన కూర్చునే హక్కులేదా?ఆయన దృష్టిలో స్త్రీలు, పురుషులు సమానులే అని గ్రహించాలి.ప్రక్కన కూర్చున్నంత మాత్రాన వివాహం అయిపోయినట్లేనా??? యేసు క్రీస్తు కి పరిచారము చేసిన వారిలో మగ్దలేనే మరియతో పాటు ఇంకా చాలా మంది ఉన్నారు. డావిన్సీకి మగ్దలేనే మరియ మాత్రమే కనిపించినదా???క్రీస్తు అంటే వీరికి ఎందుకింత కక్ష???గమనించండి.

**<u>లూకా. 8:2.</u>పన్నెండు మంది శిష్యులలో అపవిత్రాత్మలను, వ్యాదులును పోగొట్టబడిన కొందరు స్త్రీలునుఅనగా ఏడు దెయ్యములు వదలిపోయిన మగ్దలేనే అనబడిన మరియయు, హేరోదు యొక్కగృహ నిర్వాహకుడగు కూజా భార్యయగు యోహన్నయు, సూసన్నయు, ఆయనతో(యేసుతో) కూడా యుండిరి.తమకు కలిగిన ఆస్తితో వారికి ఉపచారము చేయుచు వచ్చిరి.**

నాలో పాపమున్నదని ఎవరు నిరూపించగలరు? అని ఆయన విసిరిన సవాలుకి డావిన్సీలాంటి బుద్ధిహీనులు సమాధానం చెప్పగలరా???

క్రైస్తవులు శాంతికాముకులు. ప్రపంచ ప్రజల మద్య శాంతి క్రైస్తవుల ఆశయం.ప్రార్ధనలు.దీనిని అలుసుగా తీసుకొని కొంతమంది మత ఛాంధసవాదులు అనవసరముగా క్రీస్తుని విమర్శిస్తుంటే క్రైస్తవుల విశ్వాసానికి భంగం కలుగుతుంటే,అవసరమయితే భారత దేశ చట్టాలు ఇచ్చిన లౌకిక హక్కులను కాపాడుకోవడానికి న్యాయస్థానములను ఆశ్రయించగలమని గమనించ గలరు.

భారత దేశము లౌకిక రాజ్యము. ఇక్కడ ఏ మతం వారయినా జీవించవచ్చు. ఏమతం మరొక మతమును విమర్శించు హక్కు భారత దేశ రాజ్యాంగం ఇవ్వలేదని, శాంతిని కోరుకుంటున్న భారతదేశంలో అనవసరముగా మరొక మతమును గురించి ,వారియొక్క విశ్వాసములకు వ్యతిరేఖముగా ప్రవర్తించు వారిని భారత దేశ చట్టములు ఉపేక్షించవని ఇటువంటి మత ఛాందస వాదులు తెలుసుకుంటే మంచిది..............................ఆమేన్...........

## క్రీస్తు సిలువ వేయబడలేదా?

క్రీస్తు వ్యతిరేకులకు బైబిల్ ఇస్తున్న సమాధానము.

లోకము పాపములో నాశనమునకు వేళుతున్నప్పుడు దేవుడు లోకమును ఎంతో ప్రేమించి తన అద్వితీయ కుమారుని ఈలోకానికి పంపించి, సర్వమానవుల పాప పరిహారార్థం సిలువలో మరణమునకు అప్పగించాడు. ఎందుకంటే పాప ప్రక్షాళనకు దేవుడు కొన్ని నియమనిబంధనలను పాత నిబంధనలో లేవీయ కాండములో వివరించాడు. క్రొత్త నిబంధనలో వాటన్నింటి నెరవేర్పు క్రీస్తులో నెరవేర్చాడు. లేఖనముల ప్రకారం క్రీస్తు మనపాపముల నిమిత్తము మృతిపొందెను,సమాధిచేయబడెను,లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. (1కొరింథి. 15:3,4)

క్రైస్తవులు యేసుక్రీస్తు మరణ,పునరు:త్థాన పునాదిని నమ్ముతున్నారు. వారి విశ్వాసమును బైబిల్ బలపరుస్తున్నది. మరి ఇతర మతాల వారికి క్రైస్తవ్యం గురించి బైబిల్ గురించి, క్రీస్తుని గురించి ఎందుకు ఇంత ఉబలాటమోగానీ, క్రీస్తు మీద బురద జల్లడం ప్రారంభించారు.

వారి మత గ్రంథలపై ఈ ఆసక్తి చూపిస్తే వారి మతము చాలా అభివృద్ధి చెందుతుంది కదా? క్రిష్టియానిటీతో సంభందం లేనివారు కూసే కారుకూతలు ఏమిటో తెలుసా? క్రీస్తు దేవుడిని అని ఎక్కడా చెప్పలేదు, క్రీస్తు సిలువ వేయబడలేదు..........ఇటువంటి రెచ్చగొట్టే వ్యాఖానాలతో మత ఛాందస వాదులు కోట్లమంది విశ్వాసానికి సంభందించిన బైబిల్ ని అవమానిస్తున్నారు. క్రీస్తు ని విమర్శించడం ఫ్యాషన్ అనుకుంటున్నారు. ఈ కోవలోనికి వచ్చిన వారే జర్మనీకి చెందిన లియోనార్డ్ డావిన్సీ, దక్షిణ ఆఫ్రికాకు చెందిన అహ్మద్ దీదాద్ ,ఇస్లామిక్ ప్రాపగేషన్ ఇంటర్ నేషనల్ కి చెందిన వ్యక్తి షఫీ. ఇతను వారి మతగ్రంథమును బోధించుకుంటే సంతోషమే. ఇతనికి సంభందం లేని బైబిల్ ని విమర్శిస్తూ , డిబేట్ పేరుతో పాస్టర్లను అవమానపరుస్తూ భారత దేశం

సెక్యులారిటీని విచ్ఛిన్నం చేస్తున్నాడు.

ఇటువంటి వారితో వాదించాల్సిన అవసరం ఏ పాష్టర్ కి లేదని బైబిల్ బోదిస్తుంది.ఎందుకంటే బైబిల్ సర్వ సత్య గ్రంథము, ఎవడో ఏదో కూశాడని సత్యగ్రంథమని ఋజువు చేయాల్సిన అవసరం బైబిల్ కి లేదు.

**1తిమోతి.6:20. ............నీకు అప్పగించిన దానిని కాపాడి,అపవిత్రమైన వట్టి మాటలకును,జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీతవాదములకును దూరముగా ఉండుము**

**21వ.ఆ విషయములో ప్రవీణులమని కొందరుఅనుకొని విశ్వాసవిషయములో తప్పిపోయిరి.**

**2 తిమోతి.2:16.అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవైయుండుము. అట్టివారు మరిఎక్కువగాభక్తిహీనులగుదురు.**

**2 తిమోతి.2:17-18.కొరుకుడు పుండు ప్రాకినట్టు వారి మాటలు ప్రాకును, వారి లో హుమెనై యును, ఫిలేతును ఉన్నారు. వారు పునరు:త్థానము గతించెనని చెప్పుచూ సత్య విషయము తప్పిపోయి కొందరి విశ్వాసమును చెరుపుచున్నారు.**

పై వచనాలను గమనిస్తే యేసుక్రీస్తు ఉచితముగా ఇచ్చు రక్షణను లోకానికి దూరం చేయాలని అపవాది క్రీ.శ.64 వ సం.లోనే ప్రయత్నించినట్టు అర్థం అవుతుంది. అపవాది తనకోసం ఏర్పాటు చేసుకున్న దొంగ బోధకులు ఏ మతం నుండయినా రావచ్చు.వారి ఉద్దేశ్యం క్రైస్తవుల విశ్వాసమును నాశనం చేయడం. అనుమానం అనే అగ్నిబాణము అపవాది చేతిలో పదునైన అస్త్రము. దీనితోనే సృష్టి ఆదిలో మన పితరులయిన ఆదాము, హవ్వలను మట్టి కరిపించి, పాపానికి దాసులను చేసి, దేవుడు తన పిల్లల విషయమై దు:ఖపడే విదముగా చేశాడు. ఆనాటి నుండి ఈ నాటి వరకు అపవాది అనుమానము అనే అగ్ని బాణమును క్రైస్తవుల మీదకు సంధిస్తున్నాడు. బైబిల్ చదవని అమాయకులైన క్రైస్తవులు అపవాది వేస్తున్న ఈ బాణము దెబ్బకు కుప్పకూలిపోయి, భక్తి ముసుగులో నరకానికి వెళ్లడానికి సిద్ధపడుతున్నారు.

బైబిల్ ఏ మతమును అగౌరవ పరచడం లేదు.యేసు క్రీస్తు మతం మార్చుకోమని ఎక్కడా చెప్పలేదు.అపవాది ప్రారంభ కాలము నుండి క్రైస్తవ్యం మీదకు మూర్ఖులయిన మత ఛాందస వాదుల్ని మాటల యుద్దానికి పంపిస్తూనే యున్నాడు. వారిలో ఒకరు ఇస్లామ్ మతమునకు చెందిన షఫీ అనే వ్యక్తి ఇస్లామిక్ ప్రాపగేషన్ ఇంటర్ నేషనల్ కి చెందిన ఈ వ్యక్తి ఆ సంస్థ తరుపున భారత దేశములో పని చేస్తున్నాడు. క్రైస్తవులను కించ పరచి, యేసు సిలువ వేయబడలేదని, నేనే దేవుడనని ఎక్కడా చెప్పలేదని అబద్ధ ప్రచారము చేస్తూ, క్రీస్తుని అవమానిస్తూ, క్రైస్తవ విశ్వాసాన్ని వెక్కిరిస్తూ కొన్ని వీడియోలను యూ ట్యూబ్ లో అప్ లోడ్ చేశాడు. కొంత మంది పాస్టర్లు ఇతని మాటల మాయాజాలానికి బలై బైబిల్ యొక్క ప్రతిష్టను దిగజార్చివేశారు. క్రైస్తవులు ఏ మతంను గురించి పట్టించుకోరు.

అందరూ క్షేమముగా ఉండాలని దేవుని ప్రార్థించే శాంతి కాముకులని ప్రపంచం అంతా ఒప్పుకుంటుంది. మరి ఇస్తామ్ మతానికి చెందిన షఫీ అనే వ్యక్తికి క్రీస్తు అంటే ఇంత తక్కువ చూపు ఎందుకో?బైబిల్ ఇస్లామ్ ని అవమానించడంలేదు, యేసుక్రీస్తు ఇతర మతాలను అవమాన పరిచే విధముగా ఏ నాడూ ప్రసంగం చేయలేదు. మరి వీళ్లకెందుకు ఇంత కడుపు మంట?

క్రీస్తు నేనే దేవుడినని ఎక్కడా చెప్పలేదు. అనేది. షఫీ అభియోగం.దీనికి సమాధానము బైబిల్ లో డైరెక్టుగా ఉన్నది.

క్రీస్తు సిలువ వేయబడలేదని వీరి గురువు దక్షిణ ఆఫ్రికాకు చెందిన అహ్మద్ దీదాద్ నుండి షఫీ వరకు విమర్శి

స్తూనే ఉన్నారు. రక్షణ అనేది యేసు క్రీస్తు మరణ పునరు:తానములకు సంభంధించినది కాబట్టి ఈ విషయంలో అనుమానం కలిగిస్తే క్రైస్తవులందరిని నరకానికి తీసుకెళవచ్చునని సాతాను యొక్క ప్లాన్.

**2కొరింథీ.11:13.ఏలయనగాఅట్టివారుక్రీస్తుయొక్కఅపోస్తలులవేషం ధరించుకొనువారైయుండి,దొంగఅపోస్లలులును,మోసగాంద్రగు పనివారైయున్నారు.సాతాను తానే వెలుగుదూత వేషము**

**ధరించుకొనుచున్నాడు.గనుక వారిపరిచారకులునునీతిపరి చారికుల వేషం ధరించుకొనుట గొప్ప సంగతి కాదు.**

బైబిల్ లో దేవుని సంకల్పమును తారుమారు చేయాలని చూస్తున్న దెయ్యం తంత్రములు అనేకం కనిపిస్తాయి.రక్షణను ఇవ్వడానికి వచ్చిన యేసు క్రీస్తుని సిలువ మరణం పొందకుండా నిలువరించాలని అపవాది ఎన్నోప్రయత్నాలు చేశాడు. సృష్టికర్తను కూడా మభ్యపెట్టాలని దెయ్యం చేసిన ప్రయత్నం పరిశుద్ధ గ్రంథములో రికార్డు చేయబడియున్నది.

**<u>మత్తయి. 4:19.</u> నీవు సాగిలపడి నాకు నమస్కారం చేసిన ఎడల వీటన్నింటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా యేసు వానితో సాతానా పొమ్ము ప్రభువైన నీ దేవునికే మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను.**

యేసుక్రీస్తు దెయ్యము నకు లోబడలేదు. ఎదిరించాడు. దెయ్యం ఎలాగయినా యేసు రాజ్యమును నాశనం చేయాలని కుట్ర పూనాడు. ప్రతి సమయంలోను తన దైన దోరణితో అబద్ధ వాతావరణం సృష్టిస్తూనే ఉన్నాడు. యేసు క్రీస్తు సిలువ వేయబడి, మరణమును జయించి , పునరు:తానుడు అవుతాడని లేఖనాలు తెలియజేస్తుండగా లేఖనాలను తప్పుత్రోవ పట్టించి , రక్షణను ప్రజలకు దూరం చేయాలని అపవాది ఎలా కుట్ర పన్నాడో గమనించండి

**. <u>మత్తయి. 28:12.</u> కాబట్టి వారు పెద్దలతో కూడి వచ్చి ఆలోచన చేసి ఆ సైనికులకు చాలా ద్రవ్యమిచ్చి మేము నిద్రపోవుచుండగా అతని శిష్యులు రాత్రివేళ వచ్చి అతనిని ఎత్తుకొని పోయిరని మీరు చెప్పుడి.**

పై వచనమును గమనించినట్లయితే క్రీస్తు త్యాగమును నిరర్థకం చేయు పునాది యేసుక్రీస్తు మరణించి సమాధిలో ఉన్నపుడే పడినదని గమనించాలి. ఆ నాటినుండి ఈనాటి వరకు అపవాది ఆరోపణ క్రీస్తు సిలువ మరణము పైనే ఉన్నదని గ్రహించాలి. కారణం ఏమిటంటే సిలువ మరణం అపవాదిని ఓడించినది, మరణపు ముల్లును విరిచినది, సిలువ మరణము పాపమునుండి సర్వ మానవులను రక్షిస్తున్నది. కాబట్టి ఏ సిలువ మరణం సర్వమానవులను నరకము నుండి రక్షిస్తున్నదో ఆ సిలువ మరణం పైన అనుమానం కలిగించుట

ద్వారా ప్రజలను రక్షణ పొందకుండా చేయడం అపవాది యొక్క తంత్రం. ఇదే తంత్రమును ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రయోగిస్తూఉన్నాడు అపవాది. యేసు క్రీస్తు సర్వాధికారమును భరించలేని అపవాది శాస్త్రులు, పరిసయ్యులతో ఆయన కార్యములను నిర్వీర్యం చేయునట్టు అపవాది వారిని ప్రేరేపించాడు. గమనించండి.

**<u>మత్తయి. 12:24.</u> పరిసయ్యులు ఆమాట విని ఈయన దయ్యములకు అధిపతి వలన బయల్జెబూలు వలననే దెయ్యములను వెళ్లగొట్టుచున్నాడు గానీ మరియొకని వలన కాదు అనిరి.**

ఆనాటి నుండి ఈ నాటి వరకు బైబిల్ మీద బురద జల్లేవారు, క్రీస్తుని నిందించేవారు వేల మంది వచ్చి ఎవరికిష్టం వచ్చినట్టు వారు స్టేట్ మెంట్లు ఇచ్చారు గానీ క్రైస్తవులలో విశ్వాసమును మార్చలేకపోయారు. ఎందుకంటే క్రైస్తవులు సర్వ సత్యముమ తెలుసుకున్నవారు, వెంబడిస్తున్నవారు. ప్రేమను కలిగియుండమని యేసు క్రీస్తు బోధించాడు. ఎదుట ఉన్న వారిని, అల్పులను అక్కున చేర్చుకొని ఆదరించమన్నాడు. ఎవరికీ హాని చేయవద్దని నేర్పాడు. ఒక చెంప మీద కొడితే మరొక చెంప చూపించమన్నాడు. హింసను వీడి ప్రేమను అలవరుచుకోమన్నాడు. ఆకలితో ఉన్న వారికి ఆహారం పెట్టమని చెప్పాడు. శత్రువులను కూడా క్షమించమని బోదించాడు. సహోదరుల కోసం అవసరం అయితే ప్రాణం త్యాగం చేయుమని నేర్పించాడే గానీ ఇతరులను అవమానించమని నేర్పించలేదు. అటువంటి కరుణామూర్తిని గురించి ఇంత భయంకరముగా వ్రాయడానికి చేతులెలా వస్తున్నాయి. పబ్లిసిటీ పెంచుకొని, డబ్బు సంపాదించుకోవడానికి ప్రేమా స్వరూపియైన యేసు క్రీస్తే దొరికాడా???క్రైస్తవులుగా సమర్ధించుకోవడానికి ఈ వ్యాసం వ్రాయడంలేదు. యేసుక్రీస్తు ఎంత మహనీయుడో,ఎంత పరిశుద్దుడొ,ఆయనలో ఏ పాపం లేదని నిరూపించడానికే ఈ వ్యాసం వ్రాయవలసి వచ్చినది. లేఖనాలు ఏమి బోధిస్తున్నాయోపరీక్షించి నిజమును, సత్యమును తెలుసుకోగలరు.

**<u>యేసు క్రీస్తు మరణ పునరు:త్థానములకు సమకాలీకుల సాక్ష్యములు.</u>**

**<u>1.మగ్దలేనే మరియకు.</u>**

**<u>యోహాను. 20:11.</u> అయితే మరియ సమాధి బయట నిలచి ఏడ్చుచూ**

**సమాధిలో వంగి చూడగా తెల్లని వస్త్రములు ధరించిన ఇద్దరు దేవదూతలు యేసు దేహము ఉంచబడిన స్థలములో తలవైపున ఒకడును, కాళ్లవైపున ఒకడును కూర్చుండుట కనబడెను. వారు అమ్మా ఎందుకు ఏడ్చుచున్నావని ఆమెను అడుగగా ఆమె– నా ప్రభువును ఎవరో ఎత్తుకొని పోయిరి,ఆయనను ఎక్కడ ఉంచిరో నాకు తెలియలేదనెను. ఆమె ఈ మాట చెప్పి వెనుక తట్టు తిరిగి యేసు నిలిచియుండుట చూచెను గానీ ఆయనే యేసు అని గుర్తు పట్టలేదు............................**

**1. మగ్దలేనే మరియ వచ్చి నేను ప్రభువును చూచితిని, ఆయన నాతో ఈ మాటలు చెప్పెనని శిష్యులకు తెలియజేసెను. (యోహాను 20:18).**

**2.మరియొక మరియకు, సలోమీ యోహన్నలకు. (మత్తయి. 28:1–7)**

**3.పేతురుకు కనిపించాడు(లూకా 24:34)**

**4.ఎమ్మాయి దారిలో క్లెయోఫాకు కనిపించాడు. (లూకా 24:13–15)**

**5.11 మంది అపోస్తలులకు కనిపించాడు. (లూకా 24:36–40)**

**6.తిబిరెయ సముద్రము దగ్గర శిష్యులకు కనిపించాడు(యోహాను21:1)**

**7.గలిలయ కొండ దగ్గర శిష్యులకు కనిపించాడు. (మత్తయి28:16–19)**

**8.యాకోబుకు కనిపించాడు. (1కొరింథి. 15:7)**

**9.ఆరోహణసమయంలోఅనేకమందికికనిపించాడు. (లూకా24:48–51)**

**క్రీస్తుని గూర్చి అపోస్తలుల సాక్ష్యములు.**

అపోస్తలులు యేసుక్రీస్తుతో మూడున్నర సంవత్సరములు సహజీవనం చేసిన వారు. దగ్గరుండి ఆయన జీవితమును చదివిన వారు. క్రీస్తు మరణ పునరు:త్థానముల గురించి ఇది నిజము అని చేసుతుంటే , క్రైస్తవులు కాని వారికి,ఇతర మతముల వారికి క్రీస్తు సిలువ మరణము గురించి ఇంత కక్ష ఎందుకో.??? ఈ సాక్ష్యములను గమనించండి.

**యోహాను సాక్ష్యం:**

**యోహాను. 1:1. జీవ వాక్యమును గూర్చి ఆదినుండి ఏదియుండెనో,మేమేది**

**వింటిమో, కన్నులారా ఏది చూచితిమో,ఏది నిదానించి కనుగొంటిమో, మాచేతులు దేని తాకి చూచెనో అది మీకు తెలియజేయుచున్నాము.**

**సైనికుడి సాక్ష్యం:**

**యోహాను 19:34,35. సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును, నీళ్లును కారెను. ఇది చూచినవాడు సాక్ష్యమిచ్చుచున్నాడు. అతని సాక్ష్యము సత్యమే.**

**పేతురు,యోహాను సాక్ష్యములు**

**అపో.కా. 4:20. మేము కన్నవాటిని,విన్నవాటిని చెప్పక యుండలేము.**

**1పేతురు. 2:22 ఆయన ఏ పాపము చేయలేదు, ఆయనలో ఏ కపటమును లేదు.**

**పిలాతు సాక్ష్యము:**

**యోహాను. 18:38................అతనియందు యే దోషమును నాకు కనపడలేదు**

**యోహాను. 19:4. పిలాతు..............ఇదిగో ఈయన యందు ఏ దోషమును నాకు కనపడలేదు.**

**6వ. ప్రధాన యాజకులును, బంట్రోతులును ఆయనను(యేసుని) చూచి సిలువ వేయుము, సిలువ వేయుముఅని కేకలు వేయగా పిలాతు ఆయనయందు ఏ దోషమును నాకు కనపడలేదు గనుక మీరే ఆయనను తీసుకొనిపోయి సిలువ వేయుడని వారితో చెప్పెను**

ఇంతమంది సమకాలీకులు యేసుక్రీస్తు జీవితాన్నిగురించి ఇంత స్పష్టంగా సాక్ష్యమిస్తుంటే, యేసుక్రీస్తు కాలానికి సంభంధం లేని వ్యక్తులు ఏదో ప్రసంగం చేసి అదేనిజం అంటే ఎంత వరకు నిజమో మీరే చెప్పాలి. యేసుక్రీస్తు సిలువ వేయబడ్డాడు, మరణించాడు, సమాధి చేయ బడ్డాడు, మూడవ దినమున తిరిగి లేచాడు.ఆయనే నిజమైన దేవుడు. ఆయన నామమున మాత్రమే రక్షణ ఉన్నది...........ఆమేన్.

# దేవదూతల పరిపాలనాధికారాలు

పరిచయము :

దేవదూతలు బైబిల్‌లో దాదాపుగా 300 సార్లు కన్పించారు. అనే గ్రీకు పదం నుండి వచ్చినదే-ూఅస్త్రవశ్రీ అనే ఆంగ్లపదం వీఁష్ట్రవ్ఱవం అనే గ్రీకు పదం కూడా క్రొత్త నిబంధనలో దూతకు వాడబడినది. అంటే వార్తాహరుడు, పంపబడినవాడు అనే అర్థాలు ఇస్తున్నాయి. వీరిని దేవుడు తన సేవకోసం సృష్టించాడు.

దేవదూతల వివరాలు (ఆది 28:12, యోబు 1:6, 38:7, కీర్తన 78:49, 91:11, 103:20, దాని 6:22, మత్తయి 1:20, 13:32, 16:27, 22:30, 25:41, 26:53, యోహాను 1:51, అపో.కా 7:53, 8:26, 12:7-14 హెబ్రీ 1:6,14)దేవదూతలు కోట్ల సంఖ్యలో ఉన్నారు. ప్రకటన 5:11

ఆది 16:7 లో కనిపిస్తున్నది యెహోవా దూత. ఈయన పాత నిబంధనలో అనేకచోట్ల కనిపించాడు. తానే దేవుడై వున్నట్లు మాట్లాడాడు.

**ఆది 31:11-13 మరియు ఆస్వప్నమందు దేవునిదూత - యాకోబు అనినన్ను పిలువగా చిత్తము ప్రభువా అని చెప్పితిని. అప్పుడు ఆయన నీకన్నులెత్తి చూడుము. గొఱ్ఱెలను దాటుచున్న పోట్టేళ్లన్నియు చారలైనను పొడలైనను మచ్చలైనను గలవి. ఏలయనగా లాబాను నీకు చేయుచున్నది యావత్తును చూచితిని. నీవెక్కడ స్థంభము మీద నూనె పోసితివో, యెక్కడ నాకు మ్రొక్కుబడి చేసితివో ఆ బేతేలు దేవుడను నేను ఇప్పుడు నీవు లేచి యీ దేశములో నుండి బయలుదేరి నీవు పుట్టిన దేశమునకు తిరిగి వెళ్ళుమని నాతో చెప్పెననెను.**

దేవునికి వున్న గుణాలు ఈ దేవదూతలో వున్నట్లు కనిపిస్తున్నాయి.

ఆది 16:10మరియు యెహోవా దూత – నీ సంతానమును నిశ్చయముగా విస్తరింపజేసెదను. అది లెక్కింప వీలులేనంతగా విస్తారమవునని దానితో చెప్పెను.

ఈ దేవదూత మనరూపంలో కొన్నిసార్లు దర్శనమిచ్చాడు.

**న్యాయాధి. 13:3యెహోవా దూత ఆస్త్రీకి ప్రత్యక్షమై – ఇదిగో నీ వు గొడ్రాలవు. నీకు కానుపులేకపోయెను. అయితే నీవు గర్భవతివై కుమారుని కందువు.**

**(6వ) ఆ స్త్రీ తన పెనిమిటియొద్దకు వచ్చి –దైవజనుడొకడునాయొద్దకు వచ్చెను. అతని రూపము దేవదూత రూపమును పోలినదై మిక్కిలి భీకరముగా ఉండెను. అతడు ఎక్కడ నుండి వచ్చెనో నేనడుగలేదు. అతడు తన పేరు నాతో చెప్పలేదు.**

**(10వ) ఆ సమయమున ఆమె పెనిమిటియైన మనోహ ఆమె యొద్ద యుండలేదు గనుక ఆ స్త్రీ త్వరగా పరుగెత్తి ఆనాడు నా యొద్దకు వచ్చిన పురుషుడు నాకు కనబడెనని అతనితో చెప్పెను.**

**(13వ) యెహోవా దూత – నేను ఆస్త్రీతో చెప్పినదంతయు ఆమెచేయవలెను. ఆమె ద్రాక్షావల్లి నుండి పుట్టినదేదియు తినకూడదు.**

ఈ దేవదూత మరిఎవరో కాదు త్రిత్వలో 2వ వ్యక్తి అని చెప్పవచ్చు.

**దేవదూతలు 2వ కోణం :**

**కీర్తన 91:11 నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.**

దేవదూతలు నిజముగానే శక్తివంతమైన జీవులు. తన బిడ్డలకు సేవ చేయుటకు దూతలను పంపిస్తాడు దేవుడు.

**కీర్తన 34:7 యెహోవా యందు భయభక్తులు గలవారి చుట్టు ఆయనదూత కావలియుండి వానిని రక్షించును.**

**దాని 6:21,22అందుకు దానియేలు – రాజు చిరకాలము జీవించునుగాక**

**। నేను నాదేవుని దృష్టికి నిర్దోషినిగా కనబడితిని గనుక ఆయన తన దూతనంపించి, సింహములు నాకు ఏ హానియు చేయకుండ వాటినోళ్ల మూయించెను రాజు, నీ దృష్టికి నేను నేరము చేసిన వాడను కానుగదా అనెను.**

**అపొ.కా 12:11పేతురుకు తెలివివచ్చి – ప్రభువు తన దూతను పంపి హేరోదు చేతిలో నుండియు, యూదులను ప్రజలు నాకు చేయనుద్దేశించిన వాటిన్నిటి నుండియు నన్ను తప్పించియున్నాడని యిప్పుడునాకు నిజముగా తెలియనని అనుకొనెను.**

**హెబ్రీ 1:14 వీరందరు రక్షణమనుస్వాస్థ్యము పొందబోవు వారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా !**

**వివరణ :**

సర్వాధికారియైయున్న దేవాది దేవుడు తనకు పిల్లలు కావాలని, తన పోలిక చొప్పున నరులను సృష్టించాలని, తన కుమారులనగా మానవులను స్వీకరించాలని ఎన్నోకలలుగన్నాడు (ఎఫెసీ 1:6–10) తన బిడ్డలు ఎప్పుడూ సంతోషంగా ఆశీర్వాదకరంగా ఉండాలని మానవుని యెడల ఒక ఏర్పాటును కలిగివున్నాడు. (×× దెస్స : 2:13, × దెస్స 5:9) భూమి మీద వున్న తన బిడ్డల క్షేమము కోసం గాలి, నీరు, వాతావరణం, భూమి నుండి ఆహారము ఏర్పాటు చేశాడు. అయితే దేవుడు కన్న కలలన్నీ సృష్టి ఆరంభంలోనే తలక్రిందులు చేయబడ్డాయి. తన అధికారంలో బ్రతుకుతాడు అనుకున్న మానవుడు దెయ్యం అధికారం క్రిందకు వెళ్ళి దేవుడ్ని నిరాశపర్చాడు. (ప్రసంగి 7:29, ఆది 6:3–6)

దేవుని సన్నిధి ఉన్న పరలోకంలో దేవుని ఇష్టం నెరవేరుతుంది. మహోన్నతుడైన దేవుని సన్నిధిని ఆయన కార్యాలను పూర్తి చేయుటకు పరలోకంలో దేవదూతలు కోటానుకోట్లు ఉన్నారు. దేవదూతలు కెరూబులు, సెరాపులు అని రెండు రకాలుగా ఉన్నారు. దేవదూతల పోలిక యెహెజ్కేలు గ్రంధంలో 1:5 నుండి 27 వచనాల వరకు స్పష్టంగా వ్రాయబడియున్నాయి. లూసీఫర్ అభిషేకించబడిన కెరూబు అని యెహెజ్కేలు 28:14 లో వ్రాయబడియున్నది.

కెరూబుల ప్రాముఖ్యత నిర్గమ 25:20, × రాజులు 8:7 లో ఉన్నది, సెరావులు అనగా మహాదూతలు (యెషయ 6:2) వీరియొక్క పోలిక యెషయ 6:2 లో వ్రాయబడియున్నది. దేవదూతలు మీుశ్రీవ +వఅనవతీ లోనే పోల్చబడ్డారు.

పరలోకంలో సార్వభౌముడైన దేవుని సముఖములో పెద్ద పరిపాలనా వ్యవస్థ వున్నది. నిరంతరం ఆ పరిపాలనా విభాగాలు భూమి మీద జరుగు ప్రతి వాటిని నియంత్రిస్తూ ఉంటాయి. వీటిలో ముఖ్యమైనవి. ఉదాహరణకి కొన్నింటిని ఆలోచించుదాము.

**1.రక్షణ వ్యవస్థ :**

మిఖాయేలు స్వాధీనంలో ఉంటుంది.(యూదా 9వ, ప్రకటన 12:7, దానియేలు 10:13, 12 : 1)

**2.కమ్యునికేషన్ విభాగము :**

గబ్రియేలు స్వాధీనంలో ఉంటుంది.(లూకా 1:11)

**3.మ్యూజిక్ డిపార్ట్‌మెంట్ :**

లూసీఫర్ స్వాధీనంలో ఉంటుంది. (యెహెజ్కేలు 28:3-20)అంతేగాక చరిత్రను బట్టి చూస్తే రఫాయేలు, ఇశ్రాయేలు, ఇశ్రాఫిల్ వంటి దూతలు ఆయా డిపార్ట్‌మెంట్స్‌లో ఉన్నట్లు గ్రహించగలము. పరలోకంలో ఈ విభాగాల దూతలతో దేవుడు భూమి మీద జరుగు కార్యక్రమాల గురించి చర్చిస్తాడు. (యెబు 2:1)

**దేవదూతల అధికారాలు - పరలోకంలో**

దేవుడ్ని స్తుతిస్తూ ఉంటారు, పోరాటం చేస్తారు (గతంలో చేశారు) యెషయ 6:3 దేవదూతలు సైన్యములకధిపతి యగు యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్దుడు, సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి.

**ప్రకటన 12:7 అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అతని దూతలను ఆ ఘట సర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా!**

**<u>యోబు 1:6</u> దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. ఆదినమున అపవాదియగు వాడు వారితో కలిసి వచ్చెను.**

**<u>దేవదూతల అధికారాలు – భూమి మీద</u>**

హెబ్రీ 1:14 దేవదూతలు రక్షణయను స్వాస్థ్యము పొందువారికి పరిచారము చేయుటకు పంపబడిన సేవకులైన ఆత్మలు.

<u>దేవుని ఆలోచన నరులను చెప్తారు :</u>

**<u>న్యాయాధి 13:3</u> యెహోవా దూత ఆ స్త్రీకి ప్రత్యక్షమై – ఇదిగో నీవు గొడ్రాలవు. నీకు కానుపులేకపోయెను. అయితే నీవు గర్భవతివై కుమారుని కందువు.**

**<u>లూకా 1:11,,13</u> ప్రభువు దూత ధూపవేధిక కుడివైపున నిలిచి అతనికి కనబడగా !**

**<u>(13వ)</u> అప్పుడా దూత అతనితో జెకర్యా భయపడుకుము నీ ప్రార్థన వినబడినది. నీ భార్యయైన ఎలీసబెతు నీకు కుమురుని కనెను. అతనికి యోహాను అను పేరు పెట్టుదువు.**

**<u>(19వ)</u> దూత – నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును, నీతో మాట్లాడుటకు ఈ సువర్తమానము నీకు తెలుపుటకును పంపబడితిని.**

**<u>దానియేలు 8:16</u> అంతట ఊలయి నదీతీరముల మధ్య నిలిచి పలుకుచున్న యొక మనుష్యుని స్వరము వింటిని, అది – గబ్రియేలూ, యీ దర్శన భావమును ఇతని తెలయిజేయమని చెప్పెను.**

<u>గ్రహించే శక్తి ఇవ్వటానికి వస్తారు, డైరెక్షన్ ఇస్తారు :</u>

**<u>దానియేలు 9:21</u> నేను ఈలాగున మాటలాడుచు ప్రార్థన చేయుచుండగా ... ప్రకాశమానుడైన గబ్రియేలను ఆ మనుష్యుడు సాయంత్రపు బలి అర్పించు సమయమున నాకు కనబడి నన్ను ముట్టెను.**

**<u>అపొ॥కా. 8:26</u> ప్రభువు దూత – నీవులేచి దక్షిణముగా వెళ్ళి యెరూషలేము**

నుండి గాజాకు పోవు అరణ్య మార్గమును కలిసి కొమ్మని ఫిలిప్పుతో చెప్పగా అతడు లేచి వెళ్ళెను.

అపొ॥కా 10:3 పగలు ఇంచుమించు మూడుగంటల వేళ దేవునిదూత అతని యొద్దకు వచ్చి కొర్నేలీ, అని పిలుచుట దర్శనమందు తేటగా అతనికి కనబడెను.

అపొ॥కా 27:23 నేను ఎవని వాడనో, యెవనిని సేవించుచున్నానో, ఆ దేవుని దూత గడచిన రాత్రి నాయొద్ద నిలిచి పౌలా, భయపడకుము అనెను.

తోడుగా ఉండటానికి పంపబడతారు :

కీర్తన 34:7 యెహోవా యందు భయభక్తులు గల వారి చుట్టు ఆయన దూత కావలియుండి వారిని రక్షించును.

కీర్తన 91:11 నీ మార్గములన్నిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.

రక్షించటానికి పంపబడతారు :

అపొ॥కా 12:15 అందుకు వారు – నీవు పిచ్చిదానివనిరి. అయితే తాను చెప్పినదే నిజమని ఆమె దృఢముగా చెప్పినప్పుడు వారు అతని దూత అనిరి.

దానియేలు 6:12 (11వ) పేతురుకు తెలివివచ్చి – ప్రభువు తనదూతను పంపి హేరోదు చేతిలో నుండియు, యూధులను ప్రజలు నాకు చేయనుద్దేశించిన వాటిన్నింటినుండియు నన్ను తప్పించియున్నాడని యిప్పుడు నాకు నిజముగా తెలియునని అనుకొనెను.

దానియేలు 3:28 ఆయన తన దూతనుపి తన్నాశ్రయించిన దాసులను రక్షించెను. వారు తమ దేవునికి గాక మరి ఏ దేవునికి నమస్కరించకయు ఏ దేవుని సేవింపకయు ఉందుమని తమ దేహములను అప్పగించి రాజుయొక్క ఆజ్ఞను వ్యర్థపరచిరి.

ప్రతి ఒక్కరికి ఒక దూత సెక్యూరిటీగా పంపబడతాడు. జీవించినంత కాలం తమ బిడ్డలకు తోడుగా ఉండి, రక్షించటానికి, జీవితకాలం అయిపోయిన తర్వాత ఆ ఆత్మను దేవుని దగ్గరకు తీసుకు వెళ్ళటానికి ఈ దాతలు పంపబడతారు.

**<u>మత్తయి 18:10</u> వీరి దూతలు పరలోకమందున్న నాతండ్రి సముఖమును ఎల్లప్పుడు పరలోకమందు చూచుచుందురని మీతో చెప్పుచున్నాను.**

**వీరిదూతలు అనడంలో అంతరార్థం ఏమిటి ? వీరికోసం పంపబడిన సేవకులైన ఆత్మలు (హెబ్రీ 1:14)**

**<u>అపొ॥కా 27:23</u>నేను ఎవని వాడనో, యెవని సేవించుచున్నానో ఆదేవుని దూత గడచిన రాత్రి నాయొద్ద నిలిచి పౌలా భయపడుకుము.**

నేను నా కోసం పంపబడిన దేవదూతకు చెందినవాడను అని అర్థం ఇచ్చే విధంగా పౌలు మాట్లాడు తున్నాడు.

**<u>అపొ॥కా 12:15</u> అందుకు వారు – నీవు పిచ్చిదానవనిరి. అయితే తాను చెప్పినదే నిజమని ఆమె దృఢముగా చెప్పినప్పుడు వారు అతని దూత అనిరి.**

**<u>కీర్తన 34:7</u> యెహోవా యందు భయభక్తులు గలవారిచుట్టూ ఆయన దూత కావలి యుండి వారిని రక్షించును.**

<u>దేవదూతల అధికారములు ముగింపు :</u>

**<u>లూకా 16:22</u> ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతల చేత అబ్రహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనపోబడెను. ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడును.**

దేవదూతలు అని కొన్నిసార్లు దేవునికే వాడబడినది. కొన్ని సార్లు దేవుని సేవకులకు వాడబడినది. అయితే సందర్భాన్ని అర్థం చేసుకొని, దేవుని సంకల్పాన్ని అవగాహన చేసుకోవాలి. దేవుడే దేవదూతలుగా ఎందుకు భూమి మీదకు వచ్చాడు. అంటే తనబిడ్డల మీద దేవునికి ఉన్న మమకారమే దీనికి కారణం. తన బిడ్డల సంక్షేమం కోసం ఆయన ఏదైనా చేస్తాడు. దూతలు ఆయన

సంకల్పాన్ని పూర్తిగా నెరవేర్చరని ఆయన అనుమానం ఎందుకంటే గతంలో లూసీఫర్ దూత దేవునికి విరోధంగా ప్రవర్తించి, త్రోసివేయబడి దేవుని పిల్లలను ఈ నాటికీ నాశనం చేయటానికి ప్రయత్నిస్తున్నాడు. అందుకే దేవుడు దేవదూతలను నమ్మడం లేదు.

**యోబు 15:15 ఆయన తన దూతల యందు నమ్మికయుంచాడు.**

**యోబు 4:18 ఆయన తన సేవకులను నమ్ముటలేదు. తన దూతలయందు లోపములను కనుగొనుచున్నాడు.**

అందుకే అనేక చోటు ఆయనే దూతలుగా భూమి మీదకు అడుగు పెట్టినట్లు వ్రాయబడియున్నది.

**అపొ॥కా 7:30 నలువది ఏండ్లయిన పిమ్మట సీనాయి పర్వతారణ్యమందు ఒక పొదలోని అగ్నిజ్వాలలో ఒక దేవదూత అతనికి కనబడెను.**

**ఆది 19:1 ఆ సాయంకాలమందు ఆ ఇద్దరు దేవదూతలు సొదొమ చేరునప్పటికి లోతు సొదొమ గవిని యొద్ద కూర్చుండి యుండెను. లోతు వారిని చూచి వారిని ఎదుర్కొనుటకు లేచి సాష్టాంగ నమస్కారము చేసి !**

**ఆది 16:7,8 యెహోవా దూత అరణ్యములో నీటిబుగ్గ యొద్ద, షూరు మార్గములో బుగ్గ యొద్ద ఆమెను కనుగొని శారాయి దాసివైన హగరూ ఎక్కడి నుండి వచ్చితివని ఎక్కడికి వెళ్ళుచున్నావని అడిగినందుకు అది నా యజమానురాలైన శారాయి యొద్ద నుండి పారిపోవుచున్నాననెను.**

ఈదూత యెహో వాయే :

**ఆది 16:13 అది చూచుచున్న దేవుడవు నీవే అను పేరు తనతో మాటలాడిన యెహోవాకు పెట్టెను ఏలయనగా నన్ను చూచిన వాని నీనిక్కడ చూచితినిగదా అని అనుకొనెను.**

యాజకులు దేవుని దూతలు :

**మలాకి 2:7 యాజకులు సైన్యములకు అధిపతయగు యెహోవా దూతలు గనుక జనులు వారినోట ధర్మశాస్త్ర విధులను నేర్చుకొందురు.**

**<u>హగ్గయి 1:13</u> యెహోవా దూతమైన హగ్గయి. యెహోవా తెలియజేసిన వార్తను బట్టి జనులకు ప్రకటించిన దేమనగా...**

దేవదూతలు దేవుని పోలిక చొప్పున సృష్టించడిన మానవులకు సేవ చేయటానికే నని బైబిల్ చెపుతుంది.

## ముగింపు :

శరీరాలకు ఆత్మ సంబంధమైన విషయాలు అర్థం కావు. ఉదయం లేచిన దగ్గర నుండి సాయంత్రం పడుకునే వరకు మానవుల ఆలోచనలు కేవలం వారి స్వార్ధ ప్రయోజనాలకే. మానవుడికి తాను చాలా ఏవిలువైన వాడని, దేవుని లెక్కలో ఉన్నవాడని, తన క్షేమాన్ని గుఇరంచి దేవుడు నిరంతరం ఆలోచిస్తున్నాడని, తనను కాపాడడం కోసం పరలోకంలో ఒక వ్యవస్థ పని చేస్తుందని తెలియదు. బైబిల్ తెలియజేస్తున్నా మానవుడు తనకు అవసరం లేదనే దృష్టితో బ్రతుకుతున్నాడు. పరలోకం మనిషికోసం, భూమ్యాకాశాలు, దానిలో ఉన్న పంచభూతాలు దేవుని కుమారుడైన నరుడి కోసమే. గాలి, నీరు, వాతావరణం నరుడి కోసమే. భూమి తిరుగుతున్నది, సూర్యచంద్రులు వెలుగునిచ్చుచున్నది. ప్రకృతిలో ఋతువులు ఏర్పడుతున్నది మానవుని కోసమే. పరలోకంలో దూతలతో దేవుని ఆలోచనలు, దేవ దూతలకు అధికారాలు మానవుని కోసమే. ఇవన్నీ తెలియని మనిషి బ్రతుకు అంటే తినడం, త్రాగడం, సుఖించడం అనే భ్రమలో బ్రతుకును నాశనం చేసుకుంటున్నాడు. దేవుని ఏర్పాటులో ఉన్న మానవుల గురించి జరిగే రహస్యపోరాటం గురించి తెలుసుకోగలిగితే తనమీద టార్గెట్ చేస్తున్న అపవాదిని దేవదూతలు ఎలా ఎదుర్కొని రక్షిస్తున్నారో అర్థము అవుతుంది.

యూదా (9వ)అయితే ప్రధాన దూతయైన మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషే యొక్క శరీరం నా గూర్చి తర్కించినపుడు దూషించి, తీర్పు తీర్చ తెగింపక ప్రభువునిన్ను గద్దించునుగాక అనెను.

ఇక్కడ అపవాది మోషే శరీరాన్ని గురించి వాదిస్తున్నాడు. అనేకమంది బోధకులు దీనిని తప్పుగా బోదిస్తున్నారు. దీనికి వారికి ఆధారం.

**ద్వితీయో 34:7 మోషే చనిపోయినప్పుడు నూట ఇరువది సంవత్సరముల యీడుగలవాడు. అతనికి దృష్టి మాంద్యము లేదు. అతని సత్తువ తగ్గలేదు.**

**(6వ) బెత్పయోరు యెదుట మోయాబు దేశములోనున్న లోయలో అతడు పాతి పెట్టబడెను. అతని సమాధి ఎక్కడనున్నదో నేటివరకు ఎవరికి తెలియదు. శరీరాన్ని గురించి వాదన జరుగుతుంది. మోషే బాలుడుగా ఉన్నప్పుడు రెండు సం॥లలోపు పిల్లల్ని చంపించడం ద్వారా మోషేని చంపాలని చూశాడు అపవాది, ఎదిగి పెద్దవాడైన తర్వాత ఐగుప్తీయుడ్ని చంపునట్లు ప్రేరేపించి దోషిని చేశాడు అపవాది.**

దేవుని ఏర్పాటులో ఉన్న వారిని శోధించటానికి అపవాది, కాపాడటానికి దేవుని దూతలు ప్రయత్నాలు చేస్తుంటారు.

**జకర్య 3:1 మరియు యెహోవా దూతయెదుట ప్రధాన యాజకుడైన యెహోషువ నిలువబడుటయు, సాతాను ఫిర్యాధియై అతని కుడిపార్శ్వయమున నిలువబడుటయు అతడు నాకు కనపరచెను.**

యోసేపు విషయంలోనూ, దావీదు విషయంలోనూ జరిగినది ఇదే. అయితే దేవదూతలు ఆలోచన చెప్పి దేవుని ప్రజలను నడిపిస్తారు. కాపాడతారు. (ఆది 19:1 లో దేవుని చిత్తాన్ని నెరవేర్చటానికి పాపులైన సొదొమ ప్రజలను నాశనం చేయటానికి దూతలు వెళ్ళారు.) యెహోషువ 5:13-15 లో యెహోషువ పక్షాన ఇశ్రాయేలీయులను కాపాడాలి ఇదీ దేవదూతల విధి. అపో॥ 27:23 ప్రకారం ఎవరైతే దేవుని సేవ చేస్తారో ఆయనదూత వారిని కాపాడాలి.

## గ్రహాంతర జీవులు నిజంగా ఉన్నారా ??

ప్రపంచంలో అధిక సంఖ్యలో మేధావులైనవారు మాట్లాడుకుంటున్న అనేక విషయాలలో గ్రహాంతర జీవులు గురించే అంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఇతర గ్రహాలలో ప్రాణులు ఉన్నారని, అప్పుడప్పుడు పొరపాటున భూమి మీదకు వస్తారని చాలామంది భావిస్తూ ఉంటారు. ఎన్.ఆర్. నంది అనే నవలా రచయిత గుడ్‌బై భూదేవీ గుడ్‌బై అనే నవలలో ఇతర గ్రహాలకు భూనివాసులు వెళ్ళడం, అక్కడ గ్రహాంతర వాసుల్ని కనుగొనడం, భూమి మీదకు గ్రహాంతరవాసులు రావడం వంటి సన్నివేశాలు వ్రాయడంతో ఆ నవల చదివిన అనేకులు ఆలోచనలో పడ్డారు. అనేక హాలీవుడ్ చిత్రాలు ఈ సబ్జెక్ట్ మీదనే కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడి ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయి. **"THE INDEPENDENCE DAY"** అనే ఇంగ్లీషు చలనచిత్రం ఈ కోవలోనికి వచ్చినదే. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయంటే రష్యాలో ఒకానొక రోజు సంభవించిన విచిత్ర సంఘటనలే దీనికి కారణం.

ఆంధ్రభూమి - 12 అక్టోబర్ 1989

రష్యానగరంలో గ్రహాంతర జీవులు

మాస్కో, అక్టోబర్ 11న జరిగిన విషయమేమిటంటే ఒక రష్యా నగరంలో ఇటీవలే గ్రహాంతర జీవులు కొద్దిసేపు సంచారం చేసి వెళ్ళారట. వెరోనెజ్ అనే నగరంలో గ్రహాంతర జీవులు మూడుసార్లు అనేకమందికి ఫ్లైయింగ్ సాసర్స్ వంటి వాహనాలలో వచ్చి నగర ప్రజలను భయభ్రాంతుల్ని చేశారట. వెరొనెజ్ అనే నగరం మాస్కోకి 300 కి.మీ. దూరంలో దక్షిణంగా ఉంది. వెరోనెజ్‌లో ఎగిరే పళ్ళాల ద్వారా వచ్చి కన్పించిన విచిత్ర జీవుల్ని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. గ్రహాంతర జీవులు పార్కులో కొంచెంసేపు అటూ ఇటూ తిరిగారని కూడా శాస్త్రవేత్తలు ధృవీకరించారు. వాళ్ళ జడల్ని పాద ముద్రల్ని గమనించారు. అని టాస్ అనే పత్రిక తెలిపింది.

విచిత్రమైవున్న మనుష్యులు చీకటిలో గుర్తుతెలియని వాహనంలో వచ్చి

వెరోనెజ్ పార్కులో దిగినట్లు కళ్లారా చూసినవాళ్లు చెప్పారని వార్తా సంస్థ తెలిపింది. వీళ్లు చాలా పొడుగ్గా వున్నారని, పార్కుకి 3సార్లు ఎగిరే వాహనంలో వచ్చారని, ఆనాటి అనేకమంది శాస్త్రవేత్తలు ధృవీకరించటం గమనించవలసిన విషయం. గోళాకృతిలో వున్న విచిత్ర వాహనం ఆకాశం నుండి పార్కులో దిగినది. ఈ వాహనం మిరుమిట్లు గొలుపుతుంది. దానిలో నుంచి ముగ్గురు అంతరిక్ష జీవులు దిగారు. వీరితోబాటు చిన్న రాబోట్ కూడా వచ్చిందని చూచిన వాళు చెప్పారు. వీళ్లు చాలా ఎత్తుగా వున్నారని, తలలు చిన్నవిగా వున్నవని పార్కులో దిగిన అంతరిక్ష జీవులు తమ వాహనం చుట్టూ అటూ ఇటూ తిరగిన తర్వాత మళ్లీ దానిలోపలికి వెళ్లిపోయారని, ఆ తర్వాత ఆ వాహనం ఎగిరిపోయిందని చూచిన వాళ్లు చెప్పారు. గ్రహాంతర వాసులు వెళ్లిన తర్వాత శాస్త్రవేత్తలు ఆ ప్రాంతాన్ని దర్శించి వారు అక్కడ దిగిన మాట నిజమేనని ధృవీకరించారు బయోలోకేషన్ అనే ప్రక్రియ ద్వారా అంతరిక్ష వాహనం అక్కడ దిగిన విషయాన్ని తాము కనుగొన్నట్లు వెరోనెజ్ భూ, భౌతిక ప్రయోగశాల అధిపతి 'జన్ రిక్ సిల్ నోవ్' తెలియజేశారు. ఆ ప్రక్రియ ఏమిటో వివరించలేదు.

ఈనాడు, అక్టొబర్ 22, 1989 రష్యన్‌లు చూచిన వ్యోమజీవులు

జూలై నెల 30న యూరల్స్ పర్వత ప్రాంతంలో పెర్క్ నగర ప్రాంతంలో ముగ్గురు వ్యోమ జీవులు దిగారని వారితో తాను మాట్లాడానని పావెల్, ముబారర్తోవ్స్' అనే విలేకరి చెప్పినట్లు 'ప్రావ్దా' అనే పత్రిక ప్రకటించింది. ఆ వ్యోమజీవులు నారింజరంగు గోళంలాంటి పళ్ళెంలో నుంచి దిగారట. వారు అంగారక గ్రవావాసులని, ఆయన వారిని అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. తన మనస్సులో ప్రశ్న అనుకోగానే అంగారక జీవుల నుంచి జవాబులు అక్షరాల రూపంలో వెలుగుతూ దర్శన మిచ్చాయని చెప్పిన ఆ విలేఖరి, ఆ అక్షరాలు ఏ భాషలో ఉన్నాయో చెప్పటం మరచారు. వ్యోమ జీవులకు 3 కళ్లు, 4 చెవులు ఉన్నాయని ఆయన చెప్పాడు. అంతేకాకుండా 'యుక్రెయన్'లో ఈ ఎగిరేపళ్లాలను చూచినట్లు సోవియట్‌లో ఎందరో పిల్లలు చెప్తున్నారు.

గ్రహాంతర జీవులు నిజంగా రష్యా వచ్చారా ?

ప్రపంచదేశాలు దీన్ని కొట్టి పారేశాయి. కొన్ని దేశాలు దీనిని సమర్థించాయి. అంతరిక్షంలో కోటాను కోట్ల గ్రహాలలో జీవం వుండి వుంటుందని ఆ గ్రహాలలో జీవిస్తున్న జీవులు భూమి మీద వున్న ప్రజలకంటే వైజ్ఞానికంగా అభివృద్ధి చెందినవారై యుండాలి, లేదా అభివృద్ధి ఎరుగనివారై యుండాలని అనేక మంది మేధావులు వారి వారి అభిప్రాయాలను తెలియజెప్పారు. ప్రజల యొక్క కనీస అసరాలు తీర్చక కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని అనువసరంగా ప్రయోగాలకై ఖర్చు చేస్తూ, స్వార్థపరులుగా దోచుకుంటున్న వీరిని ప్రజలు నిలదీస్తారనే భయంతో రష్యా ఇటువంటి వింతలను సృష్టిస్తుంది అని అనేకమంది మేధావులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ప్రపంచంలోని అన్ని దేశాలను వదిలిపెట్టి ఈ గ్రహాంతర జీవులు రష్యానే ఎందుకు ఎంచుకున్నారో ఈ రహస్యం రష్యాకే తెలియాలి. బానిస రకపు ఊబినుండి ఇప్పుడిప్పుడే బయటపడుతున్న వీరు కట్టుకథలు అల్లే రాజ్యంగా మారటం చాలా విచారకరం.

పొరుగుదేశపు విమానం ఎత్తైన ఆకాశంలో వారి సరిహద్దులో ప్రవేశిస్తే, వెనుకా ముందు చూడకుండా నేలకూల్చిన వీరి పరిజ్ఞానం కళ్లు కప్పి, గగనతలంలో ఏమి జరుగుతుందో 24 గంటలు పరీక్షిస్తు వున్న అత్యంత ఆధునికమై వున్న రహదారుల కన్నుకప్పి, మరొక గ్రహాంతర వాహనం అదే గగన తలం నుండి సరాసరి రష్యా నేలను తాకితే వాయు సైన్యం దీనిని సర్కస్‌లా చూస్తూ ఊరుకుందంటే ఈ వార్తలో ఎంత వాస్తవం వున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ ఎగిరే పళ్లాలు రష్యా దేశపు ఆధునిక యంత్రాలైయున్న రాడార్ కంటపడలేదా ? గగన తలాన్ని కంటి మీద కునుకు లేకుండా కాపాడుతూ ఏ దేశపు శత్రువు విమానం తమ దేశంలో అడుగు పెడుతుందేమోనని రాత్రింబవళ్లు కాపలా కాస్తువున్న సైన్యం కంట ఈ ఎగిరే పళ్లాలు కనబడలేదా ? ఆలోచించండి, ఇది ఆధునిక ప్రపంచపు ఆధునాతన తెలివితేటలకు నిదర్శనం.

ఈనాడు అంతరిక్షంలో ఏ గ్రహంలో మానవ నివాసానికి యోగ్యంగా అవకాశాలు వున్నాయోనని నిరంతరం పరిశీలిస్తూ వున్న 'నాసా' వంటి అంతరిక్ష పరిశోధనాలయలు ఆకాశంలో వున్న పాలపుంతలను, అందులోవున్న గ్రహాలను

పరిశీలిస్తూ, వాటిలో ఆక్సిజన్, నీరు వున్న ఆచూకీ లేదని నిర్ధారించాయి.

మొట్టమొదట భూమి ఉపగ్రహమైయున్న చంద్రుని ఎన్నుకున్నారు. మానవ రహిత వ్యోమ నౌకలనే కాకుండా, మానవ సహిత నౌకలను కూడా పంపించాయి. ఫలితంగా చంద్రగ్రహాల వాతావరణం అన్నది లేదని చంద్రుని ఉపరితలం వట్టి చౌడు నేల అని తేలింది. జీవులు ఉద్భవించటానికి, పోషించబడటానికి అవసరమైవున్న గాలి, నీరు అక్కడ లేని కారణంగా జీవి వుండదని తేలింది.

## కొన్ని చేదు నిజాలు

**బుధగ్రహం :**

ఇది సూర్యునికి అతి సమీపంగా 58 మిలియన్‌ల కాంతి సం॥ల దూరంలో వున్నది. అక్కడ అత్యధికమై వున్న ఉష్ణోగ్రత వున్నదీ. ఈ ఉష్ణోగ్రత వలన అక్కడ ఏ వస్తువు ఘనరూపంలోనే కాదు, ద్రవ రూపంలో కూడా వుండలేదని తేలింది.

**శుక్రగ్రహం :**

సూర్యునికి 107 మిలియన్‌ల కాంతి సం॥ల దూరంలో వుంది. ఈ గ్రహాన్ని ఆవరించి దట్టంగా కార్బన్ డై ఆక్సైడ్ బొగ్గు పులుసు వాయువు మేఘాలున్నాయి. ఆ మేఘాలు మధ్యమంచు పలకలుకూడా ఉండవచ్చు. ధృక్‌తరంగాల మాట దేవుడెరుగు, రేడియో తరంగాలు కూడా ఆ దట్టమైన వాతావరణాన్ని ఛేదించుకొని శుక్రోపరితలాన్ని చేరే అవకాశం లేదనే చెప్పాలి. ఆ కారణంగా శుక్రగ్రహ రహస్యం తెలుసుకోవడం కష్టమే. కాని ఈ మధ్యకాలంలో శాస్త్రజ్ఞులు ప్రయోగాల ఫలితంగా శుక్రుడి ఉపరితలం చంద్రుని ఉపరితలంకన్నా చదునుగా వుంటుందని తేలింది. అక్కడ సముద్రాలు లేవుగాని ఎత్తైన పర్వతాలున్నట్టు తేలింది. అయితే దాని ఉపరితలం ఉష్ణోగ్రత 480 డిగ్రీల సెంటీగ్రేడ్ అంటే ఏరకమైన జీవి జీవించే అవకాశం లేదని తేలిపోయినట్టేకదా ?

**అంగారక గ్రహం :**

ఇది సూర్యునికి 227 మిలయన్ల కిలోమీటర్ల దూరంలో వుంది. అంగారక ఉపరితలం రాళ్లు, రప్పలమయం. ఆరాళ్లు కూడా వింతగా, ఎరుపు రంగులో వుంటాయి. ఆకారణంగానే అది అంగారక (నిప్పు) వర్ణంలో కనిపిస్తుంది. మన భూగ్రహం మీద వున్నట్టే అంగారక గ్రహం మీద అగ్ని పర్వతాలు, లోయలు, అగాధాలు, ధృవప్రాంతాలు, అక్కడ హిమ సమూహాలు అన్నీ వున్నాయి. ఎటొచ్చీ తేడా అంతా భూమి మీద వున్నట్లుగా నీళ్లు లేవు. కొందరు ఊహించినట్లుగా నీటి కాలువలు అసలేలేవు. నేడు అంగారక గ్రహం మీద కనిపిస్తున్న నీటి సారలు అలనాడు నోవహు కాలంలో దేవుడు జల ప్రళయం రప్పించాడు. ఆదికాండము 2:11.12 లో ఈ సంధర్భం వ్రాయబడియున్నది. దేవుడు మహాగాధ జలములన్నింటినీ, ఆకాశపు తూములన్నింటిని విప్పాడు. ఈ ఆకాశపు తూములు విప్పినపుడు అంతరిక్షంలో ఉన్న నక్షత్రాలు, గ్రహాలు తడిశాయి. నీటి ప్రవాహం వాటి మీద జరిగినది. అప్పుడు కొంత కాలం ఈ గ్రహాలమీద నీరు నిలిచిపోయింది. తర్వాత ఆవిరి అయిపోయింది. దేవుడు ఆకాశ వాకిళ్లు విస్సినప్పుడు అగాధ జలము గ్రహాలను, నక్షత్రాలను దాటి భూమి మీద ప్రవహించాయి. అలా ప్రవహించి భూమిమీద నోవహు కాలంలో జలప్రళయం వచ్చినది. వేల కిలోమీటర్లు నీటి గుర్తులు అని శాస్త్రవేత్తలు చెపుతున్నది ఇలా ఏర్పడిన వేల సంవత్సరాల నాటి సారలే గానీ నీరు నిజంగా అక్కడ ఉన్నదని కాదు. నీరు నివాసయోగ్యమైన భూమిమీద మాత్రమే దేవుడు ఉంచాడు. అంగారక గ్రహంలో కాపురం పెట్టుటకు కొన్ని ఇబ్బందులు ఎదురవొచ్చు అక్కడి ఉష్ణోగ్రత (–) 138 డిగ్రీల సెంటీగ్రేడ్ నుండి 27 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉంటోంది. సగటు (–) 40 డిగ్రీల సెంటీగ్రేడ్. ఇది అతి శీతలం కిందే లెక్క అంతటి శీతలస్థితిలో జీవి మనగలదని చెప్పడానికి వీలులేదు.

**<u>జూపిటర్ గ్రహం :</u>**

ఇది సూర్యునికి 773 మిలియన్ల కిలోమీటర్ల దూరంలో పరిభ్రమిస్తుంది. ఇందు మానవ మనుగడే దుర్లభమని చెప్పొచ్చు. పిమ్మట లెక్కలలోని గ్రహాలు, శని, యురేనస్, నెప్ట్యూన్, ఇది సూర్యునికి వరుసగా 1418, 2853,4469,

మిలియన్ల కిలోమీటర్ల దూరంలో ఉన్నవి. జీవి మనుగడకు ప్రధానమైనవి అగాధమైన జలనిధి విశాలమైన పొడినేల, అని చెప్పవచ్చు. అయితే పై గ్రహాలు వేటికి అవి లేవనే చెప్పొచ్చు. కడకు సూర్యునికి 587 మిలియన్ల కిలోమీటర్ల దూరానగల ప్లూటో గ్రహానికి కూడా అవి వున్నవో లేదోనను సంగతి మన శాస్త్ర ప్రపంచానికి యింకా తెలియదు.

అంగారకుని చందమామల్లో పెద్దది –ఫోబోస్. ఇది ఆ గ్రహానికి దాదాపు 5,830 మైళ్ళ దూరంలో వుంది. బంగాళాదుంప ఆకారంలో వుండే ఇదసలు (భూమిలో ఒక భాగం వేరై మన చందమామ ఏర్పడినట్లు) అంగారక గ్రహంలో భాగం కాదని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. విశ్వాంతరాళంలో జారిపోతున్న ఒక నక్షత్రాకారపు గ్రహగోళాన్ని అంగారక గ్రహం తన ఆకర్షణ చేతపట్టి బంధించిందని వారి అభిప్రాయం. అయితే ఆ ఫోబోస్‌కి అంగారక గ్రహానికి వున్న మధ్యదూరం క్రమంగా తగ్గిపోయి ఒకనాటికి అంగారకునిపై కూలిపోతుందని కూడా శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

ఈలాంటి పరిస్థితుల్లో రష్యా చేపట్టి ఈ ఫోబోస్ పరిశోధనలు పూర్తిగా రష్యన్లదే అనుకుంటే పొరబాటు. ఇది 12 దేశాల సమిష్ఠి కృషి ఆస్ట్రియా, బల్గేరియా, చెకోస్లేవియా, తూర్పు, పశ్చిమ జర్మనీలు, ఫ్రాన్సు దేశాలు శాస్త్ర పరిశోధనల్లో పరికరాల నిర్మాణంలో రష్యాకు తోడ్పడితే, అమెరికా నిపుణులు కొందరు తమ సలహాలను అందజేస్తారు. ఫోబోస్ పరిశోధనల్లో పాలుపంచుకోవలసినదిగా రష్యా – అమెరికాను కూడా కోరిందిగాని దీనికి కనీసం 100 మిలియన్లు డాలర్లు (మన లెక్కలో దాదాపు పదమూడు వేల కోట్ల రూపాయలు) ఖర్చవుతుందని అంచనా. అంత ఖర్చునుగాని, ఖర్చులో భాగాన్ని కాని భరించడం కష్టమన్న అభిప్రాయాన్ని అమెరికా వ్యక్తం చేసింది. అయినా అంగారక గ్రహం మీద కాలుపెట్టడంలో రష్యాదే పైచేయి అవుతుందేమో నన్నభయం మాత్రం అమెరికన్లను వేధిస్తున్న మాట నిజం. అందుకే భవిష్యత్తు కార్యక్రమాలు చేపట్టడానికి ముందు వాటికి గల అవకాశాలు పరిశీలించేందుకు 100 మిలియన్ల డాలర్లను ఒకప్పటి అమెరికా అధ్యక్షులు రోనాల్డు రీగన్

కేటాయించారు. ఇది ప్రాథమిక చర్యలకు సరిపోతుందే గాని అసలు పరిశోధనలకు సరిపోదు.

## భవిష్యత్ పరిశోధనలు

భవిష్యత్‌లో అంగారక గ్రహం గురించి ఎన్నో పరిశోధనలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 1992 సం॥లో అమెరికా "మార్స్ (అంగారక) అబ్జర్వర్‌ను ప్రయోగిస్తుంది. అంగారక గ్రహాం మీద వాహనాన్ని దింపడానికి అక్కడ వాతావరణాన్ని పరిశీలించడానికి బెలూన్లు విడుదల చేయడం ఆ ప్రయోగ లక్ష్యం 1994 లోనే బహుశా తొలిసారిగా అంగారక గ్రహా సమీపంలోంచి మనిషి ప్రయాణించగల వీలు కనిపిస్తుంది. 1998లో అమెరికా అంగారక గ్రహం మీద 'రోవర్' ప్రయోగం ద్వారా వాహనాలు నడిపే ఆలోచనలో వుంది. అదే సమయంలో అంగారక గ్రహం కక్ష్యలో రెండు స్పేస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని రష్యా ఆలోచిస్తుంది. ఈ పరిశోధనలన్నిటికి తుది లక్ష్యంగా భవిష్యత్‌లో అంగారక గ్రహం మీదకు తొలిమానవుడు అడుగు పెట్టగల అవకాశం కనిపిస్తోంది. కానీ ఆ తతొలి మానవుడు అమెరికా దేశస్థుడా ? రష్యన్ దేశస్తుడా ?

ఇలా ఒకరిని మించి మరొకరు పోటీపడి అనవసర ప్రయోగాలతో పేరుకోసమో, పరువు కోసమో డంబముగా ప్రవర్తించుట నేటి సంపన్న దేశాలకు అలావాటైపోయింది. ఉన్న నేలపై, కన్నదేశంలో ఏ ఒక్కనికి పట్టెడు అన్నం కనీసం పెట్టలేని వీరు మరో గ్రహాన్ని పోటీపడి ఆక్రమించడంలో ఎంత న్యాయముందో మీరే చెప్పాలి. వారిలో యుద్ధములును పోరాటములును దేని నుండి కలుగుచున్నవి ? వారి శరీరంలలో పోరాడు భోగేచ్ఛల నుండియే గదా ! మీరు ఆశించుచున్నారు గాని మీకు దొరుకుట లేదు. నరహత్య చేయుదురు గాని సంపాదించుకొనలేరు, పోట్లాడుదురు ? యుద్ధము చేయుదురుగాని దేవుని అడుగునందున మీకేమియు దొరుకుట లేదు. (యాకోబు 4:1,2) ఇలా మానవుడు ఉన్న దానిలో తృప్తిపడక, ఏదో కావాలని, ఏమో అయిపోతున్నట్టుగా గమనించగలం.

గ్రహాలలో మానవునికి నివాసాలకై ఒకప్రక్క ఏర్పాటులు జరిపిస్తూ మరోప్రక్క గ్రహాలకు సుదూరంగా ఎవ్వరైనా ఉంటే, అట్టి వారితో స్నేహం చేసి వాళ్లకున్న వన్నీ కోట్టేద్దామన్న వీరి మేధస్సుకు జోహార్లు చెప్పక తప్పదు. ఉన్న ఊరిలో రాబడి సరిగా లేనందున పుట్టిన నాటి నుండి ప్రతినిత్యం దోపిడిలకీ అలవాటుపడిన ఈ నరజాతికి దోచుకోవడానికి మరో జీవులు ప్రపంచమంటూ వుంటే, అక్కడికి పోయి నిండా సంపాదించుకొని పనిలో వుందామనుకుంటున్నారు. అందుకే ఈ పిచ్చి ప్రపంచం మరో అడుగు ముందుకు వేసింది.

**గ్రహాంతర జీవుల శోధనకు టెలిస్కోపు :**

గ్రహాంతర జీవులున్నారా లేదా అనే ప్రశ్న మానవాళిని చిరకాలంగా వేధిస్తూనే వుంది. ఆ ప్రశ్నకు తగిన సమాధానాన్ని పొందడానికి శాస్త్రజ్ఞులు శోధిస్తూనే వున్నారు. ఇపుడు అర్జెంటీనాలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో అస్ట్రానమీ కూడా ఆ 'శోధన' లోకి దిగుతుంది. కాలిఫోర్నియాలోని ప్లానెటరీ సోసైటీ వారిచ్చిన రేడియో రిసీవర్‌తో బాటుగా ఒక రేడియో టెలిస్కోపును ఏర్పాటు చేయాలని అర్జెంటీనా ఆశిస్తుంది. రేడియో టెలిస్కోపు నిర్మాణం పూర్తయితే డైరెక్టర్ పాల్ కొలంబ్ గారు యిక అదేపనిలో వుంటారు. అర్జెంటీనాలో రూపొందే ఈ టెలిస్కోపు ద్వారా గ్రహాంతర వాసుల కోసం విశ్వమంతా అన్వేషణ సాగుతుంది. ఇంత విస్తృత రీతిలో గ్రహాంతర వాసులకోసం అన్వేషణ జరగడం ఇదే తొలిసారి ఈ దక్షిణార్ధ భూగోళంలో రేడియో టెలిస్కోపు ఒకటి గ్రహాంతర వాసుల శోధనలో నిమగ్నమగుట ఇదే ప్రథమం.

**భూమి మీద మాత్రమే జీవం ఉన్నది :**

**యోబు 37:12,13 నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘమును సంచారం చేయును.**

**యోబు 20:5 ఆది నుండి నరులు భూమి మీద నుంచబడిన కాలము మొదలుకొని ఈలాగు జరుగుచున్నదని నీకు తెలియదా ?**

**కీర్తన 115:16 ఆకాశములు యెహోవా వశము భూమిని ఆయన నరుల కిచ్చియున్నాడు.**

**<u>యెషయా 45:18</u> ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు. ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగానుండునట్లు ఆయన దాని సృజింపలేదు. నివాస స్థలమగునట్లుగా దాని సృజించెను. ఆయన సెలవిచ్చునదేమనగా - యెహోవాను నేను మరి ఏ దేవుడును లేడు.**

## <u>ముగింపు :</u>

గ్రహాంతర జీవులు అనేది అగ్రదేశాల మేధావులు చేసిన కల్పితం అని అర్థం అవుతున్నది. సృష్టిలో ఎన్ని గ్రహాలు ఉన్నా అవి నివాసయోగ్యం కాదని, భూమి మాత్రమే నివాసయోగ్యమని బైబిల్ చెపుతుంది. భూమి అగ్రదేశాల స్వార్థానిక బలైపోతే ఆకాశం అంతరిస్తుంది. ఎగిరిపోయి నివాసం చేయటానికి ఆకాశంలో ఏ గ్రహమూ ఉండదు.

**<u>11 పేతురు 3:10-12</u> అయితే ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును. ఆ దినమున (మానవుడు ఎగిరిపోయి నివాసం చేయాలనుకుంటున్న గ్రహాలున్న) ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును. పంచ భూతములు (గాలి, నీరు, వాయువు, శూన్యం అగ్ని ఎక్కడా లేకుండా) మిక్కుటమైన వేంద్రముతో లయమైపోవును. భూమియు దాని మీద ఉన్న కృత్యములు లయమైపోవును.**

<u>భూమి ఆకాశాలు గతించితే । ఓ వెర్రి మానవుడా నీవెక్కడ ఉంటావు ??? - బైబిల్</u>

# కృపావరము(లు)

భిన్న సువార్త

ఈనాడు ప్రపంచ క్రైస్తవులలో సిద్ధాంత పరమైన సమస్యలు చాలా ఉన్నాయి. ఒకే బైబిల్, ఒకే దేవుడు, ఒకే విశ్వాసం కలిగిన క్రైస్తవులు ఒకటిగా ఉండలేకపోతున్నారు. మా విశ్వాసం వేరు, మీ విశ్వాసం వేరు, మా సహవాసం వేరు, మీ సహవాసం వేరు, మా సిద్ధాంతం వేరు, మీ సిద్ధాంతం వేరు . . . . ఇలా వేరు వేరు అభిప్రాయాలతో ఐక్యతను కోల్పోయి తండ్రియైన దేవుడ్ని దు:ఖపెడుతున్నారేగానీ క్రైస్తవుల ఐక్యతకోసం యేసుక్రీస్తు చేసిన ప్రార్ధనను నెరవేర్చటానికి ఇష్టపడడం లేదు (యోహాను 17.11).

అపవాది విభజించు పాలించు అనే సూత్రాన్ని ప్రయోగించి ఒక్కటిగా అన్నదమ్ములుగా బ్రతకవలసిన క్రైస్తవులను డినామినేషన్ ఫీలింగ్‌తో శత్రువులుగా బ్రతకటానికి ప్రేరేపిస్తున్నాడు. ఈ భేదము క్రీ. శ. 64వ సం॥లోనే క్రైస్తవుల మధ్య ప్రవేశించి ఒక్కటిగా ఉండవలసిన దేవుని సంఘం రెండు భాగాలై విడిపోయింది. అన్నదమ్ములుగా బ్రతకాల్సిన క్రైస్తవుల మధ్య కార్చిచ్చురేపి దెయ్యం ఎంత ఆత్మీయ వినాశనాన్ని సృష్టిస్తున్నాడో కన్నతండ్రికి ఎంత కడుపుకోతను కల్గిస్తున్నాడో క్రైస్తవులకు అర్ధంకావటం లేదు. ఆనాటి సంఘం విభేదాలతో ఐక్యంగా ఉండలేకపోయింది.

**<u>1 కొరింథి 1: 10-13.</u> సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను, ఏకతాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను. నా సహోదరులారా మీలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె యింటివారి వలన నాకు తెలియవచ్చెను. మీలో ఒకడు నేను పౌలువాడను, ఒకడు - నేను అపోల్లో వాడను, మరియొకడు నేను కేఫావాడను, ఇంకొకడు - నేను**

**క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము. క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీ కొరకు సిలువవేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా?**

పాత నిబంధన గ్రంధములో ఆనాటి ప్రజల మధ్య దేవునికి విరోధమైన జ్ఞానాన్ని బోధించి దేవుని పోలిక చొప్పున సృష్టింపబడిన నరులను దేవునికి శత్రువులుగా మార్చి పరిశుద్ధులుగా బ్రతకవలసిన దేవుని జనాంగాన్ని వ్యభిచారులుగా మార్చి దేవునికోసం బ్రతకవలసిన ఆనాటి ప్రజలను లోకంకోసం బ్రతికేవిధంగా ప్రేరేపించి ప్రజల మధ్య కార్చిచ్చు రగిలించి కన్నతండ్రియైన దేవుడు తన చేతులతో, తన పిల్లలను తానే చంపుకొనే భయంకరమై యున్న దుస్థితిలోనికి దేవుని నడిపించి మానవాళిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ తండ్రికి కడుపుకోతను మిగిల్చి ఈ లోకంలో వీరవిహారం చేస్తూ వున్న దెయ్యం యొక్క తంత్రం ఈనాటి క్రైస్తవులను ఎంత మాయ చేస్తున్నదో ఆలోచన చేస్తే ఆశ్చర్యం కలుగుతున్నది. భక్తుడి వేషం వేసుకొని మతం ముసుగులో మారణహోమాలు సృష్టిస్తువున్న పిశాచి వికృత స్వరూపం మానవాళికి కనబడకుండ వారి మనోనేత్రాలకు గ్రుడ్డితనం కలుగజేసి నీతిపరిచారకుడు వేషం ధరించుకొని, మానవకోటిని సమూలంగా నాశనం చేస్తున్న పైశాచిక, వికృత కరాళ నృత్యాలు దేవుని పిల్లలకు అర్థం కాకపోవటం చాలా విచిత్రంగా అనిపిస్తుంది.

సృష్టికర్తయైయున్న సర్వాధికారియైన దేవుడైయున్న యేసుక్రీస్తు దగ్గరకు వచ్చి (మత్తయి – 4వ అధ్యాయం) తనకు నమస్కారం చేయమంటున్న దెయ్యం యొక్క వికృతమైన ప్రకృతి విరుద్ధమైవున్న కోరికలను బట్టి దెయ్యం ఏమి కోరుకుంటుందో అర్థం చేసుకోవచ్చు, దీనిలో వున్న రహస్యం ఏమిటంటే దెయ్యం తన ఉనికిని, తన రూపాన్ని కనిపించనీయకుండా మర్మయుక్తముగా, ఏ బైబిలునైతే క్రైస్తవులు విశ్వసించారో ఆ బైబిలునే అర్థం కానీయకుండా చేసి యేసుక్రీస్తు బోధించిన రక్షణమార్గం అర్థం కానీయకుండా చేసి తన ఉద్దేశ్యాన్ని నెరవేర్చుకోవటమే.

దేవుడు మాట్లాడని మాటలను, సిద్ధాంతాలుగా బోధిస్తూ ఒకే బైబిలును అనుసరిస్తూ వున్న క్రైస్తవులు ఒకటిగా ఉండకుండా చేయటం, దేవుని వాక్యం మీద సందేహం కల్పించటం, నామకార్థజీవితాన్ని జీవించటానికి క్రైస్తవులను పురికొల్పటం అపవాది యొక్క నిత్యకృత్యము. 2009 సం॥ల క్రితం పిశాచిక బంధహస్తాలలో నలిగిపోతూవున్న తన పిల్లలను విడిపించాలని తండ్రియైన దేవుడు భావించి లోకకళ్యాణం కోసం బహుమానంగా ఇచ్చినదే దేవుని వాక్యం. వాక్యానికి ప్రాణం వున్నది.

**హెబ్రీ: 4-12.** **ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.**

**కీర్తన 119: 25.** **నీ వాక్యము చేత నన్ను బ్రతికించుము.**

**కీర్తన: 119-50.** **నీవాక్యమునన్నుబ్రతికించియున్నది. (వాక్యానికిప్రాణం ఉన్నది, చనిపోయిన ఆత్మలను బ్రతికిస్తుంది.)**

**యాకోబు 1:21.** **లోపల నాటబడి, మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వీకంతో అంగీకరించుడి.**

**కొలస్సి 3:16.** **క్రీస్తు వాక్యమును మీలో సమృద్ధిగా నివశింపనియ్యుడి.**

నశించిపోతూవున్న మానవాళిని రక్షించడానికి దేవుడిచ్చిన ఆత్మజ్ఞానగ్రంథం బైబిలు. ఈ బైబిలులో వ్రాయబడి వున్న మాటలను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి గాని ఏదో ఒక మాటను పట్టుకొని ఇదే కరక్టు అని వితండవాదం చేయటం జ్ఞానుల లక్షణం కాదు. అపవాది యొక్క మారురూపం దొంగబోధకుని స్వరూపం. దీనిని క్రైస్తవులు గ్రహించినప్పుడు, మోసపోరు. బెరయిసంఘస్తులు ఎలా లేఖనాలను పరిశీలించారో, అలా

పరిశోధించి చదివేవరకు దేవుని వాక్యం క్రైస్తవులకు అర్థం కాదు.

**కృపావరాలు అంటే ఏమిటి?**

దేవుని సంఘానికి ప్రారంభదినాలలో దేవుడు ఇచ్చిన అధికారాలు అని చెప్పవచ్చు. దీని వలన దేవుని సంఘం ఏర్పడాలి. యేసుక్రీస్తు సువార్త ప్రకటించబడాలి. దేవుని శక్తి ప్రబోధించబడాలి. లేఖనాలను బట్టి గమనిస్తే కృపావరములు రెండు రకాలుగా కన్పిస్తున్నాయి. ఒకటి వ్యక్తికి చెందినది.

> **అపొ॥కొ॥ 2:38. పేతురు - మీరు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.**

ఇది వ్యక్తిగత శ్రేయస్సుకోసం తోడ్పడుతుంది. ఇది కృపావరము. పాపాన్ని ఒప్పింపజేస్తుంది. రెండవది సంఘానికి చెందినది.

> **1 కొరింథి 12:4-11. కృపావరములు నానా విధములుగా ఉన్నవి గాని ఆత్మ ఒక్కడే . . . . నా నా విధములైన కార్యములు కలవుగాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే.**

అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది. ఏలాగనగా ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మననుసరించిన జ్ఞాన వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మ వలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచు వరములను, మరియొకనికి అద్భుత కార్యములు చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ భాషలను, మరియొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నవి. అయినను వీటన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకంగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు. కృపావరము అనగా పరిశుద్ధాత్మ వరము. ఒక వ్యక్తి రక్షింపబడిన తర్వాత పరిశుద్ధాత్మ

స్వాధీనములో జీవించడం మొదలుపెడతాడు. నూతన జీవితం అనుగ్రహించబడుతుంది.

**<u>11కొరింధి 5:17.</u> ఎవడైనను క్రీస్తు యేసునందున్న ఎడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను ఇదిగో క్రొత్తవాయెను.**

<u>పరిశుద్ధాత్మ చేయు పనులు</u>

**<u>ఎ) యోహాను 14-17.</u> లోకము ఆయనను చూడదు. ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు. మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడా నివసించును. మీలో ఉండును.**

**<u>బి) యోహాను 14-26.</u> ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును.**

**<u>సి) యోహాను 16:13-14.</u> అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరచును.**

**<u>డి) యోహాను 16:8.</u> పాపమును గూర్చి నీతిని గూర్చి, తీర్పును గూర్చి ఒప్పింపజేయును.**

యేసు ప్రభువు చెప్పిన మాటలలోనివి తీసుకొని పరిశుద్ధాత్మ దేవుడు బోధిస్తాడు, పరిశుద్ధాత్మ దేవునికి కుమారుడైన యేసుక్రీస్తు బోధించిన వాటికంటే ఎక్కువగా బోధించే హక్కులేనపుడు స్వంత బోధలతో క్రైస్తవుల మధ్య గలిబిలి చేసే అధికారం ఈనాటి బోధకులకు ఎవరిచ్చారో? వీరిని గురించి బైబిల్ ముందే చెప్పింది.

**1 యోహాను 4:1.** ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.

**యోహాను 16-2.** వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదురు. మిమ్మును ఆత్మీయంగా చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది. (యేసుక్రీస్తు అపొస్తలులకి అప్పగించిన బోధ లోకానికి తెలియజేయబడినది. పరిశుద్ధాత్మవరము పొందిన వ్యక్తి ఆ బోధ ప్రకారం జీవించాలి. పరిశుద్ధాత్మను పొందినవారు ఎలా జీవిస్తారో బైబిల్ చెపుతుంది).

**అపొ॥ కార్య. 1-8.** అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశమందంతటను, భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.

పరిశుద్ధాత్మ విషయంలో నేడు ఉన్న గలిబిలి అంతా ఇంతా కాదు. బైబిల్ పరిశుద్ధాత్మను పొందినవారు శక్తిని పొందుతారు అంటుంది. ఏ శక్తిని పొందుతారో ఆలోచించాలి.

**ఎ) అపవాదిని ఎదిరించే శక్తిని**

**1 యోహాను 2:14.** చిన్నపిల్లలారా మీరు తండ్రిని ఎరిగియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. తండ్రులారా మీరు ఆదినుండి యున్నవానిని ఎరిగియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. యౌవనస్థులారా మీరు బలవంతులు, దేవుని వాక్యము మీయందు నిలుచుచున్నది. మీరు దుష్టుని జయించియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను.

**బి) లోకాన్ని జయించే శక్తి**

**యాకోబు 4:4.** లోకంలో స్నేహం దేవునితో వైరము.

**1 యోహాను 2:16** లోకంలో ఉన్నదంతయు అనగా శరీరాశ, నేత్రాశ, జీవపు డంభము ఇవి తండ్రి వలన పుట్టినవి కావు.

**1 యోహాను 5:4.** దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు. లోకమును జయించిన విజయము మన విశ్వాసమే.

సి) శరీరాన్ని జయించే శక్తి

రోమా **8:6.** ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది.ఆత్మ అంటే పరిశుద్ధాత్మ మాత్రమేనా?

ఎ. తండ్రి ఆత్మ

యోహాను **4:24.** దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెననెను.

బి. ప్రభువు ఆత్మ

**11 కొరింథి 3:17.** ప్రభువే ఆత్మ; ప్రభువు యొక్క ఆత్మ యెక్కడనుండునో అక్కడ స్వాతంత్ర్యమునుండును.

సి. క్రీస్తే ప్రభువు

**11 కొరింథి 4:6.** . . . . క్రీస్తే ప్రభువని . . . ప్రకటించుచున్నాము.

డి. దేవుని వాక్యం ఆత్మ

యోహాను **6:63.** నేను చెప్పిన ఈ మాటలు ఆత్మయైయున్నవి.

ఎఫెసి **6:** దేవుని వాక్యం ఆత్మ ఖడ్గము.

ఇ. ఆదరణ కర్త:

యోహాను **16** అధ్యాయం ప్రకారం పరిశుద్ధాత్మ.

**1**యోహాను **2:1** ప్రకారం యేసుక్రీస్తు

యోహాను **14:16** ప్రకారం సత్యస్వరూపి పరిశుద్ధాత్మ.

యోహాను **14:6** ప్రకారం సత్యమంటే యేసు.

సత్యస్వరూపి అంటే క్రీస్తు స్వరూపంలో ఉన్నవాడు అని అర్థం.

**కృపావరములు సంఘమునకు చెందినవి**

ఆదిసంఘం ప్రారంభసమయంలో కృపావరాలు సంఘానికి దేవుడు అనుగ్రహించాడు. ఇప్పుడు కృపావరములు ఆగిపోయాయి. పరిపూర్ణమైన దేవుని వాక్యం రాకమునుపు కృపావరాలను సపోర్టుగా దేవుడు ఉపయోగించాడు. ఇప్పుడు సంఘం ఏర్పడింది కృపావరాలు ఆగిపోయాయి. స్వస్థత డైరెక్ట్‌గా దేవుని వలన పొందవచ్చు, మధ్యవర్తులు అవసరం లేదు. ఇప్పుడు దేవుని వాక్యమే క్రైస్తవులకు ఆధారం.

**1 కొరింధి 13:8-12. ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచిపోవును. జ్ఞానమైనను నిరర్థకమగును. మనము కొంతమట్టుకు ఎరుగుదుము, కొంతమట్టుకు ప్రవచించుచున్నాము గాని పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్థకమగును. నేను పిల్లవాడనై యున్నప్పుడు పిల్లవానివలె మాటలాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని, ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని. ఇప్పుడు అద్దములో చూచునట్టు సూచనగా చూచుచున్నాము. అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే యెరిగియున్నాను. అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుగుదును. (హెబ్రీ 2:4 తో పోల్చి చూడండి)**

మనం ఇంటికి శ్లాబ్ వేయుంచుకునేటపుడు సెంట్రింగ్ పెడతాము పై కప్పు వేస్తాము. దాదాపు 20 రోజుల తర్వాత సెంట్రింగ్ తీసేస్తాం ఆ తర్వాత ఇంటిలో నివశిస్తాము. అలాగే దేవుని సంఘం ఏర్పడుటకు సెంట్రింగ్ వంటి సపోర్టులే కృపావరాలు. అయితే కృపావరం అనేది మనిషి జీవించాయున్నంతకాలం ఉండేది. ఈతేడా గమనించకనే అపవాది చేత మోసగించబడుతున్నాము. ఇప్పుడు పరిపూర్ణమైన దేవుని వాక్యం వచ్చింది. ఇప్పుడు ఈ వాక్యం ద్వారానే రక్షింపబడాలి. ఈ వాక్యమే ఆత్మ (యోహాను 6:63).

ఆత్మను పొందడం అంటే భాషలు మాట్లాడడం అని అర్థంకాదు. ఈనాడు అనేకులు భాషలు మాట్లాడితేనే దేవుని రాజ్యానికి వెళతారని బోధిస్తున్నారు. ఆత్మలేనివాడు నావాడు కాదు అని వ్రాయబడియున్నది కాబట్టి ఆత్మను పొందాలని పొందియున్న ఆత్మ మీద అనుమానం కల్గిస్తున్నారు. ఏ ఆత్మను పొందాలి. తండ్రియైన దేవుని ఆత్మనా? కుమారుడైన క్రీస్తు ఆత్మనా? ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మనా? ఆత్మయైయున్న వాక్యము అనే ఆత్మనా? ఏ ఆత్మను పొందాలి? ఆత్మలేనివాడు నావాడు కాదు అన్నాడుగానీ, పరిశుద్ధాత్మలేనివాడు నావాడు కాదు అని బైబిల్‌లో ఎక్కడైనా వ్రాయబడి యున్నదా? ఆలోచించండి. భాషలైనను నిలిచిపోవునని, పరిపూర్ణమైన దేవుని వాక్యం వచ్చినపుడు అపరిపూర్ణమైన కృపావరాలు ఆగిపోతాయి అని బైబిల్ చెపుతుంటే, ఆగిపోయిన కృపావరాలను ఇంకా కొనసాగించే ఈనాటి బోధకులు దేవుని వాక్యాన్ని గౌరవిస్తున్నట్టా? బజారున వేలం వేస్తున్నట్టా? లేఖనాలతో వీరికి పనిలేదా? ప్రవచనం ఒక్కసారే నెరవేరుతుంది. యేసు జన్మించాలి అనే ప్రవరచాలు వేలకొలది పాతనిబంధనలో వ్రాయబడియున్నాయి. యేసు ఎన్నిసార్లు పుట్టాడు? రోజూ పుడుతూనే యున్నాడా? యేసు చనిపోవాలని ప్రవచనాలు వేలకొలది యున్నాయి. ఎన్నిసార్లు యేసు చనిపోయాడు రోజూ చనిపోతున్నాడా? ఈ ప్రవచనాలు ఒక్కసారే నెరవేరినపుడు యోవేలు ప్రవచనం ఎన్నిసార్లు నెరవేరాలి? రోజూ నెరవేరాలా?

<u>మరణకరమైన పాపం</u>

**<u>మత్తయి 12:31, 32.</u> కాబట్టి నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు చేయు ప్రతి పాపమును, దూషణయు వారికి క్షమింపబడును గాని ఆత్మ విషయమైన దూషణకు పాపక్షమాపణ లేదు. మనుష్యకుమారునికి విరోధముగా మాటలాడువానికి పాపక్షమాపణ కలగదు గాని, పరిశు ద్ధాత్మకు విరోధముగా మాటలాడువానికి ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను పాపక్షమాపణ లేదు.**

పొందిన ఆత్మను పొందలేదు అని భ్రమ, అనుమానం కల్పించటమే పరిశుద్ధాత్మ దూషణ అని బైబిల్ బోధిస్తుంది.

**<u>అ పో॥ కా॥ 2:38.</u> పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.**

పై వాక్యం ప్రకారం పరిశుద్ధాత్మను ఒకవ్యక్తి బాప్తీస్మం పొందినపుడే పొందుతాడు.

యేసుక్రీస్తు ఏమైతే బోధించాడో అదే సర్వసత్యము. ఆ మాటలే ఆత్మయు, జీవము (యోహాను 6:63) ఆ మాటల ద్వారానే రక్షణ.

**<u>రోమా 10:7.</u> వినుట వలన విశ్వాసం కలుగును. వినుట క్రీస్తు గూర్చిన మాట వలన.**

<u>దేవుడు అప్పగించిన బోధ</u>

**<u>యూదా. 3(వ)</u> పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించబడిన బోధ నిమిత్తం పోరాడాలి.**

**<u>గలతి 1: 11, 12.</u> సహోదరులారా, నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచన ప్రకారమైనది కాదని మీకు తెలియజెప్పుచున్నాను. మనుష్యుని వలన దానిని నేను పొందలేదు. నాకెవడును దాని బోధింపను లేదుగాని యేసు క్రీస్తు బయలుపరచుట వలననే అది నాకు లభించినది.**

**(1 తిమోతి. 1:8. గమనించండి)**

**<u>1థెస్సలోనిక 2:13.</u> ఆ హేతువుచేతను, మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మా వలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది.**

**2 థెస్సలోనికి 3:6. సహోదరులారా, మా వలన పొందిన బోధన ప్రకారముకాక అక్రమముగా నడుచుకొను ప్రతి సహోదరుని యొద్దనుండి తొలగిపోవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మీకు ఆజ్ఞాపించుచున్నాము.**

**రోమా 2:16. ఆయన ప్రతివానికి వాని వాని క్రియలచొప్పున ప్రతిఫలమిచ్చును.**

<u>భిన్న సువార్త</u>

మార్కెట్‌లోనికి ఒక ప్రాడక్ట్ వచ్చినపుడు వెంటనే డూప్లికేట్ వస్తుంది. దానిని నకిలీ అంటారు. ప్రపంచంలో అన్నీ కల్తీ కలిసి నకిలీలు రాజ్యమేలుతున్నాయి. ఒక్క తల్లిపాలు తప్ప అన్నీ నకిలీయే అని చెప్పవచ్చు. ఇంకా ఒరిజినల్ కంటే నకిలీయే అందంగా ఉంటుంది. ఇది లోకం తీరు. అయితే నరులకు బ్రతికించటానికి దేవుడిచ్చిన సువార్త కూడా కల్తీ చేయబడినది అంటే నమ్మలేము అనే పరిస్థితి క్రైస్తవ్యంలో ఏర్పడినది. కానీ కల్తీ సువార్త వచ్చిందని పౌలు వ్రాస్తున్నాడు. క్రీ.శ. 64వ సం॥లోనే సువార్త కల్తీ చేయబడినదంటే ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. కల్తీ ఆహారం తింటే రోగాలొస్తాయి, ప్రాణాలకు ప్రమాదము. అలాగే ఆత్మను రక్షించే సువార్త కల్తీ చేయబడితే ఆత్మకు రోగాలు రావా ? ఆత్మ చనిపోదా ? ఆలోచించండి.

**<u>గలతి 1: 6-9.</u> క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు......... మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక, మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల**

చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవునుగాక.

11 కొరింథి 11:2-4. దేవాసక్తితో మీయెడల ఆసక్తి కలిగియున్నాను. ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని గాని; సర్పము తనకుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులను చెరపబడి, క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రతనుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను. ఏలయనగా వచ్చినవాడెవడైనను మేము ప్రకటింపని మరియొక యేసును ప్రకటించినను, లేక మీరు పొందని మరియొక ఆత్మను మీరు పొందినను అంగీకరింపని మరియొక సువార్త మీరు అంగీకరించినను, ............

1 తిమోతి 1:3. నేను మాసిదోనియా వెళ్లుచుండగా సత్యమునకు భిన్నమైన బోధచేయవద్దనియు, కల్పనా కథలును మితము లేని వంశావళులును, విశ్వాససంబంధమైన దేవుని యేర్పాటుతోకాక వివాదములతోనే సంబంధముకలిగియున్నవి. గనుక, వాటిని లక్ష్యపెట్టవద్దనియు, కొందరికి ఆజ్ఞాపించుటకు నీవు ఎఫెసులో నిలిచియుండవలెనని నిన్ను హెచ్చరించిన ప్రకారము ఇప్పుడును హెచ్చరించుచున్నాను.

అసలు సువార్త

అపొ॥ 4:12. మరి ఎవనివలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరియ ఏ నామమున రక్షణ పొందలేము అనెను.

1 కొరింథి 3:11. వేయబడినది తప్ప; మరియొక పునాది ఎవడును వేయనేరడు. ఈ పునాది యేసుక్రీస్తే.

తీతు 2:11. ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని

**కృప ప్రత్యక్షమైనది.**

**<u>తీతు 3:5.</u> మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.**

**<u>రోమా 4:25.</u> ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను.**

పాపియైన మానవుడు మార్పుపొందాలి, నిత్య రాజ్యాన్ని చేరుకోవాలి అనేదే దేవుని యొక్క ముఖ్య ఉద్దేశ్యం. దీనిని మార్చి సిద్ధాంతపరమైన అర్థం కాని ఫిలాసఫీని అమాయకులైన క్రైస్తవుల మధ్య బోదిస్తూ క్రైస్తవులను భక్తి ముసుగులో తమని తాము నాశనం చేసుకునే దుస్థితిని అపవాది కల్పిస్తున్నాడు. ఇదే అపవాది తంత్రం.

**<u>1యోహాను 4:1.</u> ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలులోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**<u>2 కొరింథి 11: 13-15.</u> ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**<u>1 తిమోతి 4:1, 2.</u> అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.**

**<u>యాకోబు 3:15.</u> ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

**<u>యోహాను 16:2.</u> వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదరు; మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొనుకాలము వచ్చుచున్నది.**

## <u>ముగింపు</u>

**<u>2 తిమోతి 2:19.</u> ప్రభువు నామములో ఒప్పుకొను ప్రతివాడు దుర్నీతి నుండి తొలగిపోవును.**

పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించబడిన బోధ దేవుని వాక్యం. ఈ వాక్యంలో సొంతంగా ఒక మాటను కలుపడానికి వీలులేదు. తీసివేయడానికి వీలులేదు. బైబిలుకు బైబిలే సమాధానం చెప్పాలి. యేసుక్రీస్తు బోధించిన బోధలు పరిశుద్ధాత్మ దేవుడు మానవాళికి బోధిస్తున్నాడు. అపొస్తలులకు ఈ బోధ అప్పగించబడినది. ఈ బోధను మార్చి బోధించువాడు శాపగ్రస్తుడు (గలతి 1: 6-9).

గమనించండి ...

## ప్రవచనం అంటే బైబిల్ :

**<u>2 పేతరు 1:20</u> ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను.**

**<u>ప్రకటన : 22:10</u> మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను. - ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములకు ముద్రవేయ వలదు; కాలము సమీపమైయున్నది.**

**<u>ప్రకటన 22:18,19</u> ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను**

**వినుప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపినయెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసవేసినయెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధపట్టణములోను వానికి పాలు లేకుండా చేయును.**

ప్రవచనం అంటే దేవుని వాక్యం. ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకు అనేక మంది భక్తులు ప్రవచించారు. వీళ్లు క్రీస్తును గూర్చి మాత్రమే ప్రవచించారు. నువ్వు కడుపునొప్పితో వచ్చావు, అప్పుల బాధతో వచ్చావు, ఆత్మహత్య చేసుకోవాలనుకుంటున్నావు. ఈ విధంగా ప్రవచించిన భక్తులు బైబిల్‌లో ఎక్కడ కన్పించరు. నేటి సమాజములో వీళ్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. వీళ్లు ఎవరో వాక్యపు వెలుగులో తెలుసుకోండి. ఆమేన్ !

# దేవుడు లేని దేవాలయము

దేవుని ఇంటిని ఆక్రమించిన దెయ్యం

పాత నిబంధనకాలంలో దేవుడు ప్రత్యక్షగుడారంలో దేవుని జనాంగంతో మాట్లాడాడు. తనకు మందిరం కావాలని దేవుని కోరికను యూదా జనుల మధ్య వ్యక్తం చేశాడు. 12 గోత్రాలవారు విశ్రాంతి దినమును ఆచరించాలని, వారి మధ్య దేవుడు నివాసం చేయాలని వారు దేవుని సహవాసంలో అభివృద్ధిచెందాలని దేవుని ఆశ. అందుకనే దేవుడు వారి మధ్య మందిరాన్ని కట్టమని ప్రేరేపించాడు.

నిర్గమ. 25:8 నేను వారిలో నివశించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలము నిర్మింపవలెను. ఈ పరిశుద్ధస్థలము బైబిల్‌లో అనేక పేర్లతో పిలవడం జరిగినది. నిర్గమ 39:33లో గుడారం అని, లేవి 1:1లో ప్రత్యక్ష గుడారం అని, 1దిన. 21:29లో యెహోవా నివాస గుడారం అని పిలిచారు.

## <u>పాతనిబంధనలో మందిరం</u>

భూమికి, ఆకాశములకు ప్రభువైన దేవుడు తనకు మందిరం కావాలని తన కోరికను దావీదుతో చెప్పాడు.

**2సమూయేలు. 7:12.నీ దినములు సంపూర్ణమగునపుడు నీవు నీ పితరులతో నిద్రించిన తర్వాత నీ సంతతిని హెచ్చించి, రాజ్యమును అతనికి స్థిరపరచెదను, అతడు నా నామ ఘనత కోసం ఒక మందిరమును కట్టించును.**

**1రాజులు 6:1-14 అయితే ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశములోనుండి బయలుదేరి వచ్చిన నాలుగువందల ఎనిమిదవ సంవత్సరమందు, అనగా సోలొమోను ఇశ్రాయేలు ఏలిన నాలుగవ సం॥రమందు జీప్ అనడివ మాసమున అతడు యెహోవా మందిరమును కట్టింపనారంభించెను. రాజైన సోలోమోను యెహోవాకు కట్టించిన మందిరము అరువది మూరల**

**పొడుగును, ఇరువది మూరల వెడల్పును, ముప్పది మూరల ఎత్తుగలదై యుండెను. పరిశుద్ధ స్థలము ఎదుటనున్న ముఖమాటపము మందిరము యొక్క వెడల్పును బట్టి యిరువది మూరల పొడవు, మందిరము ముందర అది పదిమూరల వెడల్పు అతడు మందిరమునకు విచిత్రమైన పనితో చేయబడిన అల్లిక కిటికీలను చేయించెను. మరియు మందిరపు గోడచుట్టు గదులు కట్టించెను. మందిరపు గోడలకును, పరిశుద్ధ స్థలమునకును, గర్భాలయమునకును చుట్టు నలుదిశల అతడు గదులు కట్టించెను. క్రింది అంతస్తుగది అయిదుమూరల వెడల్పు, మధ్య అంతస్తుగది ఆరు మూరల వెడల్పు, మూడవ అంతస్తు గది యేడు మూరల వెడల్పు, ఏమనగా దూలములు మందిరపు గోడలోపల ఆనకుండా మందిరపు గోడ చుట్టు బయటి తట్టున చిమ్మిరాళ్ళు ఉంచబడెను. అయితే మందిరము కట్టు సమయమున అది ముందుగా సిద్ధపరచి తెచ్చిన రాళ్ళతో కట్టబడెను. మందిరము కట్టు స్థలమున సుత్తె, గొడ్డలి మొదలైన యినుప పనిముట్ల ధ్వని ఎంత మాత్రము వినబడలేదు. మధ్య అంతస్తుకు తలుపు మందిరపు కుడి పార్శ్వమున ఉండెను.** మధ్య అంతస్తు గదికిని, మధ్య అంతస్తు గదిలో నుండి మూడవ అంతస్తు గదికిని ఎక్కిపోవుటకు చుట్టును మెట్ల చక్రముండెను. ఈ ప్రకారము అతడు మందిరమును కట్టించుట ముగించి మందిరమును దేవదారు దూలములతోను, పలకలతోను కప్పించెను. మరియు మందిరమునకు చుట్టు గదులను కట్టించెను. ఇవి అయిదు మూరల ఎత్తుగలవై దేవదారు దూలముల చేత మందిరముతో దిట్టముగా సంధింపబడెను. అంతలో యెహోవా వాక్కు సొలోమోనుకు ప్రత్యక్షముగా యీలాగు సెలవిచ్చెను. ఈ మందిరమును నీవు కట్టించుచున్నావే. నీవునా కట్టడలను న్యాయవిధులను అనుసరించి నడుచుకొనుచు, నేను నియమించిన ఆజ్ఞలన్నిటిని గైకొనిన యెడల నీ తండ్రియైన దావీదుతో నేను చేసిన వాగ్దానమును నీ పక్షముగా సిద్ధపరచెదను. నా జనులైన ఇశ్రాయేలీయులను విడిచిపెట్టక నేను వారిమధ్య నివాసము చేసెదను. ఈ ప్రకారము సోలోమోను మందిరమును కట్టించి ముగించెను.

సొలోమోను ఈ మందిరాన్ని క్రీ.పూ. 966లో కట్టించాడు. అయితే రాజైన యెహూయాకీను అవిధేయత వలన క్రీ.పూ. 586 సం॥లో యెరుషలేములో సొలోమోను కట్టించిన మందిరం ధ్వంసం చేయబడినది. శిథిలం చేయబడినది.

**2రాజులు 24:8, 9. యెహోయాకీను ఏలనారంభించినప్పుడు పదునెనిమిదేండ్లవాడై యెరూషలేమునందు మూడు మాసములు ఏలెను. యెరూషలేమువాడైన ఎల్నాతాను కుమార్తెయగు నెహుష్తా అతని తల్లి. అతడు తన తండ్రి చేసినదానంతటి ప్రకారముగా యెహోవా దృష్టికి చెడునడత నడిచెను.**

*శిథిలం చేయుట:*

**(13వ) మరియు అతడు యెహోవా మందిరపు ధననిధిలోనున్న పదార్థములను, రాజు ఖజానాలోనున్న సొమ్మును, పట్టుకొని ఇశ్రాయేలు రాజైన సొలోమోను యెహోవా ఆలయమునకు చేయించిన బంగారపు ఉపకరణములన్నిటిని యెహోవా సెలవిచ్చిన మాటచొప్పున తునకలుగా చేయించి యెత్తికొనిపోయెను.**

*అగ్నితో కాల్చుట:*

**2రాజులు 25:8 మరియు బబులోను రాజైన నెబుకద్నెజరు ఏలుబడిలో పందొమ్మిదవ సంవత్సరమందు అయిదవనెల యేడవ దినమున రాజదేహసంరక్షకులకు అధిపతియు బబులోను రాజు సేవకుడునగు నెబూజరదాను యెరూషలేమునకు వచ్చి . . . . . యెరుషలేమును కాల్చివేసెను.**

**2దిన. 36:19. అదియుగాక కల్దీయులు దేవుని మదిరమును తగులబెట్టి, యెరూషలేము ప్రాకారమును పడగొట్టి, దానియొక్క నగరులన్నిటిని కాల్చివేసిరి. దానిలోని ప్రశస్తమైన వస్తువులన్నిటిని బొత్తిగా పాడుచేసిరి.**

కర్కెమిష్ యుద్ధం తర్వాత ఇది జరిగినది. (2దిన. 35=20, యిర్మియ 46:1, 2) అప్పటి నుండి యూదారాజ్యం బబులోను రాజ్యము యొక్క చెప్పుచేతల్లో ఉన్నది. కర్కెమిష్ యుద్ధము క్రీ.పూ. 605లో జరిగినది. ఇది పురాతన ప్రపంచ చరిత్రలో బహునిర్ణయాత్మక యుద్ధాలలో ఒకటి. ఇది యోషీయారాజు

మరణించిన నాలుగు సంవత్సరాలకు జరిగింది. (యిర్మీయా 46:2). ఇది దేవుని ఆలయం. తన పేరు, తన సన్నిధి ఉండేందుకు దేవుడు ఎన్నుకున్న చోటు, యూదా ప్రజలు పవిత్రమైన దేవుని సన్నిధిని అవమానించారు. మందిరాన్ని దుర్వినియోగం చేసి అపవిత్రపరిచారు. కాబట్టి దానిని నాశనం చెయ్యమని దేవుడే నెబుకద్నెజరును పంపించాడు.

ప్రవచనం:

**యిర్మీయా 17:27అయితే మీరు విశ్రాంతిదినమును ప్రతిష్ఠదినముగా నెంచి, ఆ దినమున బరువులు మోసికొనుచు యెరూషలేము గుమ్మములో ప్రవేశింపకూడదని నేను చెప్పిన మాట మీరు విననియెడల నేను దాని గుమ్మములలో అగ్నిరగులబెట్టెదను. అది యెరూషలేము నగరులను కాల్చివేయును, దానిని ఆర్పుటకు ఎవరికినీ సాధ్యము కాకపోవును.**

నెరవేర్పు:

**యిర్మీయా 52:12, 13, 14 అయిదవ నెల పదియవ దినమున, అనగా బబులోను రాజైన నెబుకద్రెజరు ఏలుబడియందు పందొమ్మిదవ సంవత్సరమున బబులోను రాజు ఎదుట నిలుచు నెబూజరదానను రాజదేహ సంరక్షకుల అధిపతియెరూషలేమునకు వచ్చెను. అంతట యెహోవా మందిరమును రాజునగరును యెరూషలేములోని గొప్పవారి యిండ్లన్నిటిని కాల్చివేసెను. మరియు రాజదేహసంరక్షకుల యధిపతితో కూడ నుండిన కల్దీయుల సేవా సంబంధులందరు యెరూషలేము చుట్టునున్న ప్రాకారములన్నిటిని పడగొట్టిరి.**

దేవుడు అవిధేయతను ఓర్చుకోడు. అవిధేయత వలననే ఆదాము, హవ్వలు ఏదేను వనం నుండి త్రోసివేయబడ్డారు, జలప్రళయంలో ఆనాటి ప్రజలు లయమైపోయారు. దేవుడు పాపిని ప్రేమిస్తున్నాడు గానీ పాపాన్ని ద్వేషిస్తున్నాడు.

## మందిరము యొక్క ప్రాముఖ్యత

**2 దిన. 29: 27-30.** బలిపీఠము మీద దహనబలులు అర్పించుడని హిజ్కియా ఆజ్ఞాపించెను. దహనబలి యర్పణ ఆరంభమగుటతోనే బూరలు ఊదుటతోను ఇశ్రాయేలు రాజైన దావీదు చేయించిన వాద్యములను వాయించుటతోను యెహోవాకు స్తుతిగానము ఆరాంభమాయెను. అంతసేపును సర్వసమాజము ఆరాధించుచుండెను. గాయకులు పాడుచుండిరి. బూరలు ఊదువారు నాదము చేయుచుండిరి. దహనబలియర్పణ సమాప్తమగు వరకు ఇదియంతయు జరుగుచుండెను. వారు అర్పించుట ముగించిన తరువాత రాజును అతనితో కూడనున్న వారందరును తమతలలు వంచి ఆరాధించిరి. దావీదును దీర్ఘదర్శియగు ఆసాపును రచించిన శ్లోకములను ఎత్తి యెహోవాను స్తుతించుడని రాజైన హిజ్కియాయును అధిపతులును లేవీయులకు ఆజ్ఞాపింపగా వారు సంతోషముతో స్తోత్రములు పాడి తలవంచి ఆరాధించిరి.

**2దిన. 7:15, 16.** ఈ స్థలమందు చేయబడు ప్రార్థన మీద నా కనుదృష్టి నిలుచును. నా చెవులు దానిని ఆలకించును. నా పేరు ఈ మందిరమునకు నిత్యము ఉండునట్లుగా నేను దాని కోరుకొని పరిశుద్ధ పరచితిని నా దృష్టియు నా మనస్సును నిత్యము దాని మీద నుండును.

**2దిన. 7: 2-4.** యెహోవా తేజస్సుతో మందిరము నిండినందున యాజకులు అందులో ప్రవేశింపలేకయుండిరి. అగ్నియు యెహోవా తేజస్సును మందిరము మీదికి దిగగా చూచి ఇశ్రాయేలీయులందరును సాష్టాంగ నమస్కారము చేసి యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరము ఉండునని చెప్పి ఆయనను ఆరాధించి స్తుతించిరి. రాజును, జనులందరును యెహోవా ఎదుట బలులు అర్పించిరి. దేవుని మందిరము దేవుని తేజస్సుతో నిండియుండునది. దేవుడు కోరుకుని ఆయన కనుదృష్టి ఉండునది. పాతనిబంధనలో ఐరోన్ (గ్రీకులో ౹వవఎజూశ్రీవ) అనే మాటకు సునగోగు, గుడి, మందిరం అనే అర్థాలు వస్తాయి. ౹ాలో ఇది పూర్తిగా అక్షర అర్థమే.

ఆపద సంభవించినపుడు కొంతమంది దుష్టమార్గంలో ఎక్కువగా నడుస్తారు. ఆపద ఎందుకొచ్చిందో విచారింపరు.

**<u>యిర్మియా 5:3.</u> యెహోవా యథార్థత మీదనే గదా నీవు దృష్టి యుంచుచున్నావు. నీవు వారిని కొట్టితివిగాని వారికిదు:ఖము కలుగలేదు. వారిని క్షీణింపజేసియున్నావు గాని వారు శిక్షకు లోబడ నొల్లకున్నారు. రాతికంటే తమ ముఖములను కఠినముగా చేసికొనియున్నారు.**

**మళ్లుటకు సమ్మతింపరు.**

కొంతమంది ఆపద సంభవించినపుడు దేవుడి దగ్గర సమాధానం వెదుకుతారు. కష్టమనేది దేవుని వెదికేలా చేస్తుంది.

**కీర్తన. 18:4-6. మరణపాశములు నన్ను చుట్టుకొనగను, భక్తిహీనులు వరద పొర్లువలెను మీదపడి బెదిరింపగను, పాతాళపు పాశములు నన్ను అరికట్టగను మరణపు ఉరులు నన్ను ఆవరింపగను. నా శ్రమలో నేను యెహోవాకు మొఱ్ఱపెట్టితిని నా దేవునికి ప్రార్ధన చేసితిని. ఆయన తన ఆలయములో ఆలకించి నా ప్రార్ధన అంగీకరించెను. నా మొఱ్ఱ ఆయన సన్నిధిని చేరి ఆయన చెవులజొచ్చెను.**

**కీర్తన. 116:3, 4 మరణబంధములు నన్ను చుట్టుకొని యుండెను, పాతాళపు వేదనలు నన్ను పట్టుకొని యుండెను. శ్రమయు, దు:ఖమును నాకు కలిగెను. అప్పుడు యెహోవా, దయచేసి నా ప్రాణమును విడిపింపుమని యెహోవా నామమును బట్టి నేను మొఱ్ఱపెట్టితిని.**

కష్టకాలంలో మనుషులు ప్రవర్తించే విధానం ద్వారా వారి ఆత్మీయస్థితులను అర్థం చేసుకోవచ్చు. సంతోషం అనేది ఆత్మీయంగా జీవించేవారికి శోధనలాంటిది. ప్రసంగి 2=1. కానీ నిన్ను సంతోషముచేత శోధించిచూతును; అయితే అదియు వ్యర్థ ప్రయత్నమాయెను.

*<u>భక్తుల ఆలోచనలు</u>*

**కీర్తన 48:9 (కోరహుకుమారులు) దేవా నీ ఆలయంలో నీ కృపను ధ్యానించితిమి.**

**కీర్తన 84:10నీఆవరణములోఒక్కదినముగడుపుటవేయిదినములకంటే శ్రేష్టము.**

**కీర్తన27:4(దావీదు)నాజీవితకాలమంతయునేనుయెహోవామందిరంలో నివశింపగోరుచున్నాను.**

**ఆది. 48:16. (యాకోబు) నిశ్చయముగా దేవుడు ఈ స్థలమందున్నాడు. ఇది దేవుని మందిరమేగాని వేరొకటి లేదు. పరలోకపు గవిని ఇదే.**

## క్రొత్త నిబంధనలో - దేవుని మందిరము

క్రొత్త నిబంధనలో మందిరాన్ని ఎక్లీషియా అంటారు. అంటే A Group of gathering అని అర్థం. అనగా నాలుగు గోడల మందిరము కాదు.

ముత్తయి. 16:18 మరియు నీవు పేతురువు: ఈ బండమీద నా సంఘమును కట్టుదును పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.

క్రొత్త నిబంధనలో మొట్టమొదటిసారిగా సంఘం అనే మాట కనిపిస్తుంది. దీనికి గ్రీకుపదం ఎక్లీషియా దీని అర్థం బయటకు పిలవబడిన అనే అర్థం కూడా వస్తుంది. లోకంలో వున్న జనులను లోకంనుండి బయటకు పిలవటం ప్రత్యేకంగా దేవుని జనులుగా వుండుటకు ఆహ్వానించటం ఈ సంఘం యొక్క ఉద్ధేశ్యం.

**1 పేతురు 2:9అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.**

**2 కొరింది 6:17,18 మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము. అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును. వారు నా ప్రజలునైయుందురు. కావున మీరు వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకంగా ఉండుడి. అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు**

చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును. మీకు తండ్రినైయుందును మీరు నాకు కుమారులను, కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు.

<u>రోమా 8:30</u> మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను. ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను; ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను.

ఈవిధంగా లోకంనుండి వేరుచేయబడి ప్రత్యేక జనాంగముగా దేవుని ఆరాధించే ప్రజలుగా జీవించాలనేది దేవుని సంకల్పం.

<u>*1కొరింధి 3:16*</u> మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుడు ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా?

<u>*1కొరింధి 6:19*</u> మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడె, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా?

<u>*2కొరింధి 6:18*</u> మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము. అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును. నేను వారి దేవుడనై యుందును. వారు నా ప్రజలైయుందురు. కావున మీరు వారి మధ్య నుండి, బయలువెదలి ప్రత్యేకముగా ఉండుడి. అపవిత్రమైనదానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును. మీకు తండ్రినైయుందును. మీరు నాకు కుమారులను, కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు.

<u>మనమే ఆయన మందిరము</u>

**1పేతురు 2:5.** యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మసంబంధమైన బలులర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు మీరును సజీవమైన రాళ్లవలె నుండి ఆత్మసంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు.

ఎఫెసీ **2:19-22** కాబట్టి మీరిక మీదట పరజనులను పరదేశులునై

యుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులను దేవుని యింటివారునైయున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తలులును ప్రవక్తలును వేసినపునాది మీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది. ఆయనలో మీరుకూడా ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమైయుండుటకు కట్టబడుచున్నారు.

హెబ్రీ **3:6.** అయితే క్రీస్తు కుమారుడై యుండి ఆయన యింటి మీద నమ్మకముగా ఉన్నాడు. ధైర్యమును నిరీక్షణవలన ఉత్సాహమును తుదముట్టుకు స్థిరముగా చేపట్టినయెడల మనమే ఆయన యిల్లు.

**1** కొరింథి **3:9.** మేము దేవుని జత పనివారమై యున్నాము. మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునైయున్నారు.

## సంఘము డిజైన్

<u>శిరస్సు క్రీస్తే:</u>

<u>కొలస్సీ **1:18**</u>. సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు. ఆయన అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను.

<u>ఎఫెసీ **1:22.**</u> మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను.

<u>పిలిప్పీ **2:9-11**</u>. అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్నవారిలోగాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లు, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసు క్రిస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయన అనుగ్రహించెను.

<u>శరీరము:</u>

కొలస్సీ **2:19......** తాను చూచిన వాటిని గూర్చి గొప్పగా చెప్పుకొనుచు తన శరీరసంబంధమైన మనస్సు వలన ఊరక ఉప్పొంగుచు, శిరస్సును

**హత్తుకొనని వాడెవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి, ఆ శిరస్సు మూలముగా సర్వ శరీరము కీళ్లచేతను నరముల చేతను పోషింపబడి అతుకబడినదై, దేవుని వలన కలుగు వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది.**

**<u>రోమా 12:5</u> . . . ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమైయున్నాము.**

**<u>1 కొరింథి 10:17.</u> మనమందరము ఆ యొక్కటే రొట్టెలో పాలు పుచ్చుకొనుచున్నాము. రొట్టె ఒక్కటే గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమైయున్నాము.**

**<u>యోహాను 17:11.</u> నేనికను లోకములో ఉండను గాని మీరు లోకములో ఉన్నారు. నేను నీ యొద్దకు వచ్చుచున్నాను. పరిశుద్ధుడవైన తండ్రీ మనము ఏకమైయున్నలాగున వారును ఏకమైయుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము.**

**<u>1 కొరింథి 12:20.</u> అవయవములు అనేకములైనను శరీరము ఒక్కటే.**

## సంఘం యొక్క ఉనికి:

**ఎఫెసీ 2:20, 21, 22 క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తులులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు. ప్రతికట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరుకూడా ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు.**

**<u>1పేతురు 2:6</u> ఇదిగో నేను ముఖ్యమును, ఏర్పరచబడినదియు, అమూల్యమగు మూలరాతిని సీయోనులో స్థాపించుచున్నాను. అయినయందు విశ్వాసముంచువారు ఏమాత్రం సిగ్గుపడరు.**

క్రైస్తవులు దేవుని ఇల్లు, దేవుని ఆలయం (1 కొరింథి 3:16; 6, 19; 1ఎతురు 2:4) క్రైస్తవులు దేవుని సంతానం (ఎఫెసీ 1:5-10) దేవుని వారసత్వం, దేవుని కుమారుని శరీరం (ఎఫెసీ 1:23) దేవునిచే సృష్టించబడినవారు (ఎఫెసీ 2:10).

## దేవుని ఇంటి పైన దెయ్యం పెత్తనం

దేవుడు ఇల్లుకట్టుకున్నాడు. తాను నివాసం చేయడానికీ, అయితే దేవుని సొత్తు, దెయ్యం తనది అనటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. భూమి ఆకాశములు యెహోవావి.

**యెషయా 45:18 ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు. ఆయనభూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా ఉండునట్లు ఆయన దాని సృజింపలేదు. నివాస స్థలమగునట్లుగా దాన్ని సృజించెను. ఆయన సెలవిచ్చునదేమనగా యెహోవాను నేనే మరి ఏ దేవుడును లేడు.**

## అపవాది భూమి తనది అని అంటున్నాడు.

**యాకోబు.4:6 ఈ అధికారమంతయు, ఈ రాజ్యముల మహిమయు నీకిత్తును, అది నాకప్పగింపబడియున్నది. అదెవనికి నేను ఇయ్యగోరుదునో వానికిత్తును.**

మానవుడు దేవుని ఆలయం (1కొరింధి 3:16) అని బైబిలు చెప్తుంటే దెయ్య మనిషి తనవాడు అంటుంది. అంటే దేవుడు కట్టుకున్న ఇల్లు తనది అంటుంది.

**మత్తయి 12:43, 44. అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదిలిపోయిన తరువాత అది విశ్రాంతి వెదుకుచు నీరులేని చోట్ల తిరుగుచుండును. విశ్రాంతి దొరకనందున నేను వదిలివచ్చిన నా యింటికి వెళ్లుదుననుకొని వచ్చి, ఆయింట ఎవరును లేక అది ఊడ్చి అమర్చియుండుట చూచి, వెళ్లి తనకంటె చెడ్డవైన మరి ఏడు దయ్యములను వెంటబెట్టుకొని వచ్చును. అవి దానిలో ప్రవేశించి అక్కడనే కాపురముండును.**

<u>దెయ్యానికి దేవుని ఇంటిమీద అధికారం ఎవరిచ్చారు?</u>

మానవులే. మనుషులు తమ హృదయంలో నివాసం చేయాలని కలలుగన్న యేసుని బయటకు నెట్టి వేశారు. దెయ్యాన్ని హృదయంలోనికి ఆహ్వానించారు. దెయ్యాన్ని చోటు ఇవ్వవద్దని బైబిలు చెప్తున్నా మానవులు హృదయంలో దెయ్యానికి సింహాసనం వేసి కూర్చోబెట్టారు.

**మార్కు 7:22, 23. నరహత్యలును, వ్యభిచారములును, లోభములును, చెడు తనములును, కృత్రిమమును, కామ వికారమును మత్సరమును, దేవదూషణయు, అహంభావమును, అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలి నుండియే బయలువెళ్ళి, మనుష్యుని అపవిత్రపరచునని ఆయన చెప్పెను.**

## దేవుని ఇంటిని ఆక్రమించిన దెయ్యం

**2 థెస్సలోనిక 2:4. ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో దానినంతటిని ఎదిరించుచు, దానికంతటికి పైగా వాడుతన్నుతానే హెచ్చించుకొనుచు, తాను దేవుడనని తన్ను కనుపరుచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును. గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచనియ్యకుడి.**

2009 సం॥ల క్రితం దెయ్య యొక్క చేతిలో నుండి నరులను రక్షించడానికి వచ్చిన యేసుతో దెయ్యం మాట్లాడుతున్న మాటలను గమనిస్తే ఈ భూమి మీద పరిస్థితి మనకు అర్థం అవుతుంది.

**లూకా 4:5-7. అప్పుడు అపవాది ఆయనను తీసికొనిపోయి, భూలోక రాజ్యములన్నిటిని ఒక నిమిషములో ఆయనకు చూపించి, ఈ అధికారమంతయు ఈ రాజ్యముల మహిమయు నీకిత్తును. అది నాకప్పగింపబడియున్నది. అదెవనికి నేను ఇయ్యగోరుదునో వానికిత్తును. కాబట్టి నీవు నాకు మ్రొక్కితివా యిదంతయు నీదగునని ఆయనతో చెప్పెను.**

నువ్వు ప్రాణం పెట్టనవసరం లేదు, నాకు మ్రొక్కు అంటున్నది. ఈ మాటలను బట్టి మనపై అధికారం ఎవరిదో చాలా సులువుగా గ్రహించవచ్చు. దేవుని కోసం పుట్టి, దేవునికోసం జీవించవలసిన నరజాతి దెయ్యం చేతిలో కీలుబొమ్మగా మారిపోయి దేవుని కంటనీరు రప్పించుటకు ప్రయత్నం చేస్తున్నారేగాని, దేవుని కన్నీరు తుడవడానికి ప్రయత్నం చెయ్యటం లేదు. దెయ్యపు శక్తులను సద్వినియోగం చేసుకొంటున్న దోపిడిదొంగలు కొందరైతే క్షుద్రశక్తుల మాయలోపడి అమాయకులైన ఎందరో జీవితాలతో ఆడుకుంటూ, రాజ్యాలకు రాజ్యాలనే కూలుస్తున్నవారు కొందరు. దేవుని బిడ్డలుగా తరించవలసిన మానవులు,

దెయ్యాలను సంతృప్తపరచి, శరీరాలలో పుట్టే తప్పుడు కోర్కెలను తీర్చుకోవడానికి అవసరమైతే నరబలులను ఇచ్చే సంస్కృతి ఈ ఆధునిక యుగంలో వున్నది అంటే ఆశ్చర్యం కలుగుతుంది. ప్రపంచంలో శాంతి పేరిట మూగజీవాల రక్తం మొదలుకొని, సాటి మనుష్యుల రక్తాన్ని చిందించి, యజ్ఞయాగాల పేరున దారుణమైన విధ్వంసాలు నేటి సమాజం యొక్క దుస్థితికి తార్కాణాలు.

**యాకోబు 4:14. రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది. మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే.**

పవిత్రమైయున్న బైబులు గ్రంథములో లోకకళ్యాణం కోసమే దేవుడు మాట్లాడాడు. ఈ మాటలు సాటి మనిషి ప్రేమించమంటున్నాయే గాని, మతంముసుగులో మారణహోమాన్ని సృష్టించమని దేవుడు ఎక్కడ చెప్పలేదు. బైబిలు మూలపాఠం నశింపుకాదు, ప్రేమ, సహనం, క్షమాగుణం.

భూమిని తల్లక్రిందులు చేయవలసిన క్రైస్తవులే, దెయ్యం యొక్క ప్రభావానికి తల్లక్రిందులు అవుతున్నారు. దీనికి కారణం దేవుని వాక్యం విలువ తెలియకపోవటం.

**యోహాను 17:17 సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము నీ వాక్యమే సత్యము.**

దేవుని వాక్యాన్ని పాటించవలసిన క్రైస్తవులు బైబిలు గ్రంథాన్ని చేతిలో అలంకారంగా మాత్రమే పెట్టుకొని నామకార్థ జీవితాన్ని జీవించులాగున అపవాది వారిని ప్రేరేపిస్తున్నాడు.

**మత్తయి 5:14, మీరు లోకమునకు వెలుగైయున్నారు; కొండమీద నుండు పట్టణము మరుగైయుండనేరదు.**

**(16వ) మనుష్యులు ప్రతిసత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి.**

**ఫిలిప్పీ 2:16. అట్టి జనము మధ్యను మీరు జీవవాక్యమును చేతపట్టుకొని, లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు. అందువలన నేను వ్యర్థముగా పరుగెత్తలేదనియు నేను పడిన కష్టము నిష్ప్రయోజనము కాలేదనియు క్రీస్తుదినమున నాకు అతిశయకారణము కలుగును.**

సత్యమైయున్న వాక్యాన్ని లోకంలో ప్రకటించుటకు బదులుగా అనేకమంది బోధకులు స్వల్పకాలంలో ధనవంతులుకావటానికి వాక్యం చెప్పని మాటలను బోధిస్తూవున్నారు. వారిని లోకంలోనికి పంపించినది దెయ్యమే.

**<u>2 కొరింథి 11: 13, 14, 15</u> ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తులుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తులులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యముకాదు, సాతాను తానే వెలుగుదూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును, నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు. వారి క్రియల చొప్పున వారి కంతము కలుగును.**

దేవుని వాక్యాన్ని ప్రకటించనియ్యకుండా, దేవుని వాక్యాన్ని అర్థం కానీయకుండ దేవుని విరోధమైయున్న జ్ఞానం ప్రకటించడానికి, మానవుల హృదయాలలో నుండి దేవుని బయటకు నెట్టివేసి, దెయ్యానికి హృదయములలో సింహాసనం వేసి కూర్చోబెట్టి దేవుని పిల్లలను దేవునికి కాకుండా వీరు ఆటంకపరుస్తారు.

**మత్తయి 24:15 కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయవస్తువు పరిశుద్ధస్థలమందు నిలుచుట మీరు చూడగానే చదువువాడు, గ్రహించుగాక.**

మానవ హృదయాలలో నివాసం చెయ్యాలని దేవుడు అనాదిగా ఆలోచిస్తూ వుంటే దేవుని పూజించవలసిన మానవ హృదయం సాతానికి ప్రథమస్థానం ఇచ్చి అపవాది ఆలయంగా, దేవుని ఆలయం మారిపోతే, దేవుని ఆత్మ ఎంతగా ఘోషిస్తుందో, మానవుడు ఎప్పుడు అర్థం చేసుకుంటాడు.

అమాయకులైన క్రైస్తవులు దేవుని వాక్యానికి ప్రాధాన్యత ఇవ్వనంతకాలం దేవుని రాజ్యసంగతులు అర్థం కావు. ఆ యా హృదయాలలో కూర్చుని వున్నదీ దేవుడో, దెయ్యమో అర్థం చేసుకునేంత వరకు ఆత్మ సంబంధమైన విషయాలు మానవులకు అర్థం కావు.

<u>దెయ్యం మోసమును ఎలా జయించాలి</u>

**రోమా 10:14 వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు.**

**(17వ) కాగా వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.**

**యాకోబు 1:21 మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి.**

**కీర్తన 119:130. నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగు కలుగును. అవి తెలివిలేని వారికి తెలివి కలిగించును.**

**కొలస్సి: 3:16. క్రీస్తు వాక్యమును మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.**

వాక్యాన్ని గ్రహించడం ద్వారా దెయ్యం మోసాన్ని తెలుసుకోవచ్చు.

## దేవుని వాక్యం యొక్క పవర్

దేవుని వాక్యానికి ప్రాణం వుంది. దేవుని వాక్యం చనిపోవలసిన మానవులను బ్రతికిస్తుంది.

హెబ్రీ 4:12. ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.

మనుషులు దెయ్యం మాయలో పడిపోయి, యేసుని బయటకు నెట్టివేశారు. నరులు త్రోసివేసినా వీరిని ప్రేమించుచున్న యేసు వారికోసం ఎదురుచూస్తున్నాడు.

***<u>యేసు పరిస్థితి</u>***

**ప్రకటన 3:20. ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము.**

## దేవుని ప్రజల మధ్య దెయ్యం ఛాయలు

ఎ) దేవుని జ్ఞానం వినరు:

**సామెతలు 1:29. జ్ఞానము వారికి అసహ్యమాయెను. యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట వారి కిష్టములేకపోయెను.**

**యెషయా 65:12. నేను పిలువగా మీరు ఉత్తరమియ్యలేదు. నేను మాటలాడగా మీరు ఆలకింపక నా దృష్టికి చెడ్డదైన దాని చేసితిరి. నాకిష్టము**

కానిదాని కోరితిరి. నేను ఖడ్గమును మీకు అదృష్టముగా నియమించుదును. మీరందరు వధకులోనగుదురు.

బి) ఆలోచనలు దేవునికి విరోధంగా ఉంటాయి:

ఆది 6:5. నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి . . . .

యెషయా 59:7. వారి కాళ్లు పాపము చేయ పరుగెత్తుచున్నవి.

నిరపరాధులను చంపుటకు అవి త్వరపడును.వారి తలంపులు పాపహేతుకమైన తలంపులు.పాడును నాశనమును వారి త్రోవలలో ఉన్నవి.

సి) దేవుని గద్ధింపుకు లోబడరు:

కీర్తన 10:4. దుష్టులు పొగరెక్కి యెహోవా విచారణ చేయడనుకొందురు. దేవుడులేడని వారెల్లప్పుడు యోచించుదురు.

2 దిన 26:16. అయితే (ఉజ్జీయ) అతడు స్థిరపడిన తరువాత అతడు మనస్సున గర్వించి చెడిపోయెను. అతడు ధూపపీఠము మీద ధూపము వేయుటకై యెహోవా మందిరములో ప్రవేశించి తన దేవుడైన యెహోవా మీద ద్రోహము చేయగా . 2 దిన 32:25. అయితే హిజ్కియా మనస్సున గర్వించి తనకు చేయబడిన మేలుకు తగినట్లు ప్రవర్తింపనందున అతని మీదకిని యూదా యెరూషలేముల వారి మీదికిని కోపమురాగా . . . .

డి) రక్షణను తిరస్కరిస్తారు:

1 కొరింథి 1:18. సిలువను గూర్చిన వార్త, నశించుచున్న వారికి వెఱ్ఱితనముగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి.

యోహాను 6:66. అప్పటినుండి ఆయన శిష్యులలో వెనకు తీసి వారి ఎన్నడును ఆయనను వెంబడించలేదు.

ఇ) దేవునికి లోబడినట్టు నటిస్తారు:

ప్రకటన 3:1. జీవించుచున్నావన్న పేరు మాత్రం ఉన్నదిగాని నీవు మృతుడవే.

**1తిమోతి 5:6.** సుఖభోగముల యందు ప్రవర్తించునది బ్రదుకుచుండియు చచ్చినదై యుండును.

*పరిష్కారం*

**1 యోహాను 4:1.** ప్రియులారా, అనేకులైన అబద్ధప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో, కావో పరీక్షించుడి.

కొరింధి **10:12.** తాను నిలుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను.

గలతీ **5:1.** ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమును కాడిక్రింద చిక్కుకొనకుడి.

## ముగింపు

రోమా **1:17.** ఎందుకనిన – నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయటుపరచబడుచున్నది.

**1 పేతురు 1:16.** మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీ కుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశు ద్ధులైయుండుడి.

దేవుని వాక్యాన్ని చదువుతూవున్నప్పుడు దైవిక జ్ఞానం మనలను దేవుని కోసం జీవించే విధంగా చేస్తుంది. దేవుని కోసం బ్రతకటమే మానవజన్మ పరమార్థం.

ప్రసంగి **12:13.** ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను. మానకోటికి ఇదియే విధి.

# బైబిల్ అంతరిక్ష శాస్త్రము

**BIBLICAL COSMOLOGY**

16, 17 శతాబ్ధాల వరకు ఎడ్మండ్ హేలీ పుట్టనంతవరకు నక్షత్రాలు కదులుచున్నట్లు లోకానికి తెలియదు. ఈయన నక్షత్రాల కదలికల మీద దృష్టినుంచి ప్రతినక్షత్రం కదులుతూ వున్నదని అంతరిక్షంలో కోటాను కోట్ల నక్షత్రాలు వున్నాయని, అలాగే వేలకొలది తోకచుక్కలు వున్నాయని, అప్పుడప్పుడు భూమికి సమీపంగా వస్తూ పోతూ వుంటాయని అంతరిక్ష రహస్యాలను ఛేధించిన శాస్త్రవేత్త హేలీ అని చెప్పవచ్చు. ఈయన ఒక తోకచుక్క ప్రతి 76 సం॥లకు భూమికి దగ్గరగా వస్తుందని, ఆ తోకచుక్క యొక్క కదలికను బట్టి, గమనాన్ని బట్టి, దాని కక్ష్యదిశను బట్టి చెప్పగలిగాడు. క్రీ.శ. 499లో మనదేశానికి చెందిన ఆర్యభట్ట అనే ఖగోళశాస్త్రవేత్త నక్షత్రాలు కదలవు అని చెప్పాడు. అనేక శతాబ్ధాల కాలంలోనే ప్రజలు ఆర్యభట్ట చెప్పిన సిద్ధాంతాప్న నమ్మారు గాని, నక్షత్రాలు కదులుతూ వున్నాయి అని బైబిలు పురాతనకాలం నుంచి చెప్తున్నా బైబిల్‌ని మతగ్రంథంగానే కొట్టేస్తున్నారు గాని, అందులోవున్న రహస్యాలను తెలుసుకోవటానికి కనీసం ప్రయత్నం కూడా చేయటం లేదు. భూమి బల్లపరుపుగా వున్నదని చాలాకాలం నమ్మారు. ఆ తరువాత భూమి గుండ్రంగా వున్నదని మరొక శాస్త్రవేత్త ప్రతిపాదించగా దానిని కూడా నమ్మారు. భూమి గుండ్రంగా వున్నదని వేల సం॥ల క్రితమే బైబిలు చెప్పినమాట జ్ఞానుల చెవిన పడలేదు.

**<u>యోబు 37:12.</u> నరులకు నివాసయోగ్యమైనది భూగోళము అని వ్రాయబడియున్నది. (గోళము అనగా గుండ్రముగా ఉండునది. భూగోళము అనగా గుండ్రముగా ఉన్న భూమి అని అర్థం).**

భూమి మీద కరువులు కాటకాలు ఏర్పడటానికి కారణం, తగినంత మంచినీరు లభ్యంకాకపోవటమే అని చెప్పవచ్చు. నదులలో నీరు వున్నా అవి సముద్రంలో కలిసిపోతూవున్నాయే గాని మానవుల దాహాన్ని ఆకలిని తీర్చడానికి పనికిరావటం లేదు. అందువలన ప్రాణాధారమైవున్న నీటికోసం నదులను అనుసంధానం చేసి నీటిని సముద్రంలో కలవకుండా కాపాడుకోవాలి అని చేసే

ప్రయత్నాలు కూడా 6% సఫలీకృతం అయ్యాయని సర్వేలు చెపుతున్నాయి. ప్రపంచ మేధావులు, భూమి మీద ఈ సమస్యలు తీర్చడానికి అనేక ఆలోచనలు చేస్తూ వున్నారు. అహోరాత్రులు విశ్రాంతి లేకుండా అన్వేషణలు ప్రారంభిస్తూ వున్నారు. ఇతర గ్రహాలలో జీవరాశితోపాటు నీటి ఆచూకి ఏమైన వున్నదా అని అమెరికాలోని నాసా (NASA) అంతరిక్ష పరిశోధన కేంద్రం వారు కోటానుకోట్లు ఖర్చుపెట్టి సంవత్సరములకు సంవత్సరములు సమయాన్ని వెచ్చించి, ఆకాశం నీలంగా వుండటానికి కారణం, ఆకాశంలోవున్న నీరు అని ఒక క్రొత్త విషయం కనుక్కున్నారు. ఆ నీటిని భూమి మీదికి దించగలిగితే ప్రపంచప్రజల దాహం తీర్చవచ్చు అని ఆలోచిస్తూవున్నారు. ఆకాశంలో నీరువున్నదని ఆ నీటిని దేవుడు ఒకసారి భూమిమీదకి రప్పించాడని జ్ఞానగ్రంథమై వున్న బైబిలు చెప్తుంటే, దాని అర్థం ఏమిటో కూడా ఆలోచించడానికి మనిషి ఇష్టపడటంలేదు.

**కీర్తన 148:4. పరమాకాశములారా, ఆకాశము పైనున్న జలములారా, మీరు దేవుని స్తుతించుడి.**

**ఆది: 1:6, 7. మరియు దేవుడు – జలముల మధ్యనొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచును గాకని పలికెను. దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను, విశాలము మీది జలములను వేరుపరపగా ఆ ప్రకారమాయెను.**

**ఆకాశములోనున్న జలములను దేవుడు భూమిమీదకి రప్పించాడు**

**ఆది 7:11. నోవహు వయసు యొక్క ఆరువందల సంవత్సరము రెండవనెల పది యేడవ దినమున మహాగాధజలములు ఊటలన్నియు ఆదినమందే విడబడెను. ఆకాశపు తూములు విప్పబడెను.**

**ఆది 8:2 అగాధ జలముల ఊటలును ఆకాశపు తూములును మూయబడెను. ఆకాశము నుండి కురియుచున్న ప్రచండవర్షము నిలిచిపోయెను.**

(సామె 8:28; ఆమోసు 9:6; గమనించండి)

క్రీ.శ. 1543లో అంతరిక్ష శాస్త్రవేత్త అయిన నికోలస్, కోపెర్నికస్ భూమి తన నిర్ధిష్టమైన కక్ష్యలో తిరుగుతూవున్నదని లోకానికి తెలియజేశాడు. క్రీ.పూ.

800వ సం॥లో బైబిల్ ఈ విషయాన్ని లోకానికి తెలియజేసింది.

**<u>కీర్తనలు 99:1.</u> యెహోవా రాజ్యము చేయుచున్నాడు జనములు వణకును ఆయన కెరూబుల మీద ఆసీనుడైయున్నాడు. భూమి కదులును.**

**యోబు 9:6. భూమిని దాని స్థలములో నుండి కదిలించువాడు ఆయనే దాని స్థంభములు అదరచేయువాడు ఆయనే.**

క్రీ.శ. 1610లో ఇటలీ శాస్త్రవేత్త అయిన గెలీలియో చంద్రుడి మీద సూర్యకాంతి పడటం వలన చంద్రుడు ప్రకాశిస్తూ వున్నాడని, చంద్రుడికి స్వయంప్రకాశం శక్తిలేదని చంద్రుని వలన భూమి మీద వాతావరణం మార్పులు కలుగుతున్నాయని వివరించాడు. క్రీ.పూ. 1800 సం॥లో బైబిల్ ఈ విషయాన్ని లోకానికి తెలియజెప్పింది అంటే ఆశ్చర్యం కలగకమానదు.

**<u>కీర్తన 104:19.</u> ఋతువులను తెలుపుటకై ఆయన చంద్రుని నియమించెను. సూర్యునికి తన అస్తమయకాలము తెలియును.**

**<u>యోబు 25:5.</u> ఆయన దృష్టికి చంద్రుడు కాంతిగలవాడు కాడు నక్షత్రములు పవిత్రమైనవి కావు.**

**<u>యెషయా 13:10.</u> ఆకాశనక్షత్రములును, నక్షత్రరాశులును తమ వెలుగు ప్రకాశింపనియ్యవు. ఉదయకాలమున సూర్యుని చీకటికమ్మును చంద్రుడు ప్రకాశింపడు.**

క్రీ.శ. 1662లో రాబర్టు బైల్ అనే శాస్త్రవేత్త గాలికి బరువువుందని, ఆ బరువుని కొలవవచ్చు అని సిద్ధాంతీకరించాడు. క్రీ.పూ. 1800 సం॥ల క్రితమే బైబిల్ గాలికి బరువు వున్నదని తెలియజెప్పింది.

**యోబు 28:25. గాలికి ఇంత బరువు వుండవలెనని ఆయన నియమించినప్పుడు ప్రమాణమును బట్టి జలములకు ఇంత కొలతయని ఆయన వాటిని కొలిచి చూచినప్పుడు . . . .**

భూగర్భశాస్త్రవేత్తలు 1978 సం॥లో భూమిలోపలి భాగం వేడితో వున్నదని కనుగొన్నారు. బైబిల్‌లో ఈ విషయం చాలా స్పష్టంగా వ్రాయబడివున్నది.

**యోబు 28:5. భూమి నుండి ఆహారము పుట్టును.**

**దానిలోపలి భాగము అగ్నిమయమైనట్లుండును.**

“జోసఫ్ లూయిస్ గాయ్ లస్సక్” అనే ఫ్రెంచి రసాయనిక శాస్త్రవేత్త క్రీ.శ. 1804లో న$_2$ా(నీటి పార్ములా) కనుక్కొన్నాడు. 2 కనిపించని వాయువులు అనగా హైడ్రోజన్ మరియు ఆక్సీజన్ వాయువులు కలిసి కనిపించే నీరుగా మార్పు చెందుతుందని క్రొత్త విషయాన్ని కనుగొన్నాడు. క్రీ.శ. 64 సం॥లో బైబిల్ ఈ విషయాన్ని గురించి ప్రస్తావించింది.

**హెబ్రీ 11:3. ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము.**

ఈ రోజు పెట్రోలు, డీజల్, గ్యాస్, కిరోసిన్ అవసరాలు లోకానికి ఎంత అవసరమో తెలియనిది కాదు. పెట్రోలును ఇంగ్లీషులో =శీషెని రాఅశ్రీ అంటారు. =శీషెని అనగా లాటిన్‌లో రాయి అని అర్థం, పెట్రా అంటే గ్రీకులో రాయి “రాశ్రీవబవి” అనగా రాఅశ్రీ అని అర్థం. దీనిని గురించి బైబిల్ క్రీ.పూ. 1845లో కొన్ని రహస్యాలను లోకానికి చెప్పింది.

**<u>ద్వితీయో 32:13.</u> భూమి యొక్క ఉన్నత స్థలముల మీద వానినెక్కించెను. పొలముల పంట వానికి తినిపించెను. కొండబండ నుండి తేనెను, చెకుముకి రాతిబండనుండి నూనెను (పెట్రోలియంను) అతనికి జుర్రించెను.**

**<u>ద్వితియో 33:19.</u> వారు జనములును కొండకు పిలిచిరి అక్కడ నీతిబలులు నర్పింతురు. వారు సముద్రముల సమృద్ధిని, ఇసుకలో దాచబడిన రహస్య ద్రవ్యములను (పెట్రోలియంను, యంత్రాలతో) పీల్చుదురు.**

“PETRA (Greek) + Oleum (Latin) = Petrol --> Rock Oil”

పైన వ్రాయబడి వున్న విషయాలను ఆలోచనచేస్తే ఎంత ఆశ్చర్యం కలుగుతుంది. ఎవరూ దీన్ని అర్థం చేసుకోలేకపోతున్నారు.

**1 కొరింధి 2:8-10. అది లోకాధికారులలో ఎవనికిని తెలియదు. అది వారికి తెలిసియుండిన యెడల మహిమాస్వరూపియగు ప్రభువును సిలువవేయకపోయి యుందురు. ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవికంటికి కనబడలేదు, చెవికి**

**వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు. అని వ్రాయబడియున్నది. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచియున్నాడు. ఆ ఆత్మ అన్నింటిని, దేవుని మర్మములను కూడా పరిశోధించుచున్నాడు.**

## నక్షత్రాలు కదులుతున్నాయి

భారతదేశపు శాస్త్రవేత్త అయిన ఆర్యభట్ట క్రీ.శ. 499లో గ్రహాలు, ఉపగ్రహాలు, నక్షత్రాలు, పెద్ద నక్షత్రాలు స్థిరముగానే వుండి కాంతిని విరజిమ్ముతున్నాయని చెప్పిన ఆర్యభట్ట సిద్ధాంతాన్ని లోకం నమ్మిందిగాని నక్షత్రాలు కదులుతూ వున్నాయి. అని చెప్పిన బైబిల్‌ని లోకం విశ్వసించలేదు. మహాజ్ఞాన గ్రంధమైన బైబిలు అంతరిక్ష రహస్యాలను ఛేధిస్తూవున్నది.

**యూదా 13వ: చుక్కలు గతితప్పి తిరుగుతాయి.**

(అంటే కదులుతున్నాయని అర్థం)

**యోబు 38:32. వాటి వాటి కాలములలో నక్షత్రరాసులను వచ్చునట్లు చేయగలవా? సప్తర్షి నక్షత్రములను వాటి ఉపనక్షత్రములను నీవు నడిపించగలవా?**

**యెషయా 40:26. మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను. వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటన్నిటికిని పేర్లుపెట్టి పిలుచువాడేగదా. తన అధికశక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయముచేతను ఆయన యొక్కటి యైనను విడిచిపెట్టడు.**

**యిర్మీయా 33:26. భూమ్యాకాశములను గూర్చిన విధులను నియమించువాడను నేనే కానియెడల, అబ్రహాము ఇస్సాకు యాకోబుల సంతానమును ఏలుటకు అతని సంతాన సంబంధియైనయేలికను ఏర్పరచుకొనక నేను యాకోబు సంతానపు వాడగు నా సేవకుడైన దావీదు సంతానమును విసర్జింతును.**

**కీర్తన 19:1-4. ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధచేయుచున్నది. రాత్రికిరాత్రి జ్ఞానము తెలుపుచున్నది. వాటికి భాషలేదు,**

మాటలు లేవు, వాటి స్వరము వినబడదు. వాటి కొలమాలు భూమియందంతట వ్యాపించియున్నది. లోక దిగంతముల వరకు వాటి ప్రకటనలు బయలువెళ్లుచున్నవి. వాటిలో ఆయన సూర్యునికి గుడారము వేసెను.

యిర్మియా 31:35. పగటి వెలుగుకై సూర్యుని, రాత్రి వెలుగుకై చంద్రనక్షత్రములను నియమించువాడను, దాని తరంగములు ఘోషించునట్లు సముద్రమును రేపువాడునగు యెహోవా ఆ మాట సెలవిచ్చుచున్నాడు. సైన్యముల కధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు.

యోబు 38:32లో మృగశీర్షకు కట్లు విప్పగలవా? (అనే మాటలో కట్లు అనగా కక్ష్య (ఆర్బిట్) అని అర్థం. అంతరిక్షంలో ప్రతి గ్రహానికి, ప్రతి నక్షత్రానికి నియమిత వేగము, నిర్ధిష్టమైవున్న కక్ష్యలు వున్నాయి. మనం నివసిస్తూవున్న భూమి సూర్యకుటుంబంలో వున్నది. సూర్యకుటుంబం ఒక పాలపుంతలో వున్నది. ఇటువంటి పాలపుంతలు అంతరిక్షంలో లక్షలసంఖ్యలో వున్నవి. ఇవన్నీకూడా సమూహములుగా వాటికి నిర్ధేషించిన కక్ష్యలోనే తిరుగుతూవుంటాయి. వీటి అన్నిటికి బైబిలు కొన్ని పేర్లుకూడా పెట్టినది. అవి ఏమనగా అశ్విని, భరణి, కృతిక, మృగశీర్ష. మొదలైనవి. ఇవన్నీ ఎందుకు సృష్టించబడ్డాయి అని బైబిల్‌ని అడిగితే, భూమి మీద వీటియొక్క ప్రభావం వుండటానికి వీటి వలన కలుగు మాగ్నటిక్ పవర్‌తో భూమి శూన్యంలో నిలువబడటానికి. ఇవి ఒకదానికి ఒకటి సపోర్టుగా ఉండులాగున దేవుడు వీటిని సృష్టించాడు. వీటికి గమనాగమనముల వేగమును నిర్ధిష్టమైవున్న కక్ష్యలను ఏర్పాటుచేశాడు.

కీర్తన 19:1-4. ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధచేయుచున్నది. రాత్రికిరాత్రి జ్ఞానము తెలుపుచున్నది. వాటికి భాషలేదు. మాటలు లేవు. వాటి స్వరము వినబడదు. వాటి కొలనూలు (అయస్కాంతత్వం) భూమియందంతట వ్యాపించియున్నది. లోకదిగంతముల వరకు వాటి ప్రకటనలు బయలువెళ్లుచున్నవి. వాటిలో

**ఆయన సూర్యునికి గుడారము వేసెను.**

**<u>యిర్మియా 31:35.</u> పగటి వెలుగుకై సూర్యుని, రాత్రివెలుగుకై చంద్రనక్షత్రములను నియమించువాడను, దాని తరంగములు ఘోషించునట్లు సముద్రమును రేపువాడను యెహోవా ఆ మాట సెలవిచ్చుచున్నాడు. సైన్యములకధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు.**

**<u>కీర్తన 74:16, 17.</u> పగలు నీదే, రాత్రి నీదే, సూర్యచంద్రులను నీవే నిర్మించితివి. భూమికి సరిహద్దులను నియమించినవాడవు నీవే. వేసవికాలము, చలికాలము నీవే కలుగజేసితివి.**

**<u>కీర్తన 104:19, 20.</u> ఋతువులను తెలుపుటకై ఆయన చంద్రుని నియమించెను. సూర్యునికి తన అస్తమయకాలము తెలియును. నీవు చీకటి కలుగచేయగా రాత్రియగుచున్నది. అప్పుడు అడవి జంతువులన్నియు తిరుగులాడుచున్నవి.**

అంతరిక్షంలో నక్షత్రాలు, గ్రహాల కదలిక వెనుక దేవుని ఏర్పాటు (గవర్నమెంట్) దాగి వున్నది.

**యోబు 38:33. ఆకాశమండలపు కట్టడలను నీవెరుగుదువా? దానికి భూమి మీద గల ప్రభుత్వమును నీవు స్థాపింపగలవా?**

'భూమి మాత్రమే నివాసయోగ్యమైనది' అని బైబిలు చెప్తావుంటే ఇంకా అంతరిక్షంలో నివాసయోగ్యమైనవి అని 'నాసా' అంతరిక్షకేంద్రంవారు కోటానుకోట్లు ఖర్చుపెట్టి, సమయాన్ని వృధాచేస్తూ విఫలప్రయత్నాలు చేస్తున్నారు. భూమిమీద మాత్రమే నరులు నివసించాలి. భూమిమీద మాత్రమే గాలి, నీరు, వాతావరణం వున్నది. అంతరిక్షంలో ఏ గ్రహాలలో గాలి, నీరు, వాతావరణం లేదు. ఇది దేవుని ఏర్పాటు

***యోబు 37:12. ఆయన వలన నడిపింపబడినవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును,*** **మేఘములును సంచారము చేయును.**

**ప్రసంగి 3:11. దేనికాలమందు అది చక్కగా నుండునట్లు సమస్తమును**

**ఆయన నియమించియున్నాడు. ఆయన శాశ్వత కాలజ్ఞానమును నరుల హృదయమందుంచి యున్నాడుగాని (జ్ఞానులు, శాస్త్రవేత్తలు) దేవుడు చేయు క్రియలను పరిశీలనగా తెలిసికొనుటకు అది చాలదు.**

భూమి మీద వాతావరణ పరిస్థితులు ఏర్పడాలంటే, దేవుడు సృష్టిని ఎలా చేశాడో, అలాగే సృష్టిధర్మం జరగాలి. కాని మానవుడు దేవుడు చేసిన సృష్టిమీద ప్రయోగాలు చేయటం ప్రారంభించాడు. దేవుడు చక్కగా సృష్టించిన సృష్టి తన క్రమాన్ని కోల్పోయింది. చంద్రుని మీద నివాసం చేయాలి అనే మానవుని దురాశ, దేవుని హెచ్చరికను పెడచెవిని పెట్టి సృష్టివిరుద్ధమైవున్న కార్యకలాపాలకు పునాదివేసింది.

**ఓబద్యా 1:4. పక్షిరాజు గూడంత యెత్తున నివాసము చేసికొని నక్షత్రములలో (ఎక్కడైనా, ఏ గ్రహం మీదనైనా) నీవుదాని కట్టినను అచ్చటనుండియు నేను నిన్ను క్రిందపడవేతును. ఇదే యెహోవా వాక్కు.**

అంతరిక్షానికి ఎగిరిపోవాలని, అక్కడ నివాసం చేయాలనే ఆశ దెయ్యానికి సంబంధించినదిగా బైబిలులో వ్రాయబడివుంది, గమనించండి.

**యెషయా 14:13. నేను ఆకాశమునకెక్కిపోయెదను. దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తర దిక్కునవున్న సభాపర్వతము మీద కూర్చుందును.**

దేవునికి విరోధంగా ఆలోచించటం మానవునికి అలవాటైపోయింది. దేవుని సృష్టిమీద ప్రయోగాలు చేస్తూవున్న మనిషిని బైబిలు హెచ్చరిస్తూవున్న దేవుని మాటను మానవుడు పెడచెవిన పెట్టుచూవున్నాడు. ఏమి సాధించలేకపోతూ వున్నాడు.

**ప్రసంగి 8:16, 17. జ్ఞానాభ్యాసము చేయుటకును దివారాత్రులు కన్నులు నిద్రకానకుండ మనుష్యులు జరిగించు (పరిశోధనలును) వ్యాపారములను చూచుటకును నామనస్సు నేను నిలుపగా దేవుడు జరిగించునదంతయు నేను కనుగొంటిని. మరియు సూర్యుని క్రింద జరుగు *క్రియలు మనుష్యులు కనుగొనలేరనియు, కనుగొనవలెనని మనుష్యులు (శాస్త్రవేత్తలు)* ఎంతప్రయత్నించినను వారుకనుగొనుట లేదనియు, దాని తెలిసికొనవలెనని జ్ఞానులు పూనుకొనినను వారైన కనుగొనజాలరనియు నేను తెలిసికొంటిని.**

దేవుని సృష్టిమీద మానవుడు ప్రయోగాలు చేయటం వలన, దేవుడు అంతరిక్షంలో నియమించిన నక్షత్రరాశుల గ్రహాలవిధులలో మార్పువచ్చినట్లు మనం గమనించగలం. ఈ ప్రయోగాల ఫలితమే గ్లోబల్‌వార్మింగ్ భూమి వేడెక్కుతుంది, ఓజోన్‌పొర చిరిగిపోయింది, మంచుగడ్డలు కరుగుతూవున్నాయి. చంద్రునిమీద ప్రయోగాలు చేయటం వలన, చంద్రుడికి, భూమికి మధ్యఉన్న ఆకర్షణశక్తిలో మార్పు సంభవించింది. చంద్రునియొక్క అబ్లిక్విటీలో మార్పు సంభవించింది. ఋతువులలో మార్పులు వచ్చాయి. ఫలితంగా ఎండాకాలం ఎండలు తీవ్రంగా వుంటున్నాయి. వర్షాకాలం వర్షాలు రావటంలేదు, చలికాలం కూడా ఎండలా బాధ తప్పటంలేదు. ఇది మానవుని స్వయంకృతాపరాధమే ఇంకా దీని ఫలితాన్ని మానవాళి చవిచూడబోతుంది.

**అంతరిక్షంలో ఏం జరుగుతుంది**

భూమి తన చుట్టూతాను తిరగడాన్ని భూభ్రమణం అని, సూర్యునిచుట్టూ తిరగడాన్ని భూపరిభ్రమణం అని అంటారు. వైజ్ఞానికశాస్త్రంలో ఆశ్చర్యకరమైన అనేక విషయాలు దాగివున్నాయి. భూమివేగం సెకనుకి 31 కి.మీ. తన చుట్టూతాను తిరగడానికి, అలాగే సూర్యుని చుట్టూ తిరగటానికి గంటకి 600 కి.మీ. వేగంతో తిరుగుతుంది. ఇది మానవజ్ఞానంలో ఆలోచన చేస్తే అర్థం అయ్యేవిషయంకాదు. యిర్మియా 33:20.

- భూమివేగం సెకనుకు 31 కి.మీ. ఇది భూభ్రమణవేగం. సూర్యుని చుట్టూ తిరగడానికి 600 కి.మీ. గంటకి. ఇది భూపరిభ్రమణవేగం.
- పాలపుంత నక్షత్రమండలం తనచుట్టూ తిరుగుతున్న గ్రహాలతో సెకనుకి 230 కి.మీ. వేగంతో తిరుగుతూ "యాండ్రోమెడా" అనే నక్షత్రమండలం చుట్టూ సెకనుకి 40 ఖఎ/స్త్రతో తిరుగుతుంది.
- భూమి సూర్యకుటుంబం, పాలపుంత, యాంఢ్రోమెడ ఇవన్నీ హైడ్రాస్ సెంటారస్ అనే నక్షత్రమండలం చుట్టూ సెకనుకి 300 కి.మీ. వేగంతో తిరుగుచున్నది.

ఇవన్నీ అనగా భూమి, సూర్యకుటుంబం, పాలపుంత, యాంఢ్రోమెడ, హైడ్రా సెంటారస్ ఏదో తెలియని ఒక మహా కర్షకశక్తివైపు ఆకర్షించబడుతూ వున్నాయి.

దీనిని ది గ్రేట్ ఎట్రాక్టర్ అంటారు. ఇవన్నీ కాస్మిక్ఎగ్, బ్లాక్ హోల్ చుట్టూ అమితమైవున్న వేగంతో తిరుగుతూ ఉన్నాయి. వీటన్నింటి లక్ష్యం భూమికి, మాగ్నటిక్ పవర్ రావాలి, ఋతువులు ఏర్పడాలి, భూమిమీద వున్న దేవుని పోలిక చొప్పున సృష్ఠింపబడిన నరుడు వీటి వలన కలిగే సేవను అనుభవించాలి, ఈ సృష్ఠి యావత్తు దేవుడు తన పిల్లలకోసమే సృష్ఠించాడు అంటే ఆశ్చర్యం కలుగుతుంది.

**యెషయా 40:26. మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను? వీటి లెక్క చొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటన్నిటికిని పేరులు పెట్టి పిలుచువాడేగదా. తన అధికశక్తిచేతను, తనకు కలిగియున్న బలాతిశయము చేతను ఆయన యొక్కటియైనను విడిచిపెట్టడు.**

ఇవి కక్ష్య తప్పటం లేదు, వేగం తగ్గటం లేదు, ఒకవేళ కక్ష్య తప్పితే అంతరిక్షంలో ఒకదానికి ఒకటి గుద్దుకొని వాటి యొక్క గమన నియమాలలో మార్పు సంభవించి ఆకాశం అంతరించిపోతుంది. భూమి ఈ ప్రళయంలో భుగ్గిగా మారుపోతుంది.

**Big Bang Theory**

దాదాపు 1500 కోట్ల సం॥ల క్రితం అంతరిక్షంలో ఒక మహావిస్పోటనం జరిగిందని ఇది దీశ్రీఖఎి ష్ట్రశీశ్రీవ, జశీంఎఱఎ వస్త్రస్త్ర దగ్గర సంభవించి, పెద్ద శబ్ధంతో విడిపోయిన భాగాలు నక్షత్రాలుగా, గ్రహాలుగా ఏర్పడ్డాయి అని ఆవిధంగా చల్లారి ఏర్పడినదే భూమి అని చీూఖీూ ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది. అంతేకాకుండా భూమి ఎలా ఏర్పడిందో తెలుసుకోవాలని ప్రపంచంలో మహామేధావులందరు చీూఖీూ కేంద్రం ద్వారా 2008 అక్టోబరు, నవంబర్ నెలలో భూమి యొక్క అంతర్భాగంలో ఎలక్ట్రాన్లు, న్యూట్రాన్లు, తాడనం చేస్తే ఏం జరుగుతుందో తెలుసుకోవాలి అని సృష్టికి విరుద్ధంగా ప్రయోగాలు చేశారు. అణువిస్ఫోటనం చేశారు. ఇది ఎంత ప్రమాదకరమో తెలిసీ ఈ ప్రయోగాన్ని చేశారు, దీనిని కొన్ని దేశాలు వ్యతిరేకించాయి. భారతదేశము వంటి మూడవ ప్రపంచదేశాలు దీనిని సమర్ధించాయి. భూమిలో చేసిన ఈ ప్రయోగం వలన భూమిమీద విపత్తు సంభవించే అవకాశం ఉందని ఎంతమంది

దీనిని వ్యతిరేకించినా చీూాూా ఈ ప్రయోగం చేసింది. ఇప్పటికే భూమి మీద సంభవిస్తున్న భయంకరమైన విపత్తులనుంచి ప్రపంచం కోలుకోలేదు. ఈ ప్రయోగం విఫలమయితే భూమి మరుభూమిగా మారుతుంది, భూమిమీద రేడియేషన్ వ్యాపించి ప్రపంచ ప్రజలు సమూలంగా నాశనం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ ప్రమాదం నుండి మనిషి తప్పించుకోలేని దుస్థితి మానవుడే కల్పించుకున్నాడు. ప్రపంచ మానవాళిని ఈ విపత్తుకి అప్పగించే హక్కు ఈ శాస్త్రవేత్తలకు ఎవరిచ్చారో? ఒక విషయం మాత్రం నిజం ప్రపంచం ప్రమాదంలో ఉంది. 1500 కోట్ల సంవత్సరాల క్రితం జరిగిన విస్ఫోటనం గురించి తెలుసుకోవాలనే తపనేగానీ, దానివలన ఏర్పడే మారణహోమం ఈ శాస్త్రవేత్తలకు అవసరం లేకుండాపోయింది. అయ్యో! భూమీ . . . నిన్నెవరు రక్షిస్తారో . .

## 12(శబ్దం)

బిగ్ బాంగ్ సిద్ధాంతం ప్రకారం శబ్ధం ద్వారా సృష్టి జరిగినదని, దానిని బైబిల్ ఎలా చెపుతుందో చూడండి. దేవుడు తన వాక్కు ద్వారా సృష్టిని చేసినట్లు బైబిల్‌లో వ్రాయబడియున్నది. వాక్కు అంటే శబ్దంతో మాట్లాడునది, పలికినది. దీనిని హెబ్రీ బాషలో =ఎజుహీూ అంటారు. అనగా పలుకబడిన శబ్దం, పలుకబడిన మాట. అదే వ్రాయబడిన మాట అయితే గ్రీకుభాషలో ూూ+ూూ అంటారు. ఇది పలుకబడిన, శబ్దంతో కూడుకున్నదికాదు.

**ఆది 1:6. మరియు దేవుడు – జలముల మధ్యనొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచుగుగాకని పలికెను. (పలుకబడిన శబ్దం,** RHEMA)

**(ఆది 1:9, 14, 15వ, 20వ గమనించండి)**

**యెహెజ్కేలు 43:6. మందిరములోనుండి యొకడు నాతో మాటలాడినట్టు నాకు శబ్ధము వినబడెను. అప్పుడు నాయొద్ద నిలిచినవాడు నాతో ఇట్లనెను.**

**యెషయా 30:21. మీరు కుడి తట్టయినను, ఎడమ తట్టయినను తిరిగినను ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుకనుండి యొక శబ్ధము నీ చెవులకు వినబడును.**

**ఎజ్రా 3:13. ఏది సంతోష శబ్ధమో, యేది దు:ఖశబ్ధమో జనులు**

**తెలిసికొనలేకపోయిరి. జనులు గొప్పధ్వని చేసినందున ఆ శబ్దము బహుదూరము వినబడెను.**

మాటలవలన, అరుపుల వలన శబ్దం (రాశీబఅఃం) కలుగుతుంది. ఇది జగమెరిగిన సత్యం. దీనిని ఎవరూ కాదనలేరు. అయితే దేవుని మాట (శబ్దం, రాశీబఅఃం) ఎలా ఉంటుంది.

<u>యెహోవా స్వరము</u> **<u>(SOUND EFFECT)</u>**

**కీర్తన 29:3. యెహోవా స్వరము జలముల మీద వినబడుచున్నది. మహిమగల దేవుడు ఉరుమువలె గర్జించుచున్నాడు.**

**(5వ) యెహోవా స్వరము దేవదారు వృక్షములను విరుచును. యెహోవా లెబానోను దేవదారు వృక్షములను ముక్కలుగా విరుచును.**

**(7, 8వ) యెహోవా స్వరము అగ్నిజ్వాలలను ప్రజ్వలింపజేయుచున్నది. యెహోవా స్వరము అరణ్యమును కదిలించును. యెహోవాకా దేషు అరణ్యమును కదిలించును.**

**యోబు 37:4. దాని తరువాత ఉరుము ధ్వని గర్జించును. ఆయన తన గంభీరమైన స్వరముతో గర్జించును. ఆయన ధ్వని వినబడునప్పుడు ఆయన మెరుపును నిలిపివేయడు.**

**యోబు 40:9. దేవునికి కలిగియున్న బహుబలము నీకు కలదా?**
**ఆయన ఉరుము ధ్వనివంటి స్వరముతో నీవు గర్జింపగలవా?**

**యెషయ 30:30. యెహోవా తన ప్రభావముగల స్వరమును వినిపించును. ప్రచండమైన కోపముతోను, దహించు జ్వాలతోను పెళపెళయను గాలివాన వడగండ్లతోను తన బాహువు వాలుట జనులకు చూపించును.**

**కీర్తన 18:13. యెహోవా ఆకాశమందు గర్జన చేసెను.**
**సర్వోన్నతుడు తన ఉరుము ధ్వని పుట్టించును.**

**నిర్గమ 20:19. నీవు మాతో మాటలాడుము మేము విందుము.**
**దేవుడు మాతో మాటలాడిన యెడల మేము చనిపోవుదుము.**

పై వచనాలను బట్టి దేవుని మాట ఎంత శబ్దంతో సమానమో అర్థం చేసుకోవాలి.

దేవుడు గద్దిస్తే ప్రళయమే. మెల్లని మాటలతో కూడా మాట్లాడతాడు (1 రాజులు 19:21) ఆయన వాక్కు ఎంత ప్రభావపూరితమైనదో ఆ మాట వలన సృష్టి ఎలా ఏర్పడినదో బైబిల్‌లో వ్రాయబడియున్నది.

**యోహాను 1:1. ఆదియందు వాక్యము (యెహోవా మాట, Sound, శబ్దము) ఉండెను, వాక్యము (యెహోవా మాట, Sound, శబ్దం) దేవుని యొద్ద ఉండెను, ఆ వాక్యమే (యెహోవా మాటయే, Sound, శబ్దమ్) దేవుడై యుండెను.**

కేవలం శబ్దం వలన సృష్టి ఏర్పడితే బైబిల్ చెపేది కూడా బిగ్ బాంగ్‌ని గురించే, ఆలోచించండి. పై వాక్యాన్ని ఇలా కూడా వ్రాయవచ్చు.

**యోహాను 1:1. ఆదియందు శబ్దం (బిగ్‌బాంగ్) ఉండెను. శబ్దము (బిగ్‌బాంగ్) దేవుని యొద్ద ఉండెను. ఆ శబ్దమే (బిగ్‌బ్యాంగే) దేవుడైయుండెను.**

**(2వ) ఆయన (బిగ్‌బాంగ్) వలన సమస్తము కలిగెను, కలిగియున్నదేదియు ఆయన (బిగ్‌బాంగ్, శబ్దం) లేకుండా కలుగలేదు.**

దీనినిబట్టి ఆలోచిస్తే అంతరిక్షంలో ఉన్న గ్రహాలు, నక్షత్రాలు దేవుని మాటను (Sound)ని బట్టి, (దీఅస్త్ర ధీుఅస్త్రని) బట్టి సృష్టించబడ్డాయి. ఆ BIG BANG ఎవరు అంటే The Supernatural Power, Creator Jesus Christ. బైబిల్ ఎంత అద్భుతమైనది??? బైబిల్‌లో ఇంత గొప్ప సమాచారం ఉంటే మతగ్రంధంగా ఎలా కొట్టివేయగలిగిందీ లోకం??? ఆలోచించండి.

యేసుక్రీస్తే BIG BANG, యేసుక్రీస్తే దహించుఅగ్ని, యేసుక్రీస్తు సర్వాధికారియైన దేవుడు, మహాదేవుడు, నిజమైన దేవుడు, ఆయన మాటవలన సమస్తం కలిగాయి. కలిగినవి చలిస్తూ ఉన్నాయి, జీవిస్తూ ఉన్నాయి. JESUS CHRIST IS MASTER OF WHOLE UNIVERSE - Amen.